SIVA PURANA
RUDRA SAMHITHA

3



KAUSIKI



శ్రీ శివ మహా పురాణము

రుద్ర సంహితము లోని సతీ

ఖండము

1 – సంక్షేప సతీచరిత్రము

శ్రీ గణేశాయ నమః । అథ సతీఖండో ద్వితీయః ప్రారభ్యతే ॥

నారద ఉవాచః ।

విధే సర్వం విజానాసి కృపయా శంకరస్య చ ।
త్వయాఽద్భుతా హి కథితాః కథా మే శివయో శ్శుభాః ॥
త్వన్ముఖాంభోజ సంవృత్తాం శ్రుత్వా శివకథాం పరామ్ ।
అతృప్తో హి పునస్తాం వై శ్రోతు మిచ్ఛామ్యహం ప్రభో ॥
పూర్ణాంశ శ్శంకర స్యైవ యో రుద్రో వర్ణితః పురా ।
విధే త్వయా మహేశానః కైలాస నిలయో వశీ ॥
స యోగీ సర్వవిష్ణ్వాది సురసేవ్యస్సతాం గతిః ।
నిర్ద్వంద్వః క్రీడతి సదా నిర్వికారీ మహాప్రభుః ॥

శ్రీ గణేశునకు నమస్కరించి, రెండవది యగు సతీఖండము ఆరంభింపబడుచున్నది.

నారదుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! శంకరుని కృప నీకు సర్వము దెలియును. నీవు నాకు అద్భుతములైన, శుభకరములైన పార్వతీ పరమేశ్వరుల గాథలను చెప్పియుంటివి (1). హే ప్రభో! నీ ముఖపద్మము నుండి వెలువడే శ్రేష్ఠమగు శివకథను వినినాను. కాని నాకు ఇంకనూ తృప్తి కలుగలేదు. మరల శివకథను వినగోరుచున్నాను (2). హే బ్రహ్మన్! శంకరునీ పూర్ణాంశావతారమగు రుద్రునీ తమరు ఇదివరలో వర్ణించియుంటిరి. జితేంద్రియుడు, కైలాసవాసి, మహేశ్వరుడు (3), యోగి, విష్ణ్వాది దేవతలచే సేవింపబడువాడు, సత్పురుషులకు శరణము, సుఖ దుఃఖాది ద్వంద్వములకు అతీతుడు, వికారరహితుడు, మహా ప్రభువు అగు రుద్రుడు సర్వదా క్రీడించుచున్నాడు

సోఽభూత్స నర్గృహస్థశ్చ వివాహ్య పరమాం స్త్రియమ్ ।
హరి ప్రార్థనయా ప్రీత్యా మంగలాం స్వత పస్వినీమ్ ॥
ప్రథమం దక్ష పుత్రీ సా పశ్చాత్సా పర్వతాత్మజా ।
కథ మేక శరీరేణ ద్వయో రప్యాత్మజా మతా ॥
కథం సతీ పార్వతీ సా పునశ్శివము పాగతా ।
ఏతత్సర్వం తథాన్యచ్చ బ్రహ్మన్ గదితు మర్హసి ॥

ఆయన విష్ణువు ప్రార్థన నంగీకరించి, తన గురించి తపస్సు చేసిన పతివ్రతరత్నమగు సర్వమంగళను ప్రీతితో వివాహమాడి గృహస్థుడాయెను. ఆమె ముందుగా దక్షుని కుమార్తె, తరువాత హిమవంతుని కుమార్తె. ఇది ఎట్లు పొసగును? ఒకే శరీరముతో ఇద్దరికీ కుమార్తె ఎట్లు కాగలదు? సతి పార్వతియై మరల శివుని పొందిన విధమెట్టిది? హే బ్రహ్మన్! నీవీ గాథను, ఇతర గాథలను పూర్తిగా చెప్పదగుదువు

సూత ఉవాచ ।

ఇతి తస్య వచ శ్శ్రుత్వా సురర్షే శ్శంకరాత్మనః ।
ప్రసన్న మానసో భూత్వా బ్రహ్మా వచనమ బ్రవీత్ ॥

బ్రహ్మోవాచ ।

శృణు తాత మునిశ్రేష్ఠ కథయామి కథాం శుభామ్ ।
యాం శ్రుత్వా సఫలం జన్మ భవిష్యతి న సంశయః ॥
పురోహం స్వసుతాం దృష్ట్వా సంధ్యాహ్వాం తనయైస్సహా ।
అభవం వికృత స్తాత కామబాణ ప్రపీడితః ॥
ధర్మ స్స్మృతస్తదా రుద్రో మహాయోగీ పరః ప్రభుః ।
ధిక్కృత్య మాం సుతైస్తాత స్వస్థానం గత వానయమ్ ॥
యన్మాయా మోహిత శ్చాహం వేదవక్తా చ మూఢధీః ।
తేనా కార్షం సహాకార్యం పరమేశేన శంభునా ॥
తదీర్ష్య యాహమ కార్షం బహూ పాయాన్సు తైస్సహా ।
కర్తుం తన్మోహనం మూఢ శ్శివమాయా విమోహితః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వత్సా! మహర్షీ! వినుము. శుభకరనుగు కథను చెప్పెదను. ఈ కథను విన్నవారి జన్మ సార్థకమగుననుటలో సందేహము లేదు,వత్సా! పూర్వము నేను నా కుమారులతో గూడి యుండగా, నా కుమార్తె యగు సంధ్య కనబడెను, అపుడు నేను మన్మథ బాణములచే పీడితుడనై, వికారమును పొందితిని. అపుడు ధర్మునిచే స్మరింపబడి, మహాయోగి, మహా ప్రభువునగు రుద్రుడు కుమారులతో కూడిన నన్ను నిందించెను. వత్సా! ఆయన అట్లు నన్ను నిందించి తన ధామకు వెళ్లెను. నేను వేదములను లోకములకందజేసిన వాడనే అయినా, శివుని మాయచే మోహితుడనై, మూర్ఖుడనైతిని. అందువలన పరమేశ్వరుడగు శంభుని విషయములో దోషము నాచరించితిని, శివమాయచే మోహితుడనై మూర్ఖుడనైన నేను ఆయన యందలి ఈర్ష్యచే, కుమారులతో గూడి ఆయనను మోహింపజేయుటకు అనేక యత్నములను చేసితిని .

అభవంస్తే ఽథ వై సర్వే తస్మిన్ శంభౌ పరప్రభౌ ।
ఉపాయా నిష్ఫలాస్తేషాం మమ చాపి మునీశ్వర ॥
తదాఽస్మరం రమేశానం వ్యర్థో పాయస్సుతై స్సహా ।
అబోధయత్స ఆగత్య శివభక్తి రతస్సు ధీః ॥
ప్రబోధితో రమేశేన శివతత్త్వ ప్రదర్శినా ।
తదీర్ష్యామత్యజం సోహం తం పాఠం న విమోహితః ॥
శక్తిం సంసేవ్య తత్ప్రీత్యో త్పాదయామాస తాం తదా ।
దక్షాద శిక్న్యాం వీరిణ్యాం స్వ పుత్రాద్ధర మోహనే ॥



ఓ మహర్షీ! పరమాత్మయగు ఆ శంభునిపై నేను, వారు ప్రయోగించిన ఉపాయములన్నియు వ్యర్థమయ్యేను. ఈ రకముగా ఉపాయములన్నియూ వ్యర్థము కాగా, నేను సుతులతో గూడి రమాపతిని స్మరించితిని. అప్పుడు శివభక్తియందు తత్పరుడు, జ్ఞానీయగు ఆ విష్ణువు వచ్చి నా మౌఢ్యమును పోగొట్టెను (15). శివతత్త్వమును బోధించు రమాపతి నా కళ్లు తెరిపించెను. అపుడు నేను ఈర్ష్యను విడిచి పెట్టితిని. కాని మోహితుడనగు నేను మొండి పట్టును వీడలేదు (16). అప్పుడు శక్తిని సేవించి ఆమె అనుగ్రహముచే, శివుని మోహింపజేయుట కొరకై, నా కుమారుడగు దక్షుని వలన వీరిణి అనబడే అశిక్నీ యందు ఆమే జనించినట్లు చేసితినీ.

సోమా భూత్వా దక్షసుతా తపః కృత్వా తు దుస్సహమ్ ।

రుద్రపత్నీ భవ ధ్భక్త్యా స్వభక్త హితకారిణీ ॥

సోమో రుద్రో గృహీ భూత్వాఽ కార్షీల్లీలాం పరాం ప్రభుః ।

మోహయిత్వాఽథ మాం తత్ర స్వ వివాహేఽవికారధీః ॥

వివాహ్య తాం స ఆగత్య స్వగిరౌ సూతి కృత్తయా ।

రేమే బహువిమోహో హీ స్వతంత్ర స్స్వాత్త విగ్రహః ॥

తయా విహర తస్తస్య వ్యతీయాయ మహాన్మునే ।

కాలస్సుఖకరశ్శంభోర్నిర్వి కారస్య సద్రతేః ॥

తతో రుద్రస్య దక్షేణా స్పర్ధా జాతా నిజేచ్ఛయా ।

మహా మూఢస్య తన్మాయా మోహితస్య సుగర్విణః ॥

ఆ ఉమాదేవి దక్షుని కుమార్తెగా జన్మించి, దుస్సహమగు తపస్సును భక్తితో చేసి రుద్రునకు పత్ని ఆయెను. ఆమె తన భక్తులకు ఊతమును కలుగజేయును. పరమేశ్వరుడగు రుద్రుడు ఉమాదేవితో కూడి గృహియై లీలలను ప్రకటించేను. ఆయన బుద్ధి యందు వికారములేమియూ ఉండవు. ఆయన తన వివాహమునందు నన్ను మోహింప జేసెను. సృష్టిని చేయువాడు, మోహములేని వాడు, స్వతంత్రుడు, స్వేచ్ఛచే రూపమును ధరించిన వాడునగు రుద్రుడు ఆమెను వివాహమాడి, తన పర్వతమును చేరి బహువిధముల గమించెను(20). ఓ మహర్షీ! వికారములు లేనివాడు, సద్విహారియగు శంభుడు చిరకాలము ఆమెతో కలిసి విహరించుచూ సుఖముగా గడిపెను (21). అపుడు రుద్రునకు మహామూర్ఖుడు, శివమాయచే మోహితుడు, గర్విష్టి అగు దక్షునితో, తన ఇచ్ఛ చేత వీరోధము ఏర్పడెను.

తత్ప్ర భావాద్ధరం దక్షో మహాగర్వీ విమూఢధీః ।
మహేశాంతం నిర్వికారం నినింద బహు మోహితః ॥
తతో దక్షస్స్వయం యజ్ఞం కృతవాన్ గర్వితోఽహరమ్ ।
సర్వా నాహూయ దేవాదీన్ విష్ణుం మాం చాఖిలాధిపః ॥
నాజుహావ తథాభూతో రుద్రం రోష సమాకులః ।
తథా తత్ర సతీం నామ్నా స్వపుత్రీం విధి మోహితః ॥
యదా నాకారితా పిత్రా మాయామోహిత చేతసా ।
లీలాం చకోర సుజ్ఞానా మహాసాధ్వీ శివా తదా ॥

గొప్ప గర్వము గలవాడు, విమోహితమైన బుద్ధి గలవాడునగు దక్షుడు, మిక్కిలి శాంతుడు, వికార రహితుడునగు శివునీ మాయా ప్రభావముచే మిక్కిలి మోహితుడై అనేక విధములుగా నిందించెను. అప్పుడు గర్వితుడగు దక్ష ప్రజాపతి దేవతలను, ఇతరులను, నన్ను, విష్ణువును అందరినీ ఆహ్వానించి శివుడు లేని యజ్ఞమును చేసెను. మాయామోహితుడు, గర్విష్టి, రోషముతో కల్లోలితమైన మనస్సు గలవాడునగు దక్షుడు రుద్రుని, సతియను తన పుత్రికను ఆ యజ్ఞమునకు ఆహ్వానించలేదు, మాయచే విమూఢమైన మనస్సు గల తండ్రి ఆహ్వానించకపోగా, గొప్ప జ్ఞానవతి మహా సాధ్వీయగు సతీదేవి లీలను ప్రకటించెను .

అథాగతా సతీ తత్ర శివాజ్ఞా మధిగమ్య సా ।
అనాహూతాపి దక్షేణ గర్విణా స్వపితుర్గృహమ్ ॥
విలోక్య రుద్ర భాగం నో ప్రాప్యా వజ్ఞాం చ తాతతః ।
వినింద్య తత్ర తాన్ సర్వాన్ దేహ త్యాగమథా కరోత్ ।।
తచ్ఛ్రుత్వా దేవ దేవేశః క్రోధం కృత్వా తు దుస్సహమ్ ।
జటాముత్కృత్య మహతీం వీరభద్ర మజీజనత్ ॥
సగణం తం సముత్పాద్య కిం కుర్యామితి వాదినమ్ ।
సర్వాపమాన పూర్వం హి యజ్ఞ ధ్వంసం దిదేశ హ ॥

అపుడు సతీదేవి శివుని ఆజ్ఞను పొంది, గర్విష్టియగు దక్షుడు అహ్వానించకపోయినా, పుట్టింటికి వచ్చేసెను (27). ఆమెకు ఆ యజ్ఞములో రుద్రునీ భాగము కోనరాలేదు. దానిని ఆమె తండ్రి చేసిన అవమానముగా గ్రహించి, అచట ఉన్న వారందరినీ నిందించి, తరువాత దేహమును విడిచి పెట్టెను. దేవదేవుడగు శివుడు ఈ వృత్తాంతమును విని, సహింపరాని కోపమును పొంది, పెద్ద జటనొకదానిని పీకి వీరభద్రుని సృష్టించెను. వీరభద్రుని గణములతో సహా సృష్టించేను. "నేను ఏమి చేయవలెను?' అని ప్రశ్నించిన వీరభద్రునకు అందరినీ అవమానించి, యజ్ఞమును ధ్వంసము చేయుమని ఆదేశించెను.

తదాజ్ఞాం ప్రాప్య స గణాధీశో బహు బలాన్వితః
గతోఽ రం తత్ర సహసా మహాబల పరాక్రమః ॥
మహోప ద్రవమా చేరుర్గణా స్తత్ర తదాజ్ఞయా ।
సర్వాన్ స దండయామాస న కశ్చిదవ శేషితః ॥
విష్ణుం సంజిత్య యత్నేన సామరం గణసత్తమః ।
చక్రే దక్ష శిరశ్ఛేదం తచ్ఛిరోఽ గ్నౌ జుహావ చ ॥
యజ్ఞధ్వంసం చకారాశు మహోపద్రవ మాచరన్ ।
తతో జగామ స్వగిరిం ప్రణనామ ప్రభుం శివమ్ ॥

గణాధీశుడగు ఆ వీరభద్రుడు శివుని యాజ్ఞను పొంది గొప్ప సైన్యముతో కూడిన వాడై శీఘ్రముగా అచటకు వెళ్లాను, గొప్ప బలము, పరాక్రమము గల (31) ఆ వీరభద్రుని ఆజ్ఞచే గణములచట గొప్ప ఉపద్రవమును కలుగజేసిరి. అతడు ఎవ్వరినీ మిగల్చకుండగా, అందరినీ దండించెను (32) గణ శ్రేష్ఠుడగు నాతడు ప్రయత్న పూర్వకముగా, దేవతలతో కూడియున్న. విష్ణువును జయించి, దక్షునీ తలను నరికి, దానిని అగ్నియందు వ్రేల్చెను (33), గొప్ప ఉపద్రవమును కలిగించి, అతడు శీఘ్రముగా యజ్ఞమును ధ్వంసము చేసి, తరువాత కైలాస పర్వతమును చేరి, శివ ప్రభువునకు నమస్కరించెను.

యజ్ఞధ్వం సోఽ భవచ్చేత్థం దేవలోకే హి పశ్యతి ।
రుద్రస్యాను చరై స్తత్ర వీరభద్రాదిభిః కృతః ॥
మునే నీతిరియం జ్ఞేయా శ్రుతిస్మృతీషు సంమతా ।
రుద్రే రుష్టే కథం లోకే సుఖం భవతి సుప్రభౌ ॥
తతో రుద్రః ప్రసన్నో భూత్ స్తుతిమాకర్ణ్య తాం పరామ్ ।
విజ్ఞప్తిం సఫలాం చక్రే సర్వేషాం దీన వత్సలః ॥
పూర్వ వచ్చ కృతం తేన కృపాలుత్వం మహాత్మనా ।
శంకరేణ మహేశేన నానా లీలా విహారిణా ॥

వీరభద్రుడు మొదలగు రుద్రోను చరులు, దేవతలు చూచుచుండగా, ఈ తీరున యజ్ఞ్ఞమును ధ్వంసమొనర్చిరి. ఓ మహర్షి! మహా ప్రభువగు రుద్రుడు కోపించినచో, లోకములో సుఖమెట్లుండును? ఈ నీతిని వేదములు, స్మృతులు చెప్పుచున్నవి. మనమీ నీతిని తెలియవలెను (36). అప్పుడు ఆ దేవతలందరు చేసిన గొప్ప స్తోత్రమును విని, దీనవత్సలుడగు రుద్రుడు ప్రసన్నుడై, వారి విజ్ఞప్తిని సఫలము చేసెను (37). శుభకరుడు, మహేశ్వరుడు, అనేక లీలలను ప్రదర్శించి విహరించువాడు, మహాత్ముడు నగు రుద్రుడు ఎప్పటి వలెనే కరుణను చూపెను .

జీవితస్తేన దక్షో హి తత్ర సర్వే హి సత్కృతాః ।
పునస్స కారితో యజ్ఞ శ్శంకరేణ కృపాలునా ॥
రుద్రశ్చ పూజిత స్తత్ర సర్వై ర్దేవైర్వి శేషతః ।
యజ్ఞే విష్ణ్వాదిభిర్భక్త్యా సుప్రసన్నాత్మభిర్మునే ॥
సతీదేహ సముత్పన్నా జ్వాలా లోక సుఖావహా ।
పతితా పర్వతే తత్ర పూజితా సుఖదాయినీ ॥
జ్వాలా ముఖీతి విఖ్యాత సర్వకామ ఫలప్రదా ।
బభూవ పరమా దేవీ దర్శనా త్పాపహారిణీ ॥

ఆయన దక్షుని జీవింపజేసి, అందరినీ సత్కరించెను. కృపానిధి యగు శంకరుడు మరల ఆ యజ్ఞమును చేయించేను(39). ఆ యజ్ఞములో దేవతలందరు విష్ణువును ముందడుకొని ప్రసన్నమగు మనస్సుగలవారై భక్తితో రుద్రుని ప్రత్యేకముగా పూజించిరి ఓ మహర్షీ! సతియొక్క దేహము నుండి పుట్టినట్టియు, లోకములకు సుఖమునిచ్చు జ్వాల పర్వతమునందు పడెను. అచట ఆమెను పూజించినచో సుఖములనిచ్చును (41). ఆ పర్వతమునందు సర్వకామనల నీడేర్చునట్టియు, దర్శనముచే పాపములను పోగొట్టు ఆ దేవదేవి జ్వాలాముఖయను పేర ప్రసిద్ధిని గాంచెను.

ఇదానీం పూజ్యతే లోకే సర్వకామ ఫలాప్తయే ।
సంవిధాభి రనేకాభిః మహోత్సవ పురస్సరమ్ ॥
తతశ్చ సా సతీ దేవీ హిమాలయ సుతాఽ భవత్ ।
తస్యాశ్చ పార్వతీ నామ ప్రసిద్ధమ భవత్తదా ॥
సా పునశ్చ సమారాధ్య తపసా కఠినేన వై ।
తమేవ పరమేశానం భర్తారం సముపా శ్రితా ॥
ఏ తత్సర్వం సమాఖ్యాతం యత్పృష్టోహం మునీశ్వర ।
యచ్ఛృత్వా సర్వపాపేభ్యో ముచ్యతే నాత్ర సంశయః ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం◌ాం
ద్వితీయే సతీఖండే సతీసంక్షేప చరిత్ర వర్ణనం నామ ప్రథమః అధ్యాయః॥

ఇప్పటికీ ఆమె లోకమునందు, కోర్కెలన్నియు ఈడేరి ఫలములు లభించుటకై మహోత్సవ పూర్వకముగా అనేక తెరంగులలో పూజింపబడుచున్నది (43). ఆ తరువాత ఆ సతీదేవి హిమాలయుని కుమార్తె ఆయెను. అపుడామెకు పార్వతీయను పేరు ప్రఖ్యాతమాయెను ఆమె మరల కఠమగు తపస్సును చేసి ఆ పరమేశ్వరుని భర్తగా పొందెను. ఓ మునిశ్రేష్ఠా! నీవు నన్ను ప్రశ్నించిన విషయములనన్నిటినీ చెప్పితిని. దీనిని విన్నవారి పాపములన్నియు తొలగిపోవుననుటలో సందేహము లేదు .

శ్రీ శివ మహా పురాణములో రెండవదియగు రుద్ర సంహితలో రెండవ ఖండలో సతీసంక్షేప చరిత్ర వర్ణనము అనే మొదటి అధ్యాయము ముగిసినది.

2 - కామప్రాదుర్భావము

సూత ఉవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్తస్య నైమిషారణ్య వాసినః ।

పప్రచ్ఛ చ మునిశ్రేష్ఠః కథాం పాప ప్రణాశినీమ్॥

సూతుడిట్లు పలికెను -

ఓ నైమిషారణ్య నివాసులారా! బ్రహ్మ యొక్క ఈ మాటలను విని మునిశ్రేష్ఠుడగు నారదుడు పాపములను పోగొట్టే కథను గురించి ప్రశ్నించెను

నారద ఉవాచ ।

విధే విధే మహాభాగ కథాం శంభోశ్శుభా వహామ్ ।

శృణ్వన్ భవన్ముఖాంభో జాన్న తృప్తోఽ స్మి మహాప్రభో ॥

అతః కథయ తత్సర్వం శివస్య చరితం శుభమ్ ।

సతీకీర్త్యన్వితం దివ్యం శ్రోతుమిచ్ఛామి విశ్వకృత్ ॥

సతీ హి కథముత్పన్నా దక్షదారేషు శోభనా ।

కథం హ రో మనశ్చక్రే దారాహరణ కర్మణి ॥

కథం వా దక్ష కోపేన త్యక్త దేహా సతీ పురా ।

హిమవత్తనయా జాతా భూయో వాకాశమాగతా ॥

నారదుడిట్లు పలికెను-

హే బ్రహ్మన్! మహాత్మా! మహాప్రభో! నీ ముఖపద్మము నుండి మంగళకరమగు శంభుగాథను ఎంత విన్ననూ, నాకు తృప్తి కలుగుట లేదు. ఓ సృష్టికర్తా! నీవు శివుని శుభచరితమును సంపూర్ణముగా చెప్పుము. సతీ దేవి యొక్క యశస్సుతో గూడిన ఆ దివ్యగాథను నేను వినగోరుచున్నాను(3). మంగళ స్వరూపురాలగు సతి దక్షపత్నియందు ఎట్లు జన్మించెను? శివుడు వివాహమాడవలెనని తలంచుటకు కారణమేమి? సతీదేవి పూర్వము దక్షుని యందు కోపముతో దేహమును వీడి, హిమవంతుని కుమార్తెయై జన్మించిన వృత్తాంతమెట్టిది? ఆమె తిరిగి శివుని భర్తగా పొందిన వృత్తాంతమెట్టిది?.

పార్వత్యాశ తపోఽత్యుగ్రం వివాహశ్చ కథం త్వభూత్।

కథ మర్ధ శరీరస్థా బభూవ స్మరనాశినః ॥

ఏతత్సర్వం సమాచక్ష్వ విస్తరేణ మహామతే ।

నాన్యోఽస్తి సంశయచ్ఛేత్తా త్వత్సమో న భవిష్యతి ॥

పార్వతి యొక్క అత్యుగ్రమగు తపస్సు, వివాహము ఎట్లు సంపన్నమైనవి? మన్మథుని భస్మము చేసిన శివునకు ఆమె అర్ధాంగి ఎట్లు కాగలిగెను? (6), ఓ మహాబుద్ధిశాలీ! ఈ సర్వమును విస్తరముగా చెప్పుము. నీతో సమానముగా సంశయములను పోగొట్ట గలవాడు లేడు, ఉండబోడు.

బ్రహ్మోవాచ ।

శృణు త్వం చ మునే సర్వం సతీ శివయశ శ్శుభమ్ ।
పావనం పరమం దివ్యం గుహ్యాద్గుహ్యతమం పరమ్ ॥
ఏతచ్ఛంభుః పురో వాచ భక్త వర్యాయ విష్ణవే ।
పృష్టస్తేన మహాభక్త్యా పరోప కృతయే మునే ॥
తతస్సోఽపి మయా పృష్టో విష్ణుశ్శై వవర స్సుధీః ।
ప్రీత్యా మహ్యం సమాచఖ్యౌ విస్తరాన్ముని సత్తమ ॥
అహం తత్కథ యిష్యామి కథామేతాం పురాతనీమ్ ।
శివా శివయశో యుక్తాం సర్వకామ ఫలప్రదామ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

ఓ మహర్షీ! శుభకరము, పవిత్రము జేయునది, గొప్పది, దివ్యము, రహస్యములలో కెల్లా రహస్యమునగు సతీశివుల కీర్తిని నీవు పూర్ణముగా వినుము (8). ఓ మహర్షీ! శివ భక్తులలో శ్రేష్ఠుడగు విష్ణువు లోకోపకారము కొరకై గొప్ప భక్తితో పూర్వము ఇటులనే ప్రశ్నించగా శంభుడు చెప్పియున్నాడు (9). శివ భక్తులలో శ్రేష్ఠుడు, జ్ఞానియగు విష్ణువును నేను ప్రశ్నించగా, ఆయన ప్రీతితో నాకు విస్తరముగా చెప్పెను. ఓ మహర్షీ! శివా శివులకీర్తితో గూడినది, కోర్కెలనన్నిటినీ ఈడేర్చునదియగు ఈ పురాతన గాథను నేను చెప్పగలను.

పురా యదా శివో దేవో నిర్గుణో నిర్వికల్పకః ।
అరూపశ్శక్తి రహిత శ్చిన్మా త్రస్సదసత్పరః ॥
అభవత్స గుణస్సోఽపి ద్విరూప శ్శక్తిమాన్ ప్రభుః ।
సోమో దివ్యా కృతిర్విప్ర నిర్వికారీ పరాత్పరః ॥
తస్య వామాంగజో విష్ణుర్బ్రహ్మాహం దక్షిణాంగజః ।
రుద్రో హృదయతో జాతోఽ భవచ్చ మునిసత్తమ ॥
సృష్టి కర్తాఽభవం బ్రహ్మా విష్ణుః పాలన కారకః ।
లయకర్తా స్వయం రుద్రస్త్రిధా భూతస్స దాశివః ॥

శివదేవునకు రెండు రూపములు గలవు. ఒక రూపములో ఆయన నిర్గుణుడు, నిర్వికల్పుడు, రూపము లేనివాడు, శక్తి భేదము లేనివాడు, చైతన్య ఘనుడు, మరియు కార్య కారణ భవాతీతుడు (12). ఆయనయే రెండవ రూపములో సగుణుడు, శక్తి భేదము గలవాడు, జగత్ప్రభువు, ఉమాసహితుడు, దివ్యమగు ఆకారము గలవాడు. ఓ విప్రా! ఆయన వికారములు లేనివాడు, సర్వోత్కృష్టుడు (13). విష్ణువు ఆయన ఎడమ భాగము నుండి పుట్టెను. బ్రహ్మనగు నేను ఆయన కుడి భాగము నుండి పుట్టితిని. ఓ మునిశ్రేష్ఠా! రుద్రుడు హృదయము నుండి పుట్టెను (14). బ్రహ్మనగు నేను సృష్టిని చేసితిని. విష్ణువు పాలించుచున్నాడు. రుద్రుడు లయమును చేయును. సదాశివుడు ఈ త్రిమూర్తుల రూపములో స్వయముగా నున్నాడు .

తమేవాహం సమారాధ్య బ్రహ్మా లోక పితామహః ।

ప్రజాస్ససర్జ సర్వాస్తా స్సురాసుర నరాదికాః ॥

సృష్ట్వా ప్రజాపతీన్ దక్ష ప్రముఖాన్ సుర సత్తమన్ ।

అమన్యం సుప్రసన్నో ఽహం నిజం సర్వ మహోన్నతమ్ ॥

మరీచి మత్రిం పులహం పులస్త్యాంగి రసా క్రతుమ్ ।

వసిష్ఠం నారదం దక్షం భృగుం చేతి మహా ప్రభూన్ ॥

బ్రహ్మోహం మానసాన్ పుత్రాన సర్జం చ యదా మునే ।

తదా మన్మనసో జాతా చారు రూపా వరాంగనా ॥

లోకపితా మహుడు, బ్రహ్మ ఆగు నేను ఆ సదాశివుని ఆరాధించి, దేవతలు, రాక్షసులు, మానవులు మొదలగు సంతతిని సృష్టించితిని (16). దక్షుడు మొదలగు దేవ శ్రేష్టులగు ప్రజా ప్రతులను సృష్టించి, నేను చాల ప్రసన్నుడనై నన్ను నేను చాల గొప్ప వానినిగా తలపోసితిని (17). ఓ మహర్షీ! బ్రహ్మనగు నేను మరిచి, అత్రి, పులహుడు, పులస్త్యుడు, అంగిరసుడు, క్రతువు, వసిష్టుడు, నారదుడు, దక్షుడు, భృగువు మొదలగు గొప్ప సమర్థులైన (18) మానస పుత్రులను సృష్టించిన తరువాత నా మనస్సు నుండి సుందరమగు రూపము, శ్రేష్ఠమగు అవయవములు గల ఒక యువతి జన్మించెను .

నామ్నా సంధ్యా దివః క్షాంతా సాయం సంధ్యా జవంతికా ।

అతీవ సుందరీ సుభ్రూరుని చేతో విమోహినీ ॥

న తాదృశీ దేవలోకే న మర్త్యే న రసాతలే ।

కాలత్రయేఽ పి వై నారీ సంపూర్ణ గుణశాలినీ ॥

దృష్ట్వాహం తాం సముత్థాయ చింతయన్ హృది హృద్గతమ్ ।

దక్షా దయశ్చ స్రష్టారో మరీచ్యా ద్యాశ్చ మత్సుతాః ॥

ఏవం చింతయతో మే హి బ్రహ్మణో మునిసత్తమ ।

మానసః పురుషో మంజురావిర్భూతో మహాద్భుతః ॥

ఆమె పేరు సంధ్య. ఆమె పగలు క్షీణించి యుండును. సాయంకాలము సుందరముగా ప్రకాశించును. ఆమె మిక్కిలి సుందరి, చక్కని కనుబొమలు గలది, మహర్షుల మనస్సులను వ్యామోహ పెట్టునది (20). సంపూర్ణ గుణములతో విరాజిల్లే అట్టి సుందరి మూడు కాలముల యందు దేవలోక, మనుష్యలోక, పాతాళ లోకముల యందు లేద ఆమెను చూచి నేను లేచి నిలబడి, నా మనస్సుల నా కుమారులైన దక్ష ప్రజాపతులను, మరీచి మొదలగు ఋషులను స్మరించుచుండగా (22), అట్టి నా నుండి ఒక మానస పురుషుడు ఉదయించెను. ఓ మునిశ్రేష్ఠా! ఆతడు గొప్ప సౌందర్యము గలవాడై, మహాద్భుతముగా నుండెను.

కాంచనీకృత జాతాభః పీనోరస్క స్సునాసికః ।
సువృత్తోరు కటీ జంఘో నీలవేలిత కేసరః ॥
లగ్న భ్రూయుగలే లోలః పూర్ణ చంద్రని భాననః ।
కపాటాయత సద్వక్షో రోమరాజీవి రాజితః ॥
అభ్రమాతంగ కాకారః పీనో నీలసు వాసకః ।
ఆరక్త పాణినయన ముఖపాదక రోద్భవః ॥
క్షీణ మధ్య శ్చారుదంతః ప్రమత్త గజ గంధనః ।
ప్రఫుల్ల పద్మ పత్రాక్షః కేసర ఘ్రాణతర్పణః ॥

ఆతడు బంగారము వలె ప్రకాశించేను. ఆతడు దృఢమగు వక్షస్థలమును, సుందరమగు ముక్కును, గుండ్రటి ఊరువులను, మోకాళ్లను, పిక్కలను, నల్లని కేశములను కలిగియుండెను (24). ఆతని కనుబొమలు కలిసియుండి సుందరముగా కదలాడుచుండెను. ఆతని ముఖము పూర్ణిమ నోటి చంద్రుని బోలియుండెను. తలుపువలె విశాలమైన, దృడమైన వక్షస్థలము గల ఆతడు రోమ పంక్తిచే ప్రకాశించెను (25). ఆతడు మేఘమువలె, ఏనుగు వలె ప్రకాశించేను. ఆతడు బలిసి యుండెను. ఆతడు నీలవర్ణము గల సుందర వస్త్రమును ధరించి యుండెను. అతని చేతులు, నేత్రములు, ముఖము, పాదములు రక్త వర్ణము కలిగియుండెను (26). ఆతడు సన్నని నడుముతో, సుందరమగు దంతములతో, మదించిన ఏనుగు వలె సుగంధము గలవాడై, వికసించిన పద్మము యొక్క పత్రముల వంటి కన్నులు గలవాడై ఉండెను. ఆతని ముక్కు పున్నాగ పుష్పము వలె ప్రకాశించేను.

కంబుగ్రీవో మీనకేతుః ప్రాంశుర్మ కరవాహనః ।
పంచ పుష్పాయుధో వేగీ పుష్పకోదండ ముండితః ॥
కాంతః కటాక్ష పాతేన భ్రామయన్నయన ద్వయమ్ ।
సుగంధి మారుతో తాత శృంగారరస సేవితః ॥
తం వీక్ష్య పురుషం సర్వే దక్షాద్యా మత్సుతాశ్చ యే ।
ఔత్సుక్యం పరమం జగ్ము ర్విస్మయా విష్టమానసాః ॥
అభవద్వి కృతం తేషాం మత్సుతానాం మనో ద్రుతమ్ ।
ధైర్యం నైవాల భత్తాత కామాకులిత చేతసామ్ ॥
మాం సోఽపి వేధసం వీక్ష్య స్రష్టారం జగతాం పతిమ్ ।
ప్రణమ్య పురుషః ప్రాహ వినయానత కంధరః ॥

అతడు శంఖము వంటి కంఠము గలవాడు. చేప కన్నుల వాడు. పొడవైన వాడు. మొసలి వాహనముగా గలవాడు. అయిదు పుష్పములే ఆయుధములుగా గలవాడు. వేగము గలవాడు, పూల ధనస్సుతో ప్రకాశించువాడు (28). ప్రియమైన వాడు. కన్నులను త్రిప్పుచూ ఇటునటు చూచువాడు. వత్సా ఆతనిపై నుండి వచ్చు గాలి పరిమళ భరితమై యుండెను. అతనిని శృంగార రసము సేవించుచుండెను (29). ఆ పురుషుని చూచి దక్షుడు మొదలగు నా

కుమారులందరు విస్మయముతో నిండిన మనస్సు గలవారై మిక్కిలి ఉత్కంఠను పొందిరి (30). కామముచే వ్యాకులమైన ఆ నా కుమారుల మనస్సు శీఘ్రమే వికారమును పొందెను. వత్సా! వారు ధైర్యమును కోల్పోయిరి (31). ఆ పురుషుడు స్రష్ట, జగత్ప్రభువు, బ్రహ్మయగు నన్ను గాంచి వినయముతో తలవంచి నమస్కరించి ఇట్లనెను.

పురుష ఉవాచ ।

కిం కరిష్యామ్యహం కర్మ బ్రహ్మం స్తత్ర నియోజయ ।
మాన్యోఽద్య పురుషో యస్మాదు చితశ్శోభితో విధే ॥
అభిధానం చ యోగ్యం చ స్థానం పత్నీ చ యా మమ ।
తన్మే వద త్రిలోకేశ త్వం స్రష్టా జగతాం పతిః ॥

పురుషుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! నేను చేయదగిన కర్మ ఏదియో, దాని యందు నన్ను నియోగింపుము. హే విధీ! ఈ లోకములో పూజనీయుడు, ధర్మ శోభితుడు అగు పురుషుడవు నీవే గదా! (33) నా పేరును, నాకు యోగ్యమగు స్థానమును, మరియు నా భార్యను గురించి నాకు చెప్పుము. ముల్లోకములకు ప్రభువగు ఓ బ్రహ్మ సృష్టించు వాడవు, జగత్పతివి నీవే గదా!

బ్రహ్మోవాచ ।

ఏవం తస్య వచశ్శ్రుత్వా పురుషస్య మహాత్మనః ।
క్షణం న కించిత్ప్రో వాచత్స స్రష్టా చాతి విస్మితః ॥
అతో మనస్సు సంయమ్య సమ్య గుత్సృజ్య విస్మయమ్ ।
అవో చత్పురుషం బ్రహ్మ తత్కామం చ సమావహన్ ॥
అనేన త్వం స్వరూపేణ పుష్ప బాణైశ్చ పంచభిః ।
మోహయన్ పురుషాన్ స్త్రీశ్చ కురు సృష్టిం సనాతనీమ్ ॥
అస్మిన్ జీవాశ్చ దేవాద్యా స్త్రైలో క్యే సచరాచరే ।
ఏతే సర్వే భవిష్యంతి న క్షమాస్త్వ వలంబనే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

మహాత్ముడగు ఆ పురుషుని ఈ మాటలను వినిన ఆ బ్రహ్మ మిక్కిలి విస్మితుడై క్షణ కాలము ఏమియూ పలుకలేదు (35). అపుడు బ్రహ్మ మనస్సును నిలదొక్కుకొని, విస్మయమును పూర్తిగా విడిచి, ఆ స్త్రీ యందలి కామనను నియంత్రించుకొని, ఆ పురుషునితో నిట్లనెను (36). నీవు ఈ స్వరూపముతో నున్నవాడవై, అయిదు పుష్ప బాణములతో స్త్రీ పురుషులను మోహపెట్టుచూ సనాతనమగు సృష్టిని చేయుము (37). ఈ స్థావర జంగమాత్మకమగు ముల్లోకములలో దేవతలు మొదలగు ఈ జీవులందరూ కూడియు నిన్ను కాదని నిలబడుటకు సమర్థులు కాజాలరు .

అహం వా వాసు దేవో వా స్థాణుర్వో పురుషోత్తమః ।

భవిష్యా మస్తవ వ కిమన్యే ప్రాణధారకాః ॥

ప్రచ్ఛన్న రూపో జంతూనాం ప్రవిశన్ హృదయం సదా ।

సుఖ హేతుస్స్వయం భూత్వా సృష్టిం కురు సనాతనీమ్ ॥

త్వత్పుష్ప బాణస్య సదా సుఖ లక్ష్యం మనోద్భుతమ్ ।

సర్వేషాం ప్రాణినాం నిత్యం సదా మదకరో భవాన్ ॥

నేను, వాసు దేవుడు, పురుషోత్తముడగు శివుడు కూడా నీకు వశమగు వారమే, ఇక ఇతర ప్రాణుల గురించి చెప్పునదేమున్నది? (39). నీవు ప్రాణుల హృదయములో సర్వదా గుప్త రూపుడవై యుండి వారికి స్వయముగా సుఖమునకు కారణము అగుచూ, సనాతనమగు సృష్టిని చేయుము (40) అద్భుతమగు ఆ మనస్సు సర్వదా నీ పుష్పబాణములకు లక్ష్యమై సుఖమునిచ్చును, నీవు ప్రాణులందరికీ సర్వదా మదమును కలిగించెదవు (41).

ఇతి తే కర్మ కథితం సృష్టి ప్రావర్తకం పునః ।

నామాన్యేతే వదిష్యంతి సుతా మే తవ తత్త్వతః ॥

ఇత్యుక్త్వాహం సురశ్రేష్ఠ స్వసుతానాం ముఖాని చ ।

ఆలోక్య స్వాసనే పాద్మే ప్రోపవిష్టోఽ భవం క్షణే ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే కామప్రాదుర్భావో నామ ద్వితీయోఽధ్యాయః॥

ఇట్లు నేను సృష్టిని ప్రవర్తిల్లజేయు నీ కర్మను గురించి చెప్పితిని. ఈ నా కుమారులు నీ స్వరూపమునకు అనుగుణమగు పేర్లను చెప్పగలరు (42), ఓ దేవ శ్రేష్ఠా! నేను ఇట్లు పలికి, నా కుమారుల ముఖములను చూసి, నా పద్మాసనము నందు శీఘ్రమే ఉపవిష్టుడనైతిని.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహిత యందు రెండవది యగు సతీ ఖండలో కామప్రాదుర్భావము అనే రెండవ అధ్యాయము ముగిసినది.

3 – కామశాపానుగ్రహములు

బ్రహ్మోవాచ ।

తతస్తే మునయస్సర్వే తదభి ప్రాయ వేదినః ।
చక్రుస్తదుచితం నామ మరీచి ప్రముఖా స్సుతాః ॥
ముఖావలో కనా దేవ జ్ఞాత్వా వృత్తాంత మన్యతః ।
దక్షాదయశ్చ స్రష్టార స్స్థానం పత్నీం చ తే దదుః ॥
తతో నిశ్చిత్య నామాని మరీచి ప్రముఖ ద్విజాః ।
ఊచుస్సంగత మేతస్మై పురుషాయ మమాత్మజాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

మరీచి మొదలగు ఆ మునులందరు, మరియు కుమారులు బ్రహ్మయొక్క అభిప్రాయము నెరింగీ ఆ పురుషునకు యోగ్యమగు పేర్లనిడిరి (1). బ్రహ్మ గారు వారి ముఖములలోనికి చూడగా ఆయన అభిప్రాయమును గ్రహించి దక్షాదీ ప్రజాపతులు ఆ పురుషునకు స్థానమును, భార్యను కల్పించిరి (2). అపుడు నా కుమారులైన మరీచి మొదలగు మహర్షులు అతని పేర్లను నిశ్చయించి ఈ యుక్తియుక్తమగు మాటను ఆ పురుషునితో పలికిరి (3).

ఋషయ ఊచుః

యస్మాత్ప్ర మథసే తత్త్వం జాతోఽ స్మాకం యథా విధేః ।
తస్మాన్మన్మథ నామా త్వం లోకే ఖ్యాతో భవిష్యసి ॥
జగత్సు కామ రూపస్త్వం త్వత్సమో న హి విద్యతే ।
అతస్త్వం కామనామాపి ఖ్యాతో భవ మనో భవ ॥
మదనాన్మద నాఖ్యస్త్వం జాతో దర్పాత్స దర్పకః ।
తస్మాత్కం దర్పనామాపి లోకే ఖ్యాతో భవిష్యసి ॥
త్వత్సమం సర్వ దేవానాం యద్వీర్యం న భవిష్యతి ।
తతస్స్థా నాని సర్వాణి సర్వవ్యాపీ భవాంస్తతః ॥
దక్షోయం భవతే పత్నీం స్వయం దాస్యతి కామినీమ్ ।
ఆద్యః ప్రజాపతిర్యో హి యథేష్టం పురుషోత్తమః ॥

నీవు పుట్టగనే మాయొక్క, బ్రహ్మ యొక్క మనస్సులను మథించినాడవు గనుక, నీకు లోకములో మన్మథుడను పేరు ప్రసిద్ధి గోంచ గలదు (4). మనస్సులో పుట్టే ఓ మన్మథా! యధేచ్ఛగా వివిధ రూపములను ధరించుటలో నీతో సమమైన వాడు జగత్తులలో లేడు గనుక, నీవు 'కాముడు' అను పేర ప్రఖ్యాతిని బడయుము (5). నీవు జనులను మదాన్వితులను చేయుదువు గాన నీకు మదనుడని పేరు, నీవు దర్పము గలవాడవు. దర్పము నుండి పుట్టిన వాడవు. కాన నీకు లోకములో కందర్పుడు అనే పేరు గూడ ప్రసిద్ధిని గాంచగలదు (6). నీతో సమానమైన బలము గల వాడు దేవతలలో మరియొకరు ఉండబోడు. కావున స్థానములన్నియు నీవియే. నీవు సర్వవ్యాపివి (7), పురుషశ్రేష్ఠుడు, మొదటి ప్రజాపతియగు ఈ దక్షుడు

తనకు నచ్చిన విధముగా నీకు నిన్ను ప్రేమించు భార్యను స్వయముగా ఈయగలడు.

ఏషా చ కన్యకా చారురూపా బ్రహ్మమనో భవా ।
సంధ్యా నామ్నేతి విఖ్యాతా సర్వలోకే భవిష్యతి ॥
బ్రహ్మా ధ్యాయతో యస్మాత్స మ్యగ్జాతా వరాంగనా ।
అతస్సంధ్యేతి. విఖ్యాతా క్రాంతాభా తుల్య మల్లికా ॥

బ్రహ్మ యొక్క మనస్సు నుండి పుట్టిన ఈ సుందర రూపము గల కన్య లోకములన్నింటి యందు సంధ్య యను పేరుతో ప్రసిద్ధిని గాంచెను (9). ధ్యానము చేయుచున్న బ్రహ్మ నుండి ఈ సుందరి చక్కగా జన్మించినది గాన, ఈమె సంధ్యయనీ ప్రసిద్ధిని బడసినది. ఈ సుందరి మల్లె తీగ వలె విశేషంచి ప్రకాశించుచున్నది (10).

బ్రహ్మోవాచ ।

కౌసుమాని తథా స్త్రాణి పంచాదాయ మనో భవః ।
ప్రచ్ఛన్నరూపీ తత్రైవ చింతయామాస నిశ్చయమ్ ॥
హర్షణం రోచనాఖ్యం చ మోహనం శోషణం తథా ।
మారణం చేతి ప్రోక్తాని మునే ర్మోహకరాణ్యపి ॥
బ్రహ్మణా మమ యత్కర్మ సముద్దిష్టం సనాతనమ్ ।
తదిహైవ కరిష్యామి మునీనాం సన్నిధౌ విధేః ॥
తిష్ఠంతి మునయశ్చాత్ర స్వయం చాపి ప్రజాపతిః ।
ఏతేషాం సాక్షి భూతం మే భవిష్యత్యద్య నిశ్చయమ్ ॥
సంధ్యాపి బ్రహ్మణా ప్రోక్తా చేదానీం ప్రేషయేద్వచః ।
ఇహ కర్మ పరీక్ష్యైవ ప్రయోగన్మోహయా మ్యహమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

మనస్సులో ఉదయించు మన్మథుడు అయిదు పుష్పబాణములను తీసుకొని, ప్రచ్ఛన్న రూపముతో అక్కడనే యుండి ఆలోచించి ఒక నిశ్చయమునకు వచ్చెను మునులకు కూడ మోహమును కలిగించు ఈ బాణములకు హర్షణము, రోచనము, మోహనము, శోషణము మరియు మారణము అని పేర్లు (12). బ్రహ్మ నాకు ఉపదేశించిన సనాతన సృష్టి కార్యమును నేను ఇచటనే ఈ మునుల సన్నిధిలో, బ్రహ్మ సన్నిధిలో ప్రయోగించేదను (13). ఇచట మునులు ఉన్నారు. ప్రజాపతి కూడ స్వయముగ ఉన్నాడు. నా నిశ్చయమునకు వీరందరు ఈనాడు సాక్షులు కాగలరు (14). సంధ్య కూడ ఇచట గలదు. బ్రహ్మచే నిర్దిష్టమైన పుష్పబాణ ప్రయోగరూప కర్మను పరీక్ష కోరకై ఈమె యందు ఆచరించి నేను ఈమెను మోహింపజేయగలను.

ఇతి సంచింత్య మనసా నిశ్చిత్య చ మనో భవః ।
పుష్పజం పుష్పజాతస్య యోజయా మాస మార్గణైః॥
ఆలీఢ స్థాన మాసాద్య ధనురా కృష్య యత్నతః ।
చకార వలయాకారం కామో ధన్వివర స్తదా ॥
సంహితే తేన కోదండే మారుతాశ్చ సుగంధయః ।
వవుస్తత్ర మునిశ్రేష్ఠ సమ్యగాహ్లాద కారిణః ॥
తతస్తానపి ధాత్రాదీన్ సర్వానేవ చ మానసాన్ ।
పృథక్ పుష్పశరైస్తీక్ష్ణై ర్మోహయామాస మోహనః ॥
తతస్తే మునయస్సర్వే మోహితా శ్చాప్యహం మునే ।
సంహితో మనసా కంచిద్వికారం ప్రాపురాదితః ॥

మన్మథుడు మనసులో నీట్లు నిశ్చయించుకొని పుష్ప ధనస్సుపై పుష్ప బాణములను ఎక్కు పెట్టెను (16). అపుడు ధనుర్ధారులలో శ్రేష్ఠుడగు కాముడు కుడికాలును ముందుకు వంచి, ఎడమ కాలును వెనుకకు పెట్టి, ధనస్సును బలముగా లాగి గుండ్రముగా చేసెను (17). ఆతడు ధనస్సును ఎక్కుపెట్టగానే పరిమళ భరితములు అగు వాయువులు అచట వీచినవి. ఓ మహర్షీ! ఆ వాయువులు గొప్ప ఆహ్లాదమును కలిగించినవి (18), మోహింప జేయు ఆ మన్మథుడు తీక్షములగు పుష్ప బాణములతో బ్రహ్మను, ఆతని మానస పుత్రులనందరినీ మోహింపజేసెను (19). ఓ మునీ! అపుడు నేను మరియు ఆ మునులందరు మోహితులమైతిమి. మొట్టమొదటి సారిగా బ్రహ్మాదులు మనస్సులో ఒక విలక్షణమైన వికారమును పొందిరి (20).

సంధ్యాం సర్వే నిరీక్షంతస్స వికారం ముహుర్ముహుః ।
ఆసన్ ప్రవృద్ధ మదనాః స్త్రీ యస్మాన్మద నైధినీ ॥
తతస్సర్వాన్ స మదనో మోహయిత్వా పునః పునః ।
యథేంద్రియ వికారం తే ప్రాపుస్తాన కరోత్తథా ॥
ఉదీరితేంద్రియే ధాతా వీక్ష్యాహం స యదా చ తామ్ ।
తదైవ చోన పంచాశద్భావా జాతాశ్శరీరతః ॥
సాపి తైర్వీక్ష్య మాణా థ కందర్ప శరపాతనాత్ ।
చక్రే ముహుర్ముహుర్భావాన్ కటాక్షా వరణా దికాన్ ॥

వారందరు సంధ్యను మరల మరల వికారములతో చూచిరి. వారి మన్మథ వికారములు వృద్ధిపొం◌ందెను. స్త్రీ కామ వికారమును వృద్ధి జేయును గదా! (21) ఇట్లు ఆ మన్మథుడు వారినందరిని మరల మరల మోహింపజేసి, వారు ఇంద్రియ వికారమును పొందునట్లు చేసెను (22), బ్రహ్మనగు నేను ఆమెను వృద్ధి పొందిన ఇంద్రియ వికారముతో చూచుచున్న సమయములో శరీరము నుండి నలభై తొమ్మిది పదార్థములు పుట్టినవి (23). వారు ఇట్లు చూచుచుండగా, ఆమెపై కూడ మన్మథ బాణముల ప్రభావము పడెను. ఆమెయు క్రీగంటితో చూచుట, సంజ్ఞలతో ఆహ్వానించుట మొదలగు శృంగార వికారములను అధికముగా చేయజొచ్చెను (24).

నిసర్గసుందరీ సంధ్యా తాన్ భావాన్ మానసోద్భవాన్ ।
కుర్వంత్య తితరాం రేజే స్వర్నదీవ తనూర్మి భిః ॥
అథ భావయుతాం సంధ్యాం వీక్ష్యాకార్షం ప్రజాపతిః।
ధర్మాభి పూరిత తను రభిలాష మహం మునే ॥
తతస్తే మునయస్సర్వే మరీచ్య త్రిముఖా అపి ।
దక్షాద్యాశ్చ ద్విజశ్రేష్ఠ ప్రాపుర్వై కారికేంద్రియమ్ ॥
దృష్ట్వా తథావిధా దక్షమరీచి ప్రముఖాశ్చ మామ్ ।
సంధ్యాం చ కర్మణి నిజే శ్రద్ధధే మదన స్తదా ॥

సహజ సుందరి యగు సంధ్య. మనస్సులో పుట్టే కామభావములను ప్రకటీంచుచున్నది, చిన్న తరంగములతో కూడిన మందాకిని నదీ వలే మిక్కిలి ప్రకాశించెను (25). ఓ మహర్షీ! ప్రజాపతియగు నేను కామభావముతో కూడిన సంధ్యను చూచి, కొమభావముతో నిండిన శరీరము గలవాడనే ఆమెను అభిలషించితిని. అపుడా మరీచి, అత్రి మొదలగు మునులు, దక్షుడు మొదలగు ప్రజాపతులు కూడా ఇంద్రియ వీకారములను పొందిరి (27). ఓ విప్రశ్రేష్ఠా! దక్షుడు, మరీచి మొదలగు వారు, మరియు నేను అట్లు అగుటను చూచి, మరియు సంధ్యను. చూచి, మన్మథునకు తన సామర్థ్యముపై విశ్వాసము కలిగెను.

యదిదం బ్రహ్మణా కర్మ మమోద్దిష్టం మయాపి తత్ ।
కర్తుం శక్యమితీ హ్యద్ధా భావితం స్వభువా తదా ॥
ఇత్థం పాపగతిం వీక్ష్య భ్రాతౄణాం చ పి తుస్తథా ।
ధర్మ స్సస్మార శంభుం వై తదా ధర్మావనం ప్రభుమ్ ॥
సంస్మరన్మనసా ధర్మ శ్శంకరం ధర్మపాలకమ్ ।
తుష్టావ వివిధైర్వా క్యైర్దీనో భూత్వాజ సంభవః ॥

'బ్రహ్మ నాకు అప్పజెప్పిన ఈ కర్మను నేను చేయగలను' అనే విశ్వాసము. మన్మ◌ాథునకు దృఢముగా కలిగేను (29). అప్పుడు ధర్ముడు పాప భావనతో కూడిన సోదరులను, తండ్రిని చూచి, ధర్మ రక్షక ప్రభువగు శంభువును స్మరించెను (30). బ్రహ్మ పుత్రుడగు ధర్ముడు దీనుడై, ధర్మ పాలకుడగు శంకరుని మనస్సులో స్మరించుచూ అనేక వాక్యములతో ఇట్లు స్తుతించెను.

ధర్మ ఉవాచ ।

దేవ దేవ మహాదేవ ధర్మపాల నమోఽస్తు తే ।
సృష్టి స్థితి వినాశానాం కర్తా శంభో త్వమేవ హి ॥
సృష్టౌ బ్రహ్మా స్థితౌ విష్ణుః ప్రలయే హరరూప ధృక్ ।
రజస్సత్త్వ తమో భిశ్చ త్రిగుణైరగుణః ప్రభో ॥
నిస్త్రై గుణ్యశ్శివ స్సాక్షాత్తుర్యశ్చ ప్రకృతేః పరః ।
నిర్గుణో నిర్వికారీ త్వం నానాలీలా విశారదః ॥
రక్ష రక్ష మహాదేవ పాపాన్మాం దుస్తరాదితః ।
మత్పితాయం తథా చేమే భ్రాతరః పాపబుద్ధయః ॥

ధర్ముడు ఇట్లు పలికెను

దేవ దేవా! మహాదేవా! ధర్మరక్షకా! నీకు నమస్కారము. శంభో! సృష్టిస్థితిలయకర్తవు నీవే గదా! (32) ప్రభో! గుణరహితుడవగు నీవు రజస్సు, సత్త్వము, తమస్సు అను గుణములను స్వీకరించి, సృష్టియందు బ్రహ్మ రూపమును, స్థితియందు విష్ణు రూపమును, ప్రళయము నందు రుద్ర రూపమును ధరించెదవు (33). శివుడు త్రిగుణాతీతుడు. త్రిమూర్తుల కతీతమైన తురీయ తత్త్వమే శివుడు. ఆయన ప్రకృతి కంటే ఉత్కృష్టుడు. అట్టి నీవు నీరుజుడవు, నిర్వికారుడవు. అయిననూ, అనేక లీలలను ప్రకటించుటలో సమర్థుడవు.(34) మహాదేవా! నన్ను తరింప శక్యము గాని ఈ పాపము నుండి రక్షింపుము. రక్షింపుము. ఈ నా తండ్రి, మరియు ఈ సో సోదరులు పాప బుద్ధిని కలిగియున్నారు .

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుతో మహేశానో ధర్మేణైవ పరః ప్రభుః ।
తత్రో జగామ శీఘ్రం వై రక్షితుం ధర్మమాత్మభూః॥
జాతో వియద్గత శ్శంభుర్విధిం దృష్ట్వా తథావిధమ్ ।
మాం దక్షాద్యాంశ్చ మనసా జహా సోపజహాస చ ॥
స సాధువాదం తాన్ సర్వాన్ విహస్య చ పునః పునః ।
ఉవాచేదం మునిశ్రేష్ఠ లజ్జయన్ వృషభ ధ్వజః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

పరమ ప్రభువు, స్వయంభువునగు మహేశ్వరుడు ధర్మునిచే ఈ విధముగా స్తుతింపబడిన వాడై, వెంటనే అచటకు ధర్మ రక్షణ కొరకై విచ్చేసెను (36). బ్రహ్మను (నన్ను), దక్షుడు మొదలగు వారిని ఆ విధముగా చూసిన శంభుడు ఆకాశమునందే ఉండి ఎంతయూ నవ్వుకోసెను (37), వృషభవాహనుడగు ఆ శివుడు వారందరితో 'సాధు సాధు' అని పిలికెను. ఓ మహర్షీ! ఆయన మరల మరల నవ్వి, వారికి సిగ్గు కలుగు విధముగా ఇట్లు పలికెను .

శివ ఉవాచ ।

అహో బ్రహ్మంస్తవ కథం కామభావస్స ముద్గతః ।
దృష్ట్వా చ తనయాం నైవ యోగ్యం వేదాను సారిణామ్ ॥
యథా మాతా చ భగినీ భ్రాతృపత్నీ తథా సుతా ।
ఏతాః కుదృష్ట్యా ద్రష్టవ్యా న కదాపి విపశ్చితా ॥
ఏష వై వేద మార్గస్య నిశ్చయస్త్వ న్ముఖే స్థితః ।
కథం తు కామమాత్రేణ స తే విస్మారితో విధే ॥
ధైర్యం జాగరితం బ్రహ్మన్ మనస్తే చతురానన ।
కథం క్షుద్రేణ కామేన రంతుం విగటితం విధే ॥

శివుడిట్లు పలికెను -

అహో బ్రహ్మన్! కుమార్తెను చూచి నీకు కామభావము ఎట్లు కలిగినది? వేద మార్గానుయాయులకు ఇది తగదు (39). వివేకి తల్లిని, సోదరిని, సోదరుని భార్యను, మరియు కుమార్తెను తప్పు దృష్టితో ఎన్నడునూ చూడరాదు (40). ఇది పేద మార్గము యొక్క నిర్ణయము. వేదము నీ ముఖమునందు గలదు. హే బ్రహ్మన్! అల్పుడగు కాముడు నీవు దీనిని విస్మరించునట్లు ఎట్లు చేయగలిగెను? నాలు ముఖములు గల ఓ బ్రహ్మా! నీవు మనస్సునందు వివేకమును మేల్కొలుపుము, విధే! నీవు క్షుద్రమగు కామముతో మనస్సును ఎట్లు రంజింపజేయగలవు ?

ఏకాంత యోగిన స్తస్మాత్సర్వ దాదిత్య దర్శినః ।
కథం దక్షమరీ చ్యాద్యా లోలుపాస్త్రీషు మానసాః ॥
కథం కామోఽపి మందాత్మా ప్రాబల్యాత్సోఽ ధునైవ హి ।
వికృతాన్ బాణైః కృతవాన కాలజ్ఞోల్ప చేతనః ॥
ధిక్తం శ్రుతం సదా తస్య యస్య కాంతా మనోహరత్ ।
ధైర్యా దాకృష్య లౌల్యేషు మజ్జయ త్యపి మానసమ్ ॥

మానస పుత్రులగు దక్ష మరీచ్యాదులు ఉన్నత భూమికకు చెందిన యోగులు, అందువలననే, వారు సదా ఆదిత్యుని దర్శించువారు. అట్టి వారు స్త్రీ వ్యామోహమునెట్లు పొందిరి? (43) మూర్ఖుడు, కాలము యొక్క ఔచిత్యమునెరుంగని వాడు, అల్ప శక్తిమంతుడునగు కాముడు పుట్టిన కొద్ది సేపటికే గర్వితుడై బాణములతో మీ యందు వికారము నెట్లు కలిగించినాడు ? ఎవని మనస్సును. శ్రీ అపహరించునో, వానికి వాని పాండిత్యమునకు నిందయగు గాక! అవివేకులు ధైర్యము (వివేకజ్ఞానము) నుండి మనస్సును మరల్చి చంచలమగు విషయ సుఖముల యందు నిమగ్నము చేయుదురు

బ్రహ్మోవాచ ।

ఇతి తస్య వచశ్శ్రుత్వా లోకే సోహం శివస్య చ ।
వ్రీడయా ద్విగుణీ భూత స్స్వేదార్ద్ర స్త్వభవం క్షణాత్ ॥
తతో నిగృహ్యైంద్రియకం వికారం చాత్యజం మునే ।
జిఘృక్షురపి తద్భీత్యా తాం సంధ్యాం కామ రూపిణీమ్ ॥
మచ్ఛరీరాత్తు ఘర్మాంభో యత్పపాత ద్విజోత్తమ ।
అగ్ని ష్వాత్తాః పితృగణా జాతాః పితృగణా స్తతః ॥
భిన్నాంజన నిభాస్సర్వే ఫుల్లరా జీవలోచనాః ।
నితాంత యతయః పుణ్యాస్సంసార విముఖాః పరే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

అట్టి నేను ఆ శివుని మాటను విని రెండు రెట్లు అధికముగా సిగ్గుచెందితిని. క్షణములో నా శరీరమంతయూ చెమటతో నిండెను.(46) ఓ మునీ! మనోహర రూపిణి యగు ఆ సంధ్యను పట్టుకొన వలెననే కోరిక ఉన్ననూ, నేను శివుని భయముచే నిగ్రహించుకొని ఇంద్రియ వికారమును విడిచి పెట్టితిని (47). ఓ ద్విజశ్రేష్ఠా! నా శరీరము నుండి జారిన చెమట నీటి నుండి అగ్నిష్వాత్తులనే పితృదేవతలు, మరియు ఇంకో పితరులు జన్మించిరి (48). వారందరు కాటుక పొడివలె నుండిరి. వారి నేత్రములు వికసించిన పద్మముల వలె నుండెను. ఆ పుణ్యాత్ములు గొప్ప యతి శ్రేష్ఠులు. వారు సంసారము నందు విరక్తి గల మహానుభావులు.

సహస్రాణాం చతుష్షష్టి రగ్ని ష్వాత్తాః ప్రకీర్తితాః ।
షడశీతి సహస్రాణి తథా బర్హిషదో మునే ॥
ఘర్మాంభః పతితం భూమౌ తదా దక్ష శరీరతః ।
సమస్త గుణ సంపన్నా తస్మా జ్జాతా వరాంగనా ॥
తన్వంగీ సమమధ్యా చ తనురో మావలీ శ్రుతా ।
మృద్వంగీ చారుదశనా నవ కాంచన సుప్రభా ॥
సర్వావయ వరమ్యా చ పూర్ణ చంద్రాన నాంబుజా ।
నామ్నా రతిరితి ఖ్యాతా మునీనా మపి మోహినీ ॥

ఓ మహర్షీ! అగ్ని ష్వాత్తుల సంఖ్య అరవై నాలుగు వేలు. బర్హిషదుల సంఖ్య ఎనభై ఆరు వేలు (50). అపుడు దక్షుని శరీరము నుండి చెమట నీరు భూమిపై బడెను. పానీ నుండి సమస్త గుణములతో కూడిన ఒక శ్రేష్ఠ యువతి జన్మించెను. ఆమె సుందరమగు అవయవములను, సమమైన నడుమును, సన్నని రోమ పంక్తిని కలిగియుండెను. ఆమె అవయవములు మృదువుగా నుండెను. ఆమె దంతములు సుందరముగా నుండెను. ఆమె మెరుగుపెట్టిన బంగారము వలె కాంతులీనెను (52). ఆమె అన్ని అవయవముల యందు రమ్యముగా నుండెను, ఆమె ముఖము పున్నమి నాటి చంద్రుని బోలియుండెను. మునులను కూడ మోహింపజేయు ఆమెకు రతి యని పేరు (53).

మరీచి ప్రముఖా ష్షడ్వై నిగృహీతేంద్రియ క్రియాః ।
ఋతే క్రతుం వసిష్ఠం చ పులస్త్యాంగి రసౌ తథా ॥
క్రత్వాదీనాం చతుర్ణాం చ బీజం భూమౌ పపాత చ ।
తేభ్యః పితృగణా జాతా అపరే మునిసత్తమ ॥
సోమపా ఆజ్యపా నామ్నా తథైవాన్యే సుకాలినః ।
హవిష్మంత స్సుతాస్సర్వే కవ్య వాహాః ప్రకీర్తితాః ॥
క్రతోస్తు సోమపాః పుత్రా వసిష్ఠాత్కాలిన స్తథా ।
ఆజ్యపాఖ్యాః పులస్త్యస్య హవిష్మం తోంగిరస్సుతాః ॥

క్రతు, వసిష్ఠ పులస్త్య, అంగిరసులను మినహాయించి, మరీచి మొదలగు ఆర్గురు(?) ఋషులు ఇంద్రియ వికారమును నిగ్రహించగలిగిరి , క్రతువు మొదలగు ఆ నలురు ఋషుల బీజము భూమిపై పడెను. ఓ మునిశ్రేష్ఠా! అప్పుడు మరి కొందరు పితృగణములు జన్మించిరి (55). సోమపులు, ఆజ్యపులు, సుకాలులు, మరియు హవిష్మంతులని వారి పేర్లు. వీరందరికీ హవిర్భాగములను (కవ్యము) అందజేయు అగ్ని కవ్యవాహుడనబడును (56), క్రతువు నుండి సోమపులు, వసిష్ఠుని నుండి కాలులు అను పుత్రులు జన్మించిరి. పులస్త్యుని సుతులు ఆజ్యపులనియు, అంగీరసుని సుతులు హవిష్మంతులనియు అనబడుదురు .

జాతేషు తేషు విప్రేంద్ర అగ్ని ష్వాత్తాది కేష్వథ ।
లోకానాం పితృవర్గేషు కవ్యవాట్ స సమంతతః ॥
సంధ్యా పితృ ప్రసూర్భూత్వా తదుద్దేశయుతాఽ భవత్ ।
నిర్దోషా శంభు సందృష్టా ధర్మ కర్మ పరాయణా ॥
ఏతస్మిన్నంతరే శంభురను గృహ్యాఖిలాన్ ద్విజాన్ ।
ధర్మం సంరక్ష్య విధి వదంతర్ధానం గతో ద్రుతమ్ ॥
అథ శంకర వాక్యేన లజ్జితోఽహం పితామహః ।
కందర్పాయా కోపితం హి భ్రుకుటీ కుటిలాననః ॥

ఓ విప్ర శ్రేష్ఠా! అగ్ని ష్వాత్తులు మొదలగు ఈ పితృ దేవతలు జన్మించగా, వారందరికి మానవులు సమర్పించే హవ్యములను సమర్పించు అగ్ని కవ్యవాట్ అయినాడు (58), బ్రహ్మ కుమార్తెయగు సంధ్య తండ్రి గుణములను పుణికి పుచ్చుకొనెను. శంభునిచే చూడబడిన ఆమె దోషములు లేనిదై, ధర్మ బద్ధమగు కర్మలయందు అభిరుచి గలదై యుండెను (59), ఇంతలో శంభుడు ఆ ఋషులనందరిని అనుగ్రహించి, ధర్మమును యథావిధిగా సంరక్షించి, వెంటనే అంతర్ధానము జెందెను (60), అపుడు పితామహుడనగు నేను శంకరుని మాటలచే సిగ్గు చెందియుంటిని. మన్మథునిపై కోపము కలిగి నా కనుబొమలు ముడివడెను (61).

దృష్ట్వా ముఖమభిప్రాయం విదిత్వా సోఽపి మన్మథః ।
స్వబాణాన్ సంజహారాశు భీతః పశుపతేర్మునే ॥
తతః కోప సమాయుక్తః పద్మయోనిరహం మునే ।
అజ్వలం చాతి బలవాన్ దిధక్షురివ పావకః ॥
భవనేత్రాగ్ని నిర్దగ్ధః కందర్పో దర్పమోహితః ।
భవిష్యతి మహాదేవే కృత్వా కర్మ సుదుష్కరమ్ ॥
ఇతి వేధా స్త్వహం కామ మక్షయం ద్విజసత్తమ ।
సమక్షం పితృ సంఘస్య మునీనాం చ యతాత్మనామ్ ॥
ఇతి భీతో రతిపతి స్తత్క్షణాత్త్యక్త మార్గణః ।
ప్రాదుర్బభూవ ప్రత్యక్షం శాపం శ్రుత్వాతి దారుణమ్ ॥

ఆ మన్మథుడు నా ముఖమును చూచి నా అభిప్రాయమును గ్రహించెను. ఓ మునీ! ఆతడు శివునకు భయపడి వెంటనే తన బాణములనుపసంహరించెను (62). ఓ మహర్షీ! గొప్ప బలము గలవాడను, పద్మము నుండి పుట్టిన వాడను అగు నేను అప్పుడు కోపముతో నిండి సర్వమును తగులబెట్టు అగ్ని వలె మండి పడితిని (63). గర్వముచే మోహితుడై యున్న ఈ మన్మథుడు మహాదేవుని యందు చేయ శక్యము కాని కర్మను చేయబూని, ఆయన నేత్రము నుండి బయల్వెడలిన అగ్నిచే దహింపబడగలడు(64). ఓ ద్విజశ్రేష్ఠా! నేను ఈ తీరున, యతీశ్వరులగు మునులు, పితృదేవతలు చూచుచుండగా, కాముని శపించితినీ (65). కాముడు భయపడి వెంటనే బాణములను ఆవల పారవేసి, అతి దారుణమగు ఈ శాపమును విన్న వెంటనే నా ఎదుట ప్రత్యక్షమాయెను.

బ్రహ్మాణం మాముహ చేదం సదక్షా దిసుతం మునే ।
శృణ్వతాం పితృ సంఘానాం సంధ్యాయాశ్చ విగర్వధీః ॥

ఓ మహర్షీ! దక్షుడు మొదలగు కుమారులతో కూడియున్న బ్రహ్మతో (నాతో) గర్వము తొలగిన బుద్ధిగల కాముడు, పితృదేవతలు, సంధ్య వింటూ ఉండగా, ఇట్లు పలికెను.

కామ ఉవాచ ।

కిమర్థం భవతా బ్రహ్మన్ శప్తోఽహమతి దారుణమ్ ।
అనాగాస్తవ లోకేశ న్యాయ్య మార్గాను సారిణః ॥
త్వయా చోక్తం ను మత్కర్మ యత్త ద్బ్రహ్మన్ కృతం మయా ।
తత్ర యోగ్యో న శాపో మే యతో నాన్యత్ కృతం మయా
అహం విష్ణుస్తథా శంభుస్సర్వే త్వచ్ఛర గోచరాః ।
ఇతి యద్భవతా ప్రోక్తం తన్మయాపి పరీక్షితమ్ ॥
నాపరాధో మమాప్యత్ర బ్రహ్మన్మయి నిరాగసి ।
దారుణస్సమయశ్చైవ శాపో దేవ జగత్పతే ॥

బ్రహ్మా నీవు నన్ను మిక్కిలి దారుణముగా శపించుటకు కారణమేమి? ఓ లోక ప్రభూ! నీవు చేయు పనులు పాపరహితములు, న్యాయ్య మార్గమును అనుసరించునవి అయి ఉండును (68). నేను చేయవలసిన పనిని నీవు నిర్దేశించితివి. ఓ బ్రహ్మా! నేను దానినే చేసితిని, ఆ విషయములో నాకు శాపము నీయదగదు. నేను నీవు చెప్పిన దానికంటే భిన్నమగు పనిని చేయలేదు (69). నేను, విష్ణువు, శంభుడు, అందరు నీ బాణములకు వశులగుదురు అని నీవు చెప్పిన మాటను మాత్రమే నేను పరీక్షించితిని (70). ఓ బ్రహ్మా! దీనిలో నా అపరాధము లేదు. ఓ దేవా! జగత్ప్రభూ! తప్పును చేయని నాకు దారుణమగు శాపమునిచ్చితివి .

బ్రహ్మోవాచ ।

ఇతి తస్య వచశ్శ్రుత్వా బ్రహ్మాహం జగతాం పతిః ।
ప్రత్యవోచం యతాత్మానం మదనం దమయ న్మహుః ॥
ఆత్మజా మమ సంధ్యేయం యస్మాదేతత్స కామతః ।
లక్ష్మీకృతోఽహం భవతో తతశ్శాపో మయా కృతః ॥
అధునా శాంతరోషోఽహం త్వాం వదామి మనో భవ ।
శృణుష్వ గత సందేహస్సుఖీ భవ భయం త్య జ ॥
త్వం భస్మ భూత్వా మదన భర్గలో చన వహ్నినా ।
తథైవాశు సమం పశ్చా చ్ఛరీరం ప్రాపయిష్యతి ॥
యదా కరిష్యతి హరోంఽజసా దార పరిగ్రహమ్ ।
తదా స ఏవ భవతశ్శరీరం ప్రాపయిష్యతి ॥

బ్రహ్మా ఇట్లు పలికెను –

మన్మథుని ఈ మాటలను విని, జగత్ప్రభువు బ్రహ్మా అగు నేను ఆత్మ నియంత్రణము గల మన్మథుని అనేక పర్యాయములు నిగ్రహించి ఇట్లు బదులిడితిని (72). ఈ సంధ్య నాకు కుమార్తె. నేను ఈమె యందు కామ వికారమును పొందునట్లు నీవు నన్ను నీ బాణములకు లక్ష్యము చేసితివి. అందువలననే, నేను శాపము నిచ్చితినీ (73). ఇపుడు నా కోపము తగ్గినది. ఓ మన్మథా! నేను చెప్పు మాటలను వినుము. నీ సందేహములు తొలగును. నీవు సుఖివి కమ్ము, భయమును వీడుము (74), మన్మథా! శివుని నేత్రము నుండి వచ్చిన అగ్ని నిన్ను భస్మము చేయును, ఆ తరువాత నీవు శీఘ్రముగా మరల శరీరమును పొందగలవు (75). శివుడు తన ఇచ్చచే భార్యను స్వీకరించి, ఆయనయే నీకు శరీరము కలుగునట్లు చేయగలడు.

ఏవ ముక్త్వాథ మదన మహం లోక పితామహః ।

అంతర్దధే మునీంద్రాణం మానసానాం ప్రపశ్యతామ్ ॥

ఇత్యేవం మే వచశ్శ్రుత్వా మదనస్తేఽపి మానసాః।

సంబభూవుస్సు తాస్సర్వే సుఖినోఽరం గృహం గతాః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే కామ శాపానుగ్రహో నామ తృతీయోఽధ్యాయః॥

లోక పితామహుడనగు నేను మునీశ్వరులు, మానసపుత్రులు చూచుచుండగా, ఇట్లు పలికి అంతర్ధానమును చెందితిని (77). ఈ నా మాటలను విని, మన్మథుడు, మరియు మానస పుత్రులు అందరు సుఖమును పొంది, శీఘ్రమే గృహములకు వెడలిరి (78).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండములో కామశాపాను గ్రహములనే మూడవ అధ్యాయము ముగిసినది.

4 – కామ వివాహము

నారద ఉవాచ ।

విష్ణుశిష్య మహా ప్రాజ్ఞ విధే లోకకర ప్రభో ।
అద్భుతేయం కథా ప్రోక్తా శివలీలా మృతాన్వితా ॥
తతః కిమభవత్తాత చరితం తద్వదా ధునా ।
అహం శ్రద్ధాన్విత శ్శ్రోతుం యది శంభు కథా శ్రయమ్ ॥

నారదుడిట్లు పలికెను –

ఓ విష్ణుశిష్యా! నీవు గొప్ప ప్రాజ్ఞుడవు. హే విధే! నీవు లోకములను సృష్టించితివి. హే ప్రభో! శివుని లీలలు అనే అమృతముతో కూడిన ఈ అద్భుతమగు గాథను చెప్పితివి. తండ్రీ! ఆ తరువాత ఏమైనది? ఆ వృత్తాంతమును ఇప్పుడు చెప్పుము. నేను శంభుని గాథను వినుటయందు శ్రద్ధ గల వాడను .

బ్రహ్మోవాచ ।

శంభౌ గతే నిజస్థానే వేధస్యం తర్హితే మయి ।
దక్షః ప్రాపథ కందర్పం సంస్మరన్ మమ తద్వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

శంభుడు తన స్థానమునకు వెళ్లెను. బ్రహ్మనగు నేను అంతర్ధానము చెందితిని. అప్పుపుడు దక్షుడు నా ఆ మాటను స్మరించుచూ, మన్మథునితో నిట్లనెను (3).

దక్ష ఉవాచ ।

మద్దేహ జేయం కందర్ప సద్రూప గుణసంయుతా ।
ఏనాం గృహ్ణీష్వ భార్యార్థం భవతస్సదృశీం గుణైః ॥
ఏషా తవ మహాతేజా స్సర్వదా సహచారిణీ ।
భవిష్యతి యథాకామం ధర్మతో వశవర్తినీ ॥

దక్షుడిట్లు పలికెను –

ఓ మన్మథ! ఈమె నా దేహము నుండి పుట్టినది. మంచి రూపము, గుణములు కలది. ఈమె గుణములలో నీకు తగినది. ఈమెను భార్యగా స్వీకరింపుము. గొప్ప తేజస్వినియగు ఈమె సదా నీకు తోడుగా నుండును. ఈమె నిన్ను ప్రేమించును. నీకు అనుకూలముగా నుండి ధర్మమును పాలించగలదు (5).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా ప్రదదౌ తస్మై దేహ స్వేదాంబు సంభవామ్ ।
కందర్పాయా గ్రతః కృత్వా నామ కృత్వా రతీతి తామ్ ॥
వివాహ్య తాం స్మరస్సోఽపి ముమోదా తీవ నారద ।
దక్షజాం తనయాం రమ్యాం మునీనమపి మోహినీమ్ ॥
అథ తాం వీక్ష్య మదనో రత్యాఖ్యాం స్వస్త్రియం శుభామ్ ।
ఆత్మా గుణేన విద్ధోసౌ ముమోహ రతి రంజితః ॥
క్షణ ప్రదాఽ భవత్కాంతా గౌరీ మృగదృశీ ముదా ।
లోలా పాంగ్యథ తస్యైవ భార్యా చ సదృశీ రతౌ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ధక్షుడు ఇట్లు పలికి తన దేహము యొక్క చేమటనుండి పుట్టిన ఆమెకు గతి◌ేరియను నామకరణము చేసి ఆమెను కందర్పుని ఎదుట నిలిపి సమర్పించెను (6). ఓ నారదా! సుందరి, మునులను కూడ మోహింపజేయునది అగు ఆ దక్షపుత్రిని వివాహమాడి మన్మథుడు మిక్కిలి ఆనందించెను (7). అపుడు మన్మథుడు రతి అనే శోభాయుక్తమగు తన భార్యను చూచి, అనురాగముచే నిండిన మనస్సు గలవాడై, తన బాణములచే తానే కొట్టబడినవాడై, మోహమును పొందెను (8), గౌరవర్ణము గలది, లేడికన్నులు గలది, చంచలమగు ఓర చూపులు గలది, సుందరీ అగు ఆ మన్మథుని భార్య అతనితో సమమైన అనురాగము గలదియై, ఆతనికి ఉత్సవమును కలిగించేను

తస్యా భ్రూయుగలం వీక్ష్య సంశయం మదనోఽకరోత్ ।
ఉత్పాదనం మత్కోదండం విధా త్రాస్యాం నివేశితమ్ ॥
కటాక్షాణా మాశుగతిం దృష్ట్వా తస్యా ద్విజోత్తమ ।
ఆశు గంతుం నిజాస్త్రాణాం శ్రద్దధే న చ చారుతామ్ ॥
తస్యాస్స్వ భావ సురభి ధీర శ్వాసానిలం తథా ।
అఘ్రాయ మదన శ్శ్రద్ధాం త్యక్తహన్మల యాంతికే ॥
పూర్ణేందు సదృశం వక్త్రం దృష్ట్వా లక్ష్మ సులక్షితమ్ ।
న నిశ్చికాయ మదనో భేదం తన్ముఖ చంద్రయోః ॥

ఆమె కను బొమలను చూచి, 'బ్రహ్మ నా ధనస్సును లాగుకొని ఈమె కనుబొ◌ొమలను మలచినాడా యేమి?' అని మన్మథుడు సందేహపడెను (10). ఓ ద్విజశ్రేష్ఠా! ఆతడు ఆమె యొక్క వేగము గల చూపులను పరికించి, తన అస్త్రముల యందు శ్రద్ధను శీఘ్రమే కోల్పోయెను. ఆమె ఇతర సౌందర్యమునైననూ ఆతడు పరికించలేదు (11). స్వభావ సిద్ధముగా పరిమళము గల ఆమె యొక్క నిటారైన శ్వాస వాయువును అఘ్రాణించి మన్మథుడు మలయమారుతము నందు విశ్వాసమును విడిచిపెట్టెను (12), పూర్ణిమ నాటి చంద్రుని బోలియున్న, చిన్న మచ్చతో శోభించే ఆమె ముఖమును చూచి, మన్మథుడు ఆమె ముఖమునకు, చంద్రునకు గల భేదమును ఎరుంగ లేకపోయెను (13).

సువర్ణ పద్మకలి కాతుల్యం తస్యాః కుచద్వయమ్ ।
రేజే చూచుక యుగ్మేన భ్రమరేణేవ వేష్టితమ్ ॥
దృఢీపీనోన్నతం తస్యాస్స్త నమధ్యం విలంబినీమ్ ।
ఆనాభి ప్రతలం మాలాం తన్వీం చంద్రాయితాం శుభమ్ ॥
జ్యాం పుష్ప ధనుషః కామః షట్పదావలి సంభ్రమామ్ ।
విసస్మార చ యస్మాత్తాం విసృజ్యైనాం నిరీక్షతే ॥
గంభీర నాభి రంధ్రాంత శ్చతుః పార్శ్వత్వగా వృతమ్ ।
ఆననాబ్జేఽ క్షణ ద్వంద్వ మారక్తక ఫలం యథా ॥

బంగరు పద్మముల మొగ్గల వంటి ఆమె కుచ ద్వయము భ్రమరములు వాలినవా యన్నట్లున్న చూచుకములతో ప్రకాశించెను (14). దృఢముగా బలిసి ఎత్తుగా నున్న ఆమె స్తనముల మధ్యలో నాభి గహ్వరము వరకు వెన్నెల వలె తెల్లనైన సన్నని నూల వ్రేలాడుచుండెను. శుభకరమగు (15) ఆ మాలను నిరీక్షించుచూ, మన్మథుడు తుమ్మెదల పంక్తిచే నిర్మితమై అల్ల కల్లోలముగా నున్న పుష్ప ధనస్సు యొక్క నారిత్రాటిని మరిచిపోయెను (16), అన్ని వైపుల మృదువగు చర్మముచే ఆవరింప బడియున్న నాభీరంధ్రము లోతుగనున్నది. పద్మము వంటి ఆమె ముఖమునందలి రెండు కన్నులు ఎర్రని ఫలముల వలె ప్రకాశించుచున్నవి.

క్షీణాం మధ్యేన వపుషా నిసర్గాష్టా పదప్రభా ।
రుక్మవేదీవ దదృశే కామేన రమణీ హి సా ॥
రంభా స్తంభాయతం స్నిగ్ధం యదూరు యుగలం మృదు ।
నిజశక్తి సమం కామో వీక్షాం చ క్రే మనోహరమ్ ॥
ఆరక్త పార్ష్ణి పాదాగ్ర ప్రాంతభాగం పదద్వయమ్ ।
అను రాగమివానేన మిత్రం తస్యా మనో భవః ॥
తస్యాః కరయుగం రక్తం నఖరైః కింశు కోపమైః ।
వృత్తాభి రంగులీ భిశ్చ సూక్ష్మా గ్రా భిర్మనో హరమ్ ॥

సన్నని నడుము గలది, సహజముగా బంగరు వన్నె గలది అగు ఆ రమణి మన్మథునకు బంగరు వేదిక వలె కన్పట్టెను (18). అరటి బోదెల వలె పొడవైనది, స్నిగ్ధ మృదు మనోహరము అగు ఆమె యొక్క ఊరు ద్వంద్వమును చూచి మన్మథుడు తన సమ్మోహన శక్తితో సమమైనదిగా భావించెను (19). ఆమె రెండు పాదముల అగ్రములు, మధ్య భాగము, మడమలు మిక్కిలి ఎర్రగా నుండి, ఆమెకు ప్రియుడగు మన్మథుని యందు గల అనురాగము వాటి యందు ప్రకటమైనదో అన్నట్లుండెను (20). ఆమె చేతులు ఎర్రగా నుండి, చిగుళ్ల వంటి గోళ్లతో, గుండ్రని సన్నని అగ్రములు గల వ్రేళ్లతో మనోహరముగా నుండెను (21).

తద్బాహుయుగలం కాంతం మృణాల యుగలా యతమ్ ।

మృదు స్నిగ్ధం చిరం రాజత్కాంతి లోహ ప్రవాలవత్ ॥

నీల నీరద సంకాశః కేశపాశో మనోహరః ।

చమరీ కాలభరవద్వి భాతి స్మ స్మరప్రియః ॥

ఏతా దృశీం రతిం నామ్నా ప్రాలేయాద్రి సముద్భవామ్ ।

గంగామివ మహాదేవో జగ్రా హోత్ఫుల్ల లోచనః ॥

చక్రపద్మాం చారు బాహు మృణాల శకలాన్వితమ్ ।

భ్రూయుగ్మ విభ్రమ వ్రాత తనూర్మి పరిరాజితామ్ ॥

సుందరములు, మృదువైనవి, స్నిగమైనవి అగు ఆమె బాహువులు తామర తూడుల వలె పొడవుగా నుండి బంగారు వన్నెతో పగడముల కాంతులతో అతిశయించి ప్రకాశించెను (22). నల్లని మేఘముల వలె మనస్సును హరించే ఆమె కేశపాశము చమరీ మృగము యొక్క గుబురైన తోకవలె భాసించెను (23). వికసించిన నేత్రములు గల మన్మథుడు ఆ రతీ దేవిని, మహాదేవుడు హిమవత్పర్వతము నుండి పుట్టిన గంగను వలె స్వీకరించెను (24). ఆమె స్తనములనే పద్మములు కలిగినది, సుందర బాహువులనే తామర తూడులు గలది, కనుబొమల విరుపుల వరుసలనే పిల్ల కెరటములతో ప్రకాశించునది అగు సరస్సువలె విరాజిల్లెను.

కటాక్ష పాత తుంగౌఘం స్వీయ నేత్రోత్ప లాన్వితామ్ ।

తనులో మాంబు శైవాలం మనో ద్రుమ విలాసినీమ్ ॥

నిమ్ననాభి ప్రదాం క్షామాం సర్వాంగర మణీయకామ్ ।

సర్వలావణ్య సదనాం శోభమానాం రమామివ ॥

ద్వాదశా భరణై ర్యుక్తాం శృంగారైష్షోడ శైర్యుతామ్ ।

మోహినీం సర్వలోకానాం భాసయంతీం దిశో దశ ॥

ఇతీ తాం మదనో వీక్ష్య రతిం జగ్రాహ సోత్సుకః ।

రాగా దుపస్థితాం లక్ష్మీం హృషీ కేశ ఇవో త్తమామ్ ॥

ఆమె వాడి చూపులనే గొప్ప ప్రవాహము గలది, నేత్రములనే నల్ల కలువలు గలది, సన్నని రోమావళి అనే నీటి నాచు గలది, మనో వృత్తులనే వృక్షములతో (ఒడ్డుపై నున్నవి) ప్రకాశించునది (26), లోతైన నాభి అనే సరస్సు గలది అగు నది వలె ప్రకాశించెను. సన్నని ఆ యువతి సర్వావయవముల యందు రమణీయముగా నుండెను. లావణ్యము ఆమె యందు నివాసముండెను, ఆమె లక్ష్మీవలె ప్రకాశించెను (27). పన్నెండు ఆ భరణములను ధరించి, పదునారు అలంకారములను చేసుకొని, సర్వ లోకములను మోహింప జేయుచూ, పది దిక్కులను ప్రకాశింపజేయుచున్న (28) ఆ రతిని చూచి, ప్రేమతో దగ్గరకు వచ్చిన ఉత్తమమగు లక్ష్మిని విష్ణువు వలె, మన్మథుడు ఆమెను ఉత్సాహముతో స్వీకరించెను (29).

సోవాచ చ తదా దక్షం కామో మోద భవాత్తతః ।
విస్మృత్య దారుణం శాపం విధిదత్తం విమోహితః ॥
తదా మహోత్సవస్తాత బభూవ సుఖ వర్ధనః।
దక్షః ప్రీత తరశ్చాసీన్ముముదే తనయా మమ ॥
కామోఽ తీవ సుఖం ప్రాప్య సర్వదుఃఖ క్షయం గతః ।
దక్షజాపి రతిః కామం ప్రాప్య చాపి జహర్ష హ॥
రరాజ చ తయా సార్ధం భిన్న శ్చారు వచస్స్మరః ।
జీమూత ఇవ సంధ్యాయాం సౌదామిన్యా మనోజ్ఞయా ॥
ఇతి గతి పతిరుచ్చై రోహయుక్తో రతిం తాం హృదుషరీ జగృహే వై యోగ దర్శీవ విద్యామ్ ॥
రతిరపి పతిమగ్ర్యం ప్రాప్య సా చాపి రేజే హరిమివ కమలా వై పూర్ణ చంద్రో పహాస్యా ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే కామ వివాహ వర్ణనం నామ చతుర్థోఽధ్యాయః ॥

అపుడు మిక్కిలి మోహితుడై యున్న మన్మధుడు బ్రహ్మచే ఈయబడిన దారుణమగు శాపమును ఆనందములో నుండుటచే మరచి, దక్షునితో చెప్పలేదు . వత్సా! అపుడు సుఖమును వర్ధిల్ల జేయు మహోత్సవము ప్రవర్తిల్లెను. తన కుమార్తె యొక్క ఆనందమును చూచి, దక్షుడు మిక్కిలి సంతసిల్లెను. కాముడు మిక్కిలి సుఖమును పొందెను. అతని దుఃఖములన్నియూ తొలగిపోయేను. దక్షుని కుమార్తె యగు రతీ కూడ కాముని పొంది ఆనందించేను. సుందరముగా మాటలాడు మన్మథుడు ఆమెతో గూడి, సంధ్యాకాలము నందు సుందరమగు మెరపుతో గూడిన మేఘము వలె ప్రకాశించెను మిక్కిలి మోహముతో కూడిన మన్మథుడు రతినీ, యోగి ఆత్మ విద్యను వలె, హృదయ సింహాసనమునందధిష్ఠింప జేసెను. పూర్ణచంద్రుని వంటి ముఖము గల లక్ష్మి హరిని వలె, రతి గొప్ప భర్తను పొంది మిక్కిలి ప్రకాశించెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహిత యందు రెండవది యగు సతీ ఖండములో కామ వివాహ వర్ణనమనే నాల్గవ అధ్యాయము ముగిసినది.

5 - సంధ్య యొక్క చరిత్ర

సూత ఉవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య బ్రహ్మణో మునిసత్తమః ।
స ముదోవాచ సంస్మృత్య శంకరం ప్రీతమానసః ॥

సూతుడిట్లు పలికెను -

మునిశ్రేష్ఠుడగు నారదుడు బ్రహ్మ యొక్క ఈ మాటలను విని, సంతసించిన మనస్సు గలవాడై, శంకరుని స్మరించి అనందముతో నిట్లనెను.

నారద ఉవాచ ।

బ్రహ్మన్ విధే మహాభాగ విష్ణు శిష్య మహామతే ।
అద్భుతా కథితా లీలా త్వయా చ శశి మౌలినః ॥
గృహీతదారే మదనే హృష్టే హి స్వగృహం గతే ।
దక్షే చ స్వగృహం యాతే తథా హి త్వయి కర్తరి ॥
మానసేషు చ పుత్రేషు గతేషు స్వస్వధామసు ।
సంధ్యా కుత్ర గతా సా చ బ్రహ్మపుత్రీ పితృ ప్రసూః ॥
కిం చకార చ కేనైవ పురుషేణ వివాహితా ।
ఏతత్సర్వం విశేషేణ సంధ్యాయాశ్చ రితం వద॥

నారదుడిట్లు పలికెను -

హే బ్రహ్మన్ ! విధీ ! మహాత్మా ! విష్ణు శిష్యా ! మహా ప్రాజ్ఞా ! నీవు చంద్ర శేఖరుని అద్భుత లీలను చెప్పితివి (2), మన్మథుడు వివాహమాడి ఆనందముతో తన గృహమునకు వెళ్లగా, దక్షుడు తన గృహమును చేరుకొనగా జగత్కర్తవగు నీవు కూడ గృహమును పొందగా(3), మానస పుత్రులు కూడ తమ తమ ధామములకు చేరుకొనగా, బ్రహ్మ పుత్రి, పితృ దేవతలకు తల్లి అగు సంధ్య ఎచటకు వెళ్లెను ? (4) ఆమె ఏమి చేసెను ? ఏ పురుషుని వివాహమాడెను ? నీవు సంధ్య యొక్క చరిత్ర నంతనూ విస్తారముగా చెప్పుము.

సూత ఉవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్తస్య బ్రహ్మ పుత్రస్య ధీమతః ।
సంస్మృత్య శంకరం భక్త్యా బ్రహ్మో ప్రోవాచ తత్త్వవిత్ ॥

సూతుడిట్లు పలికెను -

బుద్ధిమంతుడు బ్రహ్మపుత్రుడునగు ఆ నారదుని మాటను విని, తత్త్వవేత్తయగు బ్రహ్మ భక్తితో శంకరుని స్మరించి ఇట్లు పలికెను.

బ్రహ్మోవాచ ।

శృణు త్వం చ మునే సర్వం సంధ్యాయాశ్చ రితం శుభమ్ ।

యచ్ఛృత్వా సర్వకామిన్య స్సాధ్వ్యస్స్యు స్సర్వదా మునే ॥

సా చ సంధ్యా సుతా మే హి మనో జాతా పురాఽ భవత్ ।

తపస్తప్త్వా తనుం త్యక్త్వా సైవ జాతా త్వరుంధతీ ॥

మేధాతి థేస్సుతా భూత్వా ముని శ్రేష్ఠస్య ధీమతీ ।

బ్రహ్మ విష్ణు మహేశాన వచనా చ్చరిత వ్రతా ॥

వవ్రే పతిం మహాత్మానం వసిష్ఠం శంసిత వ్రతమ్ ।

పతివ్రతా చ ముఖ్యా భూద్వంద్యా పూజ్యా త్వభీషణా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ ! శుభకరమగు సంధ్య యొక్క చరితమును నీవు పూర్తిగా వినుము. ఓ మునీ ! దీనిని ఎల్లవేళలా వినే స్త్రీ లందరు సాధ్వీమణులగుదురు. ఆ సంధ్య ముందుగా నాకు కుమార్తెయై పుట్టెను. ఆమె తపస్సును చేసి, శరీరమును వీడి అరుంధతియై జన్మించెను. బుద్ధి మంతురాలగు ఆమె గొప్ప ముని యగు మేధా తిథికి కుమార్తెయై జన్మించెను. గొప్ప నిష్ఠ గల ఆమె బ్రహ్మ విష్ణు మహేశ్వరుల మాటచే మహాత్ముడు, ప్రశంసింప దగిన తపోనిష్ఠుడునగు వసిష్ఠుని భర్తగా వరించెను. మంచి మనసు గల ఆమె పతివ్రతలలో శ్రేష్ఠురాలై జగత్తునకు నమస్కరింపదగిన పూజ్యురాలు ఆమెను.

నారద ఉవాచ ।

కథం తయా తపస్తప్తం కిమర్థం కుత్ర సంధ్యయా ।

కథం శరీరం సా త్యక్త్వాఽ భవన్మే ధాతిథే స్సుతా ॥

కథం వా విహితం దేవైర్బ్రహ్మ విష్ణు శివైః పతిమ్ ।

వసిష్ఠం తు మహాత్మానం సంవవ్రే శంసిత వ్రతమ్ ॥

ఏతన్మే శ్రోష్యమాణాయ విస్తరేణ పితామహ ।

కౌతూహల మరుంధత్యాశ్చరితం బ్రూహి తత్త్వతః ॥

నారదుడిట్లు పలికెను -

ఆ సంధ్య తపస్సును ఎచట, ఎందుకొరకు, ఎట్లు చేసెను? అనే ఎట్లు శరీరమును వీడి మేధాతిథి కుమార్తెగా జన్మించెను? బ్రహ్మ విష్ణు శివులచే నిర్ణయింపబడిన వాడు, ప్రశంసింపదగిన తపో నిష్ఠ గలవాడు, మహాత్ముడు అగు వసిష్ఠుని ఆమె భర్తగా ఎటు వరించెను? ఓ పితామహా ! నేను ఈ అరుంధతీ చరిత్రను విన గోరుచున్నాను. ఉత్కంఠ గల నాకు ఈ చరిత్ర సారమును విస్తరముగా చెప్పుము.

బ్రహ్మోవాచ ।

అహం స్వతనయాం సంధ్యాం దృష్ట్వా పూర్వమ థాత్మనః ।
కామాయాశు మనోఽ కార్షం త్యక్త్వా శివ భయాచ్చ సా ।
సంధ్యా యాశ్చలితం చిత్తం కామబాణ విలో డితమ్ ।
ఋషీణామపి సంరుద్ధ మానసానాం మహాత్మనామ్ ॥
భర్గస్య వచనం శ్రుత్వా సోపహాసం చ మాం ప్రతి ।
ఆత్మనశ్చలి తత్వం వై హ్యమర్యాద మృషీన్ ప్రతి ॥
కామస్య తాదృశం భావం మునిమోహకరం ముహుః ।
దృష్ట్వా సంధ్యా స్వయం తత్రోపయమా యాతి దుఃఖితా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

పూర్వము నేను నా కుమార్తె యగు సంధ్యను చూచి వెంటనే ఆమెను కామించితిని. కాని శివుని భయము వలన అధర్మమును వీడితిని, మన్మథుడు బాణములచే ప్రహారము చేయగా, సంధ్య యొక్క మనస్సు చలించెను. మనో నిగ్రహము గలవారు, మహాత్ములునగు ఋషులకు కూడా మనో వికారము కలిగెను. శివుడు నాతో పరిహాస పూర్వకముగ పలికిన మాటలను సంధ్య విన్నది. తాను పొందిన మనో వికారమును, ఋషుల విషయములో జరిగిన అమర్యాదను కన్నది మునులకు కూడా మోహమును కలిగించే కాముని సామర్థ్యమును పరిశీలించినది. ఆమె మిక్కిలి దుఃఖితురాలై అచట నుండి వెళ్లిపోయెను.

తతస్తు బ్రహ్మణా శప్తే మదనే చ మయా మునే ।
అంతర్భూతే మయి శివే గతే చాపి నిజాస్పదే ॥
అమర్ష వశమా పన్నా సా సంధ్యా మునిసత్తమ ।
మమ పుత్రీ విచార్యైవం తదా ధ్యాన పరాఽ భవత్ ॥
ధ్యాయంతీ క్షణమేవాశు పూర్వం వృత్తం మనస్వినీ ।
ఇదం విమమృశే సంధ్యా తస్మిన్ కాలే యథోచితమ్ ॥

ఓ మహర్షీ ! నేను మన్మథుని శపించి అంతర్ధానమైతిని. శివుడు తన ధామకు వెళ్లెను. ఓ మహర్షీ ! ఆ సంధ్య జరిగిన వృత్తాంతమును సహించలేక పోయెను. నా కుమార్తె యగు సంధ్య అపుడు ఇట్లు తలపోసి, ధ్యానమగ్నురాలు ఆయెను. అభిమాన వతియగు ఆ సంధ్య జరిగిన వృత్తాంతమును ధ్యానము చేయు చున్నదై, ఆ కాలమునకు ఉచితమగు విధానములో, ఇట్లు విమర్శ చేసుకొనెను.

సంధ్యో వాచ ।

ఉత్పన్న మాత్రాం మాం దృష్ట్వా యువతిం మదనేరితః ।
అకార్షీత్సాను రాగోఽయమభిలషం పితా మమ ॥
పశ్యతాం మానసానాం చ మునీనాం భావితాత్మనామ్ ।
దృష్ట్వై వ మామమర్యాదం సకామమ భవన్మ నః ॥
మమాపి మథితం చిత్తం మదనేన దురాత్మనా ।
యేన దృష్ట్వా మునీన్ సర్వాంశ్చ లితం మన్మనో భృశమ్ ॥
ఫలమేతస్య పాపస్య మదనస్స్వయ మాప్తవాన్।
యస్తం శశాప కుపితః శంభోరగ్రే పితామహః ॥

సంధ్య ఇట్లు పలికెను -

నేను యువతిగా జన్మించిన మరు క్షణములో, మన్మథుని చే ప్రేరితుడైన నా తండ్రి(?) నన్ను మన్మథ వికారముతో కామించెను (21). మానసపుత్రులు, అంతః కరణ శుద్ధి గల మునులు చూచుచుండగా ఆయన నన్ను మర్యాద లేని విధముగా చూచి, మనస్సులో కామనను పొందినాడు (22), దుర్మార్గుడగు మన్మథుడు నా మనస్సును కూడ కల్లోల పెట్టగా, ఆ మునుల నందరినీ చూచుచున్న నా మనస్సు మిక్కిలి చలించెను (23), ఈ పాపమునకు ఫలమును. మన్మథుడు పొందినాడు. శంభుని యెదుట పితామహుడు కోపించి వానిని శపించినాడు .

ప్రాప్నుయాం ఫలమేతస్య పాపస్య స్వఘ కారిణీ ।
తచ్ఛోధన ఫలమహో మాశు చే చ్ఛామి సాధనమ్ ॥
యన్మాం పితా భ్రాతరశ్చ సకామమ పరోక్షతః ।
దృష్ట్వా చక్రుః స్పృహాం తస్మాన్న మత్తః పాపకృత్పరా ॥
మమాపి కామభావోఽ భూ దమర్యాదం సమీక్ష్య తాన్ ।
పత్యా ఇవ స్వకే తాతే సర్వేషు సహోజేష్వపి ॥
కరిష్యామ్యస్య పాపస్య ప్రాయశ్చిత్త మహం స్వయమ్ ।
ఆత్మాన మగ్నౌ హోష్యామి వేదమార్గాను సారతః ॥

ఈ పాపమును చేసిన నేను కూడా ఈ పాప ఫలమును పొందగలను. కాని నేను వెంటనే ఆ పాపమును క్షాళన చేయగలిగే సాధనమును స్వీకరించ గోరుచున్నాను. నన్ను ప్రత్యక్షముగా చూచిన నా తండ్రి, మరియు సోదరులు కామ వికారములను పొంది నారంటే, నా కంటే పెద్ద పాపాత్మురాలు ఉండబోదు. మర్యాద లేకుండగా నా తండ్రిని, సోదరులనందరినీ చూచిన నాకు కూడా కామ భావము అంకురించెను. నేను ఈ పాపమునకు ప్రాయశ్చిత్తమును స్వయముగా చేసుకొనగలను. నేను వేద ధర్మముననుసరించి నా దేహమును అగ్నిలో హోమము చేయగలను.

కిం త్వేకాం స్థాపయిష్యామి మర్యాదా మిహ భూతలే ।
ఉత్పన్న మాత్రా న యథా సకామాస్స్యు శ్శరీరిణః ॥
ఏతదర్థ మహం కృత్వా తపః పరమ దారుణమ్ ।
మర్యాదాం స్థాపయిష్యామి పశ్చాత్త్యక్ష్యామి జీవితమ్ ॥
యస్మిన్ శరీరే పిత్రా మే హ్యభిలాష స్స్వయం కృతః ।
భ్రాతృభిస్తేన కాయేన కించిన్నాస్తి ప్రయోజనమ్ ॥
మయా యేన శరీరేణ తాతే చ సహజేషు చ ।
ఉద్భావితః కామభావో న తత్సు కృత సాధనమ్ ॥

అట్లు చేసి నేను ఈ భూ మండలము నందు ఒక మర్యాదను స్థాపించగలను, అది యేదన, మానవులు పుట్టుకతోడనే కామ వికారములను పొందకుందురు గాక! దీని కొరకై నేను పరమ ఉగ్ర తపస్సును చేసి, తరువాత ప్రాణములను విడిచి, మర్యాదను నెలకొల్పగలను (30). ఏ శరీరమునందు నా తండ్రి, మరియు సోదరులు స్వయముగా కామ వికారమును ప్రదర్శించినారో, అట్టి ఈ శరీరముతో నాకు ప్రయోజనము లేశమైననూ లేదు. ఏ శరీరముచే నేను తండ్రి యందు, సోదరుల యందు కామ వికారమును ఉద్బుద్ధము చేసితినో, ఆ ఈ శరీరము ధర్మసాధనము కాజాలదు.

ఇతి సంచింత్య మనసా సంధ్యా శైలవరం తతః ।
జగామ చంద్ర భాగాఖ్యం చంద్రభాగాపగా యతః ॥
అథ తత్ర గతాం జ్ఞాత్వా సంధ్యాం గిరవరం ప్రతి ।
తపసే నియతాత్మానం బ్రహ్మోవాచ సుహం సుతమ్ ॥
వశిష్ఠం సంయతాత్మానం సర్వజ్ఞం జ్ఞాన యోగినమ్ ।
సమీపే స్వే సమాసీనం వేద వేదాంగ పారగమ్ ॥

సంధ్య ఇట్లు తలపోసి, తరువాత చంద్ర భాగానదీ తీరము నందు గల చంద్ర భాగ పర్వతమునకు వెళ్లెను. అపుడు బ్రహ్మనగు నేను, సంధ్య తపస్సు కొరకు ఆ పర్వత రాజమునకు వెళ్లినదని యెరింగి, నాకుమారుడు, ఇంద్రియ నిగ్రహము గల వాడు, సర్వజ్ఞుడు, జ్ఞాన యోగి, వేద వేదాంగముల పారమును చూచిన జ్ఞాని యగు వసిష్ఠుని దగ్గర కూర్చుండ బెట్టుకొని, ఇట్లు పలికితిని.

బ్రహ్మోవాచ ।

వసిష్ఠ పుత్ర గచ్ఛ త్వం సంధ్యాం జాతాం మనస్వినీమ్ ।
తపసే ధృత కామాం చ దీక్షస్వైనాం యథా విధి ॥
మందా క్షమ భవత్తస్యాః పురా దృష్ట్వైవ కాముకాన్ ।
యుష్మాన్మాం చ తథాత్మానం సకామం మునిసత్తమ ॥
అభూత పూర్వం తత్కర్మ పూర్వం మృత్యుం విమృశ్య సా ।
యుష్మాక మాత్మనశ్చాపి ప్రాణాన్ సంత్యక్తు మిచ్ఛతి ॥
సమర్యాదేషు మర్యాదాం తపసా స్థాపయిష్యతి ।
తపః కర్తుం గతా సాధ్వీ చంద్ర భాగాఖ్య భూధరే ॥

న భావం తపసస్తాత సానుజానాతి కంచన ।
తస్మాద్య థోపదేశాత్సా ప్రాప్నోత్విష్టం తథా కురు ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

పుత్రా ! వసిష్ఠా ! అభిమానవతియగు నా కుమార్తె సంధ్య వద్దకు నీవు వెళ్లు ్లుము. ఆమె తపస్సును చేయ గోరు చున్నది. ఆమెకు యథావిధిగా దీక్షను ఇమ్ము. ఓ మహర్షీ ! నన్ను, మిమ్ములను కామ వికారములతో కూడి యుండగా పూర్వము ఆమె చూచి, తాను కూడ కామ వికారమును పొందుటను గాంచి, చాల సిగ్గుపడెను. నా యొక్క, మీ యొక్క ఈ ముందెన్నడూ జరుగని, పాప భావనతో చూచుట అనే కర్మను ఆమె తలపోసి, ప్రాణములను వీడ నిశ్చయించుకున్నది. ఆమె తపస్సుచే లోకముల యందు మర్యాదను నేలగొల్ప గలదు. తపస్సును చేయుటకై ఆ సాధ్వి చంద్ర భాగ పర్వతమునకు వెళ్లినది. వత్సా! ఆమెకు తపస్సును గురించి ఏమియూ తెలియదు. కావున, నీవు ఆమెకు ఉపదేశించి, ఆమెకు హితము కలుగునట్లు ప్రయత్నించుము.

ఇదం రూపం పరిత్యజ్య నిజం రూపాంతరం మునే ।
పరిగృహ్యాంతికే తస్యాస్తపశ్చర్యాం నిదర్శయన్ ॥
ఇదం స్వరూపం భవతో దృష్ట్వా పూర్వం యథా త్ర వామ్ ।
నాప్నుయాత్సాథ కించిద్వై తతో రూపాంతరం కురు ॥
నారదేత్థం వసిష్ఠో మే సమాజ్ఞప్తో దయావతా ।
తథాస్త్వితి చ మాం ప్రోచ్య యయౌ సంధ్యాంతికం మునిః ॥
తత్ర దేవ సరః పూర్ణం గుణైర్మానస సంమితమ్।
దదర్శ స వసిష్ఠోఽథ సంధ్యాం తత్తీర గామపి ॥

ఓ మహర్షీ ! ఈ నీ నిజ రూపమును వీడి, మరియొక రూపమును స్వీకరించి, ఆమె వద్దకు వెళ్లి, ఆమె చేయు తపస్సును పరిశీలించుము. ఆమె నిన్ను ఇచట పూర్వము చూచినది. ఇదే రూపములో నిన్ను చూచినచో, ఆమె ఏదేని వికారమును పొందవచ్చును. కావున రూపమును మార్చుము. ఓ నారదా ! నేను ఈ తీరున వసిష్ఠుని దయా బుద్ధితో ఆజ్ఞాపించితిని. ఆయన 'అటులనే యగుగాక' అని నాతో పలికి సంధ్య వద్దకు వెళ్లెను. ఆ వసిష్ఠ మహర్షి అచట గుణములలో అన్ని విధములో మానస సరోవరమును పోలియున్న దేవ సరస్సును, దాని తీరమునందున్న సంధ్యను చూచెను.

తీరస్థయా తయా రేజే తత్సరః కమలో జ్జ్వలమ్ ।

ఉద్యదిందు సునక్షత్రం ప్రదోషే గగనం యథా ॥

మునిర్దృష్ట్వాథ తాం తత్ర సుసంభావాం స కౌతుకీ ।

విక్షాంచక్రే సరస్తత్ర బృహల్లో హిత సంజ్ఞకమ్ ॥

చంద్రభాగా నదీ తస్మా త్ప్రాకారాద్దక్షిణాం బుధిమ్ ।

యాంతీ సా చైవ దదృశే తేన సాను గిరేర్మహత్ ॥

నిర్భిద్య పశ్చిమం సా తు చంద్ర భాగస్య సా నదీ ।

యథే హిమవతో గంగా తథా గచ్ఛతి సాగరమ్ ॥

ప్రదోష కాలము నందు ఉదయించే చంద్రునితో నక్షత్రములతో ఆకాశము నిం◌ిండియున్నట్లు, ఆ సరస్సు తీరము నందున్న ఆమెతో మరియు కమలములతో నిండి ఉజ్జ్వలముగా ప్రకాశించెను. వసిష్ఠ మహర్షి ఉత్కంఠ గలవాడై గొప్ప నిర్ణయము గల ఆమెనచట దర్శించెను. మరియు అచట బృహల్లోహితమను పేరు గల ఆ సరస్సును చూచెను. ప్రాకారము వలెనున్న ఆ పర్వతము నుండి దక్షిణ సముద్రము వరకు ప్రవహించుచున్న చంద్ర భాగ నదిని ఆయన దర్శించెను. ఆ నది ఆ పర్వతము యొక్క గొప్ప సానువును భేదించుకొని, పశ్చిమము వైపునకు ప్రవహించెను. హిమ వత్పర్వతము నుండి సముద్రము వైపునకు పయనించే గంగ వలె ఆ నది శోభిల్లెను.

తస్మిన్ గిరౌ చంద్రభాగే బృహల్లోహిత తీరగామ్ ।

సంధ్యాం దృష్ట్వాథ పప్రచ్ఛ వసిష్ఠ స్సాదరం తదా ॥

అప్పుడు ఆ చంద్ర భాగ పర్వతమునందు బృహల్లో హితమనే సరస్సు యొక్క తీరము నందున్న సంధ్యను చూచి, వసిష్ఠుడు ఆ దరముతో నిట్లు ప్రశ్నించెను.

వశిష్ఠ ఉవాచ ।

కిమర్థ మాగతా భద్రే నిర్జనం త్వం మహీధరమ్ ।

కస్య వా తనయా కిం వా భవత్యాపి చికీర్షితమ్ ॥

ఏతది చ్ఛామ్యహం శ్రోతుం వద గుహ్యం న చేద్భవేత్ ।

వదనం పూర్ణ చంద్రాభం నిశ్శ్రీకం వా కథం తవ ॥

వసిష్ఠుడిట్లు పలికెను –

ఓ మంగళ స్వరూపురాలా ! ఈ నిర్జనమగు కొండపైకి ఏల వచ్చితివి? నీవు ఎవరి కుమార్తెవు? నీవు ఏమి చేయ దలచితివి? ఇది రహస్యము కానిచో నేను వినగోరు చున్నాను. పున్నమి చంద్రుని వంటి నీ ముఖము అలంకార విహీనముగా ఉన్నది యేల?

బ్రహ్మోవాచ ।

తచ్ఛ్రుత్వా వచనం తస్య వసిష్ఠస్య మహాత్మనః ।
దృష్ట్వా చ తం మహాత్మానం జ్వలంతమివ పావకమ్ ॥
శరీరధృగ్ బ్రహ్మచర్యం విలసంతం జటా ధరమ్ ।
సాదరం ప్రణిపత్యాథ సంధ్యోవాచ తపోధనమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను

మహాత్ముడగు వసిష్ఠుని ఆ పలుకులను విని, అగ్నివలె ప్రకాశించుచున్న ఆ మహాత్ముని చూచి (52), మూర్తిదాల్చిన బ్రహ్మచర్య మా యన్నట్లు జటలను ధరించి ప్రకాశించుచున్న ఆ తపోనిష్ఠుడగు వసిష్ఠునకు ఆదరముతో ప్రణమిల్లి, అపుడు సంధ్య ఇట్లు పలికెను (53).

సంధ్యో వాచ ।

యదర్థమాగతా శైలం సిద్ధం తన్మే నిబోధ హ ।
తవ దర్శన మాత్రేణ యన్మే సేత్స్యతి వా విభో ॥
తపశ్చర్తు మహం బ్రహ్మన్నిర్జనం శైలమాగతా ।
బ్రహ్మణోహం సుతా జాతా నామ్నా సంధ్యేతి విశ్రుతా ॥
యది తే యుజ్యతే సహ్యం మాం త్వం సముపదేశయ ।
ఏతచ్చి కీర్షితం గుహ్యం నాన్యైః కించన విద్యతే ॥
అజ్ఞాత్వా తపసో భావం తపో వనముపా శ్రితా ।
చింతయా పరి శుష్యేఽ హం వేపతే హి మనో మమ ॥

సంధ్య ఇట్లు పలికెను –

నేను ఏ ప్రయోజనము నాశించి ఈ పర్వతమునకు వచ్చి యుంటినో, ఆ ప్రయోజనము సిద్ధించినదని యెరుంగుడు. హే ప్రభో! మిమ్ములను దర్శించుట మాత్రము చేతనే, నాకు ఆ ప్రయోజనము సిద్ధించగలదు హే బ్రాహ్మణా ! నేను తపస్సును చేయుటకై ఈ జన సంచారము లేని పర్వతమునకు వచ్చి యుంటిని. నేను బ్రహ్మగారి కుమార్తెను. నాకు సంధ్య అనే పేరు ప్రసిద్ధమై యున్నది. మీకు ఉచితమని తోచినచో, నాకు చక్కగా ఉపదేశించుడు, నేను ఈ తపస్సును రహస్యముగా చేయగోరితినీ. దీనికి ఇతరులతో పనిలేదు(56). తపస్సును చేయు విధమును తెలియకుండగనే, నేను తపోవనమును చేరుకుంటిని. నేను దుఃఖముతో ఎండి పోవుచున్నాను. నా మనస్సు వణకుచున్నది.

బ్రహ్మోవాచ ।

ఆకర్ణ్య తస్యా వచనం వసిష్ఠో బ్రహ్మ విత్తమః ।
స్వయం చ సర్వ కృత్య జ్ఞో నాన్యత్కించన పృష్టవాన్ ॥
అథ తాం నియతాత్మానం తపసేఽతి ధృతో ద్యమామ్ ।
ప్రోవాచ మనసా స్మృత్వా శంకరం భక్త వత్సలమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

బ్రహ్మ వేత్తలలో శ్రేష్ఠుడు, తపస్సు యొక్క సర్వ కార్యములను స్వయముగా నెరింగినవాడు నగు వసిష్ఠుడు ఆమె మాటను విని ఆమెను ఏమియూ ప్రశ్నించలేదు. ఆయన భక్తవత్సలుడగు శంకరునీ మనస్సులో స్మరించు కోని, నియంత్రింపబడిన దేహేంద్రియ మనస్సంఘాతము కల్గినది, తపస్సు కొరకు గొప్ప దీక్షతో ఉద్యమించినది అగు ఆ సంధ్యతో నిట్లనెను .

వసిష్ఠ ఉవాచ ।

పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః ।
పరమః పరమారాధ్యః శంభుర్మనసి ధార్యతామ్ ॥
ధర్మార్థ కామ మోక్షాణాం య ఏకస్త్వాది కారణమ్ ।
తమేకం జగతో మాద్యం భజస్వ పురుషోత్తమమ్ ॥
మంత్రేణానేన దేవేశం శంభుం భజ శుభాననే ।
తేన తే సకాలా వాప్తి ర్భవిష్యతి న సంశయః ॥
ఓం నమశ్శంకర యేతి ఓమిత్యం తేన సంతతమ్ ।
మౌన తపస్యా ప్రారంభం తన్మే నిగదత శ్శృణు ॥

వసిష్ఠుడిట్లు పలికెను –

ఎవరు తేజో మూర్తులలో కెల్లా గొప్ప తేజో మూర్తియో, తపస్సులలో కెల్లా గొప్ప తపో మూర్తీయో, పూజ్యులలో కెల్లా గొప్ప పూజ్యుడో అట్టి శంభుని మనస్సు నందు నిలుపుము. ధర్మార్థ కామ మోక్షములకు ఏకైక ప్రథమ కారణము, జగత్తులకు తండ్రి, పురుష శ్రేష్ఠుడునగు శంభుని సేవింపుము. ఓ సుందర వదనా! ఈ మంత్రముతో దేవదేవుడగు శంభుని భజింపుము. అట్లు భజించుట వలన నీకు నిస్సందేహముగా కోర్కెలన్నియూ ఈడేరగలవు (62), ఓం నమశ్శంకరాయ ఓం అను ఆద్యంతములందు ఓంకారము గల మంత్రమును జపించుము. మౌన తపస్సును నేను చెప్పేదను. నీవు విని, ఆరంభింపుము.

స్నానం మౌనేన కర్తవ్యం మౌనేన హర పూజనమ్ ।

ద్వయోః పూర్ణ జలాహారం ప్రథమం షష్ఠ కాలయోః॥

తృతీయే షష్ఠకాలే తు హ్యు పవాస పరో భవేత్ ।

ఏవం తపస్సమా ప్తౌ వా షష్ఠే కాలే క్రియా భవేత్ ॥

ఏవం మౌనత పస్యాఖ్యా బ్రహ్మ చర్య ఫలప్రదా ।

సర్వా భీష్ట ప్రదా దేవి సత్యం సత్యం న సంశయః ॥

ఏవం చిత్తే సముద్దిశ్య కామం చింతయ శంకరమ్ ।

స తే ప్రసన్న ఇష్టార్థ మచిరా దేవ దాస్యతి ॥

మౌనముగా స్నానమును చేసి, మౌనముగా శివుని పూజించవలెను, ఆరు ఘడియలు ఒక కాలము అగును. ముందుగా రెండు కాలముల యందు పూర్ణముగా నీటిని ఆహారముగా తీసుకొని (64), మూడవ కాలము నందు ఉపవాసమును చేయవలెను. ఈ తీరున తపస్సు పూర్తి యగు వరకు ఆరవకాలము నందు ఉపవాసము, లేక ఆహారము వచ్చు చుండును (65), ఓ దేవీ! ఈ తీరున మౌనతపస్యను చేసినచో, బ్రహ్మచర్య ఫలము లభించుటయే గాక, కోర్కెలన్నియూ ఈడేరును. ఇది ముమ్మాటికీ సత్యము. సంశయము లేదు (66). ఇట్లు మనస్సులో నిర్ణయించు కొని, యథేచ్ఛగా శంకరుని ధ్యానింపుము. ఆయన ప్రసన్నుడై నీకు శీఘ్రముగా కోరిన ఫలమును ఈయగలడు.

బ్రహ్మోవాచ ।

ఉపదిశ్య వసిష్ఠోఽథ సంధ్యాయై తపసః క్రియామ్ ।

తామా భాష్య యథా న్యాయం తత్రైవాంతర్దధే మునిః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే

సతీ ఖండే సంధ్యా చరిత్ర వర్ణనం నామ పంచమోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వసిష్ఠుడు ఈ తీరున సంధ్యకు తపస్సును చేయవలసిన తీరును యథావిధిగా ఉపదేశించెను. అప్పుడా ముని అచటనే అంతర్ధానము చెందెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహిత యందు రెండవది యగు సతీ ఖండములో సంధ్యా చరిత్ర వర్ణనమనే అయిదవ అధ్యాయము ముగిసినది.

6 – సంధ్య తపస్సును చేయుట

బ్రహ్మో వాచ ।

సుతవర్య మహాప్రాజ్ఞ శృణు సంధ్యా తపో మహత్ ।
యచ్ఛృత్వా నశ్యతే పాప సమూహా స్తత్క్షణా ద్ధ్రువమ్ ॥
ఉపదిశ్య తపోభావం వసిష్ఠే స్వగృహం గతే ।
సంధ్యా పి తపసో భావం జ్ఞాత్వా మోదమవాప హ ॥
తతస్సా నంద మనసో వేషం కృత్వా తు యాదృశమ్ ।
తపశ్చర్తుం సమారేభే బృహల్లోహిత తీరగా ॥
యథోక్తం తు వసిష్ఠేన మంత్రం తపసి సాధనమ్ ।
మంత్రేణ తేన సద్భక్త్యా పూజయామాస శంకరమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

మహా ప్రాజ్ఞా ! నీవు నా కుమారులలో శ్రేష్ఠుడవు. సంధ్య యొక్క గొప్ప తపస్సును గురించి వినుము. ఇది విన్నవాని పాప సమూహము వెను వెంటనే నిశ్చితముగా నశించును (1). తపస్సు యొక్క స్వరూపమును ఉపదేశించి వసిష్ఠుడు తన ఇంటికి వెళ్లాను. సంధ్య తపస్స్వ రూపమునెరింగి ఆనందించేన. అపుడామె బృహల్లోహిత సరస్సు యొక్క తీరము నందు కూర్చుండి, ఆనందముతో నిండిన మనస్సు గలదై, తపస్సునకు యోగ్యమగు వస్త్ర ధారణను చేసి తపస్సును చేయుట ఆరంభించెను. తపస్సునందు సాధనముగా వసిష్ఠునిచే ఉపదేశింపబడిన మంత్రముతో ఆమె సద్భక్తి గలదై శంకరుని పూజించెను.

ఏకాంత మనస స్తస్యాః కుర్వంత్యా స్సుమహత్త పః ।
శంభౌ విన్యస్త చిత్తాయా గతమేకం చతుర్యుగమ్ ॥
ప్రసన్నోఽ భూత్తదా శంభుస్తపసా తేన తోషితః ।
అంతర్బ హిస్తథాకాశే దర్శయిత్వా నిజం వపుః ॥
యద్రూపం చింత యంతీ సా తేన ప్రత్యక్షతాం గతః ।
అథ సా పురతో దృష్ట్వా మనసా చింతితం ప్రభుమ్ ॥
ప్రసన్న వదనం శాంతం ముమోదాతీవ శంకరమ్ ।
ససాధ్వ సమహం వక్ష్యే కిం కథం స్తౌమి శంకరమ్ ॥
ఇతి చింతాపరా భూత్వా న్యమీల యత చక్షుషీ।

ఆమె శంభుని యందు చిత్తమును దృఢముగా నిలిపి, ఇతర వ్యాపారములు లేనిదై మిక్కిలి గొప్ప తపస్సును చేయుచుండగా, ఒక మహాయుగ కాలము గడిచి పోయెను (5). అప్పుడు శంభుడు ఆ తపస్సుచే సంతసించి, ప్రసన్నుడై, లోపల బయట, మరియు ఆకాశము నందు తన రూపమును ప్రకటించెను. ఆమె ఏ రూపమును ధ్యానించు చుండెనో, అదే రూపముతో ఆయన ప్రత్యక్షమయ్యెను. తాను మనస్సులో ధ్యానించిన ప్రభువును ఆమె తన ఎదుట చూచెను . ప్రసన్నమైన ముఖము గలవాడు, శాంతుడు అగు శంకరుని చూచి ఆమె

మిక్కిలి ఆనందించెను. నాకు చాల భయమగు చున్నది. నేనేమి మాటలాడగలను? శంకరుని ఎట్లు స్తుతించవలెను? అని ఆమె చింతిల్లి కళ్లను మూసుకొనెను.

నిమీలితాక్ష్యా స్తస్యాస్తు ప్రవిశ్య హృదయం హరః ॥

దివ్యం జ్ఞానం దదౌ తస్యై వాచం దివ్యే చ చక్షుషీ ।

ప్రత్యక్షం వీక్ష్య దుర్గేశం తుష్టావ జగతాం పతిమ్ ॥

హరుడు కళ్లను మూసుకున్న ఆమె హృదయములో ప్రవేశించి (9) ఆమెకు దివ్య జ్ఞానమును, దివ్యవాక్కును, దివ్య నేత్రములను ఇచ్చెను. ఆమె జగత్ప్రభువగు పార్వతీ పతిని ప్రత్యక్షముగా చూచి ఇట్లు స్తుతించెను.

సంధ్యోవాచ ।

నిరాకారం జ్ఞాన గమ్యం పరం యన్నైవ స్థూలం నాపి సూక్ష్మం న చోచ్చమ్।

అంతశ్చింత్యం యోగిభిస్తస్య రూపం తస్మై తుభ్యం లోకకర్త్రే నమోఽస్తు ॥

సర్వం శాంతం నిర్మలం నిర్వికారం జ్ఞాన గమ్యం స్వప్రకాశేఽ వికారమ్ ।

ఖాధ్వ ప్రఖ్యం ధ్వాంతమార్గా త్పరస్తా ద్రూపం యస్య త్వాం నమామి ప్రసన్నమ్ ॥

ఏకం శుద్ధం దీప్యమానం తథా జం చిదానందం సహజం చావికారి।

నిత్యానందం సత్య భూతి ప్రసన్నం యస్య శ్రీదం రూప మస్మై నమస్తే ॥

గగనం భూర్ది శశ్చైవ సలిలం జ్యోతిరేవ చ ।

పునః కాలశ్చ రూపాణి యస్య తుభ్యం నమోఽస్తుతే ॥

సంధ్య ఇట్లు పలికెను -

నీవు నిరాకారుడవు. నీ సర్వాతీతమగు తత్త్వము జ్ఞానము చేత మాత్రమే పొందదగును. నీ రూపము స్థూలము గాని, సూక్ష్మముగాని, ఉన్నతముకాని కాదు. యోగులు నీ రూపమును తమ హృదయములో ధ్యానించేదరు. లోకకర్తవగు నీకు నమస్కారము. సర్వవ్యాపకము, శాంతము, దోష రహితము, జ్ఞానముచే పొందదగినది, స్వప్రకాశమునందు ఏకారములు లేనిది, సంసారమనే తమో మార్గమున కతీతముగా చిదాకాశమునందు యోగులకు ప్రసిద్ధమైనది అగు రూపము గల, దయామయుడవగు నీకు నమస్కారము, అద్వయము, శుద్ధము, ప్రకాశించునది, పుట్టుక లేనిదీ, చిద్ఘనము, ఆనంద ఘనము, వికారములు లేనిదీ, స్వరూప భూతము, శాశ్వత నందరూపము, సత్యమనే సంపదచే ప్రసన్నమై సంపదలనిచ్చునది అగు రూపము గల నీకు నమస్కారము. ఆకాశము, భూమి, దిక్కులు, నీరు, అగ్ని, కాలము అనునవి నీ రూపములే. అట్టి నీకు నమస్కారము.

విద్యాకారో ద్వానీయం ప్రభిన్నం సత్త్వచ్ఛందం ధ్యేయమాత్మ స్వరూపమ్
।
సారం పారం పావనానాం పవిత్రం తస్మై రూపం యస్య చైవం నమస్తే ॥
యత్సాకారం శుద్ధ రూపం మనోజ్ఞం రత్నా కల్పం స్వచ్ఛ కర్పూర గౌరమ్
।
ఇష్టాభీతీ శూలముండే దధానం హస్తై ర్నమో యోగ యుక్తాయ తుభ్యమ్
॥

ప్రధాన పురుషౌ యస్య కాయత్వేన వినిర్గతౌ ।
తస్మా దవ్యక్త రూపాయ శంకరాయ నమో నమః ॥
యో బ్రహ్మా కురుతే సృష్టిం యో విష్ణుః కురుతే స్థితిమ్ ।
సంహరిష్యతి యో రుద్రస్తస్మై తుభ్యం నమో నమః ॥
త్వం పరః పరమాత్మా చ త్వం విద్యా వివిధా హరః ।
సద్బ్రహ్మా చ పరం బ్రహ్మా విచారణ పరాయణః ॥

మిథ్యా జగత్తు కంటే భిన్నమైనది, సత్త్వగుణ ప్రధానమైనది, ప్రత్యగాత్మ కంటె అభిన్నమైనది అగు నీ రూపము జ్ఞానము చేత మాత్రమే తెలియబడును. భక్తులచే ధ్యానింప బడునది, సార భూతమైనది, అలౌకికమైనదీ, పాపనము చేయు తీర్థాలను కూడ పావనము చేయునది అగు రూపముగల నీకు నమస్కారము. నీ రూపము శుద్ధమైనది, మనోహరమైనది, రత్నములచే అలంకరింపబడినది, స్వచ్ఛమగు కర్పూరము వలె తెల్లనైనది. చేతులతో అభయ వరద ముద్రలను, శూలమును, కపాలమును ధరించిన యోగీశ్వరుడవగు నీకు నమస్కారము. ఎవని శరీరము నుండి ప్రధానము, పురుషుడు ఉద్భవించినవో, అట్టి ఇంద్రియ గోచరము కాని రూపము గల శంకరునకు అనేక నమస్కారములు. బ్రహ్మ రూపములో సృష్టిని, విష్ణు రూపములో స్థితిని, రుద్ర రూపములో సంహారమును చేయు నీకు అనేక నమస్కారములు. నీవు సర్వశ్రేష్ఠుడవు. పరమాత్మవు. వివిధ విద్యలు నీ స్వరూపమే నీవు హరుడవు. జ్ఞానము చేత మాత్రమే లభ్యమయ్యే సద్ఘనుడగు పరబ్రహ్మవు నీవే .

నమో నమః కారణ కారణాయ దివ్యామృత జ్ఞాన విభూతి దాయ ।
సమస్తలో కాంతర భూతిదాయ ప్రకాశ రూపాయ పరాత్పరాయ ॥
యస్యాఽపరం నో జగదు చ్యతే పదాత్ క్షితిర్దిశ స్సూర్య ఇందు ర్మనోజః ।
బహిర్ముఖా నాభి తశ్చాంతరిక్షం తస్మై తుభ్యం శంభవే మే నమోఽస్తు ॥
యస్య నాదిర్న మధ్యం చ నాంతమస్తి జగద్యతః ।
కథం స్తోష్యామి తం దేవం వా జ్మనోఽ గోచరం హరమ్ ॥

సర్వకారణ కారణుడు, దివ్యమగు అమృతము వంటి జ్ఞాన సంపదను ఇచ్చువా◌ాడు, ఇతర పుణ్య లోకములలో కూడా సంపదనిచ్చువాడు, ప్రకాశ స్వరూపుడు, పరాత్పరుడు అగు నీకు నమస్కారము. భూమి, దిక్కులు, సూర్య చంద్రులు, మన్మథుడు ఇత్యాది జగత్తు శివుని కంటే భిన్నముగా లేదని శాస్త్రము బోధించుచున్నది. అంతర్ముఖులే గాక, బహిర్ముఖులు కూడా ఆయన స్వరూపమే. ఆయన నాభి నుండి అంతరిక్షము ఉదయించినది. హే శంభో ! అట్టి నీకు నా

నమస్కారము. ఎవనికి ఆదిమధ్యాంతములు లేవో, ఎవని నుండి జగత్తు పుట్టినదో అట్టి, వాక్కునకు మనస్సునకు గోచరము కాని ఆ దేవుని శివుని నేను ఎట్లు స్తుతించగలను ?

యస్య బ్రహ్మాదయో దేవా మునయశ్చ తపోధనాః ।
న విప్రణ్వంతి రూపాణి వర్ణ నీయాః కథాం స మే ॥
స్త్రీ యా మయా తే కింజ్ఞేయా నిర్గుణస్య గుణాః ప్రభో ।
నైవ జానంతి యద్రూపం సేంద్రా అపి సురాసురాః ॥
నమస్తుభ్యం మహేశాన నమస్తుభ్యం తపోమయ ।
ప్రసీద శంభో దేవేశ భూయో భూయో నమోఽస్తు తే ॥

ఎవని రూపములను బ్రహ్మాది దేవతలు, తపో నిష్ఠులగు మునులు కూడ వర్ణింపజాలరో అట్టి రూపములను నేనెట్లు వర్ణించగలను? . 'హే ప్రభూ ఎవని రూపమును ఇంద్రాది దేవతలు, రాక్షసులు కూడ తెలియ జాలరో, ఇట్టి నిర్గుణుని గుణములను స్త్రీ నగు నేనెట్లు తెలియగలను? ఓ మహేశ్వరా! నీకు నమస్కారము. తపస్స్వరూపుడవగు హే శంభో! నీకు నమస్కారము. నాపై దయచూపుము. హే దేవదేవా! నీకు అనేక నమస్కారములు.

బ్రహ్మోవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్తస్యా స్సంస్తుతః పరమేశ్వరః ।
సుప్రసన్న తరశ్చా భూ చ్ఛంకరో భక్తవత్సలః ॥
అథ తస్యాశ్శరీరం తు వల్కలాజిన సంయుతమ్ ।
పరిచ్ఛిన్నం జటా వ్రాతైః పవిత్రే మూర్ధ్ని రాజితైః ॥
హిమానీ తర్జితాం భోజసదృశం వదనం తదా ।
నిరీక్ష్య కృపయా విష్టో హరః ప్రోవాచ తామిదమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆమె చేసిన ఈ స్తుతిని విని పరమేశ్వరుడు, భక్తవత్సలుడు అగు శంకరుడు మరింత ప్రసన్నుడాయెను. ఆమె శరీరముపై నార బట్టను, మృగ చర్మమును ధరించి యుండెను. పవిత్రమగు ఆమె శిరస్సుపై కేశములు జడలు కట్టి ప్రకాశించెను. ఆమె ముఖము మంచు దెబ్బకు వాడిపోయిన పద్మము వలె నుండెను. ఆమెను చూచి దయ కలిగిన హరుడు ఆమెతో నిట్లనెను.

మహేశ్వర ఉవాచ ।

ప్రీతాస్మి తపసా భద్రే భవత్యాః పరమేణ వై ।
స్తవేన చ శుభ ప్రాజ్ఞే వరం వరయ సాంప్రతమ్ ॥
యేన తే విద్యతే కార్యం వరేణాస్మిన్మనో గతమ్ ।
తత్కరిష్యే చ భద్రం తే ప్రసన్నోఽహం తవ వ్రతైః ॥

మహేశ్వరుడిట్లు పలికెను –

హే భద్రే! నీవు చేసిన గొప్ప తపస్సు చేత, స్తోత్రము చేత నేను ప్రీతుడనైతిని. ఓ శుభకరమగు బుద్ధి గలదానా! ఇపుడు వరమును కోరుకొనుము. నీ మనస్సులో నున్న కార్యసిద్ధిని నేను కలిగించెదను. వరమునిచ్చెదను. నీకు మంగళమగు గాక! నీ వ్రతములచే నేను ప్రసన్నుడనైతిని.

బ్రహ్మోవాచ ।

ఇతి శ్రుత్వా మహేశస్య ప్రసన్న మనస స్తదా।
సంధ్యో వా చ సుప్రసన్నా ప్రణమ్య చ ముహుర్ముహుః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

అపుడు ప్రసన్నమగు మనస్సు గల మహేశ్వరుని ఈ మాటను విని, సంధ్య మిక్కిలి ఆనందించి, అనేక పర్యాయములు ప్రణమిల్లి ఇట్లు పలికెను.

సంధ్యోవాచ ।

యది దేయో వరః ప్రీత్యా వరయోగ్యా స్మ్యహం యది ।
యది శుద్ధా స్మ్యహం జాతా తస్మాత్పాపాన్మహేశ్వర ॥
యది దేవ ప్రసన్నోఽసి తపసా మమ సాంప్రతమ్ ।
వృతస్తదాయం ప్రథమో వరో మమ విధీయతామ్ ॥
ఉత్పన్న మాత్రా దేవేశ ప్రాణినోఽస్మిన్న భస్థలే ।
న భవంతు సమే నైవ సకామా స్సంభవంతు వై ॥
యద్ధి వృత్తా హి లోకేషు త్రిష్వపి ప్రథితా యథా ।
భవిష్యామి తథా నాన్యా వర ఏకో వృతో మయా ॥

సంధ్య ఇట్లు పలికెను –

ఓ మహేశ్వరా ! ప్రీతితో వరము నిచ్చే పక్షములో, నేను వరమునకు యోగ్యురాలను అయినచో, నేను ఆ పాపము నుండి శుద్ధురాలను అయినచో. హే దేవా ! నా ఈ తపస్సునకు నీవు ప్రసన్నుడవైనచో, నాకు దీనిని మొదటి వరముగా నీయవలెను. హే దేవదేవా! ఈ జగత్తులో సమస్త ప్రాణులు పుట్టుక తోడనే కామము గలవి గా పుట్టకుండు గాక! జరిగిన వృత్తాంతము ముల్లోకములలో ప్రసిద్ధి చెంది నేను అపకీర్తిని పొందకుండునట్లు అనుగ్రహించుడు. ఇది నేను కోరు వరములలో ఒకటి .

సకామా మమ దృష్టిస్తు కుత్ర చిన్న పతిష్యతి ।
యో మే పతిర్భవేన్నాథ సోఽపీ మేఽతిసుహృచ్చ వై ॥
యో ద్రక్ష్యతి సకామో మాం పురుషస్తస్య పౌరుషమ్ ।
నాశం గమిష్యతి తదా స చ క్లీబో భవిష్యతి ॥

ఏ వ్యక్తి పైననూ కోమముతో గూడిన నా చూపు పడకుండు గాక! హే నాథా! నాకు భర్తయగు వ్యక్తి నాకు మంచి మిత్రుడై ఉండవలెను. నన్ను కామనతో చూచు వ్యక్తి యొక్క పురుషత్వము నశించి, వాడు నపుంసకుడు కావలెను.

బ్రహ్మోవాచ ।

ఇతి శ్రుత్వా వచస్తస్యా శ్శంకరో భక్తవత్సలః ।
ఉవాచ సుప్రసన్నాత్మా నిష్పాపాయాస్త యేరితే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

భక్త వత్సలుడగు శంకరుడు సర్వపాప వినిర్ముక్తురాలగు ఆమె పలుకులను విని మిక్కిలి ప్రసన్నమైన మనస్సు గలవాడై ఇట్లు పలికెను.

మహేశ్వర ఉవాచ ।

శృణు దేవి చ సంధ్యే త్వం త్వత్పాపం భస్మతాం గతమ్ ।
త్వయి త్యక్తో మయా క్రోధః శుద్ధా జాతా తపః కరాత్ ॥
యద్వృద్వృతం త్వయా భద్రే దత్తం తదఖిలం మయా ।
సుప్రసన్నేన తపసా తవ సంధ్యే వరేణ హి ॥
ప్రథమం శైశవో భవః కౌమారాఖ్యో ద్వితీయకః ।
తృతీయో యౌవనో భావశ్చతుర్థో వార్ధక స్తథా ॥
తృతీయే త్వథ సంప్రాప్తే వయో భాగే శరీరిణః ।
సకామాస్స్యుర్ద్వితీయాంతే భవిష్యతి క్వచిత్ క్వచిత్ ॥

మహేశ్వరుడిట్లు పలికెను –

ఓ సంధ్యాదేవీ! వినుము. నీ పాపము నశించినది. నీవు తపస్సును చేసి శుద్ధురాలవైతివి. నీపై గల కోపమును. నేను వీడితిని. ఓ మంగళ స్వరూపులారా! సంధ్యా! నీ తపస్సు చేత, మరియు వరముల చేత నేను మిక్కిలి ప్రసన్నుడనైతిని. నీవు కోరిన వరములనన్నిటినీ నేను ఇచ్చితిని. మానవులు ముందుగా శైశవము, తరువాత రెండవదియగు కౌమారము, మూడవదియగు యౌవనము, నాల్గవది యగు వార్ధకము అను దశలను క్రమముగా పొందెదరు. ప్రాణులు మూడవది యగు యౌవనమును పొందినప్పుడు కామ భావనను కలిగియుందురు. కొన్ని సందర్భములలో రెండవది యగు కౌమారావస్థ అంతములో కూడా వారు సకాములు కావచ్చును.

తపసా తవ మర్యాదా జగతి స్థాపితా మయి ।
ఉత్పన్నమాత్రా న యథా సకామాస్స్యు శ్శరీరిణః ॥
త్వం చ లోకే సతీభావం తాదృశం సమవాప్నుహి ।
త్రిషు లోకేషు నాన్యస్యా యాదృశం సం భవిష్యతి ॥
యః పశ్యతి సకామస్త్వాం పాణి గ్రాహమ్మృతే తవ ।
స సద్యః క్లీబతాం ప్రాప్య దుర్బలత్వం గమిష్యతి ॥
పతిస్తవ మహాభాగ స్తపో రూపసమన్వితః ।
సప్త కల్పాంత జీవీ చ భవిష్యతి సహ త్వయా ॥

ప్రాణులు పుట్టుక తోడనే కామ భావన గలవారు కాకుండుగాక! అను మర్యాదను౦ు నేను నీ తపస్సునకు మెచ్చి, లోకములో స్థాపించుచున్నాను. ముల్లోకములలో ఇతర స్త్రీల కెవ్వరికీ లేనీ పాతివ్రత్య భావమును నీవు పొందుము. నిన్ను చేపట్టిన నీ భర్త తక్క, ఇతరులెవరైననూ నిన్ను కామనతో చూచినచో, అట్టి వ్యక్తి వెంటనే నపుంసకుడై దుర్బలుడగును. నీ భర్త మహాత్ముడు, తపశ్శాలి, రూపము గల వాడు అగును. నీ భర్త నీతో గూడి ఏడు కల్పములు పూర్తి యగు వరకు జీవించును.

ఇతి తే యే వరా మత్తః ప్రార్థితాస్తే కృతా మయా ।
అన్యచ్చ తే వదిష్యామి పూర్వ జన్మని సంస్థితమ్ ॥
అగ్నౌ శరీర త్యాగస్తే పూర్వమేవ ప్రతి శ్రుతః ।
తదుపాయం వదామి త్వాం తత్కురుష్వ న సంశయః ॥
స చ మేధాతిథి ర్యజ్ఞే మునిః ద్వా దశవార్షికే ।
కృత్స్ను ప్రజ్వలితే వహ్నౌ వదిరాత్ క్రియతాం త్వయా ॥
ఏత చ్ఛైలోపత్యకాయాం చంద్ర భాగానదీ తటే ।
మేధా తిథిర్మహా యజ్ఞం కురుతే తాపసా శ్రమే ॥

ఈ తీరున నేను నీవు కోరిన వరములనన్నిటినీ ఇచ్చితిని. పూర్వజన్మలో జరిగిన వృత్తాంతము నొకదానిని నీకిప్పుడు చెప్పెదను నీవు అగ్నిలో శరీరమును విడువ వలెనని పూర్వమే ప్రతిజ్ఞను చేసితివి. నేను ఆ విషయములో ఒక ఉపాయమును చెప్పెదను. నీవు దానిని తప్పక అమలు చేయుము. మేధా తిథియను మహర్షి పన్నెండు సంవత్సరముల యజ్ఞమును చేయుచున్నాడు. నీవు తొందరలో అచట చక్కగా ప్రజ్వరిల్లిన అగ్ని యందు దేహమును వీడుము. ఈ పర్వత సమీప భూమి యందు చంద్ర భాగానదీ తీరములోనీ ఒక తాపసా శ్రమములో మేధాతిథి ఆ మహా యజ్ఞమును చేయుచున్నాడు .

తత్ర గత్వా స్వయం ఛందం మునిభిర్నో పలక్షితా ।

మత్ప్రసాదాద్వహ్నౌ జాతా తస్య పుత్రీ భవిష్యసి ॥

యస్తే వరో వాంఛనీయ స్స్వామీ మనసి కశ్చన।

తం నిధాయ నిజస్వాంతే త్యజ వహ్నౌ వపుస్స్వకమ్ ॥

యదా త్వం దారుణం సంధ్యే తపశ్చరసి పర్వతే ।

యావచ్చ తుర్యుగం తస్య వ్యతీతే తు కృతే యుగే ॥

త్రేతాయాః ప్రథమే భాగే జాతా దక్షస్య కన్యకాః ।

వాక్సా శ్శీల సమాపన్నా యథా యోగ్యం వివాహితాః ॥

నీవు నీ ఇచ్చననుసరించి అచటకు వెళ్లుము. నా అనుగ్రహముచే నీవు మునులకు కానరావు. నీవు అగ్ని హోత్రము నుండి జన్మించి, ఆతని పుత్రిని కాగలవు. నీ మనస్సులో నీకు నచ్చిన ప్రియుని స్మరించుచూ నీ దేహమును అగ్ని యందు వీడుము. ఓ సంధ్యా! నీవీ పర్వతము నందు ఒక మహా యుగ కాలము ఘోర తపస్సును చేసితివి. ఆ సమయములో కృతయుగము గడచెను. అపుడు త్రేతా యుగములోని మొదటి పాదములో దక్షునకు అనేక కన్యలు జన్మించిరి. వారు మిత భాషిణులు, మరియు శీలము గలవారు. దక్షుడు వారికి యథోచితముగా వివాహములను చేసెను.

తన్మధ్యే స దదౌ కన్యా విధవే సప్త వింశతిః ।

చంద్రోఽన్యాస్సంపరి త్యజ్య రోహిణ్యాం ప్రీతిమానభూత్ ॥

తద్ధేతోర్హి యదా చంద్రశ్శప్తో దక్షిణ కోపినా ।

తదా భవత్యా నికటే సర్వే దేవాస్స మాగతాః ॥

న దృష్టాశ్చ త్వయా సంధ్యే తే దేవా బ్రహ్మణా సహ ।

మయి విన్యస్త మనసా ఖం చ దృష్ట్వా లభేత్పునః ॥

చంద్రస్య శాప మోక్షార్థం జాతా చంద్రనదీ తదా ।

సృష్టా ధాత్రా తదైవాత్ర మేధాతిథి రుపస్థితః ॥

ఆ కన్యలలో ఇరవై ఏడు మందిని ఆయన చంద్రునకిచ్చి వివాహము చేసెను. చంద్రురుడు ఇతర భార్యలను పట్టించుకొనక, రోహిణి యందు మాత్రమే ప్రీతిని కలిగియుండెను. ఆ కారణముచే దక్షుడు కోపించి చంద్రుని శపించగా దేవతలందరు నీవు ఉన్న ఈ చోటకు వచ్చిరి. ఓ సంధ్యా! బ్రహ్మతో కూడి వచ్చిన ఆ దేవతలను నా యందు లగ్నమైన మనస్సు గల నీవు చూడలేదు, బ్రహ్మ ఆకసమును చూచి, చంద్రుడు తన పూర్వ రూపమును ఎట్లు పొందునోయని చింతిల్లెను. బ్రహ్మ చంద్రుని శాప విముక్తి కొరకు చంద్ర భాగానదిని సృష్టించెను. అదే సమయములో అచటకు మేధాతిథి విచ్చేసెను.

తపసో తత్సమో నాస్తి న భూతో న భవిష్యతి ।
యేన యజ్ఞస్స మారబ్ధో జ్యోతిష్టోమో మహావిధిః ॥
తత్ర ప్రజ్వలితో వహ్ని సస్మింస్త్యజ వపుస్స్వకమ్ ।
సుపవిత్రా త్వమిదానీం సంపూర్ణోఽస్తు పణస్తవ ॥
ఏతన్మయా స్థాపితం తే కార్యార్థం భో తపస్విని ।
తత్కురుష్వ మహాభాగే యాహి యజ్ఞే మహామునేః ॥
తస్యా హితం చ దేవేశ స్తత్రై వాంతర ధీయత ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే
సతీ ఖండే సంధ్యా చరిత్ర వర్ణనం నామ షష్ఠోఽ ధ్యాయః ॥

తపస్సులో ఆయనతో సమానమైన వాడు మరియొకడు లేడు. ఉండబోడు. ఆయన అతి విస్తృతమైన జ్యోతిష్టోమమనే యజ్ఞము నారంభించినాడు. అచట అగ్ని ప్రకాశించుచున్నది. నీవు నీ దేహమును దానియందు విడువుము. ఇప్పుడు నీవు మిక్కిలి పవిత్రురాలవు. నీ ప్రతిజ్ఞ నెరవేరుగాక! ఓ తపస్వినీ! ఈ తీరున నేను నీ కార్యములను సిద్ధింపజేసితిని. ఓ మహాత్మురాలా!. నేను చెప్పినట్లు చేయుము. ఆ మహాముని యజ్ఞము చేయుచున్న చోటకు వెళ్లుము. ఇట్లు దేవదేవుడు ఆమెకు హితమును పదేశించి అచటనే అంతర్ధానము నొందెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహిత యందు రెం◌ండవది యగు సతీ ఖండమునందు సంధ్యా చరిత్ర వర్ణనమనే ఆరవ అధ్యాయము ముగిసినది.

7 – అరుంధతి

బ్రహ్మోవాచ।

వరం దత్త్వా మునే తస్మిన్ శంభావంతర్హితే తదా ।
సంధ్యా ప్యగచ్ఛత్త త్రైవ యత్ర మేధాతిథిర్మునిః ॥
తత్ర శంభోః ప్రసాదేన న కేనాప్యు పలక్షితా ।
సస్మార వర్ణినం తం వై స్వోప దేశకరం తపః ॥
వసిష్ఠేన పురా సా తు వర్ణీ భూత్వా మహామునే ।
ఉపదిష్టా తపశ్చర్తుం వచనాత్పర మేష్ఠినః ॥
తమేవ కృత్వా మనసా తపశ్చర్యోప దేశకమ్ ।
పతిత్వేన తదా సంధ్యా బ్రాహ్మణం బ్రహ్మచారిణమ్ ॥
సమిద్ధేగ్నౌ మహాయజ్ఞే మునిభిర్నో పలక్షితా ।
హృష్టా శంభు ప్రసాదేన సా వివేశ విధేస్సుతా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మహర్షీ! శంభుడు వరములనిచ్చి అంతర్ధానము కాగానే, సంధ్య మేధా తిథి మహర్షి ఉన్న స్థానమునకు వెళ్లెను. శంభుని అనుగ్రహముచే ఆమె ఎవ్వరికీ కాన రాలేదు. ఆమె తనకు తపస్సు చేయు విధానమునుపదేశించిన బ్రహ్మచారిని స్మరించెను. ఓ మహర్షి! పూర్వము బ్రహ్మ గారి ఆదేశముచే వసిష్ఠుడు బ్రహ్మచారి రూపములో ఆమెకు తపస్సు చేయు విధానమును పదేశించెను. తపస్సు చేయు విధమును ఉపదేశించిన ఆ బ్రాహ్మణ బ్రహ్మ చారిని ఆమె మనస్సులో భర్తగా స్వీకరించెను. ఆ మహా యజ్ఞములో ప్రజ్వరిల్లుచున్న అగ్నియందు బ్రహ్మమానస పుత్రికయగు సంధ్య మునులకు కానరానిదై ఆనందముతో ప్రవేశించెను.

తస్యాః పురోడాశ మయం శరీరం తత్క్షణా త్తతః ।
దగ్ధం పురోడాశ గంధం తస్తార యదలక్షితమ్ ॥
వహ్నిస్తస్యా శ్శరీరం తు దగ్ధ్వా సూర్యస్య మండలమ్ ।
శుద్ధం ప్రవేశయా మాస శంభో ర్వేవాజ్ఞయా పునః ॥
సూర్యో ద్వ్యర్ధం విభజ్యాథ తచ్ఛరీరం తదా రథే ।
స్వకేశం స్థాపయామాస ప్రీతయే పితృదేవయోః ॥
త దూర్ధ్వ భాగస్త స్యాస్తు శరీరస్య మునీశ్వర ।
ప్రాతస్సంధ్యాఽ భవ త్సా తు అహోరాత్రాది మధ్య గా ॥

పురోడాశ రూపముగా సమర్పింపబడిన ఆమె దేహము తత్క్షణమే దగ్ధమై పురోడాశ గంధము సర్వత్రా వ్యాపించెను. ఈ గంధమునకు హేతువు ఎవ్వరికీ తెలియలేదు (6). అగ్ని శివుని ఆజ్ఞచే ఆమె శరీరమును దహించి, శుద్ధమగు సూక్ష్మశరీరమును సూర్యమండలము నందు ప్రవేశ పెట్టెను. సూర్యుడు ఆమె శరీరమును రెండుగా విభజించి, పితరులకు దేవతలకు ప్రీతిని కలిగించుట కొరకై తన రథము నందు స్థాపించెను. ఓ మహర్షీ! ఆమె శరీరము యొక్క పై భాగము రాత్రికి పగటికి మధ్యలో నుండే ప్రాతస్సంధ్య ఆయెను.

తచ్ఛేష భాగస్తస్యాస్తు అహోరాత్రాంత మధ్యగా ।
సా సాయమ భవత్సంధ్యా పితౄ ప్రీతిప్రదా సదా ॥
సూర్యోదయాత్తు ప్రథమం యదా స్యాదరుణో దయః ।
ప్రాతస్సంధ్య తదోదేతీ దేవానాం ప్రీతి కారిణీ ॥
అస్తం గతే తతస్సూర్యే శోణ పద్మనిభే సదా ।
ఉదేతి సాయం సంధ్యాపి పితౄణాం మోదకారిణీ ॥
తస్యాః ప్రాణాస్తు మనసా శంభునాథ దయాలునా ।
దివ్యేన తు శరీరేణ చక్రిరే హి శరీరిణః ॥

ఆమె యొక్క మిగిలిన భాగము సదా పితృదేవతలకు ప్రీతిని కలిగించునది, పగటికీ రాత్రికి మధ్యలో నుండునది యగు సాయం సంధ్య ఆయెను. సూర్యుని ఉదయమునకు ముందుగా అరుణుడు ఉదయించును. ఆ సమయములోనే దేవతలకు ప్రీతిని కలిగించే ప్రాతస్సంధ్య ఉదయించును. ఎర్రని పద్మమును పోలు సూర్యుడు అస్తమించగానే, పితృ దేవతల కానందమునిచ్చు సాయం సంధ్య ఉదయించును. అప్పుడు దయాళువగు శంభుడు ఆమె ప్రాణములను మనస్సుతో కలిపి స్థూల శరీరముగల దేహి యొక్క దివ్యమగు సూక్ష్మ శరీరముగా నిర్మాణము చేసెను.

మునే ర్యజ్ఞావసానే తు సంప్రాప్తే మునినా తు సా ।
ప్రాప్తా పుత్రీ వహ్ని మధ్యే తప్త కాంచన సుప్రభా ॥
తాం జగ్రాహ తదా పుత్రీం మునిరామోద సంయుతః ।
యజ్ఞార్థం తాం తు సంస్నాప్య నిజక్రోడే దధౌ మునే ॥
అరుంధతీ తు తస్యాస్తు నామ చక్రే మహామునిః ।
శిష్యైః పరివృత స్తత్ర మహామోదవాప హ ॥
న రుణద్ధి యతో ధర్మం సా కస్మాదపి కారణాత్ ।
అతస్త్రిలోకే విదితం నామ సంప్రాప తత్స్వయమ్ ॥

యజ్ఞము పూర్తి కాగానే ఆ మహర్షి అగ్ని మధ్యము నుండి పుటము పెట్టిన బంగారము వలె వెలిగిపోవుచున్న కుమార్తెను పొందెను, ఆ మహర్షి ఆనందముతో గూడిన వాడై ఆ కుమార్తెను స్వీకరించెను. ఓ మహర్షీ! ఆయన ఆమెను యజ్ఞము కొరకై స్నానము చేయించి తన ఒడిలో కూర్చుండ బెట్టుకొనేను. ఆ మహర్షి ఆమెకు అరుంధతి అను పేరు పెట్టి, తన శిష్యులతో గూడి మిక్కిలి ఆనందించెను. ఆమె ఏ కారణము చేతనైననూ ధర్మమునకు అడ్డు పడదు. అందువలననే, ఆమె ముల్లోకములలో అరుంధతియను అన్వర్థ నామమును పొందెను.

యజ్ఞం సమాప్య స మునిః కృత కృత్య భావ మాసాద్య సంపద
యుతస్తనయా ప్రలంభాత్ ।
తస్మిన్నీ జాశ్రమ పదే సహ శిష్యవర్గై స్తామేవ సంతతమసౌ దయితే సురక్షే
॥
అథ సా వవృధే దేవీ తస్మిన్ముని వరా శ్రమే ।
చంద్ర భాగానదీతీరే తాపసారణ్య సంజ్ఞకే ॥
సంప్రాప్తే పంచమే వర్షే చంద్రభాగాం తదా గుణైః ।
తాపసారణ్య మపి సా పవిత్ర మకరోత్సతీ ॥
వివాహం కారయా మాసుస్తస్యా బ్రహ్మసుతేన వై ।
వసిష్ఠేన హ్యరుంధత్యా బ్రహ్మ విష్ణు మహేశ్వరాః ॥
తద్వివాహే మహోత్సహో బభూవ సుఖవర్ధనః ।
సర్వే సురాశ్చ మున యస్సుఖమాపుః పరం మునే ॥

ఆ మహర్షి యజ్ఞమును పూర్తి గావించి, కుమార్తెను పొంది, సంపదలతో కూడి ◌సి వాడై తనను తాను కృతార్థునిగా భావించేను. ఓ దేవర్షీ! ఆయన తన ఆశ్రమములో తన శిష్యులతో గూడిన ఆమెను అన్ని వేళలా లాలించి పాలించుచూ గడిపెను. అప్పుడా దేవి చంద్రభాగా నదీ తీరమునందు గల, తాపసారణ్యము అను పేరుగల, ఆ మహర్షి యొక్క ఆశ్రమములో పెరిగెను. ఆ సాధ్వీ అయిదవ ఏడు వచ్చు నాటికీ తన గుణములచే చంద్ర భాగా నదిని, తాప సారణ్యమును కూడ పవిత్రము గావించెను. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ఆ అరుంధతికి బ్రహ్మ కుమారుడగు వసిష్ఠునితో పరిణయమును గావించిరి. ఓ మునీ! ఆ వివాహములో సుఖమును వృద్ధి పొందించు గొప్ప ఉత్సవము ప్రవర్తిల్లెను. అందరు దేవతలు, మరియు ఋషులు ఆనందించిరి.

బ్రహ్మ విష్ణు మహేశానాం కరనిస్సృ తతో యతః ।
సప్తనద్యస్స ముత్పన్నా శ్శిప్రాద్యా స్సుపవిత్ర కాః ॥
అరుంధతీ మహా సాధ్వీ సాధ్వీనాం ప్రవరోత్తమా ।
వసిష్ఠం ప్రాప్య సంరేజే మేధాతిథి సుతా మునే ॥
యస్యాః పుత్రాస్సముత్పన్నా శ్రేష్ఠా శ్శక్త్యాదయ శ్శుభాః ।
వసిష్ఠం ప్రాప్య తం కాంతం సంరేజే మునిసత్తమాః ॥
ఏవం సంధ్యా చరిత్రం తే కథితం మునిసత్తమ ।
పవిత్రం పావనం దివ్యం సర్వకామ ఫలప్రదమ్ ।
య ఇదం శృణుయాన్నారీ పురుషో వా శుభవ్రతః ।
సర్వాన్కా మానవాప్నోతి నాత్ర కార్యా విచారణా ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే సప్తమోఽ ధ్యాయః ॥

బ్రహ్మ విష్ణు మహేశ్వరుల హస్తముల నుండి జారిన నీటి నుండి పరమ పావనములైన శిప్రా మొదలగు ఏడు నదులు పుట్టెను. ఓ మహర్షీ! సాధ్వీ మణులలో కెల్లా శ్రేష్ఠురాలు, మేధా తిథి యొక్క కుమార్తె యగు అరుంధతీ వసిష్టుని వివాహమాడి శోభిల్లెను. ఓ మునిశ్రేష్ఠులారా! వసిష్ఠుని భర్తగా పొందిన ఆమెకు శ్రేష్ఠులు, పుణ్యాత్ములు అగు శక్తి మొదలగు కుమారులు కలిగిరి. ఓ మహర్షీ! పవిత్రము, పావనము, దివ్యము, కోర్కెలనన్నిటినీ ఈడేర్చునది అగు సంధ్యా వృత్తాంతమును నేను నీకు చెప్పితిని. స్త్రీ గాని, పురుషుడు గాని పవిత్రమగు నిష్ఠతో ఈ గాథను విన్నచో, వారి కోర్కెలన్నియూ సిద్ధించుననుటలో సందియము లేదు.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండయందు ఏడవ అధ్యాయము ముగిసినది.

8 – వసంతుడు

సూత ఉవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య బ్రహ్మణో హి ప్రజాపతేః ।
ప్రసన్న మానసో భూత్వా తం ప్రోవాచ స నారదః ॥

సూతుడు ఇట్లు పలికెను –

ప్రజాపతి యగు బ్రహ్మ యొక్క ఈ మాటలను విని ప్రసన్నమగు మనస్సు గలవాడై ఆ నారదుడిట్లనెను.

నారద ఉవాచ ।

బ్రహ్మన్ విధే మహాభాగ విష్ణుశిష్య మహామతే।
ధన్యస్త్వం శివభక్తో హి పరతత్త్వ ప్రదర్శకః ।।
శ్రావితా సుకథా దివ్యా శివభక్తి వివర్ధినీ ।
అరుంధత్యా స్తథా తస్యా స్స్వరూపాయాః పరే భవే ॥
ఇదానీం బ్రూహి ధర్మజ్ఞ పవిత్రం చరితం పరమ్।
శివస్య పర పాపఘ్నం మంగల ప్రదముత్తమమ్ ॥
గృహీతదారే కామే చ హృష్టే తేషు గతేషు చ ।
సంధ్యాయాం కిం తపస్తప్తుం గతాయామ భవత్తతః ॥

నారదుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! విధీ! మహాత్మా! నీవు విష్ణుని శిష్యుడవు. మహా ప్రాజ్ఞుడవు. శివభక్తుడవు అగు నీవు ధన్యుడవు. నీవు పరమాత్మ తత్త్వమును కళ్లకు కట్టినట్లు చెప్పగలవు. అరుంధతి గాథను, ఆమె పూర్వజన్మ వృత్తాంతముతో సహా వినిపించితివి. ఈ దివ్య గాథ శివభక్తిని వర్ధిల్లజేయును. ఓ ధర్మజ్ఞా! పవిత్రము, శ్రేష్ఠము, మహా పాపములను పోగొట్టునది, మంగళములనిచ్చునది, ఉత్తమమైనది అగు శివచరితమును ఇప్పుడు చెప్పుము. మన్మథుడు వివాహమాడి ఆనందించగా, వారందరూ తమ స్థానములకు వెళ్లగా, సంధ్య తపస్సు కొరకు వెళ్లగా, అప్పుడు ఏమైనది?

సూత ఉవాచ ।

ఇతి శ్రుత్వా వచస్తస్య ఋషేర్వై భావితాత్మనః ।
సుప్రసన్న తరో భూత్వా బ్రహ్మా వచనమ బ్రవీత్ ॥

సూతుడిట్లు పలికెను –

పవిత్రమగు అంతఃకరణము గల ఆ ఋషి యొక్క మాటను విని, బ్రహ్మ అత్యంత ప్రసన్నుడై ఇట్లు పలికెను.

బ్రహ్మోవాచ ।

శృణు నారద విప్రేంద్ర తదేవ చరితం శుభమ్ ।
శివలీలాన్వితం భక్త్యా ధన్యస్త్వం శివసేవకః ॥
అహం విమోహిత స్తాత యదైవాంతర్హితః పురా ।
అచింతయం సదాహం తచ్ఛంభు వాక్య విషార్దితః ॥
చింతయిత్వా చిరం చిత్తే శివమాయా విమోహితః ।
శివే చేర్ష్యామకార్షం హి తచ్ఛృణుష్వ వదామి తే ॥
అథాహ మగవం తత్ర యత్ర దక్షాదయస్స్థితాః ।
సరతిం మదనం దృష్ట్వా సమదోఽహం హి కించన ॥
దక్ష మా భాష్య సుప్రీత్యా పరాన్ పుత్రాంశ్చ నారద ।
అవోచం వచనం సోఽహం శివమాయావి మోహితః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ విప్రశ్రేష్ఠా! నారదా! శివుని లీలలతో గూడిన ఆ శుభ చరితమును భక్తితో వినుము. శివుని సేవకుడవగు నీవు ధన్యుడవు. వత్సా! పూర్వము శివుడు అంతర్ధానము కాగానే నేను మోహమును పొంది, ఆ శివుని వాక్యములనే విషముచే పీడింపబడి సర్వదా చింతిల్లెడి వాడను. శివుని మాయచే మోహితుడనైన నేను చిరకాలము మనస్సులో చింతిల్లి శివుని యందు ఈర్ష్యను పొందితిని. ఆ వృత్తాంతమును చెప్పెదను. వినుము. అపుడు నేను దక్షాదులు ఉన్న చోటకు వెళ్లితిని. అచట రతితో గూడియున్న మన్మథుని చూచి నేను కొంత గర్వమును పొందితిని. ఓ నారదా శివుని మాయచే మోహితుడనైన నేను దక్షుని, ఇతర కుమారులను మిక్కిలి ప్రీతితో పలకరించి, ఈ మాటలను పలికితిని .

బ్రహ్మోవాచ ।

హే దక్ష హే మరీ చ్యాద్యాస్సుతా శ్శృణుత మద్వచః ।
శ్రుత్వోపాయం విధేయం హి మమ కష్టాపనుత్తయే ॥
కాంతా భిలాష మాత్రం మే దృష్ట్వా శంభుర గర్హయత్ ।
మాం చ యుష్మాన్మహా యోగీ ధిక్కారం కృతవాన్ బహు ॥
తేన దుఃఖాభితప్తోఽహం లభేఽహం శర్మ న క్వచిత్ ।
యథా గృహ్ణాతు కాంతాం స స యత్నః కార్య ఏవ హి ॥
యథా గృహ్ణాతు కాంతాం స సుఖీ స్యాం దుఃఖ వర్జితః ।
దుర్లభస్సు తు కామో మే పరం మన్యే విచారతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

హే దక్షా! ఓ మరీచ్యాది కుమారులారా! నా మాటను వినుడు. విని, నా కష్టమును దీర్చే ఉపాయము నాచరింపుడు. నేను కాంత యందు అభిలాషను మాత్రమే ప్రకటించగా, అది చూచి, శంభుడు నిందించెను. మహాయోగి యగు శివుడు నన్ను మిమ్ములను బహు విధముల ధిక్కరించి నాడు. ఆ కారణముచే నేను

దుఃఖముతో వేగుచున్నాను. నాకెచ్చటనూ సుఖము లభించుట లేదు. ఆయన స్త్రీని వివాహమాడునట్లు మీరు యత్నించవలేను. ఆయన స్త్రీని చెట్టబట్టిన నాడు నేను దుఃఖమును వీడి సుఖమును పొందెదను. కాని, విచారించి చూచినచో, ఈ నా కోరిక తీరేది కాదని తలంచెదను.

కాంతాభిలాష మాత్రం మే దృష్ట్వా శంభుర గర్హయతి ।
మునీనాం పురతః కస్మాత్స కాంతాం సంగ్రహీష్యతి ॥
కా వా నారీ త్రిలోకేఽ స్మిన్ యా భవేత్తన్మనా స్థ్సితా ।
యోగమార్గ మవజ్ఞాప్య తస్య మోహం కరిష్యతి ॥
మన్మథోఽపి సమర్థో నో భవిష్యత్యస్య మోహనే ।
నితాంత యోగీ రామాణాం నామాపి సహతే న సః॥
అ గృహీతేషుణా చైవ హరేణ కథ మాదినా ।
మధ్యమా చ భవేత్సృష్టి స్తద్వచ్చా నన్య వారితా ॥

నేను ఒక స్త్రీని చూచి అభిలాషను మాత్రమే పొందితిని. అది చూచి శంభుడు నన్ను(్ను మునుల యెదుట గర్హించినాడు. ఆయన స్త్రీని ఏల గ్రహించును?. ఆయన మనస్సులో ప్రవేశించి, యోగ మార్గములో నుండు ఆయన మనస్సును చలింపజేసి, ఆయనకు మోహమును కలిగించగల స్త్రీ ఈ ముల్లోకములలో ఎవరేని గలరా? యోగీశ్వరుడగు ఆయనను మోహింప జేయుటలో మన్మథుడు కూడా సమర్థుడు కాజాలడు. ఆయన స్త్రీల పేరును గూడ సహించడు. ఆది కారణుడగు శివుడు మన్మథుని బాణముల ప్రభావమును తిరస్కరించినచో, మధ్యమ సృష్టి ప్రథమ సృష్టి వలె నిరాటంకముగా ఎట్లు కొనసాగగలదు?

భువి కేచిద్భవిష్యంతి మాయాబద్ధా మహాసురాః ।
బద్ధాకే చిద్ధరే ర్జ్నానం కేచి చ్ఛంభో రుపాయతః ॥
సంసార విముఖే శంభౌ తథైకాంత విరాగిణి ।
అస్మాదృతే న కర్మాన్యత్ కరిష్యతి న సంశయః ॥
ఇత్యుక్త్వా తనయాం శ్చాహం దక్షాదీన్ మునీరీక్ష్య చ ।
సరతిం మదనం తత్ర సానం దమగదం తతః ॥

భూ లోకములో కొందరు మహాసురులు మాయచే బంధింపబడుచున్నారు. కొందరు హరిమాయచే, మరి కొందరు శివునని మాయచే ఉపాయముగా బంధింపబడుదురు. సంసారము నందు విముఖుడు, మహా విరాగి అగు శంభుని యందు ఈ మోహమును కలిగించుట అను పనిని మనము తప్ప మరియొకరు చేయజాలరు. దీనిలో సందేహము లేదు (21). నేను దక్షుడు మొదలగు నా కుమారులతో నిట్లు పలికి, రతితో గూడియున్న మదనుని అచట గాంచి, సంతసించిన వాడనై ఇట్లు పలికితిని.

బ్రహ్మోవాచ।

మత్పుత్ర వర కామ త్వం సర్వథా సుఖ దాయకః ।
మద్వచ శ్శృణు సుప్రీత్యా స్వపత్న్యా పితృ వత్సల ॥
అనయా సహచారిణ్యా రాజసే త్వం మనో భవ ।
ఏషా చ భవతా పత్యా యుక్తా సంశో భతే భృశమ్ ॥
యథా స్త్రియా హృషీకేశో హరిణా సా యథా రమా ।
క్షణదా విధునా యుక్తా తయా యుక్తో యథా విధుః ॥
తథైవ యువయోశ్శోభా దాంపత్యం చ పురస్కృతమ్।
అతస్త్వం జగతః కేతు ర్విశ్వ కేతుర్భ విష్యసి ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ కామా! నీవు నా పుత్రులలో శ్రేష్ఠుడవు. నీవు అన్ని విధములా సుఖమును ఇచ్చువాడవు. తండ్రి యందు ప్రేమగల ఓ కామా! నీవు నీ భార్యతో గూడి నా మాటను ప్రీతితో వినుము. హే మన్మథ! నీవీ భార్యతో గూడి ప్రకాశించుచున్నావు. ఈమె కూడ భర్తవగు నీతో గూడి మిక్కిలి ప్రకాశించుచున్నది. హరి లక్ష్మితో, లక్ష్మి హరితో, రాత్రి చంద్రునితో, చంద్రుడు రాత్రితో ప్రకాశించినట్లుగా, మీరిద్దరు కూడా అటులనే శోభిల్లుచున్నారు. మీ దాంపత్యము శ్లాఘనీయము. కావున నీవు ఈ జగత్తునకు అధినాయకుడవు కాగలవు.

జగద్ధితాయ వత్స త్వం మోహయస్వ పినాకినమ్ ।
యథాశు సుమనా శ్శంభుః కుర్యాద్దార ప్రతిగ్రహమ్ ॥
విజనే స్నిగ్ధదేశే తు పర్వతే షు సరస్సు చ।
యత్ర యత్ర ప్రయాతీశ స్తత్ర తత్రానయా సహ ॥
మోహయ త్వం యతాత్మానం వనితా విముఖం హరమ్ ।
త్వదృతే విద్యతే నాన్యః కశ్చిదస్య విమోహకః ॥
భూతే హరే సానురాగే భవతోఽపి మనో భవ ।
శాపోప శాంతిర్భవితా తస్మా దాత్మహితం కురు ॥

హే వత్సా! నీవు జగత్తునకు మేలుగోరి, శివుని మోహింపజేసి, ఆయన ప్రసన్నమగు మనస్సుతో భార్యను శీఘ్రముగా స్వీకరించునట్లు చేయుము. శివుడు ఏకాంతమైన సుందర ప్రదేశమునకు గాని, పర్వతమునకు గాని, సరస్సునకు గాని, ఇతర స్థలములకు గాని ఎచటకు వెళ్లిననూ, నీవు ఈమెతో కూడి వెంబడించుము. ఆత్మ నిగ్రహము కల్గి స్త్రీ విముఖుడైయున్న ఈ శివుని నీవు మోహింప జేయుము. ఆయనను మోహింప జేయగల వ్యక్తి నీవు తక్క మరియొకరు లేరు . హే మన్మథా! శివుడు అనురాగము కలవాడైనచో, నీ శాపమునకు కూడ ఉపశాంతి కలుగును. కావున, నీవు నీ హితమును గోరి అట్లు చేయుము.

సానురాగో వరారోహాం యదీచ్ఛతి మహేశ్వరః ।
తదా భవోఽపి యోగ్యర్యస్యాం చ సంతార యిష్యతి ॥
తస్మాజ్జాయా ద్వితీయస్త్వం యతస్వ హర మోహనే ।
విశ్వస్య భవ కేతుస్త్వం మోహయిత్వా మహేశ్వరమ్॥
ఇతి శ్రుత్వా వచో మే హి జనకస్య జగత్ప్రభోః।
ఉవాచ మన్మథ స్తథ్యం తదా మాం జగతాం పతిమ్ ॥

మహేశ్వరుడు దయాళువగు దైవము. ఆయన ఒక సుందరి యందు అనురాగమును పొం◌ందినచో, నిన్ను గూడ తరింప జేయగలడు. కావున, నీవు భార్యతో గూడి శివుని మోహింప జేయుటకై యత్నించుము. మహేశ్వరుని మోహింపజేసి, నీవు జగత్తునకు నాయకుడవు కమ్ము. జగత్ప్రభువు, తండ్రియగు నా ఈ మాటలను విని మన్మథుడు నాతో ఈ సత్య వాక్యమును పలికెను.

మన్మథ ఉవాచ ।

కరిష్యేహం తవ విభో వచనా చ్ఛంభు మోహనమ్ ।
కిం తు యోషిన్మ హాస్త్రం మే తత్కాంతాం భగవన్ సృజ ॥
మయా సంమోహితే శంభౌ యయా తస్యాను మోహనమ్ ।
కర్తవ్య మధునా ధాత స్తత్రోపాయం పరం కురు ॥

మన్మథుడిట్లు పలికెను –

హే విభో! నీ మాటను బట్టి నేను శంభుని మోహింప జేసెదను. కాని, నా మహాస్త్రము స్త్రీ. కాన, హే భగవన్!, అట్టి స్త్రీని సృష్టింపుము. నేను ముందుగా శంభుని మోహింపజేసిన తరువాత ఆమె ఆయనను మరల మోహింపజేయ వలయును. హే బ్రహ్మన్! కావున ఇపుడీ విషయములో చక్కని ఉపాయమును చేయుము.

బ్రహ్మోవాచ ।

ఏవం వాదిని కందర్పే ధాతాహం స ప్రజాపతిః ।
కయా సంమోహనీయో సావితి చింతామయోఽ భవమ్ ॥
చింతావిష్టస్య మే తస్య నిశ్వాసో యో వినిస్సృతః ।
తస్మాద్వ సంత స్సంజాతః పుష్ప వ్రాత విభూషితః ॥
శోణరా జీవ సంకాశః పుల్ల తామర సేక్షణః ।
సంధ్యోదితా ఖండశశి ప్రతిమాస్యస్సు నాసికః ।
శార్ ఙ్గ వచ్చరణావర్త శ్యామకుంచిత మూర్ధ జః ।
సంధ్యాంశుమాలి సదృశః కుండల ద్వయ మండితః ॥
ప్రమత్తే భగతిః పీనాయతదోరున్న తాంసకః ।
కంబు గ్రీవస్సు విస్తీర్ణ హృదయః పీనసన్ము ఖః ॥
సర్వాంగ సుందర శ్యామ స్సంపూర్ణస్సర్వ లక్షణైః ।
దర్శనీయ తమస్సర్వ మోహనః కామవర్ధనః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

మన్మథుడు ఇట్లు పలుకగా, ప్రజాపతి యగు నేను 'ఈ శివుని సమ్మోహింపజేయగల స్త్రీ ఎవరు గలరు?' అను చింతను పొందితిని. ఇట్లు చింతిల్లు చున్న నా యొక్క నిశ్వాసనుండి వసంతుడు పుట్టెను. ఆతడు పుష్పమాలలచే అలంకరింపబడి, ఎర్రని పద్మము వలె భాసించెను. అతని కన్నులు వికసించిన పద్మముల వలె నుండెను. అందమగు ముక్కు గల ఆతడు సంధ్యా కాలము నందు ఉదయించిన పూర్ణ చంద్రుని వంటి ముఖమును కలిగియుండెను. ఆతని పాదముల క్రింద ధనస్సు ఆకారముగల రేఖలు ఉండెను, ఆతని శిరోజములు నల్లగా వంకరలు తిరిగి యుండెను. సంధ్యా కాలమందలి సూర్యుని వలె నున్న ఆతని ముఖము రెండు కుండలములతో అలంకరింపబడెను. బలిసిన పొడవైన బాహువులు, ఎత్తైన భుజములు గల ఆతడు మదించిన ఏనుగువలె మందగమనమును కలిగి యుండెను. అతని మెడ శంఖమును పోలి యుండెను. అతని వక్షస్థలము మిక్కిలి విశాలముగ నుండెను. అతని ముఖము మంచి ఆరోగ్యముతో భాసిల్లెను. సర్వాంగ సుందరుడు, శ్యామవర్ణము కలవాడు, సర్వ లక్షణములతో సంపూర్ణమైనవాడు, మిక్కిలి సుందరుడునగు ఆతడు అందరినీ మోహింప జేయుచూ, కామమును వృద్ధి పొందించును.

ఏతా దృశే సముత్పన్నే వసంతే కుసుమాకరే ।
వవౌ వాయుస్సు సురభిః పాదపా అపి పుష్పితాః ॥
పికా వినేదుశ్శతశః పంచమం మధురస్వనాః ।
ప్రఫుల్ల పద్మా అభవన్ సరస్య స్స్వచ్ఛ పుష్కరాః ॥
తముత్పన్న మహోం వీక్ష్య తదా తాదృశముత్త మమ్।
హిరణ్యగర్భో మదన మగధం మధురం వచః ॥
ఏవం స మన్మథని భస్పదా సహచరోఽ భవత్ ।
అనుకూల్యం తవ కృతస్సర్వం దేవ కరిష్యతి ॥

పుష్పములకు ఆశ్రయమగు ఇట్టి వసంతుడు పుట్టగానే, సుగంధ భరితమగు వాయువు వీచెను. చెట్లన్నియూ పుష్పములతో నిండెను. మధురమగు శబ్దమును చేసే వందలాది కోయిలలు పంచమ స్వరముతో కూసినవి. స్వచ్ఛమగు నీటితో కూడిన సరస్సులలో పద్మములు వికసించెను. అట్టి ఉత్తముడగు వసంతుని పుట్టుకను చూడగనే, హిరణ్య గర్భుడనగు నేను మదనునితో మధురమగు ఈ మాటను పలికితిని. హే మన్మథా! నీతో సమానమైన ఈతడు నీకు తోడుగా నుండి సర్వమును నీకు అనుకూలముగా చేయగలడు.

యథాగ్నేః పవనో మిత్రం సర్వత్రోప కరిష్యతి ।
తథాయం భవతో మిత్రం సదా త్వామను యాస్యతి ॥
వసతేరం తహే తుత్వా ద్వసంతా ఖ్యో భవత్వయమ్।
తవాను గమనం కర్మ తథా లోకానురంజనమ్ ॥
అసౌ వసంత శృంగారో వాసంతో మలయానిలః ।
భవేత్తు సుహృదో భావస్సదా త్వద్వశవర్తినః॥
బిబ్బోకాద్యా స్తథా హా హాశ్చతుష్షష్టి కలాస్తథా ।
రత్యాః కుర్వంతు సౌహృద్యం సుహృదస్తే యథా తవ ॥

అగ్నికి వాయువు సర్వత్రా మిత్రుడై ఉపకరించు తీరున, ఈతడు నీకు మిత్రుడై సదా నిన్ను అనుసరించి ఉండగలడు. ప్రసన్న చిత్తుల ప్రసన్నతను అంత మొందించువాడు గనుక ఈతనికి వసంతుడను పేరు కలుగుగాక! సర్వదా నిన్ను అనుసరిస్తూ లోకములను రంజింపజేయుట ఈతని కర్తవ్యము. ఈ వసంతుడు, వసంత కాలములో నుండే మలయ వాయువు సదా నీకు వశవర్తులై నీయందు స్నేహ భావమును కలిగి యుందురు. భావ ప్రకటనము, హావ భావములు, అరువది నాలుగు కళలు మొదలగునవి కూడ నీకు సహకరించును. వీరు నీకు స్నేహితులైనట్లే రతికి కూడా స్నేహితులుగ నుండగలరు.

ఏభిస్సహచరైః కామ వసంత ప్రముఖైర్భవాన్ ।
మోహయస్వ మహాదేవం రత్యా సహ మహోద్యతః ॥
అహం తాం కామినీం తాత భావయిష్యామీ యత్నతః ।
మనసా సువిచార్యైవ యా హరం మోహయిష్యతి ॥
ఏవముక్తో మయా కామస్సుర జ్యేష్ఠేన హర్షితః ।
ననామ చరణౌ మేఽపి స పత్నీ సహిత స్తదా ॥
దక్షం ప్రణమ్య తాన్ సర్వాన్మాన సానభివాద్య చ ।
యత్రాత్మా గతవాన్ శంభుస్తత్ స్థానం మన్మథో యయౌ ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం సతీ
చరిత్రే ద్వితీయే సతీ ఖండే వసంత స్వరూప వర్ణనం నామాష్టమోఽధ్యాయః॥

హే మన్మథా! నీవు వసంతుడు మొదలగు సహచరులతో, మరియు రతీ దేవితో గూడిన వాడవై ఈ గొప్ప కార్యమును ఉత్సాహముతో చేపట్టి మహాదేవుని మోహింపజేయుము. వత్సా! హరుని మోహింప జేయగల సుందరిని గూర్చి బాగుగా ఆలోచించి ప్రయత్న పూర్వకముగా సృష్టించగలను. దేవ నాయకుడనగు నేను ఇట్లు పలుకగా, కాముడు చాల సంతసించి, భార్యతో గూడి అప్పుడు నా పాదములకు నమస్కరించెను. మన్మథుడు దక్షునకు, ఇతర బ్రహ్మ మానస పుత్రులందరికీ నమస్కరించి, శంభుడు వెళ్లిన స్థానమునకు పయనమయ్యెను.

శ్రీశివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవదియగు సతీఖండలో వసంత స్వరూప వర్ణనమనే ఎనిమిదవ అధ్యాయము ముగిసినది.

9 – మారగణములు

బ్రహ్మోవాచ ।

తస్మిన్ గతే సానుచరే శివస్థానం చ మన్మథే ।
చరిత్ర మభవచ్చిత్రం తచ్ఛృణుష్వ మునీశ్వర ॥
గత్వా తత్ర మహావీరో మన్మథో మోహకారకః।
స్వప్రభావం తతానాశు మోహయామాస ప్రాణినః ॥
వసంతోఽపి ప్రభావం స్వం చకార హర మోహనమ్।
సర్వే వృక్షా ఏకదైవ ప్రఫుల్లా అభవన్మునే ॥
వివిధాన్ కృతవాన్ యత్నాన్ రత్యా సహ మనో భవః।
జీవాస్సర్వే వశం యాతాస్న గణేశశ్శివో న హి ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మహర్షీ ! ఆ మన్మథుడు తన అనుచరులతో గూడి శివ స్థానమునకు వెళ్లగానే, విచిత్రమగు వృత్తాంతము జరిగినది. దానిని వినుము. మహావీరుడు, మోహకారకుడు నగు మన్మథుడు అచటకు చేరి వెంటనే తన ప్రభావమును విస్తరింపజేసెను. మరియు ప్రాణులను మోహపెట్టెను. వసంతుడు కూడా శివుని మోహపెట్టుటకై తన ప్రభావమును విస్తరింపజేసెను. ఓ మునీ! ఏక కాలములో వృక్షములన్నియు పుష్ప భరితములైనవి. మన్మథుడు రతితో గూడి అనేక ప్రయత్నములను చేసెను. జీవులన్నియు వశమైనవి. కాని, గణేశుడు, శివుడు వానికి వశము కాలేదు .

సమర్థోర్మ దనస్యాసన్ ప్రయాసా నిష్ఫలా మునే ।
జగామ స మమ స్థానం నివృత్య విమద స్తదా ॥
కృత్వా ప్రణామం విధయే మహ్యం గద్గదయా గిరా ।
ఉవాచ మదనో మాం చోదాసీనో విమదో మునే ॥

ఓ మహర్షీ ! మన్మథుడు వసంతునితో కలిసి చేసిన ప్రయత్నములన్నియూ వ్యర్థము కాగా, ఆతని గర్వము తొలగి పోయెను. అపుడాతడు నా వద్దకు మరలి వచ్చెను. ఓ మహర్షీ! ఆతడు గర్వము తొలగిన వాడై, నిరుత్సాహముతో నుండి నాకు ప్రణమిల్లి గద్గద స్వరముతో నిట్లు పలికెను.

కామ ఉవాచ ।

బ్రహ్మన్ శంభుర్మోహ నీయో న వై యోగ పరాయణః ।
న శక్తిర్మమ నాన్యస్య తస్య శంభోర్హి మోహనే ॥
సమిత్రేణ మయా బ్రహ్మన్ను పాయా వివిధాః కృతాః ।
రత్యా సహాఖిలాస్తే చ నిష్ఫలా అభవన్ శివే ॥
శృణు బ్రహ్మన్ యథాస్మాభిః కృతా హి హరమోహనే ।
ప్రయాసా వివిధా స్తాత గదత స్తాన్మునే మమ ॥

యదా సమాధి మాశ్రిత్య స్థిత శ్శంభుర్ని యంత్రి తః ।
తదా సుగంధి వాతేన శీతలే నాతి వేగినా ॥
ఉద్వీజ యామి రుద్రం స్మ నిత్యం మోహన కారిణా ।
ప్రయత్నతో మహాదేవం సమాధిస్థం త్రిలోచనమ్ ॥

మన్మథుడిట్లు పలికెను -

హే బ్రహ్మన్ ! యోగ నిష్ఠుడగు శంభుని మోహింపజేయుట అసంభవము సుమా! నాకు గాని ి ఇతరులకు గాని అట్టి శంభుని మోహింపజేయు శక్తి లేదు. హే బ్రహ్మన్ ! నేను నా మిత్రుడగు వసంతునితో, మరియు రతితో గూడి శివుని యందు ప్రయోగించిన ఉపాయములన్నియూ వ్యర్థమయ్యెను. హే బ్రహ్మన్! మేము శివుని మోహింప జేయుటకు చేసిన వివిధోపాయములను చెప్పెదను. తండ్రీ! వినుము. శంభుడు ఇంద్రియములను నియంత్రించి సమాధి యందుండగా, అపుడు నేను సమాధియందున్న ఆ ముక్కంటి మహాదేవునకు నిరంతరముగా ప్రయత్న పూర్వకముగా చల్లని, వేగము గల, మోహమును కలిగించే, పరిమళ భరితమైన వాయువుతో వీచితిని.

స్వసాయ కాంస్తథా పంచ సమాదాయ శరాసనమ్।
తస్యా భితో భ్రమంతస్తు మోహయం స్థద్గణానహమ్ ॥
మమ ప్రవేశ మాత్రేణ సువశ్యా స్సర్వ జంతవః ।
అభవద్విక్పతో నైవ శంకరస్స గణః ప్రభుః ॥
యదా హిమవతః ప్రస్థం స గతః ప్రమథాధిపః।
తత్రా గతస్త ద్దైవాహం సరతిస్స మధుర్విధే।
యదా మేరుం గతో రుద్రో యదా వా నాగ కేశరమ్ ।
కైలాసం వా యదా యాత స్తత్రాహం గతవాంస్తదా ॥

నేను నా అయిదు బాణములను మరియు ధనస్సును చేత బట్టి శివ గణములను మోహింపజేయుచూ ఆయన చుట్టు ప్రక్కల తిరుగాడితిని. నేను ప్రవేశించుట తోడనే సర్వ ప్రాణులు నాకు తేలికగా వశమగును. కాని, శివ ప్రభువు మరియు ఆయన గణములు ఎట్టి వికారమునూ పొందనే లేదు. హే బ్రహ్మన్! ప్రమథ గణాధిపతి యగు ఆ శివుడు హిమవత్పర్వత మైదానములకు వెళ్లగా, అపుడు నేను గూడ రతితో, వసంతునితో గూడి అచటకు వెళ్లితిని. ఆ రుద్రుడు మేరు పర్వతమునకు గాని, నాగకేశర(?) పర్వతమునకు గాని, లేదా కైలాసమునకు గాని వెళ్లినప్పుడు నేను కూడా ఆయా స్థలములకు ఆయనను వెన్నంటి వెళ్లితిని.

యదా త్యక్త సమాధిస్తు హరస్తస్థౌ కదాచన ।
తదా తస్య పురశ్చ క్రయుగం రచిత వానహమ్ ॥
తచ్చ భ్రూయు గలం బ్రహ్మన్ హావ భావయుతం ముహుః ।
నానా భావాన కార్షీచ్చ దాంపత్య క్రమ ముత్తమమ్ ॥
నీలకంఠం మహాదేవం సగణం తత్పురస్థితాః ।
అకార్షుర్మోహితం భావం మృగాశ్చ పక్షిణ స్తథా ॥
మయూర మిథునం తత్రాకార్షీ ద్భావం రసోత్సుకమ్ ।
వివిధాం గతి మాశ్రిత్య పార్శ్వే తస్య పురస్తథా ॥

ఎపుడైననూ శివుడు సమాధిని వీడినచో, ఆ సమయములో నేను ఆయన యెదుట చక్రవాక పక్షుల జంటను ప్రదర్శించితిని. హేబ్రహ్మన్! ఆ పక్షుల జంట పునః పునః హావభావములను ప్రకటించుచూ ఉత్తమమగు దాంపత్య పద్ధతిని ప్రకటించినవి. గణములతో కూడియున్న, నల్లని కంఠము గల ఆ మహాదేవుని యెదుట మృగములు, పక్షులు శృంగారమును ప్రకటించినవి ఆయన యెదుట మరియు సమీపము నందు నెమలి జంట శృంగార రసమును ఉద్దీపింపజేయు విధముగా వివిధ గతుల నాట్య మాడినది.

నాల భద్వివరం తస్మిన్ కదాచిదపి మచ్చరః ।
సత్యం బ్రవీమి లోకేశ మమ శక్తి ర్న మోహనే ॥
మధురప్య కరోత్కర్మ యుక్తం యత్తస్య మోహనే ।
తచ్ఛృణుష్వ మహాభాగ సత్యం సత్యం వదా మ్యహమ్॥
చంపకాన్ కేశరాన్ బాలాన్ అరుణాన్ పాటలాంస్తథా।
నాగకేశర పున్నాగాన్ కింశుకాన్ కేతకాన్ కరాన్ ॥
మాగధీ మల్లికా పర్ణ భరాన్ కురవ కాంస్తథా ।
ఉత్ఫుల్లయతి తత్ర స్మ యత్ర తిష్ఠతి వై హరః ॥

నా బాణమును ప్రయోగించుటకు ఆవశ్యకమగు దౌర్బల్యము శివుని యందు నాకు ఏనాడూ కానరాలేదు. హే జగత్ప్ర భూ! నేను సత్యమును పలుకుచున్నాను. శివుని మోహింపజేయు శక్తి నాకు లేదు. వసంతుడు శివుని మోహింప జేయుటకు ప్రయత్నించినాడు. మహాత్మా! ఆ వృత్తాంతమును వినుము. నేను ముమ్మాటికీ సత్యమునే పలుకుచున్నాను. శివుడు ఉన్నచోట వసంతుడు సంపెంగలను, కేసర పుష్పములను, కురువేరు పుష్పములను, అరుణ వర్ణము గల పొన్నలను, నాగ కేశరములను, కింశుక పుష్పములను, మొగలి పువ్వులను, దానిమ్మ పువ్వులను, అడవి మల్లెలను, దట్టమగు మోదుగ పువ్వులను, గోరింట పువ్వులను వికసింపజేసెను.

సరాంస్యుత్పుల్ల పద్మాని వీజయన్ మలయానిలైః ।
యత్నాత్సు గంధిన్యకరో దతీవ గిరిశా శ్రమే ॥
లతాస్సర్వాస్సు మనసో దధు రంకుర సంచయాన్ ।
వృక్షాంకం చిరభావేన వేష్టయంతి స్మ తత్ర చ ॥
తాన్ వృక్షాంశ్చ సుపుష్పౌ ఘాన్ తైస్సుగంధి సమీరణైః।
దృష్ట్వా కామవశం యాతా మునయోఽపి పరే కిము ॥
ఏవం సత్యపి శంభో ర్న దృష్టం మోహస్య కారణమ్ ।
భావమాత్ర మకార్షీన్నో కోపో మయ్యపి శంకరః ॥

ఆతడు ప్రయత్న పూర్వకముగా శివుని ఆశ్రమములోని సరస్సులను వికసిం◌ిచిన పద్మములతో సుగంధ భరితములగునట్లు చేసి మలయా నిలము వీచునట్లు చేసెను. అచట గల లతలన్నియూ పూలతో, చిగుళ్లతో నిండి వృక్షముల మొదళ్లను ప్రేమతో చుట్టుకొని యుండెను. పుష్పములతో నిండియున్న ఆ వృక్షములను చూచి, ఆ సుంగధ భరితములగు గాలులను అనుభవించిన మునులు కూడా కామమునకు వశమైరి. ఇతరుల గురించి చెప్పనదేమున్నదీ? ఇట్లు ఉన్ననూ శివునకు మోహమును పొందే హేతువు గాన రాలేదు. ఆయనలో లేశమైనను వికారము కలుగలేదు. శంకరుడు నాపై కోపమును కూడ చేయలేదు.

ఇతి సర్వమహం దృష్ట్వా జ్ఞాత్వా తస్య చ భావనామ్ ।
విముఖోఽహం శంభుమోహాన్ని యతం తే వదామ్యహమ్ ॥
తస్య త్యక్త సమాధేస్తు క్షణం నో దృష్టిగో చరే ।
శక్నుయామో వయం స్థాతుం తం రుద్రం కో విమోహయేత్ ॥
జ్వలదగ్ని ప్రకాశాక్షం జటారాశీ కరాలినమ్।
శృంగిణం వీక్ష్య కస్స్థాతుం బ్రహ్మన్ శక్నోతి తత్పురః ॥

ఈ వృత్తాంతమునంతనూ చూచిన నేను ఆ శివుని భావనను తెలుసుకున్నాను. నాకు శివుని మోహింపచేయుట యందు అభిరుచి లేదు. నేనీ మాటను నీకు నిశ్చయముగా చెప్పుచున్నాను. ఆయన సమాధిని వీడినప్పుడు ఆయన చూపుల ముందు మేము నిలబడుటకైననూ సమర్థులము కాము. అట్టి రుద్రుని ఎవరు మోహింప జేయగలరు? హే బ్రహ్మన్! మండే అగ్నివలె ప్రకాశించు కన్నులు కలిగినట్టియు, జటాజూటముతో భయంకరముగా నున్నట్టియు, విషమును ధరించియున్న శివుని చూచి, ఆయన యెదుట నిలబడ గల వారెవ్వరు?

బ్రహ్మోవాచ ।

మనో భవనచశ్చేత్థం శ్రుత్వాహం చతురాననః ।

వివక్షురపి నావోచం చింతా విష్టోఽ భవం తదా ॥

మోహనేఽహం సమర్థో న హరస్యేతి మనో భవః ।

వచశ్శృత్వా మహా దుఃఖాన్ని రశ్వసమహం మునే ॥

నిశ్వా సమారుతాన్మే హి నానారూపా మహా బలాః ।

జాతా గతా లోలజిహ్వా లోలాశ్చాతి భయంకరాః ॥

అవాదయంత తే సర్వే నానావా ద్యాన సంఖ్యకాన్ ।

పటహాది గణా స్తాంస్తాన్ వికరాలాన్మ హారవాన్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

నాల్గు మోములు గల నేను ఈ మన్మథుని మాటలను విని, సమాధానమును చెప్పగోరియు చెప్పక ఊరకుంటిని. అపుడు నా మనస్సు చింతతో నిండి పోయెను. శివుని నేను మోహింపచేయ జాలను అను మన్మథుని పలుకులను వింటిని, ఓ మహర్షీ! ఈ మాటలను విన్న నేను మహా దుఃఖముతో నిట్టూర్పు విడిచితిని. నా నిట్టూర్పు వాయువుల నుండి అనేక రూపములు గలవారు, మహాబలులు, వ్రేలాడు జిహ్వాలు గలవారు, అతి చంచలమైన వారు, మిక్కిలి భయమును గొల్పుహారు నగు గణములు పుట్టినవి. వారందరు అసంఖ్యాకములు, గొప్ప భయంకరమైన ధ్వని చేయునవి అగు పటహము మొదలగు అనేక వాద్యములను మ్రోగించిరి.

అథ తే మమ నిశ్వాస సంభవాశ్చ మహాగణాః

మారయ చ్ఛేదయే త్యూచు ర్బ్రహ్మణో మే పురస్థితాః ॥

తేషాం తు వదతాం తత్ర మారయ చ్ఛేదయేతి మామ్ ।

వచశ్శృత్వా విధిం కామః ప్రవక్త ముపచక్రమే ॥

మునేఽథ మాం సమా భాష్య తాన్ దృష్ట్వా మదనో గణాన్ ।

ఉవాచ వారయన్ బ్రహ్మన్ గణానా మగ్రతః స్మరః॥

నా నిట్టూర్పుల నుండి పుట్టిన ఆ మహాగణములు నా ఎదుట నిలబడి 'చంపుడు నరు◌కుడు' అని కేకలు వేసినవి. నన్ను ఉద్దేశించి వారు 'చంపుడు నరుకుడు' అని వేయుచున్న కేకలను విని మన్మథుడు వారిని ఎదుర్కొనెను. ఓ మహర్షీ! అపుడు మన్మథుడు నా యెదుటనున్న ఆ గణములను వారించి, నాతో బ్రహ్మన్ అని సంబోధించి ఇట్లు పలికెను.

కామ ఉవాచ ।

హే బ్రహ్మన్ హే ప్రజానాథ సర్వసృష్టి ప్రవర్తక ।
ఉత్పన్నాః క ఇమే వీరా వికరాలా భయంకరాః ॥
కిం కర్మైతే కరిష్యంతి కుత్ర స్థాస్యంతి వా విధే ।
కిన్నామధేయా ఏతే తద్వద తత్ర నియోజయ॥
నియోజ్య తాన్ని జే కృత్యే స్థానం దత్వా చ నామ చ ।
మామా జ్ఞాపయ దేవేశ కృపాం కృత్వా యథోచితామ్॥

మన్మథుడిట్లు పలికెను -

హే బ్రహ్మన్ ! ప్రజాపతీ! సృష్టినంతనూ ప్రవర్తిల్ల జేయువాడవు నీవే. ఈ భయంకర వీరులు ఉత్పన్నమైరి. వీరెవరు?. హే విధీ! వీరి కర్తవ్యమేమి? వీరు ఎక్కడ ఉండెదరు? వీరి నామము ఏమి? ఈ విషయములను చెప్పి, వీరిని నియోగింపుము. వారికి స్థానమునిచ్చి, పేరు పెట్టి, వారి కర్మలయందు వారిని నియోగింపుము. హే దేవేశా! అపుడు దయతో నాకు తగిన ఆజ్ఞను ఇమ్ము.

బ్రహ్మోవాచ ।

ఇతి తద్వాక్యమా కర్ణ్య మునేఽహం లోకకారకః ।
తమవోచం హ మదనం తేషాం కర్మాదికం దిశన్ ॥
ఏత ఉత్పన్న మాత్రా హి మారయేత్య వదన్వచః ।
ముహుర్ముహురతోఽ మీషాం నామ మారేతి జాయతామ్ ॥
సదైవ విఘ్నం జంతూనాం కరిష్యన్తి గణా ఇమే ।
వినా నిజార్చనం కామ నానా కామరతాత్మనామ్ ॥
తవాను గమనం కర్మ ముఖ్య మేషాం మనో భవ ।
సహాయినో భవిష్యంతి సదా తవ న సంశయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! సృష్టి కర్తనగు నేను మన్మథుని ఆ వాక్యమును విని వారి కర్తవ్యము ు, పేరు ఇత్యాదులను నిర్దేశిస్తూ, మన్మథునితో నిట్లంటిని. వీరు పుట్టుచుండగనే 'మారయ (చంపుడు)' అని. పలుమార్లు అరచిరి గాన, వీరికి మారులు అను పేరు సార్థకమగు గాక! ఈ గణములు తమను అర్చించకుండగా వివిధములగు కామనలను పొందగోరు మానవులకు సర్వదా విఘ్నములను కలిగించేదరు. హే మన్మథా! నిన్ను అనుసరించి ఉండుట వీరి ప్రధాన కర్తవ్యము. వీరు ఎల్ల వేళలా నిన్ను అనుసరించి ఉందురనుటలో సందియము లేదు.

యత్ర యత్ర భవాన్ యాతా స్వకర్మార్థం యదా యదా ।
గంతా స తత్ర తత్రైతే సహాయార్థం తదా తదా ॥
చిత్త భ్రాంతిం కరిష్యన్తి త్వదస్త్ర వశ వర్తి నామ్ ।
జ్ఞానినాం జ్ఞాన మార్గం చ విఘ్న యిష్యంతి సర్వథా ॥
ఇత్యాకర్ణ్య వచో మే హి సరతిస్సహానుగః ।
కించి త్ప్రసన్న వదనో బభూవ మునిసత్తమ ॥
శ్రుత్వా తేఽపి గణాస్సర్వే మదనం మాం చ సర్వతః ।
పరివార్య యథాకామం తస్థుస్తత్ర నిజాకృతిమ్ ॥

నీవు నీ కర్తవ్యమును నిర్వర్తించుటకై ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడకు వెళ్ళెదవో, అప్పుడప్పుడు అక్కడక్కడకు వీరు నీ సహాయము కొరకు అనుసరించి రాగలరు. నీ అస్త్రములకు వశమగు మానవులకు వీరు చిత్త భ్రాంతిని కలిగించెదరు. వీరు జ్ఞానుల జ్ఞాన మార్గమునకు అనేక విధముల విఘ్నములను కలిగించెదరు. ఓ మహర్షీ! ఈ నా మాటను విని, రతీ దేవితో మరియు అనుచరులతో కూడియున్న మన్మథుని ముఖములో కొంత ప్రసన్నత కానవచ్చెను. ఆ గణములన్నియూ కూడ ఈ మాటను విని, నన్ను మన్మథుని చుట్టు వారి యథేచ్ఛగా అచట నిలబడి యుండిరి.

అథ బ్రహ్మా స్మరం ప్రీత్యాగఽదన్మే కురు శాసనమ్।
ఏభిస్సహైవ గచ్ఛ త్వం పునశ్చ హరమోహనే ॥
మన ఆధాయ యత్నాద్ధి కురు మారగణై స్సహ ।
మోహో భవేద్యథా శంభో ర్దార గ్రహణ హేతవే ॥
ఇత్యా కర్ణ్య వచః కామః ప్రోవాచ వచనం పునః।
దేవర్షే గౌరవం మత్వా ప్రణమ్య వినయేన మామ్ ॥

అపుడ బ్రహ్మ మన్మథుని ఉద్దేశించి ప్రీతితో నిట్లనెను. నా ఆజ్ఞను పాలింపుము. నీవు మరల వీరితో గూడి వెళ్లుము. మనస్సును లగ్నము చేసి శివుని మోహింపజేయు యత్నమును చేయుము. ఈ మారగణములతో సహా వెళ్లి, శివుడు మోహమును పొందునట్లు చేయుము, అపుడు శివుడు వివాహమును చేసుకొనగలడు. ఈ మాటలను విని మన్మథుడు నన్ను మర్యాద చేసి వినయముతో ప్రణమిల్లెను. ఓ దేవర్షీ! అపుడాతడు నాతో నిట్లనెను.

కామ ఉవాచ ।

మయా సమ్యక్ కృతం కర్మ మోహనే తస్య యత్నతః ।
తన్మో హో నాభవత్తాత న భవిష్యతి నాధునా ॥
తవ వాగ్గౌరవం మత్వా దృష్ట్వా మారగణానపి ।
గమిష్యామి పునస్తత్ర సదా రోహం త్వదాజ్ఞయా ॥
మనో నిశ్చితమేతద్ధి తన్మోహో న భవిష్యతి ।
భస్మ కుర్యాన్న మే దేహమితి శంకాస్తి మే విధే ॥
ఇత్యుక్త్వా సమధుః కామస్సరతిస్స భయస్తదా ।
యయౌ మారగణై స్సార్ధం శివ స్థానం మునీశ్వర ॥

మన్మథుడు ఇట్లు పలికెను –

తండ్రీ! శివుని మోహింపజేయు ప్రయత్నమును నేను శ్రద్ధగా చేసితిని. కాని ఆయన మోహమును పొందలేదు. ఇప్పుడు గాని ఆతడు మోహమును పొందడు. నీ మాట యందలి గౌరవముతో నీ యాజ్ఞాను సారముగా నేను మరల శివుని ధామమునకు వెళ్లేదను. ఈ మారగణములు నాకు కొంత ఆశను కల్గించు చున్నవి. కాని నా మనస్సులో శివుడు మోహమును పొందడనియే నిశ్చయముగా తోచుచున్నది. హే బ్రహ్మన్ ! శివుడు నా దేహమును భస్మము చేయడు గదా యను శంక నాకు గలదు. మన్మథుడు ఇట్లు పలికి భయము గలవాడై వసంతునితో, రతీ దేవితో గూడి అపుడు శివుని ధామమునకు వెళ్లెను. ఓ మునిశ్రేష్ఠా! మారగణములు కూడ ఆతనిని అనుసరించినవి.

పూర్వవత్స్వ ప్రభావం చ చక్రే మన సిజస్తదా ।
బహూపాయం స హి మధుర్వి విధాం బుద్ధి మావహన్ ॥
ఉపాయం స చకారాతి తత్ర మారగణోఽపి చ ।
మోహోఽభవన్న వై శంభో రపి కశ్చిత్ప రాత్మనః ॥
నివృత్త్య పునరాయాతో మమ స్థానం స్మరస్తదా ।
ఆసీన్మారగణోఽగర్వోఽహర్షో మేఽపి పురస్స్థి తః ॥
కామః ప్రో వాచ మాం తాత ప్రణమ్య చ నిరుత్సవః ।
స్థిత్వా మమ పురోఽ గర్వో మారైశ్చ మధునా తదా ॥

అప్పుడు మన్మథుడు పూర్వము నందు వలెనే వసంతునితో గూడి బాగుగా ఆలోచించి అనేక ఉపాయములను శివునిపై ప్రయోగించి తన ప్రభావమును చూపెను. మారగణములు కూడా అనేక ఉపాయములను చేసిరి. కాని శివ పరమాత్మకు మోహము కలుగనే లేదు (57). అపుడు మన్మథుడు వెనుదిరిగి నా స్థానమునకు వచ్చెను, మారగణములు గర్వమును వీడి దుఃఖముతో నా ముందు నిలబడెను, కుమారా! అప్పుడు నిరుత్సాహముతో నిండియున్న మన్మథుడు మారగణములతో, వసంతునితో గూడి గర్వమును వీడి నా ముందు నిలబడి ఇట్లు పలికెను.

కృతం పూర్వాదధికతః కర్మ తన్మోహనే విధే ।
నా భవత్తస్య మోహోఽపి కశ్చి ద్ధ్యా నరతాత్మనః ॥
న దగ్ధామే తనుశ్చైవ తత్ర తేన దయాలునా ।
కారణం పూర్వపుణ్యం చ నిర్వికారీ సవై ప్రభుః ॥
చేద్వరస్తే హరో భార్యాం గృష్ణి యాదితి పద్మజ ।
పరోపాయం కురు తదా విగర్వ ఇతి మే మతిః ॥

హే బ్రహ్మన్! శివుని మోహింప జేయు యత్నమును పూర్వము కంటే అధికముగా చేసితిని. కాని ధ్యానము నందు లగ్నమైన మనస్సు గల శివునకు మోహము లేశమైననూ కలుగలేదు (60). దయామయుడగు శివుడు నా దేహమును భస్మము చేయలేదు. పూర్వ పుణ్యమే దీనికి కారణమై యుండును. ఆ ప్రభువు నందు వికారము లేమియూ కలుగలేదు. ఓ పద్మ సంభవా! శివుడు వివాహమాడ వలెననే ఇచ్ఛ నీకు ఉన్నచో, నీవు గర్వమును వీడి, మరియొక ఉపాయమును చేయవలెనని నా అభిప్రాయము.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా సపరివారో యయౌ కామస్స్వ మాశ్రమమ్ ।
ప్రణమ్య మాం స్మరన్ శంభుం గర్వదం దీనవత్సలమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం సతీ
ఖండే కామ ప్రభావ మారగణోత్పత్తి వర్ణనం నామ నవమోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

మన్మథుడిట్లు పలికి, నాకు నమస్కరించి, గర్వమును దునుమువాడు దీనులపై ప్రేమను గురిపించువాడునగు శంభుని స్మరించుచూ, తన అనుచరులతో గూడి తన ఆశ్రమమునకు వెళ్లెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు సతీ ఖండములో కామ ప్రభావము-మారగణముల పుట్టుక అనే తొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

10 – బ్రహ్మకు జ్ఞానోదయమగుట

నారద ఉవాచ ।

బ్రహ్మన్ విధే మహాభాగ ధన్యస్త్వం శివ సక్తధీః ।
కథితం సుచరిత్రం తే శంకరస్య పరాత్మనః ॥
నిజాశ్రమే గతే కామే సగణే సరతౌ తతః ।
కిమాసీత్కిమకార్షీస్త్వం తచ్చరిత్రం వదాధునా ॥

నారదుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! విధీ! మహాత్మా! శివుని యందు లగ్నమైన మనస్సు గల నీవు ధన్యుడవు. శంకర పరమాత్ముని పుణ్యచరితమును చెప్పితివి. మన్మథుడు తన సహచరులతో మరియు రతితో గూడి తన ఆశ్రమమునకు వెళ్లగా ఏమి అయెను? నీవు ఏమి చేసితివి? ఆ చరితమునప్పుడు చెప్పుము.

బ్రహ్మోవాచ ।

శృణు నారద సుప్రీత్యా చరిత్రం శశిమౌలినః ।
యస్య శ్రవణ మాత్రేణ నిర్వికారో భవేన్నరః ॥
నిజాశ్రమం గతే కామే పరివార సమన్వితే ।
యద్బ భూవ తదా జాతం తచ్చరిత్రం నిబోధ మే ॥
నష్టోఽ భూన్నారద మదో విస్మయోఽ భూచ్చ మే హృది ।
నిరానందస్య చ మునేఽపూర్ణే నిజమనో రథే ॥
అశోచం బహుధా చిత్తే గృహ్ణీయాత్స కథం స్త్రియమ్।
నిర్వికారో జితాత్మా స శంకరో యోగతత్పరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

నారదా! చంద్రమౌళి యొక్క చరితమును మిక్కిలి ప్రీతితో వినుము. దీనిని విన్నంత మాత్రాన మానవుడు కామక్రోధాదీ వికారములకు దూరము కాగల్గును. తన అనుచరులతో కూడి మన్మథుడు తన ఆశ్రమమునకు వెళ్లిన తరువాత జరిగిన చరితమును చెప్పెదను. తెలుసు కొనుము. నారదా! నా గర్వము తొలగిపోయెను. నా హృదయములో ఆశ్చర్యము కలిగెను. ఓ మహర్షీ! నా కోరిక తీరనందున నాకు ఆనందము కరువయ్యెను. కామ క్రోధాది వికారములు లేని వాడు, జితేంద్రియుడు, యోగ పరాయణుడునగు ఆ శంకరుడు వివాహమాడే ఉపాయమేది అని నేను మనస్సులో పరిపరి విధముల తలపోసితిని.

ఇత్థం విచార్య బహుధా తదాహం విమదో మునే ।
హరిం తం సోఽస్మరం భక్త్యా శివాత్మానం స్వదేహదమ్ ॥
అస్తవం చ శుభస్తోత్రై ర్దీన వాక్య సమన్వితైః ।
తచ్ఛ్రుత్వా భగవానాశు బభూవావిర్హ్వ మే పురా ॥
చతుర్భుజోఽ రవిందాక్ష శ్శంఖ శార్ జ్గ గదాధరః ।
లసత్పీత పట శ్శ్యామతను ర్భక్త ప్రియో హరిః ॥
తం దృష్ట్వా తాదృశమహం సుశరణ్యం ముహుర్ముహుః ।
అస్తవం చ పునః ప్రేమ్ణా బాష్ప గద్గదయా గిరా ॥
హరిరాకర్ణ్య తత్ స్తోత్రం సుప్రసన్న ఉవాచ మామ్ ।
దుఃఖహా నిజ భక్తానాం బ్రహ్మాణం శరణం గతమ్ ॥

ఓ మహర్షీ! అపుడు నేను గర్వము తొలగిన వాడనై, పరిపరి విధముల తలపోసి, శివ స్వరూపుడు, నాకు తండ్రి అగు విష్ణువును బ్రహ్మకు భక్తితో స్మరించితిని. మరియు, దీన వచనములతో గూడిన స్తోత్రములతో ఆయనను స్తుతించితిని. వాటిని విని విష్ణు భగవానుడు వెంటనే నా ఎదుట ప్రత్యక్షమయ్యెను. నాల్గు భుజములు గలవాడు, పద్మముల వంటి కన్నులు గలవాడు, శంఖమును, శార్ జ్గమనే ధనస్సును, గదను ధరించినవాడు, ప్రకాశించే పచ్చని వస్త్రము గలవాడు, నీల మేఘశ్యాముడు, భక్తవత్సలుడు, భక్తులకు శరణు నొసంగువాడు అగు ఆ హరిని చూచి కన్నీరు విడచుచూ, గద్గదమగు వాక్కుతో ప్రేమ పూర్వకముగా అనేక పర్యాయములు స్తుతించితిని (10). ఆ స్తోత్రమును విని తన భక్తుల దుఃఖములను తొలగించే హరి మిక్కిలి ప్రసన్నుడై, శరణు పొందిన నన్ను ఉద్దేశించి ఇట్లు పలికెను.

హరిరువాచ ।

విధే బ్రహ్మన్ మహాప్రాజ్ఞ ధన్యస్త్వం లోకకారక ।
కిమర్థం స్మరణం మేఽ ద్య కృతం చ క్రియతే నుతిః ॥
కిం జాతం తే మహ ద్దుఃఖం మదగ్రే తద్వదాధునా ।
శమయిష్యామి తత్సర్వం నాత్ర కార్యా విచారణా ॥

విష్ణువు ఇట్లు పలికెను –

హే విధీ! బ్రహ్మన్! సృష్టి కర్తవగు నీవు మహా ప్రాజ్ఞుడవు, ధన్యుడవు. ఈనాడు నీవు నన్ను స్మరించి, స్తుతించుటకు కారణమేమి?. నీకు కలిగిన మహా దుఃఖము ఏది? నాకు ఇప్పుడు చెప్పుము. నీ సర్వదుఃఖములను పోగొట్టెదను, నీకు సంశయము అక్కరలేదు.

బ్రహ్మోవాచ ।

ఇతి విష్ణో ర్వచశ్శ్రుత్వా కించి దుచ్ఛ్వ సితాననః ।
అవోచం వచనం విష్ణుం ప్రణమ్య సుకృతాంజలిః ॥
దేవ దేవ రమానాథ మద్వార్తాం శృణు మానద ।
శ్రుత్వా చ కరుణాం కృత్వా హర దుఃఖం కమావహ ॥
రుద్ర సంమోహనార్థం హి కామం ప్రేషిత వానహమ్ ।
పరివార యుతం విష్ణో సమార మధు బాంధవమ్ ॥
చక్రుస్తే వివిధోపాయన్ నిష్ఫలా అభవంశ్చ తే ।
నాభవత్తస్య సంమోహో యోగిన స్సమదర్శినః ॥
ఇత్యా కర్ణ్య వచో మే స హరిర్మాం ప్రాహ విస్మితః।
విజ్ఞాతాఖిల దజ్ఞానీ శివతత్త్వ విశారదః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

విష్ణువు యొక్క ఈ మాటలను విన్న నా ముఖములో కొద్ది ఉత్సాహము కన్పట్టినది. నేను దోసి◌లి యొగ్గి విష్ణువునకు నమస్కరించి ఇట్లు పలికితిని. ఓ దేవ దేవా! లక్ష్మీపతీ! మర్యాదను నిలబెట్టువాడా! నా మాటను వినుము, విని, దయను చూపి, దుఃఖమును పోగొట్టి, సుఖమునిమ్ము . నేను రుద్రుని మోహింపజేయుట కొరకై కాముని పంపితిని. హే విష్ణో! ఆతడు మారగణముతో, వసంతునితో, భార్యతో మరియు సహాచరులతో గూడి వెళ్లెను. వారు అనేక ఉపాయములను చేసిరి. కాని అవి నిష్ఫలమయ్యెను. యోగీ, సమదర్శి యగు శివునకు వ్యామోహము కలుగలేదు. సర్వజ్ఞుడు, శివతత్త్వమును బాగుగా నెరింగినవాడు అగు విష్ణువు నా మాటను విని, ఆశ్చర్యమును పొంది నాతో ఇట్లనెను.

విష్ణురువాచ ।

కస్మాద్ధేతో రితి మతిస్తవ జాతా పితామహ।
సర్వం విచార్య సుధియా బ్రహ్మన్ సత్యం హి తద్వద ॥

విష్ణువు ఇట్లు పలికెను –

హే పితామహా! నీకు ఇట్టి ఆలోచన కలుగుటకు కారణమేమి? హే బ్రహ్మన్! నీవు మంచి బుద్ధితో సర్వమును ఆలోచించి నాకు సత్యమును చెప్పుము.

బ్రహ్మోవాచ ।

శృణు తాత చరిత్రం తత్తవ మాయా విమోహినీ ।
తదధీనం జగత్సర్వం సుఖదుఃఖాది తత్పరమ్ ॥
యయైవ ప్రేషితశ్చాహం పాపం కర్తుం సముద్యతః ।
ఆసం తచ్ఛృణు దేవేశ వదామి తవ శాసనాత్ ॥
సృష్టి ప్రారంభ సమయే దశ పుత్రా హి జజ్ఞిరే ।
దక్షాద్యా స్తనయా చైకా వాగ్భవాప్యతి సుందరీ ॥
ధర్మో వక్షస్స్థ లాత్కామో మనసోఽ న్యేపి దేహతః ।
జాతాస్తత్ర సుతాం దృష్ట్వా మమ మోహోఽ భవద్ధరే॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

తండ్రీ! ఆ చరిత్రను వినుము. నీ మాయ మోహింపజేయును. జగత్తంతయూ దానికి వశమై సుఖ దుఃఖాదుల యందు లగ్నమై యున్నది. ఆ మాయచే ప్రేరితుడనై నేను పాపము చేయనొడగట్టితిని. ఆ వృత్తాంతమును వినుము. హే దేవదేవా! నీ ఆజ్ఞచే చెప్పు చున్నాను. సృష్ట్యాది యందు నాకు పది మంది దక్షుడు మొదలగు కుమారులు, ఒక కుమార్తె జన్మించిరి. అతి సుందరియగు ఆమె నా వాక్కు నుండి జన్మించినది. వక్షస్స్థలము నుండి ధర్ముడు, మనస్సు నుండి మన్మథుడు, ఇతర కుమారులు దేహము నుండి జన్మించిరి. హే హరే! ఆ కుమార్తెను చూచిన నాకు మోహము కలిగినది.

కుదృష్ట్యా తాం సమద్రాక్షం తవ మాయావిమోహితః।
తత్ర ఆద్ధర ఆగత్య మామ నిందత్సుతానపి ॥
ధిక్కారం కృతవాన్ సర్వాన్ నిజం మత్వా పర ప్రభుమ్ ।
జ్ఞానినం యోగినం నాథా భోగినం విజితేంద్రియమ్ ॥
పుత్రో భూత్వా మమ హరేఽ నిందన్మాంచ సమక్షతః।
ఇతి దుఃఖం మహన్మే హి తదుక్తం తవ సన్నిధౌ ॥
గృహ్ణీయాద్యది పత్నీంస స్యాం సుఖీ నష్టదుఃఖధీః।
ఏతదర్థం సమాయాత శ్శరణం తవ కేశవ ॥
ఇత్యా కర్ణ్య వచో మే హి బ్రహ్మణో మధుసూదనః ।
విహస్య మాం ద్రుతం ప్రాహ హర్షయన్ భవకారకమ్ ॥

నేను నీ మాయచే మోహితుడనై ఆమెను చెడు దృష్టితో చూచితిని. వెంటనే శివుడు వచ్చి నన్ను, మరియు నా కుమారులను నిందించెను. హే నాథా! తాను పరమాత్మ, జ్ఞాని, యోగీ, విషయలాలసత లేని జితేంద్రియుడు అని భావించే శివుడు అందరినీ ధిక్కారమును చేసెను. హే హరీ! నా కుమారుడైన ఈ రుద్రుడు మీరందరీ యెదుట నన్ను నిందించినాడని నాకు గొప్ప దుఃఖము కలిగినది. నేను నీ యెదుట సత్యమును చెప్పితిని. ఆయన వివాహమాడినచో నాకు దుఃఖము తొలగి సుఖము కలుగును. హే కేశవా! దీని కొరకై నేను నిన్ను శరణు జొచ్చితిని. ఈ నా మాటను విని మధుసూదనుడు నవ్వి సృష్టికర్త, బ్రహ్మ అగు నాకు ఆనందమును కలిగించు వాడై, వెంటనే ఇట్లు పలికెను .

విష్ణురువాచ ।

విధే శృణు హి మద్వాక్యం సర్వ భ్రమ నివారణమ్।
సర్వ వేదా గమాదీనాం సంమతం పరమార్థతః ॥
మహా మూఢమతి శ్చాద్య సంజాతోఽసి కథం విధే ।
వేదవక్తాపి నిఖిలలో కకర్తా హి దుర్మతిః ॥
జడతాం త్యజ మందుత్మన్ కురు త్వాం నేదృశీం మతిమ్ ।
కిం బ్రువంత్య ఖిలా వేదాస్తు త్వా తత్స్మర సద్ధియా ॥
రుద్రం జానాసి దుర్బుద్ధే స్వసుతం పరమేశ్వరమ్ ।
వేద వక్తాపి విజ్ఞానం విస్మృతం తేఽఖిలం విధే ॥

విష్ణువు ఇట్లు పలికెను –

హే బ్రహ్మన్ ! భ్రాంతులనన్నిటినీ తొలగించునది, వేద శాస్త్రములన్నింటి పరమార్థ సారము అగు నా మాటను వినుము. హే బ్రహ్మన్! నీవీ నాడు ఇంత పెద్ద మూర్ఖుడవు ఎట్లు కాగల్గితివి? వేద ప్రవర్తకుడవు, సర్వ జగత్తును సృష్టించిన వాడవు అగు నీకు దుర్బుద్ధి ఎట్లు కలిగినది? ఓ తెలివితక్కువ వాడా! నీ జడత్వమును వీడుము. ఇట్టి ఆలోచనను చేయకుము. కొనియాడదగిన వేదములన్నియూ ఏ పరమాత్మ తత్త్వమును బోధించుచున్నవో, దానిని సద్బుద్ధితో స్మరింపుము. ఓరీ దుష్టబుద్ధీ! పరమేశ్వరుడగు రుద్రుని నీ కుమారుడని తలపోయుచుంటివి. హే బ్రహ్మన్! నీవు వేద ప్రవర్తకుడవే అయిననూ, విజ్ఞానమునంతనూ మరచిపోయితివి.

శంకరం సుర సామాన్యం మత్వా ద్రోహం కరోషి హి ।
సుబుద్ధిర్విగత తేద్యా విర్భూతా కుమతి స్తథా ॥
తత్త్వ సిద్ధాంత మాఖ్యాతం శృణు సద్బుద్ధి మావహ ।
యథార్థం నిగమాఖ్యాతం నిర్ణీయ భవ కారకమ్ ॥
శివస్సర్వస్వకర్తా హి భర్తా హర్తా పరాత్పరః ।
పరబ్రహ్మ పరేశశ్చ నిర్గుణో నిత్య ఏవ చ ॥
అనిర్దేశ్యో నిర్వికారి పరమాత్మాఽ ద్వయోఽచ్యుతః ।
అనంతోంత కర స్వామీ వ్యాపకః పరమేశ్వరః ॥

శంకరుని దేవతలలో ఒకనిగా తలంచి నీవు ద్రోహమును చేయుచున్నావు. ఈనాడు నీకు మంచి బుద్ధి లుప్తమై, దుర్బుద్ధి పుట్టినది. ఈశ్వర తత్త్వమును గురించిన సిద్ధాంతమును వినుము. సద్బుద్ధిని కలిగియుండుము. వేదములలో ప్రతిపాదింపబడిన తీరులో వాస్తవమగు సృష్టి కర్తను నిర్ణయించుకొనుము. సర్వమును సృష్టించి, రక్షించి, హరించునది శివుడే. ఆయనయే పరాత్పరుడు, పరబ్రహ్మ, పరమేశ్వరుడు. ఆయన నిర్గుణుడు మరియు నిత్యుడు. వికారములు లేని శివుని ఇద మిత్థముగా నిర్దేశించలేము. ఆయన అద్వితీయ, అవినాశి, అనంత పరమాత్మ, ప్రలయ కర్తయగు ప్రభువు, సర్వ వ్యాపకుడగు పరమేశ్వరుడు ఆయనయే.

సృష్టి స్థితి వినాశానాం కర్తా త్రిగుణ భాగ్విభుః ।
బ్రహ్మా విష్ణు మహేశాఖ్యో రజస్సత్త్వతమః పరః ॥
మాయాభిన్నో నిరీహశ్చ మాయో మాయా విశారదః ।
సగుణోఽపి స్వతంత్రశ్చ నిజానందోఽ వికల్పకః ॥
ఆత్మారామో హి నిర్ద్వంద్వో భక్తాధీనస్సు విగ్రహః ।
యోగీ యోగరతో నిత్యం యోగమార్గ ప్రదర్శకః ॥
గర్వాపహారీ లోకేశ స్సర్వదా దీనవత్సలః ।
ఏతా దృశో హి యస్స్వామీ స్వపుత్రం మన్యసే హి తమ్ ॥
ఈదృశం త్యజ కుజ్ఞానం శరణం వ్రజ తస్య వై।
భజ సర్వాత్మనా శంభుం సంతుష్టశం విధాస్యతి ॥

ఆ ప్రభువు రజస్సత్త్వ తమోగుణ ప్రధానుడై బ్రహ్మా, విష్ణువు, మహేశ్వరుడు అను పేర్లతో సృష్టి స్థితి లయములను చేయుచుండును మాయను స్వవశములో నుంచుకునే ఆ మాయావి కంటే వేరుగా మాయ లేదు. ఆయన ఆప్తకాముడు. ఆయన సగుణుడే అయినా నిర్గుణుడు. ఆయన స్వతంత్రుడు, ఆనంద ఘనుడు. ద్వంద్వములకు అతీతుడగు శివుడు తన యందు తాను రమించే జ్ఞాని. ఆయన భక్తులకు వశుడై, దివ్య మంగళ విగ్రహమును ధరించి యుండును. ఆ మహాయోగి నిత్యము యోగనిష్టుడుగా నుండి, భక్తులకు యోగ మార్గమును చూపును. ఆ లోక ప్రభువు దుష్టుల గర్వమునడంచును, ఆయన సర్వ కాలములలో దీనులపై దయను చూపును. ఇట్టి ఆ స్వామిని నీవు నీ కుమారుడని భావించుచున్నావు. నీవు ఈ దుష్ట భావనను వీడి, ఆయనను శరణు జొచ్చుము. సర్వ విధములుగా శంభుని భజించుము. ఆయన సంతసించి నీకు సుఖమును కలిగించగలడు.

గృహ్ణీయాచ్ఛంకరః పత్నీం విచారో హృది చేత్తవ ।
శివా ముద్దిశ్య సుతపః కురు బ్రహ్మన్ శివం స్మరన్ ॥
కురు ధ్యానం శివాయాస్త్వం కామ ముద్దిశ్య తం హృది ।
సా చేత్ప్రసన్నా దేవేశీ సర్వం కార్యం విధాస్యతి ॥
కృత్వావతారం సగుణా యది స్యాన్మానుషీ శివా ।
కస్య చిత్తనయా లోకే సా తత్పత్నీ భవేద్ధ్రువమ్ ॥
దక్షమా జ్ఞాపయ బ్రహ్మన్ తపః కుర్యాత్స యత్నతః ।
తాముత్పాద యితుం పత్నీం శివార్థం భక్తి తస్స్వతః ॥
భక్తాధీనౌ చ తౌ తాత సువిజ్ఞేయౌ శివాశివౌ ।
స్వేచ్ఛయా సగుణౌ జాతౌ పరబ్రహ్మ స్వరూపిణౌ ॥

హే బ్రహ్మన్! శంకరుడు భార్యను స్వీకరించ వలెననే ఆలోచన నీ హృదయములో నున్నచో, ఉమను ఉద్దేశించి శివుని స్మరించుచూ మంచి తపస్సును చేయుము. నీవు హృదయములో మన్మథుని ఉద్దేశించి ఉమను ధ్యానించుము. ఆ దేవదేవి ప్రసన్నురాలైనచో, నీ కోర్కెలనన్నిటినీ ఈడేర్చ గలదు. ఆ శివాదేవి సగుణయై అవతారమునెత్తి లోకములో మనుష్య దేహముతో ఎవరో ఒకరి గృహములో జన్మించినచో, నిశ్చయముగా శివునకు పత్ని కాగలదు. హే బ్రహ్మన్ !

శివుని కొరకు కన్యను కనుటకై దక్షుడు భక్తితో ప్రయత్న పూర్వకముగా తపస్సును చేయవలెను. కాన ఆతనిని ఆజ్ఞాపించుము. వత్సా ! పరబ్రహ్మ స్వరూపులగు ఆ ఉమాపరమేశ్వరులు భక్త సులభులు, వారి స్వరూపమును భక్తిచే తేలికగా తెలియవచ్చును. వారు తమ ఇచ్ఛచే సగుణ రూపమును స్వీకరించెదరు.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా తత్క్షణం మేశశ్శివం సస్మార స్వప్రభుమ్ ।
కృపయా తస్య సంప్రాప్య జ్ఞాన మూచే చ మాం తతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఇట్లు పలికి విష్ణువు వెను వెంటనే తన ప్రభువగు శివుని స్మరించెను. ఆయన కృపచే ఆయన స్వరూపము నెరింగి తరువాత నాతో నిట్లనెను.

విష్ణురువాచ ।

విధే స్మర పురోక్తం యద్వచనం శంకరేణ చ ।
ప్రార్థితేన యదావాభ్యా ముత్పన్నాభ్యాం తదిచ్ఛయా ॥
విస్మృతం తవ తత్సర్వం ధన్యా యా శాంభవీ పరా ।
తయా సమ్మోహితం సర్వం దుర్విజ్ఞేయా శివం వినా ॥
యదా హి సగుణో జాతస్స్వేచ్ఛయా నిర్గుణ శ్శివః ।
మాముత్పాద్య తతస్త్వాం చ స్వశక్త్యా సువిహార కృత్ ॥
ఉపాదిదేశ త్వాం శంభు స్సృష్టి కార్యం తదా ప్రభుః ।
తత్పాలనం చ మాం బ్రహ్మన్ సోమ స్సూతికరోఽ వ్యయః ॥

విష్ణువు ఇట్లు పలికెను –

హే బ్రహ్మన్! మనమిద్దరము శంకరుని సంకల్పముచే జన్మించిన సమయములో ఆయనను మనము ప్రార్థించగా, మనలను ఉద్దేశించి ఆయన అపుడు చెప్పిన పలుకులను గుర్తుకు తెచ్చుకొనుము. నీవా వృత్తాంతమునంతనూ మరచితివి. శాంభవీ పరాదేవి ధన్యురాలు. ఆమె చే జగత్తు సర్వము మోహింపబడినది. శివుడు తక్క ఇతరులు ఆమెను ఎరుంగజాలరు, శివుడుతన ఇచ్ఛచే నిర్గుణ స్వరూపము నుండి సగుణుడై నన్ను సృష్టించి, ఆ తరువాత నిన్ను సృష్టించెను. ఆయన తన శక్తితో లీలలను సృష్టించును. అపుడు శంభు ప్రభువు నిన్ను సృష్టిని చేయుమని ఆదేశించెను, హే బ్రహ్మన్! దాని పాలనను నాకు అప్ప జెప్పెను. నాశ రహితుడు ఉమా సహితుడునగు శివుడే వాస్తవముగా జగత్కారణమగును.

తదావాం వేశ్మ సంప్రాప్తౌ సాంజలీ నత మస్తకౌ।

భవ త్వమపి సర్వేశోఽవతారీ గుణ రూపధృక్ ॥

ఇత్యుక్తః ప్రాహ స స్వామీ విహస్య కరుణాన్వితః ।

దివము ద్వీక్ష్య సుప్రీత్యా నానాలీలా విశారదః ॥

మ ద్రూపం పరమం విష్ణో ఈదృశం హ్యంగతో విదేః ।

ప్రకటీ భవితా లోకే నామ్నా రుద్రః ప్రకీర్తితః ॥

పూర్ణరూపస్య మే పూజ్యస్సదా వాం సర్వ కామకృత్ ।

లయ కర్తా గుణా ధ్యక్షో నిర్విశేషః సుయోగ కృత్ ॥

అపుడు మనిమిద్దరము దోసిలి యొగ్గి, సాష్టాంగ ప్రణామమును చేసి, మన స్థా్ానములకు వచ్చితిమి. సర్వేశ్వరుడవగు నీవు కూడా గుణ సహితుడవై రూపమును స్వీకరించి అవతరించుము అని మనము కోరగా, కరుణామయుడు అనేక లీలలను సృష్టించుటలో నిపుణుడు అగు ఆ ప్రభువు నవ్వి, ఆకాశము కేసి చూచి మిక్కిలి ప్రీతితో నిట్లనెను. హే విష్ణో! నా శ్రేష్ఠమగు రూపము, నన్ను పోలిన రూపము, బ్రహ్మదేహము నుండి ప్రకటమై లోకములో రుద్రుడను పేర కీర్తింపబడును. ఆ రుద్రుడు నా పూర్ణావతారము, మీరు ఆయనను సర్వదా పూజించుడు. ఆయన మీ కోర్కెలనన్నిటినీ ఈడేర్చును. త్రిగుణ సాక్షి, నిర్గుణుడు, గొప్ప యోగమునకు ప్రవర్తకుడునగు ఆ రుద్రుడు లయమును చేయగలడు.

త్రిదేవా అపి మే రూపం హరః పూర్ణో విశేషతః।

ఉమాయా అపి రూపాణి భవిష్యంతి త్రిధా సుతాః ॥

లక్ష్మీర్నామ హరేః పత్నీ బ్రహ్మపత్నీ సరస్వతీ ।

పూర్ణరూపా సతీ నామ రుద్రపత్నీ భవిష్యతి ॥

ఇత్యుక్త్వాంతర్హితో జాతః కృపాం కృత్వా మహేశ్వరః ।

అభూతాం సుఖినావావాం స్వస్వకార్య పరాయణౌ ॥

సమయం ప్రాప్య సస్త్రీ కావావాం బ్రహ్మన్న శంకరః ।

అవతీర్ణస్స్వయం రుద్రనామా కైలాస సంశ్రయః ॥

ఈ త్రిమూర్తులు నా కుమారులు. వారు నా స్వరూపమే రుద్రుడు విశే్షించి నా పూర్ణాంశ గలవాడు. ఉమాదేవికి కూడ మూడు రూపములు ఉండగలవు, ఆమె లక్ష్మి అను పేరుతో విష్ణువునకు భార్య యగును. సరస్వతి అను పేరుతో బ్రహ్మకు పత్నియగును. ఆమె పూర్ణరూపముతో సతియను పేరు గలదై రుద్రునకు భార్య కాగలదు. మహేశ్వరుడు దయతో ఇట్లు పలికి అంతర్ధానమయ్యెను, మనము మనకు అప్పగించబడిన కార్యముల యందు నిమగ్నులమై సుఖముగా నుంటిమి. హే బ్రహ్మన్! మనము కాలము వచ్చుటచే వివాహమాడితిమి. శంకరుడింకనూ వివాహమాడలేదు. ఆయన స్వయముగా రుద్రుడను పేర అవతరించి కైలాసము నాశ్రయించి ఉన్నాడు.

అవతీర్ణా శివా స్యాత్సా సతీ నామ ప్రజేశ్వర ।

తదుత్పాదన హేతోర్హి యత్నోఽతః కార్య ఏవ వై ॥

ఇత్యుక్త్వాంతర్దధే విష్ణుః కృత్వా స కరుణాం పరమ్ ।

ప్రాప్నువం ప్రముదం చాథ హ్యధికం గతమత్సరః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే బ్రహ్మ విష్ణు సంవాదో నామ దశమోధ్యాయః॥

హే ప్రజాపతీ! ఉమాదేవి సతియను పేర అవతరించును, ఆమె పుట్టుట కొరకు ప్రయత్ననమును చేయవలెను. విష్ణువు ఇట్లు పలికి మిక్కిలి దయను చూపి అంతర్ధానమాయెను. నేను మిక్కిలి అధికమైన ఆనందమును పొందితిని, నాలోని ఈర్ష్య తొలగిపోయెను.

శ్రీ శివమహాపురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండములో బ్రహ్మావిష్ణు సంవాదము అనే పదియవ అధ్యాయము ముగిసినది.

11 – దుర్గాస్తుతి

నారద ఉవాచ ।

బ్రహ్మన్ తాత మహా ప్రాజ్ఞ వద నో వదతాం వర।
గతే విష్ణౌ కిమభవత్ అకార్షీత్కిం విధే భవాన్ ॥

నారదుడిట్లు పలికెను –

తండ్రీ! బ్రహ్మన్! నీవు మహా బుద్ధిశాలివి. వక్తలలో శ్రేష్ఠుడవు. మాకు చెప్పుము. విష్ణువు నిష్క్రమించిన తరువాత ఏమయ్యెను? హే విధీ! నీవు ఏమి చేసితివి?

బ్రహ్మోవాచ ।

విప్రనందన వర్య త్వం సావధానతయా శృణు ।
విష్ణౌ గతే భగవతి యదకార్ష మహం ఖలు ॥
విద్యా విద్యాత్మికాం శుద్ధాం పరబ్రహ్మ స్వరూపిణీమ్ ।
స్తౌమి దేవీం జగద్ధాత్రీం దుర్గాం శంభు ప్రియాం సదా ॥
సర్వత్ర వ్యాపినీం నిత్యాం నిరాలంబాం నిరాకులామ్।
త్రిదేవ జననీం వందే స్థూల స్థూలా మరూపిణీమ్ ॥
త్వం చితిః పరమానందా పరమాత్మ స్వరూపిణీ ।
ప్రసన్నా భవ దేవేశి మత్కార్యం కురు తే నమః ।

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ బ్రాహ్మణ శ్రేష్ఠా! నీవు సావధానముగా వినుము. విష్ణు భగవానుడు నిష్క్రమించగనే నేను చేసిన కార్యమేదియో చెప్పెదను. విద్యా స్వరూపిణి, మరియు అవిద్యా స్వరూపిణి, శుద్ధ పరబ్రహ్మ రూపిణి, జగన్మాత, సర్వదా శివప్రియ అగు దుర్గాదేవిని స్తుతించెదన. సర్వ వ్యాపకురాలు, నిత్య స్వరూపిణి, ఇతర ఆశ్రయము లేనిది, సంసార దుఃఖములు లేనిది, ముల్లోకములకు తల్లి, గొప్ప వాటి కంటె కూడ గొప్పది, రూపము వాస్తవముగా లేనిది అగు దుర్గను నమస్కరించు చున్నాను. చైతన్యము, బ్రహ్మానందము నీవే. నీవే పరమాత్మ స్వరూపిణివి, దేవదేవీ! నీవు ప్రసన్నురాలవు కమ్ము, నా కార్యమును సిద్ధింపజేయుము. నీకు నమస్కారము.

ఏవం సంస్తూయమానా సా యోగ నిద్రా ముయా మునే ।
ఆవిర్బ భూవ ప్రత్యక్షం దేవర్షే చండికా మమ ॥
స్నిగ్ధాంజన ద్యుతి శ్చారురూపా దివ్య చతుర్భు జా।
సింహస్థా వరహస్తా చ ముక్తామణిక చోత్కటా ॥
శరదిందూననా శుభ్ర చంద్ర భాలా త్రిలోచనా ।
సర్వావయ వరమ్యా చ కమలాంఘ్రి నఖద్యుతిః ॥
సమక్షం తాముమాం వీక్ష్య మునే శక్తిం శివస్య హి ।
భక్త్యా వినత తుంగాంశః ప్రాస్తవం సుప్రణమ్య వై ॥

ఓ మహర్షీ! నేను యోగ నిద్రను ఇట్లు స్తుతించితిని. ఓ దేవర్షీ! అపుడు నా ఎదుట చండిక ప్రత్యక్షమయ్యెను. చిక్కని కాటుక వలె ప్రకాశించునది, సుందరమగు రూపము గలది, ప్రకాశించు నాల్గు భుజములు గలది, సింహము నధిష్టించి యున్నది, చేతి యందు వరముద్ర గలది, ముత్యములచే నొప్పు చూడా మణితో ప్రకాశించే కేశభారము గలది, శరత్కాల చంద్రుని వంటి ముఖము గలది, చంద్రుని వలె స్వచ్ఛమైన ఫాలభాగము కలది, మూడు కన్నులు గలది, సర్వాంగ సుందరి, పద్మముల వంటి పాదముల నఖముల కాంతిచే ఒప్పారునది, శివుని శక్తి అగు ఆ ఉమాదేవిని నా ఎదుట గాంచితిని. ఓ మహర్షీ! నేను భక్తితో శిరస్సును వంచి నమస్కరించి స్తుతించితిని.

నమో నమస్తే జగతః ప్రవృత్తి నివృత్తి రూపే స్థితి సర్గ రూపే ।
చరా చరాణాం భవతీ సుశక్తిః సనాతనీ సర్వ విమోహి నీతి ॥
యా శ్రీస్సదా కేశవ మూర్తి మాలా విశ్వంభరా యా సకలం బిభర్తి ।
యాత్వం పురా సృష్టి కరీ మహేశీ హర్త్రీ త్రిలో కస్య పరా గుణేభ్యః ॥
యా యోగినాం వై మహితా మనోజ్ఞా సా త్వం నమస్తే పరమాణుసారే ।
యమాది పూతే హృది యోగినాం యా యా యోగినాం ధ్యాన పథే
ప్రతీతా ॥

ఓ తల్లీ! జగత్తులోని ప్రవృత్తి నివృత్తులు నీ స్వరూపమే. జగత్తు యొక్క సృష్టిటి స్థితులు నీ స్వరూపమే. స్థావరజంగ మాత్మకనుగు ప్రాణులలో నీవు శక్తి రూపముగ నుండి సర్వ ప్రాణులను మోహపెట్టుచున్నావు. నీవు సనాతనివి. నీకు అనేక నమస్కారములు. కేశవుని వక్షస్థ్సలము నందు అలంకారముగా నుండు లక్ష్మీదేవి నీవే. సకలమును భరించి పోషించు నీవు విశ్వంభరవు. నీవు సృష్టిని చేసిన మహేశ్వరివి. ముల్లోకములను లయము చేయునది నీవే. నీవు గుణాతీతురాలవు. యోగులు నిన్ను పూజించి తమ హృదయములలో దర్శించెదరు. అట్టి నిన్ను నమస్కరించుచున్నాను. పరమాణువులలోని సారము (శక్తి) నీవే. యమనియమాదులచే పవిత్రమైన యోగుల హృదయములలో నీవు ఉండి వారికి ధ్యాన మార్గములో దర్శనము నిచ్చెదవు .

ప్రకాశ శుద్ధ్యాది యుతా విరాగా సా త్వం హి విద్యా వివిధావలంబా ।
కూటస్థ మవ్యక్త మనంత రూపం త్వం బిభ్రతీ కాలమయీ జగంతి ॥
వికార బీజం ప్రకరోషి నిత్యం గుణాన్వితా సర్వజనేషు నూనమ్ ।
త్వంవై గుణానాం చ శివే త్రయాణాం నిదాన భూతా చ తతః పరాసి ॥
స త్వం రజస్తామస ఉత్యమీషాం వికారహీనా సమవ స్థితిర్యా ।
సా త్వం గుణానాం జగదేక హేతుః బ్రహ్మాండమారంభసి చాత్సి పాసి ॥
అశేష జగతాం బీజే జ్ఞేయజ్ఞాన స్వరూపిణి ।
జగద్ధితాయ సతతం శివపత్ని నమోఽస్తు తే ॥

ప్రకాశము, శుద్ధి ఇత్యాది గుణములచే విరాజిల్లు నీకు రాగ ద్వేషములు లేవు. వివి ధ శాస్త్ర విజ్ఞానములకు సంబంధించిన విద్యలన్నియూ నీ స్వరూపమే. నీ స్వరూపమే కూటస్థము (మార్పులకు లోను కానిది), మరియు ఇంద్రియములకు అగోచరము. నీవే అనంత రూపములతో ప్రకటమై నావు. నీవు కాల స్వరూపురాలపై ముల్లోకములను ధరించి యున్నావు. నీవు గుణములతో కూడి సర్వ మానవులలో నిత్యము వారికి రాగద్వేషాది వికారములకు మూలమైన అవిద్యా రూపములో నున్నావనుట నిశ్చయము. హే శివ ప్రియే! మూడు గుణములకు ఆశ్రయము నీవే. మరియు నీవు గుణాతీతురాలవై యున్నావు. సత్వము, రజస్సు, తమస్సు అనే ఈ గుణముల వికారములు నీ యందు లేవు. కాని వాటి ఉనికి నీ యందు మాత్రమే గలదు. జగత్తునకు ఏకైక కారణమైన త్రిగుణాత్మక ప్రకృతి నీవే. నీవే ఈ బ్రహ్మాండమును సృష్టించి, రక్షించి, భక్షించుచున్నావు. సర్వ జగత్తుల బీజము నీవే. జ్ఞేయ జ్ఞానములు నీ స్వరూపమే. హే శివపత్ని! లోకముల క్షేమమును కోరి నేను సర్వదా నీకు నమస్కరించుచున్నాను.

బ్రహ్మోవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్సా మే కాలీలో కవి భావినీ।
ప్రీత్యా మాం జగతామూచే ప్రస్తారం జన శబ్దవత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఈ నా మాటను విని లోక రక్షకురాలగు ఆ కాళీదేవి సృష్టి కర్తనగు నాతో ప్రీతితో, తల్లి పిల్ల వానిని వలె లాలించి, ఇట్లు పలికెను.

దేవ్యువాచ ।

బ్రహ్మన్ కిమర్థం భవతా స్తుతాహ మవధారయ ।
ఉచ్యతాం యది ధృష్యోసి తత్ప్ర ఘ్రం పురతో మమ ॥
ప్రత్యక్షమపి జాతాయాం సిద్ధిః కార్యస్య నిశ్చితా ।
తస్మాత్త్వం వాంఛితం బ్రూహి యా కరిష్యామి భావితా ॥

దేవి ఇట్లు పలికెను –

హే బ్రహ్మన్! నీవు నా ఎదుట ధైర్యము గల వాడవైనచో, నీవు నన్ను స్తుతించుటకు గల కారణమును వెంటనే నిశ్చయముగా చెప్పుము. నేను ప్రత్యక్షమైన పిదప కార్యము సిద్ధించుట నిశ్చయము. కావున నీవు నీ కోర్కెను తెలుపుము. నీచే ఆరాధింపబడిన నేను నీ కోర్కెను తీర్చెదను.

బ్రహ్మోవాచ।

శృణు దేవి మహేశాని కృపాం కృత్వా మమోపరి ।

మనోరథస్థం సర్వజ్ఞే ప్రవదామి త్వదాజ్ఞయా ॥

యః పతిస్తవ దేవేశి లలాటాన్మే భవత్పురా ।

శివో రుద్రాఖ్యయా యోగీ సవై కైలాస మాస్థితః ॥

తపశ్చరతి భూతేశ ఏక ఏవావి కల్పకః ।

అపత్నికో నిర్వికారో న ద్వితీయాం సమీహాతే ॥

తం మోహయ యథా చాన్యాం ద్వితీయాం సతి వీక్షతే ।

త్వదృతే తస్య నో కాచిచ్ఛ విష్యతి మనోహరా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దేవీ! మహేశ్వరీ ! నాపై దయ ఉంచి వినుము. నీవు సర్వము నెరుంగుదువు. అయిననూ నీ ఆజ్ఞచే నా మనస్సులోని కోర్కెను చెప్పెదను. హే దేవేశీ! నీ భర్త పూర్వము నా నుదుటి నుండి ప్రకటమయ్యెను గదా! ఆ శివ యోగి రుద్ర నామముతో కైలాసముపై నున్నాడు. కూటస్థుడు (పరివర్తన లేని వాడు) అగు ఆ భూతనాథుడు అచట తపస్సును చేయు చున్నాడు. భార్యా సహాయము లేనివాడు, వికారహీనుడు అగు ఆ ప్రభువు భార్యా సహాయమును కోరుట లేదు. ఓ పతివ్రతా! అతడు వివాహమాడుట కొరకై నీవాయనను మోహింపజేయుము. నీవు తక్క ఆయన మనస్సును ఆకర్షించ గలవారు మరియొకరు లేరు.

తస్మాత్త్వమేవ రూపేణ భవస్య హర మోహినీ ।

సుతా భూత్వా చ దక్షస్య రుద్రపత్నీ శివే భవ ॥

యథా ధృత శరీరా త్వం లక్ష్మీ రూపేణ కేశవమ్ ।

ఆమోదయసి విశ్వస్య హి తా యైతం తథా కురు ॥

కాంతాభిలాష మాత్రం మే దృష్ట్వాఽనింద ద్వృషధ్వజః।

స కథం వనితాం దేవి స్వేచ్ఛయా సంగ్రహీష్యతి ॥

హరేఽ గృహీత కాంతే తు కథం సృష్టి శ్శుభావహా ।

ఆద్యంత మధ్యే చైతస్య హే తౌ తస్మిన్ విరాగిణి ॥

కావున నీవే దక్షునకు కుమార్తెగా జన్మించుము. హే శివే! నీవు నీ రూపముతో రుద్రుని మోహింప జేసి ఆయనకు భార్యవు అగుము. నీవు లక్ష్మీరూపముతో శరీరమును ధరించి కేశవుని అలరించినావు. లోక కళ్యాణము కొరకు రుద్రుని కూడ అటులనే చేయుము. ఓ దేవీ! నేను కాంతను అభిలషించినంత మాత్రాన నన్ను నిందించిన ఆ వృషభ ధ్వజుడు తన ఇచ్ఛచే భార్యను స్వీకరించుట ఎట్లు సంభవమగును?. ఈ సృష్టి యొక్క ఆది, మధ్య, అంతములకు కారణభూతుడైన ఆ హరుడు విరాగియై భార్యను స్వీకరించని స్థితిలో ఈ సృష్టి మంగళకరము ఎట్లు కాగల్గును?

ఇతి చింతాపరో నాహం త్వదన్యం శరణం హితమ్ ।
కృప్చు వాంస్తే న విశ్వస్య హితాయై తత్కురుష్వ మే ।।
న విష్ణుస్తస్య మోహాయ న లక్ష్మీర్న మనో భవః ।
న చాప్యహం జగన్మాత ర్నాన్యస్త్వాం కోపి వై వినా ॥
తస్మాత్త్వం దక్షజా భూత్వా దివ్యరూపా మహేశ్వరీ ।
తత్పత్నీ భవ మద్భక్త్యా యోగినం మోహయేశ్వరమ్ ॥
దక్షస్తపతి దేవేశి క్షీరోదోత్తర తీరగః ।
త్వాముద్దిశ్య సమాధాయ మనస్త్వయి దృఢవ్రతః ॥

ఈ చింత నన్ను పీడించుచున్నది. నీవు తప్ప మరియొకరు నాకు శరణు లేరు. నేనీ కష్టములో నున్నాను. కాన, లోక హితమును గోరి నా కోరికను దీర్చుము. ఆయనను విష్ణువు గాని, లక్ష్మి గాని, మన్మథుడు గాని, నేను నీ మోహపెట్టలేము. ఓ జగన్మాతా! నీవు తప్ప మరియొకరి వలన ఈ పని కాదు. కావున, నీవు దక్షుని కుమార్తెగా జన్మించి, దివ్య రూపము గలదానవై, యోగియగు ఈశ్వరుని మోహింప జేసి ఆయనకు భార్యవు కమ్ము, మహేశ్వరీ! నా భక్తిని ఈ విధముగా సఫలము చేయుము. ఓ దేవ దేవీ! దక్షుడు క్షీర సముద్ర ఉత్తర తీరము నందు దృఢమగు వ్రతము గలవాడై మనస్సును నీ యందు లగ్నము చేసి నిన్ను ఉద్దేశించి తపస్సును చేయు చున్నాడు.

ఇత్యాకర్ణ్య వచస్సా చింతామాప శివా తదా ।
ఉవాచ చ స్వమనసి విస్మితా జగదంబికా ॥

ఈ మాటను విని, అపుడా ఉమాదేవి ఆలోచించ మొదలిడెను. ఆ జగన్మాత విస్మయమును పొంది తన మనస్సులో ఇట్లు అనుకొనెను.

దేవ్యువాచ ।

అహో సుమహదాశ్చర్యం వేదవక్తాపి విశ్వకృత్ ।
మహా జ్ఞాన పరో భూత్వా విధాతా కిం వదత్యయమ్ ॥
విధేశ్చేతసి సంజాతో మహామోహోఽ సుఖావహః ।
యద్వరం నిర్వికారం తం సంమోహయితు మిచ్ఛతి ॥
హరమోహ వరం మత్తస్స మిచ్ఛతి విధిస్త్వయమ్ ।
కోలా భోస్యాత్ర స విభుర్నిర్మోహో నిర్వికల్పకః ॥
పరబ్రహ్మాఖ్యో యశ్శం భుర్నిర్గుణో నిర్వికారవాన్ ।
తస్యాహం సర్వదా దాసీ తదా జ్ఞావశగా సదా ॥

దేవి ఇట్లు పలికెను –

అహో! ఇది చాల పెద్ద ఆశ్చర్యము! వేద ప్రవర్తకుడు, సృష్టికర్త, మహాజ్ఞాని యగు ఈ బ్రహ్మ ఏమి మాటలాడు చున్నాడు? బ్రహ్మ యొక్క మనస్సులో దుఃఖదాయకమగు మహా మోహము పుట్టినది. అందువలననే వికార రహితుడగు శివ ప్రభువును మోహింప జేయ గోరు చున్నాడు, హరుని మోహింప జేయవలెననే

వరము ను ఈ బ్రహ్మ నా నుండి పొంద గోరుచున్నాడు. దాని వలన ఈతనికి కలిగే లాభమేమి? ఆ విభుడు కూటస్థుడు (పరివర్తన లేని వాడు) గనుక, ఆయనను మోహింపజేయుట సంభవము కాదు. శివ పరబ్రహ్మ నిర్గుణుడు, నిర్వికారుడు. నేను ఆయనకు సర్వదా దాసిని. నేను అన్ని వేళలా ఆయన యొక్క ఆజ్ఞను పాలించుదానను.

స ఏవ పూర్ణరూపేణ రుద్రనామాభవచ్ఛివః ।

భక్తి దారణ హేతోర్హి స్వతంత్రః పరమేశ్వరః ॥

హరేర్విధేశ్చ స స్వామి శివాన్న్యూనో న కర్హిచిత్ ।

యోగా దరో హ్య మాయ స్థో మాయేశః పరతః పరః ॥

మత్వా తమాత్మ జం బ్రహ్మ సామాన్య సుర సన్నిభమ్।

ఇచ్ఛత్యయం మోహయితు మతోఽ జ్ఞాన విమోహితః ॥

న దద్యాం చేద్వరం వేదనీతిర్భ్రష్టా భవేదితి ।

కిం కుర్యాం యేన న విభుః క్రుద్ధస్స్యాన్మే మహేశ్వరః ॥

ఆ శివుడే పూర్ణాంశతో రుద్రుడను పేర భక్తులనుద్ధరించుట కొరకై అవతరించెను. ఆయన స్వతంత్రుడైన పరమేశ్వరుడు గదా! హరికి బ్రహ్మకు ప్రభువగు ఆ రుద్రుడు ఏ విధముగా చూచినా శివుని కంటె తక్కువ గాడు. మాయాతీతుడు, మాయకు ప్రభువు, సర్వము కంటె శ్రేష్ఠుడు అగు ఆయనకు యోగము నందు ప్రేమ అధికము. అట్టి రుద్రుని సామాన్య దేవతలలో ఒకడి గను, తన పుత్రునిగను తలంచి, అజ్ఞానముచే పూర్తిగా మోహితుడైన ఈ బ్రహ్మ ఆయనను మోహ పెట్టవలెనని గోరుచున్నాడు. ఈతనికి వరము నీయనిచో, వేద ధర్మము పాడగును. నేనేమి చేయవలెను? నా ప్రభువగు మహేశ్వరునకు నాపై కోపము రాని విధముగా చేయవలెను.

బ్రహ్మోవాచ।

విచార్యేత్థం మహేశం తం సస్మార మనసా శివా ।

ప్రాపానుజ్ఞాం శివస్యాథో వాచ దుర్గా చ మాం తదా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఇట్లు తలచి ఆ ఉమాదేవి మనస్సులో ఆ మహేశ్వరుని స్మరించెను. అప్పుడు ఆ దుర్గాదేవి శివుని అనుజ్ఞను పొంది నాతో ఇట్లనెను.

దుర్గోవాచ ।

యదుక్తం భవతా బ్రహ్మన్ సమస్తం సత్యమేవ తత్ ।

మద్భృతే మోహయి త్రీహ శంకరస్య న విద్యతే ॥

హారేఽ గృహీతదారే తు సృష్టిర్నైషా సనాతనీ ।

భవిష్య తీతి తత్సత్యం భవతో ప్రతి పాదితమ్ ॥

మమాపి మోహనే యన్నో విద్యతేఽస్య మహాప్రభోః ।

త్వ ద్వాక్యాద్ద్విగుణో మేఽ ద్య ప్రయత్నోఽ భూత్స నిర్భరః ॥

అహం తథా యతిష్యామి యథా దార పరిగ్రహమ్ ।

హరః కరిష్యతి విధే స్వయమేవ విమోహితః ॥

దుర్గాదేవి ఇట్లనెను -

బ్రహ్మాన్! నీవు చెప్పినదంతయూ వాస్తవమే. నేను తక్క మరియొకరు శంకరుని మోహింపజేయలేరు. శివుడు భార్యను స్వీకరించనిదే ఈ సనాతనమగు సృష్టి పూర్ణము కాబోదని నీవు చేసిన ప్రతి పాదన వాస్తవము. ఆ మహా ప్రభువును మోహ పెట్టగలననే విశ్వాసము నాకు కూడ లేకుండెను. కాని నా విశ్వాసము నీ మాటలను వినుటచే రెట్టింపు అయ్యెను. ఇప్పుడు నేను దృఢముగా యత్నించెదను. హే బ్రహ్మాన్! శివుడు విమోహితుడై స్వయముగా భార్యను స్వీకరించునట్లు నేను ప్రయత్నించెదను.

సతీమూర్తి మహం ధృత్వా తస్యైవ వశవర్తినీ ।

భవిష్యామి మహా భాగా లక్ష్మీ ర్విష్ణోర్యథా ప్రియా ॥

యథా సోஉపి మయ్యైవ వశవర్తీ సదా భవేత్ ।

తథా యత్నం కరిష్యామి తస్యైవ కృపయా విధే ॥

ఉత్పన్నా దక్ష జాయాయాం సతీ రూపేణ శంకరమ్ ।

అహం సభాజయిష్యామీ లీలయా తం పితామహ ॥

యథాన్య జంతురవనౌ వర్తతే వనితా వశే ।

మద్భక్త్యా స హరో వామా వశవర్తీ భవిష్యతి ॥

నేను సతీదేవీ రూపమును ధరించి, మహా పతివ్రతయగు లక్ష్మి విష్ణువునకు ప్రియురాలు అయిన తీరున, ఆయనకు వశవర్తిని కాగలను. హే బ్రహ్మాన్! ఆయన అనుగ్రహమును పొంది, అయన నాకు సర్వదా అధీనుడై యుండునట్లు కూడ ప్రయత్నించెదను. హే పితామహా! నేను దక్షుని భార్య యందు సతీదేవీ రూపముతో జన్మించి నా లీలతో శంకరుని సంతోషపెట్టెదను. ఇతర మానవులు స్త్రీకి వశవర్తులై ఉన్న తీరుగనే, ఆ హరుడు నా భక్తికి మెచ్చి నాకు వశవర్తియై ఉండగలడు.

బ్రహ్మోవాచ ।

మహ్యామిత్థం సమాభాష్య శివా సా జగదంబికా ।
వీక్ష్యమాణా మయా తాత తత్రైవాంతర్దధే తతః ॥
తస్యామంతర్హితాయాం తు సోఽహం లోకపితా మహః ।
అగమం యత్ర స్వసుతాస్తే భ్య స్సర్వ మవర్ణయమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం సతీఖండే దుర్గాస్తుతి బ్రహ్మ వరప్రాప్తి వర్ణనం నామ ఏకాదశోఽధ్యాయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ వత్సా! జగన్మాతయగు ఆ ఉమాదేవి నాతో నిట్లు పలికి, తరువాత నేను చూచుచుండగనే అచటనే అంతర్ధానమయ్యెను. లోకములకు పితామహుడనగు నేను ఆమె అంతర్ధానము కాగానే, నా కుమారులు ఉన్నచోటకు పెళ్లి జరిగిన వృత్తాంతమునంతనూ వర్ణించితిని.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు సతీ ఖండములో దుర్గాస్తుతి- బ్రహ్మవర ప్రాప్తి అనే పదకొండవ అధ్యాయము ముగిసినది.

12 – దక్షునకు వరము

నారద ఉవాచ ।

బ్రహ్మన్ శంభువర ప్రాజ్ఞ సమ్యగుక్తం త్వయానఘ ।
శివాశివ చరిత్రం చ పావితం జన్మ మే హితమ్ ॥
ఇదానీం వద దక్షస్తు తపః కృత్వా దృఢవ్రతః ।
కం వరం ప్రాప దేవ్యాస్తు కథం సా దక్షజా భవతి ॥

నారదుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! నీకు శివ తత్త్వము బాగుగా తెలియును. హే పుణ్యాత్మా! నీవు ఉమాశివుల హితకరమగు చరితమును చక్కగా చెప్పి, నా జన్మను పవిత్రము చేసితివి. దృఢముగా వ్రత నియమములను పాలించే దక్షుడు తపస్సును చేసి, దేవి నుండి ఏ వరమును పొందెను? ఆమె దక్షుని కుమార్తె ఎట్లు ఆయెను? ఈ గాథను ఇప్పుడు చెప్పుము.

బ్రహ్మోవాచ ।

శృణు నారద ధన్యస్త్వం మునిభిర్భక్తితో ఖిలైః ।
యథా తేపే తపో దక్షో వరం ప్రాప చ సువ్రతః ॥
మదా జ్ఞప్తస్సుధీర్దక్ష స్సమాధాయ మహాధిపః ।
అపాద్యష్టుం చ తాం దేవీం తత్కామో జగదంబికామ్ ॥
క్షీరో దోత్తర తీరస్థో తాం కృత్వా హృదయ స్థితామ్ ।
తపస్తప్తుం సమారేభే ద్రష్టుం ప్రత్యక్ష తోంబికామ్ ॥
దివ్యవర్షేణ దక్షస్తు సహస్రాణాం త్రయం సమాః ।
తపశ్చ చార నియతస్సంయ తాత్మా దృఢవ్రతః ॥

ఓ నారదా! మునులందరితో గూడి భక్తితో వినుము. నీవు ధన్యుడవు. దృఢ వ్రతుడగు దక్షుడు తపమాచరించిన విధమును చెప్పెదను. బుద్ధిశాలి, గొప్ప సమర్థుడు అగు దక్షుడు నాచే ఆజ్ఞాపింపబడిన వాడై జగదంబయగు ఆ ఉమాదేవిని కుమార్తెగా పొందగోరి, క్షీర సముద్రము యొక్క ఉత్తర తీరము నందు ఉన్నవాడై, ఆ తల్లిని ప్రత్యక్షముగా దర్శించగోరి, ఆమెను హృదయములో నిశ్చలముగా భావన చేసి, తపస్సును చేయుటకు ఆరంభించెను (5). వ్రతమును దృఢముగా పాలించే దక్షుడు విజితేంద్రియుడై మూడు వేల దివ్య సంవత్సరములు నియమముతో తపస్సును చేసెను .

మారుతాశీ నిరాహారో జలాహారీ చ పర్ణభుక్ ।
ఏవం నినాయ తం కాలం చింతయన్ తాం జగన్మయీమ్ ॥
దుర్గధ్యాన సమాసక్త శ్చిరం కాలం తపోరతః।
నియమైర్బహు భిర్దేవీ మారాధయతి సువ్రతః ॥
తతో యమాది యుక్తస్య దక్షస్య మునిసత్తమ ।
జగదంబాం పూజయతః ప్రత్యక్ష మభవచ్ఛివా ॥

తతః ప్రత్యక్షతో దృష్ట్వా జగదంబాం జగన్మయీమ్ ।

కృతకృత్య మథాత్మానం మేనే దక్ష ప్రజాపతిః ॥

ఆతడు గాలిని భక్షించి ఇతర ఆహారము లేనివాడై, ఒకప్పుడు నీటిని మాత్రమే త్రాగి, మరియొకప్పుడు ఆకులను భక్షించి జగద్రూపిణియగు ఆ తల్లిని ధ్యానిస్తూ అన్ని సంవత్సరముల కాలమును గడిపెను. మంచి వ్రతనిష్ఠ గల ఆతడు అనేక నియమములతో తపోనిష్ఠుడై ప్రతిదినము చిరకాలము దుర్గను ధ్యానించుచూ, ఆ దేవిని ఆరాధించెను. ఓ మహర్షీ! అప్పుడు యమనియమాదులతో గూడి జగన్మాతను పూజించుచున్న దక్షునకు ఆ ఉమాదేవి ప్రత్యక్షమయ్యెను. దక్ష ప్రజాపతి జగద్రూపిణియగు జగదంబను ప్రత్యక్షముగా చూసి తన జన్మ చరితార్థమైనదని తలంచెను.

సింహస్థాం కాలికాం కృష్ణాం చారువక్త్రాం చతుర్భుజామ్ ।

వరదా భయనీలాబ్జ ఖడ్గ హస్తాం మనోహరమ్ ॥

ఆరక్త నయనాం చారుముక్తకేశీం జగత్ప్రసూమ్ ।

తుష్టావ వాగ్భిశ్చిత్రాభిస్సు ప్రణమ్యాథ సుప్రభామ్ ॥

సింహమునధిష్ఠించినది, నల్లని వర్ణము గలది, సుందరమగు ముఖము గలది, నాల్గు చేతులు గలది, వరముద్ర అభయముద్ర నల్లని కలువ మరియు ఖడ్గము అను వాటిని నాల్గు హస్తములలో ధరించి రమ్యముగా నున్నది, ఎర్రని నేత్రములు గలది, వ్రేలాడుచున్న అందమగు శిరోజములు గలది, గొప్ప కాంతి గలది అగు ఆ జగన్మాతను నమస్కరించి ఆతడు చిత్రములగు వాక్కులతో స్తుతించెను.

దక్ష ఉవాచ ।

జగదంబ మహామాయే జగదీశే మహేశ్వరి ।

కృపాం కృత్వా నమస్తేస్తు దర్శితం స్వవపుర్మమ ॥

ప్రసీద భగవత్యాద్యే ప్రసీద శివ రూపిణీ ।

ప్రసీద భక్త వరదే జగన్మాయే నమోఽస్తుతే ॥

దక్షుడిట్లు పలికెను -

ఓ జగన్మాతా! మహామాయా! జగత్పాలనీ! మహేశ్వరీ! నీకు నమస్కారము. నీవు నాపై దయచూపి నాకు ప్రత్యక్షమైతివి. ఓ ఆది భగవతీ! దయ చూపుము. శివ స్వరూపిణీ! ప్రసన్నురాలవు కమ్ము. భక్తులకు వరములనిచ్చు ఓ తల్లీ! అనుగ్రహించుము. ఓ జగన్మాయా! నీకు నమస్కారమగు గాక!.

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుతా మహేశానీ దక్షేణ ప్రయతాత్మనా ।

ఉవాచ దక్షం జ్ఞాత్వాపి స్వయం తస్యేప్సితం మునే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! దక్షుడు దేవియందు లగ్నమైన మనస్సు గలవాడై ఇట్లు ప్రార్థించగా, ఆ మహేశ్వరి ఆతని కోరిక తెలిసి ఉండియూ, దక్షునితో నిట్లనెను.

దేవ్యువాచ ।

తుష్టాహం దక్ష భవతస్సద్భక్త్యా హ్యనయ భృశమ్ ।
వరం వృణీష్వ స్వాభీష్టం నాదేయం విద్యతే తవ ॥

దేవి ఇట్లు పలికెను-

హే దక్షా! నీ మంచి భక్తిచే నేను మిక్కిలి సంతసించితిని. నీకు ఇష్టమైన వరమును కోరుకొనుము. నీకు ఈయదగని వరము లేదు.

బ్రహ్మోవాచ ।

జగదంబ వచశ్శ్రుత్వా తతో దక్షః ప్రజాపతిః ।
సుప్రహృష్టతరః ప్రాహ నామం నామం చ తాం శివామ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

దక్ష ప్రజాపతి జగన్మాత యొక్క పలుకులను విని, మిక్కిలి సంతసించిన వాడై, ఆ ఉమాదేవికి అనేక పర్యాయములు నమస్కరించి ఇట్లు పలికెను.

దక్ష ఉవాచ ।

జగదంబ మహామాయే యది త్వం వరదా మమ ।
మద్వచశ్శృణు సుప్రీత్యా మమ కామం ప్రపూరయ ॥
మమ స్వామి శివో యో హి స జాతో బ్రహ్మణ స్సుతః ।
రుద్రనామా పూర్ణరూపావ తారః పరమాత్మ నః ॥
తవావతారో నో జాతః కా తత్పత్నీ భవేదతః ।
తం మోహయ మహేశా నమవ తీర్య క్షితౌ శివే ॥
త్వదృతే తస్య మోహాయ న శక్తాన్యా కదాచన ।
తస్మాన్మమ సుతా భూత్వా హరజాయా భవాఽధునా ॥

దక్షుడు ఇట్లు పలికెను -

హే జగన్మాతా! మహామాయవు నీవే. నీవు నాకు వరమీయ దలచినచో, ప్రీతితో నా మాటను విని, నా కోరిన వరమును ఇమ్ము. నా ప్రభువగు శివ పరమాత్మ పూర్ణావతారుడై రుద్రుడు అను పేరుతో బ్రహ్మకు కుమారుడై జన్మించెను. కాని నీవు ఇంకనూ అవతరించలేదు. ఆయనకు నీవు తక్క మరి ఎవ్వరు భార్య కాగల్గుదురు? హే శివే! నీవు భూమి యందవతరించి ఆ మహేశ్వరుని మోహింపజేయుము. నీవు తక్క మరియొకరు ఏనాడైననూ ఆయనను మోహింప చేయజాలరు. కావున నీవు నాకు కుమార్తెవై జన్మించి హరునకు పత్నివి కమ్ము .

ఇత్థం కృత్వా సులీలాం చ భవ త్వం హర మోహినీ ।
మమైవైష వరో దేవి సత్యముక్తం తవాగ్రతః ॥
కేవలం స్వార్థమితి చ సర్వే షాం జగతామపి ।
బ్రహ్మ విష్ణు శివానాం చ బ్రహ్మణా ప్రేరితో హ్యహమ్ ॥

నీవు ఇట్టి చక్కని లీలను ప్రదర్శించి శివుని మోహింపజేయుము. ఓ దేవీ! ఇదియే నేను గోరు వరము. నీ ఎదుట సత్యమును పలికితిని. దీనిలో నా స్వార్థము మాత్రమే గాక, సర్వ జగత్తుల క్షేమము, బ్రహ్మ విష్ణు శివుల ఆకాంక్ష కూడ గలవు. ఈ పనికి బ్రహ్మ నన్ను ప్రేరేపించెను.

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య ప్రజేశస్య వచనం జగదంబికా।
ప్రత్యువాచ విహస్యేతి స్మృత్వా తం మనసా శివమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

జగన్మాత ప్రజాపతి యొక్క ఈ మాటను విని, నవ్వి, మనస్సులో శివుని స్మరించి, ఇట్లు బదులిడెను.

దేవ్యువాచ ।

తాత ప్రజాపతే దక్ష శృణు మే పరమం వచః ।
సత్యం బ్రవీమి త్వద్భక్త్యా సుప్రసన్నాఖిల ప్రదా ॥
అహం తవ సుతా దక్ష త్వ జ్జాయాయాం మహేశ్వరీ ।
భవిష్యామి న సందేహస్త్వద్భక్తి వశవర్తినీ ॥
తథా యత్నం కరిష్యామి తపః కృత్వా సుదుస్సహమ్ ।
హరజాయా భవిష్యామి తద్వరం ప్రాప్య చానఘ ॥
నాన్యథా కార్యసిద్ధిర్హి నిర్వికారీ చ స ప్రభుః ।
విధేర్విష్ణోశ్చ సంసేవ్యః పూర్ణ ఏవ సదాశివః ॥

దేవి ఇట్లు పలికెను –

వత్సా! దక్ష ప్రజాపతీ! నేను చెప్పే హితకరమగు మాటను వినుము. నేను సత్యము◌ును చెప్పెదను. నేను నీ భక్తిచే మిక్కిలి ప్రసన్నురాలనైతిని. నీ కోర్కెలనన్నిటినీ ఈడేర్చెదను. హే దక్ష! మహేశ్వరినగు నేను నీ భక్తికి వశురాలనై నీ భార్యయందు నీ కుమార్తెగా జన్మించెదను. దీనిలో సందేహము లేదు. హే అనఘా! ఘోరమైన తపస్సును చేసి శివుని వరమును పొంది శివునకు భార్యను కాగల్గే విధముగా యత్నించెదను. కార్యసిద్ధికి తపస్సు తక్క మరియొక మార్గము లేదు. ఆ ప్రభువు వికార రహితుడు. బ్రహ్మ విష్ణువులచే సేవింపబడువాడు. సదాశివుడు మాత్రమే పూర్ణుడు.

అహం తస్య సదా దాసీ ప్రియా జన్మని జన్మని ।

మమ స్వామీ స వై శంభుర్నా నా రూప ధరోపి హ ॥

వరప్రభా వాద్రుృ కుటీరవతీర్ణో విధేస్సు చ ।

అహం తద్వరతో పీహా వతరిష్యే తదాజ్ఞయా ॥

గచ్ఛ స్వభవనం తాత మయా జ్ఞాతా తు దూతికా ।

హరజాయా భవిష్యామి భూతా తే తనయాఽ చిరాత్ ॥

నేను ఆయనకు జన్మ జన్మల యందు దాసిని, ప్రియురాలను. శివుడు అనేక రూపములను ధరించినను నా ప్రభువు ఆయనయే. ఆయన వర ప్రభావముచే బ్రహ్మ యొక్క కనుబొమ నుండి అవతరించినాడు. నేను కూడా ఆయన వరము వలన ఆయన ఆదేశముచే ఈ లోకము నందు అవతరించగలను. వత్సా! నీవు ఇంటికి వెళ్లుము. నాకు, శివునకు మధ్య దౌత్యమును చేయవలసిన వ్యక్తిని కూడా నేను ఎరుంగుదును. నేను కొద్ది కాలములో నీకు కుమార్తెగా జన్మించి, శివుని భార్య కాగలను.

ఇత్యుక్త్వా సద్యచో దక్షం శివాజ్ఞాం ప్రాప్య చేతసి ।

పునః ప్రోవాచ సా దేవీ స్మృత్వా శివ పదాంబుజమ్ ॥

పరం తు పణ ఆధేయో మనసా తే ప్రజాపతే ।

శ్రావయిష్యామి తే తంపై సత్యం జానీహి నో మృషా ॥

యదా భవాన్మయి పునర్భవేన్మందా దరస్తదా ।

దేహం త్యక్ష్యే నిజం సత్యం స్వాత్మన్య స్మథ వేతరమ్ ॥

ఏష దత్తస్తవ వరః ప్రతిసర్గం ప్రజాపతే ।

అహం తవ సుతా భూత్వా భవిష్యామి హర ప్రియా ॥

ఆ దేవి దక్షునితో ఇట్లు మంచి వచనములను పలికి, మనస్సులో శివుని ఆజ్ఞను పొంది, శివుని పాదపద్మములను స్మరించి, మరల ఇట్లు పలికెను. హే ప్రజాపతే! కాని, ఒక షరతు గలదు. నీవు దీనిని నీ మనస్సులో దృఢముగా నుంచుకొనుము. నేను నీకు ఆ షరతును చెప్పెదను. అది సత్యమనియు, అసత్యము కాదనియు తెలుసుకొనుము. ఏనాడైతే నీవు నా యందు అదరమును కోల్పోయెదవో, ఆనాడు నేను నా దేహమును విడిచి పెట్టెదను. ఇది సత్యము. దేహమును వీడి నేను స్వస్వరూపము నందుండెదను. లేదా, మరియొక దేహమును ధరించెదను. ఓ ప్రజాపతీ! ప్రతికల్పము నందు నీకు ఈ వరమీయబడినది. నేను నీ కుమార్తెగా జన్మించి, హరునకు పత్ని కాగలను.

బ్రహ్మోవాచ ।

ఏవముక్త్వా మహేశానీ దక్షం ముఖ్య ప్రజాపతిమ్ ।

అంతర్దధే ద్రుతం తత్ర సమ్యగ్దక్షస్య పశ్యతః ॥

అంతర్హితాయాం దుర్గాయాం స దక్షో పి నిజాశ్రమమ్ ।

జగామ చ ముదం లేభే భవిష్యతి సుతేతి సా ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే దక్ష వరప్రాప్తి వర్ణనం నామ ద్వాదశోఽధ్యాయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ప్రజాపతులలో ముఖ్యుడగు దక్షునితో నిట్లు పలికి ఆ మహేశ్వరి వెంటనే దక్షుడు చూచుచుండగా అచటనే అంతర్ధానమయ్యెను. ఆ దక్షుడు దుర్గ అంతర్ధానము కాగానే తన ఆశ్రమమునకు వెళ్లెను. ఆమె కుమార్తెగా జన్మించ బోవుచున్నందుల కాతడు సంతసించెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవదియగు సతీ ఖండములో దక్షవర ప్రాప్తి అనే పన్నెండవ అధ్యాయము ముగిసినది.

13 – నారదునకు శాపము

నారద ఉవాచ ।

బ్రహ్మన్విధే మహా ప్రాజ్ఞ వద నో వదతాం వర।

దక్షే గృహం గతే ప్రీత్యా కిమ భూత్త దనంతరమ్ ॥

నారదుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్ ! విధీ! నీవు మహా బుద్ధిశాలివి. ప్రవక్తలలో శ్రేష్ఠుడవు. దక్షుడు ప్రీతితో ఇంటికి వెళ్లిన తరువాత ఏమయినది? మాకు చెప్పుము.

బ్రహ్మోవాచ ।

దక్షః ప్రజాపతిర్గత్వా స్వాశ్రమం హృష్ట మానసః ।

సర్గం చకార బహుధా మానసం మమ చాజ్ఞయా ॥

తమ బృంహిత మాలో క్య ప్రజాసర్గం ప్రజాపతిః ।

దక్షో నివేదయా మాస బ్రహ్మణే జనకాయమే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

దక్ష ప్రజాపతి ఆనందముతో నిండిన మనస్సు గలవాడై తన ఆశ్రమమునకు వెళ్లి నా ఆజ్ఞచే అనేక తెరంగుల మానసిక సృష్టిని చేసెను (2). దక్ష ప్రజాపతి ఆ సృష్టిలో వృద్ధి లేకపోవుటను గాంచి తండ్రి యగు నాకు నివేదించెను.

దక్ష ఉవాచ ।

బ్రహ్మం స్తాత ప్రజానాథ వర్ధంతే న ప్రజాః ప్రభో ।

మయా విచరితా స్సర్వాస్తావత్యో హి స్థితాః ఖలు ॥

కిం కరోమి ప్రజానాథ వర్ధేయుః కథమాత్మనా ।

తదుపాయం సమాచక్ష్వ ప్రజాః కుర్యాం న సంశయః ॥

దక్షుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! తండ్రీ! ప్రజాపతీ! ప్రభూ! నాచే సృష్టింపబడిన సంతానములో వృద్ధి ఏమియూ కానవచ్చుట లేదు. ఎంతమందిని సృష్టించితినో, అంతమందియే ఉన్నారు . హే ప్రజానాథా! నేను ఏమి చేయుదును? ఈ సంతానము తనంత తాను వృద్ధి పొందు ఉపాయమును చెప్పుము. నేను సృష్టిని చేసెదను. దానిలో సంశయము లేదు.

బ్రహ్మోవాచ ।

దక్ష ప్రజాపతే తాత శృణు మే పరమం వచః ।

తత్కురుష్వ సురశ్రేష్ఠ శివస్తే శం కరిష్యతి ॥

యా చ పంచ జనస్యాంగ సుతా రమ్యా ప్రజాపతేః ।

అసిక్ని నామ పత్నీత్వే ప్రజేశ ప్రతి గృహ్యతామ్॥

వామావ్య వాయ ధర్మస్త్వం ప్రజాసర్గమిమం పునః ।

తద్విధాయం చ కామిన్యాం భూరిశో భావయిష్యసి ॥

తతస్స ముత్పాదయితుం ప్రజా మైథు నధర్మతః ।

ఉపయేమే వీరణస్య నీదేశాన్మే సుతాం తతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వత్సా! దక్ష ప్రజాపతీ! నా మంచి మాటలు విని అటులనే చేయుము. నీవు దేవతలలో శ్రేష్ఠుడవు. శివుడు నీకు శుభమును చేయగలడు. కుమారా! పంచజన ప్రజాపతికి అసిక్నియను అందమైన కుమార్తె గలదు. ఓ ప్రజాపతీ! నీవు ఆమెను భార్యగా స్వీకరించుము. నీవు అట్టి సుందరియగు.భార్యయందు మైథున ధర్మముచే ఈ ప్రజా సృష్టిని విస్తారముగా చేయగలవు.అపుడు దక్షుడు నా ఆదేశముచే వీరణుని (పంచ జనుని) కుమార్తెను, మైథున ధర్మముచే సంతానమును గనుటకై వివాహమాడెను.

అథ తస్యాం స్వపత్న్యాం చ వీరిణ్యాం స ప్రజాపతిః ।

హర్యశ్వ సంజ్ఞాన యుతం దక్షః పుత్ర నజీజనత్ ॥

అపృథగ్ధర్మశీలాస్తే సర్వ ఆసన్ సుతా మునే ।

పితృభక్తిరతా నిత్యం వేదమార్గ పరాయణాః ॥

పితృ ప్రోక్తాః ప్రజాసర్గ కరణార్థం యయుర్దిశమ్।

ప్రతీచీం తపసే తాత సర్వే దాక్షాయణా స్సుతాః ॥

తత్ర నారాయణ సరస్తీర్థం పరమ పావనమ్ ।

సంగమో యత్ర సంజాతో దివ్యసింధు సముద్రయోః ॥

అపుడా దక్ష ప్రజాపతి వీరణుని కుమార్తె యగు అసిక్నియందు హర్యశ్వులు అను పేరుగల పదివేల మంది కుమారులను గనెను. ఓ మహర్షీ! వారందరు ఒకే ధర్మము గలవారై ఉండిరి. వారు తండ్రి యందు భక్తి గలవారై నిత్యము వేదమార్గము నందు నిష్ఠ కలిగియుండిరి. తండ్రి వారిని సంతానమును గనుడని చెప్పెను. వత్సా! ఆ దక్ష పుత్రులందరు తపస్సు కొరకు పశ్చిమ దిక్కునకు వెళ్లిరి. అచట దివ్యమగు సింధు నది సముద్రములో కలిసే సంగమము వద్ద పరమ పవిత్రమైన నారాయణ సరస్సు అనే తీర్థము గలదు.

తదుపస్పర్శన దేవ ప్రోత్పన్న మతయో భవన్ ।

ధర్మే పారమహంసే చవి నిర్ధూత మలాశయాః ॥

ప్రజావి వృద్ధయే తే వై తేపిరే తత్ర సత్తమాః ।

దాక్షాయణా దృఢత్మానః పిత్రాదేశ సుయంత్రితాః ॥

త్వం చ తాన్నారద జ్ఞాత్వా తతస్సృష్టి హేతవే ।

అగమ స్తత్ర భావం చ హార్దమాజ్ఞాయ మాపతేః ॥

అదృష్ట్వాంతం భువ స్సృష్టిం కథం కర్తుం సముద్యతాః।

హర్యశ్వా దక్షతనయా ఇత్యవోచస్త మాదరాత్ ॥

తన్నిశ మ్యాథ హర్యశ్వాస్తే త్వదుక్త మతంద్రితాః ।

ఔత్పత్తి కథియ స్సర్వే స్వయం విమమృశు ర్భృశమ్ ॥



ఆ జలములను స్పృశించినంతనే వారి హృదయములలోని మాలిన్యములు క్షాళితమై పోయెను. వారి బుద్ధి పరమ హంస ధర్మము (నివృత్తి ధర్మము) నందు పరినిష్ఠితమయ్యెను. పుణ్యాత్ములు, జితేంద్రియులు అగు దక్షపుత్రులు తండ్రి యొక్క ఆదేశముచే నియంత్రింపబడిన వారై, సంతాన వృద్ధి కొరకై అచట తపస్సును చేయుచున్నారని నీకు తెలిసినది. నీవు విష్ణువు హృదయములోని భావమునెరింగి అచటకు వెళ్లితివి. దక్ష కుమారులారా! హర్యశ్వులారా! భూమి యొక్క అంతము నెరుంగకనే మీరు సృష్టిని చేయుటకు ఎట్లు సిద్ధమైతిరి? అని నీవు ఆదరముతో ప్రశ్నించితివి . ఆ హర్యశ్వులు జాగరూకులై నీ మాటను వినిరి. వారందరు పుట్టుక తోడనే బుద్ధిశాలురు గదా! వారు నీ మాటలను సమగ్రముగా విచారణ చేసిరి.

సుశాస్త్ర జనకా దేశం యో న వేద నివర్తకమ్ ।

స కథం గుణ విశ్రంభీ కర్తుం సర్గముప క్రమేత్ ॥

ఇతి నిశ్చిత్య తే పుత్రా స్సుధియ స్త్యైక చేతసః ।

ప్రణమ్య తం పరిక్రమ్యా యుర్మార్గ మనివర్తకమ్ ॥

నారద త్వం మనశ్శంభో ర్లో కానన్యచరో మునే ।

నిర్వికారో మహేశాన మనోవృత్తి కరస్సదా ॥

కాలే గతే బహుతరే మమ పుత్రః ప్రజాపతిః ।

సాశం నిశమ్య పుత్రాణాం నారదా దన్వతప్యత॥

శాస్త్రమే తండ్రి. శాస్త్రము నివృత్తిని బోధించుచున్నది. అట్టి శాస్త్రాదేశమును తెలియనివాడు త్రిగుణములను నమ్ముకొని సృష్టికి పూనుకొనుట యెట్లు పొసగును? బుద్ధి శాలులు, దృఢ నిశ్చయము గలవారునగు ఆ దక్ష పుత్రులు ఇట్లు నిశ్చయించుకొని, ఆ నారదునకు నమస్కరించి, ప్రదక్షిణము చేసి పునరావృత్తి లేని జ్ఞాన మార్గములోనికి వెళ్లిరి. ఓ నారదా! శంభుని మనస్సు నీవే (ఎరుంగుదువు). ఓ మహర్షీ! నీవు ఒంటరిగా లోకములను తిరుగాడెదవు. నీవు వికారములు లేని వాడవై సర్వదా మహేశ్వరుని మనోవృత్తులను (ఆశయములను) నెరవేర్చెదవు. చాల కాలము గడచిన తరువాత నా కుమారుడగు దక్ష ప్రజాపతి తన కుమారులు నారదుని వలన ప్రవృత్తి మార్గము నుండి తొలగిరని విని మిక్కిలి దుఃఖించెను.

ముహుర్ముహురువాచేతి సుప్రజాత్వం శుచాం పదమ్।

శుశోచ బహుశో దక్షశ్శివమయా విమోహితః ॥

అహమాగత్య సుప్రీత్యా సాంత్వయం దక్ష మాత్మజమ్ ।

శాంతి భావం ప్రదర్శ్యైవ దేవం ప్రబల మిత్యుత ॥

అథ దక్షః పాంచజన్యాం మయా స పరిసాంత్వితః ।

శబలా శ్వాదీధాన్ పుత్రాన్ సహస్రం చాష్య జీజనత్ ॥

తేపి జగుస్తత్ర సుతాః పిత్రాదిష్టా దృఢ వ్రతాః ।

ప్రజాసరే యత్ర సిద్ధా స్స్వపూర్వ భ్రాతరో యయుః ॥

మంచి కుమారులను కలిగి యుండుట దుఃఖములకు నిధానము అని పలుమార్లు పలుకుచూ దక్షుడు శివమాయచే మోహితుడై అనేక విధములుగా దుఃఖించెను. నేను వచ్చి కుమారుడగు దక్షునకు శాంతముగా నుండుమనియు, దైవము బలీయమైనదనియు చెప్పి ప్రీతి పూర్వకముగా ఓదార్చితిని. నాచే ఇట్లు ఓదార్చ బడిన దక్షుడు పాంచజన్య (పంచజనుని కుమార్తె) యను తన భార్య యందు శబలాశ్వులను పేరుగల వేయిమంది కుమారులను గనెను. దృఢమైన వ్రతము గల ఆ దక్షపుత్రులు కూడా తండ్రిచే ఆదేశింపబడిన వారై ప్రజా సృష్టిని చేయగోరి, తమ సోదరులు పూర్వము సిద్ధి పొందిన తీర్థమునకే వెళ్లిరి.

తదుపస్పర్శ నాదేవ నష్టాఘా విమలా శయాః ।

తేపుర్మహత్త పస్తత్ర జపంతో బ్రహ్మ సువ్రతాః ॥

ప్రజాసర్గో ద్యతాంస్తాన్ వై జ్ఞాత్వా గత్వేతి నారద ।

పూర్వ వచ్చాగదో వాక్యం సంస్మరన్మై శ్వరీం గతిమ్ ॥

భ్రాతృపంథాన మాదిశ్య త్వం మునేఽమోఘదర్శనః ।

అయాశ్చోర్ధ్వ గతిం తేఽపి భ్రాతృమార్గం యయుస్సుతాః ॥

ఉత్పాతాన్ బహుశోఽ పశ్యత్తదైవ స ప్రజాపతిః ।

విస్మితోఽ భూత్స మే పుత్రో దక్షో మనసి దుఃఖితః ॥

పూర్వ వత్త్వత్కృతం దక్ష శ్ర్శుశ్రావ చకితో భృశమ్ ।

పుత్రనాశం శుశో చాతి పుత్రశోకవి మూర్ఛితః ॥

ఆ తీర్థజలములను స్పృశించుట తోడనే వారి పాపములు నశించి, అంతః కరణములు శుద్ధమాయెను. వారచట వ్రత పరాయణులై ఓం కారమును జపించుచూ గొప్ప తపస్సును చేసిరి. ఓ నారదా! వారు ప్రజాసృష్టికి సిద్ధపడుచుండగా ఆ సంగతి తెలిసి నీవు పూర్వములో వలెనే వారి వద్దకు వెళ్లి, ఈశ్వరుని భావమును స్మరించి, మరల వారికి ఉపదేశించితివి. మహర్షీ! అమోఘజ్ఞానము గల నీవు వారికి సోదరులు వెళ్లిన మార్గమును ఉపదేశించి, నీ దారిన వెళ్లితివి. వారు కూడ సోదరుల మార్గములో పయనించి మోక్షమును పొందిరి. అదే సమయములో ఆ దక్ష ప్రజాపతికి అనేక ఉత్పాతములు కానవచ్చెను. నా కుమారుడు దక్షుడు ఆశ్చర్యచకితుడై మనస్సులో చాల దుఃఖించెను. నారదుడు పూర్వము చేసిన విధముగనే ఇప్పుడు కూడ చేసినాడని దక్షుడు విని మిక్కిలి దుఃఖించెను. ఆతడు ఆశ్చర్యచకితుడై పుత్ర శోకముచే మూర్ఛితుడయ్యెను.

చుక్రోధ తుభ్యం దక్షోఽసౌ దుష్టోయమితి చాబ్రవీత్ ।

ఆగత స్తత్ర దైవాత్త్వమను గ్రహకర స్తదా ॥

శోకావిష్టస్య దక్షో హి రోష విస్ఫురితా ధరః ।

ఉపలభ్య తమాహత్య ధిక్ ధిక్ ప్రోచ్య విగర్హయన్ ॥

ఈ దక్షుడు నీపై కోపించి 'వీడు దుష్టుడు' అని కూడ పలికెను. అనుగ్రహమును ఇచ్చే నీవు అప్పుడు అచటకు దైవ వశమున వచ్చితివి. శోకముచే ఆవిష్టుడై యున్న దక్షునకు రోషముచే అధరము వణకెను. నిన్ను చూచినంతనే ధిక్, ధిక్ (నింద) అని పలికి నిన్ను అసహ్యించుకొనెను.

దక్ష ఉవాచ ।

కిం కృతం తేఽ ధమశ్రేష్ఠ సాధూనాం సాధులింగతః ।
భిక్షా మార్గోఽర్భకానాం పై దర్శిత స్సాధుకారి నో ॥
ఋణై స్త్రి భిరముక్తానాం లో కయోరుభయోః కృతః ।
విఘాతశ్శ్రేయసోఽ మీషాం నిర్దయేన శతేన తే ॥
ఋణాని త్రీణ్యపాకృత్య యో గృహాత్ప్ర వ్రజేత్పుమాన్ ।
మాతరం పితరం త్యక్త్వా మోక్షమిచ్ఛన్ వ్రజత్యధః ॥
నిర్దయస్త్వం సునిర్లజ్జ శ్శిశుధీభిద్యశోఽపహా ।
హరేః పార్షద మధ్యే హి వృథా చరసి మూఢధీః ॥

దక్షుడిట్లు పలికెను -

నీకు నేను ఏమి అపకారమును చేసితిని? నీవు సాధు వేషములో నున్న కపటివి. పిల్లలకు భిక్షా మార్గము (సన్న్యాసము) ను చూపించితివి. ఇది సాధు కృత్యము కాదు. వారికింకనూ మూడు ఋణముల నుండి విముక్తి కలుగలేదు. వారు ఇహ పరముల నుండి భ్రష్టులైరి. దయలేని మోసగాడవు నీవు. వారి శ్రేయస్సునకు విఘాతమును కలిగించితివి. మూడు ఋణముల నుండి విముక్తి పొందకుండగా తల్లి దండ్రులను విడచి మోక్షమును గోరువాడై ఇంటిని వీడి సన్న్యసించు వ్యక్తి పతితుడగును . నీకు దయలేదు. సిగ్గు అసలే లేదు. పిల్లల బుద్ధిని చెడగొట్టి వారి యశస్సును అపహరించితివి. మూర్ఖుడవగు నీవు విష్ణు సేవకులలో కలిసి వృథాగా సంచరించుచున్నావు.

ముహుర్ముహుర భద్రం త్వమచరో మేఽధమాధమ ।
విభవే ధ్రువమతస్తేఽతః పదం లోకేషున స్థిరమ్ ॥
శశా పేతి శుచా దక్షస్త్వాం తదా సాధు సంమతమ్ ।
ఋబోధ నేశ్వరేచ్ఛాం స శివమాయా విమోహితః ॥
శాపం ప్రత్య గ్రహీశ్చ త్వం స మునే నిర్వికారధీః ।
ఏష ఏవ బ్రహ్మ సాధో సహతే సోఽపి చ స్వయమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం
ద్వితీయో సతీఖండే నారదశాపో నామ త్రయోదశోఽధ్యాయః॥

నీవు అనేక పర్యాయములు నాకు అమంగళము నాచరించిన అధమాధముడవు. నీవు స్థిరముగు స్థానము లేని వాడవై లోకములలో తిరుగాడుచుండగలవు (38) అని దక్షుడు అపుడు సాధువులకు గూడ పూజ్యుడవగు నిన్ను శపించెను. శివమాయచే విమోహితుడగు నాతనికి ఈశ్వరుని సంకల్పము అర్థము కాలేదు (39), ఓ మహర్షీ! నీవు వికారము లేని మనస్సుతో ఆ శాపమును స్వీకరించితివి. బ్రహ్మనిష్ఠ అనగా నిదియే. హే సాధూ! భగవానుడు కూడ ఇటులనే సహించును (40).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితలో రెండవదియగు సతీ ఖండలో నారదునకు శాపము అనే పదమూడవ అధ్యాయము ముగిసినది (13).

14 – సతీజన్మ – బాల్యము

బ్రహ్మోవాచ।

ఏతస్మిన్నంతరే దేవమునే లోకపితామహః ।

తత్రోగమమహం ప్రీత్యా జ్ఞాత్వా తచ్చరితం ద్రుతమ్ ॥

అ సాంత్వ యమహం దక్షం పూర్వవత్సు విచక్షణః ।

అకార్షం తేన సుస్నేహం తవ సుప్రీతి మావహన్ ॥

స్వాత్మజం మునివర్యం త్వాం సుప్రీత్యా దేవ వల్లభమ్ ।

సమాశ్వాస్య సమాదాయ ప్రత్యపద్యే స్వధామ హ ॥

తతః ప్రజాపతీ ర్దక్షోఽ నునీతో మే నిజస్త్రియామ్ ।

జనయామాస దుహితౄస్సు భగాష్టష్టి సంమితాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

హే దేవర్షీ! ఇంతలో లోకహితా మహుడనగు నేను వాని వృత్తాంతము నెరింగి, ప్రీతితో వేగముగా సచటకు విచ్చేసితిని (1). విద్వాంసుడనగు నేను పూర్వమునందు వలెనే దక్షుని ఓదార్చితిని. వానితో నీకు మంచి స్నేహమును కలిగించి, నీకు మిక్కిలి ప్రీతిని కలిగించితిని (3). నా కుమారుడవు, మునిశ్రేష్ఠుడవు, దేవతలకు ఇష్టుడవు అగు నిన్ను మిక్కిలి ప్రీతితో ఓదార్చి, నిన్ను తీసుకొని నేను నా ధామమునకు చేరుకొంటిని (3). తరువాత నాచే ఓదార్చబడిన దక్ష ప్రజాపతి తన భార్య యందు అరవై మంది సుందరీ మణులగు కుమార్తెలను కనెను (4).

తాసాం వివాహం కృతవాన్ ధర్మాది ష్వతంద్రితః ।

తదేవ శృణు సుప్రీత్యా ప్రవదామి మునీశ్వర ॥

దదౌ దశ సుతా దక్షో ధర్మాయ విధివన్మునే ।

త్రయోదశ కశ్యపాయ మునయే త్రినవేందవే ॥

భూతాంగిరః కృశాశ్వేభ్యో ద్వే ద్వే పుత్రీః ప్రదత్తవాన్ ।

తార్క్ష్యాయ చాపరాః కన్యాః ప్రసూతి ప్రసవైర్యతః ॥

త్రిలోకాః పూరితాస్తన్నో వర్ణ్యతే వ్యాసతో భయాత్ ।

కేచి ద్వదంతి తాం జ్యేష్ఠాం మధ్య మాం చాపరే శివామ్ ॥

అతడు శ్రద్ధతో వారి వివాహమును ధర్ముడు మొదలగు వారితో చేసెను. ఓ మహర్షీ! ఆ విషయమును మిక్కిలి ప్రీతితో చెప్పెదను. వినుము (5). ఓ మహర్షీ! దక్షుడు ధర్మునకు పది మందిని, కశ్యప మహర్షికి పదముగ్గురిని, చంద్రునకు ఇరవై ఏడు మందిని (6), అంగిరసునకు ఇద్దరిని, కృశాశ్వునకు ఇద్దరిని, తార్క్ష్యునకు మిగిలిన కన్యలను ఇచ్చి యథావిధిగా వివాహమును చేసెను. వారి సంతానముతో (7) ముల్లోకములు నిండెను. విస్తర భీతిచే ఆ వివరములను చెప్పుట లేదు. సతీదేవి పెద్ద కుమార్తెయని కొందరు, మధ్యను కుమార్తెయని కొందరు చెప్పెదరు (18).

సర్వానంతర జాం కేచిత్కల్ప భేదాత్రయం చ సత్ ।
అనంతరం సుతో త్పత్తే స్వపత్నీకః ప్రజాపతిః ॥
దక్షో దదౌ సుప్రీతాత్మా తాం మనసా జగదంబికామ్ ।
అతః ప్రేమ్ణా చ తుష్టావ గిరా గద్గదయా హి సః ॥
భూయో భూయో నమస్కృత్య సాంజలిర్విన యాన్వితః ।
సంతుష్టా సా తదా దేవీ విచారం మనసీతి చ ॥
చక్రేఽ వతారం వీర్యం కుర్యాం పణ విపూర్తయే ।
అథ సోపాస మనసి దక్షస్య జగదంబికా ॥

కనిష్ఠ కుమార్తె యని మరి కొందరి మతము. కల్ప భేదముచే ఈ మూడు పక్షములు సత్యమే. కుమారులు పుట్టిన తరువాత దక్ష ప్రజాపతి భార్యతో గూడి (9), మిక్కిలి సంతసించిన మనస్సు గలవాడై ఆ జగన్మాతను మనస్సులో ధ్యానించెను. ఆతడు గద్గ దమగు వాక్కుతో ప్రేమతో ఆమెను స్తుతించెను (10), ఆమెకు వినయముతో దోసిలి యొగ్గి అనేక ప్రణామము లాచరించెను. అపుడా దేవి సంతసించి మనస్సులో ఇట్లు తలపోసెను (11). నేను ప్రతిజ్ఞను నెరవేర్చుకొనుటకై ఈ వీరిణి యందు అవతరించేదను. ఇట్లు తలచి ఆ జగన్మాత దక్షుని మనసులో స్థిరముగనుండెను (12).

విలలాస తదాతీవ స దక్షో మునిసత్తమ ।
సుముహూర్తేనాథ దక్షోఽపి స్వపత్న్యాం నిదధే ముదా ॥
దక్ష పత్న్యాస్తదా చిత్తే శివో వాస దయాన్వితా ।
ఆవిర్బ భూవుశ్చిహ్నాని దోహదస్యా ఇలాని వై ॥
విరేజే వీరిణీ తాత హృష్టచిత్తాధికా చ సా ।
శివావాస ప్రభావాత్తు మహా మంగల రూపిణీ ॥
కులస్య సంపదశ్చైవ శ్రుతేశ్చిత్త సమున్నతేః ।
వ్యధత్త సుక్రియా దక్షః ప్రీత్యా పుంసవ నాదికాః ॥

ఓ మహర్షీ! అపుడా దక్షుడు మిక్కిలి ఉల్లాసముగ నుండెను. అప్పుడు దక్షుషుడు సుముహూర్తము నందు ఆనందముతో భార్యతో కలిసి రమించెను (13). అపుడు దయావతియగు ఉమ దక్షుని భార్య యొక్క మనస్సులో నివసించెను. దక్షుని భార్యకు తరువాత గర్భిణీ చిహ్నములన్నియూ బయలు దేరెను (14). వత్సా! మిక్కిలి ఆనందముతో నిండిన మనస్సు గల ఆ వీరిణి అధికముగా ప్రకాశించెను. ఉమ ఆమె గర్భములో నుండుటచే అమె మహా మంగళ రూపిణిగా కన్పట్టెను (15). దక్షుడు తన కులమునకు, సంపదకు, విద్యకు, మనస్సు యొక్క ఉదారతకు అనురూపముగా ప్రీతితో ఆమెకు పుంసవనాది సంస్కారములను చేయించెను (16).

ఉత్పన్నోఽతీవ సంజాత స్తదా తేషు చ కర్మసు ।
విత్తం దదౌ ద్విజాతిభ్యో యథాకామం ప్రజాపతిః ॥
అథ తస్మిన్న వసరే సర్వే హర్యాదయస్సురాః ।
జ్ఞాత్వా గర్భ గతాం దేవీం వీరిణ్యాస్తే ముదం యయుః ॥
తత్రాగత్య చ సర్వే తే తుష్టువుర్జ గదంబికామ్ ।
లోకోప కారకరిణీం ప్రణమ్య చ ముహుర్ముహుః ॥
కృత్వా తతస్తే బహుధా ప్రశంసాం హృష్ట మానసాః ।
దక్ష ప్రజాపతేశ్చైవ వీరిణ్యాస్స్వ గృహం యయుః ॥

అపుడా సంస్కార కర్మలయందు గొప్ప ఉత్సవము జరిగెను. ఆ ప్రజాపతి బ్రాహ్మణులకు కోరినంత ధనమునిచ్చెను (17). అపుడు ఉమాదేవి వీరిణి యొక్క గర్భములో నున్నదని యెరింగి విష్ణువు మొదలగు దేవతలు ఆనందించిరి (18). వారందరు అచటకు వచ్చి జగన్మాతను స్తుతించిరి. లోకములకు ఉపకారమును చేయు ఆ తల్లికి అనేక పర్యాయములు ప్రణమిల్లిరి (19). అప్పుడు వారు ఆనందముతో నిండిన మనస్సులు గలవారై దక్ష ప్రజాపతిని, వీరిణిని అనేక విధములుగా ప్రశంసించి తమ గృహములకు వెళ్లిరి (20).

గతేషు నవమాసేషు కారయిత్వా చ లౌకికీమ్ ।
గతిం శివా చ పూర్ణే సా దశమే మాసి నారద ॥
ఆవిర్బ భూవ పురతో చతుస్సద్య స్తదా మునే ।
ముహూర్తే సుఖదే చంద్రగ్రహ తారాను కూలకే ॥
తస్యాం తు జాతమాత్రాయాం సుప్రీతోఽసౌ ప్రజాపతిః ।
సైవ దేవీతి తాం మేనే దృష్ట్వా తాం తే జసోల్బణామ్ ॥
తదా భూత్పుష్ప సద్వృష్టిర్మే ఘాశ్చ వవృషుర్జలమ్ ।
దిశశ్శాంతా ద్రుతం తస్యాం జాతాయాం చ మునీశ్వర ॥
అవాదయంత త్రిదశా శ్శుభవాద్యాని ఖే గతాః ।
జజ్వలు శ్చాగ్నయ శ్శాంతా స్సర్వమాసీత్సు మంగలమ్ ॥

ఓ నారదా! తొమ్మిది మాసములు గడువగానే దక్షుడు లౌకిక కర్మలను చేయించెను. పదవ మాసము నిండగానే ఆ ఉమాదేవి (21) తల్లి ముందు వెంటనే ఆవిర్భవించెను. సుఖకరమగు ఆ ముహూర్తములో చంద్ర గ్రహ తారలు అనుకూలముగ నుండెను (22). ఆమె పుట్టిన తోడనే ప్రజాపతి ఎంతయూ సంతసించెను. తేజో మండలముచే చుట్టు వారబడియున్న ఆ శిశువును చూచి ఆమెయే దేవియని ఆతడు మురిసెను (23). అపుడు చక్కని పుష్పవృష్టి కురిసెను. మేఘములు నీటిని వర్షించినవి. ఓ మహర్షీ! ఆమె పుట్టిన వెనువెంటనే దిక్కులు ప్రసన్నములాయెను (24). దేవతలు ఆకాశము నందు శుభవాద్యములను మ్రోగించిరి. అగ్నులు శాంతముగా ప్రజ్వరిల్లినవి. సర్వము సుమంగళమాయెను (25).

వీరిణ్యాం సంభవాం దృష్ట్వా దక్షస్తాం జగదంబికామ్ ।
నమస్కృత్య కరౌ బద్ధ్వా బహు తుష్టావ భక్తితః ॥

దక్షుడు వీరిణీ యందు జన్మించిన ఆ జగన్మాతను చూచి, చేతులు కట్టి నమస్కరించి, భక్తితో పలువిధముల స్తుతించెను (26).

దక్ష ఉవాచ ।

మహేశాని నమస్తుభ్యం జగదంబే సనాతని ।
కృపాం కురు మహాదేవి సత్యే సత్య స్వరూపిణి ॥
శివా శాంతా మహామాయా యోగనిద్రా జగన్మయీ ।
యా ప్రోచ్యతే వేద విద్భిర్నమామి త్వాం హితావహామ్ ॥
యయా ధాతా జగత్సృష్టౌ నియుక్తస్తాం పురాకరోత్ ।
తాం త్వాం నమామి పరమాం జగద్ధాత్రీం మహేశ్వరీమ్ ॥
యయా విష్ణుర్జగత్ స్థిత్యై నియుక్తస్తాం సదా కరోత్ ।
తాం త్వాం నమామీ పరమాం జగద్ధాత్రీం మహేశ్వరీమ్ ॥

దక్షుడిట్లు పలికెను –

హే మహేశ్వరీ! జగన్మాతా! నీవు సనాతనివి. నీకు నమస్కారము. ఓ మహాదే(వీ)! దయను చూపుము. సత్యము నీవే, సత్యము నీ స్వరూపము (27). వేదవేత్తలు నిన్ను శివా, శాంతా, మహా మయా, యోగనిద్రా, జగత్స్వరూపిణి అని వర్ణింతురు. హితములను చేగూర్చు నిన్ను నేను నమస్కరించుచున్నాను (28). పూర్వము నీవు ధాతను సృష్టి కార్యము నందు నియోగించగా, ఆయన సృష్టిని చేసెను. అట్టి నీకు నమస్కారము. నీవు విష్ణువును జగద్రక్షణ కార్యమునందు నియోగించగా, ఆతడు జగద్రక్షణను చేసెను. నీవు పరబ్రహ్మ స్వరూపిణివి, జగన్మాతవు, మహేశ్వరివి (30).

యయా రుద్రో జగన్నాశే నియుక్తస్తాం సదాఽ కరోత్ ।
తాం త్వాం నమామి పరమాం జగద్ధాత్రీం మహేశ్వరీమ్ ॥
రజస్సత్త్వతమో రూపాం సర్వకార్యకరీం సదా ।
త్రిదేవ జననీం దేవీం త్వాం నమామి చ తాం శివామ్ ॥
యస్త్వాం విచింతయే ద్దేవీం విద్యా విద్యాత్మికం పరామ్ ।
తస్య భుక్తిశ్చ ముక్తిశ్చ సదా కరతలే స్థితా ॥
యస్త్వాం ప్రత్యక్షతో దేవి శివాం పశ్యతి పావనీమ్ ।
తస్యా వశ్యం భవేన్ముక్తి ర్విద్యావిద్యా ప్రకాశికా ॥

నీవు రుద్రుని జగన్నాశము కొరకు నియోగించగా, ఆయన అట్లు చేసెను. అట్టి నీకు నమస్కారము. పరబ్రహ్మ స్వరూపిణివి, జగన్మాతవు, మహేశ్వరివి నీవే (31). రజస్సత్త్వ తమో గుణాత్మికవగు నీవు త్రిమూర్తుల రూపములో సర్వ కార్యములను చేయుచున్నావు. నీవు జననివి. హే శివే! నీకు నేను నమస్కరించుచున్నాను (32). విద్య, అవిద్యలు నీ స్వరూపమే. పరాదేవివి అగు

నిన్ను ధ్యానించువానికి ఇహ లోక సౌఖ్యమే గాక, మోక్షము కూడ అరచేతి యందుండును (33). ఓ దేవీ! పావనివగు నిన్ను ప్రత్యక్షముగా దర్శించు వానికి అవిద్యను ప్రకాశింపజేయు విద్య ఉదయించి ముక్తి లభించుట నిశ్చయము (34).

యే స్తువంతి జగన్మాత ర్భవానీ అంబికేతి చ ।
జగన్మాయితీ దుర్గేతి సర్వం తేషాం భవిష్యతి ॥

ఓ జగన్మాతా! నిన్ను ఎవరైతే భవానీ! అంబికా! జగన్మాతా! దుర్గా! అని స్తుతించెదరో వారికి సర్వము సిద్ధించును (35).

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుతా జగన్మాతా శివా దక్షేణ ధీమతా ।
తథోవాచ తదా దక్షం యథా మాతా శృణోతి న ॥
సర్వం ముమోహ తద్యం చ తథా దక్షశ్శృణోతు తత్ ।
నాన్యస్తథా శివా ప్రాహ నానోతిః పరమేశ్వరీ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

బుద్ధి శాలీయగు దక్షుడిట్లు స్తుతించగా, జగన్మాత యగు ఆ ఉమ తల్లికి వినబడని విధముగా దక్షునితో ఇట్లనెను (36). అచటనున్న ఇతరులందరూ మోహమును పొందిరి. ఆమె మాటలను దక్షుడు తక్క ఇతరులు వినలేకపోయిరి. ఆ పరమేశ్వరి లీలలు అసంఖ్యాకములు గదా! (37).

దేవ్యువాచ ।

అహమారాధితా పూర్వం సుతార్థం తే ప్రజాపతే ।
ఈప్సితం తవ సిద్ధం తు తపో ధారయ సంప్రతి ॥

దేవి ఇట్లు పలికెను –

ఓ ప్రజాపతీ! నీవు పూర్వము నన్ను కుమార్తె కావాలని కోరి ఆరాధించితివి(?). నీ కోరిక సిద్ధించినది. ఇప్పుడు నీవు నీ తపః ఫలమును అందుకొంటివి (39).

బ్రహ్మో వాచ ।

ఏవముక్త్వా తదా దేవీ దక్షం చ నిజమాయయా ।
ఆస్థాయ శైశవం భావం జనన్యంతే రురోద సా ॥
దృష్ట్వాసిక్ని సుతారూపం ననందుస్సర్వ యోషితః।
సర్వే పౌరజనాశ్చాపి చక్రుర్జ యరవం తదా ॥
ఉత్సవశ్చ మహానాసీ ద్గానవాద్య పురస్సరమ్ ।
దక్షోసిక్ని ముదం లేభే శుభం దృష్ట్వా సుతాననమ్ ॥
దక్ష శ్శృతి కులాచారం చక్రే చ విధివత్తదా ।
దానం దదౌ ద్విజాతిభ్యోఽన్యే భ్యశ్చ ద్రవిణం తథా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ దేవీ అపుడు దక్షునీతో నిట్లు పలికి, తన మాయచే మగల శిశుభావమును పొంది, తల్లి సమీపములో రోదించెను (40). అసిక్ని, మరియు ఇతర స్త్రీలు అందరు ఆ శిశువు యొక్క రూపమును చూచి ఆనందించిరి, పౌర జనులందరు కూడా అప్పుడు జయ ధ్వానములను చేసిరి (41). గానములు, వాద్యములతో గూడిన గొప్ప ఉత్సవము ప్రవర్తిల్లెను. ఆ కుమార్తె యొక్క మంగళ రూపమును చూచి దక్షుడు మరియు అసిక్ని ఆనందించిరి (42). అపుడు దక్షుడు యథావిధిగా వేదోక్త సంస్కారములతో బాటు కులాచారములను కూడా అనుష్టించెను. బ్రాహ్మణులకెందరికో ధనమును దానము చేసెను (43).

బభూవ సర్వతో గానం నర్తనం చ యథో చితమ్ ।

నేదుర్వాద్యాని బహుశస్సుమంగల పురస్సరమ్ ॥

అథ హర్యాదయో దేవాస్సర్వే సానుచరా స్తదా ।

మునిబృందైస్స మాగత్యోత్సవం చక్రుర్యథావిధధి ॥

దృష్ట్వా దక్ష సుతామంబాం జగతః పరమేశ్వరీమ్ ।

నేముస్స వినయాస్సర్వే తుష్టువుశ్చ శుభస్తవైః ॥

ఊచుస్సర్వే ప్రముదితా గిరం జయ జయాత్మికామ్ ।

ప్రశశం సుర్ముదా దక్షం వీరిణీం చ విశేషతః ॥

అంతటా సముచితమగు గాన నాట్యములతో, మంగల వాద్యములతో ఉత్సవము ప్రవర్తిల్లెను. (44). అప్పుడు విష్ణువు మొదలుగా గల సర్వ దేవతలు మహర్షి సంఘములతో కూడి విచ్చేసి యథావిధిగా ఉత్సవము నందు పాల్గొనిరి(45). దక్షుని కుమార్తెగా అవతరించిన జగన్మాతయగు పరమేశ్వరిని చూచి వారందరు వినయముతో నమస్కరించి శుభ స్తోత్రములతో స్తుతించిరి. (46). వారందరు మిక్కిలి ఆనందించి జయజయ శబ్దములను పలికి, ప్రీతితో దక్షుని, ప్రత్యేకించి వీరిణిని ప్రశంసించరి (47).

తదోమేతి నామ చక్రే తస్యా దక్షస్తదా జ్ఞయా ।

ప్రశస్తాయా స్సర్వగుణ సత్త్వాదపి ముదాన్వితః ॥

నామాన్యన్యాని తస్యాస్తు పశ్చా జ్ఞాతాని లోకతః ।

మహా మంగల దాన్యేవ దుఃఖఘ్నాని విశేషతః ॥

దక్షస్తదా హరిం నత్వా మాం సర్వానమ రానపి ।

మునీనపి కరౌ బద్ధ్వా స్తుత్వా చానర్చ భక్తితః ।

అథ విష్ణ్వాదయస్సర్వే సుప్రశస్యాజ నందనమ్ ।

ప్రీత్యా యయుస్స్వ ధామాని సంస్మరన్ సశివం శివమ్ ॥

అప్పుడు దక్షుడు ఆమె ఆజ్ఞచే ఆమెకు ఉమయని పేరిడెను. ఆమె యొక్క ప్రశంసింప దగిన సర్వగుణములను చూచి అతడు ఆనందించెను (48). తరువాత ఆమెకు లోకములో ఇతర నామములు కలిగెను. ఆ నామములన్నియూ మహా మంగళముల నిచ్చునవే. ఆ నామములు విశేషించి దుఃఖములను పోగొట్టును

(49). అప్పుడు దక్షుడు విష్ణువునకు, నాకు, సర్వ దేవతలకు, మునులకు చేతులు జోడించి నమస్కరించి స్తుతించి భక్తితో ఆరాధించెను (50). అపుడు విష్ణువు మొదలగు దేవతలందరు బ్రహ్మ కుమారుడు దక్షుని ప్రశంసించి ఆనందముతో ఉమాపరమేశ్వరులను స్మరించుకుంటూ తమ తమ ధామములకు వెళ్లిరి (51).

అతస్తాం చ సుతాం మాతో సుసంస్కృత్య యథోచితమ్ ।
శిశుపానేన విధినా తస్యై స్తన్యాదికం దదౌ ॥
పాలితా సాథ వీరిణ్యా దక్షేణ చ మహాత్మనా ।
వవృధే శుక్ల పక్షస్య యథా శశి కలాన్వహమ్ ॥
తస్యాంతు సద్గుణాస్సర్వే వివిశు ర్ద్విజసత్తమ ।
శైశవేఽపి యథా చంద్రే కలాస్సర్వా మనోహరాః ॥
ఆచరన్ని జభావేన సఖీమధ్యగతా యదా ।
తదా లిలేఖ భర్గస్య ప్రతీమామన్వహం ముహుః ॥

అపుడా తల్లి శిశువును యథ యోగ్యముగా సంస్కరించి ఆమెకు స్తన్యము నిచ్చి లాలించెను (52). మహాత్ముడగు దక్షుడు మరియు వీరిణి ఆమెను పెంచుచుండిరి. ఆమె శుక్ల పక్షములోని చంద్రరేఖ వలె దినదిన ప్రవర్ధమానమై విలసిల్లెను (53). ఓ బ్రాహ్మణశ్రేష్ఠా! ఆమె యందు సద్గుణములన్నియూ ప్రవేశించినవి. ఆమె బాల్యము నందే మనోహరమగు కళలన్నింటితో గూడిన చంద్రునీ వలె విరాజిల్లెను (54). ఆమె సఖురాండ్ర మధ్యలో నున్నప్పుడు తన మనస్సులోని భావమునకు అనురూపముగా ప్రతిదినము అనేక పర్యాయములు శివుని చిత్రమును లిఖించుచుండెడిది (55).

యదా జగౌ సుగీతాని శివా బాల్యోచితాని సా ।
తదో స్థాణుం హరం రుద్రం సస్మార స్మరశాసనమ్ ॥
వవృధేఽతీవ దంపత్యోః ప్రత్యహం కరుణాఽతులా ।
తస్యా బాల్యేఽపి భక్తాయా స్తయోర్నిత్యం ముహుర్ముహుః ॥
సర్వబాల గుణా క్రాంతా సదా స్వాలయ కారిణీ ।
తోషయామాస పితరౌ నిత్యం నిత్యం ముహుర్ముహుః ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం
సతీఖండే సతీ జన్మ బాటలీలా వర్ణనం నామ చతుర్దశోఽధ్యాయః ॥

ఆమె బాల్యావస్థకు తగిన పాటలను పాడుతూ స్థాణువు, హరుడు, రుద్రుడు, స్మరశాసనుడు (మన్మథుని నియంత్రించిన వాడు) ఇత్యాది శివ నామములను స్మరించెడిది (56). ఆమె బాల్యము నుండియూ ప్రతి దినము భక్తురాలి వలె ప్రవర్తించుటను గాంచిన ఆ తల్లిదండ్రులకు సాటి లేని కరుణ కలిగి వృద్ధి పొందజొచ్చెను (57). బాల్య గుణములన్నింటితో కూడియున్న ఆ సతి ప్రతిదినము ధ్యానమునందు నిమగ్నురాలగుచూ, అనేక పర్యాయములు తల్లిదండ్రులకు ఆనందమును కలిగించెను (58).

15 - నందావ్రతము - శివస్తుతి

బ్రహ్మోవాచ ।

అథైకదా పితుః పార్శ్వే తిష్ఠంతీం తాం సతీం మహామ్ ।
త్వయా సహ మునేఽ ద్రాక్షం సారభూతాం త్రిలోకకే ॥
పాత్రా నమస్కృతం వీక్ష్య సత్కృతం త్వాం చ మాం సతీ ।
ప్రణనామ ముదా భక్త్యా లోకలీలాను సారిణీ ॥
ప్రణామాంతే సతీం వీక్ష్య దక్షదత్త శుభాస ।
స్థితోఽహం నారద త్వం చ వినతా మహమాగదమ్ ॥
త్వామేవ యః కామయతే యం తు కామయసే సతి ।
తమాప్నుహి పతిం దేవం సర్వజ్ఞం జగదీశ్వరమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మునీ! తరువాత ఒకనాడు నేను నీతో గూడి తండ్రి ప్రక్కన నిలబడియున్న ఆ సతీ దేవిని చూచితిని. ముల్లోకముల సారభూతమైన ప్రకృతి ఆమెయే (1). తండ్రి నీకు, నాకు నమస్కరించి సత్కరించుటను చూచిన సతీదేవి ఆనందముతో లోక లీలను అనుసరించునదై భక్తితో మనలకు నమస్కరించెను (2). ఓ నారదా! మనమిద్దరము దక్షునిచే ఈయబడిన శుభాసనము నందు కూర్చుండి యుంటిమి. అప్పుడు నమస్కారము చేసి వినయముగా నిలబడియున్న సతిని చూచి నేను ఇట్లంటిని (3). నిన్ను ఎవడు ఏకాంత నిష్ఠతో ప్రేమించుచున్నాడో, ఓ సతీ! ఎవనిని నీవు ప్రేమించుచున్నావో అట్టి సర్వజ్ఞుడు, జగత్ప్రభువు అగు దేవ దేవుని భర్తగా పొందుము (4).

యో నాన్యాం జగృహే నాపి గృహ్ణాతి న గ్రహీష్యతి ।
జాయాం సతే పతిర్భూయా దనన్య సదృశ శ్శుభే ॥
ఇత్యుక్త్వా సుచిరం తాం వై స్థిత్వా దక్షాలయే పునః ।
విసృష్టా తేన సంయాతౌ స్వస్థానం తౌ చ నారద ॥
దక్షోఽభవచ్చ సుప్రీత స్తదా కర్త్య గతజ్వరః ।
ఆదదే తనయాం స్వాం తాం మత్వా హి పరమేశ్వరీమ్ ॥
ఇత్థం విహారై రుచిరైః కౌమారై ర్భక్తవత్సలా ।
జహావవస్థాం కౌమారీం స్వేచ్ఛా ధృతన రాకృతిః ॥

ఏ ఈశ్వరుడు ఇతర స్త్రీని స్వీకరించలేదో, స్వీకరించుట లేదో, భవిష్యత్తులో స్వీకరించడో ఆతడు నీకు భర్తయగుగాక! ఓ శుభకరీ! నీ భర్తకు సాటీ మరియొకరు లేరు (5). నారదా! మనము ఇట్లు పలికి చాల సేపు దక్షుని ఇంట్లో నుండి ఆమెను చూచితిమి. తరువాత దక్షుడు సాగనంపగా స్వస్థానమును పొందితిమి (6). ఆ మాటను విని దక్షుడు మిక్కిలి సంతసించెను. ఆతని చింత తొలగెను. ఆతడు తన కుమార్తెను దగ్గరకు తీసుకొనెను. ఆమె పరమేశ్వరియని ఆతడు ఎరుంగును (7). భక్తవత్సల, స్వేచ్ఛనే ధరింపబడిన మానవాకృతి గలది

యగు సతీదేవి ఈ తీరున బాల్యమును అందమగు ఆట పాటలతో గడిపి, కాల క్రమములో బాల్యావస్థను దాటి ఎదిగెను (8).

బాల్యం వ్యతీత్య సా ప్రాప కించిద్యౌవనతాం సతీ ।
అతీవ తనునాంగేన సర్వాంగేషు మనోహరా ॥
దక్షస్తాం వీక్ష్య లోకేశః ప్రోద్భిన్నాంతర్వయష్కి, తామ్ ।
చింతయామాస భర్గాయ కథం దాస్య ఇమాం సుతామ్ ॥
అథ సాపి స్వయం భర్గం ప్రాప్తుమైచ్ఛత్త దాన్వహమ్ ।
పితుర్మనో గతిం జ్ఞాత్వా మాతుర్ని కటమాగనుత్ ॥
పప్రచ్ఛాజ్ఞాం తపో హేతో శ్శంకరస్య వినీత ధీః ।
మాతుశ్శివాథ వీరిణ్యాస్సా సతీ పరమేశ్వరీ ॥

ఆ సతీదేవి బాల్యమును దాటి యావనములో అడుగిడెను. ఆమె సర్వాయవ సుందరియై యుండెను, ఆమె సన్నని దేహముతో శోభిల్లెను (9). దక్ష ప్రజాపతి యౌవనములో అడుగిడిన ఆమెను చూచి, ఈమెను శివునకు ఇచ్చి వివాహమును చేయుట ఎట్లా యని ఆలోచించెను (10). ఆమె కూడా అదే కాలములో శివుని భర్తగా పొందవలెననీ గోరెను. ఆమె తండ్రి మనస్సును ఎరంగి తల్లి వద్దకు వచ్చెను (11). పరమేశ్వరియగు ఆ సతీ దేవి వినయముతో కూడిన మనస్సు గలదై, శివుని ఉద్దేశించి తపస్సును చేయుటకే తల్లియగు వీరిణిని అనుమతిని గోరెను (12).

తతస్సతి మహేశానం పతిం ప్రాప్తుం దృఢ వ్రతా ।
సా తమారాధ యామాస గృహే మాతురనుజ్ఞయా ॥
ఆశ్వినే మాసి నందాయాం తిథావానర్చ భక్తితః ।
గుడౌ దనైస్సులవణైర్హ్వరం నత్వా నినాయ తమ్ ॥
కార్తికస్య చతుర్ధశ్యామ పూపైః పాయసైరపి ।
సమాకీర్ణైస్సమారాధ్య సస్మార పరమేశ్వరమ్ ॥
మార్గశీర్షేఽషసితాష్టమ్యాం సలిలైస్స యవౌ దనైః ।
పూజయిత్వా హరం క్షీరైర్నినాయ దివసాన్ సతీ ॥

దృఢమగు వ్రతము గల సతీదేవీ మహేశ్వరుని భర్తగా పొందుట కొరకై తల్లి(్లి అనుజ్ఞను పొంది ఇంటి యందు ఆయనను ఆరాధించెను (13). ఆమె ఆశ్వయుజ మాసములో పాడ్యమి, షష్టి, ఏకాదశి తిథుల యందు పులిహోరను, మధురాన్నమును నైవేద్యమిడి శివుని భక్తితో పూజించుచూ గడిపెను (14). కార్తీక చతుర్దశినాడు చక్కగా తయారుచేసిన అప్పములను, పాయసములను నైవేద్యమిడి పరమేశ్వరుని అరాధించి ధ్యానించెను (15). మార్గశీర్ష కృష్ణాష్టమి నాడు నీటితో అభిషేకించి యవధాన్యపు అన్నమును నైవేద్యమిడి సతీ దేవి శివుని మరల పాలతో అభిషేకించెను, ఆమె దినములనీ తీరున గడిపెను (16).

పౌషే తు శుక్ల సప్తమ్యాం కృత్వా జాగరణం నిశి ।
అపూజయచ్ఛివం ప్రాతః కృశరాన్నేన సా సతీ ॥
మాఘే తు పూర్ణమాస్యాం సా కృత్వా జాగరణం నిశి।
ఆర్ద్రవస్త్రా నదీతీరేఽ కరోచ్ఛంకర పూజనమ్ ॥
తపస్యసిత భూతాయాం కృత్వా జాగరణం నిశి ।
విశేషతస్స మానర్చ శైలూషై స్సర్వయామసు ॥
చైత్రే శుక్ల చతుర్దశ్యాం పలాశైర్దమనై శ్శివమ్ ।
అపూజయద్దివా రాత్రౌ సంస్మరన్ సా నినాయ తమ్ ॥

పుష్య శుక్ల సప్తమి నాడు రాత్రియందు జాగరణము చేసి, ఆ సతి ఉదయము కూరగాయలతో కలిపి వండిన అన్నమును శివునకు నైవేద్యమిడి పూజించెను (17). ఆమె మాఘ పూర్ణిమ నాడు రాత్రి యందు జాగరణము చేసి తడి బట్టలతో నదీ తీరము నందు శంకరుని పూజించెను (18). ఫాల్గుణ కృష్ణ చతుర్దశి నాడు రాత్రి జాగరణము చేసి నాల్గు యామముల యందు మారేడు దళములతో విశేష పూజలను చేసెను (19). చైత్ర శుక్ల చతుర్దశి నాడు ఆమె రాత్రింబగళ్లు శివుని మోదుగు పుష్పములతో మరియు దమనము అనే సుగంధి పత్రములతో పూజించెను, మరియు ఆ మాసమును శివధ్యానముతో గడిపెను (20).

రాధశుక్ల తృతీయాయాం తిలాహారయ వౌదనైః ।
పూజయిత్వా సతీ రుద్రం నవ్యైర్మా సం నినాయ తమ్ ॥
జ్యేష్ఠస్య పూర్ణిమాయంవై రాత్రా సంపూజ్య శంకరమ్ ।
వసనైర్బృహతీ పుష్పైర్నిరాహారా నినాయ తమ్ ॥
ఆషాఢస్య చతుర్దశ్యాం శుక్లాయాం కృష్ణ వాససా ।
బృహతీ కుసుమైః పూజా రుద్ర స్యాకారి వై తయా ॥
శ్రావణస్య సితాష్టమ్యాం చతుర్దశ్యాం చ సా శివమ్ ।
యజ్ఞోపవీతై ర్వాసో భిః పవిత్రైరప్య పూజయత్ ॥
భాద్రే కృష్ణ త్రయోదశ్యాం పుష్పైర్నానావిధైః ఫలైః ।
సంపూజ్య చ చతుర్దశ్యాం చకార జల భోజనమ్ ॥

వైశాఖ శుక్ల తదియ నాడు సతీ దేవి నువ్వుల ఆహారమును, జొన్నల అన్నమును౹ను నైవేద్యమిడి రుద్రుని పూజించెను. ఆమె ఆ నెలను అదే తీరున ఆరాధించుచూ గడిపెను (21), జ్యేష్ఠ పూర్ణిమనాడు రాత్రి యందు ఆమె శంకరుని నూతన వస్త్రములతో, మరియు బృహతీ పుష్పములతో పూజించి ఉపవాసము చేసెను. ఆమె ఆ మాసమును ఇట్టి ఆరాధనతో గడిపెను (22), ఆమె ఆషాడ శుక్ల చతుర్దశి నాడు నల్లని వస్త్రమును ధరించి బృహతీ పుష్పములతో రుద్రుని పూజించెను (23). శ్రావణ శుద్ధ అష్టమినాడు, మరియు చతుర్దశి నాడు ఆమె శివునీ యజ్ఞో పవీతములను పవిత్రమగు వస్త్రములను సమర్పించి పూజించెను (24). ఆమె భాద్రపద కృష్ణ త్రయోదశినాడు, మరియు చతుర్దశినాడు నానావిధముల పుష్పములతో, ఫలములతో శివుని పూజించి, నీటిని మాత్రమే త్రాగి ఉపవసించెను (25).

నానావిధైః ఫలైః పుష్పై సస్యై స్తత్కాల సంభవైః ।
చక్రే సునియతా హారా జపన్మాసే శివార్చనమ్ ॥
సర్వమాసే సర్వదినే శివార్చనరతా సతీ ।
దృఢవ్రతాఽ భవద్దేవీ స్వేచ్ఛాధృతన రాకృతిః ॥
ఇత్థం నందా వ్రతం కృత్స్నం సమాప్య సుసమాహితా ।
దధ్యౌ శివం సతీ ప్రేమ్ణా నిశ్చలా భూదనన్య ధీః ॥
ఏతస్మిన్నంతరే దేవా మునయ శ్చాఖిలా మునే ।
విష్ణుం మాం చ పురస్కృత్య యయుర్ద్రష్టుం సతీతపః ॥

ఆమె అన్ని మాసముల యందు గొప్ప ఆహారనియమము గలదై ఆయా ఋతువులలో◌ో లభించు సస్యములతో నైవేద్యమును తయారుచేసెను. ఆయా ఋతువులలో లభించు పుష్పములతో పూజించి ఫలములను కూడా నైవేద్యమిడి శివుని అర్చించి మంత్రమును జపించేను (26). తన ఇచ్ఛదే మానవా కృతిని ధరించిన ఆ సతీదేవి మాసములన్నిటిలో ప్రతి దినము దృఢ దీక్షతో శివార్చనయందు లగ్నమయ్యెను (27). ఆ సతీ దేవి మిక్కిలి శ్రద్ధతో నందా వ్రతమును ఈ తీరున ముగించి, ఇతర విషయములపై ప్రసరించకుండగా నిశ్చలముగనున్న మనస్సుతో శివుని ప్రేమ పూర్వకముగా ధ్యానించెను (28). ఓ మహర్షీ! ఇంతలో దేవతలు, మహర్షులు అందరు విష్ణువును, నన్ను ముందడుకొని, సతీదేవి యొక్క తపస్సును తిలకించుటకు బయలుదేరిరి (29).

దృష్ట్వాగత్య సతీ దేవైర్మూర్తా సిద్ధిరి వాపరా ।
శివధ్యాన మహామగ్నా సిద్ధావస్థాం గతా తదా ॥
చక్రుస్సర్వే సురాస్తస్యై ముదా సాంజలయో నతిమ్ ।
మునయశ్చ నతస్కంధా విష్ణ్వాద్యాః ప్రీతమానసాః ॥
అథ సర్వే సుప్రసన్నా విష్ణ్వాద్యాశ్చ సురర్షయః ।
ప్రశశంసు స్తపస్తస్యా సత్యాస్తస్యాశ్చ విస్మయాః ॥
తతః ప్రణమ్య తాం దేవీం పునస్తే మునయస్సురాః ।
జగ్ముర్గిరి వరం సద్యః కైలాసం శివవల్లభమ్ ॥

దేవతలు అచటకు వచ్చి, మూర్తీభవించిన తపస్సిద్ధి వలెనున్నది, శివుని ధ్యా◌్యానము నందు పూర్ణముగా నిమగ్నమైనది, సిద్ధుల అవస్థను పొందియున్నది అగు సతీదేవిని దర్శించిరి (30). దేవతలందరు, మునులు మరియు విష్ణువు మొదలగు వారు ప్రీతితో గూడిన మనస్సు గల వారై ఆనందముతో శిరసు వంచి దోసిలి యొగ్గి సతీ దేవికి నమస్కరించిరి (31). అపుడు విష్ణువు మొదలగు దేవతలు, ఋషులు మిక్కిలి ఆశ్చర్యమును పొందిరి. వారు సతీదేవి యొక్క తపస్సును చూసి మిక్కిలి ప్రసన్నులై ఆమెను కొనియాడిరి (32). ఆ దేవతలు, ఋషులు ఆ సతీదేవికి మరల ప్రణమిల్లి, వెంటనే శివునికి ప్రియమగు కైలాస పర్వత రాజమునకు వెళ్లిరి (33).

సావిత్రీ సహితశ్చాహం సహ లక్ష్మ్యా ముధాన్వితః ।

వాసుదేవోఽపి భగవాన్ జగామాథ హరాంతికమ్ ॥

గత్వా తత్ర ప్రభుం దృష్ట్వా సుప్రణమ్య సుసంభ్రమాః ।

తుష్టువు ర్వివిధై స్స్తోత్రైః కరౌ బద్ధ్వా వినమ్రకాః ॥

సరస్వతీ సనాథుడనగు నేను, లక్ష్మీదేవితో కూడియున్న వాసుదేవ భగవానుడు కూడా ఆనందించుచూ శివుని సన్నిధికి వెళ్లితిమి (34). అచటకు వెళ్లి శివ ప్రభువును చూచి తొట్రుపాటుతో ప్రణమిల్లి చేతులు జోడించి వివిధ స్తోత్రములతో సవినయముగా స్తుతించితిమి (35).

దేవా ఊచుః ।

నమో భగవతే తుభ్యం యత ఏతచ్చరాచరమ్ ।

పురుషాయ మహేశాయ పరేశాయ మహాత్మనే ॥

ఆది బీజాయ సర్వేషాం చిద్రూపాయ పరాయ చ ।

బ్రహ్మణే నిర్వికారాయ ప్రకృతేః పురుషస్య చ ॥

య ఇదం ప్రతి పంచ్యేదం యేనేదం విచాకాస్తి హి।

యస్మాదిదం యతశ్చేదం యస్యేదం త్వం చ యత్నతః ॥

యోఽ స్మాత్పరస్మాచ్చ పరో నిర్వికారీ మహాప్రభుః ।

ఈక్షతే యస్యాత్మనీదం తం నతాస్స్మ స్వయంభువమ్ ॥

దేవతలిట్లు పలికిరి –

భగవంతుడు, పురుషుడు, మహేశ్వరుడు, సర్వేశ్వరుడు, పరమాత్ముడు అగు నీకు నమస్కారము. ఈ చరాచర జగత్తు నీ నుండి ఉద్భవించినది (36). సర్వప్రాణుల ఆది కారణము, చిదనము, ప్రకృతి పురుష వికార రహిత పరబ్రహ్మమునగు నీకు నమస్కారము (37). ఎవడు ఈ జగద్రూపమున నున్నాడో, ఎవనిచే ఈ జగత్తు ప్రకాశించుచున్నదో, ఎవని నుండి ఉద్భవించినదో, ఎవనికి సంబంధించి ఉన్నదో, ఎవని యందు లీనమగునో అట్టి పరమాత్మవు నీవే, నీకు యత్న పూర్వకముగా నమస్కరించుచున్నాము (38). ఇహ పరలోకములకు అతీతుడు, నిర్వికారుడు, మహా ప్రభువు, స్వయంభువు, అగు నీకు నమస్కారము. నీవు నీ ఆత్మయందు ఈ జగత్తును దర్శించుచున్నావు (39).

అవిధదృక్ పరస్సాక్షీ సర్వాత్మాఽనేక రూపధృక్ ।

ఆత్మ భూతః పరబ్రహ్మ తపంతం శరణం గతాః ॥

న యస్య దేవా ఋషయస్సిద్ధాశ్చ న విదుః పదమ్ ।

కః పునర్జంతురపరో జ్ఞాతు మర్హతి వేదితుమ్ ॥

దిదృక్ష వోయస్య పదం ముక్తసంగా స్సుసాధవః ।

చరితం సుగతిర్నస్త్వం సలోక వ్రతమ వ్రణమ్ ॥

త్వజ్ఞాన్నాదివికారా నో విద్యంతే కేఽపి దుఃఖదాః ।

తథాపి మాయయా త్వం హి గృహ్ణాసి కృపయా చ తాన్ ॥



తస్మై నమః పరేశాయ తుభ్య మాశ్చర్య కర్మణే ।

నమో గిరాం విదూరాయ బ్రహ్మణే పరమాత్మనే ॥

అమోఘమగు దృష్టి గలవాడు, పరమాత్మ సాక్షి, సర్వాత్మ, అనేక రూపములను ధరించువాడు, అన్నిటికీ ఆత్మయైనవాడు, పరబ్రహ్మ తపస్సును చేయుచున్నవాడు అగు నిన్ను శరణు వేడెదము (40). నీ పదమును దేవతలు, ఋషులు, మరియు సిద్ధులు కూడా ఎరుంగరు. ఇతర ప్రాణులలో ఎవ్వరు నిన్ను ఎరుంగ గలరు? (41). నీ పదమును చుడగోరిన మానవులు సంగమును వీడి సాధువులగుచున్నారు. నీ చరితము మాకు మోక్షమునిచ్చును. లోకములను నీ నుండియే సృష్టించినను, నీవు వ్రణము (ఛిద్రము) లేని వాడవు (42). నీకు దుఃఖమునిచ్చే జన్మాది వికారము లేమీయు లేవు కాని, నీవు మాయాచే దయతో వాటిని స్వీకరించుచున్నావు (43), పరమేశ్వరుడు, ఆశ్చర్యకరమగు కర్మలను చేయువాడు, మాటలకు అందనీ వాడు, పరబ్రహ్మ, పరమాత్మ అగు నీకు నమస్కారము (44).

అరూపాయోరు రూపాయ పరాయానంత శక్తయే ।

త్రిలో కపతయే సర్వసాక్షిణే సర్వగాయ చ ॥

నమ ఆత్మ ప్రదీపాయ నిర్వాణ సుఖ సంపదే ।

జ్ఞానాత్మనే నమసస్తేఽస్తు వ్యాపకాయేశ్వరాయ చ ॥

నైష్కర్మ్యేణ సులభ్యాయ కైవల్య పతయే నమః ।

పురుషాయ పరేశాయ నమస్తే సర్వదాయ చ ॥

క్షేత్ర జ్ఞా యాత్మ రూపాయ సర్వ ప్రత్యయ హేతవే ।

సర్వాధ్యక్షాయ మహతే మూల ప్రకృతయే నమః ॥

రూపము లేనివాడు, పెద్ద రూపము గలవాడు, అనంతశక్తి గల వాడు, ముల్లోకములకు ప్రభువు, సర్వసాక్షి, సర్వమును పొందియున్నవాడు (45), ఆత్మరూపుడుగా నుండి సర్వమును ప్రకాశింప జేయువాడు, మోక్షస్వరూపుడు, ఆనందఘనుడు, జ్ఞాన ఘనుడు, సర్వవ్యాపకుడు, సర్వమునకు ప్రభువు (46), సర్వకర్మ సన్యాస యోగముచే తేలికగా లభించు వాడు, మోక్షమునిచ్చు ప్రభువు, పురుష స్వరూపుడు, సర్వేశ్వరుడు, సర్వమునిచ్చువాడు (47), దేహమునందుండే సాక్షి, ఆత్మ రూపుడు, మనోవృత్తులన్నింటికీ కారణమైనవాడు, సర్వమునకు అధ్యక్షుడు, సమష్టి బుద్ధి స్వరూపుడు, మూల ప్రకృతి స్వరూపుడు అగు పరమాత్మకు నమస్కారము (48).

త్రినేత్రాయేషు వక్త్రాయ సదాభాసాయ తే నమః ।

సర్వేంద్రియ గుణ ద్రష్టే నిష్కారణ నమోఽస్తు తే ॥

త్రిలోక కారణాయాథావ వర్గాయ నమో నమః ।

అపవర్గ ప్రదాయాశు శరణా గత తారిణే ॥

సర్వామ్నాయా గమానాం చోదధయే పరమేష్ఠినే ।

పరాయణాయ భక్తానాం గుణనాం చ నమోఽస్తుతే ॥

నమో గుణారణిచ్ఛన్న చిదూష్మాయ మహేశ్వర ।

మూఢ దుష్ప్రాప రూపాయ జ్ఞాని హృద్వాసినే సదా ॥

మూడు నేత్రములు గలవాడు, శిరస్సు వెనుక బాణములను ధరించినవాడు, సరద్ఘనుడు, చిద్ఘనుడు, ఇంద్రియ గుణములన్నింటికి సాక్షి, కారణము లేనివాడు (49), ముల్లోకములకు కారణమైన వాడు, మోక్షస్వరూపుడు, శీఘ్రముగ మోక్షము నిచ్చువాడు, శరణు పొందిన వారిని రక్షించువాడు (50), సర్వవేద శాస్త్రములకు పెన్నిధి, పరమేష్ఠి స్వరూపుడు, భక్తులకు పొందదగిన సర్వశ్రేష్ఠమగు స్థానము అయినవాడు, సర్వసద్గుణ నిధి (51), సత్త్వరజస్తమో గుణములు అనే అరణిచే దాచియుంచబడిన చిదనుడు, మహేశ్వరుడు, మూఢులచే పొంద శక్యము కొని రూపము గలవాడు, జ్ఞానుల హృదయములో నిత్యనివాసి అగు శివునకు నమస్కారము (52).

పశుపాశ విమోక్షాయ భక్తసన్ముక్తి దాయ చ ।

స్వప్రకాశాయ నిత్యాయవ్యయా యాజ స్రసంవిదే ॥

ప్రత్యగ్ద్రష్ట్రేఽ వికారాయ పరమైశ్వర్య ధారిణే ।

యం భజంతి చతుర్వర్గం కామయంతీష్ట సద్గతిమ్ ॥

సోఽ భూదకరుణస్త్వం నః ప్రసన్నో భవ తే నమః ।

ఏకాంతినః కంచనార్థం భక్తా వాంఛంతి యస్య న ॥

కేవలం చరితం తే తే గాయంతి పరమంగలమ్ ।

అక్షరం పరమం బ్రహ్మ తమవ్యక్తా కృతిం విభుమ్ ॥

అధ్యాత్మ యోగ గమ్యం త్వాం పరిపూర్ణం స్తుమో వయమ్ ।

అతీంద్రియ మనాధారం సర్వాధారమ హేతుకమ్ ॥

అనంత మాద్యం సూక్ష్మం త్వాం ప్రణమామోఽ ఖిలేశ్వరమ్ ।

జీవుల బంధమును పోగొట్టువాడు, భక్తులకు సద్రూపమగు ముక్తిని ఇచ్చువాడు, స్వప్రకాశ స్వరూపుడు, నిత్యుడు, నాశములేనివాడు, జ్ఞానఘనుడు (53), ప్రత్యగాత్మ రూపుడుగా నుండి సర్వమును చూచువాడు, కాని వికారములు లేనివాడు, పరమైశ్వర్యమును ధరించియున్నవాడు అగు పరమాత్మకు నమస్కారము. నిన్ను సేవించు వారికి ధర్మార్థ కామమోక్షములు మరియు అభిలషితమగు సద్గతి లభించును (54). అట్టి నీవు మా యందు దయను వీడితివి. మాపై ప్రసన్నుడవు కమ్ము, నీకు నమస్కారము. నీ ఏకాంత భక్తులు ఏ వస్తువునైననూ కోరరు (55). వారు పరమ మంగళకరమగు నీ చరిత్రను మాత్రమే గానము చేసెదరు. అక్షర పరబ్రహ్మ, అవ్యక్త స్వరూపుడు, సర్వవ్యాపి (56), అధ్యాత్మ యోగముచే పొందబడువాడు, పరిపూర్ణుడు, ఇంద్రియములకు గోచరము కానివాడు, ఆధారము లేని వాడు, సర్వమునకు ఆధారమైన వాడు, కారణము లేనివాడు అగు నిన్ను మేము స్తుతించుచున్నాము (57). అనంతుడు, ఆద్యుడు, ఇంద్రియా గోచరుడు, సర్వేశ్వరుడు అగు నీకు ప్రణమిల్లు చున్నాము.

హర్యాదయోఽఖిలా దేవాస్తథా లోకాశ్చరాచరాః ॥

నామరూప విభేదేన ఫల్గ్వా చ కలయా కృతాః ।

యథార్చిషోఽగ్నేః స్సవితుర్యాంతి నిర్యాంతి చాసకృత్ ॥

గభస్తయ స్తథాయం వై ప్రవాహో గౌణ ఉచ్యతే ।

న త్వం దేవోఽసురో మర్త్యో న తిర్యఙ్ న ద్విజః ప్రభో ॥

న స్త్రీ న షండో న పుమాన్ సదసన్న చ కించన ।

నిషేధ శేషస్సర్వం త్వం విశ్వకృద్విశ్వ పాలకః ॥

విశ్వలయ కృద్విశ్వాత్మా ప్రణతాస్స్మస్త మీశ్వరమ్ ।

విష్ణువు మొదలగు సమస్త దేవతలను, లోకములను, చరాచర జగత్తును నీవు నామ రూప భేదము కలుగునట్లుగా అల్ప ప్రయత్నముచే నిర్మించితివి (58). అగ్ని నుండి విస్ఫు లింగములు వలె, సూర్యుని నుండి కిరణములు వలె ఈ త్రిగుణ ప్రవాహ రూపమైన జగత్తు నీ నుండి ఉద్భవించి మరల నీలో లీనమగుచున్నది (59). హే ప్రభో! నీవు దేవతవు కాదు, రాక్షసుడవు కాదు, మానవుడవు కాదు, పశువు కాదు, పక్షివి కాదు (60). నీవు స్త్రీ కాదు, నపుంసకుడవు కాదు, పురుషుడవు కాదు, సత్ కాదు, అసత్ కాదు, ద్రవ్యము కాదు. సర్వమును నిషేధించగా మిగిలే అద్వయ తత్త్వమే నీవు. విశ్వమును నిర్మించి, పాలించి (61), లయమును చేయు విశ్వ స్వరూపుడవు నీవే. సర్వేశ్వరుడవగు నీకు ప్రణమిల్లుచున్నాము.

యోగరంధిత కర్మాణో యం ప్రపశ్యంతి యోగినః ॥

యోగ సంభావితే చిత్తే యోగేశం త్వాం నతా వయమ్ ।

నమోఽస్తు తేఽసహ్యవేగ శక్తి త్రయ త్రయీమయ ॥

నమః ప్రపన్న పాలాయ నమస్తే భూరి శక్తయే ।

కదింద్రియాణాం దుర్గేశా నవాప్య పరవర్త్మనే ॥

భక్తోద్ధార రతాయాథ నమస్తే గూఢవర్చసే ।

యచ్ఛక్త్యాహం ధియాత్మానం హతం వేద న మూఢధీః ॥

తం దురత్యయ మాహాత్మ్యం త్వాం నతాః స్మో మహాప్రభుమ్ ।

యోగులు, యోగముచే శుద్ధమైన కర్మలు గలవారై, యోగముచే నిర్మలమైన చిత్తము నందు యోగేశ్వరుడవగు నిన్ను దర్శించెదరు. అట్టి నిన్ను మేము నమస్కరించుచున్నాము (62). నీ వేగము సహింపరానిది. ఇచ్ఛా శక్తి క్రియా శక్తి జ్ఞాన శక్తులు, ఋగ్యజుస్సామ వేదములు నీ స్వరూపమే (63), శరణు జొచ్చిన వారిని రక్షించువాడు, అనంత శక్తి మంతుడు అగు నీకు నమస్కారము. ఉమాపతీ! ఇంద్రియ నిగ్రహము లేని వారికీ పొంద శక్యము కాని జ్ఞానమార్గము నీది (64). భక్తులనుద్ధరించుట యందు ప్రీతి గల నీకు నమస్కారము. నీ ప్రకాశము నిగూఢముగ నుండును, నీ మాయా శక్తిచే నేను మోహమును పొంది, మూర్ఖుడనై నీ మహిమను, నా అసమర్థతను తెలుసుకొన లేకపోతిని (65). నీ మహిమ అపారము. మహా ప్రభువగు నిన్ను మేము నమస్కరించుచున్నాము.

ఇతి స్తుత్వా మహాదేవం సర్వే విష్ణ్వా దికాస్సురాః ॥

తూష్ణీమాసన్ ప్రభో రగ్రే సద్భక్తి నత కంధరాః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే నందా వ్రత విధాన శివస్తుతి వర్ణనం నామ పంచదశోఽధ్యాయః ॥

విష్ణ్వాది దేవతలందరు మహా దేవుని ఈ విధముగా స్తుతించి (66), ఆ ప్రభువు యెదుట మంచి భక్తితో సాష్టాంగ ప్రణామమును చేసి, మిన్నకుండిరి (67).

శ్రీ శివ మహా పురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండములో నందా వ్రత విధాము, శివస్తుతి అనే పదునైదవ అధ్యాయము ముగిసినది (15).

16 – విష్ణువు, బ్రహ్మ శివుని స్తుతించుట

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుతిం చ హర్యాది కృతమా కర్ణ్య శంకరః ।
బభూవాతి ప్రసన్నో హి విజహాస చ సూతికృత్ ॥
బ్రహ్మ విష్ణూ తు దృష్ట్వా తౌ సస్త్రీ కౌ సంగతౌ హరః ।
యథోచితం సమా భాష్య పప్రచ్ఛా గమనం తయోః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు మొదలగు దేవతలు చేసిన ఈ స్తోత్రమును వీని సర్వకారణ కారణుడగు శంకరుడు మిక్కిలి ప్రసన్నుడై మంద హాసమును చేసెను (1). బ్రహ్మ విష్ణువులను భార్యలతో సహా చూచి శివుడు వారిని యథా యోగ్యముగా పలకరించి వారి రాకకు కారణమును అడిగెను (2).

రుద్ర ఉవాచ ।

హే హరే హే విధే దేవా మునయశ్చాద్య నిర్భయాః ।
నిజాగమన హేతుం హి కథయస్వ సుతత్త్వతః ॥
కి మర్థ మాగతా యూయం కిం కార్యం చేహ విద్యతే ।
తత్సర్వం శ్రోతుమిచ్ఛామి భవత్ స్తుత్యా ప్రసన్న ధీః ॥

రుద్రుడిట్లు పలికెను -

హే విష్ణో! బ్రహ్మన్! దేవతలారా! మునులారా! మీరిప్పుడు భయమును వీడి మీ రాకకు గల కారణమును సుస్పష్టముగా చెప్పుడు (3). మీరు దేని కొరకు విచ్చేసితిరి? ఇచట మీకు గల పని యేమి? ఈ విషయమునంతనూ నేను విన గోరుచున్నాను. మీ స్తోత్రముచే నా మనస్సు ప్రసన్నమైనది (4).

బ్రహ్మోవాచ ।

ఇతి పృష్టే హరే ణాహం సర్వలోక పితామహః ।
మునేఽ వోచం మహాదేవం విష్ణునా పరిచోదితః ॥
దేవదేవ మహాదేవ కరుణాసాగర ప్రభో ।
యదర్థ మాగతావావాం తచ్ఛృణు త్వం సురర్షిభిః ॥
విశేషత స్తవై వార్థ మాగతా వృషభ ధ్వజ ।
సహార్ధి నస్సదా యోగ్యమన్యథా న జగద్భవేత్ ॥
కేచిద్ధ్వ విష్యంత్య సురా మమ వధ్యా మహేశ్వర ।
హరే ర్వ ధ్యాస్తథా కేచిద్భవతశ్చాపి కేచన ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మహర్షీ! శివుడు ఇట్లు ప్రశ్నించగా విష్ణువు నన్ను ప్రేరేపించెను. సర్వలోక పితామహుడనగు నేను మహాదేవునితో నిట్లంటిని (5). దేవదేవా! మహాదేవా! కరుణా సముద్రా! ప్రభో! మేము దేవతలతో, ఋషులతో కలిసి ఇచటకు వచ్చుటకు గల కారణము వినుము (6). హే వృషభ ధ్వజా! మేమిద్దరము ప్రత్యేకించి నీ కొరకు మాత్రమే వచ్చితిమి. మనము ముగ్గురము కలిసి ఉండుట శ్రేష్ఠము. అట్లు గానిచో, ఈ జగత్తు మనజాలదు (7). హే మహేశ్వరా! కొందరు రాక్షసులు నాచే, మరికొందరు విష్ణువుచే, ఇంకొందరు నీచే సంహారింపబడెదరు (8).

కే చిత్త్వ ద్వీర్య జాతస్య తనయస్య మహాప్రభో ।
మాయావధ్యాః ప్రభో కేచిద్ధ్వ విష్యంత్య సురాస్సదా ॥
తవైవ కృపయా శంభో సురాణాం సుఖముత్తమమ్ ।
నాశయిత్వాఽ సురాన్ ఘోరాన్ జగత్స్వాస్థ్యం సదాభయమ్ ॥
యోగయుక్తే త్వయి సదా రాగద్వేష వివర్జితే ।
దయా పాత్రైక నిరతే నవధ్యా హ్యథవా తవ ॥
ఆరాధితేషు తేష్వీశ కథం సృష్టిస్తథా స్థితిః ।
అతశ్చ భవితా యుక్తం నిత్యం నిత్యం వృషధ్వజ ॥

ఓ మహాప్రభో! కొందరు నీనుండి జన్మించిన కుమారునిచే వధింపబడెదరు. హే ప్రభో ◌ో! మరికొందరు రాక్షసులను శక్తి వధించగలదు (9). హే శంభో! నీ కృప చేతనే భయంకరులగు రాక్షసులందరు నశించగా, దేవతలకు ఉత్తమము సుఖము, నిత్యము అభయము, జగత్తునకు స్వస్థత లభించినది (10). నీవు నిత్యము యోగపరాయణుడవై, రాగ ద్వేషములను విడనాడి, దయా సముద్రుడవు అయినచో వారిని నీవు సంహరించవు (11). హే ఈశ! వారినీ ఈ విధముగా అనుగ్రహించినచో, సృష్టి స్థితులు ఎట్లు కొనసాగును? కావున, హే వృషధ్వజా! నీవు నిత్యము జగత్కార్యమునకు సహకరించుటయే యుక్తముగ నుండును (12).

సృష్టి స్థిత్యంత కర్మాణి న కార్యాణి యదా తదా ।
శరీర భేదశ్చా స్మాకం షూయాయాశ్చ స యుజ్యతే ॥
ఏకస్వరూపా హి వయం భిన్నా కార్యస్య భేదతః ।
కార్య భేదో న సిద్ధశ్చే ద్రూపభేదోఽ ప్రయోజనః ॥
ఏక ఏవ త్రిధా భిన్నః పరమాత్మా మహేశ్వరః ।
మాయాస్యా కారణాదేవ స్వతంత్రో లీలయా ప్రభు ॥
వామాంగజో హరిస్తస్య దక్షిణాంగ భవో హ్యహమ్ ।
శివస్య హృదయ జ్ఞాతస్త్వం హి పూర్ణ తనుశ్శివః ॥

మనము సృష్టి స్థితి లయ కర్మలను చేయని వారు మనకు మాయా ప్రభా◌ావము లభించిన శరీర భేదము ప్రయోజన రహితమగును (13). మన స్వరూపము ఒక్కటియే అయినా, కార్య భేదముచే మనలో భేదము కలిగినది. ఈ కార్య భేదము సిద్ధించనిచో, రూపభేదము. నిష్ప్రయోజనమగుసు (14). మహేశ్వర పరమాత్ముడొక్కడే ముగ్గురిగా భేదమును పొందినాడు. స్వతంత్రుడగు ఆ ప్రభువు తన మాయాశక్తిచే ఈ లీలను నెరపినాడు (15). ఆయన ఎడమ భాగము నుండి విష్ణువు, కుడి భాగము నుండి నేను, హృదయము నుండి నీవు జన్మించినాము. పూర్ణ స్వరూపుడవగు నీవే కదా! (16).

ఇత్థం వయం త్రిధా భూతాః ప్రభా భిన్న స్వరూపిణః।
శివాశి వసు తాస్తత్త్వం హృదా విద్ధి సనాతన ॥
అహం విష్ణుశ్చ సస్త్రీకౌ సంజాతౌ కార్యహేతుతః ।
లోకకార్య కరౌ ప్రీత్యా తవ శాసనతః ప్రభో ॥
తస్మాద్విశ్వ హితార్థాయ సురాణాం సుఖ హేతవే ।
పరిగృహ్ణీష్వ భార్యార్థే రామామేకాం సుశో భనామ్ ॥
అన్యచ్ఛృణు మహేశాన పూర్వ వృత్తం స్మృతం మయా ।
యన్నౌ పురః పురా ప్రోక్తం త్వయైన శివరూపిణా ॥

మనము ఈ విధవగా త్రిమూర్తులుగా ఉన్ననూ చైతన్య స్వరూపములో మనకు భేదము◌ు లేదు. మనము పార్వతీ పరమేశ్వరుల పుత్రులము. హే సనాతనా! నీవీ సత్యమును నీ మనస్సులో నెరుంగుము (17). నేను, ప్రేమ మరియు విష్ణువు కర్తవ్యములో భాగముగా వివాహమాడితిమి హే ప్రభూ! మేము నీ ఆజ్ఞచే జగత్కార్యమును ప్రీతితో నిర్వహించుచున్నాను (18). కాన, జగత్కల్యాణము కొరకు, దేవతలకు సుఖమును కలిగించుట కొరకు ఒక విధమైన యువతిని భార్యగా గైకొనుము (19). ఓ మహేశ్వరా! ఇంతకు ముందు జరిగిన వృత్తాంత మొకటి నాకు స్మృతికి వచ్చినది. వినుము. పూర్వము శివ రూపములో నున్న నీవు మా ఇద్దరికీ ఒక విషయమును చెప్పి యుంటివి.

మద్రూపం షరము బ్రహ్మన్నీ దృశం భవదంగత ।

ప్రకటీ భవితా లోకే నామ్నా రుద్రః ప్రకీర్తితః ॥

సృష్టికర్తాఽ భవ ద్ర్బహ్మ హరిః పాలన కారకః ।

లయకారీ భవిష్యామి రుద్రరూపో గుణాకృతిః ॥

స్త్రియం వివాహ్య లోకస్య కరిష్యే కార్యముత్తమమ్ ।

ఇతి సంస్మృత స్వ ప్రోక్తం పూర్ణం కురు నిజం పణమ్ ॥

నిదేశ స్తవ చ స్వామిన్నహం సృష్టికరో హరిః ।

పాలకో లయహేతుస్త్వ మావిర్భూత స్స్వయం శివః ॥

త్వాం వినా న సమర్ధౌ హి ఆవాం చ స్వస్వకర్మణి ।

లోక కార్యరతో తస్మాదేకం గృహ్ణీష్వ కామినీమ్ ॥

ఓ బ్రహ్మ! ఇటువంటి నా శ్రేష్ఠ రూపము నీ దేహము నుండి ప్రకటమై లోపములో రుద్రనా◌ామముతో ప్రసిద్ధిని కాదు గలడు (21). బ్రహ్మ సృష్టిని చేసెను. విష్ణువు స్థితిని చేయుచున్నాడు. నేను గుణ సంబంధముచే రుద్రరూపమును స్వీకరించి లయమును చేయగలను (22). నేను ఒక స్త్రీని వివాహమాడి ఉత్తమమగు లోక కల్యాణమును చేసెను. నీవిట్లు చెప్పి యుంటివి. నీవీ సత్యమును గుర్తునకు తెచ్చుకొని, నీను ఇచ్చిన వాగ్దానమును నిలబెట్టుకొనుము (23). హే స్వామిన్! సృష్టిని చేసి నేను, స్థితిని చేసి విష్ణువు నీ ఆజ్ఞను పాలించినాము. శివుడే స్వయముగా నీ రూపముతో ఆవిర్భవించి, లయకర్త అగుచున్నాడు (24). నీతోడు లేనిదే మేమిద్దరము మా కర్తవ్యములను నెరవేర్చ జాలము. కావున, నీవు జగత్కార్యమును నిర్వర్తించుటకై ఒక సుందరిని భార్యగా స్వీకంచుము (25).

యథా పద్మాలయా విష్ణో స్సావిత్రీ చ యథా మమ ।

తథా సహచరీం శంభో కాంతాం గృహ్ణీష్వ సంప్రతి ॥

ఇతి శ్రుత్వా వచో మే హి బ్రహ్మణః పురతో హరేః ।

స మాం జగాద లోకేశః స్మేరాననముఖో హరః ॥

హే శంభో! విష్ణువునకు లక్ష్మీ వలె, నాకు సరస్వతి వలె, నీకు తోడుగా నుండే సుందరిని ఇప్పుడు భార్యగా గ్రహింపుము (26). విష్ణువు సమక్షములో బ్రహ్మనగ, నా ఈ మాటను విని, లోకేశుడగు శివుడు చిరునవ్వుతో నిండిన ముఖము గలవాడై నాతో నిట్లనేను (27).

ఈశ్వర ఉవాచ ।

హే బ్రహ్మన్ హే హరే మే హి యువాం ప్రియుతరౌ సదా ।

దృష్ట్వా త్వాం చ మమానందో భవత్యతి తరాం ఖ లు ॥

యువాం సురవిశిష్టౌ హి త్రిభవ స్వామినౌ కిల ।

కథనం వాం గరిష్ఠేతి భవకార్యర తాత్మనోః ॥

ఉచితం న సురశ్రేష్ఠౌ వివాహ కరణం మమ ।

తపోరతి విరక్తస్య సదా విదిత యోగినః ॥

యో నివృత్తి సుమార్గస్థ స్స్వాత్మారామో నిరంజనః ।

అవధూతతనుర్ జ్ఞా నీ స్వద్రష్టా కామవర్జితః ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

హే బ్రహ్మన్! ఓ హరీ! మీరిద్దరు నాకు ఎల్లవేళలా మిక్కిలి ప్రియమైన వారు గదా! నిన్ను చూచినప్పుడు నాకు గొప్ప ఆనందము కలుగును (28) మీరిద్దరు దేవతలలో ప్రముఖులు, ముల్లోకములకు ప్రభువులు. జగత్కార్యమునందు లగ్నమైనన మనస్సు గల మీరు చెప్పిన మాట చాల యోగ్యమైనది (29). దేవతా శ్రేష్ఠులారా! నాకు వివాహము ఉచితము కాదు. నేను తపోనిష్ఠుడను. విరాగిని. సర్వదా యోగ మార్గము నందుండు వాడను (30). నేను పవిత్రమైన నివృత్తి మార్గములో నిర్వికారముగా నా యందు నేను రమించుచూ ఉన్నవాడను. జ్ఞానినగు నా రూపము అవధూతను పోలియుండును. నాకు కామములు లేవు. నేను ఆత్మాలోకన పరుడను (31).

అవికారీ హ్యభోగీ చ స దాశు చి రమంగళః।

తస్య ప్రయో జనం లోకే కామిన్యా కిం వదాధునా ॥

కేవలం యోగ లగ్నస్య మమానందస్స దాస్తి వై ।

జ్ఞానహీనస్తు పురుషో మనుతే బహు కామకమ్ ॥

వివాహ కరణం లోకే విజ్ఞేయం పరబంధనమ్ ।

తస్మాత్తస్య రుచిర్నోమే సత్యం సత్యం వదామ్యహమ్ ॥

స స్వార్థం మే ప్రవృత్తిర్హి సమ్యక్ స్వార్థ విచింతనాత్ ।

తథాపి తత్కరిష్యామి భవదుక్తం జగద్ధితమ్ ॥

నేను వికారములను లేని వాడను, భోగముల అక్కర లేని వాడను. నేను సర్వదా అశుభ్ర అమంగళ వేషమును ధరించువాడను. అట్టి నాకప్పుడు ఈ లోకములో భార్యతో నేమి ప్రయోజనము గలదో చెప్పుము (32). నిత్యయోగ నిష్ఠుడనగు నాకు ఆనందము నిత్యముగనుండుడును గదా! జ్ఞాన విహీనుడైన పురుషుడైతే అనేక కోర్కెలను మనస్సులో భావించుచుండును (33). లోకములో వివాహమును చేసుకొనుట ఇతరుల బంధములో చిక్కు కొనుటయేనని తెలియవలెను. కావున నాకు వివాహమునందు రుచి లేదు. నేను ముమ్మాటికీ సత్యమును పలుకుచున్నాను (34). ఆత్మ నిష్ఠుడను సమ్యగ్దర్శన నిష్ఠుడను అగు నా ప్రవృత్తి నా కొరకై ఉండదు గదా! అయినప్పటికీ లోక కల్యానము కొరకై మీరు చెప్పినట్లు చేయగలను (35).

మత్వా వచో గరిష్ఠం వా నియోక్తి పరిపూర్తయే ।
కరిష్యామి వివాహం వై భక్త వశ్యసదా హ్యహమ్ ॥
పరం తు యాదృశీం కాంతాం గ్రహీష్యామి తథా పణమ్ ।
తచ్ఛృణుష్వ హరే బ్రహ్మన్ యుక్తమేవ వచో మమ ॥
యా మే తేజస్సమర్థా హి గ్రహీతుం స్యాద్విభాగశః ।
తాం నిదేశయ భార్యార్థే యోగినీం కామ రూపిణీమ్ ॥
యోగయుక్తే మయి తథా యోగిన్యేవ భవిష్యతి ।
కామాసక్తే మయి తథా కామిన్యేవ భవిష్యతి ॥

సర్వదా భక్తులకు వశుడనై ఉండే నేను నీ మాటగా గొప్ప మాటగా స్వీకరించి ఇచ్చినట్టి మాటను నిలబెట్టుకొనుట కొరకై వివాహమును చేసుకోనగలను (36). కాని, నేను ఎటువంటి సుందరిని ఏ షరతులపై వివాహ మాడెదనే చెప్పెదను. వినుము. ఓ బ్రహ్మ విష్ణో! నేను యోగ్యమగు మాటను మాత్రమే చెప్పెదను (37). ఏ స్త్రీ నా తేజస్సును వివేకముతో ధరింప సమర్థురాలగునో, అట్టి యోగ శక్తి గల, ఇచ్ఛవచ్చిన రూపమును ధరించ గల యువతిని నాకు భార్యగా స్వీకరించుటకై చూపించుడు (38). నేను యోగనిష్ఠుడనై యుండగా ఆమె కూడ యోగ నిష్ఠురాలు గావలెను. మరియు, నేను కామసక్తుడనైనచో, ఆమె కూడా కామసక్తురాలు కావలెను (39).

యమక్షరం వేదవిదో నిగదంతి మనీషిణః ।
జ్యోతీరూపం శివం తే చ చింతయిష్యే సనాతనమ్ ॥
తచ్చింతాయాం యదాఽ సక్తో బ్రహ్మన్ గచ్ఛామి భావి నీమ్ ।
తత్ర యా విఘ్న జననీ న భవిత్రీ హతాస్తు మే ॥
త్వం విష్ణురహం వాపి శివస్య బ్రహ్మ రూపిణః ।
అంశభూతా మహాభాగా యోగ్యం తదను చింతనమ్ ॥
తచ్చింతయా వినోద్వాహం స్థాస్యామి కమలాసన ।
తస్మా జ్జాయాం ప్రాది శ త్వం మత్క ర్మానుగతాం సదా ॥
తత్రాప్యేకం పణం మే త్వం శృణు బ్రహ్మంశ్చ మాం ప్రతి ।
అవిశ్వాసో మదుక్తే చేన్మయా త్యక్తా భవిష్యతి ॥

వేద వేత్తలగు విద్వాంసులు ఏ శివుని జ్యోతి స్వరూపమగు అక్షర పరబ్రహ్మమని వర్ణించెదరో, సనాతనుడగు, శివుని ధ్యానించెదరో (40), అట్టి శివుని ధ్యానించని సమయములో నేను ఆమెతో విహరించెదను. హే బ్రహ్మన్! నా ధ్యానం నందు విఘ్నమును కలిగించు స్త్రీ నాచే నశింపజేయబడును (41). నీవు విష్ణువు మరియు నేను పరబ్రహ్మయగు శివుని అంశములము. కాన, మనము మహాత్ములము, కావున మనము ఆయనను ధ్యానించుట ఉచితము (42). హే పద్మసంభవా! ఆయనను స్మరించుచూ నేను వివాహము లేకుండగనైననూ ఉండగలను. కావున, కర్మలలో నన్ను సదా అనుసరించి ఉండగలిగే భార్యను నాకు నీవు చూపెట్టుము (43). హే బ్రహ్మన్! ఆ విషయములో మరియొక షరతు గలదు. వినుము, ఆమె నా మాటయందు విశ్వాసమును కోల్పోయిన నాడు ఆమెను నేను

త్యజించెదను.

బ్రహ్మోవాచ ।

ఇతి తస్య వచశ్శ్రుత్వాహం స విష్ణుర్హరస్య చ ।

సస్మితం మోది తమనోఽవోచం చేతి వినమ్రకః ॥

శృణు నాథ మహేశాన మార్గితా దయా దృశీ త్వయా ।

నివేదయామి సుప్రీత్యా తాం స్త్రియం తాదృశీం ప్రభో ॥

ఉమా సా భిన్న రూపేణ సంజాతా కార్య సాధినీ ।

సరస్వతీ తథా లక్ష్మీర్ద్విధా రూపా పురా ప్రభో ॥

పాద్మా కాంతాఽ భవద్విష్ణో స్తథా మమ సరస్వతీ ।

తృతీయ రూపా సా నా భూల్లోక కార్యహి తైష్మిణీ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివుని ఈ మాటలను విని నేను మరియు విష్ణువు ఆనందించిన మనస్సు గల వారమై వినయముగా చిరునవ్వుతో నిట్లు పలికితిమి (45). ప్రభో! మహేశ్వరా! వినుము. నీవు ఎట్టి స్త్రీ కోరితివో, సరిగా అదే లక్షణములు గల స్త్రీని నీకు నివేదించుటకు మేము చాల సంతసించుచున్నాము (46). హే ప్రభో! పూర్వము ఉమాదేవి లక్ష్మీ సరస్వతి రూపములను ధరించి జగత్కార్య సాధనకు తోడ్పడియున్నది (47). లక్ష్మి విష్ణువునకు, సరస్వతి నాకు అర్ధాంగి అయినది. అప్పుడామె మూడవ రూపమును స్వీకరించలేదు. కానీ ఇప్పుడామె జగత్తు యొక్క కల్యాణమును గోరి జగత్కార్యమును చేయగోరుచున్నది (48).

దక్షస్య తనయా యాభూత్సతీ నామ్నా తు సా విభో ।

సైవేదృశీ భవేద్భార్యా భవేద్ధి హితకారిణీ ॥

సా తపస్యతి దేవేశ త్వదర్థం హి దృఢవ్రతా ।

త్వాం పతిం ప్రాప్తుకామా వై మహాతేజో వతీ సతీ ॥

దాతుం గచ్ఛ వరం తస్యై కృపాం కురు మహేశ్వర ।

తాం వివాహయ సుప్రీత్యా వచం దత్త్వా చ తాదృశమ్ ॥

హరేర్మమ చ దేవానా మియం వాంఛాస్తి శంకర ।

పరిపూరాయ సద్దృష్ట్యా పశ్యామోత్సవ మాదరాత్॥

హే ప్రభో! ఆమె సతియను పేర దక్షుని కుమార్తెగా జన్మించినది. ఆమె యందు నీవు కోరిన లక్షణములు గలవు. ఆమె నీకు భార్యయై హితమును చేయగలదు (49). హే దేవదేవా! దృఢ వ్రతయగు ఆమె నీ కొరకై తపస్సును చేయుచున్నది. మహాతేజ శ్శాలిని యగు ఆ సతీదేవి నిన్ను భర్తగా పొందగోరుచున్నది (50). హే మహేశ్వరా! నీవు దయచేసి ఆమెకు వరమునిచ్చుటకు వేంచేయుము. ఆమె కోరిన వరమునిచ్చి, ఆమెను ప్రీతితో వివాహ మాడుము (51). హే శంకరా! ఇది విష్ణువు యొక్క, నా యొక్క మరియు దేవతల యొక్క అభీష్టము. నీవు కృపా దృష్టితో మా కోర్కెను పూర్తి చేయుము. మేము వివాహ మహోత్సవమును ఆదరముతో తిలకించెదము (52).

మంగలం పరమం భూయాత్త్రి లోకేషు సుఖావహమ్ ।
సర్వ జ్వరో వినశ్యేద్వై సర్వేషాం నాత్ర సంశయః ॥
అథవాస్మద్వచశ్శేషే వదేత్తం మధుసూదనః ।
లీలా జాకృతి మీశానం భక్తవత్సల మచ్యుతః ॥

ఇది గొప్ప మంగళమై ముల్లోకములకు సుఖము నీయగలదు. అందరికీ అన్ని దుఃఖములు నశించుననుటలో సంశయము లేదు (53). నేను చెప్పగా మిగిలిన మాటలను మధుసూదనుడగు అచ్యుతుడు, లీలచే రుద్రా కృతిని దాల్చిన పరమ శివుడవగు నీకు చెప్పగలడు. నీవు భక్తవత్సలుడవు గదా! (54).

విష్ణు రువాచ ।

దేవ దేవ మహాదేవ కరుణాకర శంకర ।
యదుక్తం బ్రహ్మణా సర్వం మదుక్తం తన్న సంశయః ॥
తత్కురుష్వ మహేశాన కృపాం కృత్వా మమోపరి ।
సనాథం కురు సద్దృష్ట్యా త్రిలోకం సువివాహ్య తామ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను –

దేవా దేవా! మహాదేవా! కరుణామూర్తీ! శంకరా! బ్రహ్మ చెప్పిన మాటలన్నియూ ా నేను చెప్పినట్లుగనే స్వీకరింపుము. దానిలో సంశయము లేదు (55). ఓ మహేశ్వరా! నీవు నాపై దయవుంచి అటులనే చేయును. ఆమెను వివాహమాడి, ముల్లో కములను కృపాదృష్టితో సనాథులను చేయుము (56).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా భగవాన్ విష్ణు స్తూష్ణీమాస మనే సుధీః ।
తథా స్తుతిం విహస్యాస స ప్రభుర్భక్త వత్సలః ॥
తతస్త్వావాం చ సంప్రాప్య చాజ్ఞాం మునభిసురైః ।
ఆగచ్ఛావ స్వేష్టదేశం సత్వీ కౌ పర హర్షితౌ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే విష్ణు బ్రహ్మకృత శివ ప్రార్థన వర్ణనం నామ షోడశోధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ మహర్షీ! బుద్ధిశాలియగు విష్ణు భగవానుడు ఇట్లు పలికి ఊరకుండెను. భక్త వత్సలుడగు ఆ శివ ప్రభువు మేము చేసిన స్తోత్రమును విని చిరునవ్వు నవ్వెను (57). అపుడు మేమిద్దరము భార్యలతో మునులతో మరియు దేవతలతో గూడి శివుని ఆజ్ఞను పొంది మాకు ఇష్టమైన స్థానములకు మిక్కిలి ఆనందముతో చేరుకుంటమి (58).

శ్రీ శివ మహా పూరాణములో రెండవది యగు రుద్ర సంహితలో రెండవది యగు సతీ ఖండమునందు విష్ణు బ్రహ్మకృత శివ ప్రార్థనమనే పదునారవ అధ్యాయము ముగిసినది.

17 - సతీ వరప్రాప్తి

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా సర్వదేవైశ్చ కృతా శంభోర్నుతిః పరా ।
శివాచ్చ సా పరం ప్రాప్తా శృణు హ్యాదరతో మునే ॥
అథో సతీ పునశ్శుక్ల పక్షేఽష్టమ్యా ముపోషితా ।
ఆశ్వినే మాసి సర్వేశం పూజయామాస భక్తితః ॥
ఇతి నందా వ్రతే పూర్ణే నవమ్యాం దిన భాగత ।
తస్యాస్తు ధ్యాన మగ్నాయా ప్రత్యక్ష మభవద్ధరః ॥
సర్వాంగ సుందరో గౌరః పంచ వక్త్రస్త్రి లోచనః ।
చంద్రభాలః ప్రసన్నాత్మా శితికంఠశ్చతుర్భుజః ॥

బ్రహ్మ ఇట్లు పలికేను -

ఓ మహర్షీ! ఈ విధముగా దేవతలు శివుని గొప్ప స్తోత్రములతో స్తుతించిరి. శివుని నుండి ఆ సతీదేవి వరమును పొందెను. ఈ వృత్తాంతమును శ్రద్ధతో వినుము (1). అప్పుడు సతీదేవి ఆశ్వయుజ శుక్ల అష్టమి నాడు మరల ఉపవసించి, సర్వేశ్వరుని భక్తితో పూజించెను (2). ఈ తీరున నందా వ్రతము పూర్తి అయెను. నవమి నాడు పగటి సమయము నందు ఆమె ధ్యానము నందు నిమగ్నురాలై యుండగా శివుడు ప్రత్యక్షమయ్యెను (3). ఆయన సర్వావయములయందు సుందరుడు. తెల్లని వాడు. అయిదు మోముల వాడు. ముక్కంటి, నుదుటిపై చంద్రుని ధరించి యుండెను, ప్రసన్నమైన మనస్సు గలవాడు. తెల్లని కంఠము (నీలభాగము తక్క) గలవాడు, నాల్గు భుజములు కలవారు (4).

త్రిశూల బ్రహ్మ కవరా భయ ధృగ్భస్మ భాస్వరః ।
స్వర్ధున్యా విలసచ్ఛీర్ష స్సకలాంగ మనోహరః ॥
మహా లావణ్య ధామా కోటి చంద్ర సమాననః ।
కోటి స్మర సమా కాంతి స్సర్వథా స్త్రీ ప్రియాకృతిః ॥
ప్రత్యక్షతో హరం వీక్ష్య సతీ సేద్విగ్విధం ప్రభుమ్ ।
వవందే చరణౌ తస్య సులజ్జావన తాననా ॥
అథ ప్రాహ మహాదేవస్సతీం సద్వ్రత ధారిణీమ్ ।
తామిచ్ఛన్నపి భార్యార్థం తపశ్చర్యా ఫలప్రదః ॥

త్రిశూలమును బ్రహ్మక పాలమును వరముద్రను అభయ ముద్రను చేతులయందు ధరించెను. ఆయన భస్మచె తెల్లగా ప్రకాశించుచుండెను. ఆయన శిరస్సు పై మందాకిని విలసిల్లు చుండెను. ఆయన సర్వాంగ సుందరుడు (5). ఆయన లావణ్యమునకు పెన్నిధి. కోటి చంద్రులతో సమానంగా ప్రకాశించెను. కోటి మన్మధులతో సమమగు కాంతిని గలిగి యుండెను. ఆయన ఆకారము యువతులకు అన్ని విధములుగా ప్రీతి పాత్రమగును (6). సతీదేవి ఈ విధముగా నున్న శివ ప్రభువును ప్రత్యక్షముగా గాంచి సిగ్గుతో వంగిన ముఖము గలదై ఆయన

పాదములకు సమస్కరించెను (7). అప్పుడు మహాదేవుడు తపస్సునకు ఫలముగా ఆమెను భార్యగా స్వీకరించ గోరి, మహా వ్రతమునుష్ఠించుచున్న సతీ దేవితో నిట్లనెను (8).

మహాదేవ ఉవాచ।

దక్ష నందినీ ప్రీతోఽస్మి వ్రతే నానేన సువ్రతే ।
వరం వరయ సందాస్యే యుత్తనాభిమతం భవేత్ ॥

మహాదేవుడు ఇట్లు పలికెను -

ఓ దక్షపుత్రీ! నీవు మంచి వ్రతమును చేసితివి. నీ యీ వ్రతముచే నేను సంతసించితిని. నీకు ఇష్టమైన వరమును కోరుకొనుము ఇచ్చెదను (9).

బ్రహ్మో వాచ ।

జానన్న పీహ తద్భావం మహాదేవో జగత్పతిః ।
జగౌ వరం వృణీష్వేతి తద్వాక్య శ్రవణేచ్ఛయా ॥
సాపి త్రపావశా యుక్తా వక్తుం నో హృది యత్ స్థితమ్ ।
శశాక సా త్వభీష్టం యత్తల్లజ్జా చ్ఛాదితం పునః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

జగత్ప్రభువగు మహాదేవునకు ఆమె మనస్సులో భావము తెలిసినదే. కాని ఆమె మాటను విను కోరికతో వరమును కోరుకొనుము అని పలికెను (10). కాని ఆమె లజ్జచే హృదయములోని మాటను చెప్పలేకపోయాను. ఆమె అభీష్టము లజ్జచే కప్పివేయబడెను (11).

ప్రేమమగ్నాఽ భవత్సాతి శ్రుత్వా శివవచః ప్రియమ్ ।
తద్ జ్ఞాత్వా సుప్రసన్నోఽ భూచ్ఛంక రో భక్తవత్సలః ॥
వరం బ్రూహి వరం బ్రూహి ప్రాహేతి స పునర్ద్రుతమ్ ।
సతీ భక్తి వశ శ్శంభురంతర్యామి సతాం గతిః ॥
అథ త్రపాం స్వాం సంధాయ యదా ప్రాప హరం సతీ।
యథేష్టం దేహి వరద వరమిత్య నివారకమ్ ॥
తదా వాక్యస్యావసాన మనపేక్ష్య వృష ధ్వజః ।
భవ త్వం మమ భార్యేతి ప్రాహ తాం భక్తవత్సలః ॥

ఆమె శివుని ప్రియమైన పలుకులను విని అతిశయించిన ప్రేమలో మునిగిపోయెను. భక్త వత్సలుడగు శంకరుడా విషయము నెరింగి మిక్కిలి ప్రసన్ను డాయెను (12). అంతర్యామి, సత్పురుషులకు శరణ్యుడు అగు శంభుడు సతీదేవి యొక్క భక్తికి వశుడై వెంటనే 'వరము నడుగుము, వరము నడుగుము' అని మరల పలికెను (13). అపుడామె తన సిగ్గును నియంత్రించుకొని, 'వరముల నిచ్చువాడా! నివారింప శక్యము కాని వరమును నీకు ఇష్టమైన దానిని ఇమ్ము' అని పలుకగా (14), అపుడు భక్తవత్సలుడగు వృషభ ధ్వజుడు వాక్యము పూర్తి యగు వరకు వేచి యుండలేదు. నీవు నా భార్యవు కమ్ము అని ఆయన ఆమెతో పలికెను (16).

ఏతచ్ఛ్రుత్వా వచస్తస్య సా భీష్ట ఫల భావనమ్ ।
తూష్ణీం తస్థౌ ప్రముదితా వరం ప్రాప్య మనోగతమ్ ॥
సకామస్య హరస్యాగ్రే స్థితా సా చారు హాసినీ ।
ఆకరోన్నిజ భవాంశ్చ హవాన్కామ వివర్ధనాన్ ॥
తతో భావాన్ సమాదాయ శృంగారాఖ్యో రసస్తదా ।
తయోశ్చిత్తే వివేశాశు కలా హావా యథోదితమ్ ॥
తత్ప్రవేశాత్తు దేవర్షే లోకలీలాను సారిణోః ।
కాప్యభిఖ్యా తయోరాసి చ్చిత్రా చంద్ర మసో ర్యథా ॥

అభీష్ట ఫలమును ప్రదానము చేసే శివుని ఈ మాటను విని, తన మనస్సులో నన్ను కోరిక తీరుటచే మిక్కిలి ఆనందించినదై సతీదేవి మిన్నకుండెను (16). ప్రేమతో కూడియున్న శివుని యెదుట నిలబడి సుందరమగు చిరునవ్వు గల ఆ సతి కామమును వృద్ధి పొందించే హావ భావములను ప్రకటించెను (17). ఆపడు భావములతో కూడి శృంగార రసము వెంటనే వారి హృదయములలో ప్రవేశించెను. పైగా చెప్పిన తీరున హావభావములు సుందరముగా ప్రకటమయ్యెను. (18). ఓ దేవర్షీ! లోక లీలలను అనుకరించే వారిద్దరిలో శృంగార ప్రవేశము వలన, చిత్రా చంద్రమసుల యందు వలె వారిద్దరి యందు వర్ణింప శక్యము కాని శోభ కన్నట్టెను (19).

రేజే సతీ హరం స్నిగ్ధభిన్నాంజన సమప్రభా ।
చంద్రా భ్యాశేఽభ్రలేఖేవ స్ఫటికో జ్జ్వల వర్ష్మణః॥
అథ సా తమువాచేదం వారం దాక్షాయణీ ముహుః ।
సుప్రసన్నా కరౌ బద్ధ్వా నతకా భక్త వత్సలం ॥

చిక్కని కాటుక కాంతి గల సతి స్ఫటికము వలె ప్రకాశించు దేహము గల శివుని సమీపములో చంద్రుని ప్రక్కన మేఘ పంక్తి వలె భాసిల్లెను (20). అపుడా దాక్షాయణి మిక్కిలి ప్రసన్నురాలై భక్త వత్సలుడగు శివునకు చేతులు జోడించి అనేక సమస్కారములను చేసి, ఆయనతో నిట్లనెను (21).

సత్యువాచ ।

దేవ దేవ మహాదేవ వివాహ విధినా ప్రభో ।
పితుర్మే గోచరీ కృత్యమాం గృహాణ జగత్పతే ॥

సతి ఇట్లు పలికెను–

దేవదేవా! మహాదేవా! ప్రభూ! జగత్పాలకా! నా తండ్రికి తెలుపుడు జేసి నన్ను యథావిధిగా వివాహమాడి స్వీకరించుము (22).

బ్రహ్మోవాచ ।

ఏవం సతీషచశ్ళృత్వా మహేశో భక్తవత్సలః ।
తథాస్త్వితి వచః ప్రాహ నిరీక్ష్య ప్రేమతశ్చ తామ్ ॥
దాక్షాయణ్యపి తం సత్యా శంభుం విజ్ఞాప్య భక్తితః ।
ప్రాప్తా జ్ఞా మాతుర భ్యాశమ గాన్మో హముదాన్వితా ॥
హరోఽపి హివ వత్ప్రస్థం ప్రవిశ్య చ నిజా శ్రమమ్ ।
దాక్షాయణీ వియోగాద్వై కృచ్ఛ్ర ధ్యానపరోఽ భవత్ ॥
సమాధాయ మనశ్శంభు ర్లౌకికీం గతి మాశ్రితః ।
చింతయామాస దేవర్షే మనసా మాం వృష ధ్వజః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

భక్త వత్సలుడగు మహేశ్వరుడు సతీ దేవి యొక్క ఈ మాటను విని, ఆమెను ప్రేమతో చూచి 'అటులనే అగుగాక!' అని పలికెను (23). దాక్షాయణీ కూడా శంభునకు నమస్కరించి భక్తి తో విన్నవించి ఆజ్ఞను పొంది ప్రేమతో, ఆనందముతో నిండిన మనస్సు గలదై తల్లి వద్దకు వెళ్లెను (24). శివుడు కూడా హిమవత్పర్వత మైదానములోని తన ఆశ్రమములో ప్రవేశించి, దాక్షాయిణి వియోగముచే అతి కష్టముతో ధ్యానమును చేయ మొదలిడెను (25). వృషభధ్వజుడగు శంభుడు మనస్సును నియంత్రించుకొనెను. ఓ దేవర్షీ! ఆయన లౌకిక ప్రవృత్తి నాశ్రయించి, మనస్సులో నన్ను తలంచెను (26).

తతస్సం చింత్య మానోఽహం మహేశేన త్రిశూలినా ।
పురస్తా త్ప్రావిశం తూర్ణం హరసిద్ధి ప్రచోదితః ॥
యత్రాసౌ హిమవత్ప్రస్థే త ద్వియోగీ హరస్స్థితః ।
సరస్వతీ యుతస్తాత తత్రైవ సముపస్థితః ॥
సరస్వతీ యుతం మాం చ దేవర్షే వీక్ష్య స ప్రభు ।
ఉత్సుకః ప్రేమ బద్ధశ్చ సత్యా శంభు రువాచ హ ॥

త్రిశూలి, మహేశ్వరుడు నగు హరుడు నన్ను స్మరించగా ఆయన యొక్క సిద్ధిచే ప్రేరితుడనై నేను ఆయన ముందు వెంటనే నిలబడితిని (27). వత్సా! శివుడు సతీ వియోగముతో హిమ వత్పర్వతము యొక్క, మైదానములో ఉండెను. నేను సరస్వతితో గూడి అచటకు చేరుకుంటిని (28). ఓ దేవర్షీ! సతీదేవి యందు ధృడమైన ప్రేమ గల శంభు ప్రభుడు ఉత్కంఠతో గూడి యుండెను. సరస్వతితో గూడి వచ్చిన నన్ను చూచి ఆయన ఇట్లు పలికెను. (29).

శంభురువాచ ।

అహం బ్రహ్మన్ స్వార్థపరః పరిగ్రహకృతౌ చ యత్ ।
తదా స్వత్వమివ స్వార్థే ప్రతిభాతి యమా ధునా ॥
ఆహ మారా ధిత స్వత్యా దాక్షాయణ్యాథ భక్తితః ।
తస్యై వరో మయా దత్తో నందా వ్రత ప్రభావతః ॥
భర్తా భవేతి చ తయా మత్తో బ్రహ్మన్ వరో వృతః ।
మమ భార్యా భవేత్యుక్తం మయా తుష్టేన సర్వథా ॥
అథావ దత్తదా మాం సా సతీ దాక్షాయణీ త్వితి ।
పితుర్మే గోచరీ కృత్య మాం గృహాణ జగత్పతే ॥

శంభుడు ఇట్లు పలికెను –

హే బ్రహ్మన్ ! నేను వివాహము చేసుకోనగోరి స్వార్ధ పరుడనైనాను. ఇప్పుడు నాకు స్వా◌ార్థచింతనయే నా స్వభావమున్నట్లు తోచుచున్నది (30). దక్షుని కుమార్తె యగు సతి నన్ను భక్తితో ఆరాధించెను. ఆమె చేసిన నందా వ్రతము యొక్క ప్రభావముచే ఆమెకు నేను వరమునిచ్చితిని (31). హే బ్రహ్మన్ 'నాకు భర్తవు కమ్ము' అని ఆమె వరమును నా నుండి కోరెను. నేను ఎంతయూ సంతసించి యుంటిటిని. 'నాభార్యవు కమ్ము' అని అంటిని (32), అపుడు దక్ష పుత్రియగు ఆ సతీ దేవి నాతో నిట్లనెను, హే జగత్ప్రభో! నా తండ్రికి నివేదించి నన్ను స్వీకంచుము (33).

తదప్యంగీ కృతం బ్రహ్మన్నయా తద్భక్తి తుష్టితః ।
సా గతా భవనం మాతు రహమ త్రాగతో విభో ॥
తస్మాత్త్వం గచ్ఛ భవన దక్షస్య మమ శాసనాత్ ।
తాం దక్షోఽపి యథా కన్యా దద్యాన్మేఽరం తథా వద ॥
సతీ వియోగ భగస్స్యాద్యథా మే త్వం తథా కురు।
సమాశ్వాసయ తం దక్షం సర్వ విద్యా విశారదః ॥

హే బ్రహ్మన్! ఆమె భక్తిచే సంతసిల్లిన నేను దానికి కూడా అంగీకరించితిని. ఓ బ్రహ్మ◌ా! ఆమె తన భవనమునకు తల్లి వద్దకు వెళ్లెను. నేనిచటకు వచ్చితిని (34). కావున నీవు నా ఆ ఆజ్ఞచే గృహమునకు వెళ్లుము. దక్షుడు నాకు ఆ కన్యను వివాహములో శీఘ్రముగా ఇచ్చు తీరున దక్షునకు నచ్చజెప్పుము (35). నాకు ఈ సతీ వియోగము నుంచి విముక్తి కలుగు ఉపాయము ననుష్ఠింపుము. నీవు అన్ని విద్యల యందు దిట్టవు. ఆ దక్షుని ఒప్పించుము.

బ్రహ్మో వాచ ।

ఇత్యు దీర్య మహా దేవస్సకాశేమే ప్రజాపతేః ।
సరస్వతీం విలో క్యాశు వియోగ వశగోఽ భవత్ ॥
తేనా హమపి చాజ్ఞప్తః కృతకృత్యో ముదాన్వితః ।
ప్రోవాచం చేతి జగతాం నాథం తం భక్త వత్సలమ్ ॥
యదాత్థ భగవన్ శంభో తద్విచార్య సునిశ్చితమ్।
దేవానాం ముఖ్య స్స్వార్థో హి మమాపి వృషభ ధ్వజ ॥
దక్షస్తుభ్యం సుతాం స్వాం చ స్వయమేవ ప్రదాస్యతి।
అహం చాపి వదిష్యామి త్వద్వాక్యం తత్సమక్షతః ॥
ఇత్యుదీర్య మహాదేవ మహం సర్వేశ్వరం ప్రభుమ్ ।
ఆగమం దక్ష నిలయం స్యందనే నాతి వేగినా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను-

ప్రజాపతిని అగు నాతో ఇట్లు మాటలాడి మహాదేవుడు సరస్వతిని చూచి, వెంటనే సతీ వియోగమునకు వశుడయ్యెను. శివుడు ఈ తీరునా ఆజ్ఞాపించగా, కృతకృత్యుడనై నేను మిక్కిలి సంతసించితిని. భక్తవత్సలుడగు ఆ జగన్నాథునితో నేను ఇట్లు పలికితిని (38). హే భగవాన్! శంభో! నీవు చెప్పిన పలుకులను విచారణ చేసి యుక్తమేనని నేను నిశ్చయించుకొంటిని. హే వృషభ ధ్వజా! ఈ వివాహము నందు ప్రధానముగా దేవతలకు మరియు నాకు కూడ స్వార్థము గలదు (39). దక్షుడు స్వయముగనే నీకు తన కుమార్తెను ఈయగలడు. నీ మాటను నేను కూడా అతనికి చెప్పగలను (40) సర్వేశ్వరుడు, ప్రభువు అగు మహాదేవునితో నేనిట్లు పలికి మిక్కిలి వేగము గల రథముపై నెక్కి దక్షుని ఇంటికి వెళ్లితిని.

నారద ఉవాచ ।

విధే ప్రాజ్ఞ మహాభాగ వద నో వదతం వర ।
సత్యై గృహాగతాయై స దక్షః కి మకరోత్తతః ॥

నారదడిట్లు పలికెను -

హే విదే ప్రాజ్ఞా! మహాత్మా! నీవు ప్రవక్తలలో శ్రేష్టుడవు. సతీ దేవి గృహమునకు వచ్చిన తరువాత దక్షుడేమి చేసెను? మాకు చెప్పుము.

బ్రహ్మోవాచ ।

తపస్తస్యా వరం ప్రాప్య మనోఽభిలషితం సతీ ।
గృహం గత్వా పితుర్మాతుః ప్రణామ మకరో త్తదా ॥
మాత్రే పిత్రేఽథ తత్సర్వం సమాచఖ్యౌ మహేశ్వరాత్ ।
వర ప్రాప్తిస్స్వ సఖ్యా వై సత్యాస్తుష్టస్తు భక్తితః ॥
మాతా పితా చ వృత్తాంతం సర్వం శ్రుత్వా సతీముఖాత్ ।
ఆనందం పరమం లేభే చక్రే చ పరమోత్సవం ॥
ద్రవ్యం దదౌ ద్విజా తిభ్యో యథాభీష్ట ముదారధీః ।
అన్యేభ్యశ్చాంధ దీనేభ్యో వీరిణీ చ మహామనాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

సతి తపస్సును చేసి, మనసునకు అభీష్టమైన వరమును పొంది, ఇంటికి వెళ్లి, అప్పుడు తల్లిదండ్రులకు నమస్కరించెను. సతీదేవి యొక్క భక్తికి సంతసించి మహేశ్వరుడు వరము నిచ్చిన వృత్తాంతమును ఆమె తన సఖి చేత సమగ్రముగా తల్లిదండ్రులకు చెప్పించెను (44). సఖి నోటి నుండి ఈ వృత్తాంతమునంతను వినిన తల్లిదండ్రులు పరమానందమును పొంది, గొప్ప ఉత్సవమును చేసిరి (45). విశాల హృదయుడగు దక్షుడు బ్రాహ్మణులకు కోరినంత ధనము నిచ్చెను. గొప్ప మనసు గల వీరిణి కూడా అంధులు, దీనులు మొదలగు వారికి ధనము నిచ్చెను.

వీరిణీ తాం సమలింగ్యా స్వసుతాం ప్రీతి వర్ధినీం ।
మూర్ధ్న్యు పాఘ్రాయ ముదితా ప్రశంస ముహుర్ముహుః ॥
అథ దక్షః కియత్కాలే వ్యతీతే ధర్మవిత్తమః ।
చింతయామాస దేయేయం స్వసుతా శంభువే కథం ॥
ఆతతోఽపి మహాదేవః ప్రసన్నస్స జగామ హ।
పునరేవ కథం సోఽపి సుతార్థే త్రాగమిష్యతి ॥
ప్రాస్థాప్యోఽథ మయా కశ్చి చ్ఛంభోర్న్ని కటమంజసా ।
నైత ద్యోగ్యం న గృహ్ణీయా ద్య ద్యేవం విఫలార్థనా ॥

వీరిణీ ప్రేమను వర్థిల్ల జేయు తన కుమార్తెను కౌగిలించుకొని, లలాటము నందు ముద్దిడి, ఆనందముతో మరల మరల కొనియాడెను. కొంత కాలము గడిచిన తరువాత ధర్మవేత్తలలో శ్రేష్ఠుడగు దక్షుడు ఇట్లు చింతిల్లెను. ఈ నా కుమార్తెని శివనకిచ్చి వివాహమును చేయుట యెట్లు? (48) ప్రసన్నుడై విచ్చేసిన ఆ మహాదేవుడు తిరిగి వెళ్లినాడట. ఈ నా కుమార్తె కొరకు అతడు మరల ఇచటకు వచ్చు ఉపాయమేది? (49) నేను వెంటనే ఎవరినో ఒకరిని శంభుని వద్దకు పంపించవలెను. కాని అట్లు చేయుట యోగ్యము కాదేమో! ఆయన నా కుమార్తెను గ్రహించనిచో నా ప్రార్థన వ్యర్థమగును.

అథవా పూజయిష్యామి తమేవ వృషభ ధ్వజమ్ ।
మదీయ తనయా భక్త్యా స్వయమేవ యధా భవేత్ ॥
తయైవ పూజితస్సోఽపి వాంఛత్యార్య ప్రయత్నతః ।
శంభుర్భవతు మద్భర్తేత్యేవం దత్తవరేణ తత్ ॥
ఇతి చింత యతస్తస్య దక్షస్య పురతోఽ న్వహమ్ ।
ఉపస్థితోఽ హం సహసా సరస్వత్య న్వితస్తదా ॥
మాం దృష్ట్వా పితరం దక్షః ప్రణమ్యావన తస్థ్సితః ।
ఆసనం చ దదౌ మహ్యం స్వభవాయ యథోచితమ్ ॥
తతో మాం సర్వలోకేశం తత్రాగమన కారణమ్ ।
దక్షః పప్రచ్ఛ స క్షిప్రం చింతా విష్టోఽపి హర్షితః ॥

లేదా, నేను ఆ వృషభ ధ్వజుని పూజించెదను. ఇట్టి భక్తిచే నా కుమార్తె స్వయముగనే ఆయనకు భార్య కాగలదు. మరియు, ఆమెచే పూజింపబడిన శంభుడు తాను ఆమెకు భర్త కాగలనని వరమిచ్చి యున్నాడు. ఆయన కూడా పెద్దల ద్వారా వివాహ యత్నమును చేయవచ్చును (52). దక్షుడు ఈ తీరున చింతిల్లు చుండగా నేను సరస్వతితో కూడి అతని ఎదుట వెనువెంటనే నిలబడితిని (53). తండ్రినగు నన్ను దక్షుడు ప్రణమిల్లి వినయముతో నిలబడెను. మరియు అతడు నాకు యోగ్యమగు ఆసనమును సమర్పించెను (54). దక్షుడు చింతతో కూడి యున్ననూ నన్ను చూచి ఆనందించి, వెంటనే సర్వ జగత్ప్రభువునగు నన్ను అట్లు విచ్చేయుటకు గల కారణమును గూర్చి ప్రశ్నించెను.

దక్ష ఉవాచ ।

తవాత్రా గమనే హేతుః కః ప్రవేశ స సృష్టికృత్ ।
మమో పరి సుప్రసాదం కృత్వాచక్ష్వ జగద్గురో ॥
పుత్ర స్నేహాత్కార్య వశాదథవా లోక కారక ।
మమాశ్రమం సమాయాతో హృష్టస్య తవ దర్శనాత్ ॥

దక్షుడిట్లు పలికెను –

హే జగద్గురో! సృష్టి కర్తవగు నీవు నాపై గొప్ప అనుగ్రహము గలవాడవై ఇచటకు వచ్చి యుంటివి. నీ రాకకు కారణమును చెప్పుము. హే లోకకర్తా! నీవు నా ఆశ్రమమునకు పుత్ర ప్రేమచే వచ్చితివా లేక, ఏదేని కార్యము కొరకై వచ్చితవా? మీ దర్శనముచే నాకు ఆనందము కలిగినది.

బ్రహ్మో వాచ ।

ఇతి పృష్టస్స్వ పుత్రేణ దక్షేణ మునిసత్తమ ।
విహసన్న బ్రువం వాక్యం మోదయంస్తం ప్రజాపతిమ్ ॥
శృణు దక్ష యుదర్థం తత్సమీపమహ మాగతః ।
త్వత్తో కష్య హితం మేఽపి భవతోఽపి తదీప్సితమ్ ॥
తవ పుత్రీ సమారాధ్య మహాదేవం జగత్పతిమ్ ।
యో వరః ప్రార్థితస్తస్య సమయోఽ యముపాగతః ॥
శంభునా తవ పుత్ర్యర్థం త్వత్సకాశనుహం ధ్రువమ్ ।
ప్రస్థాపితోఽస్మి యత్ కృత్యం శ్రేయస్తదవ ధారయ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

నా కుమారుడగు దక్ష ప్రజాపతి ఇటు ప్రశ్నించెను. ఓ మహర్షీ! నేను చిరునవ్వు నవ్వి అతనికి ఆనందమును కలిగించుచూ ఇట్లు పలికితిని. హే దక్షా! నేను నీ వద్దకు వచ్చిన కార్యమును వినుము. నేను నీ కుమార్తె హితమును గోరుచున్నాను. నీ కోరిక కూడ అదియే (59). నీ కుమార్తె శివుని ఆరాధించి ఒక వరమును కోరి యున్నది. దానికి ఇపుడు సమయము ఆసన్నమైనది (60). శివుడు నన్ను నీ వద్దకు పంపినాడు. ఆయన నీ కుమార్తె కొరకు నన్ను పంపినాడు. నీ కర్తవ్యమును, నీకు శ్రేయస్సు కలుగు విధమును శ్రద్ధగా వినుము.

వరం దత్త్వాగతో రుద్ర స్త్వాపత్య భృతి శంకరః।
త్వత్సుతాయా వియోగేన శర్మ లభతేంజసా ॥
అలబ్ధచ్ఛి ద్రమదనో జిగాయ గిరిశం స యమ్ ।
సర్వైః పుష్పమయైర్బాణై ర్యత్నం కృత్వాపి బూరిశః ॥
స కామబాణా విద్ధోఽపి పరిత్యజ్యాత్మ చింతనమ్ ।
సతీం విచింతయాన్నాస్తే వ్యాకులః ప్రాకృతో యథా ॥
విస్మృత్య ప్రశ్రుతాం వాణీం గణాగ్రే విప్రయోగతః।
క్వ సతీత్యేవ మఖితో భాషతే నిశ్వసత్యపి ॥

శివుడు వరము నిచ్చి వెళ్లిన నాటి నుండియూ నీ కుమార్తె యొక్క వియోగముచే సుఖమును పొందలేకున్నాడు. మన్మథుడు పుష్ప బాణములన్నింటితో పెద్ద ప్రయత్నమును చేసియూ, చిద్రము (దౌర్బల్యము) లభించకపోవుటచే ఏ శివుని జయింపలేక పోయినాడో (63). ఆ శివుడు ఇపుడు కాను బాణములచే కొట్టబడక పోయిననూ, ఆత్మ ధ్యానమును వీడి, దుఃఖితుడై ప్రాకృత జనుని వలె సతిని ధ్యానించుచున్నాడు (64). ఆయన వియోగ దుఃఖితుడై గణముల ఎదుట ఆరంభించిన ప్రసంగమును మరిచి 'సతీ ఎక్కడ?' అని పలికి నలువైపులా పరికించుచున్నాడు. మరియు నిట్టూర్పులను విడుచు చున్నాడు.

మయా యద్వాంఛితం పూర్వం త్వయా చ మదనేన చ ।
మరీచ్యా ద్యైర్మునివరై స్తత్సిద్ధ మధునా సుత ॥
త్వత్పుత్ర్యా బాధిత శ్శంభు స్సోఽపి తస్యా విచింతనాత్ ।
అనురో ధయితుం ప్రేప్సుర్వర్తతే హిమవద్గిరౌ॥
యథా నానా విధైర్భావై స్సత్వాత్త్వేన వ్రతేన చ ।
శంభురా రాధితస్తేన తథైవా రాధ్యతే సతీ ॥
తస్మాత్తు దక్షతనయాం శంభ్వర్థం పరి కల్పితామ్ ।
తస్మైదే హ్యవిలంబేన కృతా తే కృతకృత్యతా ॥

కుమారా! పూర్వము నేను, నీవు మన్మథుడు, మస్తు మరీచి మొదలగు మహర్షులు దేవిని కోరిరో, అది ఇప్పుడు సిద్ధించినది. నీ కుమార్తె శంభుని ఆరాధించినది. ఆయన ఆమెను ధ్యానించుచూ ఆమెను పొందగోరి ఆమెకు అనుకులుడై హిమవత్పర్వతము నందున్నాడు (67). ఆమె నానా విధ భావములతో, సత్త్వగుణశీలియై దృఢవ్రతముతో శంభుని ఏ తీరున ఆరాధించినదో, ఆయన ఆ సతిని అటులనే ఆరాధించుచున్నాడు (68). కావున, శంభుని కొరకు తనువును దాల్చిన దాక్షాయణిని ఆయనకు సమర్పించుము. విలంబమును చేయకుము. అట్లు చేసి నీవు కృతార్థుడవు కమ్ము.

అహం తమానయిష్యామి నారదేన త్వదాలయం ।
తస్మై త్వమేనాం సంయచ్ఛ తదర్థే పరికల్పితాం ॥
శ్రుత్వా మమ వచశ్చేతి స మే పుత్రోఽతి హర్షితః ।
ఏవ మేవేతి మాం దక్ష ఉవాచ పరిహర్షితః ॥
తతస్సోఽహం మునే తత్రాగమ మత్యంత హర్షితః ।
ఉత్సుకో లోకనిరతో గిరిశో యత్ర సంస్థితః ॥
గతే నారద దక్షోఽపి సదార తనయో హ్యపి ।
అభవత్పూర్ణ కావస్తు పీయూషైరివ పురాతః ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే
సతీ ఖండే సతీవర లాభః నామ సప్తదశోధ్యాయః ॥

నేను నారదుని ద్వారా ఆయనను నీ ఇంటికి రప్పించెదను. నీవు ఆయన కొరకు తనువును దాల్చిన ఈమెను ఆయనకు సమర్పించుము. నా కుమారుడగు దక్షుడు నా ఈ మాటను విని, మిక్కిలి సంతసిల్లి, 'అటులనే అగుగాక' అని నాతో పలికెను (71). ఓ మహర్షీ! అపుడు లోక కార్యము నందు నిమగ్నుడనైన నేను ఉత్సాహముతో మిక్కిలి ఆనందముతో శివుడు ఉన్న స్థానమునకు వచ్చితిని (72). ఓ నారదా! నేను వెళ్లగానే దక్షుడు భార్యతో, కుమార్తెతో గూడి అమృత పానమును తృప్తిగా చేసిన వాడు వలె పూర్ణ మనోరథుడాయెను.

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీఖండంలో సతీవర ప్రాప్తి అనే పదునేడవ అధ్యాయము ముగినది.

18 – సతీ కల్యాణము

నారద ఉవాచ ।

రుద్రపార్శ్వే త్వయి గతే కిమ భూచ్చరితం తతః ।

కా వార్తా హ్యా భవత్తాత కిం చకార హరస్స్వ లయమ్ ॥

నారదుడిట్లు పలికెను –

నీవు రుద్రుని వద్దకు వెళ్లిన తరువాత ఏమి వృత్తాంతము జరిగినది? తండ్రీ! హరుడు స్వయముగా ఏమి చేసినాడు?.

బ్రహ్మోవాచ ।

అథాహం శివమానేతుం ప్రసన్నః పరమేశ్వరమ్ ।

ఆసదం హి మహా దేవం హిమవద్గిరి సంస్థితమ్ ॥

మాం వీక్ష్య లోక స్రష్టా రమాయాంతం వృషభ ధ్వజః ।

మనసా సంశయం చక్రే సతీప్రాప్తౌ ముహుర్ముహుః ॥

అథ ప్రీత్యా హరో లోకగతి మాశ్రిత్య లీలయా ।

సత్యాం భక్త్యా చ మాం క్షిప్రమువాచ ప్రాకృతో యథా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను–

తరువాత నేను ప్రసన్నుడనై పరమేశ్వరుడగు శివుని దోడ్కొని వచ్చుటకై, హిమవత్పర్వతము నందున్న ఆ మహాదేవుని వద్దకు వెళ్లితిని. సృష్టి కర్తనగు నేను వచ్చుచుండుటను గాంచి ఆ వృషభ ధ్వజుడు తన మనస్సులో సతీ దేవిని పొందే విషయములో అనేక సంశయములకు దావిచ్చెను. అప్పుడు హరుడు ప్రాకృత జనుని వలె లోకపు తీరును పాటించే లీలను చేగొన్న వాడై సతీదేవి యందలి ప్రేమతో, నన్ను ఉద్దేశించి ప్రీతి పూర్వకముగా వెంటనే ఇట్లు పలికెను.

ఈశ్వర ఉవాచ ।

కిమకార్షీత్సుర జ్యేష్ఠ సత్యర్థే త్వత్సుతస్తు మామ్ ।

కథయస్వ యథా స్వాంతం న ధీర్యే మన్మథేన హి ॥

ధావమానో విప్రయోగో మామేవ చ సతీం ప్రతి ।

అభిహంతి సురజ్యేష్ఠ త్యక్త్వాన్యాం ప్రాణ ధారిణీమ్ ॥

సతీతి సతతం బ్రహ్మన్ వద కార్యం కరోమ్యహమ్ ।

అభేదాన్మమ సా ప్రాప్యా తద్విధే క్రియతాం తథా ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

దేవతలలో పెద్దవైన ఓ బ్రహ్మా! నా మనస్సు వియోగ దుఃఖముచే బ్రద్దలు కా[illegible]కముందే చెప్పుము. నీ కుమారుడు సతీ విషయములో ఏమి చేయును? (5) హే సురజ్యేష్ఠా! ఈ సతీ వియోగము తన్మూలకమగు జ్వరము అధికముగా పెరుగుచున్నదై నన్ను చాల హింసించుచున్నది. ఇట్టి దుఃఖము ఇతర ప్రాణులను వీడి నన్ను పట్టుకున్నది (6) హే బ్రహ్మన్! నేను నిరంతరము సతినే

ధ్యానించుచున్నాను. నేనేమి చేయవలయునో చెప్పుము. చేసెదను. నేనామెకు దూరము గాకుండా వేంటనే ఆమెను పొందే విధానమును ఆచరింపుము.

బ్రహ్మో వాచ ।

ఇతి రుద్రోక్త వచనం లోకాచారసు గర్భితమ్ ।
శ్రుత్వాహాం నారద మునే సాంత్వ యన్నగదం శివమ్ ॥
సత్యర్థం యస్మమ సుతో పదతి స్మ వృషధ్వజ ।
తచ్ఛృణుష్వ నిజాసా ధ్య సిద్ధ మిత్యవ ధారయ ॥
దేయా తస్మై మయా పుత్రీ తదర్థం పరికల్పితా ।
మమా భీష్ట మిదం కార్యం త్వద్వాక్యా దధీకం పునః ॥
మత్పు త్ర్యారాధితశ్శం భురేతదర్థం స్వయం పునః ।
సోఽప్య న్విష్యతి మాం యస్మాత్తదా దేయా మయా హరే ॥
శుభే లగ్నే సుముహూర్తే సమగచ్ఛతు సాంతికమ్ ।
తధా దాస్యామి తనయాం భిక్షార్థం శంభవే విధే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ నారదమహర్షీ! ఈ తీరున లోక ప్రవృత్తితో నిండియున్న రుద్రుని మాటను విని నేనా శివుని ఓదార్చుతూ ఇట్లు పలికితిని. హే వృషభ ధ్వజా! సతి విషయములో నా కుమారుడు చెప్పిన మాటల నాలకింపుము. నీకు సాధ్యము కానిది లేదు. ఈ కార్యము సిద్ధించిన దని నిశ్చయించుము (9). నా కుమార్తె శివుని కొరకై తనువును దాల్చినది. ఆమెను అయనకు సమర్పించవలెను. ఈ కార్యము నాకు అభీష్టమగు చున్నది. నా కుమార్తె దీని కొరకై స్వయముగా శంభుని ఆరాధించి యున్నది. ఆ శివుడు కూడా నన్ను సతి కొరకు ప్రార్థించుచున్నాడు. కాన ఆమెకు శివునకిచ్చి వివాహమును చేయవలెను. హే బ్రహ్మన్! శంభుడు శుభలగ్నములో సుమహూర్తములో కన్యా భిక్ష కొరకు నా వద్దకు వచ్చు గాక! నేను నా కుమార్తెను ఇచ్చి వివాహమును చేయగలను (12).

ఇత్యువాచ స మాం దక్ష స్తస్మాత్త్వం వృషభ ధ్వజ ।
శుభే ముహూర్తే తద్వేశ్మ గచ్ఛ తామానయస్వ చ ॥
ఇతి శ్రుత్వా మమ వచో లౌకికీం గతమాశ్రితః ।
ఉవాచ విహసన్రుద్రో మునే మాం భక్తవత్సలః ॥

హే వృషభధ్వజా! దక్షుడు నాతో ఇట్లు పలికినాడు. కాన నీవు శుభ ముహూర్తములో ఆతని గృహమునకు వెళ్లి ఆమెను తీసుకు రమ్ము (13). ఈ నా మాటను విని భక్తవత్సలుడగు రుద్రుడు లోక ప్రవృత్తి నాశ్రయించి నవ్వెను. ఓ మహర్షీ! ఆయన నాతో ఇట్లనెను (14).

రుద్ర ఉవాచ ।

గమిష్యే భవతా సార్థం నారదేన చే తద్గృహమ్ ।
అహమేవ జగత్స్రష్ట స్తస్మాత్త్వం నాదం స్మర॥
మరీచ్యాదీన్ స్వపుత్రాంశ్చ మానసానపి సంస్మర ।
తై స్సార్ధం దక్ష నిలయం గమిష్యే విధే ॥

రుద్రుడిట్లు పలికెను -

ఓ సృష్టి కర్తా! నీతో మరియు నారదునితో గూడి నేను స్వయముగా ఆతని ఇంటికి వెళ్లగలను. కాన నీవు నారదుని స్మరింపుము (15). ఓ విధీ! నీ మానస పుత్రులగు మరీచి మొదలగు వారిని కూడా స్మరించుము. నేను వారితో, మరియు గణములతో కూడి దక్షుని గృహమునకు వెళ్లెదను (16).

బ్రహ్మోవాచ ।

ఇత్యాజ్ఞప్తో౽హ మీశేన లోకాచార పరేణ హ ।
సంస్మరం నారదం త్వాం చ మరీచ్యా దీన్సు తాంస్తథా ॥
తతస్సమాగతా స్సర్వే మానసాస్త నయాస్త్వయా ।
మమ స్మరణ మాత్రేణ హృష్టాస్తే ధ్రుత మాదరాత్ ॥
విష్ణు స్సమాగత స్సార్థం స్మృతో రుద్రేణ శైవరాట్ ।
సస్య సైన్యః కమలయా గరుడా రూఢ ఏవ చ ॥
అథ చైత్రసితే పక్షే నక్షత్రే భగదైవతే ।
త్రయోదశ్యాం దినే భానౌ నిర్గచ్ఛత్స మహేశ్వరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

లోకాచార పరాయణుడగు ఈశ్వరుడిట్లు ఆజ్ఞాపించగా, నేను నిన్ను (నారదుని), మరియు మరీచి మొదలగు కుమారులను స్మరించితిని (17). అపుడా మానస పుత్రులందరు నీతో గూడి నేను స్మరించినంతనే ఆనందముతో ఆదరముతో వెను వెంటనే అచటకు విచ్చేసిరి (18). శివభక్తా గ్రగణ్యుడగు విష్ణువును రుద్రుడు స్మరించగా ఆయన లక్ష్మీదేవితో గూడి తన సైన్యమును వెంట బెట్టుకొని గరుడుని అధిష్టించి వెనువెంటనే విచ్చేసెను (19). తరువాత చైత్ర శుక్ల త్రయోదశి ఆదివారము ఉత్తరా నక్షత్రము నాడు ఆ మహేశ్వరుడు బయలు దేరెను (20).

సర్వైస్సురగణైస్సా ర్ధం బ్రహ్మవిష్ణు పురస్సరైః ।
తథా తైర్మునిభిర్గచ్ఛన్ స బభౌ పథి శంకరః ॥
మార్గే సముత్సుకో జాతో దేవాదీనాం చ గచ్ఛతామ్ ।
తథా హరగణానాం చ సానంద మునసామతి ॥
గజగోవ్యాఘ్ర సర్పాశ్చ జటా చంద్ర కలా తథా ।
జగ్ముస్సర్వే భూషణత్వం యథా యోగ్యం శివేచ్ఛయా ॥

తతః క్షణేన బలినా బలీవర్దేన యోగినా ।

స విష్ణు ప్రముఖః ప్రీత్యా ప్రాప దక్షాలయం హరః ॥

తతో దక్షో వినీతాత్మా సంప్రహృష్ట తన రుహః ।

ప్రయయౌ పన్ముఖం తస్య సంయుక్త స్వకలైర్నిజైః ॥

ఆ శంకరుడు సర్వ దేవతాగణములతో, బ్రహ్మ విష్ణువుతో, మరియు మహర్షులతో కూడి మార్గ్గము నందు వెళ్ళుచూ మిక్కిలి శోభిల్లెను (21). దేవతలకు, శివ గణములకు, ఇతరులకు వెళ్ళుచుండగా మార్గము నందు గొప్ప ఉత్సాహము, మనస్సుతో పట్టరాని ఆనందము కలిగెను(22). గజము, గోవు, వ్యాఘ్రము, సర్పములు, జటాజూటము, మరియు చంద్రకళ అనునవి సంకల్పముచే యోగ్యమగు భూషణములుగ మారిపోయినవి (23). తరువాత శివుడు విష్ణువు మొదలగు వారితో గూడి బలశాలి, యోగశక్తి గలది అగు వృషభము నధిష్ఠించి క్షణకాలములో ఆనందముగా దక్షుని గృహమును చేరెను (24). అపుడు ఆనందముతో గగుర్పాటు గల దక్షుడు వినయముతో కూడిన వాడై తన బంధువులందరితో గూడి ఆయనకు ఎదురేగెను (25).

సర్వే సురగణాస్తత్ర స్వయం దక్షేణ సత్కృతాః ।

పార్శ్వే శ్రేష్ఠం చ మునిభిరు పవిష్టా యథాక్రమమ్ ॥

పరివార్యాఖిలాన్ దేవాన్ గణాంశ్చ మునిభి ర్యథా ।

దక్షస్సమానయామాస గృహాభ్యం తరతశ్శివమ్ ॥

అథ దక్షః ప్రసన్నాత్మా స్వయం సర్వేశ్వరం హరమ్ ।

సమానర్చ విధానేన దత్వా సనమ ముత్తమమ్ ॥

తతో విష్ణుం చ మాం విప్రాన్ సురాన్ సర్వాన్ గణాంస్తథ ।

పూజయామాస సద్భక్త్యా యథోచిత విధానతః ॥

దక్షుడు తన గృహమునకు విచ్చేసిన దేవతలనందరినీ స్వయముగా సత్కరించెను. శ్రేష్ఠుడగు శివుని కూర్చుండబెట్టి, ఆయన ప్రక్కన మునులనందరిని వరుసలో కూర్చుండునట్లు చేసెను (26). అపుడు దక్షుడు దేవతలనందరినీ, మరియు మునులను ప్రదక్షిణము చేసి, వారితో సహా శివుని ఇంటి లోపలికి దోడ్కొని వెళ్లెను (27). అప్పుడు ప్రసన్నముగు చిత్తము గల దక్షుడు సర్వేశ్వరుడగు హరునకు సర్వ శ్రేష్ఠమగు ఆసనమును స్వయముగా నిచ్చి విధి విధానముగా పూజించెను (28). తరువాత ఆతడు మంచి భక్తితో సరయగు విధానములో నన్ను, విష్ణువును, బ్రాహ్మణులను, సర్వ దేవతలను, మరియు రుద్ర గణములను పూజించెను (29).

కృత్వా యథోచితాం పూజాం తేషాం పూజ్యాది భిస్తథా ।
చకార సంవిదం దక్షో మునిభిర్మానసైః పునః ॥
తతో మాం పితరం ప్రాహ దక్షః ప్రీత్యా హి మత్సుతః ।
ప్రణిపత్య త్వయా కర్మ కార్యం వైవాహికం విభో॥
బాఢమిత్యహ ముప్యుక్త్వా ప్రహృష్టేనాం తరాత్మనా ।
సముత్థాయ తతఽ కార్షంతత్కార్య మఖిలం తథా ॥
తతశ్శుభే ముహూర్తే హి లగ్నే గ్రహ బలాన్వితే ।
సతీం నిజసుతాం దక్షో దదౌ హర్షేణ శంభవే॥

పూజ్యులగు మహర్షులతో కూడియున్న వారికి యథా యోగ్యమగు పూజను చేసి దక్షుడు మరల నా మానసపుత్రులగు మునులతో సంప్రదించెను (30). తరువాత నా కుమారుడు ఆ దక్షుడు ప్రీతితో తండ్రియగు నాతో 'ప్రభో! వివాహ కర్మను నీవే జరిపింపుము' అని పలికి ప్రణమిల్లెను(31). నేను కుడా సంతసిల్లిన అంతః కరణము గలవాడనై, సరే అని పలికి, లేచి ఆ కార్యమునంతనూ నిర్వర్తించితిని (32). అపుడు శుభ ముహూర్తము నందు గ్రహబలముతో కూడిన లగ్నములో దక్షుడు ఆనందముతో తన కుమార్తె యగు సతిని శంభునకిచ్చెను (33).

ఉద్వాహ విధినా సోఽపి పాణిం జగ్రా హ హర్షితః ।
దాక్షాయణ్యా వరత నోస్తదానీం వృషభ ధ్వజః ॥
అహం హరిస్స్య దాద్యావై మునయశ్చ సురా గణాః ।
నేముస్సర్వే సంస్తుతిభి స్తో షయామా సురీశ్వరమ్ ॥
సముత్సవో మహానాసీన్నృత్యగాన పురస్సరః ।
ఆనందం పరమం జగ్ముస్సర్వే మునిగణాస్సురాః ॥
కన్యా దత్వా కృతార్థోఽ భూత్తదా దక్షో హి మత్సుతః ।
శివా శివౌ ప్రసన్నౌ చ నిఖిలం మంగలాలయమ్ ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయం ద్వితీయే
సతీ ఖండే కన్యాదాన వర్ణనం నామ అష్టాదశోఽధ్యాయః ॥

అపుడా వృషభ ధ్వజుడు ఆనందించి యథావిధిగా వివాహ కర్మను అనుష్ఠించి సుందరి యగు దాక్షాయణితో పాణి గ్రహణమును చేసెను (34). నేను, విష్ణువు, నీవు, ఇతర మునులు, దేవతలు, శివగణములు అందరు ఈశ్వరునికు నమస్కరించి గొప్ప స్తుతులచే సంతోష పెట్టిరి (35). గొప్ప ఉత్సవము జరిగెను. నాట్యములు గానములు నిర్వహించబడెను. ముని గణములు, దేవతలు అందరు పరమానందమును పొందిరి (36). నా కుమారుడగు దక్షుడు ఆనాడు కన్యాదానమును చేసి కృతార్థుడాయెను. ఉమా పరమేశ్వరులు ప్రసన్నులైరి. సర్వము మంగళ నిధానమయెను (37).

శ్రీ శివ మహాపురాణములో రెండవది అగు సతీ ఖండములో కన్యాదాన వర్ణనమనే పదునెనిమిదవ అధ్యాయము ముగిసినది.

19 - సతీకల్యాణము - శివలీల

బ్రహ్మోవాచ ।

కృత్వా దక్షస్సుతా దానం యౌతకం వి విధం దదౌ ।
హరాయ సుప్రసన్నశ్చ ద్విజేభ్యో వివిదం ధనమ్ ॥
అథ శంభు ముదాగత్య సముత్థాయ కృతాంజలిః ।
సార్ధం కమలయా చేదము వాచ గరుడ ధ్వజః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుడు కన్యాదానమును చేసి శివునకు అనేక వస్తువులను సారెగా నిచ్చి, మిక్కిలి ప్రసన్నుడై వివిధ సంపదలను బ్రాహ్మణులకు ఇచ్చెను (1). అపుడు గరుడ ధ్వజుడు విష్ణువు లక్ష్మీదేవితో గూడి శివుని వద్దకు వచ్చి దోసిలి యొగ్గి ఇట్లు పలికెను.

విష్ణురువాచ ।

దేవదేవ మహాదేవ కరుణా సాగర ప్రభో ।
త్వం పితా జగతాం తాత సతీ మాతాఖిలస్య చ ॥
యువాం లీలావతా రౌవై సతాం క్షేమాయ సర్వదా ।
ఖలానాం నిగ్రహార్థాయ శ్రుతిరేషా సనాతనీ ॥
స్నిగ్ధ నీలాంజన శ్యామ శోభయా శోభసే హర।
దాక్షాయణ్యా యథా చాహం ప్రతిలోమేన పద్మయా ॥
దేవానాం వా నృణాం రక్షాం కురు సత్యానయా సతామ్ ।
సంసార సారిణాం శంభో మంగలం సర్వదా తథా ॥
య ఏనాం సాభిలాషో వై దృష్ట్వా శ్రుత్వాథనా భవేత్ ।
తం హన్యాస్సర్వ భూతేశ విజ్ఞప్తిరితి మే ప్రభో ॥

విష్ణువు ఇట్లు పలికెను-

దేవదేవా! మహాదేవా! కరుణా సముద్రా! హే ప్రభో! తండ్రీ! ఈ జగతలన్నిటికీ నీవు తండ్రి(ౕ)ివి. సతి తల్లి (3). మీరు సర్వదా సత్పురుషుల క్షేమము కొరకు, దుష్టుల నిగ్రహము కొరకు లీలచే అవతరించెదరని సనాతనమగు వేదము వక్కాణించుచున్నది (4). హే హరా! చిక్కని నల్లని కాటుక వలె శ్యామ వర్ణముతో శోభిల్లు సతితో గూడి యున్న గౌరవర్ణము గల నీవు, గౌరవర్ణము గల లక్ష్మితో శ్యావర్ణము గల నేను వలె, శోభిల్లు చున్నావు. (5). హే శంభో! నీవు, దేవతలలో, మరియు మానవులలో గల సత్పురుషులను ఈ సతీదేవితో గూడి రక్షింపుము. ఈ సంసారములో సార భూతులగు సత్పురుషులకు సర్వదా మంగళము కలుగు గాక! (6). హే సర్వ భూతేశ్వరా! ఈమెను ఎవరైతే అభిలాషతో చూచునో, వానిని నీవు సంహరింపుము. ఇది నా విన్నపము (7).

బ్రహ్మోవాచ ।

ఇతి శ్రుత్వా వచో విష్ణోర్విహస్య పరమేశ్వరః ।
ఏవమస్త్వితి సర్వజ్ఞః ప్రోవాచ మధుసూదనమ్ ॥
స్వస్థానం హరిరాగత్య స్థిత ఆసీన్ము నీశ్వర ।
ఉత్సవం కారయామాస జుగోప చరితం చ తత్ ॥
అహం దేవీం సమ గత్య గృహ్యోక్తవిధినాఽఖిలమ్ ।
అగ్నికార్యం యథోద్దిష్టమ కార్షం చ సువిస్తరమ్ ॥
తతశ్శివా శివశ్చైవ యథావిధి ప్రహృష్టవత్ ।
అగ్నేః ప్రదక్షిణం చక్రే మదాచార్య ద్విజాజ్ఞయా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

విష్ణువు యొ ఈ మాటను విని సర్వజ్ఞుడగు పరమేశ్వరుడు నవ్వి. 'అటులనే ఆగాక!' అని మధు సూదనునితో పలికెను (8). ఓ ముహర్షీ! అప్పుడు విష్ణువు తన స్థానమునకు తిరిగి వచ్చి, ఉత్సవమును చేయించెను. మరియు ఆ వృత్తాంతమును రహస్యముగా నుంచెను (9). నేను గృహ్యా సూత్రములో చెప్పిన విధముగా హోమాది కార్యములనన్నిటినీ విస్తారముగా యథావిధిగా సతీ శివులచే చేయించితిని (10). అపుడు సతీ శివులు ఆనందించి, ఆచార్యుడనగు నేను, మరియు ఇతర బ్రాహ్మణులు ఆజ్ఞాపించగా యథావిధిగా అగ్ని ప్రదక్షిణమును చేసిరి (11).

తదా మహోత్స వస్తత్రాద్భుతోఽ భూద్విజ సత్తమ।
సర్వేషాం సుఖదం వాద్యం గీతనృత్య పురస్సరమ్ ॥
తదానీ మద్భుతం తత్ర చరితం సమభూదితి ।
సువిస్మయకరం తాత తచ్ఛృణు త్వం వదామి తే ॥
దుర్ జ్ఞేయా శాంభవీ మాయా తయా సంమోహితం జగత్ ।
సచరాచర మత్యంతం దేవాసుర మానుషమ్ ॥
యోఽహం శంభుం మోహయితుం పురైచ్ఛం కపటేన హ ।
మాం చ తం శంకరస్తాత మోహయా మాస లీలయా॥

ఓ ద్విజ శ్రేష్ఠా! అపుడచట అద్భుతమగు మహోత్సవము ప్రవర్తిల్లెను. దానిలోని వాద్యములు, గీతములు, నృత్యములు సర్వులకు సుఖమును కలిగించెను (12). అపుడచట అత్యాశ్చర్యకరమైన అద్భుత వృత్తాంతము ఘటిల్లెను. వత్సా! దానిని నీకు చెప్పెదను. వినుము (13). శంభు మాయను తెలియుట మిక్కిలి కష్టము. ఆ మాయ చే జగత్తు పూర్తిగా మోహంపబడి యున్నది. దేవతలు, రాక్షసులు, మనుష్యులుతో సహా చరాచర జగత్తు ఆ మాయచే మిక్కిలి మోహమును చెందియున్నది (14). పూర్వము నేను కపటో పాయముచే శంభుని మోహింపజేయు గోరితిని వత్సా! అట్టి నన్ను శంకరుడు అవలీలగా మోహింపజేసెను.

ఇచ్ఛేత్స రాపకారం యస్య తస్యైవ భవేద్ధ్రువమ్।

ఇతి మత్వాపకారం నో కుర్యాదన్యస్య పూరుషః ॥

ప్రదక్షిణాం ప్రకుర్వంత్యా వహ్నే స్సత్యాః పద ద్వయమ్ ।

అవిర్భ భూవ వసనాత్తద ద్రాక్ష మహం మునే ॥

మదనా విష్టచే తాశ్చ భూత్వాంగాని వ్యలోకయం।

అహం సత్యా ద్విజశ్రేష్ఠ శివమాయా విమోహితః ॥

యథా యథాహం రమ్యాణి వ్యైక్షమంగాని కౌతుకాత్ ।

సత్యా బభూవ సమ్మృష్టః కామార్తో హి తథా తథా॥

ఇతరులకు ఎవరు అపకారమును, తలబెట్టెదరో, అది వారికే జరుగుట నిశ్చయము. ఈ సత్యము నెరింగి మానవుడు ఇతరులకు అపకారమును చేయరాదు (16). ఓ మహర్షీ! సతీదేవి అగ్నికి ప్రదక్షిణమును చేయు చుండగా చీర తొలగి ఆమె పాదములు రెండు కనబడ జొచ్చినవి. నేను వాటిని చూచితిని (17). ఓ ద్విజ శ్రేష్ఠా శివమాయచే విమోహితుడనైన నేను మన్మథునిచే ఆవేశింపబడిన మనస్సు గలవాడనై సతీ దేవి యొక్క అంగములను చూచితిని. నేను సతీదేవి యొక్క అంగములను హర్షముతో ఉత్కంఠతో చూచు చుండగా, నాలోని కామవేదన అధికము కాజొచ్చెను.

అహమేవం తథా దృష్ట్వా దక్షజాం చ పతివ్రతామ్ ।

స్మరావిష్టమనే వక్త్రం ద్రష్టుకామోఽ భవం మునే ॥

న శంభోర్లజ్జయా వక్త్రం ప్రత్యక్షం చ విలోకితమ్।

న చ సా లజ్జ యావిష్టా కరోతి ప్రకటం ముఖమ్ ॥

తతస్తద్దర్శనార్థాయ సదుపాయం విచారయన్ ।

ధూమ్ర ఘోరేణ కామార్తోఽ కార్షం తచ్చ తతః పరమ్ ॥

ఆర్ద్రేంధనాని భూరీణి క్షిప్త్వా తత్ర విభావసౌ।

స్వల్పా జ్యాహుతి విన్యాసా దార్ద్రద్రవ్యోద్భవ స్తథా ॥

ఓ మహర్షీ! చేయగా దాక్షాయణిని నేను ఈ తీరున చూచి మన్మథునిచే ఆవేశిం◌ంపబడిన మనస్సు గలవాడనై ఆమె ముఖమును చూడగోరితిని (20). నేను సిగ్గుచే శంభుని ముఖమును ప్రత్యక్షముగా చూడలేదు. ఆమె సిగ్గుచే తన ముఖమును కనబడ కుండునట్లు కప్పు కొని యుండెను (21). ఆమె ముఖమును చూచే మంచి ఉపాయమును గూర్చి నేను ఆలోచించితిని. ఘోరమగు పాప ప్రభావముచే నేను కామ పీడితుడనై అపడొక పనిని చేసితిని (22). అచట అగ్ని యందు పచ్చి కర్రలను అధికముగను, ఆజ్యాహుతిని అల్పముగను వేసి తడి ద్రవ్యము అధికముగ నుండునట్లు చేసితిని (23).

ప్రాదుర్భూతస్తతో ధూమో భూయాంస్తత్ర సమంతతః ।
తాదృగ్ యేన తమో భూతం వేదీ భూమి వినిర్మితమ్ ॥
తతో ధూమాకులే నేత్రే మహేశః పరమేశ్వరః ।
హస్తాభ్యాం ఛాదయామాస బహులీలాకరః ప్రభుః ॥
తతో వస్త్రం సముత్ క్షిప్య సతీవక్త్రమహం మునే ।
అవేక్షం కిల కామార్తః ప్రహృష్టేనాంతరాత్మనా ॥
ముహుర్ముహు రహం తాత పశ్యామి స్మ సతీముఖమ్ ।
అథేంద్రియ వికారం చ ప్రాప్తవానస్మి సోఽవశః ॥

అపుడు అచట అంతటా పొగ అధికముగా వ్యాపించి, వేది సమీప భూమి అంతయూ చీకటి నిండినట్లు ఆయెను (24). అపుడు పరమేశ్వరుడగు మహేశ్వరుడు పొగతో నిండిన కళ్లను రెండు చేతులతో మూసుకొనెను. ఆ ప్రభువు అనేక లీలలను ప్రదర్శించును గదా! (25). ఓ మహర్షీ! అపుడు నేను వస్త్రమును పైకి తీసి సతీ దేవి ముఖమును సంతోషముతో నిండిన మనస్సు గలవాడనై చూచి కామ పీడితుడనైతిని (26). వత్సా! నేను సతీదేవి ముఖమును అనేక పర్యాయములు చూచి ఇంద్రియ వికారమును పొందితిని. నా మనస్సు నా వశములో లేకుండెను (27).

మమ రేతః ప్రచస్కంద తతస్తద్వీక్షణా ద్ధ్రుతమ్ ।
చతుర్బిందు మితం భూమౌ తుషారచయ సంనిభమ్ ॥
తతోఽహం శంకితో మౌనీ తత్క్షణం విస్మితో మునే ।
ఆచ్ఛాదయే స్మ తద్రేతో యథా కశ్చిద్బుబోధ న ॥
అథ తద్భగవాన్ శంభుర్ జ్ఞాత్వా దివ్యేన చక్షుషా ।
రేతోఽవస్కంద నాత్తస్య కోపావేత దువాచ హ ॥

ఆమెను చూచుట వలన మంచు ముద్దవలె నున్న నాల్గు బిందువుల పరిమాణము గల నా రేతస్సు భూమిపై జారిపడెను (28). ఓ మహర్షీ! నేను ఆ క్షణములో విస్మయమును చెంది భయపడినవాడనై ఏమియూ మాటలాడకుండగా, ఆ రేతస్సును ఇతరులకు కానరాకుండునట్లు కప్పి వేసితిని (29). అపుడు భగవాన్ శంభుడు దివ్యదృష్టిచే ఆ విషయమును తెలుసుకొనెను. రేతస్సేకము జరుగుటచే ఆయనకు చాల కోపము వచ్చెను. ఆయన ఇట్లు పలికెను (30).

రుద్ర ఉవాచ ।

కిమేతద్విహితం పాప త్వయా కర్మ విగర్హితమ్ ।
వివాహే మమ కాంతాయ వక్త్రం దృష్టం న రాగతః ॥
త్వం వేత్సి శంకరేణై తత్కర్మా జ్ఞాతం న కించన ।
త్రిలోక్యేఽపి న మేఽజ్ఞాతం గూఢం తస్మాత్కథం విధే ॥
యత్కించిత్త్రిషు లోకేషు జంగమం స్థావరం తథా ।
తస్యాహం మధ్యగో మూఢ తైలం యద్వత్తి లాంతకమ్ ॥

ఓరీ పాపీ! నీవిట్టి జుగుప్సితమగు కర్మను ఏల చేసితివి? నీవు వివాహములో నా భార్య యొక్క ముఖమును అనురాగముతో చూడలేదు. (31). శంకరునకు తెలియనిది ఏదియూ ఉండదని నీవు ఎరుంగుదువు. ముల్లోకములలో నైననూ నాకు తెలియని రహస్యము లేదు. హే విధే! ఇట్లు ఏల చేసితివి? (32). హే మూఢా! ఈ ముల్లోకములలో సమస్త చరాచర ప్రాణి సమూహము లోపల నేను తిలల యందు తైలము వలె వ్యాపించి యున్నాను (33).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా ప్రియవిష్ణుర్మాం తదా విష్ణువచస్స్మరన్ ।
ఇయేష హంతుం బ్రహ్మాణం శూలముద్యమ్య శంకరః ॥
శంభునో ద్యమితే శూలే మాం చ హంతుం ద్విజోత్తమ ।
మరీచి ప్రముఖాస్తే వై హాహాకారం చ చక్రిరే ॥
తతో దేవగణాస్సర్వే మునయశ్చాఖిలాస్తథా ।
తుష్టువు శ్శంకరం తత్ర ప్రజ్వలంతం భయంకరమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు ప్రియమైన వాడుగా గల శంకరుడు అపుడు ఇట్లు పలికి, విష్ణువు మాటను స్మరించి, శూలము నెత్తి బ్రహ్మను సంహరింప నుద్యమించెను (34). హే ద్విజశ్రేష్ఠా! శంభుడు శూలమునెత్తి నన్ను చంపుటకు సిద్ధపడగా, మరీచి మొదలగు వారందరు హాహాకారములను చేసిరి (35). అపుడు సర్వదేవగణములు, మునులు మరియు ఇతరులు అందరు, మండి పడుతూ భయంకరముగానున్న శంకరుని స్తుతించిరి (36).

దేవా ఊచుః ।

దేవ దేవ మహాదేవ శరణా గతవత్సల ।
బ్రహ్మాణం రక్ష రక్షేశ కృపాం కురు మహేశ్వర ॥
జగత్పితా మహేశ త్వం జగన్మాతా సతీ మతా ।
హరిబ్రహ్మాదయస్సర్వే తవ దాసాస్సుర ప్రభో ॥
అద్భుతాకృతి లీలస్త్వం తవ మాయాద్భుతా ప్రభో ।
తయా విమోహితం సర్వం వినా త్వద్భక్తి మీశ్వర ॥

దేవతలు ఇట్లు పలికిరి -

హే దేవదేవా! మహాదేవా ! నీవు శరణుజొచ్చిన వారిని ప్రేమతో రక్షించెదవు. ఈశ్వరా! బ్రహ్మను రక్షింపుము. మహేశ్వరా! దయను చూపుము (37). మహేశ్వరా! నీవు జగత్తునకు తండ్రివి. సతీదేవి జగన్మాత. హే దేవ ప్రభో! హరి బ్రహ్మాదులందరు నీకు దాసులు (38). నీ ఆకారము, నీ లీలలు అద్భుతమైనవి. హే ప్రభో! నీ మాయ అద్భుతమైనది. హే ఈశ్వరా! నీ భక్తి లేని వారినందరినీ ఆ మాయ మోహింపజేయును (39).

బ్రహ్మోవాచ ।

ఇత్థం బహుతరం దీనా నిర్జరా మునయశ్చ తే ।
తుష్టువుర్దేవ దేవేశం క్రోధావిష్టం మహేశ్వరమ్ ॥
దక్షో మైవం మైవమితి పాణి ముద్యమ్య శంకితః ।
వారయా మాస భూతేశం క్షిప్రమేత్య పురోగతః ॥
అథాగ్రే సంగతం వీక్ష్య తదా దక్షం మహేశ్వరః ।
ప్రత్యువాచా ప్రియమిదం సంస్మరన్ ప్రార్థనాం హరేః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

క్రోధావేశమును పొందిన దేవ దేవేశ్వరుడగు మహేశ్వరుని ఆ దేవతలు మరియు మునులు ఈ తీరున దీనముగా అనేక విధములుగా స్తుతించిరి (40.) దక్షుడు భీతుడై వద్దు వద్దు అని పలుకుచూ వేగముగా ముందునకురికి చేతిని పట్టుకొని భూతనాథుడగు శివుని ఆపివేసెను (41). అపుడు మహేశ్వరుడు విష్ణువు యొక్క అభ్యర్థనను స్మరించి, ముందునకు వచ్చిన దక్షుని చూచి, ఆతనిని ఉద్దేశించి ఈ అప్రియ వచనములను పలికెను (42).

మహేశ్వర ఉవాచ ।

విష్ణునా మేఽతి భక్తేన యదిదానీ ముదీరితమ్ ।
మయాప్యంగీ కృతం కర్తుం తదిహైవ ప్రజాపతే ॥
సతీం యస్యాభిలాషస్సన్ వీక్షేత వధ తం ప్రభో ।
ఇతి విష్ణువచస్సత్యం విధిం హత్వా కరోమ్యహమ్ ॥
సాభిలాషస్సతీం బ్రహ్మా కథం సమువ లోకయత్ ।
అభవత్త్యక్తరేతాస్తు తతో హన్మి కృతాగసమ్ ॥

మహేశ్వరుడిట్లు పలికెను -

ఓ ప్రజాపతీ! నాకు గొప్ప భక్తుడగు విష్ణువు నాకు ఇంతకు ముందు చెప్పిన సలహాను ఆచరించుటకు నేను అంగీకరించితిని. కాన, నేనా సలహాను ఇపుడు ఇక్కడ ఆచరణలో పెట్టెదను (43). ఓ ప్రభూ! సతిని కామనా దృష్టితో చూచు వానిని వధింపుమని విష్ణువు చెప్పియున్నాడు. నేను బ్రహ్మను వధించి ఆ మాటను సత్యము చేసెదను (44). బ్రహ్మ సతీదేవిని కామ దృష్టితో ఎట్లు చూడగల్గినాడు? పైగా రేతస్స్ఖలనము కూడ జరిగినది గనుక, ఈ పాపిని సంహరించెదను (45).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తవతి దేవేశే మహేశే క్రోధ సంకులే ।
చకింపిరే జనాస్సర్వే సదేవముని మానుషాః ॥
హాహాకారో మహానాసీదౌదాసీన్యం చ సర్వశః ।
అభూవం వికలోఽతీవ తదాహం తద్విమోహకః ॥
అథ విష్ణు ర్మహే శాతి ప్రియః కార్య విచక్షణః ।
తమేవం వాదినం రుద్రం తుష్టావ ప్రణతస్సుధీః ॥

స్తుత్వా చ వివిధైస్స్తోత్రైః శంకరం భక్త వత్సలమ్ ।
ఇదమూచే వారయంస్తం క్షిప్రం భూత్వా పురస్సరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దేవదేవుడగు మహేశ్వరుడు కోపముతో మండి పడుతూ ఇట్లు పలుకగానే దేవతలు, మునులు, ఇతరులు సర్వులు వణికి పోయిరి (46). గొప్ప హాహాకారము బయలు దేరెను. అందరు ఉదాసీనులై ఉండిరి. అపుడు నేనా ఘటనచే మోహితుడనై మిక్కిలి దుఃఖితుడనై యుంటిని (47). మహేశ్వరునకు మిక్కిలి ప్రియుడు, కార్యకుశలుడు, బుద్ధిశాలి యగు విష్ణువు అపుడు ఈ విధముగా పలుకుచున్న రుద్రునికి నమస్కరించి స్తుతించెను (48). భక్త వత్సలుడగు శంకరుని వివిధ స్తోత్రములచే స్తుతించి, విష్ణువు ముందునకు వేగముగా వచ్చి ఆ రుద్రుని వారించుచూ ఇట్లు పలికెను (49).

విష్ణురువాచ ।

విధిం న జహి భూతేశ స్రష్టారం జగతాం ప్రభుమ్ ।
అయం శరణగస్తేఽద్య శరణా గతవత్సలః ॥
అహం తేఽతి ప్రియో భక్తో భక్తరాజ ఇతీరితః ।
విజ్ఞప్తిం హృది మే మత్వా కృపాంకురు మమోపరి ॥
అన్యచ్చ శృణు మే నాథ వచనం హేతుగర్భితమ్ ।
తన్మనుష్వ మహేశాన కృపాం కృత్వా మమోపరి ॥
ప్రజాస్స్రష్టుమయం శంభో ప్రాదుర్భూతశ్చతుర్ముఖః ।
అస్మిన్ హతే ప్రజా స్రష్టా నాస్త్యన్యః ప్రాకృతోఽధునా ॥

విష్ణువు ఇట్లు పలికెను -

భూతనాథా! సృష్టికర్త, జగత్ప్రభువు అగు బ్రహ్మను సంహరించవద్దు. ఈతడీ నాడు నిన్ను శరణు పొందుచున్నాడు. నీవు శరణాగత వత్సలుడవు (50). నేను నీకు మిక్కిలి ప్రియమగు భక్తుడను. నాకు భక్తరాజు అను కీర్తి గలదు. నీవు నా విన్నపమును మన్నించి నాపై దయను చూపుము (51). హే నాథా! నేను యుక్తి యుక్త మగు మరియొక్క మాటను చెప్పెదను. వినుము. మహేశ్వరా! నీవు నాపై దయచేసి నా మాటను మన్నింపుము (52). హే శంభో! ఈ నాల్గు మోముల బ్రహ్మ ప్రజలను సృష్టించుటకై ఆవిర్భవించినాడు. ఈయనను సంహరించినచో మరియొక సృష్టికర్త ఉండడు. మరియొక సృష్టికర్తను నీవిదివరలో సృష్టించలేదు (53).

సృష్టి స్థిత్యంత కర్మాణి కరిష్యామః పునః పునః ।
త్రయో దేవా వయం నాథ శివరూప త్వదాజ్ఞయా ॥
ఏతస్మిన్నిహతే శంభో కస్తత్కర్మ కరిష్యతి ।
తస్మాన్న వధ్యో భవతా సృష్టికృల్లయకృద్విభో ॥
అనేనైవ సతీ కన్యా దక్షస్య చ శివా విభో ।
సదుపాయేన వై భార్యా భవదర్థే ప్రకల్పితా ॥

హే నాథా! శివ రూపములో నున్న నీ ఆజ్ఞచే మనము త్రిమూర్తులము సృష్టి స్థితి లయ కర్మలను మరల మరల చేయు చుందుము (54). హే శంభో! ఈ బ్రహ్మను సంహరించినచో, ఆ సృష్టి కర్మను ఎవరు చేసెదరు? హే లయకర్తా! హే ప్రభో! కావున నీవు సృష్టి కర్త యగు ఈతనిని సంహరించవలదు (55). దక్షుని కుమార్తె యగు సతీదేవి రూపములో నున్న ఉమా దేవిని, హే ప్రభో! ఈతడే మంచి ఉపాయముతో నీకు భార్య అగునట్లు వ్యవస్థను చేసినాడు (56).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య మహేశస్తు విజ్ఞప్తిం విష్ణునా కృతామ్ ।
ప్రత్యువాచాఖిలాంస్తాంశ్చ శ్రావయంశ్చ దృఢవ్రతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దృఢమగు వ్రతము గల మహేశ్వరుడు విష్ణువు చేసిన ఈ విన్నపమును విని, వారందరికి వినపడునట్లుగా, ప్రత్యుత్తరమును ఇట్లు చెప్పెను (57).

మహేశ ఉవాచ ।

దేవదేవ రమేశాన విష్ణో మత్ప్రాణ వల్లభ ।
న నివర్తయ మాం తాత వధాదస్య ఖలస్యయమ్ ॥
పూరయిష్యామి విజ్ఞప్తిం పూర్వం తేంగీకృతం మయా ।
మహాపాపకరం దుష్టం హన్మ్యేనం చతురాననమ్ ॥
అహమేవ ప్రజాస్రక్ష్యే సర్వాన్స్థి రచరా అపి ।
అన్యం స్రక్ష్యే సృష్టికరమథ వాహం స్వతేజసా ॥
హత్వైనం విధిమేవాహం స్వపణం పూరయన్ కృతమ్ ।
స్రష్టారమేకం స్రక్ష్యామీ న నివారయ మేశ మామ్ ॥

మహేశ్వరుడిట్లు పలికెను -

హే దేవదేవా ! రమాపతీ ! విష్ణూ! నీవు నాకు ప్రాణముల వలె ప్రియుడవు. వత్సా! నేనీతనిని సంహరింపబోగా నీవు నన్ను నివారించవద్దు. ఈతడు దుష్టుడు (58). పూర్వము నీవు చేసిన విన్నపమును నేను అంగీకరించితిని. దానిని ఇప్పుడు పూర్తిచేసెదను. మహాపాపమును చేసినవాడు, దుష్టుడు, నాల్గు ముఖములు గలవాడు అగు ఈ బ్రహ్మను నేను సంహరించెదను (59). స్థావర జంగమాత్మకమగు సర్వప్రాణులను నేనే సృష్టించెదను. లేదా, నా శక్తిచే మరియొక సృష్టికర్తను నేను సృష్టించెదను (60). ఈ బ్రహ్మను సంహరించి, నేను చేసిన శపథమును పూర్తిచేసి, మరియొక సృష్టికర్తను సృజించెదను. ఓ లక్ష్మీ పతీ! నీవు నన్ను నివారించకుము (61).

బ్రహ్మోవాచ ।

ఇతి తస్య వచశ్శ్రుత్వా గిరీశస్యాహ చాచ్యుతః ।

స్మిత ప్రభిన్న హృదయః పునర్నైవ మితీరయన్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

గిరీశుని ఈ మాటను విని, చిరునవ్వుతో ప్రకటమైన కరుణా హృదయము గల అచ్యుతుడు 'వద్దు' అని మరల పలుకుచూ, ఇట్లనెను (62).

అచ్యుత ఉవాచ ।

ప్రతిజ్ఞా పూరణం యోగ్యం పరస్మిన్ పురుషేఽస్తి వై ।

విచారయస్వ వధ్యేశ భవత్యాత్మని న ప్రభో ॥

త్రయో దేవా వయం శంభో త్వదాత్మానః పరా నహి ।

ఏకరూపా న భిన్నాశ్చ తత్త్వతస్సు విచారయ ॥

తతస్తద్వచనం శ్రుత్వా విష్ణో స్స్వతి ప్రియస్య సః ।

శంభురూచే పునస్తం వై ఖ్యాపయన్నాత్మనో గతిమ్ ॥

అచ్యుతుడు ఇట్లు పలికెను –

పరమ పురుషుడవగు నీవు ప్రతిజ్ఞను చెల్లించు కొనుట యోగ్యమైన విషయమే. కాని ౖ నీవు విచారించుము. హే ప్రభూ! ఈశ్వరా! తనను తాను వధించు కొనుట తగదు (63). హే శంభో! మనము త్రిమూర్తులము నీ స్వరూపులము గాన వేర్వేరు గాదు. మన స్వరూపము ఒక్కటి. ఈ తత్త్వమును నీవు విచారించుము (64). మిక్కిలి ప్రియుడగు విష్ణువు యొక్క ఆ మాటను విని అపుడా శంభుడు ఆత్మ స్వరూపమును ప్రకటింప చేయదలచి మరల ఆతనితో నిట్లనెను (65).

శంభురువాచ ।

హే విష్ణో సర్వభక్తేశ కథమాత్మా విధిర్మమ ।

లక్ష్యతే భిన్న ఏవాయం ప్రత్యక్షేణా గ్రతస్స్థితః ॥

శంభువు ఇట్లు పలికెను –

హే విష్ణో! నీవు భక్తులందరిలో శ్రేష్ఠుడవు. బ్రహ్మ నాకు ఆత్మ ఎట్లు అగును? ఈతడు నాకంటే భిన్నముగా ఎదురుగ నిలబడి ప్రత్యక్షముగ కనబడు చున్నాడు గదా! (66). **బ్రహ్మోవాచ ।**

ఇత్యాజ్ఞప్తో మహేశేన సర్వేషాం పురతస్తదా ।

ఇదమూచే మహాదేవం తోషయన్ గరుడ ధ్వజః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

మహేశ్వరునిచే ఇట్లు ఆజ్ఞాపించబడిన, గరుడ ధ్వజుడగు విష్ణువు మహాదేవుని సంతోష పెట్టుచున్న వాడై అపుడు అందరి యెదుట ఇట్లు పలికెను.

విష్ణురువాచ ।

న బ్రహ్మా భవతో భిన్నో న త్వం తస్మాత్సదాశివ ।
న వాహం భవతో భిన్నో న మత్త్వం పరమేశ్వర ॥
సర్వం జానాసి సర్వజ్ఞ పరమేశ సదాశివ ।
మన్ముఖాదఖిలాన్సర్వం సంశ్రావయితు మిచ్ఛసి ॥
త్వదాజ్ఞయా వదామీశ శృణ్వంతు నిఖిలాస్సురాః ।
మునయశ్చాపరే శైవం తత్త్వం సంధార్య స్వం మనః ॥
ప్రధానస్యా ప్రధానస్య భాగా భాగస్య రూపిణః ।
జ్యోతిర్మయస్య భాగాస్తే వయం దేవాః ప్రభోస్త్రయః ॥

విష్ణువు ఇట్లు పలికెను -

ఓ సదాశివా! బ్రహ్మ నీకంటే వేరుగాదు. నీవు ఆతని కంటె వేరు గాదు. మరియు, నేను నీకంటే వేరు గాదు. ఓ పరమేశ్వరా! నీవు నాకంటే వేరు గాదు (68). హే సర్వజ్ఞా! పరమేశా! సదాశివా! నీకంతయూ తెలియును. నీవు నా నోటిగుండా అందరికీ సర్వమును వినిపించ గోరుచున్నావు (69). ఈశా! నీ ఆజ్ఞచే శివతత్త్వమును నిలకడ అయిన మనస్సుతో చెప్పుచున్నాను. సర్వదేవతలు, మునులు, ఇతరులు వినెదరు గాక! (70). నీవు ప్రకృతి స్వరూపుడవు. ప్రకృతికి అతీతుడవు. లోకములో భిన్నముగా కనబడే సర్వము నీవే. కాని నీ యందు భేదము లేదు. మనము త్రిమూర్తులము జ్యోతిర్మయుడగు శివుని అంశములైన దేవతలము (71).

కస్త్వం కోఽహం చ కో బ్రహ్మా తవైవ పరమాత్మనః ।
అంశత్రయమిదం భిన్నం సృష్టి స్థిత్యంత కారణమ్ ॥
చింతయస్వాత్మ నాత్మానం స్వలీలా ధృతా విగ్రహః ।
ఏకస్త్వం బ్రహ్మా సగుణో హ్యంశ భూతా వయం త్రయః ॥
శిరో గ్రీవాది భేదేన యథైకస్యైవ వర్ష్మణః ।
అంగాని తే తథేశస్య తస్య భాగత్రయం హర ॥
యజ్జ్యోతిరభ్రం స్వపురం పురాణం కూటస్థమవ్యక్త మనంత రూపమ్ ।
నిత్యం చ దీర్ఘాది విశేషణాద్యైః హీనం శివస్త్వం తత ఏవ సర్వమ్ ॥

నీవెవరు? నేనెవరు? బ్రహ్మ ఎవరు? పరమాత్మయగు నీ మూడు అంశములు సృష్టిస్థితిలయ నిర్వహణ కొరకై మూడు రూపములతో వేర్వేరుగా భాసించుచున్నవి (72). నీ స్వరూపమును నీవే విచారణ చేయుము. నీవు నీ లీలచే దేహమును ధరించి యున్నావు. అద్వయ బ్రహ్మవు నీవే. సగుణ బ్రహ్మవు నీవే. మేము ముగ్గురము నీ అంశలమై యున్నాము (73). ఒకే దేహమునందు శిరస్సు, మెడ ఇత్యాది అంగములు వేర్వేరుగా నున్నవి. హే హరా! అటులనే మేము ముగ్గురము శివుని మూడు అంగములుగా నున్నాము (74). అగ్ని, మేఘము నీ నివాస స్థానములు. నీవు సనాతనుడవు. వికార రహితుడవు. అవ్యక్తుడవు. నీకు అనంతరూపములు గలవు. నీవు నిత్యుడవు. నీ యందు దీర్ఘము మొదలగు విశేషణములు లేవు. నీవు శివుడవు. సర్వము నీ నుండియే ఉద్భవించినది (75).

బ్రహ్మోవాచ ।

ఏతచ్ఛ్రుత్వా వచస్తస్య మహాదేవో మునీశ్వర ।
బభూవ సుప్రసన్నశ్చ న జఘాన స మాం తతః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే సతీ వివాహ శివలీలా వర్ణనం నామ ఏకోనవింశోఽధ్యాయః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! మహాదేవుడు అతని ఈ మాటలను విని మిక్కిలి ప్రసన్నుడాయెను. మరియు ఆయన అపుడు నన్ను సంహరించలేదు (76).

శ్రీ శివ మహాపురాణములోని రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండములో సతీ వివాహ శివలీలా వర్ణనమనే పందొమ్మిదవ అధ్యాయము ముగిసినది (19).

20 - సతి కైలాసమునకు పయనమగుట

నారద ఉవాచ ।

బ్రహ్మన్ విధే మహాభాగ శివభక్తవర ప్రభో ।
శ్రావితం చరితం శంభోరద్భుతం మంగలాయతనమ్ ॥
తతః కిమభవత్తాత కథ్యతాం శశిమౌలినః ।
సత్యాశ్చ చరితం దివ్యం సర్వాఘౌఘ వినాశనమ్ ॥

నారదుడిట్లు పలికెను -

ఓ బ్రహ్మా! విధీ! మహాత్మా! శివభక్తశ్రేష్ఠా! ప్రభూ! అద్భుతము, మంగళములకు పెన్నిధియగు శంభుని చరితమును వినిపించితివి (1). తండ్రీ! తరువాత ఏమైనది? సర్వపాప సమూహములను నశింపజేయు సతీ చంద్రశేఖరుల దివ్యచరితమును చెప్పుము.

బ్రహ్మోవాచ ।

నివృత్తే శంకరే చాస్మ ద్వధాద్భక్తాను కంపిని ।
అభవన్నిర్భయాస్సర్వే సుఖినస్సు ప్రసన్న కాః ॥
నతస్కంధాస్సంజలయః ప్రణేముర్నిఖిలాశ్చ తే ।
తుష్టువు శ్శంకరం భక్త్యా చక్రుర్జయరవం ముదా ॥
ఏతస్మిన్నేవ కాలేఽహం ప్రసన్నో నిర్భయో మునే ।
అస్తవం శంకరం భక్త్యా వివిధైశ్చ శుభస్తవైః ॥
తతస్తుష్టమనాశ్శంభుర్బహు లీలాకరః ప్రభుః ।
మునే మాం సమువాచేదం సర్వేషాం శృణ్వతాం తదా॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

భక్తులయందు దయను చూపే శంకరుడు నన్ను వధించే యత్నము నుండి నివృత్తుడు కాగా, సర్వులు భయమును వీడి సుఖమును, ప్రసన్నతను పొందిరి (3). వారందరు శిరసా ప్రణమిల్లి దోసిలి యొగ్గి శంకరుని భక్తితో స్తుతించి ఉత్సాహముతో జయధ్వానమును చేసిరి (4). ఓ మహర్షీ! అదే సమయములో నేను భయమును వీడి ప్రసన్నమగు మనస్సుతో భక్తితో వివిధ మంగళ స్తోత్రములతో శంకరుని స్తుతించితిని (5). అపుడు అనేక లీలలను ప్రదర్శించే శంభు ప్రభుడు సంతసించెను. ఓ మహర్షీ ! అపుడాయన అందరు వినుచుండగా నాతో ఇట్లనెను (6).

రుద్ర ఉవాచ ।

బ్రహ్మన్ తాత ప్రసన్నోఽహం నిర్భయస్త్వం భవాధునా ।

స్వశీర్షం స్పృశ హస్తేన మదాజ్ఞాం కు ర్వసంశయమ్ ॥

రుద్రుడిట్లు పలికెను –

ఓ వత్సా! బ్రహ్మా! నేను ప్రసన్నుడనైతిని. నీవు ఇపుడు భయమును విడనాడి, చేతితో నీతలను పట్టు కొనుము. నీవు సంశయమును వీడి నా ఆజ్ఞను పాలింపుము (7).

బ్రహ్మోవాచ ।

ఇత్యా కర్ణ్య వచశ్శంభో ర్మహు లీలాకృతః ప్రభోః ।

స్పృశన్ స్వం కం తథా భూత్వా ప్రాణమం వృషభ ధ్వజమ్ ॥

యావదేవమహం స్వం కం స్పృశామి నిజపాణినా ।

తావత్తత్ర స్థితం సద్యస్త ద్రూప వృషవాహనమ్ ॥

తతో లజ్జాపరీతం గస్థి తశ్చాహ మధోముఖః ।

ఇంద్రాద్యైరమరైస్సర్వై స్సు దృష్టస్సర్వతస్థితైః ॥

అథాహం లజ్జయా విష్టః ప్రణిపత్య మహేశ్వరమ్ ।

ప్రవోచం సంస్తుతిం కృత్వా క్షమ్యతాం క్షమ్యతామితి ॥

బ్రహ్మా ఇట్లు పలికెను –

అనేక లీలలను ప్రదర్శించే శంభుప్రభుని ఈమాటను విని, నేను నా శిరస్సును స్పృశించుచూ, అటులనే ఉండి వృషభధ్వజుని నమస్కరించితిని (8). నేను ఎంతలో నా శిరస్సును నా చేతితో స్పృశించితినో, అంతలో అచట వృషవాహనుడగు శివుని రూపము ఉండెను (9). నేను అపుడు సిగ్గుచే ముడుచుకున్న అవయవములు గలవాడనై తలవంచి నిలబడితిని. అచట అంతటా ఉన్న ఇంద్రాది దేవతలందరు స్పష్టముగా చూచినారు (10). తరువాత నేను సిగ్గుతో నిండిన వాడనై మహేశ్వరునకు ప్రణమిల్లి, చక్కనిస్తోత్రమును చేసి, 'క్షమించుము క్షమించుము' అని పలికితిని (11).

అస్య పాపస్య శుద్ధ్యర్థం ప్రాయశ్చిత్తం వద ప్రభో ।

నిగ్రహం చ తథా న్యాయం యేన పాపం ప్రయాతు మే ॥

ఇత్యుక్తస్తు మయా శంభురువాచ ప్రణతం హితమ్ ।

సుప్రసన్నతరో భూత్వా సర్వేశో భక్తవత్సలః ॥

హే ప్రభో! ఈ పాపము క్షాళితమయ్యే ప్రాయశ్చిత్తమును చెప్పుము. ఈ నా పాపము తొలగి పోవుట కొరకై, ఇంద్రియ నిగ్రహమును, వివేక బుద్ధిని ప్రసాదించుము (12). భక్తవత్సలుడగు సర్వేశ్వరునితో నేను ఇట్లు పలికి నమస్కరించగా, ఆ శంభుడు మిక్కిలి ప్రసన్నుడై ఇట్లు పలికెను (13).

శంభురువాచ ।

అనేనైవ స్వరూపేణ మదధిష్ఠితకేన హి ।
తపః కురు ప్రసన్నాత్మా మదారాధన తత్పరః ॥
ఖ్యాతిం యాస్యసి సర్వత్ర నామ్నా రుద్రశిరః క్షితౌ ।
సాధకస్సర్వ కృత్యానాం తేజో భాజాం ద్విజన్మనామ్ ॥
మనుష్యాణా మిదం కృత్యం యస్మాద్వీర్యం త్వయాఽ ధునా ।
తస్మాత్త్వం మానుషో భూత్వా విచరిష్యసి భూతలే ॥
యస్త్వాం చానేన రూపేణ దృష్ట్వా కౌ విచరిష్యతి ।
కిమేత ద్బ్రహ్మణో మూర్ధ్ని వదన్నితి పురాంతకః ॥

శంభుడు ఇట్లు పలికెను -

నేను శిరస్సును అధిష్ఠించియున్న ఈ రూపముతోనే, నీవు ప్రసన్నమగు మనస్సు గలవాడవై, నన్ను ఆరాధించుటలో నిమగ్నమై తపస్సును చేయుము (14). లో కములో సర్వత్రా నీకు రుద్ర శిరస్కుడు అను పేరు ప్రసిద్ధి గాంచ గలదు. తేజశ్శాలులగు బ్రాహ్మణులకు సర్వకార్యములను నీవు సిద్ధింపచేయ గలవు (15). నీకు జరిగిన ఈ వీర్యపతనము మానవుల లక్షణమై యున్నది. కాన నీవు మనుష్యుడవై భూలోకములో సంచరించుము (16). నీవు భూలోకములో సంచరించుచుండగా నిన్ను ఎవరు చూచెదరో, వారు 'ఇది యేమి? బ్రహ్మ శిరస్సు పై శివుడు ఉన్నాడు' అని పలికెదరు (17).

తతస్తే చేష్టితం సర్వం కౌతుకాచ్ఛ్రోష్యతీతి యః ।
పరదారకృత త్యాగాన్ముక్తిం సద్యస్స యాస్యతి ॥
యథా యథా జనశ్చైతత్కృత్యం తే కీర్తయిష్యతి ।
తథా తథా విశుద్ధిస్తే పాపస్యాస్య భవిష్యతి ॥
ఏతదేవ హి తే బ్రహ్మన్ ప్రాయశ్చిత్తం మయేరితమ్ ।
జనహాస్యకరం లోకే తవ గర్హాకరం పరమ్ ॥
ఏతచ్చ తవ వీర్యం హి పతితం వేదిమధ్య గమ్ ।
కామార్తస్య మయా దృష్టం నైతద్ధార్యం భవిష్యతి ॥

ఈ నీ వృత్తాంతమునంతనూ ఉత్సుకతతో ఎవరు విందురో, వారు పరదారయందలి రాగము అనే దోషమునుండి విముక్తులై శీఘ్రముగా మోక్షమును పొందగలరు (18). జనులు ఎంత అధికముగా నీవు చేసిన పనిని చెప్పుకొనెదరో, అంత అధికముగా నీ పాపము తొలగి శుద్ధిని పొందగలవు (19). ఓ బ్రహ్మా! నేను నీకు చెప్పే ప్రాయశ్చిత్తమిదియే. జనులు నీగురించి పరిహాసమును చేయుట, లోకములో నీపై తీవ్రమగు జుగుప్స అనునవి నీకు ప్రాయశ్చిత్తము (20). ఈ వేది మధ్యలో కామార్తుడవగు నీ వీర్యము స్ఖలించుటను నేను గమనించితిని. ఈ వీర్యము ధరింపయోగ్యము కాజాలదు (21).

చతుర్బిందుమితం రేతః పతితం యత్ క్షితౌ తవ ।
తన్మితాస్తే యదా వ్యోమ్ని భవేయుః ప్రలయంకరాః ॥
ఏతస్మిన్నంతరే తత్ర దేవర్షీణాం పురో ద్రుతమ్ ।
తద్రేతసస్సమ భవంస్తన్మితాశ్చ బలాహకాః ॥
సంవర్తక స్తథా వర్తః పుష్కరో ద్రోణ ఏవ చ ।
ఏతే చతుర్విధాస్తాత మహా మేఘా లయంకరాః ॥
గర్జంతశ్చాథ ముంచంతస్తోయా నీషచ్చి వేచ్ఛయా ।
ఫేలు ర్వ్యోమ్ని మునిశ్రేష్ఠ తోయదాస్తే కదారవాః ॥

నీరేతస్సు నాల్గు బిందువులు భూమిపై పడినవి గాన, ఆకాశమునందు ప్రలయమును సృష్టించగల నాల్గు మేఘములు పుట్టును (22). వెంటనే అచట దేవతలు, ఋషులు చూచు చుండగా ఆ రేతస్సు నుండి నాలు మేఘములు పుట్టినవి (23). వత్సా! సంవర్తకము, ఆవర్తము, పుష్కకము, ద్రోణము అనే ఈ నాలు మహామేఘములు ప్రలయమును కలిగించును (24). ఓ మహర్షీ! అమంగళ గర్జనను చేయు ఆ మేఘములు అపుడు శివుని ఇచ్ఛచే కొద్ది జలమును వర్షించుచూ, గర్జించుచూ ఆకాశమునందు విస్తరించినవి (25).

తైస్తు సంఛాదితే వ్యోమ్ని సుగర్జద్భిశ్చ శంకరః ।
ప్రశాన్ దాక్షాయణీ దేవీ భృశం శాంతోఽ భవ ద్ద్రుతమ్ ॥
అథ చాహం వీతభయ శ్శంకర స్యాజ్ఞయా తదా ।
శేషం వైవాహికం కర్మ సమాప్తి మనయం మునే ॥
పపాత పుష్ప వృష్టిశ్చ శివాశివశిరస్క యో ।
సర్వత్ర చ మునిశ్రేష్ఠ ముదా దేవగణా జ్ఞితా ॥
వాద్యమానేషు వాద్యేషు గాయమానేషు తేషు చ ।
పఠత్సు విప్రవర్యేషు వేదాన్ భక్త్యాన్వితేషు చ ॥

ఆకాశమంతయూ పెద్దగా గర్జించుచున్న ఆ మేఘములచే కప్పివేయబడెను. అపు◌ుడు దాక్షాయణీ దేవి, మరియు శంకరుడు శాసించగా వెంటనే పూర్ణమగు శాంతి నెలకొనెను (26). అపుడు నేను తొలగిన భయము కలవాడనైతిని. ఓ మహర్షీ! నేను శంకరుని ఆజ్ఞచే అపుడు మిగిలిన వివాహకర్మను పూర్తి చేయించితిని (27). సతీశివుల శిరస్సుపై, మరియు సర్వత్రా దేవగణములచే విడువ బడిన పుష్ప వృష్టి కురిసెను. ఓ మహర్షీ! దేవతలందరు ఆనందించిరి (28). వారు వాద్యములను వాయించుచూ, పాటలను పాడిరి. భక్తితో కూడిన బ్రాహ్మణ శ్రేష్ఠులు వేదములను పఠించిరి (29).

రంభాదిషు పురంధ్రీషు నృత్యమానాసు సాదరమ్ ।
మహోత్సవో మహానాసీద్దేవ పత్నీషు నారద ॥
అథ కర్మ వితానేశః ప్రసన్నః పరమేశ్వరః ।
ప్రాహ మాం ప్రాంజలిం ప్రీత్యా లౌకికీం గతిమాశ్రితః ॥

ఓ నారదా! రంభాద్యప్సరసలు శ్రద్ధతో నాట్యము చేయుచుండగా 'దేవతల భార్యలు గొప్ప ఉత్సవమును చేసుకొనిరి (30). అపుడు యజ్ఞాది కర్మలకు ప్రభువగు పరమేశ్వరుడు ప్రసన్నుడై, లోకపు పోకడను ఆశ్రయించి ప్రీతితో అంజలి ఒగ్గి నాతో నిట్లనెను (31).

ఈశ్వర ఉవాచ ।

హే బ్రహ్మన్ సుకృతం కర్మ సర్వం వైవాహికం చ యత్ ।
ప్రసన్నోఽస్మి త్వమాచార్యో దద్యాం తే దక్షిణాం చ కామ్॥
యాచస్వ తాం సురజ్యేష్ఠ యద్యపి స్యాత్సు దుర్లభా ।
బ్రూహి శీఘ్రం మహా భాగ నాదేయం విద్యతే మమ ॥

ఈశ్వరుడిట్లు పలికెను -

ఓ బ్రహ్మా! వివాహకర్మను అంతనూ ఆచార్యుడవగు నీవు చక్కగా నిర్వహించితివి. నేను ప్రసన్నుడనైతిని. నేను నీకు ఏ దక్షిణను ఈయవలెను? (32). నీవు దేవతలలో జ్యేష్ఠుడవు. దక్షిణను కోరుకొనుము. మహాత్మా! వెంటనే చెప్పుము. మిక్కిలి దుర్లభమైన దక్షిణనైననూ ఈయగలను. నేను ఈయలేనిది లేనే లేదు (33).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచ స్సోఽహం శంకరస్య కృతాంజలిః ।
మునేఽవోచం వినీతాత్మా ప్రణమ్యేశం ముహుర్ముహుః ॥
యది ప్రసన్నో దేవేశ వరయోగ్యోఽస్మ్యహం యది ।
తత్కురు త్వం మహేశాన సుప్రీత్యా యద్వదామ్యహమ్ ॥
అనే నైవ తు రూపేణ వేద్యామస్యాం మహేశ్వర ।
త్వయా స్థేయం సదైవాత్ర నృణాం పాప విశుద్ధయే ॥
యేనాస్య సన్నిధౌ కృత్వా స్వాశ్రమం శశిశేఖర ।
తపః కుర్యాం వినాశాయ స్వపాపస్యాస్య శంకర ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! శంకరుని ఈ మాటలను విని, నేను దోసిలి యొగ్గి, అనేక పర్యాయములు ఈశునకు ప్రణమిల్లి, వినయముతో కూడిన మనస్సు గలవాడనై ఇట్లు పలికితిని (34). ఓ దేవదేవా! నీవు ప్రసన్నుడవైనచో, నేను వరమునకు అర్హుడనైనచో, ఓ మహేశ్వరా! నేను చెప్ప బోవు కార్యమును నీవు ప్రీతితో చేయుము (35). మహేశ్వరా! నీవు ఇదే రూపముతో ఈ వేది యందు ఇక్కడ సర్వదా ఉన్నవాడవై మానవుల పాపములను పోగొట్టి పవిత్రులను చేయుము (36). ఓ చంద్రశేఖరా! శంకరా! నేను ఈ వేదికకు దగ్గరలో నా ఆశ్రమమును నిర్మించుకొని నేను చేసిన ఈ పాపమును నివారించు కొనుటకై తపస్సును చేసెదను (37).

చైత్రశుక్ల త్రయోదశ్యాం నక్షత్రే భగదైవతే ।
సూర్య వారే చ యో భక్త్యా వీక్షేత భువి మానవః ॥
తదైవ తస్య పాపాని ప్రయాంతు పర సంక్షయమ్ ।
వర్ధతే విపులం పుణ్యం రోగా నశ్యంతు సర్వశః ॥
యా నారీ దుర్భగా వంధ్యా కాణా రూపవివర్జితా ।
సాపి త్వద్దర్శ నాదేవ నిర్దోషా సంభవేద్ధ్రువమ్ ॥
ఇత్యాకర్ణ్య వచో మే హీ స్వాత్మ సర్వసుఖావహమ్ ।
తథాస్త్వితి శివః సాహ సుప్రసన్నేన చేతసా ॥

ఈ లోకము నందు ఏ మానవుడైతే చైత్ర శుక్ల త్రయోదశీ, ఉత్తరా నక్షత్ర యుక్త ఆదివారముల యందు నిన్ను భక్తితో దర్శించునో (38), వాని పాపములు ఆ క్షణమునందే వినాశమును పొందుగాక! ఓ హరా! వానికి పుణ్యము విస్తారముగా వర్ధిల్లి, రోగములు పూర్తిగా నశించుగాక! (39) ఏ దురదృష్ట వంతురాలగు స్త్రీ వంధ్య గాని, అంధురాలు గాని, కురూపిగాని అయి ఉండునో, ఆమె కూడా నీ దర్శన మాత్రము చేతనే నిశ్చయముగా దోషములు లేనిది అగును (40). ఈ నా మాటలను విని శివుడు తన మనస్సులో మిక్కిలి ఆనందించి, ప్రసన్నమగు మనస్సుతో 'తథాస్తు' అని పలికెను (41).

శివ ఉవాచ ।

హితాయ సర్వలో కస్య వేద్యాం తస్యాం వ్యవస్థితః ।
స్థాస్యామి సహితః పత్న్యా సత్యా త్వద్వచనాద్విధే ॥

శివుడిట్లు పలికెను -

ఓ బ్రహ్మా! నీ మాటచే సర్వలోకములకు హితమును చేయుటకై నేను నా పత్ని యగు సతీ దేవితో గూడి ఆ వేదియందు స్థిరముగా నుండగలను (42).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా భగవాంస్తత్ర సభార్యో వృషభ ధ్వజః ।
ఉవాస వేది మధ్యస్థో మూర్తిం కృత్వాంశ రూపిణీమ్ ॥
తతో దక్షం సమామంత్ర్య శంకరః పరమేశ్వరః ।
పత్న్యా సత్యా గంతుమనా అభూత్స్వ జన వత్సలః ॥
ఏతస్మిన్నంతరే దక్షో వినయావన తస్సుధీః ।
సాంజలి ర్నతకః ప్రీత్యా తుష్టావ వృషభ ధ్వజమ్ ॥
విష్ణ్వాదయస్సురాస్సర్వే మునయశ్చ గణాస్తదా ।
నత్వా సంస్తూయ వివిధం చక్రుర్జ యరవం ముదా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

భగవాన్ వృషభధ్వజుడు అచట ఇట్లు పలికి, భార్యతో గూడి వేది మధ్య యందున్న వాడై, తన అంశముతో మూర్తిని నిర్మించి అచటనే నివసించి యుండెను (43). తరువాత తన వారి యందు ప్రేమ కలిగిన శంకర పరమేశ్వరుడు

దక్షుని పిలిపించెను. ఆయన తన భార్యయగు సతీదేవితో గూడి బయలు దేరనిచ్చగించెను (44). ఆ సమయములో పండితుడగు దక్షుడు వినయముతో వంగి దోసిలి యొగ్గి నమస్కరించి వృషభ ధ్వజుని ఆనందముతో స్తుతించెను (45). అపుడు విష్ణువు మొదలగు దేవతలు, మునులు, మరియు గణములు శివునకు నమస్కరించి, అనేక భంగుల స్తుతించి, ఆనందముతో జయజయ ధ్వానములను చేసిరి (46).

ఆరోప్య వృషభో శంభుస్సతీం దక్షాజ్ఞయా ముదా ।
జగామ హిమవత్ప్ర స్థం వృషభస్థ స్స్వయం ప్రభుః ॥
అథ సా శంకరాభ్యాసే సుదతీ చారు హాసినీ ।
విరేజే వృషభస్థా వై చంద్రాంతే కాలికా యథా ॥
విష్ణ్వాదయస్సు రాస్సర్వే మరీచ్యా ద్యాస్తథర్షయః ।
దక్షోఽపి మోహితాశ్చా సీత్త థాన్యే నిశ్చలా జనాః ॥
కేచి ద్వాద్యానా దయంతో గాయంత స్సుస్వరం పరే ।
శివం శివయశశ్శుద్ధ మను జగ్ముశ్శివం ముదా ॥

శంభుడు దక్షుని ఆజ్ఞను పొంది, సతీదేవిని ఆనందముతో వృషభముపై కూర్చుండ బెట్టి, తాను కూడా దానిపై అధిష్ఠించి, ఆ ప్రభువు హిమవత్పర్వతముపై నున్న తన ఆశ్రమమునకు బయలుదేరెను (47). అపుడు అందమైన దంతములు, సుందరమగు చిరునవ్వు గల ఆ సతీదేవి వృషభముపై శంకరుని ప్రక్కన చంద్రునిలో మచ్చవలె ప్రకాశించెను (48). విష్ణువు మొదలగు దేవతలు, మరీచి మొదలగు ఋషులు, దక్షుడు మొదలగు వారందరు మోహితులైరి. మిగిలిన జనులు కదలకుండ నుండిరి (49). కొందరు వాద్యములను వాయించుచూ, మరి కొందరు ఆనందముతో మంగళకరము, శుద్ధము అగు శివుని కీర్తిని గానము చేయుచూ, శివుని వెనుక వెళ్లిరి (50).

మధ్యమార్గాద్విసృష్టో హి దక్షః ప్రీత్యాథ శంభునా ।
స్వధామ ప్రాప సగణశ్శంభుః ప్రేమసమాకులః ॥
విసృష్టా అపి విష్ణ్వా ద్యా శ్శంభునా పునరేవ తే ।
అను జగ్ము శ్శివం భక్త్యా సురాః పరమయా ముదా ॥
తైస్సర్వైస్సగణై శ్శంభుస్సత్యా చ స్వస్త్రియా యుతః ।
ప్రాప స్వం ధామ సంహృష్టో హిమవద్గిరి శోభితమ్ ॥
తత్ర గత్వాఖిలాన్దేవాన్ మునీనపి పరాంస్తథా ।
ముదా విసర్జయామాస బహు సమ్మాన్య సాదరమ్ ॥

అపుడు శివుడు మార్గ మధ్యమునుండి ప్రీతితో దక్షుని వెనుకకు పంపెను. ప్రేమతో నిండిన హృదయము గల శంభుడు గణములతో గూడి తన ధామను చేరుకొనెను (51). శివుడు విష్ణువు మొదలగు దేవతలకు వెనుకకు మరలుడని అనుజ్ఞ ఇచ్చెను. కాని వారు పరమానందముతో, భక్తి తో శివుని వెనుక వెళ్లిరి (52). శివుడు వారందరితో, తన గణములతో, మరియు తన భార్యతో గూడి

హిమవత్పర్వతమునందు ప్రకాశించే తన ధామమును ఆనందముతో చేరుకొనేను (53). అచటకు చేరిన పిదప, దేవతలను, మునులను, ఇతరులను అందరిని ఆదరముతో మిక్కిలి సన్మానము చేసి ఆనందముతో సాగనంపెను (54).

శంభుమాభాష్య తే సర్వే విష్ణ్వాద్యా ముదితాననాః ।

స్వం స్వం ధామ యయుర్నత్వా స్తుత్వా చ మునయస్సురాః ॥

శివోఽపి ముదితో త్యర్థం స్వపత్న్యా దక్షకన్యయా ।

హిమవత్ప్రస్థ సంస్థో హి విజహార భవానుగః ॥

తతస్స శంకరస్సత్యా సగణస్సూతి కృన్మునే ।

ప్రాప స్వం ధామ సంహృష్టః కైలాసం పర్వతోత్తమమ్ ॥

ఏతద్వస్సర్వ మా ఖ్యాతం యథా తస్య పురాఽ భవత్ ।

వివాహో వృషయానస్య మనుస్వాయం భువాంతరే ॥

ఆ విష్ణువు మొదలగు దేవతలు, మునులు అందరు శివునితో మాట్లాడి, నమస్కరించి, స్తుతించి, ఆనందముతో నిండిన ముఖములు గల వారై తమ తమ స్థానములకు వెళ్లిరి (55). శివుడు కూడ లోకరీతిని అనుసరించు వాడై తన భార్యయగు దాక్షాయణితో గూడి మిక్కిలి ఆనందించిన వాడై హిమవత్పర్వత మైదానములలో విహరించెను (56). జగత్కారణమగు ఆ శంకరుడు సతీ దేవితో గూడి ఆనందముగా నుండెను. ఓ మహర్షీ! కొంతకాలము తరువాత ఆయన పర్వత రాజమగు కైలాసమును చేరుకొనెను (57). స్వాయంభువ మన్వంతరములో పూర్వము వృషభవాహనుని వివాహము జరిగినది. ఆ వృత్తాంతమునంతనూ నేను మీకు చెప్పితిని (58).

వివాహ సమయే యజ్ఞే ప్రారంభే వా శృణోతి యః ।

ఏతదాఖ్యానమవ్యగ్ర స్సంపూజ్య వృషభ ధ్వజమ్ ॥

తస్యాం విఘ్నం భవేత్సర్వం కర్మ వైవాహికం చ యత్ ।

శుభాఖ్యమ పరం కర్మ నిర్విఘ్నం సర్వదా భవేత్ ॥

కన్యా చ సుఖ సౌభాగ్య శీలాచార గుణాన్వితా ।

సాధ్వీ స్యాత్పుత్రిణీ ప్రీత్యా శ్రుత్వాఖ్యాన మిదం శుభమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం సతీ ఖండే సతీ వివాహ వర్ణనం నామ వింశోఽధ్యాయః ॥

వివాహ సమయము నందు గాని, యజ్ఞ ప్రారంభము నందు గాని ఎవరైతే వృషభధ్వజుని చక్కగా పూజించి స్థిరచిత్తులై ఈ గాథను వినెదరో (59), వారికి ఆ వివాహాది శుభకర్మలన్నియూ సర్వదా నిర్విఘ్నముగా కొనసాగును (60). ఈ శుభగాథను ఆనందముతో వినే కన్య సుఖ సౌభాగ్యములతో, శీలాచారములతో, సద్గుణములతో కూడినదై పతివ్రతయై పుత్ర సంతానమును పొందును (61).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహిత యందు సతీ ఖండలో సతీ వివాహ వర్ణనమనే ఇరువదియవ అధ్యాయము ముగిసినది (20).

21 - సతీశివుల విహారము

నారద ఉవాచ ।

సమీచీనం వచస్తాత సర్వజ్ఞస్య తవానఘ ।
మహాద్భుతం శ్రుతం నో వై చరితం శివయో శ్శుభమ్ ॥
వివాహశ్చ శ్రుతస్సమ్యక్ సర్వ మోహాప కారకః ।
పరమజ్ఞాన సంపన్నో మంగలాలయ ఉత్తమః ॥
భూయ ఏవ వివిత్సా మే చరితం శివయో శ్శుభమ్ ।
తద్వర్ణయ మహా ప్రాజ్ఞ కృపాం కృత్వాఽ తులా మరమ్ ॥

నారదుడిట్లు పలికెను -

తండ్రీ ! సర్వజ్ఞుడవు, పుణ్యాత్ముడవు అగు నీ వాక్కు పవిత్రమైనది. మేము మహాద్భుతము, శుభకరమునగు ఉమాపరమేశ్వరుల చరితమును వింటిమి (1). మోహములనన్నింటినీ పోగొట్టునది, పరమ జ్ఞానముతో సంపన్నమైనది, మంగలములకు నిలయము, ఉత్తమమునగు వారి వివాహ వృత్తాంతమును చక్కగా వింటిమి (2). శివాశివుల శుభ చరితమును ఇంకనూ తెలుసు కొనవలెనని నాకు కోరిక గలదు. ఓ మహాప్రాజ్ఞా! కావున, సాటిలేని దయను చూపి శీఘ్రమే ఆ చరితమును వర్ణించుము (3).

బ్రహ్మోవాచ ।

సమ్యక్ కారుణికస్త్వైవ మునే తే విచికిత్సతమ్ ।
యదహం నోదిత స్సౌమ్య శివలీలాను వర్ణనే ॥
వివాహ్య దక్షజాం దేవీం సతీం త్రైలో క్య మాతరమ్ ।
గత్వా స్వధామ సుప్రీత్యా యదకార్షీన్ని బోధ మే ॥
తతో హరస్స స్వగణ స్వస్థానం ప్రాప్య మోదనమ్ ।
దేవ తత్ర వృషభాదవాతర దతి ప్రియాత్ ॥
యథా యోగ్యం నిజస్థానం ప్రవిశ్య స సతీసఖః ।
ముముదే తీవ దేవర్షే భవాచార కరశ్శివః ॥

బ్రహ్మ ఇట్లనెను-

ఓ మహర్షీ! హే సౌమ్యా! నీవు నన్ను శివలీలలను వర్ణించుమని ప్రేరేపించుచుంటివి. నీ ఈ సందేహము సహృదయునకు కలిగే యోగ్యమైన సందేహమే (4). ముల్లోకములకు తల్లి, దక్షునకు కుమార్తె అగు సతీదేవిని వివాహ మాడి, శివుడు తన ధామమునకు ఆనందముగా చేరి ఏమి చేసెనో చెప్పెదను. తెలుసుకొనుము (5). అపుడు శివుడు తన గణములతో గూడి ఆనందముతో తన ధామమును చేరెను. ఓ దేవర్షి! ఆయన అచట తనకు మిక్కిలి ప్రియమగు వృషభమునుండి క్రిందకు దిగెను (6). ఓ దేవర్షి! సతీదేవితో గూడి ఆ శివుడు లోకాచార ప్రవర్తకుడై తన స్థానమును యథావిధిగా ప్రవేశించి, మిక్కిలి ఆనందించెను (7).

తతో విరూపాక్ష ఇమాం ప్రాప్య దాక్షాయణీం గణాన్ ।
స్వీయాన్నిర్యాపయామాస నంద్యాదీన్ గిరి కందరాత్ ॥
ఉవాచ చైతాంస్తాన్ సర్వాన్నంద్యాదీనతి సూనృతమ్ ।
లౌకికీం రీతి మాశ్రిత్య కరుణా సాగరః ప్రభుః ॥

అపుడా ముక్కంటి దేముడు దాక్షాయణిని భార్యగా పొంది తన గణములను నంది మొదలగు వారిని తన పర్వత గుహనుండి బయటకు పంపెను (8). కరుణా సముద్రుడగు ఆ ప్రభువు నంది మొదలగు ఆ గణములతో లోకపు పోకడనను సరించి ఇట్లు పలికెను (9).

మహేశ ఉవాచ ।

యదాహం చ స్మరామ్యత్ర స్మరణాదర మానసాః ।
సమాగమిష్యథ తదా మత్పార్శ్వం మే గణా ద్రుతమ్ ॥
ఇత్యుక్తే వామదేవేన నంద్యాద్యాస్తే గణాశ్చ తే ।
మహావేగా మహావీరా నానాస్థానేషు సంయయుః ॥
ఈశ్వరోఽపి తయా సార్ధం తేషు యాతేషు విభ్రమీ ।
దాక్షాయణ్యా సమం రేమే రహస్యే ముదితో భృశమ్ ॥
కదాచిద్వన్య పుష్పాణి సమాహృత్య మనోహరామ్ ।
మాలాం విధాయ సత్యాస్తు హారస్థానే స యోజయత్ ॥

మహేశ్వరుడిట్లు పలికెను –

ఓ గణములారా! నేను మిమ్ములను ఏ కాలములో స్మరించెదనో, అపుడు నా స్మరణయందు ఆదరము గల మనస్సు గలవారై వెంటనే నా సమీపమునకు రండు (10). వామ దేవుడు ఇట్లు పలుకగా, నంది మొదలగు మహా వీరులైన ఆ గణములు మహా వేగముతో వివిధ స్థానములకు వెళ్లిరి (11). వారు వెళ్లగానే ఈశ్వరుడు తొందరపాటు గలవాడై ఆ రహస్య స్థానము నందు ఆ దాక్షాయణితో గూడి ఆనందముతో మిక్కిలి రమించెను (12). ఆయన ఒకనాడు వనము నందలి పుష్పములను దెచ్చి, అందమగు మాలను చేసి ఆమెకు హారముగా వేసెను (13).

కదాచిద్దర్పణే చైవ వీక్షంతీ మాత్మనస్సతీమ్ ।
అనుగమ్య హరో వక్త్రం స్వీయమప్యవ లో కయత్ ॥
కదాచిత్కుండలం తస్యా ఉల్లాస్యోల్లాస్య సంగతః ।
బధ్నాతి మోచయత్యేవ సా స్వయం మార్జయత్యపి ॥
సరాగౌ చరణావస్యాః పావకేనో జ్జ్వలేన చ ।
నిసర్గ రక్తౌ కురుతే పూర్ణ రాగౌ వృషధ్వజః ॥
ఉచ్చైరపి యదాఖ్యేయ మన్యేషాం పురతో బహు ।
తత్కర్ణే కథయత్యస్యా హరో ద్రష్టుం తదాననమ్ ॥

ఒకప్పుడు తన ముఖమును సతి అద్దములో చూచు కొనుచుండగా, శివుడు వెనుకగా◌ా వెళ్లి తన ముఖమును కూడ చూచుకొనెను (14). ఒకప్పుడు

శివుడు ఆమె యొక్క కుండలములను మెరియునట్లు చేసి చేసి, దగ్గరగా కూర్చుండి విడదీసి ఈయగా, ఆమే వాటిని వస్త్రముతో శుభ్రముగా చేసెడిది. అపుడాయన మరల వాటిని కూర్చెడివాడు (15). ఆమె పాదములు సహజముగా ఎర్రనివి. వాటిపై ఎర్రని లాక్షారసము అలంకరింపబడెను. ఆపై వృషభ ధ్వజుడు తన మూడవ కంటిలోని అగ్నియొక్క ప్రకాశము వాటిపై పడునట్లు చేసి, వాటి రక్తిమను పూర్ణముగా ఇనుమడింప జేసెను (16). శివుడు ఆమె ముఖమును చూచుటకై ఇతరుల యెదుట బిగ్గరగా చెప్పదగిన మాటను కూడా ఆమె చెవిలో చెప్పెడి వాడు (17).

న దూరమపి గంతాసా సమాగత్య ప్రయత్నతః ।

అను బధ్నాత నామాక్షీ పృష్ఠదేశేఽ న్యమానసామ్ ॥

అంతర్హితస్తు తత్రైవ మాయయా వృషభ ధ్వజః ।

తామాలిలింగ భీత్యా స్వం చకితా వ్యాకులాఽ భవత్ ॥

సౌవర్ణ పద్మ కలికాతుల్యే తస్యాః కుచద్వయే ।

చకార భ్రమరాకారం మృగనాభి విశేషకమ్ ॥

హారమస్యాః కు చయుగాద్వియోజ్య సహసా హరః ।

న్యయోజయచ్చ తత్రైవ స్వకరస్పర్శనం ముహుః ॥

ఆయన కొద్ది దూరము మాత్రమే వెళ్లి జాగ్రత్తగా వెనుకకు మరలి వచ్చి అన్యమనస్కురాలై కూర్చుండి యున్న ఆమె వెనుకకు వచ్చి కనులను మూసెడివాడు (18). వృషభ ధ్వజుడగు శివుడు తన మాయచే హఠాత్తుగా అదృశ్యుడై ఆమెను కౌగిలించుకోనగా, ఆమే మిక్కిలి భయమును, విస్మయమును పొంది కంగారు పడెను (19). బంగరు పద్మములను బోలిన ఆమె స్తనద్వయము నందు ఆయన కస్తూరి బొట్టుతో తుమ్మెద ఆకారమును చిత్రించెను (20). శివుడు హఠాత్తుగా ఆమె స్తనయుగము నుండి హారమును తీయుట, మరల హారమును వేయుట అను పనులను చేసి చేతితో ఆమెను పునః పునః స్పృశించెను (21).

అంగదాన్వలయానూర్మీన్ విశ్లేష్య చ పునః పునః।

తత్స్థానాత్పునరేవాసా తత్ స్థానే ప్రత్యయో జయత్ ॥

కాలికేతి సమాయాతి సవర్ణా తే సఖీ త్వియమ్ ।

యాస్య త్వస్యాస్తథేక్షంత్యాః ప్రోత్తుంగౌ సహసా కుచౌ ॥

కదాచిన్మదనోన్మాద చేతనః ప్రమథాధిపః ।

చకార నర్మ శర్మాణి తథాకృత్రి యయా ముదా ॥

ఆహృత్య పద్మ పుష్పాణి రమ్య పుష్పాణి శంకరః ।

సర్వాంగేషు కరోతి స్మ పుష్పాభరణ మాదరాత్ ॥

అంగదములను, కంకణములను, ఉంగరములను మరల మరల వాటి స్థానములనుండి విడదీసి, శివుడు వాటిని మరల అదే స్థానములో అమర్చెడి వాడు (22). కాలికా! నీతో సమానమైన వర్ణము గల ఈ నీ చెలికత్తె వచ్చు చున్నది అని శివుడు పిలిచెడి వాడు. ఆమె ఆ దిశలో చూచుచుండగా, ఆమె ఉన్నతమగు

స్తనములను దర్శించుట కొరకై అట్లు పిలిచెడి వాడు (23). ఒకప్పుడు మన్మథవికారముచే ఉన్మత్తమైన మానసము గల ఆ ప్రమథగణాధిపతి నర్మకేళి యందు ప్రీతిగల ఆమెతో గూడి ఆనందముతో నర్మకేళి యందు లగ్న మయ్యెడి వాడు (24). శంకరుడు పద్మములను, సుందరమగు పుష్పములను తెచ్చి సర్వావయవముల యందు ఆదరముతో పుష్పా భరణములను సమకూర్చేడివాడు (25).

గిరికుంజేషు రమ్యేషు సత్యా సహ మహేశ్వరః ।

విజహార సమస్తేషు ప్రియయా భక్తవత్సలః ॥

తయా వినా స్మ నో యాతి నాస్థితో న స్మ చేష్టతే ।

తయా వినా క్షణమపి శర్మ లేభే న శంకరః ॥

విహృత్య సుచిరం కాలం కైలాస గిరికుంజకే ।

అగమద్ధి మవత్ప్రస్థం సస్మార స్వేచ్ఛయా స్మరన్ ॥

తస్మిన్ ప్రవిష్ట కామే తు వసంతశ్శంకరాంతికే ।

వితస్తార నిజం భావం హార్దం విజ్ఞాయ యత్ప్ర భోః ॥

భక్తవత్సలుడగు మహేశ్వరుడు కైలాసమునందు రమ్యములైన లతా గృహములన్నింటి◌ి యందు ప్రియురాలగు సతీదేవితో గూడి విహరించెను (26). ఆయన ఆమె లేనిదే ఎచటికైననూ వెళ్లడు; ఒంటరిగా ఉండడు; ఏ పనినీ చేయడు. శంకరుడు ఆమె లేనిదే క్షణమైననూ సుఖముగా నుండలేకపోయెను (27). కైలాస పర్వత లతా గృహము లందు చిరకాలము విహరించి, శివుడు తన ఇచ్ఛచే హిమవత్పర్వతమును స్మరించి అచటకు వెళ్ళెను (28). మన్మథుడు శంకరుని సమీపమునందు ప్రవేశించగానే, వసంతుడు కూడ ఆ ప్రభువు యొక్క హృదయములోని భావమును గ్రహించి తన ప్రభావమును విస్తరించెను (29).

సర్వే చ పుష్పితా వృక్షా లతాశ్చాన్యాశ్చ పుష్పితాః ।

అంభాంసి ఫుల్ల పద్మాని సపద్మ భ్రమరాస్తథా ॥

ప్రవిష్టే తత్ర సదృశౌ వనౌ స మలయో మరుత్ ।

సుగంధి గంధ పుష్పేణ మోదకశ్చ సుగంధియుక్ ॥

సంధ్యార్ధ చంద్ర సంకాశాః పలాశాశ్చ విరేజిరే ।

కామాస్త్ర వత్సుమనసః ప్రమోదాత్పాద పాధరే ॥

బభుః పంకజ పుష్పాణి సరస్సు సకలాన్ జనాన్ ।

సమ్మోహయితు ముద్యుక్తా సుముఖీ వాయుదేవతా ॥

వృక్షములన్నియు పుష్పించినవి. లతాదులు పుష్పించినవి. సరస్సులు వికసించిన పద్మములతో నిండినవి. పద్మములు తుమ్మెదలతో శోభిల్లినవి (30). అచట వసంతస్తువు ప్రవేశించగానే, మలయమారుతము వీచెను. మంచి సువాసన గల పుష్పములు పడుటచే జలములు పరిమళ భరితములాయెను (31). సంధ్యా కాలము నందలి చంద్రుని వలె ప్రకాశించే మోదుగు పుష్పములు ఆ వృక్షములు అనే యువతుల అధరములపై వసంతుని చిహ్నములు వలె, మన్మథుని అస్త్రము వలె

రాజిల్లెను (32). సరస్సులయందు పద్మములు ప్రకాశించినవి. మెల్లగా వీచే వాయుదేవత సర్వమానవులను మోహింపజేయుటకు సంసిద్ధమగు చుండెను (33).

నాగకేశర వృక్షాశ్చ స్వర్ణవర్ణైః ప్రసూనకైః ।
బభుర్మదన కేత్వాభా మనోజ్ఞాశ్శంక రాంతికే ॥
లవంగవల్లీ సురభి గంధేనో ద్వాస్య మారుతమ్ ।
మోహయామాస చేతాంసీ భృశం కామిజనే పురా ॥
ఊరు పావక చర్పీత్సు(?) సుస్వరాశ్చూత శాలినః ।
బభుర్మదన బాణౌఘ పర్యంక మదనా వృతాః ॥
అంభాంసి మలహీనాని రేజుః పుల్లకు శాశయాః ।
మునీనామీద చేతాంసి ప్రవక్త జ్యోతిరుద్గమమ్ ॥

శంకరుని సన్నిధిలో నాగకేశర వృక్షములు బంగరువన్నె గల పుష్పములతో మన్మథుని జెండాల వలె మనోహరముగా ప్రకాశించినవి (34). లవంగముల తీగ పరిమళ గంధముచే వాయువును సువాసితము చేసి కామి జనుల మనస్సులను మిక్కిలి మోహింపజేసెను (35). మామిడి చిగుళ్లను భక్షించి మధురముగా కూయు కోయిలలు మన్మథ బాణముల సముదాయమువలె నున్న మామిడి చిగుళ్లు అనే పర్యంకములపై మన్మథపీడితములై భాసిల్లెను (36). నిర్మలములగు సరస్సులు వికసించిన పద్మములతో కూడి, ఆత్మ జ్యోతి యొక్క ప్రకాశముతో నిండియున్న మహర్షుల హృదయముల వలె ప్రకాశించెను (37).

తుషారాసూర్య రశ్మీనాం సంగమాదగమన్ ఖహిః ।
ప్రమత్తానీక్ష్యతేక్షాశ్చ (?) సలిలీ హృదయా స్తదా ॥
ప్రసన్నాస్సహ చంద్రేణ సతుషారాస్తదాఽ భవన్ ।
విభావర్యః ప్రియేణైవం కామన్య స్సుమనోహరాః ॥
తస్మిన్ కాలే మహాదేవస్సహ పత్న్యా ధరోత్తమే ।
రేమే స సుచిరం ఛందం నికుంజేషు నదీషు చ ॥
తథా తేన సమర రేజే తదా దాక్షాయణీ మునే ।
యథా హరః క్షణమపీ శాంతిం నాప తయా వినా ॥

మంచు తునకలు సూర్యరశ్మిల సంగమముచే నీరుగారిన హృదయము గలవై అంతరిక్షములోనికి ఆవిరి రూపములో ఎగసినవి (38). అపుడు రాత్రులు చంద్రునితో, మంచుతో కూడియున్నవే ప్రియునితో కూడిన అందమైన యువతులవలే నిర్మలముగా ప్రకాశించుచున్నవి (39). ఆ సమయములో మహాదేవుడు భార్యతో గూడి ఆ గొప్ప పర్వతమునందు లతా గృహములలో, మరియు నదులలో యథేచ్ఛగా చిరకాలము గమించెను (40). ఓ మహర్షీ! శివుడు ఆమె లేనిదే క్షణమైననూ శాంతముగా నుండలేక పోయెను. అదే తీరున, ఆ దాక్షాయణి కూడా ఆయనతో సమానముగా విహరించుచూ ప్రకాశించెను (41).

సంభోగవిషయే దేవీ సతీ తస్య మనః ప్రియా ।
విశతీవ హరస్యాంగే పాయయన్నివ తద్రసమ్ ॥
తస్యాః కుసుమ మాలాభిర్భూషయన్న కలాం తనుమ్ ।
స్వహస్తర చితాభిస్తు నవశర్మాకరోచ్చ సః ॥
ఆలాపై ర్వీక్షితై ర్హాస్యై స్తథా సంభాషణై ర్హరః ।
తామా దిదేశ గిరిజాం స పదీవాత్మ సంవిదమ్ ॥
తద్వక్త్ర చంద్ర పీయూష పానస్థిరతనుర్హరః ।
నానావైశేషికీం తన్వీమ వస్థాం స కదాచన ॥

సంభోగ విషయములో సతీదేవి ఆయన మనస్సునకు ప్రీతిని కలిగించెను. ఆమె శివుని దేహములో ప్రవేశించు చున్నదా యన్నట్లు, ఆయన శక్తిని ఆస్వాదించు చున్నదా యన్నట్లు ఉండెను(42). శివుడు ఆమె దేహమునంతనూ తాను స్వయముగా రచించిన పుష్పమాలలతో నూతన గృహోమా యన్నట్లు అలంకరించెను. (43). శివుడు సల్లాపములతో, చూపులతో, హాస్యములతో, మరియు ప్రసంగములతో ఆ సతీదేవికి ఆ క్షణమునందే ఆత్మ జ్ఞానమును బోధించినాడా యన్నట్లుండెను (44). ఆమె ముఖారవింద సౌందర్యమును పానము చేసి హరుడు ఆనందముగా నుండెను. ఆయన ఆ సుందరితో అనేక విశేషములతో గూడిన గార్హస్థ్యములో ప్రేమావస్థను బడసెను (45).

తద్వక్త్రాంబుజ వాసేన తత్సౌందర్యైశ్చ నర్మభిః ।
గుణైరివ మహాదంతీ బద్ధో నాన్య విచేష్టితః ॥
ఇతి హిమగిరి కుంజ ప్రస్థభాగే దరీషు ప్రతి దినమభిరేమే దక్షపుత్ర్యా మహేశః ।
క్రతుభుజపరిమాణైః క్రీడతస్తస్య జాతా దశ దశ చ సురర్షే వత్సరాః పంచ చాన్యే ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయ సతీఖండే సతీ శివ క్రీడా వర్ణనం నామ ఏక వింశోఽధ్యాయః ॥

ఆమె ముఖ పద్మము యొక్క సుగంధము చేత, ఆమె సౌందర్యములచేత, నర్మకేళుల చేత బంధింపబడిన శివునకు, త్రాళ్లచే బంధింపబడిన మహాగజమునకు వలె, ఇతర చేష్టలు లేకుండెను (46). మహేశ్వరుడు దక్షపుత్రితో గూడి ఈ తీరున హిమ వత్పర్వతమునందలి లతా గృహములలో, గుహలలో ప్రతిదినము రమించెను. ఓ దేవర్షీ! ఆయన ఇట్లు క్రీడించుచుండగా దివ్యమానముచే ఇరవై అయిదు సంవత్సరములు గడచినవి (47).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహిత యందు రెండవది యగు సతీఖండలో సతీ శివక్రీడా వర్ణనమనే ఇరువదీ ఒకటవ అధ్యాయము ముగిసినది(21).

22 - సతీ శివుల విహారము

బ్రహ్మోవాచ ।

కదాచిదథ దక్షస్య తనయా జలదాగమే ।
కైలాసక్ష్మా భృతః ప్రాహ ప్రస్థ స్థం వృషభ ధ్వజమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఒకనాడు వర్షర్తువు వచ్చినపుడు కైలాస పర్వతము యొక్క మైదానము నందు ఉన్న వృషభధ్వజునితో దాక్షాయణీ ఇట్లు పలికెను (1).

సత్యువాచ।

దేవ దేవ మహాదేవ శంభో మత్ప్రాణ వల్లభ ।
శృణు మే వచనం నాథ శ్రుత్వా తుత్కురు మానద ॥
ఘనాగమోఽయం సంప్రాప్తః కాలః పరమ దుస్సహః ।
అనేక వర్ణమే ఘౌ ఘాః సంగీతాం బరదిక్చయాః ॥
వీవాంతి వాతా హృదయం హారయంతీవ వేగినః ।
కదంబరజసా ధౌతాః పాథో బిందు వికర్షణాః ॥
మేఘనాం గర్జితైరుచ్చై ర్ధారాసారం విముంచతామ్ ।
విద్యుత్పతాజీనాం తీవ్రః క్షుణ్ణం స్యాత్మ స్య నో మనః ॥
న సూర్యో దృశ్యతే నాపీ మేఘచ్ఛన్నో నిశాపతిః ।
దివాపి రాత్రి వద్భాతి విరహి వ్యసనా కరః ॥

సతి ఇట్లు పలికెను -

దేవ దేవా ! మహాదేవా ! శంభో! నా ప్రాణప్రియా! నాథా! నా అభిమానమును రక్షింషించువాడా! నామాటను విని, అట్లు చేయుము (2). మిక్కిలి దుస్సహమగు వర్షర్తువు ఇదిగో ఆరంభమైనది. అనేక వర్ణముల మేఘముల గుంపులు గర్జనలతో దిక్కులను, ఆకాశమును నింపుచున్నవి (3). వేగము గల గాలులు కదంబ పుష్పముల రేణువులను ఎగుర గొట్టుచూ, నీటి బింద హృదయమునకు భయము కలుగునట్లు వీచు చున్నవి (4). కుండపోతగా జలమును వర్షిస్తూ, మెరుపు తీగలే పతాకములుగా కలిగి, తీవ్రమగు గర్జనలను చేయు ఈ మేఘములను చూచినచో, ఎవని మనస్సు అధికముగా కంగారు పడదు? (5). సూర్య చంద్రులు మేఘములచే కప్పబడి కనబడుట లేదు. వియోగము గల వారికీ దుఃఖమునిచ్చే ఈ కాలములో పగలు కూడ రాత్రి వలె ఉన్నది (6).

మేఘా నైకత్ర తిష్ఠంతో ధ్వనంతి పవనేరితాః ।
పతంత ఇవ లోకానాం దృశ్యంతే మూర్ధ్ని శంకర ॥
వాతాహత మహా వృక్షా నర్తంత ఇవ చాంబరే ।
దృశ్యంతే హర భ్రూణాం త్రాసదాః కాముకేప్సితాః ॥
స్నిగ్ధ నీలాంజనస్యాశు సదివౌఘస్య పృష్ఠతః ।
బలాకరాజీ వాత్యుచ్చైర్యమునా పృష్ఠ ఫేనవత్ ॥
క్ష పాక్షయేఽర్క వలయం దృశ్యతే కాలిక గతా ।
అంబుదావివ సందీప్త పావకో బడబాముఖః ॥

ఓ శంకరా! గాలిచే త్రోయబడే ఈ మేఘములు ఒకచోట స్థిరముగా నుండవు. గర్జింధ్వనించు ఈ మేఘములు, మానవుల శిరస్సుపై. పడునా యన్నట్లు కన్పట్టుచున్నవి (7). ఓ హరా! కాముకులచే కోరబడే మహావృక్షములు గాలిచే కొట్టబడినవై ఆకాశమునందు నాట్యము చేయుచున్నవే యన్నట్లు ఉన్నవి. భయస్వభావము గల వారికి, భయమును గొల్పుచున్నవి (8). దట్టని. కాటుక వలె, నల్లనైన మేఘ సమూహము వెనుక ఎత్తులో కొంగల వరుస ఎగురుచూ, యమునా నదిలోని తెల్లని నురగ వలె ప్రకాశించుచున్నది (9). నల్లని ఆకాశమునందు తెల్ల వారగనే ఉదయించే సూర్యుడు సముద్రములో మండు చున్న బడబాగ్ని వలె కన్పట్టు చున్నాడు.

ప్రారోహంతీహ సస్యానీ మందిర ప్రాంగణేష్వపి ।
కి మన్యత్ర విరూపాక్ష సస్యోద్భూతిం వదామ్యహమ్ ॥
శ్యామలై రాజితై రక్తై ర్వీశదోఽయం హిమాచలః ।
మందరాశ్రయ మేఘౌఘః పత్రైర్దుగ్ధాంబుధిర్యథా ॥
అసమ శ్రీశ్చ కుటిలం భజే యస్యాథ కింశు కాన్ ।
ఉచ్చావచాన్ కలౌ లక్ష్మీ ర్గంతా సత్యజ్య సజ్జనాన్ ॥
మందారస్తనపీలూనాం శబ్దేన హృషితా ముహుః ।
కేకాయంతే ప్రతివనే సతతం పృష్ఠ సూచకమ్ ॥

ఓ ముక్కంటీ! ఇంటి వాకిళ్ల యందు కూడా ధాన్యపు మొక్కలు మొలుచు చున్నవి. పంట చేలలో సస్యములు పెరుగు చున్నవని నేను చెప్పనేల? (11). స్వచ్ఛమైన హిమవత్పర్వతముపై నల్లని, తెల్లని, ఎర్రని మేఘములు వాలు చుండగా, ఆ పర్వతము ముందర పర్వతమున శ్రయించిన మేఘముల గుంపులతో కూడియున్న పాల సముద్రము వలె భాసించెను (12). సౌందర్యము చాల కుటిలమైనది. ఇతర పుష్పముల నన్నిటినీ వీడి కింశుక పుష్పముల నాశ్రయించినది. ఇది కలియందు లక్ష్మీదేవి సత్పురుషులను వీడి దుష్టుల నాశ్రయించి నట్లు న్నది (13). వనములన్నింటి యందు నెమళ్లు మేఘగర్జన శబ్దమును విని, చాల ఆనందించినవై కేకా ధ్వనులను నిరంతరముగా చేయుచూ పింఛమును పైకెత్తి నాట్యము చేయుచున్నవీ (14).

మేఘోత్సుకానాం మధురశ్చాతకానాం మనోహరః ।
ధారాసారశరైస్తాపం పేతుః ప్రతిపథోద్గతమ్ ॥
మేఘానాం ప్రశ్య మద్దేహో దుర్నయం కరకోత్కరైః ।
యే ఛాదయంత్యను గతాన్ మయూరాంశ్చాతకాంస్తథా ॥
శిఖిసారంగయోర్దృష్ట్వా మిత్రాదపి పరాభవమ్ ।
హర్షం గచ్ఛంతి గిరీశం విదూరమపి మానసమ్ ॥
ఏతస్మిన్విషమే కాలే నీడం కాకాశ్చ కోరికాః ।
కుర్వంతి త్వాం వినా గేహాన్ కథం శాంతి మవాప్స్యసి ॥
మహతీవాద్య నో భీతీర్మా మేఘోత్థా పినాకధృక్ ।
యతస్వ యస్మాద్వాసాయ మా చిరం వచనాన్మమ ॥

మేఘములను చూచి ఉల్లాసమును పొందే చాతక పక్షులకు ఈ వర్షము మధురము. ఈ కాలము మనోహరము, కానీ పథికులు కుండపోత వర్షము పడు చున్ననూ వియోగ తాపమును అనుభవించెదరు (15). ఈ మేఘముల పొగరును పరికించుము. ఇవి వడగళ్లతో నా దేహమును కప్పివేయు చున్నవి. నా వెంట నడచిన నెమళ్లపై, మరియు చాతకములపై వడగళ్లను వర్షించుచున్నవి (16). ఈ విషమ కాలము నందు కాకులు, చకోరములు కూడ గూళ్లను కట్టుకొను చున్నవి. కాని నీవు ఇంటిని నిర్మించలేదు. నీకు శాంతి చెట్లు లభించగలదు? (18). ఓ పినాక పాణీ! మేఘములు ఆకసములో నిండుచుండగా నాకు భయము అధికమగుచున్నది. కాన నీవు నా మాటను పాటించి ఆలస్యము లేకుండగా ఇంటిని నిర్మించే ప్రయత్నమును చేయుము (19).

కైలాసే వా హిమాద్రౌ వా మహాకాశ్యా మథ క్షితౌ ।
తత్రోపయోగ్యం సంవాసం కురు త్వం వృషభధ్వజ ॥

ఓ వృషభధ్వజా! కైలాసమునందు గాని, హిమవత్పర్వతమునందు గాని, లేదా భూమి యందు కాశీ నగరములో గాని ఉపయోగకరమైన నివాసమును నీవు నిర్మించుము (20).

బ్రహ్మోవాచ ।

ఏవముక్తస్తయా శంభుర్దాక్షాయణ్యా తథాఽసకృత్ ।
సంజహాస చ శీర్షస్థ చంద్రరశ్మిస్మితాలయమ్ ॥
అథోవాచ సతీం దేవీం స్మిత భిన్నోష్ఠ సంపుటః ।
మహాత్మా సర్వతత్త్వజ్ఞ స్తోషయన్పరమేశ్వరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ దాక్షాయణి ఇట్లు అనేక పర్యాయములు చెప్పగా, శంభుడు శిరస్సుపై నున్న చంద్రుని కాంతులు చిరునవ్వు శోభను పెంచుచుండగా నవ్వెను (21). నవ్వుచే విడివడిన పెదవుల సంపుటము కలిగిన వాడు, మహాత్ముడు, సర్వతత్త్వముల నెరింగినవాడు అగు పరమేశ్వరుడు ఆమెను సంతోషపెట్టువాడై సతీదేవితో నిట్లనెను (22).

ఈశ్వర ఉవాచః

యత్ర ప్రీత్యై మయా కార్యో వాసస్తవ మనోహరే ।
మేఘాస్తత్ర న గంతారః కదాచిదపి మత్ప్రియే ॥
మేఘా నితంబపర్యంతం సంచరంతి మహీ భృతః ।
సదా ప్రాలేయసానోస్తు వర్షాస్వపి మనోహరే ॥
కైలాసస్య తథా దేవి పాదగాః ప్రాయశో ఘనాః ।
సంచరంతి న గచ్ఛంతి తత ఊర్ధ్వం కదాచన ॥
సుమేరో ర్వా గిరే రూర్ధ్వం న గచ్ఛంతి బలాహకాః ।
జంబూ మూలం సమాసాద్య పుష్కరావర్త కాదయః ॥

ఈశ్వరుడిట్లు పలికెను-

ఓ మనోహరీ! నా ప్రియురాలా! నేను నీ కొరకై ఎచ్చోట ప్రీతితో మకామును నిర్మించెదనో, అచ్చోటకు మేఘములు ఎన్నడు వెళ్లవు (23). ఓ మనోహరీ! మేఘములు వర్షకాలము నందైననూ హిమవత్పర్వత సానువుల మధ్య వరకు మాత్రమే సంచరించును (24). ఓ దేవీ! అటులనే మేఘములు కైలాస పర్వతము వద్ద సాధారణముగా పాదముల వద్ద మాత్రమే ఉండును. అవి ఆపై ఎత్తులోనికి ఏనాడూ వెళ్లలేవు (25). మేఘములు మేరు పర్వతము యొక్క పై భాగమునకు వెళ్లవు. పుష్కరావర్తకాది మేఘములు మేరు పర్వతమును చుట్టియున్న ఖండములలో ఒకటి యగు జంబూఖండము యొక్క మూలము వరకు మాత్రమే వెళ్లును (26).

ఇత్యుక్తేషు గిరీంద్రేషు యస్యోపరి భవేద్ధి తే ।
మనోరుచిర్నివాసాయ తమాచక్ష్వ ద్రుతం హి మే ॥
స్వేచ్ఛా విహారైస్తవ కౌతుకాని సువర్ణ పక్షానిల బృందబృందైః ।
శబ్దోత్తరంగైర్మధురస్వనైస్తైః ముదోపగేయాని గిరౌ మీ మేత్థే ॥
సిద్ధాంగనాస్తే రచితాసనా భువం ఇచ్ఛంతి చైవో పహృతం సకౌతుకమ్ ।
స్వేచ్ఛావిహారే మణికుట్టిమే గిరౌ కుర్వంతి చేష్యంతి ఫలాదీ యానకైః ॥

ఇంతవరకు వర్ణించిన పర్వతములలో నీ మనస్సునకు నివాసార్థమై ఏది అభీష్టమగునో, నాకు దానిని నేను వెంటనే చెప్పుము (27). నీకు హిమవత్పర్వతము నందు యథేచ్ఛా విహారము చేయవలె ననే కుతూహలము గలదా? బంగరు రెక్కలు గల పక్షులు గుంపులుగా ఎగురు చుండగా పిల్ల గాలులు అచట వీచు చుండును. మధురమగు శబ్దములను పక్షులు చేయు చుండును. వాటితో కలసి పాటలను పాడుతూ విహరించవచ్చును (28). విమానముల యందు ఉపవిష్టలైన సిద్ధాంగనలు ఈ పర్వతమునందు మణులు పొదిగిన ప్రదేశములలో స్వేచ్ఛా విహారమును చేయగోరి భూలోకమునకు రావాలని కోరుచుందురు. వారు అచటి ఫలాదులను గోరి విమానములపై వచ్చెదరు (29).

ఫణీంద్ర కన్యా గిరి కన్యకాశ్చ యా నాగకన్యాశ్చ తురంగముఖ్యాః।
సర్వాస్తు తాస్తే సతతం సహాయం సమాచరిష్యం త్యనుమోదవిభ్రమైః ॥
రూపం తదేవ మతులం వదనం సుచారు దృష్ట్వాం గనా నిజవపుర్ని
జకాంతి సహ్యామ్ ।
హే లా నిజే వపుషి రూపగుణేషు నిత్యం కర్త్రార ఇత్యని మిషేక్షణ
చారురూపాః ॥
యా మేనకా పర్వత రాజ జాయా రూపై ర్గుణైః ఖ్యాత వతీ త్రిలోకే ।
సా చాపి తే తత్ర మనోనుమోదం నిత్యం కరిష్యత్యను నాథసాద్యైః ॥

నాగకన్యలు, గిరి కన్యలు, కిన్నర స్త్రీలు అందరు నీకు ఎల్లవేళలో అనుకూలముగా నున్న వారై ఆట పాటలతో నీకు సాహాయ్యమును చేయగలరు (30). నీ ఈ సాటిలేని రూపమును, మిక్కిలి అందమైన ముఖమును చూచిన స్త్రీలు సర్దుబాటు చేసుకోదగిన తమ దేహముల కాంతిని చూచి, స్వదేహముల యందు, రూపము నందు సదా అ సోదరమును చేయువారై, రెప్పలు వాల్చకుండగా నీ సుందర రూపమునే చూచెదరు (31). హిమవంతుని భార్య రూపములో గుణములలో ముల్లోకముల యందు ప్రసిద్ధిని గాంచినది. ఆమే కూడా నిత్యము నీకు అనుకూలమగు మాటలను పలికి నీ మనస్సునకు ఉల్లాసమును కలిగించగలదు (32).

పురం హి వర్గైగ్గిరి రాజవంద్యైః ప్రీతిం విధిన్యద్భి రుదారరూపా ।
శిక్షా సదా తే ఖలు సోఢితాపి కార్యాన్వహం ప్రీతియుతా గుణాద్యైః ॥
విచిత్రైః కోకిలాలాప మోదైః కుంజ గణావృతమ్ ।
సదా వసంత ప్రభవం గంతుమిచ్ఛ నీ కిం ప్రియే ॥
నానా బహు జలాపూర్ణ సరశ్శీత సమావృతమ్ ।
పద్మినీ శతశో యుక్తమచ లేంద్రం హిమాలయమ్ ॥
సర్వకామ ప్రదైర్వృక్షైశ్శాద్వలైః కల్పసంజ్ఞకైః ।
సక్షణం పశ్య కుసుమాన్యథాశ్వ కరిగో వ్రజే ॥

హిమవంతుడు స్వయముగా నమస్కరించ దగిన సిద్ధులు అచట తమ దర్శనము నిచ్చి ప్రీతిని కల్గించ గలరు. ఆ పర్వతము తన వివిధ గుణములచే ప్రీతిని కల్గించుటయే గాక, నీకు యోగ్యమగు అను శాసనమును కూడ ఈయ గలదు (33). ఓ ప్రియురాలా! విచిత్రములగు కోకిలల ధ్వనులచే ఆనందమును కలుగజేయునట్టియు, ఉద్యానములతో నిండి ఉన్నట్టియు, సర్వదా వసంతకాల శోభలతో ఒప్పు ఆ నగరమును చూడగోరెదవా? (34). పర్వతరాజమగు హిమాలయము నందు వందలాది పద్మములతో బహుళమగు శీత జలముతో నిండియున్న సరస్సులు అనేకము గలవు (35). కోర్కెలనన్నిటినీ ఇచ్చే పచ్చని కల్పవృక్షములను, పుష్పములను, గుర్రములను, ఏనుగులను, ఆవుల మందలను ఉత్సాహముతో చూడుము (36).

ప్రశాంత శ్వాపదగణం మునీభిర్యతి భిర్వృతమ్ ।
దేవాలయం మహామాయే నానా మృగగణైర్యుతమ్ ॥
స్ఫటికస్వర్ణ వప్రాద్యై రాజతైశ్చ విరాజితమ్ ।
మానసాదీ సరో రంగై రభితః పరిశోభితమ్ ॥
హిరణ్మయై రత్న నాలైః పంక జైర్ముకులైర్వృతమ్ ।
శిశుమారై స్తథాఽసంఖ్యైః కచ్ఛపైర్మకరైః కరైః ॥
నిషేవితం మంజులైశ్చ తథా నీలోత్పలాదిభిః ।
దేవేశి తస్మాన్ముక్తైశ్చ సర్వగంధైశ్చ కుంకుమేః ॥

ఓ మహామాయా! అచట క్రూరమృగములు కూడ ప్రశాంతముగనుండును. ఏలయన, ఆ ప్రదేశము మునులతో, యతులతో నిండియుండును (37). అచటి పర్వత సానువులు స్ఫటిక, స్వర్ణ, రజతములచే శోభిల్లును. పర్వతమంతయు మానసము ఇత్యాది సరస్సులతో ప్రకాశించును (38). అచటి పద్మముల తూడులు బంగరువి. వాటిలో మరియు మొగ్గలలో రత్నములుండును. ఆ పర్వతము శిశుమారమృగములతో, తాబేళ్లతో, మొసళ్లతో, లెక్క లేనన్నీ ఏనుగులతో ప్రకాశించును. (39). ఓ దేవేశీ ! సుందరమగు నీలో త్పలములు, ముత్యములు, సర్వసుగంధ భరితములగు పుష్పములు, కుంకుమలు ఇత్యాదులతో ఆ పర్వతము నిండియున్నదీ (40).

లసద్గంధజలై శ్శుభ్రైరాపూర్ణై స్స్వచ్ఛ కాంతిభిః ।
శాద్వలై స్తరుభి స్తుంగై స్తీరస్థై రుపశోభితమ్ ॥
నృత్యద్భిరీవ శాఖో టై ర్వర్ణ యంతం స్వసంభవమ్ ।
కామదేవైస్సారసైశ్చ మత్త రథాంగ శోభితైః ॥
మధురారావి భిరోదకారిభిర్భ్ర మరాదిభిః ।
శబ్దాయమానం చ ముదా కామోద్దీపన కారకమ్ ॥

అచట సరస్సులు పరిమళ భరితములు, స్వచ్ఛములు అగు జలములతో నిండి యుండగా, సరస్తీరములు పచ్చని గడ్డితోను, ఎత్తైన వృక్షములతోను శోభిల్లెను (41). మహావృక్షములు ఎత్తేన శాఖలయందు నృత్యము చేయు చున్నట్లుండెను. ఆ శాఖలు తమ . బీజములను విడుచుచుండును. మన్మథోద్దీపకములగు సారసపక్షులతో, మత్తెక్కిన చక్రవాక పక్షులతో (42), మధుర మగు శబ్దమును చేయుచూ ఆనందమును కలిగించే భ్రమరములతో నిండియున్న ఆ పర్వత ప్రదేశములు శబ్దమును చేయుచూ ఆనందమును కలిగించి, కామోద్దీపనమును కలిగించును (43).

వాసవస్య కుబేరస్యయమస్య వరుణస్య చ ।

అగ్నేః కోణపరాజస్య మారుతస్య పరస్య చ ॥

పురీభిః శోభిఖ శిఖరం మేరో రుచ్చై స్సురాలయమ్ ।

రంభాశచీ మేనకాదీ రంభోరు గణ సేవితమ్ ॥

కిం త్వమిచ్ఛసి సర్వేషాం పర్వతానాం హి భూభృతామ్ ।

స్సారభూతే మహారమ్యే సంహర్తుం మహాగిరౌ ॥

తత్ర దేవీ సఖియుతా సాప్సరో గణమండితా ।

నిత్యం కరిష్యతి శచీ తవ యోగ్యాం సహాయతామ్ ॥

ఇంద్ర, కుబేర, యమ, వరణ, అగ్నీ, నిర్‌ఋతి, వాయు, ఈశానుల (44) నగరములతో శోభించు శిఖరములు గలది, దేవతలకు నిలయము, రంభ, శచి, మేనక మొదలగు దేవతా స్త్రీల గణములచే సేవింపబడునదీ (45), భూభారమును మోయు పర్వతము లన్నింటిలో శ్రేష్టమైనది, మిక్కిలి సుందర మైనది అగు మేరు మహా పర్వతము నందు నీవు సంచరించ గోరుచున్నావా? (46) అచట అప్సరః స్త్రీలతో మరియు చెలికత్తెలతో కూడియున్న శచీదేవి నీకు యోగ్యమగు సాహాయ్యమును నిత్యము చేయగలదు (47).

అథవా మమ కైలాసే పర్వతేంద్రే సదాశ్రయే ।

స్థానమిచ్ఛసీ విత్తేశపురీ పరి వీరాజితే ॥

గంగా జలౌఘ ప్రయతే పూర్ణ చంద్ర సమప్రభే ।

దరీషు సానుషు సదా బ్రహ్మ కన్యా(?) ఖ్యుదీరి తే ॥

సోనా మృగగణాఇర్యుక్తే పద్మాకరశతావృతే ।

సర్వైర్గుణైశ్చ సద్భస్తు సుమేరో రపి సుందరే ॥

స్థానే ష్వేతేషు యత్రాపి తవాంతః కరణే స్పృహా ।

తం ద్రుతం మే సమాచక్ష్వ వాసకర్తాస్మి తత్ర తే ॥

లేదా, సత్పురుషులకు ఆశ్రయము, కుబేరుని నగరము సమీపములో నుండి ప్రకాశించునది(48), గంగాజల ప్రవాహముచే పవిత్రమైనది, పున్నమి నాటి చంద్రుని వలె శో భిలునది, గుహలయందు సానువుల యందు వేదఘోషతో కూడినట్టిది (49), వివిధ మృగముల గుంపులతో కూడి యున్నది, వందలాది సరస్సులతో నిండియున్నదీ, గుణములన్నీంటిలో గొప్పది యగు మేరు పర్వతము కంటే గూడా గొప్పది, సుందరమైనది అగు నా కైలాసము నందు నివసించగోరు చుంటివా? (50). ఈ స్థానములలో నీకు దేనిపై మనసు గలదో నాకు. వెంటనే చెప్పుము. నీకు నేను అచట నివాసమును ఏర్పరచెదను (51).

బ్రహ్మోవాచ ।

ఇతీరితే శంకరేణ తదా దాక్షాయణీ శనైః ।
ఇదమాహ మహాదేవం లక్షణం స్వప్రకాశనమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

శంకరుడిట్లు పలుకగా, అపుడు దాక్షాయణి మహాదేవునితో తన మనస్సులోని మాటను ప్రకటించుచూ మెల్లగా ఇట్లనెను (52).

సత్యువాచ ।

హిమాద్రావేవ వసితు మహమిచ్ఛే త్వయా సహ ।
న చిరాత్కురు సంవాసం తస్మిన్నేవ మహాగిరౌ ॥

సతీ ఇట్లు పలి కెను –

నేను నీతో గూడి హిమవత్పర్వతమునందు మాత్రమే నివసించగోరేదను: ఆ మహాపర్వతమునందే శీఘ్రముగా గృహమును నిర్మించుము (53).

బ్రహ్మో వాచ।

అథ తద్వాక్యమా కర్ణ్య హరః పరమమోహితః ।
హిమాద్రి శిఖరం తుంగం దాక్షాయణ్యా సమం యయౌ ॥
సిద్ధంగనా గణ యుత మగమ్యం చైవ పక్షి భిః ।
అగమచ్ఛి ఖరం రమ్యం సరసీవనరాజితమ్ ॥
విచిత్రరూపైః కమలై శ్శిఖరం రత్న కర్బురమ్ ।
బాలార్క సదృశం శంభు రాససాద సతీ సఖః ॥
స్ఫటి కాభ్రమయే తస్మిన్ శాద్వల ద్రుమరాజితే ।
విచిత్ర పుష్పావలీ భిస్సరసోభిశ్చ సంయుతే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

శివుడా మాటను విని మిక్కిలి మోహమును పొందిన వాడై దాక్షాయణితో గూడి ఎత్తైన హిమవత్పర్వత శిఖరమునకు వెళ్లెను (54). సిద్ధాంగన లచట గుంపులుగా నుండిరి. పక్షులు కూడా అచటకు వెళ్లలేవు. సుందరమైనది, సరస్సులతో వనములతో ఒప్పారునది (55), విచిత్ర రూపములు గల కమలములతో కూడియున్నది, రత్నముల విచిత్ర కాంతులతో ప్రకాశించునది, ఉదయించే సూర్యుని పోలియున్నదీ అగు ఆశిఖరముపై శంభుడు సతీ దేవితో గూడి చేరెను (56), ఆ శిఖరముపై మేఘములు స్ఫటికము వలె తెల్లగ నుండెను, ఆ శిఖరము పచ్చిక బీళ్లతో, చెట్లతో, వివిధమైన రంగులు గల పుష్పములతో మరియు సరస్సులతో కూడి యుండెను (57).

ప్రఫుల్ల తరుశాఖాగ్రం గుంజద్భ్రమరసేవితమ్ ।
పంకేరుహైః ప్రఫుల్లైశ్చ నీలోత్పల చయై స్తథా ॥
శోభితం చక్రవాకాద్యైః కాదంబై ర్హంసశంకుభిః ।
ప్రమత్త సారసైః క్రౌంచైః నీలచ్ఛందైశ్చ శబ్దితైః ॥
పుంస్కోకిలానాం నినదైర్మధురైర్గణ సేవితైః ।
తురంగవదనై స్సిద్ధై రప్సరో భిశ్చ గుహ్యకైః ॥
విద్యాధరీ భిర్దేవీభిః కిన్నరీభిర్విహారితమ్ ।
పురంధ్రీభిః పార్వతీభిః కన్యాభిరభి సంగతమ్ ॥

చెట్ల కొమ్మల అగ్రములు పూలతో నిండి యుండెను. వాటి చుట్టూ భ్రమరములు తిరుగుతూ శబ్దము చేయు చుండెను. పద్మములు, వికసించిన నల్ల కలువలు సరస్సులలో నిండియుండెను (58). చక్రవాకములు, కలహంసలు, హంసలు, బాతులు, మదించిన సారస పక్షులు, క్రౌంచ పక్షులు, గరుడ పక్షులు ధ్వనులను చేయుచుండెను (59). మత్త కోకిలలు మధురముగా కూయుచుండెను. ప్రమథ గణములు, కిన్నరులు, సిద్ధులు, అప్సరసలు, యక్షులు (60), విద్యాధర స్త్రీలు, దేవతా స్త్రీలు, కిన్నర స్త్రీలు అచట విహరించుచుండిరి. పర్వత వాసులైన ముత్తయిదువలు, కన్యలు అచట నివసించి యుండిరి (61).

విపంచి తాంత్రి కామత్త మృదంగ పటహాస్వనైః ।
నృత్యద్భిరప్సరోభిశ్చ కౌతుకోత్థైశ్చ శోభితమ్ ॥
దేవికా భిర్దీర్ఘికాభిర్గంధిభిస్సు సమావృతమ్ ।
ప్రఫుల్ల కుసుమైర్నిత్యం సకుంజై రుపశోభితమ్ ॥
శైలజపురా భ్యర్ణే శిఖరే వృషభధ్వజః ।
సహ సత్యా చిరం రేమే ఏవం భూతేషు శోభనమ్ ॥
తస్మిన్ స్వర్గసమే స్థానే దివ్యమానేన శంకరః ।
దశవర్ష సహస్రాణి రేమే సత్యా సమం ముదా ॥

విద్వాంసులచే వీణ, మృదంగ, పటహములు వాయించబడు చుండగా, అప్సరసలు ఉత్సాహముతో నాట్యమాడ ఆ శిఖరము శోభిల్లెను (62). అచట దేవతలు నిర్మించిన దిగుడు బావులలో నీరు పరిమళభరితమై నిండుగా నుండెను. అచటి లతా గృహములు నిత్యము వికసించిన పుష్పములతో శోభిల్లెను (63). హిమవంతుని పురమునకు సమీపములో ఈ విధముగా శోభిల్లే శిఖరమునందు వృషభధ్వజుడు సతీదేవితో గూడి చిరకాలము రమించెను (64). స్వర్గముతో సమానమైన ఆ స్థానము నందు శంకరుడు సతీదేవితో గూడి పదివేల దివ్య సంవత్సరముల కాలము ఆనందముతో విహరించెను.

స కదచిత్తతస్స్థా నా దన్య ద్యాతి స్థలం హరః ।
కదాచిన్మేరు శిఖరం దేవీ దేవవృతం సదా ॥
ద్వీపాన్నానా తథోద్యాన వనాని వసుధాతలమ్ ।
గత్వా గత్వా పునస్తత్రా భ్యేత్య రేమే సతీ సుఖమ్ ॥
న జజ్ఞే స దివా న రాత్రౌ న బ్రహ్మణి తపస్స్రమమ్ ।
సత్యాం హి మనసా శంభుః ప్రీతిమేవ చకార హ ॥

ఆ శివుడు ఒకప్పుడు ఆ స్థానము నుండి మరియొక స్థానమునకు వెళ్లాడివాడు. సర్వదా ా దేవతలతో, దేవతా స్త్రీలతో సేవింపబడే మేరు శిఖరమునకు ఆయన మరియొకప్పుడు వెళ్లెను (66). సతీదేవి అనేక ద్వీపములను, ఉద్యానములను, వనములను, భూమండలమును అనేక పర్యాయములు దర్శించి, మరల అదే స్థలమునకు మరలి వచ్చి సుఖముగా రమించేను(67). శంభునకు పగలు రాత్రి భేదము ఎరుక లేకుండెను. ఆయన పరబ్రహ్మ ధ్యానమును వీడి మనస్సును సర్వదా సతియందు నిలిపి, ఆమెను ప్రేమించెను (68).

ఏవం మహాదేవ ముఖం సత్యపశ్యత్స్మ సర్వదా ।
మహాదేవోఽపి సర్వత్ర సదా ద్రాక్షేత్సతీ ముఖమ్ ॥
ఏవమన్యోన్య సంసర్గా దనురాగమహీరుహమ్ ।
వర్ధయామాసతుః కాలీశివౌ భావాంబుసేచనైః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయ సతీ ఖండే శివాశివ విహార వర్ణనం నామ ద్వావింశోఽధ్యాయః॥

అదే తీరున సతీ దేవి సర్వదా మహాదేవుని ముఖమునే చూచెడిది. మహాదేవుడు కూడా అన్ని వేళలా అన్నింటి యందు సతీముఖమునే దర్శించెను (69). ఈ విధముగా ఆ ఉమా పరమేశ్వరులు ఒకరితో నొకరు కలిసి యుండీ ప్రేమ భావన యను జలములతో అనురాగమనే వృక్షమును వర్ధిల్ల జేసిరి (70).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీఖండలో ఉమాపరమేశ్వర విహార వర్ణనమనే ఇరువది రెండవ అధ్యాయము ముగిసినది (22).

23 - భక్తి మహిమ

బ్రహ్మోవాచ ।

ఏవం కృత్వా విహారం వై శంకరేణ చ సా సతీ ।
సంతుష్టా సాభవచ్చాతి విరాగా సమజాయత ॥
ఏకస్మిన్ దివసే దేవీ సతీ రహ సి సంగతా ।
శివం ప్రణమ్య సద్భక్త్యా న్యస్యోచ్చైః సుకృతాంజలిః ॥
సుప్రసన్నం ప్రభుం నత్వా సా దక్షతనయా సతీ ।
ఉవాచ సాంజలిర్భక్త్యా వినయావనతా తతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఈ విధముగా శంకరునితో విహరించి ఆ సతీదేవి సంతృప్తిని పొందెను. ఆమెకు గొప్ప వైరాగ్యము కూడా కలిగెను (1). ఒకనాడు సతీదేవి ఏకాంతము నందున్న శివుని వద్దకు వెళ్లి, మంచి భక్తితో చేతులు పైకెత్తి నమస్క రించెను (2). దక్షుని కుమార్తెయగు ఆ సతీదేవి దోసిలి యొగ్గి భక్తితో వినయముతో మిక్కిలి ప్రసన్నుడై యున్న ఆ ప్రభువునకు నమస్కరించి, తరువాత ఇట్లు పలికెను (3).

సత్యువాచ ।

దేవదేవ మహాదేవ కరుణాసాగర ప్రభో ।
దీనోద్ధర మహాయోగిన్ కృపాం కురు మమోపరి ॥
త్వం పరః పురుషస్స్వామీ రజస్సత్త్వతమః పరః ।
నిర్గుణస్స గుణస్సాక్షి నిర్వికారీ మహా ప్రభుః ॥
ధన్యాహంతే ప్రియా జాతా కామినీ సువిహారిణీ ।
జాతస్త్వం మే పతిస్స్వామిన్ భక్తివాత్సల్యతో హర ॥

సతీదేవి ఇట్లు పలికెను -

దేవదేవా! మహాదేవా!. కరుణా సముద్రా! ప్రభూ! దీనులనుద్ధరించువాడా! మహాయోగీ! నాపై దయను చూపుము (4). నీవు పరమ పురుషుడవు, సగుణుడవు, సాక్షీవి, వికారములు లేని వాడవు, మహా ప్రభుడవు (5). నేను నీ భార్యనై, నీతో విహరించి రమించుటచే ధన్యురాల నైతిని. ఓ హరా! భక్తుల యందు నీకు గల ప్రేమ వలననే నీవు నాకు భర్తవైనావు (6).

కృతో బహుసమా నాథ విహారః పరమస్త్వయా ।
సంతుష్టాహం మహేశాన నివృత్తం మే మనస్తతః ॥
జ్ఞాతుమిచ్ఛామీ దేవేశ పరం తత్త్వం సుఖావహమ్ ।
యేన సంసార దుఃఖాద్వై తరే జ్జీవోం జసా హర ॥
యత్ కృత్వా విషయీ జీవస్స లభేత్పరమం పదమ్ ।
సంసారీ న భవేన్నాథ తత్త్వం వద కృపాం కురు ॥

నాథా! నేను అనేక సంవత్సరములు నీతో గూడి గొప్పగా విహరించితిని. మహేశ్వరా! నాకు సంతోషము కలిగినది. నా మనస్సు ఇపుడు దానినుండీ నివృత్తమైనది (7). దేవదేవా! హరా! ఏ తత్త్వము నెరింగిన జీవుడు శీఘ్రమే సంసారదుఃఖమును దాట గలునో, అట్టి మోక్షదాయకమగు పరతత్త్వమును తెలియ గోరుచున్నాను (8). నాథా! ఏ తత్త్వముచే విషయ భోగరతుడగు జీవుడు పరమ పదమును పొంది సంసార విముక్తుడగునో, అట్టి తత్త్వమును దయచేసి చెప్పుము (9).

బ్రహ్మోవాచ ।

ఇత్యపృచ్ఛత్స్మ సద్భక్త్యా శంకరం సా సతీ మునే ।
ఆదిశక్తి ర్మహేశానీ జీవో ద్ధారాయ కేవలమ్ ॥
ఆ కర్ణ్య తదీవ స్వామీ స్వేచ్ఛయోపాత్త విగ్రహః ।
అవోచత్పరమప్రీతస్సతీం యోగవిరక్త ధీః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! ఆదిశక్తి మహేశ్వరి యగు ఆ సతి కేవలము జీవులనుద్ధరించుట కొరకై గొప్ప భక్తితో శంకరుని ఇట్లు ప్రశ్నించేను (10). తన ఇచ్ఛచే స్వీకరింపబడిన మూర్తి గలవాడు, యోగముచే విరక్తమైన బుద్ధిగలవాడు అగు శివస్వామీ ఆ మాటను విని మిక్కిలి సంతసించి సతీదేవితో నిట్లనెను (11).

శివ ఉవాచః

శృణు దేవి ప్రవక్ష్యామి దాక్షాయణి మహేశ్వరి ।
పరం తత్త్వం తదేవానుశ ముక్తో భవేద్యతః ॥
పర తత్త్వం విజానీహి విజ్ఞానం పరమేశ్వరి ।
ఉదితే స్మరణం యత్ర సోఽహం బ్రహ్మేతి శుద్ధ ధీః ॥
తద్దుర్లభం త్రిలోకేఽస్మిన్ తద్ జ్ఞాతా వీరలః ప్రియే ।
యాదృశో యస్స దా సోఽహం బ్రహ్మ సాక్షాత్పరాత్పరః ॥
తన్మాతా మమ భక్తిశ్చ భుక్తి ముక్తి ఫలప్రదా ।
సులభా మత్ప్రసాదాద్ధి నవధా సా ప్రకీర్తితా ॥

శివుడిట్లు పలికెను -

దాక్షాయణీ! మహేశ్వరీ! దేవీ! కర్మ వాసనలతో నిండి యుండు జీవుడు దేని వలన మోక్షమును పొందునో, అట్టి పరతత్త్వమును చెప్పెదను వినుము (12).

పరమేశ్వరీ! పరతత్త్వమనగా విజ్ఞానమనీ యెరుంగుము. ఆ విజ్ఞానము ఉదయించిన జ్ఞాని యొక్క శుద్ధమైన బుద్ధియందు 'నేనే బ్రహ్మను' అను స్మృతి కలుగును (13). ఈ ముల్లోకములలో ఆ జ్ఞానము దుర్లభము. ఓ ప్రియురాలా! దానిని ఎరింగిన జ్ఞానీ అరుదు. ఆతడు ఎవడైననూ, ఎట్టివాడైననూ సర్వదా నా స్వరూపుడే. ఆతడు సాక్షాత్తుగా పరాత్పర బ్రహ్మరూపుడై ఉండును (14). నా యందలి భక్తి ఆ విజ్ఞానమునకు తల్లి. భక్తి భుక్తి ముక్తులనే ఫలముల నిచ్చును, నా అను గ్రహముచే నాయందలి భక్తి తేలికగా కుదురును. ఆ భక్తి తొమ్మిది విధములని చెప్పబడినదీ (15).

భక్తౌ జ్ఞానే న భేదో హి తత్కర్తుః సర్వదా సుఖమ్ ।
విజ్ఞానం న భవత్యేవ సతి భక్తి విరో ధినః ॥
భక్తా ధీనస్సదాహం వై తత్ప్ర భావాద్గృహేష్వపి ।
నీచానాం జాతి హీనానాం యామి దేవి న సంశయః ॥
సా భక్తిర్ద్వి విధా దేవి సగుణా నిర్గుణా మతా ।
వైధీ స్వాభావికీ యా యా వరా సాత్వ వరా స్మృతా ॥

భక్తికి జ్ఞానమునకు తేడా లేదు. భక్తిని చేయు వ్యక్తికి సర్వదా సుఖము లభించును. ఓ సతీ! భక్తినీ వీరోధించు వానికి విజ్ఞానము కలుగనే కలుగదు (16). ఓ దేవీ! నేను సర్వదా భక్తులకు అధీనుడనై యుందును, భక్తి ప్రభావముచే నేను ఉచ్చ నీచ భేదము, జాతి భేదము లేకుండ సర్వుల గృహములకు వెళ్లెదను. సందేహము లేదు (17). ఓ దేవీ! ఆ భక్తి సగుణము, నిర్గుణము అని ద్వివిధముగ నున్నది. విధి విహితమై సహజముగా హృదయములో పుట్టిన భక్తి గొప్పది. దీనికి భిన్నముగా, కామనలచే ప్రేరితమై ఉదయించే భక్తి తక్కువది (18).

నైష్ఠిక్యనైష్ఠికీ భేదా ద్వి విధే ద్వివిధే హి తే ।
షడ్విధా నైష్ఠికీ జ్ఞేయా ద్వితీయేక విధా స్మృతా ॥
విహితో విహితా భేదా మనేకాం విదుర్బుధాః ।
తయోర్బహు విధత్వాచ్చ తత్త్వం త్వనత్ర వర్ణితమ్ ॥
తే నవాంగే ఉభే జ్ఞేయే వర్ణితే మునిభిః ప్రియే ।
వర్ణయామి నవాంగాని ప్రేమతశ్శృణు దక్షజే ॥
శ్రవణం కీర్తనం చైవ స్మరణం సేవనం తథా ।
దాస్యం తథార్చనం దేవి వందనం మమ సర్వదా॥
సఖ్య మత్మార్పణం చేతి నవాంగానీ విదుర్బుధాః ।

ఆ సగుణ, నిర్గుణ భక్తులు రెండు నైష్ఠికి, అనైష్ఠికి అను భేదముచే మరల ఒక్కొక్కటి రెండు రకములుగా నున్నది. నైష్ఠికీ భక్తిలో ఆరు భేదములుండగా, అనైష్ఠికీ భక్తిలో ఒకే రకము గలదని పెద్దలు చెప్పెదరు (19). ఆ సగుణ నిర్గుణ భక్తి మరల విహితము, అవిహితము అనుభేదములను కలిగి బహు భంగుల నుండునని పండితులు చెప్పెదరు. దాని తత్త్వము మరియొక చోట వర్ణింపబడినది (20). ఓ ప్రియురాలా! ఆ సగుణ నిర్గుణ భక్తులు రెండింటికీ తోమ్మిదేసి అంగములు

గలవని మునులు వర్ణించిరి. ఓ దక్షపుత్రీ! నేను ఆ నవాంగములను ప్రేమతో వర్ణించెదను వినుము (21). శ్రవణము, కీర్తనము, స్మరణము, సేవనము, దాస్యము, అర్చనము, నన్ను సర్వదా నమస్కరించుట (22), సఖ్యము, ఆత్మార్పణము అనునవి తొమ్మిది అంగములని పండితులు చెప్పెదరు.

ఉపాంగాని శివే తస్యా బహూని కథితాని వై ॥
శృణు దేవి నవాంగానాం లక్షణాని పృథక్ పృథక్ ।
మమ భక్తేర్మనో దత్వా భక్తిముక్తి ప్రదాని హి ॥
కథాదేర్నిత్య సమ్మానం యత్ర శ్రవణ ముచ్యతే ॥
హృదాకాశేన సంపశ్యన్ జన్మ కర్మాణి వై మమ ।
ప్రీత్యా చోచ్చారణం తేషా మేతత్కీర్తనముచ్యతే ॥

హే శివే! వాటికి అనేకములైన ఉపాంగములు కూడ చెప్పబడినవి (23). ఓ దేవీ! నా భక్తితి యొక్క తొమ్మిది అంగముల లక్షణములను వేర్వేరుగా చెప్పెదను. భక్తినీ ముక్తిని ఇచ్చే ఈ అంగముల లక్షణములను నీవు సమాహిత చిత్తముతో వినుము (24). భగవత్కథను నిత్యము సమ్మాన పూర్వకముగా, నమస్కార పూర్వకముగా, స్థిరాసనముపై గూర్చుండి చెవులతో గ్రోలుట శ్రవణ మనబడును (25). నా ఆవిర్భావమును, లీలలను హృదయా కాశములో దర్శించుచూ, ప్రీతితో వాటిని ఉచ్చరించుట కీర్తనమున బడును (26).

వ్యాపకం మాం దృష్ట్వా నిత్యం సర్వత్ర సర్వదా ।
నిర్భయత్వం సదా లోకే స్మరణం తదుదాహృతమ్ ॥
అరుణోదయమారభ్య సేవాకాలేం చితా హృదా ।
సదా సేవ్యాను కూల్యేన సేవనం తద్ధి గోగతైః ॥
హృదయామృత భోగేన ప్రియం దాస్య ముదాహృతమ్ ।
సదా భృత్యాను కూల్యేన విధినా మే పరాత్మనే ॥
అర్పణం షోడశానాం వై పాద్యాదీనాం తథర్చనమ్ ।
మంత్రోచ్చారణ ధ్యానాభ్యాం మనసా వచసా క్రమాత్ ॥
యదష్టాంగేన భూ స్పర్శం తద్వై వందనముచ్యతే ।

సర్వవ్యాపకుడనగు నన్ను నిత్యము సర్వత్రా దర్శించి, లోకములో సదా నిర్భయుడై ఉండుట స్మరణమని చెప్పబడినది (27). సూర్యోదయము మొదలుకొని సేవాకాలము నందు అంకిత భావముతో నిండిన హృదయముతో సర్వదా సేవకునీ వలె అనుకూలముగ నుండుటను శాస్త్రములు సేవనమని వర్ణించినవి (28). హృదయములో అమృత రూపముగా అనుభవించుచూ, భగవంతుని ప్రియునిగా భావన చేయుటకు దాస్యమని పేరు. సర్వదా భృత్యుని వలే అనుకూలముగా నున్నవాడై పరమాత్మనగు నాకు యథావిధిగా (29), పాద్యము మొదలగు షోడశోపచారములను చేయుట అర్చన మగును. వాక్కుచే యంత్రమును ఉచ్చరించి, మనస్సుచే ధ్యానించుచూ (30), అష్టాంగములచే భూమిని స్పృశించుట వందన మనబడును.

మంగలామంగలం యద్యత్కరోతీతీశ్వరో హి మే ॥
సర్వం తన్మంగలాయేతి విశ్వాసస్సఖ్యలక్షణమ్ ।
కృత్వా దేహాదికం తస్య ప్రీత్యై సర్వం తదర్పణమ్ ॥
నిర్వాహాయ చ శూన్యత్వం యత్ర దాత్మ సమర్పణమ్ ।
నవాంగానీతి మద్భక్తే ర్భుక్తిముక్తి ప్రదానీ చ ॥
మమ ప్రియాణి చాతీవ జ్ఞానోత్పత్తి కరాణి చ ।
ఉపాంగాని చ మద్భక్తేర్బహూని కథితాని వై ॥
బిల్వాది సేవనాదీని సమూహ్యాని విచారతః ।

ఈశ్వరుడు నాకు మంగళమును గాని, అమంగళమును గాని దేనిని చేసినను (31) సర్వ◌ుమును మంగళము కొరకే అనే విశ్వాసము సఖ్యము యొక్క లక్షణ మగును. దేహము మొదలగు సర్వమును భగవానుని ప్రీతి కొరకు అర్పించి (32), దేహ నిర్వహణకు యత్నించకుండనులడుట ఆత్మ సమర్పణమనబడును. నా భక్తికి సంబంధించిన ఈ తొమ్మిది అంగములు భుక్తిని ముక్తిని ఇచ్చునవి (33) మరియు నాకు మిక్కిలి ప్రియమైనవి, జ్ఞానమును కలిగించునవి. నా భక్తి యొక్క ఉపాంగములు అనేకము చెప్పబడినవి (34). బిల్వార్చన, సేవనము మొదలగు ఉపాంగములను విచారణచేసి ఊహించదగును.

ఇత్థం సాంగోపాంగ భక్తిర్మమ సర్వోత్తమా ప్రియే ॥
జ్ఞానవైరాగ్య జననీ ముక్తిదాసీ విరాజతే ।
సర్వకర్మ ఫలోత్పత్తి స్సర్వదా త్వత్సమ ప్రియా ॥
యచ్చిత్తే సా స్థితా నిత్యం సర్వదా సోఽతి మత్ప్రియః ।
త్రైలోక్యే భక్తి సదృశః పంథా నాస్తి సుఖావహః ॥
చతుర్యుగేషు దేవేశి కలౌ తు సువిశేషతః ।
కలౌ తు జ్ఞాన వైరా గ్యౌ వృద్ధరూపా నిరుత్సవౌ ॥

ఓ ప్రియురాలా! ఇట్టి అంగ, ఉపాంగములతో కూడిన భక్తి సర్వ శ్రేష్ఠము (35). జ్ఞాన వైరా◌గ్యములకు తల్లి, ముక్తి దాసిగా గలది అగు భక్తి శోభిల్లుచున్నది. సర్వ కర్మల ఫలము భక్తి నుండి ఉద్భవించును. నాకు భక్తి యందు సర్వదా నీతో సమమైన ప్రేమ గలదు (36). ఎవని హృదయములో సర్వదా భక్తి ఉండునో, వాడు సర్వదా నాకు మిక్కిలి ప్రియుడు. ముల్లోకములలో భక్తివంటి సుఖకరమగు మార్గము లేదు (37). ఓ దేవదేవీ! నాల్గు యుగములలో, విశేషించి కలియుగములో భక్తి చాలా గొప్పది. కలియుగము నందు జ్ఞానవైరాగ్యములు ఉత్సాహము లేనివై జవసత్త్వములుడిగి యుండును (38).

గ్రాహకా భావతో దేవి జాతౌ జర్జరతా మీతి ।
కలౌ ప్రత్యక్ష ఫలదా భక్తి స్సర్వయుగేష్వపి ॥
తత్ప్రభావాదహం నిత్యం తద్వశో నాత్ర సంశయః ।
యో భక్తిమాన్ పుమాంల్లోకే సదాహం తత్సహాయకృత్ ॥
విఘ్నహర్తా రిపుస్తస్య దండ్యో నాత్ర చ సంశయ ।
భక్తితో రహం దేవి కామం క్రోధపరిప్లుతః ॥
అదహం వహ్నినా నేత్ర భవేన నిజరక్షకః ।
భక్తహేలో రహం దేవి రవ్యు పర్య భవం కిల ॥
అతిక్రోధాన్వితః శూలం గృహీత్వాఽన్వజయం పురా ।

ఓ దేవీ! వాటిని స్వీకరించువారు లేక పోవుటచే అవి శిథిల మైనవి. సర్వయుగములలో, మరియు విశ్లేషించీ కలియుగములో భక్తి ప్రత్యక్ష ఫలము నిచ్చును (39). భక్తియొక్క ప్రభావము చే నేను నిత్యము భక్తికి వశుడనే ఉండుననుటలో సందేహము లేదు. లోకములో భక్తి గల పురుషునకు నేను సర్వదా సహాయమును చేసెదను (40), ఆతని విఘ్నములను నేను తొలగించి, ఆతని శత్రువును దండించెదను. సందేహము లేదు. ఓ దేవీ! భక్తుని కారణంగా నేను క్రోధముతో నిండినవాడనే నా కంటినుండి పుట్టిన అగ్నితో కాముని (41) దహించితిని. నేను నా భక్తులను రక్షించెదను. దేవీ! పూర్వము నేను భక్తుని కారణంగా సూర్యునిపై తీవ్రమగు కోపమును పొంది (42) శూలమును తీసుకొని ఆతనిని జయించితిని.

భక్త హేతో రహం దేవి రావణం సగణం క్రుధా ॥
త్యజామి స్మ కృతో నైవ పక్షపాతో హి తస్య వై ।
భక్తపాతో రహం దేవి వ్యాసం హి కుమతి గ్రహమ్ ॥
కాశ్యా న్యసారయత్ క్రోధాద్దం డయిత్వా చ నందినా ।
కిం బహూక్తేన దేవేశి భక్తా ధీన స్సదా హ్యహమ్ ॥
తత్కర్తుః పురుషస్యాతివశగో నాత్ర సంశయః ।

ఓ దేవీ! భక్తుని కారణంగా నేను పరివార సమేతుడగు రావణుని కోపము చేసి పరిత్యజించితిని (43). అతనీ విషయములో నేను పక్షపాతమును వహించలేదు. ఓ దేవీ! చెడు ఆలోచనను చేయ మొదలిడిన వ్యాసుని, నేను భక్తుని కారణంగా (44) నందిచే దండింప జేసి కాశీ నుండి బయటకు పంపించితిని. ఓ దేవదేవీ! ఇన్ని మాటలేల? నేను సర్వదా భక్తునకు అధీనుడనై ఉందును (45). భక్తిని చేయు పురుషునకు నేను మిక్కిలి వశుడనై ఉందు ననుటలో సందియము లేదు.

బ్రహ్మోవాచ ।

ఇత్థ మాకర్ణ్య భక్తేస్తు మహత్త్వం దక్షజా సతీ ॥

జ హర్షాతీవ మనసా ప్రణనామ శివం ముదా ।

పునః పప్రచ్ఛ సద్భక్త్యా తత్కాండ విషయం మనే ॥

శాస్త్రం సుఖకరం లోకే జీవో ద్ధారపరాయణమ్ ।

సయంత్ర మంత్ర శాస్త్రం చ తన్మాహాత్మ్యం విశేషతః ॥

అన్యాని ధర్మ వస్తూనీ జీవో ద్ధారకరాణి హీ ।

శంకరోఽపి తదాకర్ణ్య సతీ ప్రశ్నం ప్రహృష్టధీః ॥

వర్ణయామాస సుప్రీత్యా జీవోద్ధారాయ కృత్స్నశః ।

బ్రహ్మ ఇట్లు పలికెను –

దక్షుని కుమార్తెయగు సతీదేవి భక్తి మాహాత్మ్యమును ఈ తీరున విని (46), మనస్సులో మిక్కిలి సంతసించి, శివుని ఆనందముతో నమస్కరించెను. ఓ మహర్షీ! ఆమె గొప్ప భక్తితో భక్తికాండకు సంబంధించిన విషయమునే మరల ప్రశ్నించెను (47). లోకములో జీవులను ఉద్ధరించుటయే పరమ లక్ష్యముగా గల సుఖ దాయకమగు శాస్త్రమును గురించి, యంత్ర మంత్ర విషయముల గురించి, విశేషించి వాటి మహిమను గురించి (48), జీవులను ఉద్ధరించే ఇతర విషయముల గురించి ప్రశ్నించెను. శంకరుడు ఆ సతీ ప్రశ్నను వినీ మిక్కిలి సంతసించిన వాడై (49), సర్వజీవుల నుద్ధరించుట కొరకై ప్రీతితో సర్వమును వర్ణించెను.

తత్ర శాస్త్రం స యంత్రం హీ స పంచాంగం మహేశ్వరః ॥

విభాషే మహిమానం చ తత్తద్దైవ వరస్య వై ।

సేతిహాస కథం తేషాం భక్త మాహాత్మ్యమేవ చ ॥

సవర్ణాశ్రమ ధర్మాంశ్చ నృప ధర్మాన్ము నీశ్వర ।

సుతస్త్రీ ధర్మ మాహాత్మ్యం వర్ణాశ్రమ మనశ్వరమ్ ॥

వైద్య శాస్త్రం తథా జ్యోతిశ్శాస్త్రం జీవసుఖావహమ్ ।

సాముద్రికం పరం శాస్త్ర మన్యచ్ఛాస్త్రాణి భూరిశః ॥

కృపాం కృత్వా మహేశానో వర్ణయామాస తత్త్వతః ।

మహేశ్వరుడు యంత్ర శాస్త్రమును, పంచాంగమును (50), ఆయా శ్రేష్ఠ దేవతల మహిమను వర్ణించెను. ఓ మహర్షీ! ఇతిహాస గాథలను, భక్తుల మాహాత్మ్యమును (51) వర్ణాశ్రమ ధర్మములను, రాజ ధర్మములను, పుత్ర ధర్మములను, స్త్రీ ధర్మములను, వాటి మాహాత్మ్యమును, వినాశములేని తత్త్వమును(52), జీవులకు సుఖమును కలిగించే వైద్య శాస్త్ర, జ్యోతిశ్శాస్త్ర, సాముద్రిక శాస్త్రములను, ఇతరములైన అనేక శాస్త్రములను (53) మహేశ్వరుడు దయతో వాటి స్వరూపము స్పష్టమగునట్లు వర్ణించెను.

ఇత్థం త్రిలోక సుఖదౌ సర్వజ్ఞౌ చ సతీశివౌ ॥

లోకోపకార కరణ ధృత సద్గుణ విగ్రహ ।

చి క్రీడాతే బహువిధం కైలాసే హిమవవద్గిరౌ ॥

అన్యస్థలేషు చ తదా పరబ్రహ్మ స్వరూపిణౌ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయా యాం రుద్ర సంహితాయాం ద్వితీయ సతీఖండే భక్తి ప్రభావ వర్ణనం నామ త్రయో వింశోఽధ్యాయః॥

ఈ విధముగా సర్వజ్ఞులగు సతీశివులు ముల్లోకములకు సుఖముల నోసంగిరి (54). వారు లోకములకు ఉపకారము చేయుట కొరకై సద్గుణములకు నిలయమగు మూర్తులను ధరించి, హిమ వత్పర్వతము నందు, కైలాసము నందు బహు విధములుగా క్రీడించిరి (55). పరబ్రహ్మ స్వరూపులగు వారిద్దరు అప్పుడు ఇతర స్థలముల యందు కూడ విహరించిరి (56).

శ్రీ శివ మహాపురాణములోని రెండవదియగు రుద్రసంహితయందు రెండవదియగు సతీ ఖండమునందు భక్తి ప్రభావవర్ణమనే ఇరువది మూడవ అధ్యాయము ముగిసినది (23).

24 - శ్రీరామునకు పరీక్ష

నారద ఉవాచః

బ్రహ్మన్ విధే ప్రజానాథ మహాప్రాజ్ఞ కృపాకర ।
శ్రావితం శంకరయశస్సతీ శంకరయోశ్శుభమ్ ॥
ఇదానీం బ్రూహి సత్ప్రీత్యా పరం తద్యశ ఉత్తమమ్ ।
కిమకార్ష్టాం హి తత్ స్థౌ వై చరితం దంపతీ శివౌ ॥

నారదుడిట్లు పలికెను -

ఓ బ్రహ్మా! విధీ! ప్రజాపతీ! మహాప్రాజ్ఞా! కృపాసింధో! సతీపరమేశ్వరుల మంగళకరమగు యశస్సును వినిపించితివి (1). ఇపుడు పవిత్రము, ఉత్తమము అగు ఆ యశస్సును ప్రీతితో ఇంకనూ చెప్పుము. ఆ దంపతులైన సతీపరమేశ్వరులు అచట ఉన్నవారై ఏమి చరితమును చేసిరి? (2)

బ్రహ్మోవాచ ।

సతీశివ చరిత్రం చ శృణు మే ప్రేమతో మునే ।
లౌకికీం గతి మాశ్రిత్య చిక్రీడాతే సదాన్వహమ్ ॥
తతస్సతీ మహాదేవీ వియోగమలభన్మునే ।
స్వపతశ్శంకరస్యేతి వదంత్యేకే సుబుద్ధయః ॥
వాగర్థావివ సంపృక్తౌ శక్తీశౌ సర్వదా చితౌ ।
కథం ఘటేత చ తయోర్వియోగస్తత్త్వతో మునే ॥
లీలారుచిత్వాదథ వో సంఘటేతాఽఖిలం చ తత్ ।
కురుతే యద్యదీశశ్చ సతీ చ భవరీతిగౌ ॥
సా త్యక్త్వా దక్షజా దృష్ట్వా పతినా జన కాధ్వరే ।
శంభోరనాదరాత్తత్ర దేహం తత్యాజ సంగతా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! నేను సతీ శివుల చరిత్రను చెప్పెదను. ప్రేమతో వినుము. వారు అచట ప్రతిదినము అన్నివేళలా లోకపు పోకడను అనుసరించి క్రీడించిరి (3), ఓ మహర్షీ! అపుడు మహాదేవీ యగు సతి శంకరుడు నిద్రించు చుండగా వియోగమును పొందినదని కొందరు ప్రాజ్ఞులు చెప్పుచున్నారు (4). ఓ మహర్షీ! శబ్దార్థముల వలె కలిసి ఉండే చిత్స్వరూపులగు ఆ శక్తీశులకు ఏ కాలము నందైననూ వాస్తవమగు వియోగము ఎట్లు సంభవమగును? (5). కానీ లీలల యందు అభిరుచి గల వారిద్దరికి సర్వము సంభవమే యగును. ఏలయన, సతీశివులు లోకమర్యాదననుసరించి లీలలను ప్రకటించెదరు (6). ఆ దక్ష పుత్రీ తన తండ్రి చేసిన యజ్ఞములో శంభునకు ఆదరము లేకుండుటను గని, శంభునిచే విడువ బడి, ఆ యజ్ఞశాలయందు దేహత్యాగమును చేసెను (7).

పునర్హిమాలయే సైవావిర్భూతో నామతస్సతీ ।

పార్వతీతి శివం ప్రాప తప్త్వా భూరి వివాహతః ॥

ఆ సతీదేవీ మరల హిమవంతునకు కుమార్తె యై జన్మించి, పార్వతీ యను పేరును బడసి, తీవ్రమగు తపస్సును ఆచరించి, శివుని వివాహమాడేను (8).

సూత ఉవాచః

ఇత్యా కర్ణ్య వచస్తస్య బ్రహ్మణస్సు తు నారదః ।

పప్రచ్ఛ చ వీధాతారం శివాశివ మహద్యశః ॥

సూతుడిట్లునేను -

ఆ నారదుడు ఆ బ్రహ్మ యొక్క ఈ మాటను విని, శివాశివుల గొప్ప యశస్సును గురించి బ్రహ్మను ప్రశ్నించెను (9).

నారద ఉవాచః

విష్ణుశిష్య మహాభాగ విధే మే వద విస్తరాత్ ।

శివా శివ చరిత్రం తద్భవాచార పరానుగమ్ ॥

కిమర్థం శంకరో జాయాం తత్యాజ ప్రాణతః ప్రియామ్ ।

తస్మా దాచక్ష్వ మే తాత విచిత్రమీతి మన్మహే ॥

కుతో హ్యధ్వరజః పుత్రా నాదరోఽభూచ్ఛివస్య తే ।

కథం తత్యాజ సా దేహం గత్వా తత్ర పితృక్రతౌ ॥

తతః కిమభవత్తత్ర కిమకార్షిన్మహేశ్వరః ।

తత్సర్వం మే సమాచక్ష్వ శ్రద్ధా యుక్ తచ్ఛ్రుత్వా వహమ్ ॥

నారదుడిట్లు పలికేను-

ఓ విష్ణు శిష్యా! మహాత్మా! విధీ! లోకాచారమును అనుకరించే శివాశివుల చరిత్రమును నాకు విస్తరముగా చెప్పుము (10). శంకరుడు ప్రాణములకంటె ప్రియతరమగు భార్యను విడనాడుటకు కారణమేమీ? తండ్రీ! ఇది నాకు విచిత్రముగ తోచుచున్నది. కాన చెప్పుము (11). నీ కుమారుడు యజ్ఞము నందు శివుని అనాదరము చేయుటకు కారణమేమి? తండ్రి చేయుచున్న యజ్ఞమునకు వెళ్లిన ఆ సతి దేహమునేట్లు త్యజించేను? (12). తరువాత ఏమాయెను? మహేశ్వరుడేమి చేసెను? ఆ వృత్తాంతమునంతనూ నాకు చక్కగా చెప్పుము. నేను ఆ వృత్తాంతమును వినుట యందు శ్రద్ధ గలవాడను (13).

బ్రహ్మోవాచ ।

శృణు తాత పరప్రీత్యా మునిభిస్సహా నారద ।
సుతవర్య మహాప్రాజ్ఞ చరితం శశి మౌలినః ॥
నమస్కృత్య మహేశానం హర్యాది సురసేవితమ్ ।
పరబ్రహ్మ ప్రవక్ష్యామి తచ్చరిత్రం మహాద్భుతమ్ ॥
సర్వేయం శివలీలా పా బహు లీలాకరః ప్రభుః ।
స్వతంత్రో నిర్వికారీ చ సతీ సాపి హి తద్విధా ॥
అన్యథా కస్సమర్థో హి తత్కర్మ కరణే మునే ।
పరమాత్మా పరబ్రహ్మా స ఏవ పరమేశ్వరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

కుమారా! నారదా! నీవు నా కుమారులలో శ్రేష్ఠుడవు. గొప్ప బుద్ధి శాలివి. చంద్రశేఖరుని చరితమును మునులతో గూడి పరమప్రీతితో వినుము (14). విష్ణువు మొదలగు దేవతలచే సేవింపబడే, పరబ్రహ్మయగు మహేశ్వరునకు నమస్కరించి, అత్యద్భుతమగు ఆయన చరితమును చెప్పెదను (15). ఇదంతా శివలీల. స్వతంత్రుడు, నిర్వికారుడునగు ఆ ప్రభువు అనేక లీలలను ప్రదర్శించును. ఆ సతీదేవియూ ఆయనవలెనే లీలలను ప్రదర్శించును (16). ఓ మహర్షీ! ఆయన తక్క మరియెవ్వరు ఆయన చేసిన కర్మలను చేయగలుదురు? ఆయనయే పరమాత్మ, పరబ్రహ్మ, పరమేశ్వరుడు (17).

యం సదా భజతే చాహం శ్రీశోఽపి సకలస్సు రాః ।
మునయశ్చ మహాత్మానస్సిద్ధాశ్చ సనకాదయః ॥
శేషస్సదా యశో యస్య ముదా గాయతి నిత్యశః ।
పారం న లభతే తాత స ప్రభు శ్శంకరశ్శివః ॥
తస్యైవ లీలయా సర్వోఽయమితి చిత్త విభ్రమః ।
తత్ర దోషో న కస్యాపి సర్వవ్యాపీ స ప్రేరకః ॥
ఏకస్మిన్ సమయే రుద్రస్సత్యా త్రిభువనే భవః ।
వృషమారుహ్య పర్యాటద్రసాం లీలావిశారదః ॥

నేను, విష్ణువు, సర్వదేవతలు, మహాత్ములగు మునులు, మరియు సనకాది సిద్ధపురుషులు సర్వదా ఆయనను సేవించెదము (18). నిత్యము ఆనందముతో ఆయన కీర్తిని గానము చేయు శేషుడు ఆ కీర్తియొక్క అంతమును చేరలేక పోయెను. కుమారా! ఆ శంకరప్రభువు మంగళముల నిచ్చును (19). ఈ చిత్త భ్రాంతి అంతయూ ఆయన లీలవలననే సంప్రాప్తమైనది. దీని యందు ఎవ్వరి దోషమూ లేదు. సర్వవ్యాపకుడగు ఆయనయే సర్వమును ప్రేరేపించుచున్నాడు (20). సత్తా రూపుడు, లీలాపండితుడు నగు ఆ రుద్రుడు ఒక సమయమునందు సతితో గూడి వృషభము నధిష్ఠించి ముల్లోకములలో పర్యటించుచూ భూలోకమును దర్శించెను (21).

ఆగత్య దండకారణ్యం పర్యటన్ సాగరాంబరామ్ ।
దర్శయన్ తత్రగాం శోభాం సత్యై సత్యపణః ప్రభుః ॥
తత్ర రామం దదర్శాసౌ లక్ష్మణేనాన్వితం హరః ।
అన్వీష్యంతం ప్రియాం సీతాం రావణేన హృతాం ఛలాత్ ॥
హా సీతేతి ప్రోచ్చరంతం విరహావిష్ట మానసమ్ ।
యతస్తతశ్చ పశ్యంతం రుదంతం హిముహుర్ముహుః ॥
సమిచ్ఛంతం చ తత్ప్రాప్తిం పృచ్ఛంతం తద్గతిం హృదా ।
కుంజా ది భ్యో నష్టధియ మత్రపం శోకవిహ్వలమ్ ॥

సత్యమగు శపథము గల ఆ ప్రభువు సముద్రముపై ఆకసములో పర్యటించుచూ, దండకారణ్యమునకు వచ్చి అచటి సౌందర్యమును సతీదేవికి చూపించుచుండెను (22). రావణునిచే మోసముతో అపహరింపబడిన ప్రియురాలగు సీతకొరకు లక్ష్మణునితో గూడి అన్వేషించుచున్న రాముని ఈ శివుడు అచట చూచెను (23). రాముడు 'హా సీతా!' అని బిగ్గరగా అరచుచూ, విరహముచే ఆవేశింపబడిన మనస్సు గలవాడై, ఇటునటు వెదుకుచూ, అదే పనిగా ఏడ్చుచుండెను (24). రాముడు ఆమెను పొందవలననే కోరికతో, ఆమె వెళ్లిన మార్గము కొరకు లతలను, వృక్షములను ప్రశ్నించు చుండెను. ఆయన బుద్ధి నష్టమయ్యెను. ఆయన సిగ్గును వీడి శోకముచే విహ్వలుడై యుండెను (25).

సూర్యవంశోద్భవం వీరం భూపం దశరథాత్మజమ్ ।
భరతాగ్రజ మానందరహితం విగత ప్రభమ్ ॥
పూర్ణకామో వరాధీనం ప్రాణమత్స ముదా హరః ।
రామం భ్రమంతం విపినే సలక్ష్మణముదారధీః ॥
జయేత్యుక్త్వాఽన్యతో గచ్ఛన్ అదాత్తస్మై స్వదర్శనమ్ ।
రామాయ విపినే తస్మిన్ శంకరో భక్తవత్సలః ॥
ఇతీదృశీం సతీ దృష్ట్వా శివలీలాం విమోహినీమ్ ।
సువిస్మితా శివం ప్రాహ శివమాయా విమోహితా ॥

సూర్య వంశములో పుట్టినవాడు, వీరుడు, రాజ కుమారుడు, దశరథుని పుత్రుడు, భరతునీ అన్న అగు రాముడు ఆనందమును గోల్పోయి, కాంతి విహీనుడై ఉండెను (26). తల్లి కోరిన వరములకు అధీనుడై అడవిలో లక్ష్మణునితో కలిసి తిరుగాడు చున్న రామునికి విశాల హృదయము గలవాడు, పూర్ణకాముడునగు ఆ శివుడు ఆనందముతో నమస్కరించెను (27). భక్తవత్సలుడగు శంకరుడు మరియొక్క స్థానమునకు వెళ్లుచూ అడవిలో రామునికి తన దర్శనమునిచ్చ 'జయ' అని పలికెను (28). మోహింపజేసే ఇట్టి శివలీలను చూచి, శివమాయచే విమోహితురాలైన సతీదేవి మిక్కిలి విస్మయమును పొంది శివునితో నిట్లనెను (29).

సత్యువాచ ।

దేవదేవ పరబ్రహ్మ సర్వేశ పరమేశ్వర ।
సేవంతే త్వం సదా సర్వే హరి బ్రహ్మాదయస్సురాః ॥
త్వం ప్రణమ్యో హి సర్వేషాం సేవ్యో ధ్యేయశ్చ సర్వదా ।
వేదాంత వేద్యో యత్నేన నిర్వికారీ పరప్రభుః ॥
కావిమౌ పురుషౌ నాథ విరహవ్యాకులాకృతీ ।
విహరంతౌ వనే క్లిష్టౌ దీనౌ వీరౌ ధనుర్ధరౌ ॥
తయోర్జ్యేష్ఠం కంజశ్యామం దృష్ట్వా వై కేన హేతునా ।
ముదితస్సు ప్రసన్నాత్మాఽభవో భక్త ఇవాధునాః ॥
ఇతి మే సంశయం స్వామిన్ శంకర ఛేత్తు మర్హసి ।
సేవ్యస్య సేవకేనైవ ఘటనే ప్రణతిః ప్రభో ॥

సతీదేవి ఇట్లు పలికెను –

ఓ దేవదేవా! పరబ్రహ్మ! సర్వేశ్వరా! పరమేశ్వరా! హరిబ్రహ్మాది దేవతలందరు సర్వదా నిన్ను సేవించెదరు (30). సర్వులచే సర్వదా నమస్కరింప, సేవించే, ధ్యానించ దగిన వాడవు నీవే. మానవుడు నిర్వికారి, పరమాత్మ అగు నిన్ను ప్రయత్న పూర్వకముగా వేదాంతములనుండి యెరుంగ వలెను (31). ఓ నాథా! విరహముచే దుఃఖితమైయున్న ఆకారము గలవారు, వనమందు దీనులై కష్టపడుతూ తిరుగుతున్నవారు, వీరులు, ధనుర్ధారులునగు ఈ పురుషులిద్దరు ఎవరు? (32). వారిద్దరిలో నల్లకలువ వలే శ్యామ వర్ణము గల జ్యేష్ఠుని చూచి నీవు భక్తుని వలె ప్రసన్నుడవై సంతసించుటకు కారణమేమి? (33). ఓ శంకరస్వామీ! నీవు నా ఈ సంశయమును నివారింప దగుదువు. ఓ ప్రభూ! స్వామికి సేవకుడు ప్రణమిల్లుటయే యుక్తముగ నుండును గదా! (34)

బ్రహ్మోవాచ ।

ఆదిశక్తిస్సతీ దేవీ శివా సా పరమేశ్వరీ ।
శివమాయావశీ భూత్వా పప్రచ్ఛేత్థం శివం ప్రభుమ్ ॥
తదాకర్ణ్య వచస్సత్యాశ్శంకరః పరమేశ్వరః ।
తదా విహస్య స ప్రాహ సతీం లీలా విశారదః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆదిశక్తి, పరమేశ్వరి, శివుని అర్ధాంగి అగు ఆ సతీదేవి శివుని మాయకు వశురాలై శివప్రభువును ఇట్లు ప్రశ్నించెను (35). పరమేశ్వరుడు, లీలాదక్షుడునగు శంకరుడు సతీదేవి యొక్క ఆ మాటను విని నవ్వి ఇట్లనెను (36).

పరమేశ్వర ఉవాచః

శృణు దేవి సతీ ప్రీత్యా యథార్థం వచ్మి న చ్ఛలమ్ ।
వరదాన ప్రభావాత్తు ప్రణామం చైవమాదరాత్ ॥
రామలక్ష్మణనామానౌ భ్రాతరౌ వీరసమ్మతౌ ।
సూర్యవంశోద్భవౌ దేవీ ప్రాజ్ఞౌ దశరథాత్మజౌ ॥
గౌరవర్ణో లఘుర్బంధు శ్శేషాంశో లక్ష్మణా భిధః ।
జ్యేష్ఠో రామాభిధో విష్ణుః పూర్ణాంశో నిరుపద్రవః ॥
అవతీర్ణః క్షితౌ సాధురక్షణాయ భవాయ నః।
ఇత్యుక్త్వా విరరామాఽసౌ శంభుస్సూతికరః ప్రభుః ॥

పరమేశ్వరుడిట్లు పలికెను -

ఓ సతీదేవీ! వినుము. నేను సత్యమును చెప్పెదను. అసత్యమాడను. వరదాన ప్రభావము వలన, ఆదరము వలన నేను ఇట్లు ప్రణమిల్లితిని (37). రామలక్ష్మణులను పేరు గల ఈ సోదరు లిద్దరు వీరులచే పూజింపబడు వారు. ఓ దేవీ! దశరథుని కుమారులగు ఈ ప్రాజ్ఞులు సూర్య వంశమునందు పుట్టినారు (38). పచ్చని రంగు గల ఈ చిన్నవాడు లక్ష్మణుడు. శేషుని అంశచే జన్మించినవాడు. విష్ణువు పూర్ణాంశతో రాముడను పేర జ్యేష్ఠుడై జన్మించినాడు. ఆయన వలన ఎవ్వరికీ హాని లేదు (39). విష్ణువు భూమి యందు సాధువులను రక్షించుట కొరకు, మన సుఖము కొరకు జన్మించినాడు. ఇట్లు పలికి జగత్కారణుడు అగు శంభు ప్రభుడు మిన్న కుండెను (40).

శ్రుత్వా పీత్థం వచశ్శంభో ర్న విశశ్వాస తన్మనః।
శివమాయా బలవతీ సైవ త్రైలోక్యమోహినీ ॥
అవిశ్వస్తం మనో జ్ఞాత్వా తస్యాశ్శంభుస్సనాతనః ।
అవోచద్వచనం చేతి ప్రభుర్లీలా విశారదః ॥

శంభుని ఈ మాటలను వినిన తరువాతనైననూ ఆమె మనస్సునకు విశ్వాసము కలుగలేదు. ముల్లోకములను మోహింపజేయు శివుని మయ బలీయమైనది (41). లీలా పండితుడు, సనాతనుడు అగు శంభు ప్రభుడు ఆమె మనస్సులో శ్వాసము కలుగలేదని యెరింగి ఇట్లు పలికెను (42).

శివ ఉవాచ।

శృణు మద్వచనం దేవి న విశ్వసితి చేన్మనః ।
తవ రామ పరీక్షాంహి కురు తత్ర స్వయా ధియా ॥
వినశ్యతి యథా మోహస్తత్కురు త్వం సతి ప్రియే ।
గత్వా తత్ర స్థితస్తా వద్వయే భవ పరీక్షికా ॥

శివుడిట్లు పలికెను -

ఓ దేవీ! నా మాటను వినుము, నీ మనస్సునకు విశ్వాసము కలుగనిచో, నీవు నీ బుద్ధిని ఉపయోగించి రాముని పరీక్షించుము (43). ఓ సతీ! ప్రియురాలా! నీ మోహము తొలగునంత వరకు ప్రయత్నించుము. నేను ఆ మర్రి చెట్టు నీడలో నిలబడి యుందును, నీవు పరీక్షను చేయుము (44).

బ్రహ్మోవాచ।

శివాజ్ఞయా సతీ తత్ర గత్వాఽచింతయదీశ్వరీ ।
కుర్యాం పరీక్షాం చ కథంరామస్య వనచారిణః ॥
సీతారూపమహం ధృత్వా గచ్ఛేయం రామసన్నిధౌ ।
యది రామో హరిస్సర్వం విజ్ఞాస్యతి న చాన్యథా ॥
ఇత్థం విచార్య సీతా సా భూత్వా రామసమీపతః ।
ఆగమత్తత్పరీక్షార్థం సతీ మోహ పరాయణా ॥
సీతారూపాం సతీం దృష్ట్వా జపన్నామ శివేతి చ ।
విహస్య తత్త్వ విజ్ఞాయ నత్వాఽవోచద్రఘూద్వహః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివుని యాజ్ఞచే ఈశ్వరి యగు సతి అచటకు వెళ్లి ఇట్లు తలపోసెను. వనములో సంచరించే రాముని ఏవిధముగా పరీక్షించవలెను? (45). నేను సీతారూపమును ధరించి రాముని వద్దకు వెళ్ళెదను. రాముడు విష్ణువు అయినచో, ఆయనకు అంతయూ తెలియగలదు. కానిచో తెలియదు (46). ఇట్లు తలంచీ ఆమె సీతారూపమును దాల్చి రాముని వద్దకు వెళ్లెను. మోహ పరాయణయైన సతి ఈ తీరున రాముని పరీక్షించుటకు పూనుకొనెను (47). రఘురాముడు సీతా రూపములో నున్న సతిని చూచి శివానామమును జపించుచూ నవ్వి ఆ సత్యమునెరింగి నమస్కరించి ఇట్లు పలికెను (48).

రామ ఉవాచః

ప్రేమతస్త్వం సతి బ్రూహి క్వ శంభుస్తే నమో గతః ।
ఏకా హి విపినే కస్మాదాగతా పతీనా వినా ॥
త్యక్త్వా స్వరూపం కస్మాత్తే ధృతం రూపమిదం సతి ।
బ్రూహి తత్కారణం దేవి కృపాం కృత్వా మమోపరి ॥

రాముడిట్లు పలికెను -

సతీ! నీవు అను రాగముతో చెప్పుము. నీకు నమస్కారము. శివుడు ఎచటకు వెళ్లినాడు? నీవు భర్త తోడు లేకుండా ఒంటరిగా ఈ అడవిలోనికి ఏల వచ్చితివి? (49). ఓ సతీ! నీవు నీ రూపమును వీడి ఈ రూపము నేల ధరించితివి? ఓ దేవీ! నీవు నా యందు దయను చేసి ఇట్లు చేయుటకు గల కారణమును చెప్పుము (50).

బ్రహ్మోవాచ ।

ఇతి రామవచశ్శ్రుత్వా చకితాసీత్సతీ తదా ।
స్మృత్వా శివోక్తం మత్వా చావితథం లజ్జితా భృశమ్ ॥
రామం విజ్ఞాయ విష్ణుం తం స్వరూపం సంవిధాయ చ ।
స్మృత్వా శివ పదం చిత్తే సత్యు వాచ ప్రసన్నధీః ॥
శివో మయా గణైశ్చైవ పర్యటన్ వసుధాం ప్రభుః ।
ఇహాగచ్ఛచ్చ విపినే స్వతంత్రః పరమేశ్వరః ॥
అపశ్యదత్ర స త్వాం హి సీతాన్వేషణ తత్పరమ్ ।
సలక్ష్మణం విరహిణం సీతయా క్లిష్ట మానసమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు సతీదేవి రాముని ఈ మాటలను విని విస్మితు రాయెను. శివుని వచనము అమోఘమని ఆమెకు తలపునకు వచ్చి, చాల సిగ్గుపడెను (51). రాముడు విష్ణువేయని ఎరింగి, తన రూపమును మరల పొంది, మనస్సులో శివుని పాదములను స్మరించి, ప్రసన్నమైన బుద్ధిగలదై సతీదేవి ఇట్లు పలికెను (52). స్వతంత్రుడు, పరమేశ్వరుడునగు శివ ప్రభుడు నాతో, మరియు గణములతో గూడి భూమిని పర్యటిస్తూ, ఈ అడవికి కూడా వచ్చినాడు (53). ఆయన ఇచట లక్ష్మణునితో గూడి సీతను వెదుకుటలో తత్పరుడై ఉన్నట్టియు, సీతా విరహముచే దుఃఖితమగు మనస్సు గల్గిన నిన్ను చూచినాడు (54).

నత్వా త్వాంస గతో మూలే వటస్య స్థిత ఏవ హి ।
ప్రశంసన్ మహిమానం తే వైష్ణవం పరమం ముదా ॥
చతుర్భుజం హరిం త్వాం నో దృష్ట్వేవం ముదితోఽభవత్ ।
తచ్ఛ్రుత్వా వచనం శంభో ర్భ్రమ మానీయ చేతసి ।
తదాజ్ఞయా పరీక్షాం తే కృతవత్యస్మి రాఘవ ॥
జ్ఞాతం తే రామ విష్ణుస్త్వం దృష్టి తే ప్రభుతాఽఖిలా ।
నిస్సంశయా తదాపి తచ్ఛృణు త్వం చ మహామతే ॥

ఆయన నీకు నమస్కరించి, విష్ణువు యొక్క గొప్ప మహిమను ఆనందముతో ప్రశంసించి, ఆ మర్రి చెట్టు క్రింద నిలబడి యున్నాడు (55). ఆయన ఇప్పుడు చతుర్భుజుడగు విష్ణువును చూడక పోయిననూ చూచినట్లే సంతసించేను, నీ ఈ పవిత్రమగు రూపమును చూచి, ఆయన ఆనందమును పొందినాడు (56). శంభుని ఆ మాటలను విన్న పిదప, నాకు మనస్సులో భ్రాంతి కలిగినది. ఓ రామా! ఆయన ఆజ్ఞచే నేను నిన్ను పరీక్షించితిని (57). రామా! నీవు విష్ణువే యని నాకు తెలిసినది. నీ ప్రభుశక్తిని పూర్ణముగా నేను చూచితిని. నా సందేహము తొలగినది. ఓ మహా బుద్ధిశాలీ! అయినను, నా మాటను నీవు వినుము (58).

కథం ప్రణమ్యస్త్వం తస్య సత్యం బ్రూహి మమాగ్రతః ।
కురు నిస్సంశయాం త్వం మాంశమలం ప్రాప్నుహి ద్రుతమ్ ॥

నీవు శివునకు నమస్కరింపదగినవాడవు ఎట్లు అగుదువు? నా ఎదుట సత్య◌ ్యమును పలుకుము. నా ఈ సంశయమును నివారింపుము. సోకు వేంటనే మనశ్శాంతిని కలిగించుము (59).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్యా రామశ్చో త్ఫుల్లలోచనః ।
అస్మరత్స్వం ప్రభుం శంభుం ప్రేమాభూద్ధృది చాధికమ్ ॥
సత్యా వినాజ్ఞయా శంభుసమీపం సాగమన్మునే ।
సంవర్ణ్య మహిమానం చ ప్రోవాచ రాఘవస్సతీమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాధ రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే రామపరీక్షా వర్ణనం నామ చతుర్వింశోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వికసించిన పద్మముల వంటి నేత్రములు గల శ్రీ రాముడు ఆమె ఈ మాటను విని, తన ప్రభువగు శంభుని స్మరించెను. ఆయనకు హృదయములో ప్రేమ ఉప్పొంగెను (60). ఓ మహర్షీ! రాముడు సతి అనుజ్ఞ లేకుండుటచే, శివుని వద్దకు వెళ్లలేదు. ఆయన మహిమను మనస్సులో భేషన చేసి రాఘవుడు సతీదేవీతో నీట్లనెను (61).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు సతీ ఖండలో రామ పరీక్షా వర్ణన మనే ఇరువది నాల్గవ అధ్యాయము ముగిసినది (24).

25 - సతీ వియోగము

రామ ఉవాచః

ఏకదా హీ పురా దేవీ శంభుః పరమసూతికృత్ ।
విశ్వకర్మాణ మాహూయ స్వలోకే పరతః పరే ॥
స్వధేను శాలాయాం రమ్యం కారయా మాస తేన చ ।
భవనం విస్తృతం సమ్యక్ తత్ర సింహాసనం వరమ్ ॥
తత్ర చ్ఛత్రం మహాదివ్యం సర్వదాద్భుత ముత్తమమ్ ।
కారయామాస పరమం శంకరో విశ్వకర్మణా ॥
శక్రాదీనాం జుహావాశు సమస్తాన్ దేవతా గణాన్ ।
సిద్ధ గంధర్వనా గానుపదేవాంశ్చ కృత్స్న శః ॥

రాముడిట్లు పలికెను -

ఓ దేవీ! పూర్వము ఒకప్పుడు పరమ కారణుడగు శంభుడు విశ్వకర్మను పిలిపించి, అన్నిటి కంటే ఊర్ధ్వము నందున్న తనలో కములో (1), తన గోశాల యందు ఆ విశ్వకర్మ చేత సుందరమైన పెద్ద భవనమును నిర్మింప జేసెను. దానియందు గొప్ప సింహాసనమును చక్క గా ఏర్పాటు చేసెను (2). దానియందు మహాదివ్యము, అన్నివేళలా అద్భుతమును గొల్పునది, సర్వోత్తమము అగు ఛత్రమును శంకరుడు విశ్వకర్మచేత నిర్మింపజేసెను (3). ఆయన వెంటనే ఇంద్రాది సమస్త దేవతా గణములను, సిద్ధ, గంధర్వ, నాగ, ఉపదేవులనందరినీ పిలిపించెను (4).

వేదాన్ సర్వా నాగమాంశ్చ విధిం పుత్రైర్మునీనపి ।
దేవీస్సర్వా అప్సరోభి ర్నానా వస్తు సమన్వితాః ॥
దేవానాం చ తథర్షీణాం సిద్ధానాం ఫణినామపి ।
ఆనయన్మంగల కరాః కన్యః షోడశ షోడశ ॥
వీణా మృదంగ ప్రముఖ వాద్యాన్నానా విధాన్మునే ।
ఉత్సవం కారయామాస వాదయిత్వా సుగాయనైః ॥
రాజాభిషేక యోగ్యాని ద్రవ్యాణి సకలౌషధైః ।
ప్రత్యక్ష తీర్థ పాథోభిః పంచకుంభాంశ్చ పూరితాన్ ॥

సర్వ వేదములను, శాస్త్రములను, బ్రహ్మను, ఆయన పుత్రులను, మునులను పిలిపించెను. దేవతా స్త్రీలందరు అప్సరసలతో గూడి వివిధ వస్తువులను తీసుకొని విచ్చేసిరి. దేవతల, ఋషుల, సిద్ధుల, మరియు నాగుల కన్యలను పదహారేసి మందిని మంగళార్థమై రప్పించెను. ఓ మహర్షీ! గొప్ప గాయకులచే పాడించి, వీణమృదంగాది, ప్రముఖ వాద్యములను చేయించ జేసి ఉత్సవమును చేధిచెను. సర్వ ఓషకులు మొదలగు రాజాభిషేకమునకు అర్హమైన ద్రవ్యములను తెప్పించెను. వివిధ తీర్థములలో ప్రత్యక్షముగా లభించే జలములలో ఉండి అయిదు కుంభులనేర్పాటు జేసెను.

తథాన్యా స్వంవిధా దివ్యా ఆనయత్స్వ గణైస్తదా ।

బ్రహ్మఘోషం మహా రావం కారయామాస శంకరః ॥

అథో హరీం సమాహాయ వైకుంఠాత్ప్రీత మానసః ।

తద్భక్త్యా పూర్ణయా దేవ మొదతి స్మ మహేశ్వరః ॥

సుముహూర్తే మహాదేవస్తత్ర సింహాసనే వరే ।

ఉపవేశ్య హరిం ప్రీత్యా భూషయా మాస సర్వశః ॥

ఆ బద్ధ రమ్య ముకుటం కృత కౌతుక మంగలమ్ ।

అభ్యషించన్మహేశస్తు స్వయం బ్రహ్మాండ మండపే ॥

దత్తవాన్నిఖి లైశ్వర్యం యన్నైజం నాన్యగామీ యత్ ।

తతస్తుష్టావ్ తం శంభుస్స్వతంత్రో భక్తవత్సలః ॥

మరియు దివ్యములగు ఇతర వస్తువుల నన్నిటినీ తన గణములచే రప్పించెను , శంకరుడు గొప్ప ధ్వని కల్గునట్లు వేదఘోషను ఏర్పాటు చేసెను, ఓ దేవీ అప్పుడు మహేశ్వరుడు ప్రీతి చెందిన మనస్సు గలవాడై వైకుంఠమునుండి విష్ణువును పిలిపించెను పిలిపించెను. విష్ణువు యొక్క పూర్ణ భక్తికి ఆయన చాల ఆనందించెను. మహాదేవుడు సుముహూర్తమునందు ఓ భవనములో శ్రేష్ఠ సిమ్హాసనముపై విష్ణువును ప్రీతితో కూర్చుండ బెట్టి, సర్వత్రా ఆలకరింప జేసెను. సుందరమగు కిరీటమును పెట్టి, కౌతుకమనే మాంగళిక కర్మను చేసి, మహేశ్వరుడు స్వయముగా బ్రహ్మాండ మండపమునందు అభిషేకించెను. ఇతరులకు లభించని స్వీయ ఐశ్వర్యము నంతయూ ఇచ్చెను. తరువాత స్వతంత్రుడు, భక్తవత్సలుడు నగు శంభుడు ఆ విష్ణువును స్తుతించెను.

బ్రహ్మాణం లోక కర్తారమవోచ ద్వచనం త్విదమ్ ।

ఖ్యాపయన్ స్వం వరాధీనం స్వతంత్ర భక్తవత్సలః ॥

స్వతంత్రుడు, భక్తవత్సలుడు అగు శివుడు తాను భక్తులకు ఆధీనుడనై ఉంచు◌ుననే సత్యమును లోకమునకు ప్రకటింపగోరి, సృష్టికర్తయగు బ్రహ్మాతో నిట్లనెను.

మహేశ ఉవాచ –

అతః ప్రభృతి లోకేశ మన్నిదేశాదయం హరిః ।

మమ వంద్యస్స్వయం విష్ణుర్జాత స్సర్వశ్శృణోతు హి ॥

సర్వైర్దేవాది భిస్తాత ప్రణము త్వమముం హరిం ।

వర్ణయంతు హరిం వేదా మమైతే మామివాజ్ఞయా ॥

మహేశ్వరుట్లు పలికెను –

ఓ సృష్టికర్తా! ఈనాటినుండి నా ఆజ్ఞచే ఈ విష్ణువు నాకు నమస్కరింప దగినవాడు అయినాడు.ఈ మాటను అందరు వినెదరు గాక! వత్సా! ఇప్పుడు దేవతలందరిక నమస్క చెంపదనవాడు. నీవీ హరిని నమస్కరించుము. నా ఆజ్ఞచే నా ఈ వేదములు నన్ను వలెనే విష్ణువును కూడ పక్షించును గాక!

రాము ఉవాచ –

ఇత్యుక్త్వాథ స్వయం రుద్రో నమద్వై గరుడ ధ్వజమ్ ।
విష్ణుభక్త ప్రసన్నాత్మా వరదో భక్తవత్సలః ॥
తతో బ్రహ్మాదిభిర్దేవై: సర్వరూప సురైస్తథా ।
మునిసిద్ధాది, భిశ్చైవం వందితోఽ భూద్ధరిస్తదా ॥
తతో మహేశో హరయే శంసద్ది విషదాం తదా ।
మహావరాన్ సుప్రసన్నో ధృతవాన్ భక్తవత్సలః ॥

రాముడు పలికెను –

రుద్రుడు ఇట్లు పలికి స్వయముగా గరుడధ్వజడగు విష్ణువునకు నమస్కరించెను. భక్తవత్సలుడు, వరదాత అగు శివుని మనస్సు విష్ణువు యొక్క భక్తిచే ప్రసన్నమైనది. అపుడు బ్రహ్మాది దేవతలు, మునులు, సిద్ధులు మొదలగు వారందరు విష్ణువునకు నమస్క రించి. అప్పుడు భక్తవత్సలుడగు మహేశ్వరుడు మిక్కిలి ప్రసన్నుడై, దేవతలు ప్రశంసించుచుండగా, విష్ణువునకు గొప్ప వరముల నిచ్చెను.

మహేశ ఉవాచ –

త్వం కర్తా సర్వలోకానా భర్తా హర్తా మదాజ్ఞయా ।
దాతా ధర్మార్థకామానాం శాస్తా దుర్నయ కారిణామ్ ॥
జగదీశో జగత్పూజ్యో మహాబల పరాక్రమః ।
అజేయస్త్వం రణే క్యాపి మమాపి హిభవిష్యసి ॥
శక్తి త్రయం గృహాణ త్వమిచ్ఛాది ప్రాపితం మయా ।
నానాలీలా ప్రభాసత్వం స్వతంత్రత్వం భవత్రయే ॥
త్వద్ద్వేష్టారో హరే నూనం మయా శాస్యాః ప్రయత్నతః ।
త్వద్భక్తానాం మయా విష్ణో దేయం నిర్వాణముత్తమమ్ ॥

మహేశ్వరుడి ట్లు పలికెను –

నీవు లోకములన్నింటికీ నా ఆజ్ఞచే కర్తవు, భరించువాడవు, హరించు వాడవు. ధర్మ అర్థ, కామము నిచ్చువాడవు. దుర్మార్గులను శిక్షించువాడవు. నీవు జగత్తునకు ప్రభువు, నీకు జగత్తునకు పూజ్యుడవు. మహాబల పరాక్రమములు గల నీవు ఎక్కడనైనను నాకు జయింప శక్యము కానివాడవు కాగలవు. నేను నీకు ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులను ఇచ్చేదను. నీవు స్వీకరింపుము. ముల్లోకములలో అనేక లీలలను ప్రకటించగలిగే మహిమను, స్వాతంత్ర్యమును స్వీకరింపుము. ఓ హరీ! నిన్ను ద్వేషించువారిని నేను ప్రయత్న పూర్వకముగా దండించుట నిశ్చయము, ఓ విష్ణో నీ భక్తులకు నేను ఉత్తమమగు మోక్షము ఇచ్చెదను.

మాయం చాపి గృహాణేమాం దుః ప్రణోద్యాం సురాదిభిః ।

దుందు సంచిత విశ్వమపి ద్రూపం భవిష్యతి ॥

వామ బాహుర్మ దీయస్త్వం దక్షిణోఽసౌ విధిర్హరే ।

అస్యాపి హి విధేః పాతా జనితాపి భవిష్యసి ॥

హృదయం మమ యో రుద్రస్స ఏవాహం న సంశయః ।

పూజ్యస్తవ సదా సోఽపి బ్రహ్మాదీనామపి ధ్రువమ్ ॥

అత్ర స్థితా జగత్సర్వం పాలయ త్వం విశేషతః ।

నానా వతారభేదైశ్చ సదా నానోతి కర్తృభిః ॥

దేవతలు కూడ తరింప శక్యము కాని ఈ మాయను ను కూడా స్వీకరించుము. దీనిచే సంమోహితమైన జగత్తు జడాత్మకమగును. ఓ హరీ! నీవు నా ఎడమ చేయి, ఈ బ్రహ్మ నా కుడిచేయి. ఈ బ్రహ్మకు కూడా నీవు తండ్రివి, రక్షకుడవు కాగలవు. రుద్రుడు నా హృదయము. నేనే రుద్రుడు. దీనిలో సంశయము లేదు. రుద్రుడు నీకు, మరియు బ్రహ్మాదులకు కూడ పూజ్యుడు. ఇది నిశ్చయము నీవు ఇచటనే ఉన్ది జగత్తు నంతనూ పాలించుము. మరియు, విశేషించి అనేక అవతారముల నెత్తి, ఆ అవతారములలో వివిధ లీలలను ప్రకటించుము.

మమ లోకే తవేదం చ స్థానం చ పరమర్ధమత్ ।

గోలోక ఇతి విఖ్యాతం భవిష్యతి మహోజ్జ్వలమ్ ॥

భవిష్యంతి హరే యే తేఽవతారా ధా భువి రక్షకాః ।

ముధృక్తాంస్తాన్ ధ్రువం ద్రక్ష్యే ప్రీడానథ నిజా ద్వరాత్ ॥

నా లోకములో నీ ఈ స్థానము సర్వ సమృద్ధమై గో లోకమని ఖ్యాతిని బడసి అద్భుతముగా ప్రకాశించగలడు. ఓ హరీ!భూమి యందు సాధువులను రక్షించే నీ అవతారములు యేవి రాగలవో వారందరు నిశ్చయముగా నా భక్తులుగను నా వరములచే ప్రీతులుగను ఉండగలరు . నేను వారిని అట్లు చూడగలను.

రామ ఉవాచ ।

అఖండైశ్వర్య మాసాద్య హరేరిత్థం హరస్స్వయమ్ ।

కైలాసే స్వగణై స్తస్మిన్ స్వైరం క్రీడత్యుమాపతిః ॥

తదా ప్రభృతి లక్ష్మీశో గోపవేషోఽభవత్త థా ।

అయాసీత్తత్ర సుప్రీత్యా గోపగోపీ గవాం పతిః ॥

సోఽపి విష్ణుః ప్రసన్నాత్మా జుగోప నిఖిలం జగత్ ।

నానావతార సంధర్తాఽవనకర్తా శివాజ్ఞయా ॥

ఇదానీం స చతుర్ధాత్రావతరచ్ఛంకరాజ్ఞయా ।

రామోహం తత్ర భరతో లక్ష్మణశ్శత్రుహేతి చ ॥

రాముడిట్లు పలికెను -

ఈ విధముగా, ఉమాపతియగు శంభుడు విష్ణువునకు స్వయముగా అఖండైశ్వర్యమును సంక్రమింపజేసి, ఆ కైలాస పర్వతమునందు తన గణములతో కూడి యథేచ్ఛగా క్రీడించు చున్నాడు (30). ఆనాటి నుండియు లక్ష్మీపతి గోప వేషమును ధరించి, అచటకు ఆనందముగా వెళ్లి, గోపులకు, గోపికలకు, గోవులకు ప్రభువు ఆయెను (31). మరియు ఆ విష్ణువు ప్రసన్నమగు మనస్సు గలవాడై శివుని యాజ్ఞచే అనేక అవతారములను ధరించి సర్వ జగత్తును రక్షించెను. (32). ఆయన ఇపుడు ఇచట శంకరుని ఆజ్ఞచే నాల్గు రూపములతో అవతరించినాడు. వారిలో నేను రాముడను, భరత లక్ష్మణ శత్రుఘ్నులు మిగిలిన వారు (33).

అథ పిత్రాజ్ఞయా దేవి ససీతా లక్ష్మణస్సతి ।
ఆగతోఽహం వనే చాద్య దుఃఖితౌ దైవతోఽభవమ్ ॥
నిశాచరేణ మే జాయా హృతా సీతేతి కేనచిత్ ।
అన్వేష్యామి ప్రియాం చాత్ర విరహీ బంధునా వనే ॥
దర్శనం తే యది ప్రాప్తం సర్వథా కుశలం మమ ।
భవిష్యతి న సందేహో మాతస్తే కృపయా సతి ॥
సీతా ప్రాప్తివరో దేవి భవిష్యతి న సంశయః ।
తం హత్వా దుఃఖదం పాపం రాక్షసం త్వదనుగ్రహాత్ ॥

ఓ సతీదేవీ! నేను తండ్రియాజ్ఞచే సీతా లక్ష్మణులతో గూడి వనమునకు వచ్చితిని. ఈనాడు దైవవశమున మేము దుఃఖితులమైతిమి (34). ఎవరో ఒక రాక్షసుడు నా భార్యయగు సీతను అపహరించినాడు. నేను అట్టి విరహము గలవాడనై తమ్మునితో గూడి ఈ అడవియందు నా ప్రియురాలిని వెదుకుచున్నాను (35). నీ దర్శనము లభించినది గాన, నాకు అన్ని విధములా క్షేమము కలుగ గలదు. ఓ సతీ తల్లీ! నీ దయచే దీనిలో సందేహము లేదు (36). నాకు నీ నుండి సీత లభించుట అను వరము నిశ్చయముగా ప్రాప్తించును. నీ అనుగ్రహముచే నాకు దుఃఖమును కలుగజేసిన ఆ రాక్షసుని, ఆ పాపాత్ముని వధించెదను (37).

మహద్భాగ్యం మమాద్యైవ యద్య కార్ష్టం కృపాం యువామ్ ।
యస్మిన్ స కరుణౌ స్యాతాం స ధన్యః పురుషో వరః ॥
ఇత్థ మాభాష్య బహుధా సుప్రణమ్య సతీం శివామ్ ।
తదాజ్ఞయా వనే తస్మిన్ విచచార రఘూద్వహః ॥
అథా కర్ణ్య సతీ వాక్యం రామస్య ప్రయతాత్మనః ।
హృష్టా భూత్వా ప్రశంసంతీ శివభక్తి రతం హృది ॥
స్మృత్వా స్వకర్మ మనసా కార్చ్ఛిచ్ఛోకం సువిస్తరమ్ ।
ప్రత్యాగచ్ఛదుదాసీనా వివర్ణా శివసన్నిధౌ ॥

మీరిద్దరు ఈనాడే నాయందు దయను చూపినారు. ఇది నా మహాభాగ్యము. మీరిద్దరు ఎవనిపై దయను చూపెదరో, అట్టి పురుషుడు ధన్యుడు, శ్రేష్ఠుడు (38). రఘురాముడు శివపత్నియగు సతితో నిట్లు పలికి, అనేక పర్యాయములు ప్రణమిల్లి ఆమె ఆజ్ఞచే ఆ వనమును సంచరించెను (39). జితేంద్రియుడగు రాముని ఈ వాక్యములను విని, సతీదేవి చాల సంతసించి, ఆతని శివభక్తిని తన హృదయములో చాల మెచ్చుకొనెను (40). తాను చేసిన పనిని గుర్తునకు తెచ్చుకొని, ఆమె మనస్సులో అతిశయించిన దుఃఖమును పొందెను. ఆమె దుఃఖముతో పాలిపోయిన ముఖముగలదై నిరుత్సాహముగా శివుని వద్దకు తిరిగి వచ్చెను (41).

అచింతయత్పథి సా దేవీ సంచలంతీ పునః పునః ।
నాం గీ కృతం శివోక్తం మే రామం ప్రతి కుధీః కృతా ॥
కిముత్తరమహం దాస్యే గత్వా శంకరసన్నిధౌ ।
ఇతి సంచింత్య బహుధా పశ్చాత్తాపోఽ భవత్తదా ॥
గత్వా శంభు సమీపం చ ప్రణనామ శివం హృదా ।
విషణ్ణ వదనా శోక వ్యాకులా విగత ప్రభా ॥
అథ తాం దుఃఖితాం దృష్ట్వా పప్రచ్ఛ కుశలం హరః ।
ప్రోవాచ వచనం ప్రీత్యా తత్పరీక్షా కృతా కథమ్ ॥

ఆ దేవి మార్గమునందు నడుస్తూ అనేక పర్యాయము లిట్లు చింతిల్లెను. శివు(?)డు చెప్పిన మాటను పెడచెవిని పెట్టి, నేను రాముని విషయంలో చెడు ఆలోచనను చేసితిని (42). శంకరుని వద్దకు వెళ్లి, నేను ఏమి సమాధానమును చెప్పగలను? అపుడామె ఇట్లు పరిపరి విధముల చింతిల్లి పశ్చాత్తాపమును పొందెను (43). ఆమె శోకముతో నిండిన హృదయము గలదై కాంతిని గోల్పోయి విషాద భరితమైన ముఖముతో శంభుని సమీపమునకు వెళ్లి, నమస్కరించెను (44). శివుడు దుఃఖితురాలగు ఆమెను చూచి, క్షేమమేనా? అని ప్రశ్నించెను. రాముని ఏ విధముగా పరీక్షించితివి?' అని ఆయన ప్రీతితో పలికెను (45).

శ్రుత్వా శివవచో నాహం కిమపి ప్రణతాననా ।
సతీ శోక విషణ్ణా సా తస్థౌ తత్ర సమీపతః ॥
అథ ధ్యాత్వా మహేశస్తు బుబోధ చరితం హృదా ।
దక్షజా యా మహా యోగీ నానాలీలా విశారదః ॥
సస్మార స్వపణం పూర్వం యత్కృతం హరికోపత: ।
తత్ప్రార్థితోఽథ రుద్రోఽసౌ మర్యాదా ప్రతి పాలకః ॥
విషాదోఽ భూత్ప్రభోస్తత్ర మనస్యేవమువాచ హ।
ధర్మవక్తా ధర్మకర్తా ధర్మావన కరస్సదా ॥

శివుని మాటను విని ఆమె తలవంచుకొని ఏమియూ మాటలాడకుండెను.

శోకముతో నిండిన హృదయము గల సతి ఆయనకు దగ్గరగా నిలబడి యుండెను (46). అపుడు మహాయోగి, నానాలీలా దక్షుడు అగు మహేశ్వరుడు ధ్యానమార్గములో దక్షపుత్రి యొక్క ఆచరణను తెలుసుకొనెను (47). మర్యాదను రక్షించే ఆ రుద్రుడు విష్ణువు ప్రార్థించగా తాను పూర్వము చేసిన ప్రతిజ్ఞను గుర్తుకు తెచ్చుకొనెను (48). ఆ ప్రభువునకు విషాదము కలిగెను. ధర్మమును పలికి, ఆచరించి, ధర్మమును సదా రక్షించే శివుడు తన మనస్సులో నిట్లనుకొనెను(49),

శివ ఉవాచ।

కుర్యాం చేద్ద క్షజాయాం హి స్నేహం పూర్వం యథా మహాన్ ।
నశ్యేన్మమ పణశ్శుద్ధో లోకలీలాను సారిణః ॥

శివుడిట్లు పలికెను –

నేను దాక్షాయణి యందు పూర్వమునందు వలె ప్రేమను కలిగియున్నచో, లోకలీలను అనుసరించే నా యొక్క శుద్ధమగు మహా శపథము నశించును(50).

బ్రహ్మోవాచ।

ఇత్థం విచార్య బహుధా హృదా తామత్య జత్సతీమ్ ।
పణం న నాశయామాస వేద ధర్మ ప్రపాలకః ॥
తతో విహాయ మనసా సతీం తాం పరమేశ్వరః ।
జగామ స్వగిరిం భేదం జగావద్గా స హి ప్రభుః ॥
చలంతం పథి తం వ్యోమ వాణ్యువాచ మహేశ్వరమ్ ।
సర్వాన్ సంశ్రావయన్ తత్ర దక్షజాం చ విశేషతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వేద ధర్మమును నిష్ఠతో పాలించు శివుడు ఇట్లు పరిపరి విధముల తలపో◌ోసి, హృదయములో సతిని త్యజించి, శపథము నష్టము కాకుండునట్లు చేసెను (51). అపుడా పరమేశ్వరుడు ఆ సతీదేవిని మనస్సులో త్యజించి తన కైలాసమునకు వెళ్లెను. ఆశ్చర్యము! ఆ ప్రభువు దుఃఖమును పొందెను (52). మార్గమునందు వెళ్లుచున్న ఆ మహేశ్వరుని ఉద్దేశించి, సర్వులు విశేషించి సతీదేవి వింటూ ఉండగా, ఆకాశవాణి ఇట్లు పలికెను (53).

వ్యోమ వాణ్యువాచ ।

ధన్యస్త్వం పరమేశాన త్వత్సమోఽద్య తథా పణః ।
కోఽస్య న్యస్తి లోకేఽస్మిన్ మహాయోగీ మహా ప్రభుః ॥

ఆకాశవాణి ఇట్లు పలికెను -

ఓ పరమేశ్వరా! నీవు ధన్యుడవు. నీతో సమముగా శపథమును నెరవేర్చుకోగల మహాయోగి, మహా ప్రభువు ఈ ముల్లోకములలో మరియొకడు లేడు (54).

బ్రహ్మోవాచ ।

శ్రుత్వా వ్యోమవచో దేవీ శివం పప్రచ్ఛ విప్రభా ।
కంపణం కృతవాన్నాథ బ్రూహి మే పరమేశ్వర ॥
ఇతి పృష్టోఽపి గిరిశస్సత్యా హితకరః ప్రభుః ।
నోద్వాహే స్వం పణం తస్యై హర్యగ్రేఽకరోత్పురా ॥
తదా సతీ శివం ధ్యాత్వా స్వపతిం ప్రాణవల్లభమ్ ।
సర్వం బుబోధ హేతుం తం ప్రియ త్యాగమయం మునే ॥
తతోఽతీవ శుశోచాశు బుద్ధ్వా సా త్యాగమాత్మనః ।
శంభునా దక్షజా తస్మాన్ని శ్వసంతీ ముహుర్ముహుః ॥
శివస్త స్యాస్సమాజ్ఞాయ గుప్తం చక్రే మనో భావమ్ ।
సత్యే పణం స్వకీయం హి కథా బహ్వీర్వదన్ ప్రభుః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఈ ఆకాశవాణిని వినగానే సతీదేవి కాంతిని కోల్పోయి శివుని ఇట్లు ప్రశ్నించెను: నాథా! పరమేశ్వరా! నీవు చేసిన శపథమేమి? నాకు చెప్పుడు (55). హితమును చేయు ఆ శివ ప్రభుడు, సతీదేవి ఇట్లు ప్రశ్నించిననూ, తాను వివాహములో పూర్వము విష్ణువు యెదుట చేసిన శపథమును వెల్లడించలేదు (56). అపుడు సతి ప్రాణ ప్రియుడు, తన భర్తయగు శివుని ధ్యానించెను. ఓ మహర్షీ! తన ప్రియుడు తనను త్యజించుటకు గల కారణము ఆమెకు సమగ్రముగా అవగతమయ్యెను(57). అపుడు ఆ దాక్షాయణి శుభుడు తనను వీడుట నెరింగి, అనవరతము నిట్టూర్పులు విడుచుచూ, మిక్కిలి దుఃఖించెను (58). శివునకు ఆమె మనోగతము అవగతమయ్యెను. ఆ ప్రభుడు ఇతరములగు అనేక గాథలను ప్రస్తావించి తన సత్యశపథమును ప్రస్తావించకుండగా గుప్తముగ నుంచెను (59).

సత్యా ప్రాప స కైలాసం కథయన్ వివిధా: కథాః ।

వరే స్థిత్వా నిజం రూపం దదౌ యోగీ సమాధి భృత్ ॥

తత్ర తస్థౌ సతీ ధామ్ని మహావిషణ్ణ మానసా ।

న బుబోధ చరిత్రం తత్కశ్చిచ్చ శివయోర్మునే ॥

మహాన్ కాలో వ్యతీయాయ తయోరిత్థం మహామునే ।

స్వోపాత్త దేహయోః ప్రభ్వోర్లోక లీలాను సారిణోః ॥

ధ్యానం తత్యాజ గిరిశస్త తస్స పరమార్తి హృత్ ।

తద్ జ్ఞాత్వా జగదంబా హి సతీ తత్రాజ గామ సా ॥

ఆయన సతితో గూడి వివిధ వృత్తాంతములను చెప్పుచూ, కైలాసమును చేరుకొనెను. ఆ శివయోగి శ్రేష్ఠమగు ఆసనమునందు గూర్చుండి సమాధిని పొంది ఆత్మాను సంధానమును జేసెను. (60). ఆ కైలాస ధామము నందు సతీదేవి మహా దుఃఖముతో కూడిన మనస్సుతో నుండెను. ఓ మహర్షీ! లోకలీలను అనుసరించునట్టియు, స్వేచ్ఛచే స్వీకరింపబడిన దేహము గల్గినట్టియు, సర్వసమర్థులైన ఆ సతీశివులు ఇట్లు చిరకాలమును గడిపిరి (62). అపుడు భక్తుల మహా దుఃఖముల నైననూ తొలగించు ఆ శివుడు ధ్యానమును వీడెను. ఆ విషయము నెరింగి జగన్మాతయగు ఆ సతి అచటకు విచ్చేసెను(63).

ననామాథ శివం దేవీ హృదయేన విదూయతా ।

ఆసనం దత్తవాన్ శంభుస్స్వ సమ్ముఖ ఉదార ధీః ॥

కథయా మాస సుప్రీత్యా కథా బహ్వీర్మనోరమాః ।

నిశ్శోకాం కృతవాన్ సద్యో లీలాం కృత్వా చ తా దృశీమ్ ॥

పూర్వవత్సా సుఖం లేభే తత్యాజ స్వపణం న సః ।

నేత్యాశ్చర్యం శివే తాత మంతవ్యం పరమేశ్వరే ॥

దుఃఖముతో నిండిన హృదయముతో ఆ దేవి శివునకు నమస్కరించెను. విశాల హృదయుడగు శంభుడు తన ఎదురుగా ఆమెకు ఆసనము నిచ్చెను (64). ఆయన ఆమెకు' మిక్కిలి ప్రీతితో మనోహరములగు అనేక గాథలను చెప్పెను. ఆ ప్రభుడు అట్టి లీలను ప్రదర్శించి, వెను వెంటనే ఆమె దుఃఖమును తొలగించి వేసెను (65). ఆమె పూర్వమునందు వలెనే ఆనందించెను. ఆయన తన శపథమును వీడలేదు. వత్సా! పరమేశ్వరుడగు శివుని విషయములో ఆశ్చర్యమనునది లేదని యెరుంగవలెను (66).

ఇత్థం శివాశివ కథాం వదన్ తిమునయో మునే ।
కిల కేచి దవిద్వాం సో వియోగశ్చ కథం తయోః ॥
శివాశివ చరిత్రం కో జానాతి పరమార్థతః ।
స్వేచ్ఛయా క్రీడతో స్తయోర్హి చరితం కురుతస్సదా ॥
వాగర్థా వివ సంపృక్తౌ సదా ఖలు సతీ శివా ।
తయోర్వియోగస్సం భావ్య స్సంభవేదిచ్ఛయా తయోః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే సతీ వియోగో నామ పంచవింశోఽధ్యాయః॥

ఓ మహర్షీ! మహర్షులు శివాశివుల గాథను ఇట్లు వర్ణించిరి. కొందరు విద్వాం◌్వాంసులు కానివారు వారికి వియోగమును వర్ణించిరి. కాని, వారికి వియోగమెట్లు సంభవ మగును? (67) శివా శివుల చరిత్రను యథార్థముగా ఎవ్వరు యెరుంగ గలరు? వారిద్దరు తమ ఇచ్ఛచే క్రీడించి, చరిత్రను సృష్టించు చుందురు గదా! (68) సతీ శివులు శబ్దార్థములు వలె నిత్యము కలిసి యుందురు గదా! వారికి అట్టి ఇచ్ఛ కలిగిన పక్షములో మాత్రమే వారిద్దరికీ వియోగము సంభవమగును (69).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు సతీ ఖండలో సతీ వియోగమనే ఇరువది అయిదవ అధ్యాయము ముగిసినది (25).

26 - దక్షుని విరోధము

బ్రహ్మోవాచ ।

పురా భవచ్చ సర్వేషా మధ్వరో విధినా మహాన్ ఈ ।
ప్రయాగే.సమవేతానాం మునీనాం చ మహాత్మనామ్ ॥
తత్ర సిద్ధా స్సమాయాతా స్సనకాద్యా స్సురర్షయః ।
సప్రజాపతయో దేవా జ్ఞానినో బ్రహ్మదర్శినః ॥
అహం సమాగతస్తత్ర పరివార సమన్వితః ।
నిగమై రాగమైర్యుక్తో మూర్తి మద్భిర్మహా ప్రభైః ॥
సమాజోఽ భూద్విచిత్రోహి తేషా ముత్సవ శాలినామ్ ।
జ్ఞాన వాదోఽభవత్తత్ర నానా శాస్త్ర సముద్భవః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

పూర్వము ప్రయాగలో మహాత్ములగు మహర్షులందరు ఒక్కచోట గూడి, యథావిధిగా యజ్ఞమును చేసిరి (1). అచటకు సిద్ధులు, సనకాది దేవర్షులు, ప్రజాపతులు, దేవతలు, జ్ఞానులు, బ్రహ్మసాక్షాత్కార సంపన్నులు విచ్చేసిరి (2). నేనచటకు పరివార సమేతముగా వచ్చితిని. వేద శాస్త్రములు దివ్యకాంతులీను మూర్తులను ధరించి నాతో కలిసి వచ్చినవి (3). ఉత్సవములో పాల్గొను వారందరితో కూడిన ఆ కలయిక చాల విచిత్రమైనది. అచట అనేక శాస్త్ర విషయములలో జ్ఞానులగు పండితుల చర్చలు జరిగినవి (4).

తస్మిన్నవసరే రుద్రస్స భవానీ గణః ప్రభుః ।
త్రిలో కహిత కృత్స్వామీ తత్రా గాత్సూతి కృన్మునే ॥
దృష్ట్వా శివం సురాస్సర్వే సిద్ధాశ్చ మునయస్తథా ।
అనమంస్తం ప్రభుం భక్త్యా తుష్టువుశ్చ తథా హ్యాహమ్ ॥

ఓ మహర్షీ! ముల్లోకములకు హితమును గూర్చు స్వామి, జగత్కారణుడునగు రుద్ర ప్రభువు భవానితో, ప్రమథ గణములతో గూడి అచటకు ఆ సమయములో విచ్చేసెను (5). శివుని చూచి సర్వదేవతలు, సిద్ధులు, మునులు, మరియు నేను ఆ ప్రభువునకు నమస్కరించి భక్తితో స్తుతించితిమి (6).

తస్థు శ్శివాజ్ఞయా సర్వే యథాస్థానం ముదాన్వితాః ।
ప్రభు దర్శన సంతుష్టా వర్ణయంతో నిజం విధిమ్ ॥
తస్మిన్నవసరే దక్షః ప్రజాపతి పతిః ప్రభుః ।
ఆగమత్తత్ర సుప్రీత స్సువర్చ స్వీ యదృచ్ఛయా ॥
మాం ప్రణమ్య స దక్షోహి న్యుష్టస్తత్ర మదాజ్ఞయా ।
బ్రహ్మాండా ధిపతిర్మాన్యో మానీ తత్త్వ బహిర్ముఖః ॥



స్తుతిభిః ప్రణి పాతైశ్చ దక్షస్సర్వై స్సురర్షి భిః ।
పూజితో వరతేజస్వీ కరౌ బద్ధ్వా వినమ్రకైః ॥

అందరు ఆనందముతో నిండిన వారై శివుని యాజ్ఞచే తమ తమ స్థానములలో ఉపవిష్టులైరి. ప్రభువు దర్శనముచే సంతసించి, వారు తమ భాగ్యమును కొనియాడిరి (7). ఆ సమయములో ప్రజాపతులలో ముఖ్యుడు, ఆనందముతో నున్నవాడు, గొప్ప తేజశ్శాలి యగు దక్ష ప్రభువు అనుకోకుండగా అచటకు వచ్చెను (8). ఆ దక్షుడు నాకు నమస్కరించి నా ఆజ్ఞచే అచట గూర్చుండెను. ఆతడు తానే బ్రహ్మాండమునకు అధిపతిని యను గర్వముతో నుండెను. ఆతడు తత్త్వమును దర్శించలేని బహిర్ముఖుడు(9). దేవతలు, ఋషులు అందరు వినయముతో చేతులు జోడించి, గొప్ప తేజశ్శాలి యగు దక్షుని స్తుతులతో, నమస్కారములతో పూజించిరి (10).

నానా విహార కృన్నాథ స్స్వతంత్రః పరమోతి కృత్ ।
నానా మత్తం తదా దక్షం స్వాసనస్థో మహేశ్వరః ॥
దృష్ట్వాఽనంతం హరం తత్ర సమే పుత్రోక ప్రసన్నధీః ।
అకుపత్సహసా రుద్రే తదా దక్షః ప్రజాపతిః ॥
క్రూర దృష్ట్యా మహాగర్వో దృష్ట్వా రుద్రం మహా ప్రభమ్ ।
సర్వాన్ సంశ్రావయన్నుచ్చై రవోచత్ జ్ఞానవర్జితః ॥
ఏతే హి సర్వే చ సురాసురా భృశం నమంతి మాం విప్రవరాస్త థర్షయః ।
కథం హ్యసౌ దుర్జన వన్మహా మనాస్త్వభూత్ తు యః ప్రేత పిశాచ సంవృతః ॥

అనేక తీరుల విహరించు ప్రభువు, స్వతంత్రుడు, అద్భుతలీలలను ప్రకటించువాడు నగు మహేశ్వరుడు తన ఆసనము నందున్న వాడై, అతిశయించిన గర్వముతో నున్న దక్షుని అపుడు చూచెను (11). నా కుమారుడగు దక్ష ప్రజాపతి అచట అనంతుడగు శివుని జూచి, అప్రసన్నమగు మనస్సు గలవాడు ఆయెను. ఆతడు వెనువెంటనే రుద్రుని యందు క్రోధమును పొందెను (12). మహాగర్విష్టి, అజ్ఞాని యగు ఆతడు గొప్ప తేజశ్శాలి యగు రుద్రుని క్రూర దృష్టితో చూచి, అందరు వినునట్లు బిగ్గరగా నిట్లు పలికెను (13). ఈ దేవతలు, రాక్షసులు, బ్రాహ్మణ శ్రేష్ఠులగు ఈ ఋషులు అందరు నన్ను నమస్కరించు చున్నారు. ప్రేత పిశాచములతో చుట్టు వారబడియుండే ఈ రుద్రుడు దుర్జనుని వలె నమస్కారమును చేయని గర్విష్ఠి ఎట్లు అయినాడు?

శ్మశాన వాసీ నిరపత్రపో హ్యయం కథం ప్రణామం న కరోతి మేఽధునా ।
లుప్తక్రియో భూతపిశాచ సేవితో మత్తోఽవిధో నీతి విదూషక స్సదా ॥
పాఖండినో దుర్జన పాపశీల దృష్ట్వా ద్విజం ప్రోద్ధత నిందకాశ్చ ।
వధ్వాం సదాసక్త రతి ప్రవీణస్త స్మా దహం శప్తు ముమ్యుం ప్రవృత్తః ॥

శ్మశానమందు నివసించే ఈ సిగ్గులేనివాడు నాకీనాడు నమస్కారము నేల చేయుటలేదు? ఈతడు వైదిక కర్మలనన్నిటినీ త్యజించి, భూత పిశాచములచే సేవింపబడుతూ, మదించినవాడై, వేదవిధులను జవదాటి, సర్వదా నీతి నియమములను ఉల్లంఘించు చుండును (15). ఈతని అనుచరులు నాస్తికులు, దుర్జనులు, పాపాత్ములు. వారు బ్రాహ్మణుని చూచి బిగ్గరగా నిందింతురు. ఈతడు సర్వదా భార్యయందు అనురాగము కలిగియున్నవాడు. కావున, ఈతనిని శపించుటకై నేను ఉద్యుక్తుడనగుచున్నాను (16).

బ్రహ్మోవాచ ।

శ్మశాన వాసీ నిరపత్రపో హ్యయం కథం ప్రణామం న కరోతి మేఽధునా ।
లుప్తక్రియో భూతపిశాచ సేవితో మత్తోఽవిధో నీతి విదూషక స్సదా ॥
పాఖండినో దుర్జన పాపశీల దృష్ట్వా ద్విజం ప్రోద్ధత నిందకాశ్చ ।
వధ్వాం సదాసక్త రతి ప్రవీణస్త స్మాదహం శప్తు మముం ప్రవృత్తః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆ మహా దుష్టుడు కోపముతో కూడినవాడై అపుడిట్లు పలికి, రుద్రుని ఉద్దేశించి మరల ఇట్లు పలికెను. బ్రాహ్మణులారా! దేవతలారా! వినుడు. ఈతడు నాచే వధింపబడుటకు అనుమతిని మీరు ఈయదగుదురు (17). ఈ రుద్రుడు యజ్ఞమునుండి బహిష్కరింప బడినాడు. వర్ణహీనుడు. వికృతరూపము గలవాడు. ఈతనితో గూడి దేవతలు యజ్ఞ భాగమును స్వీకరించరు. ఈతడు శ్మశానము నందు నివసించును. యోగ్య కులములో జన్మించినవాడు కాదు (1-8). ఈ దక్షుని మాటలను విని భృగువు మొదలగు ఋషులందరు దేవతలతో సహా, రుద్రుని దుష్ట వ్యక్తిగా భావించి గర్హించిరి (19). ఈ మాటలను విని నందీశ్వరుడు మిక్కిలి కోపముతో కూడిన వాడై కనుగ్రుడ్లను త్రిప్పుచూ, దక్షుని శపించగోరి, వేగముతో నిట్లనెను (20).

నందీశ్వర ఉవాచ ।

రే రే శఠ మహామూఢ దక్ష దుష్టమతే త్వయా ।
యజ్ఞబాహ్యో హి మే స్వామీ మహేశో హి కృతః కథమ్ ॥
యస్య స్మరణ మాత్రేణ భవంతి సఫలా మఖాః ।
తీర్థాని చ పవిత్రాణి సోఽయం శప్తః హరః కథమ్ ॥
వృథా తే బ్రహ్మచాపల్యాచ్ఛప్తోఽయం దక్ష దుర్మతే ।
వృథోపహ సితశ్చైవాదుష్టో రుద్రో మహాప్రభుః ॥
యేనేదం పాల్యతే విశ్వం సృష్టమంతే వినాశితమ్ ।
శప్తోఽయం స కథం రుద్రో మహేశో బ్రాహ్మణాధమ ॥

నందీశ్వరుడిట్లు పలికెను -

ఓరీ వంచకుడా! మహామూర్ఖా! దక్షా! దుష్టబుద్ధీ! నీవు నా స్వామియగు మహేశ్వరుని యజ్ఞ బాహ్యునిగా ఎట్లు చేసితివి? (21) ఎవనిని స్మరించినంత మాత్రాన యజ్ఞములు సఫలమగునో, తీర్థములు పవిత్రములగునో, అట్టి శివుని శపించుట ఎట్లు? (22) ఓ. దుర్మతీ! దక్షా! నీవు బ్రాహ్మణ చాపల్యముచే శివుని వ్యర్థముగా శపించితివి. దుష్టుడు గాని మహా ప్రభువగు రుద్రుని వ్యర్థముగా అవహేళన చేసితివి (23), ఓరీ బ్రాహ్మణాధమా! ఎవ్వనిచే ఈ జగత్తు సృష్టింపబడి, పాలించబడి, లయము చేయబడునో, అట్టి మహేశ్వరుడగు రుద్రుని శపించుట ఎట్లు సంభవమగును? (24).

ఏవం నిర్భర్త్సితస్తేన నందినా హి ప్రజాపతిః ।

నందినం చ శశాపాథ ద రోషసమన్వితః ॥

ఈ విధముగా నంది దక్ష ప్రజాపతిని ఎదుర్కొనెను. అపుడాతడు కోపముతో గూడినవాడై నందిని కూడ శపించెను (25).

దక్ష ఉవాచ ।

యూయం సర్వే రుద్రగణా వేద బాహ్యా భవంతు వై ।

వేదమార్గ పరిత్యక్తా స్తథా త్యక్తా మహర్షిభిః ॥

పాఖండవాద నిరతాః శిష్టాచార బహిష్కృతాః ।

మదిరాపాన నిరతా జటా భస్మాస్థి ధారిణః ॥

దక్షుడిట్లు పలికెను -

మీ రుద్రగణముల వారందరు వేద బాహ్యులు, వేదమార్గమును వీడినవారు, మరియు మహర్షులచే త్యజించబడినవారు అగుదురు గాక! (26) మీరు నాస్తిక సిద్ధాంతమునందు శ్రద్ధగలవారు, శిష్టుల ఆచారము నుండి బహిష్కరింప బడినవారు, మద్యపానము నందు అభిరుచి గలవారు, జటలను, భస్మను, ఎముకలను ధరించువారు అగుదురు గాక! (27)

బ్రహ్మోవాచ ।

ఇతి శప్తాస్తథా తేన దక్షేణ శివకింకరాః ।

తచ్ఛ్రుత్వాతి రుషావిష్టోఽభవన్నందీ శివప్రియః ॥

ప్రత్యువాచ ద్రుతం దక్షం గర్వితం తం మహాబలమ్ ।

శిలాదతనయో నందీ తేజస్వీ శివవల్ల భః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుడి విధముగా శివకింకరులను శపించగా, ఆ మాటలను విని శివునకు ఇష్టుడగు నంది మిక్కిలి కోపావిష్టుడాయెను (28). శిలాదుని కుమారుడు, తేజశ్శాలి, శివునకు ప్రియుడు అగు నంది మహాబలుడు, గర్విష్ఠి అగు ఆ దక్షునితో వెంటనే ఇట్లనెను (29).

నందీశ్వర ఉవాచ।

రే దక్ష శఠ దుర్బుద్ధే వృథైవ శివకింకరాః ।
శప్తాస్తే బ్రహ్మచాపల్యా చ్ఛివతత్త్వ మజానతా ॥
భృగ్వాద్యై ర్దుష్ట చిత్తైశ్చ మూఢైస్స ఉపహాసితః ।
మహా ప్రభుర్మహేశానో బ్రాహ్మణత్వా దహంమతే ॥
యే రుద్రవిముఖాశ్చాత్ర బ్రాహ్మణా స్త్వాదృశాః ఖలాః ।
రుద్రతేజః ప్రభావత్వాత్తేషాం శాపం దదామ్యహమ్ ॥
వేదవాదరతా యూయం వేదతత్త్వ బహిర్ముఖాః ।
భవంతు సతతం విప్రా నాన్య దస్తీతి వాదినః ॥

నందీశ్వరుడిట్లు పలికెను -

ఓ దక్షా! మోసగాడా! దుర్బుద్ధీ! శివతత్త్వము నెరుంగని నీవు బ్రాహ్మణ చాపల్యముచే శివగణములను వృథాగా శపించితివి (30). బ్రాహ్మణాహంకారము గల వారు, దుష్ట బుద్ధులు, మరియు మూర్ఖులునగు భృగ్వాది ఋషులు కూడా మహా ప్రభువగు మహేశ్వరుని ఉపహాసము చేసిరి (3 1). ఇచట నున్న బ్రాహ్మణులలో ఎవరైతే రుద్రుని యందు నీవు వలెనే విముఖత గల దుష్టులో, వారిని రుద్రుని తేజస్సు యొక్క మహిమను గలవాడనగు నేను శపించు చున్నాను (32). మీరు వేదముల యందలి అర్థవాదముల యందు మాత్రమే శ్రద్ధగలవారై, వేద తత్త్వము నెరుంగ జాలని బహిర్ముఖులై, నిత్యము ఇతరము మరి ఏదీ లేదని పలికే విప్రులు అగుదురు గాక! (33)

కామాత్మానః స్వర్గ పరాః క్రోధలోభ మదాన్వితాః ।
భవంతు సతతం విప్రా భిక్షుకా నిరపత్రపాః ॥
వేద మార్గం తిరస్కృత్య బ్రాహ్మణాశ్శూద్రయాజినః ।
దరిద్రా వై భవిష్యంతి ప్రతి గ్రహరతాస్సదా ॥
అసత్ప్రతి గ్రహాశ్చైవ సర్వే నిరయగా మినః ।
భవిష్యంతి సదా దక్ష కేచిద్వై బ్రహ్మరాక్షసాః ॥
యశ్శివం సురసామాన్య ముద్దిశ్య పరమేశ్వరమ్ ।
ద్రుహ్య త్యజ్ఞో దుష్ట మతి స్తత్త్వతో విముఖో భవేత్ ॥

ఓ విప్రులారా! మీరు కామనలతో నిండిన మనస్సు కలవారై, స్వర్గమే సర్వస్వమనే ధారణ గలవారై, క్రోధ లోభ గర్వములతో కూడియున్న వారై, సిగ్గును వీడిన నిత్య యాచకులై అగుదురు గాక! (34) ఓ బ్రాహ్మణులారా! మీరు వేదమార్గమును వీడి శూద్రులచే యాగములను చేయించి, ధనమును సంపాదించుటయే ధ్యేయముగా గల దరిద్రులు అగుదురు గాక! (35) ఓ దక్షా! దుష్టులనుండి దానములను స్వీకరించు వీరందరు నరకమును పొందగలరు. మరికొందరు బ్రహ్మ రాక్షసులగుదురు (36). ఎవడైతే శివుని దేవతలలో ఒకనిగా భావించి, ఆ పరమేశ్వరుని విషయములో ద్రోహబుద్ధిని కలిగియుండునో, అట్టి దుష్టబుద్ధియగు దక్షుడు తత్త్వము నుండి విముఖుడగును (37).

కూట ధర్మేషు గేహేషు సదా గ్రామ్య సుఖేచ్ఛయా ।

కర్మ తంత్ర వితనుతా వేద వాదం చ శాశ్వతమ్ ॥

వినష్టానందకముఖో విస్మృతాత్మగతిః పశుః ।

భ్రష్ట కర్మా నయస్సదా దక్షో బస్తముఖోఽ చిరాత్ ॥

శప్తాస్తే కోపినా తత్ర నందినా బ్రాహ్మణా యదా ।

హాహాకారో మహానాసీ చ్ఛప్తో దక్షేణ చేశ్వరః ॥

తదా కర్ణ్యా హ మత్యంత మనిందంతం ముహుర్ముహుః ।

భృగ్వాదీనపి విప్రాంశ్చ వేదసృట్ శివతత్త్వ విత్ ॥

ఈశ్వరోఽపి వచశ్శ్రుత్వా నందినః ప్రహసన్నివ ।

ఉవాచ మధురం వాక్యం బోధయంస్తం సదాశివః ॥

దక్షుడు గృహస్థుడై కుట్రలే ధర్మముగా గలవాడై, నిత్యము తుచ్ఛ సుఖములను కోరి కర్మ తంత్రమును విస్తరించువాడై, ఇదియే శాశ్వత వేద ధర్మమని భ్రమించి (38), ముఖములో ఆనందము లేనివాడై, ఆత్మ జ్ఞానమును విస్మరించి, పశువువలె అజ్ఞానియై, కర్మ భ్రష్టుడై, నిత్యము నీతి మాలిన వాడై అగును. ఈ దక్షుడు తొందరలో మేక ముఖము కలవాడగును (39). దక్షుడు ఈశ్వరుని శపించగా, కోపించిన నంది అచటి బ్రాహ్మణులను శపించగా, అచట పెద్ద హాహాకారము బయలుదేరెను (40). నేనా మాటలను విని ఆ దక్షుని, భృగ్వాది బ్రాహ్మణులను కూడ అనేక పర్యాయములు నిందించితిని. వేద ప్రవర్తకుడనగు నేను శివతత్త్వము నెరుంగుదును గదా! (41) సదాశివుడు నంది యొక్క వచనములను విని చిరునవ్వును అల్పముగా ప్రకటించి, ఆతనికి బోధించగో రి ఈ మధుర వాక్యములను పలికెను(42).

సదాశివ ఉవాచ ।

శృణు నందిన్ మహాప్రాజ్ఞ న కర్తుం క్రోధమర్హసి ।
వృథా శప్తో బ్రహ్మకులో మత్వా శప్తం చ మాం భ్రమాత్ ॥
వేదో మంత్రాక్షరమయ స్సాక్షాత్సూక్త మయో భృశమ్ ।
సూక్తే ప్రతిష్ఠితో హ్యాత్మా సర్వేషామపి దేహి నామ్ ॥
తస్మా దాత్మవిదో నిత్యం త్వం మా శప రుషాన్వితః ।
శప్యా న వేదాః కేనాపి దుర్ధియాఽపి కదాచన ॥
అహం శప్తే న చేదానీం తత్త్వతో బోద్ధుమర్హసి ।
శాంతో భవ మహాధీమన్ సనకాది విబోధకః ॥
యజ్ఞోఽహం యజ్ఞకర్మాహం యజ్ఞాంగాని చ సర్వశః ।
యజ్ఞాత్మా యజ్ఞనిరతో యజ్ఞ బాహ్యోఽహమేవ వై ॥

సదాశివుడిట్లు పలికెను –

నందీ! మహాప్రాజ్ఞా! నా మాటను వినుము. నీవు కోపమును పొందుట తగదు. నేను శపింపబడితినని నీవు భ్రమపడి బ్రాహ్మణులను వృథాగా శపించితివి (4 3). వేదములు మంత్రాక్షరములతో, సూక్తములతో నిండి యుండును. సర్వప్రాణులు ఆత్మ సూక్తము నందు ప్రతిష్ఠితమై యుండును (44). కావున ఆత్మ ప్రతిపాదకమగు వేదమును పఠించు విద్వాంసులను నీవు కోపావిష్టుడవై ఏనాడూ శపించ వలదు. ఎవరైననూ ఎంతటి మానసిక క్షోభ కలిగిననూ ఎప్పుడైననూ వేదములను శపించరాదు (45). నేనిపుడు శాపమును పొందలేదు. నీవు తత్త్వమును ఎరుంగుము. సనకాది మహాత్ములకు జ్ఞానమును బోధించిన మహాధీశాలివి నీవు. శాంతుడవు కమ్ము (46). యజ్ఞము నేనే. యజ్ఞమును చేయు యజమానిని నేనే. యజ్ఞములోని అంగములన్నియూ నేనే. యజ్ఞము నా స్వరూపమే. నాకు యజ్ఞమునందు అభిరుచి మెండు. పైగా, యజ్ఞ బాహ్యుడను కూడ నేనే (47).

కోయం కస్త్వమిమే కే హి సర్వోఽహమపి తత్త్వతః ।
ఇతి బుద్ధ్యా హి విమృశ వృథా శప్తాస్త్వయా ద్విజాః ॥
తత్త్వ జ్ఞానేన వి ర్భృత్య ప్రపంచ రచనాం భవ ।
బుధస్స్వ స్థో మహాబుద్ధే నందిన్ క్రోధాదివర్జితః ॥

నీవెవరివి? వీరెవరు? ఇతడెవరు? తత్త్వ దృష్ట్యా సర్వము నేనే. ఈ సత్యము నెరిం◌ిరిగి విమర్శించినచో, నీవు బ్రాహ్మణులను శపించుట వ్యర్థమే గదా? (48) ఓ నందీ! నీవు మహా బుద్ధిశాలివి. నీవు క్రోధాదులను వీడి, తత్త్వ జ్ఞానముచే ప్రపంచ రచనను బాధించి (మిథ్యయని యెరింగి), జ్ఞానివై స్వస్వరూపమునందు ప్రతిష్ఠతుడవు కమ్ము (49).

బ్రహ్మోవాచ ।

ఏవం ప్రబోధితస్తేన శంభునా నందికేశ్వరః ।
వివేక పరమో భూత్వా శాంతోఽభూత్క్రోధవర్జితః ॥
శివోఽపి తం ప్రబోధ్యాశు స్వగణం ప్రాణవల్లభమ్ ।
సగణస్స యయౌ తస్మాత్స్వస్థానం ప్రముదాన్వితః ॥
దక్షోఽపి స రుషా విష్టస్వై ర్జైః పరివారితః ।
స్వస్థానం చ యయౌ చిత్తే శివ ద్రోహపరాయణః ।
రుద్రం తదానీం పరిశప్యమానం సంస్మృత్య దక్షః పరయా రుషాన్వితః ।
శ్రద్ధాం విహాయైవ స మూఢ బుద్ధిః నిందాపరోఽ భూ చ్ఛివ పూజకానామ్
॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శంభుడు ఈ విధముగా నందికేశ్వరునకు బోధించగా, ఆతడు వివేక నిష్ఠుడై, క్రోధము◌ును వీడి శాంతుడాయెను (50). శివుడు ఆతనికి, తన గణములకు నచ్చ జెప్పెను. శివునకు నంది ప్రాణ ప్రియుడు. ఆయన ఆనందముతో, తన గణములతో గూడి తన ధామకు వెళ్లెను (51). క్రోధావేశము గల దక్షుడు శివద్రోహమే లక్ష్యముగా గలవాడై, ఆ బ్రాహ్మణులతో కలిసి తన స్థానమునకు వెళ్లెను (5 2). తాను రుద్రుని శపించిన ఘట్టమును గుర్తుచేసుకొని మిక్కిలి కోపమును చెందుచున్న మూఢ బుద్ధియగు ఆ దక్షుడు శ్రద్ధను వీడి శివ పూజకులను నిందించుటయే తన ధ్యేయముగా పెట్టుకొనెను (53).

ఇత్యుక్తో దక్ష దుర్బుద్ధిశ్శంభునా పరమాత్మనా ।
పరాం దుర్ధిషణాం తస్య శృణు తాత వదామ్యహమ్ ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం
ద్వితీయఖండే సత్యుపాఖ్యానే శివేన దక్ష విరోధో నామ షడ్వింశోఽధ్యాయః॥

దుర్బుద్ధియగు దక్షుడు శంభు పరమాత్మ యొక్క ఆమాటలను వినెను. అయిననూ వాని బుద్ధి ఎంత దుష్టమో గదా! వత్సా! నేనా వృత్తాంతమును చెప్పెదను వినుము.

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్రసంహితయందు రెండవదియగు సతీ ఖండములో శివునితో దక్షుని విరోధమనే ఇరువది ఆరవ అధ్యాయము ముగిసినది (26).

27 - దక్షయజ్ఞ ప్రారంభము

బ్రహ్మోవాచ ।

ఏకదా తు మునే తేన యజ్ఞః ప్రారంభితో మహాన్ ।
తత్రాహూతా స్తదా సర్వే దీక్షితేన సురర్షయః ॥
మహర్షయోఽఖిలాస్తత్ర నిర్జరాశ్చ సమాగతాః ।
యద్యజ్ఞ కరణార్థం హి శివమాయావిమోహితాః ॥
అగస్త్యః కశ్యపోఽత్రిశ్చ వామదేవస్తథా భృగుః ।
దధీచిర్భగవాన్ వ్యాసో భారద్వాజోఽథ గౌతమః ॥
పైలః పరాశరో గర్గో భార్గవః కకుపస్సితః ।
సుమంతుత్రికకంకాశ్చ వైశంపాయన ఏవ చ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! ఒకప్పుడు ఆ దక్షుడు గొప్ప యజ్ఞమునారంభించెను. ఆ యజ్ఞమునకు గాను దీక్షితుడైన దక్షుడు దేవతలను, ఋషులను ఆహ్వానించెను (1). మహర్షులు, దేవతలు అందరు శివమాయచే మోహితులై ఆతని యజ్ఞమును చేయించుటకు అచటికి విచ్చేసిరి (2). అగస్త్యుడు, కశ్యపుడు, అత్రి, వామదేవుడు, భృగువు, దధీచి, వ్యాస భగవానుడు, భారద్వాజుడు, గౌతముడు (3), పైలుడు, పరాశరుడు, గర్గుడు, భార్గవుడు, కకుపుడు, సితుడు, సుమంతుడు, త్రికుడు, కంకుడు, మరియు వైశంపాయనుడు విచ్చేసిరి (4).

ఏతే చాన్యే చ బహవో మునయో హర్షితా యయుః ।
మమ పుత్రస్య దక్షస్య సదా రాస్ససుతా మఖమ్ ॥
తథా సర్వే సురగణా లోకపాలా మహోదయాః ।
తథోప నిర్జరాస్సర్వే స్వవాహన బలాన్వితాః ॥
సత్యలో కాత్సమానీతో నుతోఽహం విశ్వకారకః ।
స సుతస్సపరివారో మూర్తవేదాది సంయుతః ॥
వైకుంఠాచ్చ తథా విష్ణుస్సంప్రార్థ్య వివిధా దరాత్ ।
సపార దపరీవారస్సమానీతో మఖం ప్రతి ॥

నా కుమారుడగు దక్షుని యజ్ఞమునకు వీరేగాక ఇంకా ఎందరో మహర్షులు తమ భార్య పిల్లలతో ఆనందముగా విచ్చేసిరి (5). మరియు, సర్వ దేవగణములు, మహాత్ములగు లోకపాలురు, సర్వ ఉపదేవగణములు తమ వాహనములతో, సైన్యములతో కూడి విచ్చేసిరి (6). జగత్స్రష్టనగు నన్ను స్తుతించి సత్య లోకమునుండి తీసుకొని వెళ్లిరి. నేను నా కుమారులతో, పరివారముతో, మరియు మూర్తీభవించిన వేదశాస్త్రములతో గూడి వెళ్లితిని (7). మరియు, వైకుంఠము నుండి విష్ణువును ప్రార్థించి గొప్ప ఆదరముతో దోడ్కొని వచ్చిరి. ఆయన ఆ యజ్ఞమునకు తన భక్తులతో, పరివారముతో గూడి విచ్చేసెను (8).

ఏవమన్యే సమాయాతా దక్షయజ్ఞం విమోహితాః ।
సత్కృతాస్తేన దక్షేన సర్వే తే హి దురాత్మనా ॥
భవనాని మహార్హాణి సుప్రభాణి మహాంతి చ ।
త్వష్ట్రా కృతాని దివ్యాని తేభ్యో దత్తాని తేన వై ॥
తేషు సర్వేషుధిష్ణ్యేషు యథా యోగ్యం చ సంస్థితాః ।
సన్మానితా అరాజంస్తే సకలా విష్ణునా మయా ॥
వర్తమానే మహాయజ్ఞే తీర్థే కనఖలే తదా ।
ఋత్విజశ్చ కృతాస్తేన భృగ్వాద్యాశ్చ తపోధనాః ॥
అధిష్ఠితా స్వయం విష్ణుస్సహా సర్వమరుద్గణైః ।
అహం తత్రాఽభవం బ్రహ్మా త్రయీవిధి నిదర్శకః ॥

వీరేగాక, ఇంకనూ చాల మంది మోహితులై దక్షయజ్ఞమునకు వచ్చిరి. దుష్టుడగు దక్షుడు వా◌ారినందరినీ సత్కరించెను (9). విశ్వకర్మ మిక్కిలి విలువైన, గొప్పగా ప్రకాశించే మహాదివ్య భవనములను నిర్మించి యుండెను. దక్షుడు వారందరికీ వాటిలో మకాము నిచ్చెను (10). ఆ భవనము లన్నింటియందు యోగ్యతనను సరించి అందరు నివసించిరి. నేను, విష్ణువు కూడ అచట నివసించితిమి. అందరికీ సన్మానము చేయబడెను. వారందరు చక్కగా ప్రకాశించిరి (11). అపుడు కనఖల తీర్థమునందు జరిగిన ఆ మహాయజ్ఞములో దక్షుడు భృగువు మొదలగు తపశ్శాలురను ఋత్విక్కులుగా నియమించెను (1 2). విష్ణువు మరుద్గణములన్నింటితో "గూడి స్వయముగా ఆ యజ్ఞమునకు అధ్యక్షుడుగా నుండెను. నేను బ్రహ్మనై ఆ యజ్ఞములో వేద విధిని వివరిస్తూ నడిపించితిని (13).

తత్రైవ సర్వదిక్పాలా ద్వారపాలాశ్చ రక్షకాః ।
సాయుధాస్సపరీవారాః కుతూహల కరాస్సదా ॥
ఉపతస్థే స్వయం యజ్ఞస్సు రూపస్తస్య చాధ్వరే ।
సర్వే మహాముని శ్రేష్ఠా స్స్వయం వేదధరాఽభవన్ ॥
తనూన పాదపి నిజం చక్రే రూపం సహస్రశః ।
హవిషాం గ్రహణాయాశు తస్మిన్ యజ్ఞే మహోత్సవే ॥
అష్టాశీతి సహస్రాణి జుహ్వతి సహ ఋత్విజః ।
ఉద్గాతారశ్చతుష్షష్టి సహస్రాణి సురర్షయః ॥

సర్వదిక్పాలకులు ఆయుధములను ధరించి పరివార సమేతముగా ద్వారపాలకుల స్థానమునందు నిలబడి రక్షణ నొసంగిరి. ఆ దృశ్యము చాల కుతూహలమును కలిగించెను (14). సుందరాకారుడగు యజ్ఞుడు ఆ దక్షుని యజ్ఞములో స్వయముగా హాజరయ్యెను. మహాముని శ్రేష్ఠులందరు స్వయముగా వేదోక్త కర్మలను నిర్వహించిరి (15). అగ్ని తన వేయి రూపములతో హవిస్సును స్వీకరించుటకై ఆ యజ్ఞ మహోత్సవములో వెనువెంటనే ఉపస్థితుడాయెను (16).

పద్దెనిమిదివేల మంది ఋత్విక్కులు హోమమును చేసిరి. అరవై నాలుగు వేల దేవర్షులు ఉద్గాతృస్థానముల నలంకరించిరి (17).

అధ్వర్యవోఽథ హోతారస్తావంతో నారదా దయః ।
సప్తర్షయస్సమా గాథాః కుర్వంతి స్మ పృథక్ పృథక్ ॥
గంధర్వవిద్యాధర సిద్ధసంఘానా దిత్య సంఘాన్ సగణాన్ సయజ్ఞాన్ ।
సంఖ్యావరాన్నా గచరాన్ సమస్తాన్ వవ్రే స దక్షో హి మహాధ్వరే స్వే॥
ద్విజర్షి రాజర్షి సురర్షి సంఘా నృపాస్సమిత్రా స్సచివాస్ససైన్యాః ।
వసుప్రముఖ్యా గణదేవతాశ్చ సర్వే వృతాస్తేన మఖోపవేత్రా ॥

అంతే సంఖ్యలో అధ్వర్యులు, హోతలు ఉపస్థితులైరి. నారదాది ఋషులు, మరియు సప్తర్షులు వేర్వేరుగా గాథలను వినిపించిరి (18). ఆ దక్షుడు తన మహాయజ్ఞములో గంధర్వులను, విద్యాధరులను, సిద్ధ సంఘములను, ద్వాదశా దిత్యులను, అసంఖ్యాకములగు నాగులను వారివారి గణములతో యజ్ఞములతో సహా ఋత్విక్కులుగా వరణము చేసెను (19). ఆ యజ్ఞములో యజమానియగు దక్షుడు ద్విజర్షులను, రాజర్షులను, దేవర్షులను, మిత్రులతో మంత్రులతో సైన్యములతో గూడియున్న రాజులను, వసువులను, గణ దేవతలను అందరినీ వరణము చేసెను (20).

దీక్షాయుక్తస్తదా దక్షః కృతకౌతుకమంగలః ।
భార్యయా సహితో రేజే కృత స్వస్త్యయనో భృశమ్ ॥
తస్మిన్ యజ్ఞే వృతశ్శంభుర్న దక్షేణ దురాత్మనా ।
కపాలీతి వినిశ్చిత్య తస్య యజ్ఞార్హతా న హి ॥
కపాలి భార్యేతి సతీ దయితా స్వసుతాపి చ ।
నాహూతా యజ్ఞవిషయే దక్షేణా గుణదర్శినా ॥
ఏవం ప్రవర్తమానే హి దక్షయజ్ఞే మహోత్సవే।
స్వకార్య లగ్నాస్తత్రాసన్ సర్వే తేఽధ్వరసంమతాః ॥
ఏతస్మిన్నంతరేఽదృష్ట్వా తత్ర వై శంకరప్రభుమ్ ।
ప్రోద్విగ్న మానసశ్శైవో దధీచో వాక్యమబ్రవీత్ ॥

దీక్షితుడై, రక్షా బంధనోత్సవమును నిర్వర్తించి, స్వస్తి పుణ్యాహ వాచనమును చేసిన దక్షుడు భార్యతో గూడి ఆ సమయములో మిక్కిలి ప్రకాశించెను (21). శంభుడు కపాలధారి గనుక, ఆయనకు యజ్ఞార్హత లేదని నిశ్చయించి, దురాత్ముడగు దక్షుడు ఆ యజ్ఞమునందు శివుని ఆహ్వానించలేదు (22). దోషదర్శియగు దక్షుడు, సతి తన కుమార్తెయే అయిననూ, కపాలధారి యొక్క భార్య అనుకారణముచే యజ్ఞమునకు ఆహ్వానించలేదు (23). ఈ విధముగా దక్షయజ్ఞ మహోత్సవము కొనసాగుచుండెను. యజ్ఞ నియుక్తులైన వారందరు తమ తమ కార్యముల యందు నిమగ్నులైరి (24). ఇంతలో శివభక్తుడగు దధీచుడు అచట శంకర ప్రభువు కానరాకపోవుటచే ఉద్వేగముతో నిండిన మనస్సు గలవాడై ఇట్లు పలికెను (25).

దధీచ ఉవాచ ।

సర్వే శృణుత మద్వాక్యం దేవర్షి ప్రముఖా ముదా ।
కస్మాన్ని వాగతశ్శంభు రస్మిన్ యజ్ఞే మహోత్సవే ॥
ఏతే సురేశా మునయో మహత్తరాః సలో కపాలాశ్చ సమాగతా హి ।
తథాపి యజ్ఞస్తు న శోభతే భృశం పినాకినా తేన మహాత్మనా వినా ॥
యేనైవ సర్వాణ్యపి మంగలాని భవంతి శంసన్ తి మహావిపశ్చితః ।
సోఽసౌ న దృష్టోఽత్ర పుమాన్ పురాణో వృషధ్వజో నీలగలః పరేశః ॥

దధీచుడు ఇట్లు పలికెను –

దేవ ప్రముఖులారా! ఋషి ప్రముఖులారా! మీరందరు నా మాటను ఆనందముతో వినుడు. ఈ యజ్ఞ మహోత్సవము నందు శంభుడు ఏల రాలేదు? (26) ఈ దేవ ప్రభువులు, గొప్ప మునులు, లోకపాలురు కూడ వచ్చినారు గదా! కాని మహాత్ముడగు ఆ పినాకి లేనిదే ఈ యజ్ఞము అధికముగా శోభించుట లేదు (27). మంగళములన్నియు ఎవని వలన కలుగునని గొప్ప విద్వాంసులు చెప్పెదరో, అట్టి ఆ పురాణ పురుషుడు, వృషధ్వజుడు, నీలకంఠుడు అగు పరమేశ్వరుడు ఇచట కానరాలేదు (28).

అమంగలాన్యేవ చమంగలాని భవంతి యేనాధిగతాని దక్ష ।
త్రిపంచకేనాప్యథ మంగలాని భవంతి సద్యః పరతః పురాణి ॥
తస్మాత్త్వయైవ కర్తవ్య మాహ్వానం పరమేశితుః ।
త్వరితం బ్రహ్మణా వాపి విష్ణునా ప్రభవిష్ణునా ॥
ఇంద్రేణ లోకపాలైశ్చ ద్విజైస్సిద్ధైస్సహాధునా ।
సర్వథాఽఽనయనీయోఽసౌ శంకరో యజ్ఞపూర్తయే ॥
సర్వైర్భవద్భిర్గంతవ్యం యత్ర దేవో మహేశ్వరః ।
దాక్షాయణ్యా సమం శంభుమానయ ధ్వం త్వరాన్వితాః ॥

ఓ దక్షా! ఎవ్వనిచే స్వీకరింపబడిన అమంగళములు కూడా మంగళములగునో, అట్టి శివుడు తన పదిహేను నేత్రములతో చూడగా మహా నగరములైననూ వెంటనే మంగళ మయములగును (29). కావున, నీవు స్వయముగా పరమేశ్వరుని ఆహ్వానించవలెను. లేదా, బ్రహ్మచే గాని, సర్వ సమర్థుడగు విష్ణువుచే గాని వెంటనే ఆహ్వానింపజేయుము (30). యజ్ఞసిద్ధికొరకై ఇప్పుడు ఇంద్రుడుగాని, లోకపాలురు గాని, విప్రులుగాని, సిద్ధులుగాని ఆ శంకరుని తప్పని సరిగా తో డ్కొని రావలెను (3 1). మహేశ్వర దేవుడు ఉన్న చోటికి మీరందరు వెళుడు. సతీ దేవితో సహా శంభుని వెనువెంటనే తో డ్కొని రండు (32).

తేన సర్వం పవిత్రం స్యాచ్ఛంభునా పరమాత్మనా ।
అత్రాగతేన దేవేశా స్సాంబేన పరమాత్మనా ॥
యస్య స్మృత్యా చ నామోక్త్యా సమగ్రం సుకృతం భవేత్ ।
తస్మాత్సర్వ ప్రయత్నేన హ్యానేతవ్యో వృషధ్వజః ॥
సమాగతే శంకరేఽత్ర పావనో హి భవేన్మఖః ।
భవిష్య త్యన్య థాఽపూర్ణః సత్యమేత ద్బ్రవీమ్యహమ్ ॥

దేవ దేవుడు, సాంబుడు, పరమాత్మయగు శంభుడు ఇచటకు వచ్చినచో సర్వము పవిత్రమగును (33). శివుని స్మరించుటచే, నామమును ఉచ్చరించుటచే యజ్ఞము పరిపూర్ణము, సుకృతము అగును. కాన, సర్వ ప్రయత్నములను చేసి శివుని ఇచటకు తీసుకుని రండు (34). శంకరుడు ఇచటకు వచ్చినచో యజ్ఞము పావనమగును. అట్లు గానిచో యజ్ఞము పూర్ణము కాబోదు. నేను సత్యమును పలుకుచున్నాను (35).

బ్రహ్మోవాచ ।

తస్య తద్వచనం శ్రుత్వా దక్షి రోష సమన్వితః ।
ఉవాచ త్వరితం మూఢః ప్రహసన్నివ మూఢధీః ॥
మూలం విష్ణుర్దేవ తానాం యత్ర ధర్మస్సనాతనః ।
సమానీతో మయా సమ్యక్ కిమూనం యజ్ఞకర్మణి ॥
యస్మిన్ వేదాశ్చ యజ్ఞాశ్చ కర్మాణి వివిధాని చ ।
ప్రతిష్ఠితాని సర్వాణి సోఽసౌ విష్ణురిపగతః ॥
సత్యలోకాత్సమాయాతో బ్రహ్మా లోకపితామహః ।
వేదై స్సోపనిషద్భిశ్చ వివిధైరాగమై స్సహ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

మూఢబుద్ధి, క్రోధావిష్టుడునగు దక్షుడు ఆయన యొక్క ఆ మాటలను విని చిరునవ్వును నటిస్తూ వెంటనే ఇట్లు పలికెను (36). విష్ణువు దేవతలకు ఆధారము. సనాతన ధర్మము ఆయన యందు ప్రతిష్ఠితమై యున్నది. అట్టి విష్ణువును నేను సాదరముగా రప్పించితిని. ఈ యజ్ఞమునకు ఏమి లోటు వచ్చినది? (37). ఎవనియందు వేదములు, యజ్ఞములు, వివిధ కర్మలు సర్వము ప్రతిష్ఠితమై యున్నవో, అట్టి విష్ణువు ఇచటకు వచ్చి యున్నాడు (38). లోకములకు పితామహుడగు బ్రహ్మ వేదములతో, ఉపనిషత్తులతో, వివిధ శాస్త్రములతో గూడి సత్య లోకమునుండి విచ్చేసినాడు (39).

తథా సురగణై స్సాక మాగత స్సుర రాట్ స్వయమ్ ।
తథా యూయం సమాయాతా ఋషయో వీతకల్మషాః ॥
యే యే యజ్ఞో చితాశ్శాంతా: పాత్ర భూతాస్సమాగతాః ।
వేదవేదార్థ తత్త్వజ్ఞాస్సర్వే యూయం దృఢవ్రతాః ॥
అత్రైవ చ కిమస్మాకం రుద్రేణాపి ప్రయోజనమ్ ।
కన్యా దత్తా మయా విప్ర బ్రహ్మణా నోదితేన హి ॥
హరోఽ కులీనోఽసౌ విప్ర పితృమాతృ వివర్జితః ।
భూత ప్రేతపిశాచానాం పతిరేకోదురత్యయః ॥

మరియు ఇంద్రుడు స్వయముగా దేవతా గణములతో గూడి వచ్చినాడు. మరియు తొలగిన కల్మషములు గల ఋషులు మీరందరు విచ్చేసినారు (40). యజ్ఞమునకు యోగ్యమైన వారు, శాంతులు, సత్పాత్రులు, వేదముల తత్త్వమును వేదార్థమును ఎరింగిన వారు, దృఢమగు వ్రతము గల వారు నగు మీరందరు వచ్చినారు (41). మనకు ఇచట రుద్రునితో పని యేమి? హే దధీచీ! బ్రహ్మ ప్రేరేపించగా నేను ఆతనికి కన్యనిచ్చితిని (42). హే విప్రా! ఈ హరుడు కులముగాని, తల్లిదండ్రులు గాని లేనివాడు. భూత ప్రేత పిశాచములకు ప్రభువు. ఏకాకి. ఆతనిని అతిక్రమించుట చాల కష్టము (43).

ఆత్మ సంభావితో మూఢస్స్తబ్ధో మౌనీ సమత్సరః ।
కర్మణ్యస్మిన్న యోగ్యోఽసౌ నానీతో హి మయాఽధునా ॥
తస్మాత్త్వ మీదృశం వాక్యం పునర్వాచ్యం నహి క్వచిత్ ।
సర్వైర్భవద్భిః కర్తవ్యో యజ్ఞో మే సఫలో మహాన్ ॥

ఆతడు తానే గొప్ప యను గర్వము గల మూఢుడు. మౌనముగా నుండువా◌ాడు. అసూయాపరుడు. ఈ కర్మకు యోగ్యమైన వాడు కాదు. అందువలననే నేనాతనిని ఈనాడు రప్పించలేదు (44). కావున నీవు ఇట్టి పలుకులను మరియెచ్చటనూ చెప్పకుము. మీరందరు కలిసి నా మహాయజ్ఞమును సఫలము చేయుడు (45).

బ్రహ్మోవాచ ।

ఏతచ్ఛ్రుత్వా వచస్తస్య దధీచో వాక్యమబ్రవీత్ ।
సర్వేషాం శృణ్వతాం దేవమునీనాం సారసంయుతమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వాని ఈ మాటలను విని, దధీచుడు దేవతలు మునులు అందరు వినుచుండగా సారముతో గూడిన మాటను పలికెను (46).

దధీచ ఉవాచ ।

అయజ్ఞోఽయం మహాన్ జాతో వినా తేన శివేన హి ।
వినాశోఽపి విశేషేణ హ్యత్ర తే హి భవిష్యతి ॥
ఏవముక్త్వా దధీచోఽసావేక ఏవ వినిర్గతః ।
యజ్ఞవాటాచ్చ దక్షస్య త్వరిత స్స్వాశ్రమం యయౌ ॥
తతోఽన్యే శాంకరా యే చ ముఖ్యాశ్శివమతానుగా: ।
నిర్యయుస్స్వాశ్రమాన్ సద్యశ్శాపం దత్త్వా తథైవ చ ॥
మునౌ వినిర్గతే తస్మిన్ మఖాదన్యేషు దుష్టధీః ।
శివ ద్రోహీ మునీ దక్షః ప్రహసన్నిద మబ్రవీత్ ॥

దధీచుడు ఇట్లు పలికెను – .

శివుడు లేని ఈ మహాయజ్ఞము అయజ్ఞముగా మారినది. మరియు ఇచట విశేషించి నీ వినాశము కూడ జరుగగలదు (47). దధీచుడు ఇట్లు పలికి ఆయన ఒక్కడే దక్షుని యజ్ఞ వాటిక నుండి బయటకు వచ్చి వేగముగా తన ఆశ్రమమునకు వెళ్లి పోయెను (48). తరువాత శివ మతానుయాయులగు ఇతర శంకర భక్తులు కూడా బయటకు వచ్చి, వెంటనే అదే తీరున శాపమునిచ్చి, తమ ఆశ్రమములకు వెళ్లిరి (49). దధీచి, ఇతర శంకర భక్తులు ఆ యజ్ఞమునుండి బయటకు రాగానే, దుష్టబుద్ధి శివ ద్రోహి అగు దక్షుడు నవ్వుచూ ఆ మునులతో నిట్లనెను (50).

దక్ష ఉవాచ

గతశ్శివ ప్రియో విప్రో దధీచో నామ నామతః ।
అన్యే తథావిధా యే చ గతాస్తే మమ చాధ్వరాత్ ॥
ఏతచ్ఛుభతరం జాతం సంమతం మే హి సర్వథా ।
సత్యం బ్రవీమి దేవేశ సురాశ్చ మునయస్తథా ॥
వినష్టచిత్తా మందాశ్చ మిథ్యా వాదరతాః ఖలా: ।
వేద బాహ్యా దురాచారా స్త్యాజ్యాస్తే మఖకర్మణి ।
వేదవాదరతా యూయం సర్వే విష్ణుపురోగమాః ।
యజ్ఞం మే సఫలం విప్రాస్సు రాః కుర్వంతు మా చిరమ్ ॥

దక్షుడిట్లు పలికెను -

శివునకు ప్రియుడగు దధీచుడు అను బ్రాహ్మణుడు వెళ్లినాడు. అటు వంటి వారే మరి కొందరు కూడా నా యజ్ఞమునుండి తొలగిపోయిరి (51). ఇది అంతయూ మిక్కిలి శుభకరము. నాకు అన్ని విధముల సమ్మతము. ఇంద్రా! దేవతలారా! మునులారా! నేను సత్యమును పలుకుచున్నాను (52). వివేకము లేని మూర్ఖులను, మిథ్యావాదముల యందభిరుచి గల దుష్టులను, వేద బాహ్యులను, దురాచారులను యజ్ఞ కర్మ లోనికి రానీయరాదు (53). మీరందరు వేదాధ్యయన పరులు. మీకు ముందు విష్ణువు ఉండి నడిపించును. ఓ బ్రాహ్మణులారా! దేవతలారా! విలంబము లేకుండగా నా యజ్ఞమును సఫలము చేయుడు (54).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య శివమాయా విమోహితా: ।
యన్మఖే దేవయజనం చక్రుస్సర్వే సురర్షయః ॥
ఇతి తన్మఖశాపో హి వర్ణితో మే మునీశ్వర ।
యజ్ఞ విధ్వం సయోగోఽపి ప్రోచ్యతే శృణు సాదరమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్రసంహితాయాం ద్వితీయే సతీఖండే యజ్ఞప్రారంభో నామ సప్తవింశోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వాని ఈ మాటలను విని శివమాయచే విమోహితులైన వారై దేవర్షులు అందరు ఆ యజ్ఞమునందు దేవతలకు హవిస్సులనీయ నారంభించిరి (5 5). ఓ మహర్షీ! ఇంతవరకు ఆ యజ్ఞమునకు శాపము కలిగిన తీరును వర్ణించితిని. ఇపుడు ఆ యజ్ఞము విధ్వంసమైన తీరును వర్ణించెదను. శ్రద్ధతో వినుము (56).

శ్రీ శివ మహాపురాణములోని రెండవదియగు రుద్ర సంహిత యందు రెండవది యగు సతీఖండములో దక్ష యజ్ఞ ప్రారంభమనే ఇరువది ఏడవ అధ్యాయము ముగిసినది (27).

28 - సతీ యాత్ర

బ్రహ్మోవాచ ।

యదా యయుర్దక్షమఖముత్సవేన సురర్షయః ।
తస్మిన్నేవాంతరే దేవీ పర్వతే గంధమాదనే ॥
ధారాగృహే వితానేన సఖీభిః పరివారితా ।
దాక్షాయణీ మహా క్రీడాశ్చకార వివిధాస్సతీ ॥
క్రీడాసక్తా తదా దేవీ దదర్శాథ ముదా సతీ ।
దక్షయజ్ఞే ప్రయాంతం చ రోహిణ్యా పృచ్ఛ్య సత్వరమ్ ॥
దృష్ట్వా సీమంతయా భూతాం విజయాం ప్రాహ సా సతీ ।
స్వసఖీం ప్రవరాం ప్రాణ ప్రియాం సా హి హితావహామ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుని యజ్ఞమునకు దేవతలు, ఋషులు వెళ్లుచున్న సమయములోనే సతీదేవి గంధమాదన పర్వతమునందుండెను (1). దక్షపుత్రియగు సతి అరుగులతో కూడిన ఈత కొలను యందు సఖురాండ్రతో గూడి చిరకాలము క్రీడించెను (2). దక్షుని పుత్రియగు సతి ఆనందముతో క్రీడించుచూ, రోహిణీతో కలిసి దక్ష యజ్ఞమునకు వెళ్లుచున్న చంద్రుని చూచెను. ఆమె వెంటనే క్రీడలనుండి సెలవు తీసుకొని (3), తనకు ప్రాణ ప్రియురాలు, తన క్షేమమును చేయునది, విజయ అను పేరు గలది అగు తన సఖి కేశాలంకారమును చేసుకొనుచుండగా చూచెను. ఆ సతీదేవి ఆమెతో నిట్లనెను (4).

సత్యువాచ।

హే సఖీ ప్రవరే ప్రాణప్రియా త్వం విజయే మమ ।
క్వ గమిష్యతి చంద్రోఽయం రోహిణ్యాపృచ్ఛ్య సత్వరమ్ ॥

సతీదేవి ఇట్లు పలికెను -

ఓ విజయా! నీవు నాకు ప్రాణసమమైన ప్రీతిగల, సఖురాండ్రలో కెల్ల శ్రేష్ఠమైన సఖివి. ఈ చంద్రుడు రోహిణితో గూడి ఎచటకు వెళ్లుచున్నాడు? వెంటనే తెలుసుకొని రమ్ము (5).

బ్రహ్మోవాచ ।

తథోక్తా విజయా సత్యా గత్వా తత్సన్నిధౌ ద్రుతమ్ ।
క్వ గచ్ఛసీతి పప్రచ్ఛ శశినం తం యథోచితమ్ ॥
విజయోక్త మథాకర్ణ్య స్వయాత్రాం పూర్వమాదరాత్ ।
కథితం తేన తత్సర్వం దక్షయజ్ఞోత్సవాదికమ్ ॥
తచ్ఛ్రుత్వా విజయా దేవీం త్వరితా జాతసంభ్రమా ।
కథయామాస తత్సర్వం యదుక్తం శశినా సతీమ్ ॥
తచ్ఛ్రుత్వా కాలికా దేవీ విస్మితా భూత్సతీ తదా ।
విమృశ్య కారణం తత్రా జ్ఞాత్వా చేతస్య చింతయత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

సతి అట్లు ఆజ్ఞాపించగా, విజయ వెంటనే చంద్రుని వద్దకు వెళ్లి ఎచటకు వెళ్లుచుంటివి? అని మర్యాదగా ప్రశ్నించెను (6). విజయ యొక్క ప్రశ్నను విని చంద్రుడు తాను దక్షుని యజ్ఞమనే ఉత్సవమునకు వెళ్లుచున్నానని చెప్పెను. మరియు ఆదర పూర్వకముగా వివరములనన్నిటినీ చెప్పెను (7). ఆ మాటలను విని ఆశ్చర్యమును పొందిన విజయ వేగముగా సతీదేవి వద్దకు వెళ్లి, చంద్రుడు చెప్పిన ఆ వృత్తాంతము నంతనూ చెప్పెను (8). ఆ మాటను విని నీల వర్ణముగల ఆ సతీదేవి చాల ఆశ్చర్యమును పొందెను. అట్లు జరుగుటకు గల కారణమును గూర్చి ఆలోచించిననూ, ఆమెకు తెలియలేదు. ఆమె తన మనస్సులో ఇట్లు తలపోసెను (9).

దక్షః పితా మే మాతా చ వీరిణీ నౌ కుతుస్సతీ ।
ఆహ్వానం న కరోతి స్మ విస్మృతా మాం ప్రియాం సుతామ్ ॥
పృచ్ఛేయం శంకరం తత్ర కారణం సర్వ మాదరాత్ ।
చింతయిత్వేతి సాసీద్వై తత్ర గంతుం సునిశ్చయా ॥
అథ దాక్షాయణీ దేవీ విజయాం ప్రవరాం సఖీమ్ ।
స్థాపయిత్వా ద్రుతం తత్ర సమగచ్ఛచ్ఛివాంతికమ్ ॥
దదర్శ తం సభామధ్యే సంస్థితం బహుభిర్గణైః ।
నంద్యాదిభిర్మహావీరైః ప్రవరైర్యూథయూథపైః ॥

నా తండ్రియగు దక్షుడు, తల్లియగు వీరిణి మమ్ములనిద్దరినీ ఏల ఆహ్వానించలేదో! ప్రియకుమార్తెనగు నన్ను మరచిరా యేమి? (10). దీనికి గల కారణమును గూర్చి శంకరుని అడిగెదను. ఇట్లు తలపోసి ఆమె ఆ యజ్ఞమునకు వెళ్లుటకై నిశ్చయించుకొనెను (11). అపుడా దాక్షాయణీ దేవి తన ప్రియ సఖియగు విజయను అచటనే యుంచి వెంటనే శివుని వద్దకు వెళ్లెను (12). సభామధ్యములో అనేక గణములతో, నంది మొదలగు మహా వీరులతో, శ్రేష్ఠులగు గణాధ్యక్షులతో చుట్టు వారబడియున్న ఆ శివుని చూచెను (13).

దృష్ట్వా తం ప్రభుమీశానం స్వపతిం సాథ దక్షజా ।

ప్రష్టుం తత్కారణం శీఘ్రం ప్రాప శంకరసన్నిధిమ్ ॥

శివేన స్థాపితా స్వాంకే ప్రీతియుక్తేన స్వప్రియా ।

ప్రమోదితా వచో భిస్సా బహుమాన పురస్సరమ్ ॥

అథ శంభుర్మహా లీల స్సర్వేశస్సుఖదస్సతామ్ ।

సతీమువాచ త్వరితం గణమధ్యస్థ ఆ దరాత్ ॥

ఆ దాక్షాయణి తన భర్తయగు ఈశ్వర ప్రభువును అచట చూచి, ఆహ్వానము రాకుండుటకు గల కారణమునడుగుటకై శంకరుని సన్నిధికి వెంటనే వెళ్లెను (14). శివుడు తన ప్రియురాలగు ఆమెను తన అంకముపై కూర్చుండబెట్టుకొని ప్రేమతో, ఆదరముతో మాటలాడగా, ఆమె చాల సంతసించెను (15). అపుడు గొప్ప లీలలను ప్రకటించువాడు, సర్వేశ్వరుడు, సత్పురుషులకు సుఖములనిచ్చువాడునగు శంభుడు గణముల మధ్య విరాజిల్లువాడై ఆదరముతో వెంటనే సతీదేవితో నిట్లనెను (16).

శంభురువాచ ।

కిమర్థమాగతాత్ర త్వం సభామధ్యే సవిస్మయా ।

కారణం తస్య సుప్రీత్యా శీఘ్రం వద సుమధ్యమే ॥

శంభుడిట్లు పలికెను -

ఓ సుందరీ! ఈ సభా మధ్యములోనికి విస్మయముతో గూడిన దానవై నీవు వచ్చుటకు గల కారణమును ప్రీతితో నాకు వెంటనే చెప్పుము (17).

బ్రహ్మోవాచ ।

ఏవముక్తా తదా తేన మహేశేన మునీశ్వర ।

సాంజలిస్సు ప్రణమ్యాశు సత్యువాచ ప్రభుం శివా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! ఆ మహేశ్వరుడు అపుడిట్లు పలుకగా, శివపత్నియగు సతి చేతులు జోడించి నమస్కరించి వెంటనే ఇట్లు పలికెను (18).

సత్యువాచ ।

పితుర్మము మహాన్ యజ్ఞో భవతీతి మయా శ్రుతమ్ ।
తత్రోత్సవో మహానస్తి సమవేతాస్సురర్షయః ॥
పితుర్మమ మహాయజ్ఞే కస్మాత్త్వవ న రోచతే ।
గమనం దేవదేవేశ తత్సర్వం కథయ ప్రభో ॥
సుహృదామేష వై ధర్మస్సుహృద్భిస్సహ సంగతిః ।
కుర్వంతి యన్మహాదేవ సుహృదః ప్రీతివర్ధనీమ్ ॥
తస్మాత్సర్వ ప్రయత్నేన మయా గచ్ఛ సహ ప్రభో ।
యజ్ఞవాటం పితుర్మేఽద్య స్వామిన్ ప్రార్థనయా మమ ॥

సతీదేవి ఇట్లనెను -

నా తండ్రి గొప్ప యజ్ఞమును చేయుచున్నాడని నేను వింటిని. అచట గొప్ప ఉత్సవము జరుగుచున్నది. దేవతలు, ఋషులు వచ్చి యున్నారు (19). ఓ దేవదేవేశ! ప్రభూ! నా తండ్రి చేయు మహాయజ్ఞమునకు వెళ్లుట నీకు అభీష్టము ఏల కాలేదు? ఆ విషయము నంతనూ చెప్పుము (20). మహాదేవా! మంచి హృదయము గల వారితో కలిసి మెలిసి ఉండి వారికి ప్రీతిని వర్ధిల్ల జేయుట మంచి హృదయము గల వారి ధర్మము గదా! (21). ఓ ప్రభూ! స్వామీ! కావున నీవు అన్ని ఏర్పాట్లను చేసి, నా ప్రార్థనను మన్నించి, నాతో గూడి నా తండ్రి యొక్క యజ్ఞశాలకు ప్రయాణమును ఈనాడే ఆరంభించుము (22).

బ్రహ్మోవాచ ।

తస్యా స్తద్వచనం శ్రుత్వా సత్యా దేవో మహేశ్వరః ।
దక్ష వాగిషుహృద్విద్ధో బభాషే సూనృతం వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

మహేశ్వర దేవుడు ఆ సతీదేవి యొక్క ఆ మాటలను విని, దక్షుని వాక్కులనే బాణములచే కొట్టబడిన హృదయము గలవాడై, ఈ యథార్థవచనములను పలికెను (23).

మహేశ్వర ఉవాచ ।

దక్షస్తవ పితా దేవి మమ ద్రోహీ విశేషతః ।
యస్య యే మానినస్సర్వే ససురర్షిముఖాః పరే ॥
తే మూఢా యజనం ప్రాప్తాః పితుస్తే జ్ఞానవర్జితాః ।
అనాహూతాశ్చ యే దేవి గచ్ఛంతి పరమందిరమ్ ॥
అవమానం ప్రాప్నువంతి మరణాదధికం తథా ।
పరాలయం గతోఽపీంద్రో లఘుర్భవతి తద్విధః ॥
కా కథా చ పరేషాం వై రీఢా యాత్రా హి తద్విధా ।
తస్మాత్త్వయా మయా చాపి దక్షస్య యజనం ప్రతి ॥
న గంతవ్యం విశేషేణ సత్యముక్తం మయా ప్రియే ।

మహేశ్వరుడిట్లు పలికెను –

ఓ దేవీ! నీ తండ్రియగు దక్షుడు నాకు విశేషించి ద్రోహమును చేసినాడు. గర్విష్ఠులు, జ్ఞాన విహీనులు అగు దేవతలు, ఇతరులు అందరు (24) ఆ నీ తండ్రి యొక్క. యజ్ఞమునకు వెళ్లినారు. వారు మూర్ఖులు. ఓ దేవీ! ఎవరైతే ఆహ్వానము లేకుండగా ఇతరుల గృహమునకు వెళ్లేదరో (25), వారు మరణము కంటే అధికమగు దుఃఖమునిచ్చే అవమానమును పొందెదరు. ఆ విధముగా ఆహ్వానము లేనిదే ఇతరుల గృహమునకు వెళ్లువాడు ఇంద్రుడైననూ తేలికయగును (26). ఇతరుల మాట చెప్పునదేమున్నది? ఆ విధముగా వెళ్లువారికి అవమానము లభించును. కావున నీవు గాని, నేను గాని విశేషించి దక్షుని యజ్ఞమునకు (27) వెళ్లరాదు. ఓ ప్రియురాలా! నేను యథార్థమును చెప్పితిని.

తథారిభిర్న వ్యథతే హ్యర్దితోఽపి శరైర్జనః ॥
స్వానాం దురుక్తిభిర్మర్మతాడితస్స యథా మతః ।
విద్యాదిభిర్గుణైష్షడ్భి రసదన్యైస్సతాం స్మృతౌ ॥
హతాయాం భూయసాం ధామ న పశ్యంతి ఖలాః ప్రియే ।

తనకు కావలసిన వారి నిందా వచనములచే హృదయము నందు వేధింపబడినవాడు పొందే దుఃఖమును, శత్రువులైననూ బాణములతో కొట్టి కలిగించలేరు. ఓ ప్రియురాలా! సత్పురుషుల యందు ఉండే విద్య మొదలగు ఆరు సద్గుణములు ఎవరి బుద్ధియందు లేకుండా నశించినవో, అట్టి దుష్టులు మహాత్ముల దివ్యశక్తిని గనలేరు (28 , 29, 30).

బ్రహ్మో వాచ ।

ఏవముక్తా సతీ తేన మహేశేన మహాత్మనా ॥

ఉవాచ రోషసంయుక్తా శివం వాక్యవిదాం వరమ్ ।

బ్రహ్మ ఇట్లు పలికెను -

మహాత్ముడగు మహేశ్వరుడిట్లు పలుకగా, సతీదేవి రోషముతో కూడినదై, వాక్యవేత్తలలో శ్రేష్ఠుడగు శివునితో నిట్లనెను (31).

సత్యువాచ ।

యజ్ఞ స్స్యాత్సఫలో యేన స త్వం శంభోఽఖిలేశ్వర ॥

అనాహూతోఽసి తేనాద్య పిత్రా మే దుష్టకారిణా ।

తత్సర్వం జ్ఞాతుమిచ్ఛామి భవ భావం దురాత్మనః ॥

సురర్షీణాం చ సర్వేషామాగతానాం దురాత్మనామ్ ।

తస్మాచ్చాద్యైవ గచ్ఛామి స్వపితుర్య జనం ప్రభో ॥

అను జ్ఞాం దేహి మే నాథ తత్ర గంతుం మహేశ్వర ।

సతీదేవి ఇట్లు పలికెను -

ఓ శంభో! నీవు అఖిలేశ్వరుడవు. నీ సన్నిధిచే యజ్ఞము సఫలమగును (32). కాని దుఃర్బుద్ధియగు నా తండ్రి ఈనాడు నిన్ను ఆహ్వానించలేదు. ఓ భవా! ఆ దురాత్ముని మనో భావములనన్నిటినీ నేను తెలియ గోరుచున్నాను (33). ఆ యజ్ఞమునకు విచ్చేసిన దుష్టులగు దేవతల, ఋషుల అభిప్రాయములను కూడ నేను తెలియ గోరుచున్నాను. కావున, ఓ ప్రభూ! నేనీనాడే నా తండ్రి యజ్ఞమునకు వెళ్లెదను (34). నాథా! మహేశ్వరా! అచటికి వెళ్లుటకు నాకు అనుమతినిమ్ము.

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తో భగవాన్ రుద్రస్తయాదేవ్యా శివస్స్వయమ్ ॥

విజ్ఞాతాఖిలదృక్ ద్రష్టా సతీం సూ తికరోఽబ్రవీత్ ।

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ దేవి రుద్ర భగవానునితో నిట్లు పలుకగా, స్వయముగా సర్వమును చూచే సాక్షిస్వరూపుడు (35), జగత్కారణుడు అగు శివుడు సతీదేవితో నిట్లనెను.

శివ ఉవాచ ।

యద్యేవం తే రుచిర్దేవి తత్ర గంతు మవశ్యకమ్ ॥

సువ్రతే వచనాన్మే త్వం గచ్ఛ శీఘ్రం పితుర్మఖమ్ ।

ఏతం నందిన మారుహ్య వృషభం సజ్జమా దరాత్ ॥

మహారాజోపచారాణి కృత్వా బహుగుణాన్వితా ।

భూషితం వృషమారోహేత్యుక్తా రుద్రేణ సా సతీ ॥

సుభూషితా సతీ యుక్తా హ్యగమత్పి తృమందిరమ్ ।

మహారాజోపచారాణి దత్తాని పరమాత్మనా ॥

సుచ్ఛత్ర చామరా దీని సద్వస్త్రాభరణాని చ ।

శివుడిట్లు పలికెను

ఓదేవీ! గొప్ప వ్రతము గలదానా! నీవు అచటకు తప్పక వెళ్లవలెనని కోరుచున్నట్లైతే, నేను అనుమతి నిచ్చుచున్నాను. నీవు శీఘ్రమే నీ తండ్రి చేయు యజ్ఞమునకు వెళ్లుము. ఈ నందిని శ్రద్ధగా సజ్జితము చేసి, దానిని అధిష్ఠించి వెళ్లుము (36, 37). సర్వ సద్గుణ సంపన్నవగు నీవు మహారాజోప చారములనన్నింటిని వెంటదీసుకుని, అలంకారములతో గూడిన వృషభము నధిష్ఠించుము. అని రుద్రుడు సతీదేవితో చెప్పెను (38). సతీదేవి చక్కగా అలంకరించుకొని పరివారముతో గూడి తండ్రి ఇంటికి వెళ్లెను. పరమాత్మ ఆమెకు గొప్ప ఛత్రము, చామరము, విలువైన వస్త్రములు, ఆభరణములు మొదలగు రాజోపచారములను ఏర్పాటు చేసెను (39).

గణాష్షష్టి సహస్రాణి రౌద్రా జగ్ముశ్శివాజ్ఞయా ॥

కుతాహలయుతా: ప్రీతా మహోత్సవ సమన్వితాః ।

తదోత్సవో మహానాసీ ద్యజనే తత్ర సర్వతః ॥

సత్యాశ్శివ ప్రియాయాస్తు వామదేవగణైః కృతాః ।

కుతూహలం గణాశ్చ క్రు శ్శివయోర్యశ ఉజ్జగుః ॥

మార్గాంతే పుప్లువుః ప్రీత్యా మహావీరాశ్శివ ప్రియాః ।

సర్వథాసీన్మహాశో భా గమనే జగదంబికే ॥

సుఖారావస్సంబభూవ పూరితం భువనత్రయమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే సతీయాత్రా వర్ణనం నామ అష్టావింశోఽధ్యాయః॥

కుతూహలముతో ప్రీతితో గూడిన అరువదివేల రుద్ర గణములు మహోత్సవ పూర్వకముగా శివుని ఆజ్ఞచే ఆమె వెంట వెళ్లిరి. అచట యజ్ఞమునందు సర్వత్రా గొప్ప ఉత్సవము జరుగుచుండెను(40,41). శివుని ప్రియురాలగు సతీదేవి యొక్క ప్రయాణములో వామదేవుని గణములు ఉమాశంకరుల కీర్తిని కుతూహలముతో, ఉత్సాహముతో గానము చేసిరి (42). శివునకు ప్రియులు, మహావీరులునగు ఆ గణములు మార్గ మధ్యములో ఆనందముతో గెంతుచుండిరి. జగన్మాత యొక్క ఆ ప్రయాణములో అన్ని విధములుగా గొప్ప శోభ కలిగెను (43). ఆ సుఖకరమగు ధ్వనిచే ముల్లోకములు నిండెను (44).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు సతీఖండములో సతీయాత్రా వర్ణనమనే ఇరువది ఎనిమిదవ అధ్యాయము ముగిసినది (28).

29 - దక్ష యజ్ఞములో సతి

బ్రహ్మోవాచ ।

దాక్షాయణీ గతా తత్ర యత్ర యజ్ఞో మహా ప్రభః ।
సురాసురమునీంద్రాది కుతూహల సమన్వితః ॥
స్వపితుర్భవనం తత్ర నానాశ్చర్య సమన్వితమ్ ।
దదర్శ సుప్రభం చారు సురర్షిగణ సంయుతమ్ ॥
ద్వారి స్థితా తదా దేవీ హ్యవరుహ్య నిజాసనాత్ ।
నందినోఽభ్యంతరం శీఘ్రమేకైవా గచ్ఛదధ్వరమ్ ॥
ఆగతాం చ సతీం దృష్ట్వాఽసిక్నీ మాతా యశస్వినీ ।
అకరోదాదరం తస్యా భగిన్యశ్చ యథోచితమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుని యజ్ఞము మహా ప్రభతో కొనసాగుచుండెను. దేవతలు, రాక్షసులు, మునులు, ఇంద్రాది దిక్పాలకులు ఉత్సాహముతో దానిలో పాల్గొనిరి. దక్షపుత్రి అచటకు వెళ్లెను (1). అనేక వింతలతో గూడినది, గొప్ప కాంతి గలది, దేవతల ఋషుల గణములతో కూడినది అగు తన తండ్రి ప్రాసాదము నామె అచట చూచెను (2). అపుడా దేవి ద్వారము వద్ద తన వాహనమగు నందినుండి దిగి వెంటనే ఆమె ఒక్క తెయే లోపలకు యజ్ఞశాలకు వెళ్లెను (3). యశస్వినియగు ఆమె తల్లి అసిక్ని, మరియు సోదరీ మణులు ఆమెకు ఉచితమగు మర్యాదలను చేసిరి (4).

నాకరోదాదరం దక్షో దృష్ట్వా తామపి కించన ।
నాన్యోఽపి తద్భయాత్తత్ర శివమాయా విమోహితః ॥
అథ సా మాతరం దేవీ పితరం చ సతీ మునే ।
అనమద్విస్మితాత్యంతం సర్వలోక పరాభవాత్ ॥
భాగాన పశ్యద్దేవానాం హర్యాదీనాం తదధ్వరే ।
న శంభు భాగమకరోత్ క్రోధం దుర్విషహం సతీ ॥

దక్షుడు ఆమెను చూచెను. కాని ఎట్టి ఆదరమును చూపలేదు. శివమాయచే విమోహితులైన ఇతరులు కూడా వాని భయముచే ఆమెను ఆదరింపలేదు (5). ఓ మహర్షీ! ఈ విధముగా సర్వుల అనాదరమునకు గురి అయిన ఆ సతి మిక్కిలి ఆశ్చర్యమును పొంది తల్లికి, తండ్రికి సమస్కరించెను (6). ఆ యజ్ఞములో విష్ణువు మొదలగు దేవతల కీయబడిన హవిర్భాగముల నామె చూచెను. కాని దక్షుడు శంభునకు భాగము నీయలేదు. సతీదేవికి పట్టరాని కోపము కలిగెను (7).

తదా దక్షం దహంతీవ రుషా పూర్ణా సతీ భృశమ్ ।
క్రూరదృష్ట్యా విలోక్యైవ సర్వానప్యవమానితా ॥

ఈ విధముగా అవమానింపబడిన సతీదేవి మిక్కిలి క్రోధమును పొంది దక్షుని దహించువేయునా యన్నట్లు చూచెను. మరియు ఇతరులను కూడ భయమును గొల్పు దృష్టితో చూచెను (8).

సత్యువాచ।

అనాహూతస్త్వయా కస్మా చ్ఛంభుః పరమశోభనః ।
యేన పూతమిదం విశ్వం సమగ్రం సచరాచరమ్ ॥
యజ్ఞో యజ్ఞవిదాం శ్రేష్ఠో యజ్ఞాంగో యజ్ఞదక్షిణః ।
యజ్ఞకర్తా చ యశ్శంభుస్తం వినా చ కథం మఖః ॥
యస్య స్మరణమాత్రేణ సర్వం పూతం భవత్యహో ।
వినా తేన కృతం సర్వమపవిత్రం భవిష్యతి ॥
ద్రవ్యమంత్రాదికం సర్వం హవ్యం కవ్యం చ యన్మయమ్ ।
శంభునా హి వినా తేన కథం యజ్ఞః ప్రవర్తితః ॥

సతి ఇట్లు పలికెను -

పరమ మంగళ స్వరూపుడగు శంభుని నీవేల ఆహ్వానించలేదు? ఆయన ఈ చరాచర జగత్తునకంతకు పవిత్రత నాపాదించుచున్నాడు (9). యజ్ఞ స్వరూపుడు, యజ్ఞవేత్తలలో శ్రేష్ఠుడు, యజ్ఞము అంగముగా గలవాడు, యజ్ఞములోని దక్షిణ స్వరూపముగా గలవాడు, సోమయాజి స్వరూపుడునగు శంభుడు లేని యజ్ఞము ఎట్లు సంభవము? (10). ఆయనను స్మరించినంత మాత్రాన సర్వము పవిత్రమగును. ఆశ్చర్యము! ఆయన యొక్క స్మరణ లేని కర్మలన్నియూ అపవిత్రములగును (11). యజ్ఞ ద్రవ్యములు, మంత్రములు, దేవతల కిచ్చే హవిర్భాగములు, పితరులకిచ్చే కవ్యము ఇత్యాది సర్వము ఆయన యొక్క స్వరూపమే. అట్టి శంభుడు లేని యజ్ఞము ఎట్లు ప్రవర్తిల్లుచున్నది ? (12).

కిం శివం సురసామాన్యం మత్వాకర్షీరనా దరమ్ ।
భ్రష్టబుద్ధిర్భవానద్య జాతోఽసి జనకాధమ ॥
విష్ణు బ్రహ్మాదయో దేవా యం సంసేవ్య మహేశ్వరమ్ ।
ప్రాప్తాస్స్వపదవీం సర్వే తం న జానాసి రే హరమ్ ॥
ఏతే కథం సమాయాతా విష్ణు బ్రహ్మాదయ స్సురాః ।
తవ యజ్ఞే వినా శంభుం స్వప్రభుం మునయస్తథా ॥

ఓరీ తండ్రీ! నీవు అధముడవు. శివుని ఒక సామాన్య సురునిగా భావించి నీవు అనాదరము చేసితివి. ఈనాటికి నీ బుద్ధి భ్రష్టమైనది (13). ఓరీ! ఏ మహేశ్వరుని సేవించి విష్ణు బ్రహ్మాది దేవతలందరు తమ తమ పదవులను పొందినారో, అట్టి హరుని ఎరుగకున్నావు (14). విష్ణు బ్రహ్మాది దేవతలు, ఈ మహర్షులు తమ ప్రభువగు శంభుడు లేని ఈ నీ యజ్ఞమునకు ఎట్లు విచ్చేసిరి? (15).

బ్రహ్మోవాచ।

ఇత్యుక్త్వా పరమేశానీ విష్ణ్వాదీన్ సకలాన్ ప్రతి ।
పృథక్ పృథగవోచత్సా భర్త్సయంతీ శివాత్మికా॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివస్వరూపిణి, పరమేశ్వరి అగు ఆ సతి ఇట్లు పలికి, మరల విష్ణ్వాదులనందరినీ వేర్వేరుగా భయము కలిగించుచున్నదై ఇట్లు పలికెను (16).

సత్యువాచ ।

హే విష్ణో త్వం మహాదేవం కిం న జానాసి తత్త్వతః ।
సగుణం నిర్గుణం చాపి శ్రుతయో యం వదంతి హి ॥
యద్యపి త్వాం కరం దత్త్వా బహువారం మహేశ్వరః ।
అశిక్షయత్పురా శాల్వ ప్రముఖాకృతిభిర్హరే ॥
తదపి జ్ఞానమాయాతం న తే చేతసి దుర్మతే ।
భాగార్థీ దక్షయజ్ఞేఽస్మిన్ శివం స్వస్వామినం వినా ॥
పురా పంచముఖో భూత్వా గర్వితోఽసి సదాశివమ్ ।
కృతశ్చతుర్ముఖస్తేన విస్మృతోఽపి తదద్భుతమ్ ॥

సతి ఇట్లు పలికెను -

ఓ విష్ణూ! నీవు మహాదేవుని స్వరూపము నెరుంగవా? వేదములాయనను సగుణుడనియు, నిర్గుణుడనియు కూడ వర్ణించుచున్నవి గదా! (17). ఓ హరీ! పూర్వము మహేశ్వరుడు అనేక పర్యాయములు నీకు చేయూత నిచ్చి, నీవు వరాహాది అవతారములను ధరించుటకు ఆవశ్యకమగు శిక్షణ నిచ్చి యుండెను (18). ఓరీ! దుష్టబుద్ధీ! అయిననూ నీకు మనస్సులో జ్ఞానము ఉదయించలేదు. నీ ప్రభువగు శివుడు లేని ఈ దక్షయజ్ఞమునకు భాగమును గోరి వచ్చితివి (19). ఓరీ బ్రహ్మా! పూర్వము నీవు అయిదు ముఖములు గలవాడవై సదాశివుని ఎదుట గర్వమును చూపగా, ఆయన నిన్ను నాల్గు ముఖములు గలవానిని చేసెను. నీవు ఆ అద్భుతమును విస్మరించితివి (20).

ఇంద్ర త్వం కిం న జానాసి మహాదేవస్య విక్రమమ్ ।
భస్మీ భూతః పవిస్తే హి హరేణ క్రూరకర్మణా ॥
హే సురాః కిం న జానీథ మహాదేవస్య విక్రమమ్ ।
అత్రే వసిష్ఠ మునయో యుష్మాభిః కిం కృతం త్విహ ॥
భికాటనం చ కృతవాన్ పురా దారువనే విభుః ।
శప్తో యద్భిక్షుకో రుద్రో భవద్భిర్మునిభిస్తదా ॥
శప్తేనాపి చ రుద్రేణ యత్కృతం విస్మృతం కథమ్ ।
తల్లింగే నాఖిలం దగ్ధం భువనం సచరాచరమ్ ॥



ఓరీ! ఇంద్రా! నీవు మహాదేవుని పరాక్రమమునెరుంగవా? క్రూరమగు కర్మలను చేయగలిగే హరునిచే నీ వజ్రము భస్మము చేయబడినది (21). ఓ దేవతలారా! మహాదేవుని పరాక్రమమును మీరెరుంగరా? ఓయీ అత్రీ! వసిష్ఠా! మునులారా! మీరిచట ఏమి చేసినారు? (22) పూర్వము దారువనములో ఆ రుద్ర విభుడు భిక్షాటనమును చేసినాడు. ఏలయన, ఆ సమయములో మునులగు మీరు ఆయనను భిక్షుకుడవు కమ్మని శపించిరి (23). అట్లు శపించిననూ రుద్రుడు ఏమి చేసినాడో మరచినారా ఏమి? లింగ రూపుడగు శివుడు స్థావర జంగమాత్మకమగు జగత్తునంతనూ దహించివేసినాడు (24).

సర్వే మూఢాశ్చ సంజాతా విష్ణు బ్రహ్మాదయస్సురాః ।

మునయోఽన్యే వినా శంభుమాగతా యదిహాధ్వరే ॥

సర్వే వేదాశ్చ సంభూతాస్సాంగాశ్శాస్త్రాణి వాగ్యతః ।

యోఽసౌ వేదాంత గశ్శంభుః కైశ్చిద్ జ్ఞాతుం న పార్యతే ॥

విష్ణువు బ్రహ్మ మొదలగు సర్వ దేవతలు, మునులు, ఇతరులు శంకరుడు లేని ఈ యజ్ఞమునకు వచ్చి మూర్ఖులైరి (25). ఎవని నుండి సర్వవేదములు, వేదాంగములు, శాస్త్రములు, వాక్కు పుట్టినవో, ఎవడు వేదాంతములచే ప్రతిపాదింపబడుచున్నాడో, అట్టి శంభుని కొందరు మాత్రమే తెలియగలరు. ఇతరులకు ఆయన అందడు (26).

బ్రహ్మోవాచ ।

ఇత్యనేక విధా వాణీ రగదజ్జగదంబికా ।

కోపాన్వితా సతీ తత్ర హృదయేన విదూయతా ॥

విష్ణ్వా దయోఽఖిలా దేవా మునయో యే చ తద్వచః ।

మౌనీ భూతాస్తదాకర్ణ్య భయవ్యాకుల మానసాః ॥

అథ దక్షస్సమాకర్ణ్య స్వపుత్ర్యాస్తాదృశం వచః ।

విలోక్య క్రూరదృష్ట్యా తాం సతీం క్రుద్ధోఽబ్రవీద్వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

జగన్మాతయగు సతీదేవి కోపముతో కూడియున్నదై దుఃఖితమగు హృదయముతో అచట ఇట్టి అనేకములగు పలుకులను పలికెను (27). విష్ణువు మొదలగు సర్వ దేవతలు, మునులు భయముచే కల్లోలితమగు మనస్సులు గలవారై ఆమె మాటలను విని మిన్నకుండిరి (28). అపుడు దక్షుడు తన కుమార్తె యొక్క ఆ పలుకులను విని, ఆ సతిని క్రూరమగు చూపులతో చూచి, కోపమును పొంది, ఇట్లు పలికెను (29).

దక్ష ఉవాచ ।

తవ కిం బహునోక్తేన కార్యం నాస్తీహ సాంప్రతమ్ ।
గచ్ఛ వా తిష్ఠ వా భద్రే కస్మాత్త్వం హి సమాగతా ॥
అమంగలస్తు తే భర్తా శివోఽసౌ గమ్యతే బుధైః ।
అకులీనో వేదబాహ్యో భూత ప్రేతపిశాచరాట్ ॥
తస్మాన్నాహ్వానితో రుద్రో యజ్ఞార్థం సుకువేషభృత్ ।
దేవర్షి సంసది మయా జ్ఞాత్వా పుత్రి విపశ్చితా ॥
విధినా ప్రేరితేన త్వం దత్తా మందేన పాపినా ।
రుద్రాయావిదితార్థాయ చోద్ధతాయ దురాత్మనే ॥
తస్మాత్కోపం పరిత్యజ్య స్వస్థా భవ శుచిస్మితే ।
యద్యాగతాసి యజ్ఞేఽస్మిన్ దాయం గృహ్ణీష్వ చాత్మనా ॥

దక్షుడిట్లు పలికెను -

నీవు అధిక ప్రసంగము నేల చేయుచున్నావు? ఇపుడు నీకిచట పని లేదు. ఓ మంగళ స్వ్వరూపులారా! వెళ్లెదవా? ఉండెదవా? నీవు ఏల వచ్చితివి? (30). నీ భర్తయగు శివుడు అమంగళుడనియు, కులహీనుడనియు, వేద బహిష్కృతుడనియు, భూత ప్రేత పిశాచములకు రాజనియు పండితులు చెప్పుచున్నారు (31). అందువలననే, ఓ పుత్రీ! విద్వాంసుడనగు నేను ఈ సత్యము నెరింగి మిక్కిలి చెడు వేషమును ధరించు రుద్రుని దేవతలు, ఋషులు కొలువు దీర్చియున్న ఈ యజ్ఞమునకు ఆహ్వానించలేదు (32). బుద్ధిహీనుడు, పాపియగు బ్రహ్మ ప్రేరేపించగా నేను, వేదతాత్పర్యము తెలియనివాడు, గర్విష్ఠి, దుర్మార్గుడునగు రుద్రునకు నిన్ను ఇచ్చి వివాహము చేసితిని (33). ఓ స్వచ్ఛమగు చిరునగవు గలదానా! కాన నీవు కోపమును వీడి స్వస్థురాలవు కమ్ము. నీవు ఈ యజ్ఞమునకు ఎటులైననూ వచ్చితివి గాన, దీనిలో నీవు పాలు పంచుకొనుము (34).

బ్రహ్మోవాచ ।

దక్షేణోక్తేతి సా పుత్రీ సతీ త్రైలోక్యపూజితా ।
నిందాయుక్తం స్వపితరం దృష్ట్వా సీద్రుషితా భృశమ్ ॥
అచింతయత్తదా సేతి కథం యాస్యామి శంకరమ్ ।
శంకరం ద్రష్టు కామాహం పృష్టా వక్ష్యే కిముత్తరమ్ ॥
అథ ప్రోవాచ పితరం దక్షం తం దుష్టమానసమ్ ।
నిశ్శ్వసంతీ రుషావిష్టా సా సతీ త్రిజగత్ప్రసూః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుడిట్లు పలుకగా, దక్షుని కుమార్తె, ముల్లోకములకు పూజ్యురాలునగు ఆ సతి నిందావచనములను పలుకు తన తండ్రిని చూచి మిక్కిలి కోపమును పొందెను (35). అపుడామె ఇట్లు తలపోసెను. నేను శంకరుని వద్దకు ఎట్లు పోగలను ? నాకు శంకరుని చూడవలెనని యున్నది. ఆయన వివరములనడిగినచో, నేను ఏమి సమాధానము నీయగలను? (36) అపుడు ముల్లోకములకు తల్లియగు ఆ సతి క్రోధముతో కూడినదై, నిట్టూర్పులను విడచుచున్నదై, దుర్బుద్ధియగు ఆ దక్షునితో నిట్లనెను (37).

సత్యువాచ ।

యో నిందతి మహాదేవం నింద్యమానం శృణోతి వా ।
తావు భౌ నరకం యాతౌ యావచ్చంద్రదివాకరౌ ॥
తస్మాత్త్యక్ష్యామ్యహం దేహం ప్రవేక్ష్యామి హుతాశనమ్ ।
కిం జీవితేన మే తాత శృణ్వంత్య నాదరం ప్రభోః ॥
యది శక్తస్స్వయం శంభోర్నిందకస్య విశేషతః ।
ఛింద్యాత్ప్ర సహ్య రసనాం తదా శుద్ధ్యేన్న సంశయః ॥
యద్యశక్తో జనస్తత్ర నిరయాత్సుపిధాయ వై ।
కర్ణౌ ధీమాన్ తతశ్శుద్ధ్యేద్వదంతీదం బుధా వరా: ॥

సతి ఇట్లు పలికెను -

ఎవడు మహాదేవుని నిందించునో, ఎవడు మహాదేవుని నిందను వినునో, వారిద్దరు సూర్యచంద్రులున్నంత వరకు నరకములో నుందురు (38). కావున నేను దేహమును వీడెదను. అగ్నిని ప్రవేశించెదను. తండ్రీ! నా ప్రభువును గూర్చి అనాదరముతో నీవు పలికిన పలుకులను విన్న నాకు జీవితముతో పనియేమి? (39). శక్తి గలవాడు శంభుని నిందించువాని నాలుకను బలాత్కారముగా కోసివేయవలెను. అపుడా నిందా వచనములను విన్న అశుద్ధి నిస్సందేహముగా తొలగిపోవును (40). అట్లు చేయ శక్తి లేని బుద్ధిమంతుడగు మానవుడు చెవులను గట్టిగా మూసుకొని అచటి నుండి తొలగిపోయినచో, ఆతడు శుద్ధుడగునని గొప్ప పండితులు చెప్పుచున్నారు (4 1).

బ్రహ్మోవాచ ।

ఇత్థముక్త్వా ధర్మనీతిం పశ్చాత్తాపమవాప సా ।
అస్మర చ్ఛాంకరం వాక్యం దూయమానేన చేతసా ॥
తతస్సంక్రుద్ధ్య సా దక్షం నిశ్శంకం ప్రాహ తానపి ।
సర్వాన్ విష్ణ్వాదికాన్ దేవాన్మునీనపి సతీ ధ్రువమ్॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆమె ఈ తీరున ధర్మమును నీతిని చెప్పి, పశ్చాత్తాపమును పొందెను. ఆమె కలుషితమైన మనస్సుతో శంకరుని మాటలను స్మరించుకొనెను (42). అపుడా సతి మిక్కిలి కోపించి దక్షునితో, విష్ణువు మొదలగు దేవతలతో, మరియు మునులతో అందరితో నిశ్శంకముగా నిశ్చయముగా నిట్లు పలికెను (43).

సత్యు వాచ ।

తాత త్వం నిందకశ్శంభోః పశ్చాత్తాపం గమిష్యసి ।
ఇహ భుక్త్వా మహాదుఃఖమంతే యాస్యసి యాతనామ్ ॥
యస్య లో కేఽప్రియో నాస్తి ప్రియశ్చైవ పరాత్మనః ।
తస్మిన్నవైరే శర్వేఽస్మిన్ త్వాం వినా కః ప్రతీపకః ॥
మహద్వినిందా నాశ్చర్యం సర్వదాఽసత్సు సేర్ష్యకమ్ ।
మహదంఘ్రిరజో ధ్వస్తతమస్సు నైవ శోభనా ॥
శివేతి ద్వ్యక్షరం యస్య నృణాం నామ గిరేరితమ్ ।
సకృత్ప్రసంగాత్సకల మఘమాశు విహంతి తత్ ॥
పవిత్రకీర్తితమలం భవాన్ ద్వేష్టి శివేతరః ।
అలంఘ్య శాసనం శంభు మహో సర్వేశ్వరం ఖలః ॥

సతీదేవి ఇట్లు పలికెను -

తండ్రీ! నీవు శంభుని నిందించితివి. తరువాత దుఃఖించెదవు. ఇహ లోకములో మహా దుఃఖమునననుభవించి, మరణించిన తరువాత నరకయాతనలను పొందెదవు (44). ఏ పరమాత్మకు ద్వేష్యుడగు ప్రాణిగాని, ప్రియుడగు ప్రాణిగాని లేదో, అట్టి అజాత శత్రువగు శంకరునిపై నీవు తక్క మరెవ్వరు కక్ష గట్టెదరు? (45). దుర్మార్గులు ఈర్ష్యతో సర్వదా మహాత్ములను నిందించుట ఆశ్చర్యకరము కాదు. కాని మహాత్ముల పాదధూళిచే నశింపజేయబడిన తమోగుణము గలవారికి మహాత్ములను నిందించుట శోభావహము కాదు (46). ఏ మానవులు ఒక్కసారి 'శివ' అను రెండక్షరములను ఉచ్చరించెదరో వారి పాపములన్నియూ వెనువెంటనే నశించును(47). అమంగళుడవు, దుష్టుడవు అగు నీవు పవిత్రమగు కీర్తి గలవాడు, ఉల్లంఘింప శక్యము కాని శాసనము గలవాడు, సర్వేశ్వరుడునగు శంభుని ద్వేషించుట ఆశ్చర్యము (48).

యత్పాదపద్మం మహతాం మనోఽలి సునిషేవితమ్ ।

సర్వార్థదం బ్రహ్మరసై స్సర్వార్థిభి రథాదరాత్ ॥

యద్వర్షత్యర్థిన శ్శీఘ్రం లోకస్య శివ ఆదరాత్ ।

భవాన్ ద్రుహ్యతి మూర్ఖత్వాత్తస్మై చాశేషబంధవే ॥

కిం వా శివాఖ్య మశివం త్వదన్యే న విదుర్బుధాః।

బ్రహ్మాదయస్తం మునయస్సనకాద్యా స్తథాపరే ॥

అవకీర్య జటా భూతైశ్శ్మశానే సకపాలధృక్ ।

తన్మాల్య భస్మ వా జ్ఞాత్వా ప్రీత్యావసదుదారధీః ॥

యే మూర్ధభిర్దధతి తచ్చరణోత్సృష్ట మాదరాత్ ।

నిర్మాల్యం మునయో దేవాస్స శివః పరమేశ్వరః ॥

మహాత్ములు తమ మనస్సు అనే తుమ్మెదలతో ఆయన పాదములనే పద్మములను బాగుగా సేవించెదరు. ఆయన పాదములు భక్తుల కోర్కెలనన్నిటినీ ఈడేర్చును. బ్రహ్మానందమును గోరు ముముక్షువులు ఆయన పాదములను ఆదరముతో గొల్చెదరు (49). శివుడు భక్త జనులకు వరములను ప్రేమతో వర్షించును. సర్వప్రాణులకు హితుడగు ఆయనపై మూర్ఖత వలన నీవు ద్వేషమును చూపుచున్నావు (50). శివుడు (మంగళ స్వరూపుడు) అమంగళ వేషధారియా? బ్రహ్మాది దేవతలు, మునులు, సనకాది సిద్ధులు, ఇతరులు, విద్వాంసులు అట్లు తలచుట లేదు. నీవు మాత్రమే అట్లు తలంచుచున్నావు (51). విశాలహృదయుడగు ఆయన, జటలను విరబోసుకొని, భూతములతో గూడి, శ్మశానమునందు కపాలధారియై, కపాలమాలను, భస్మను ధరించి ప్రీతితో నివసించుచున్నాడు (52). ఈ సత్యము నెరింగిన మునులు, దేవతలు ఆయన పాదధూళిని నిర్మాల్యముగా స్వీకరించి, ఆదరముతో శిరస్సుపై ధరించుచున్నారు. ఆ శివుడు పరమేశ్వరుడు (53).

ప్రవృత్తం చ నివృత్తం చ ద్వివిధం కర్మ చోదితమ్ ।

వేదే వివిచ్య వృత్తం చ తద్వి చార్య మనీషి భిః ॥

విరోధి యౌగపద్యైకకర్తృకే చ తథా ద్వయమ్ ।

పరబ్రహ్మణి శంభౌ తు కర్మర్చతి న కించన ॥

మా వః పదవ్యస్స పితర్మా అస్మదాస్థితాస్సదా ।

యజ్ఞశాలాసు వో ధూమ్ర వర్త్మ భుక్తోజ్ఝితాః పరమ్ ॥

నో వ్యక్త లింగస్సతత మవధూత సుసేవితః ।

అభిమానమతో న త్వం కురు తాత కుబుద్ధిధృక్ ॥

వేదములో ప్రవృత్తి, నివృత్తి అను రెండు విధముల కర్మ విధింపబడినది. విద్వాంసులు వాటి మధ్య గల భేదమును విచారించి నిరూపించినారు (54). ఈ రెండు పరస్పర విరుద్ధములు గనుక, ఒకే వ్యక్తి ఒకే కాలములో రెండింటినీ

అనుష్ఠింపజాలడు. పరబ్రహ్మయగు శంభుని యందు ఈ ద్వివిధ కర్మల సంబంధము లేదు (55). ఓ తండ్రీ ! ఆయనను మీరు పొందలేరు. మీరు యజ్ఞశాలలో కామ్య కర్మలననుష్ఠించి ధూమ్రమార్గమును పొందెదరు. మావంటి ఆత్మ జ్ఞానపరులు మాత్రమే కర్మఫలములను త్యజించి పరమాత్మను భజించెదరు (56). ఆయన లక్షణము ఇంద్రియ గోచరము కాదు. ఆయనను అవధూతలు చక్కగా సేవించెదరు. కావున, ఓ తండ్రీ! నీవు దుర్బుద్ధితో చూచి, అహంకారమును పొందకుము (57).

కిం బహూక్తేన వచసా దుష్టస్త్వం సర్వథా కుధీః ।
త్వదుద్భవేన దేహేన న మే కించిత్ప్రయోజనమ్ ॥
తజ్జన్మ ధిగ్యో మహతాం సర్వథా వద్య కృత్ఖలః ।
పరిత్యాజ్యోవిశేషేణ తత్సంబంధో విపశ్చితా ॥
గోత్రం త్వదీయం భగవాన్ యదాహ వృషభధ్వజః ।
దాక్షాయణీతి సహసాహం భవామి సుదుర్మనాః ॥
తస్మాత్త్వదంగజం దేహం కుణపం గర్హితం సదా ।
వ్యుత్సృజ్య నూనమధునా భవిష్యామి సుఖావహా ॥

ఇన్ని మాటలేల? నీవు దుష్టుడవు. నీ బుద్ధి అన్ని విధములుగా భ్రష్టమైనది. నీ నుండి జన్మించిన ఈ దేహముతో నాకు ప్రయోజనమేమియూ లేదు (58). మహాత్ములను పరిపరివిధముల నిందించు దుష్టుని జన్మ నిందార్హము. విద్వాంసుడు అట్టి వానితో సంబంధమును ప్రయత్నపూర్వకముగా వీడవలెను (59). భగవాన్ వృషభధ్వజుడు నన్ను నీ కుమార్తెను గనుక దాక్షాయణీ అని పిలుచును. అట్టి సందర్భములలో నా మనస్సు వెనువెంటనే మిక్కిలి క్లేశమును పొందును (60). కావున, నీ శరీరమునుండి ఉద్భవించిన ఈ దేహము శవమువలె మిక్కిలి అశుచియైనది, నిందితమైనది. కావున నేను ఇప్పుడు ఈ దేహమును నిశ్చయముగా వీడి సుఖమును పొందగలను

హే సురా మునయస్సర్వే యూయం శృణుత మద్వచః ।
సర్వథానుచితం కర్మ యుష్మాకం దుష్ట చేతసామ్ ॥
సర్వే యూయం విమూఢా హి శివనిందాః కలి ప్రియాః ।
ప్రాప్స్యంతి దండం నియతమఖిలం చహరా ధ్రువమ్ ॥

ఓ దేవతలారా! మునులారా! మీరందరు నా మాటను వినుడు. దుష్ట బుద్ధిగల మీరందరు సర్వథా అనుచితమగు పనిని చేయుచున్నారు (62). శివుని నిందించి, కలిని ప్రేమించు మీరందరు మిక్కిలి మూఢులు. మీకు సంపూర్ణమగు దండన హరుని నుండి నిశ్చితముగా కర్మ ఫల రూపముగా లభించగలదు. దీనిలో సందేహము లేదు (63).

బ్రహ్మోవాచ ।

దక్ష ముక్త్వాధ్వరే తాంశ్చ వ్యరమత్సా సతీ తదా ।

అనూ ద్య చేతసా శంభుమస్మర త్ప్రాణవల్లభమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే సతీవాక్యవర్ణనం నామైకోన త్రింశోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడా సతి యజ్ఞశాలయందు దక్షుని, ఇతరులను ఉద్దేశించి ఇట్లు పలికి విరమించెను. ఆమె ప్రాణప్రియుడగు శంభుని మనస్సులో స్మరించెను (64).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు సతీ ఖండలో సతీ వాక్య వర్ణనమనే ఇరువది తొమ్మిదవ అధ్యాయము ముగిసినది (29).

30 - సతీదేహత్యాగము

నారద ఉవాచ ।

మౌనీ భూతా యదా సాసీత్సతీ శంకరవల్లభా ।
చరిత్రం కిమ భూతత్ర విధే తద్వద చాదరాత్ ॥

నారదుడిట్లు పలికెను -

శంకరుని పతియగు ఆ సతి మౌనమును వహించిన పిదప, అచట జరిగిన వృత్తాంతమెయ్యది? బ్రహ్మా! దానిని ఆదరముతో చెప్పుము (1).

బ్రహ్మోవాచ ।

మౌనీ భూతా సతీ దేవీ స్మృత్వా స్వపతి మాదరాత్ ।
క్షితావుదీచ్యాం సహసా నిషసాద ప్రశాంతధీః ॥
జలమాచమ్య విధివత్ సంవృతా వాససా శుచిః ।
దృశ్ నిమీల్య పతిం స్మృత్వా యోగమార్గం సమావిశత్ ॥
కృత్వా సమానావనిలే ప్రాణాపానౌ సీతాననా ।
ఉత్థాప్యోదాన మథ చ యత్నా త్సా నాభి చక్రతః ॥
హృది స్థాప్యోరసి ధియా స్థితం కంఠా ద్భ్రువోస్సతీ ।
అనిందితానయన్మధ్యం శంకర ప్రాణవల్లభా ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

సతీదేవి మౌనమును వహించి ప్రసన్నమగు మనస్సు గలదై తన భర్తను ఆదరముతో స్మరిం◌ంచి వెంటనే ఉత్తర దిక్కునందు నేలపై కూర్చుండెను (2). ఆమె యథావిధిగా జలముతో ఆచమనమును చేసి, వస్త్రముతో కప్పుకొని, శుచియై కన్నులను మూసుకొని భర్తను స్మరించి యోగమార్గమును ప్రవేశించెను (3). స్వచ్ఛమగు ముఖము గల ఆ సతి ప్రాణాపానములను వాయువులను సమానములుగా చేసి, తరువాత ఉదానమును నాభి చక్రము నుండి ప్రయత్నపూర్వకముగా ఉత్థాపనము చేసెను (4). శంకరునకు ప్రాణములకంటె ప్రియురాలు, దోష విహీనయగు సతీదేవి ఉదానమును బుద్ధితో సహా హృదయమునందు వక్షసులమను స్థానము నందుంచి, తరువాత కంఠ మార్గము గుండా కనుబొమల మధ్య లోనికి తీసుకొని వెళ్లెను (5).

ఏవం స్వదేహం సహసా దక్ష కోపాజ్జిహాసతీ ।
చక్రే గాత్రే వాయుశుచిర్ధారణం యోగమార్గతః ॥
తతస్స్వ భర్తుశ్చరణం చింతయంతీ న చాపరమ్ ।
అపశ్యత్సా సతీ తత్ర యోగమార్గ నివిష్ట ధీః ॥
హత కల్మష తద్దేహః ప్రాపతచ్చ తదగ్నినా ।
భస్మసాద భవత్సద్యో ముని శ్రేష్ఠ తదిచ్ఛయా ॥
తత్పశ్య తాంచ ఖే భూమౌ వాదోఽ భూత్సుమహాంస్తదా ।
హాహేతి సోఽద్భుతశ్చిత్ర స్సురాదీనాం భయావహః ॥

ఆమె ఈ తీరున దక్షునియందలి కోపము వలన తన దేహమును త్యజించ గోరినదై, వెంటనే యోగమార్గము ననుసరించి దేహమునందు వాయువును, అగ్నిని ధరించెను (6). అపుడు యోగమార్గము నందు లగ్నమైన మనస్సు గల ఆ సతి తన భర్తయొక్క పాదములను ధ్యానిస్తూ ఇతరమును దేనినీ చూడలేదు (7). ఓ మహర్షీ! వెంటనే కల్మషములు తొలగిపోయిన ఆమె దేహము ఆమె కోర్కెకు అనుగుణముగా ఆ అగ్నిచే భస్మము చేయబడి క్రిందపడెను (8). భూమియందు, ఆకాశమునందు గల దేవతలు మొదలగు వారు ఆ దృశ్యమును చూచి భయమును కలిగించే, మిక్కిలి పెద్ద హాహాకారమును చేసిరి. ఆ దృశ్యము అద్భుతముగను, చిత్రముగను ఉండెను (9).

హం ప్రియా పరా శంభోర్దేవీ దైవతమస్య హా ।
అహాదసూన్ సతీ తేన సుదుష్టేన ప్రకోపితా॥
అహో త్వనాత్మ్యం సుమహదస్య దక్షస్య పశ్యత ।
చరాచరం ప్రజా యస్య యత్పుత్రస్య ప్రజాపతేః ॥
అహోఽద్య విమనా భూత్వా సతీదేవీ మనస్వినీ ।
వృషధ్వజప్రియాఽభీక్ష్ణమ మానయోగ్యా సతాం సదా ॥
సోఽయం దుర్మర్ష హృదయో బ్రహ్మ ధృక్ స ప్రజాపతిః ।
మహతీమపకీర్తిం హి ప్రాప్స్యతి త్వఖిలే భవే ॥

అయ్యో! శంభునకు సతీదేవి మిక్కిలి ప్రియురాలు. ఆయన ఆమెను దైవమును వలె ప్రేమించెను. ఆమె మిక్కిలి దుష్టుడగు ఆ దక్షునిచే అవమానింపబడి ఆ కోపముతో ప్రాణములను వీడెను (10). ఆశ్చర్యము! చరాచర ప్రపంచము సంతానముగా గలవాడు, బ్రహ్మగారి కుమారుడు అగు ఈ దక్షుని అతిశయించిన దుష్టత్వమును పరికించుడు(11). అయ్యో! మానవతి, వృషధ్వజునకు ప్రియురాలు, సత్పురుషులచే సర్వదా సన్మానమునకు అర్హురాలు అగు ఆ సతీదేవి ఈనాడు మిక్కిలి మానసిక దుఃఖమునకు గురి ఆయెను (12). దుష్ట హృదయుడు, పరబ్రహ్మయగు శివుని ద్వేషించువాడు అగు ఆ దక్ష ప్రజాపతి సమస్త లోకములలో పెద్ద అపకీర్తిని పొందగలడు (13).

యత్త్వాం గణాం సుతాం శంభుద్విట్ న్య షేధత్స ముద్యతామ్ ।
మహానరక భోగీ స మృతయే నోఽపరాధతః ॥
వదత్యేవం జనే సత్యా దృష్ట్వాఽసుత్యాగ మద్భుతమ్ ।
ద్రుతం తత్పార్షదాః క్రోధాదుద తిష్ఠన్నుదా యుధాః ॥
ద్వారి స్థితా గణాస్సర్వే రసాయుతమితా రుషా ।
శంకరస్య ప్రభోస్తే వాఽక్రు ధ్యన్నతి మహాబలాః ॥
హాహాకార మకుర్వంస్తే ధిక్ ధిక్ న ఇతి వాదినః ।
ఉచ్చైస్సర్వేఽ సకృద్వీరాశ్శం కరస్య గణాధిపాః ॥

ఏలయనగా, శంభుని ద్వేషించు ఆ దక్షుడు తన దేహమునుండి పుట్టిన కుమార్తె ప్రయాణమై రాగా అవమానించి నాడు. ఆతడు మరణించి మహానరకము ననుభవించ గలడు. దీనిలో మన అపరాధము కూడా గలదు. (14). సతీదేవి ప్రాణములను వీడుట అను అద్భుత దృశ్యమును గాంచిన జనులు ఇట్లు పలుకుచుండగా, వెనువెంటనే శివగణములు క్రోధముతో ఆయుధములను పైకి ఎత్తి లేచి నిలబడిరి (15). ద్వారము నందు అరవై వేల గణములు నిలబడి యుండిరి. శంకర ప్రభుని సేవకులగు వారు మహాబలశాలురు. వారు క్రోధముతో మండిపడిరి (16). మాకు నిందయగు గాక! మాకు నిందయగు గాక!' అని పలుకుచూ, వీరులగు శివగణ నాయకులందరు పెద్ద స్వరముతో అనేక పర్యాయములు హాహాకారములను చేసిరి (17).

హాహాకారేణ మహతా వ్యాప్తమాసిద్దిగంతరమ్ ।
సర్వే ప్రాపన్ భయం దేవా మునయోఽన్యేపి తే స్థితాః ॥
గణాస్సం మంత్ర్య తే సర్వేఽభూవన్ క్రుద్ధా ఉదాయుధాః ।
కుర్వంతః ప్రలయం వాద్య శస్త్రై ర్వ్యాప్తం దిగంతరమ్ ॥
శస్త్రై రఘ్న న్నిజాంగాని కే చిత్తత్ర శుచాకులాః ।
శిరోముఖాని దేవర్షే సుతీక్ష్ణైః ప్రాణనాశిభిః ॥
ఇత్థం తే విలయం ప్రాప్తా దాక్షాయణ్యా సమం తదా ।
గణాయుతే ద్వే చ తదా తదద్భుతమివా భవత్ ॥

ఆ పెద్ద హాహాకారముతో దిక్కులన్నియు పిక్కటిల్లెను. అచట నున్న దేవతలు, మునులు, ఇతరులు అందరు భయమును పొందిరి (18). ఆ గణములన్నియూ కోపించి, ఆయుధములను పైకెత్తి, పరస్పరము సంప్రదించుకొని, ప్రలయమును సృష్టించనారంభించిరి. వారు చేయు వాద్య ధ్వనులతోనే గాక, వారి శస్త్రములచే దిక్కులు నిండెను (19). ఓ దేవర్షీ! అచట కొందరు గణములు దుఃఖముచే వ్యాకులులై, ప్రాణములను తీసే మిక్కిలి పదునైన ఆయుధములతో తమ శిరస్సులను, ముఖములను, ఇతర అవయవములను ఖండించు కొనిరి (20). ఈ విధముగా ఆ సమయమునందు ఇరువది వేల గణములు దక్షపుత్రితో బాటు ప్రాణములను వీడిరి. ఆ దృశ్యము అత్యాశ్చర్యమును కలిగించెను (21).

గణా నాశావశిష్టా యే శంకరస్య మహాత్మనః ।
దక్షం తం క్రోధితం హంతు ముదాతిష్ఠ న్నుదాయుధాః ॥
తేషా మాపతతాం వేగం నిశమ్య భగవాన్ భృగుః ।
యజ్ఞఘ్న ఘ్నేన యజుషా దక్షిణాగ్నౌఽజుహోన్మునే ॥
హూయమానే చ భృగుణా సముత్పేతుర్మహాసురాః ।
ఋ భవో నామ ప్రబల వీరాస్తత్ర సహస్రశః ॥
తైరలాతా యుధై స్తత్ర ప్రమథానాం మునీశ్వర ।
అభూద్యుద్ధం సువికటం శృణ్వతాం రోమహర్షణమ్ ॥
ఋభుభిస్తైర్మహావీరైర్హన్య మానాస్సమంతతః ।
అయత్నయానా: ప్రమథా ఉశద్భి ర్బ్రహ్మతేజసా॥

ఇట్లు నశించగా మిగిలిన, మహాత్ముడగు శంకరుని గణములు ఆయుధము లను పైకెత్తి కోపించియున్న ఆ దక్షుని సంహరించుటకు ముందునకురికిరి (22). ఓ మహర్షీ! ఉరుకుచున్న వారి వేగమును విని భృగు మహర్షి యజ్ఞనాశకులగు రాక్షసులను సంహరించే యజుర్వేదమంత్రముతో దక్షిణాగ్నియందు హోమమును చేసెను(23). భృగువు హోమమును చేసిన వెంటనే మహావీరులు, ఋభునామము గలవారు నగు గొప్ప దేవతలు ఆ అగ్ని నుండి పైకి వేలాదిగా లేచిరి (24). ఓ మహర్షీ! ప్రమథగణములకు, కాగడాలను ఆయుధములుగా ధరించిన ఆ దేవతలకు అచట మిక్కిలి బీభత్సమును కలిగించునది, వినువారికి రోమహర్షణమును కలుగుజేయునది అగు యుద్ధము జరిగెను (2 5). బ్రహ్మతేజస్సుతో నిండియున్న మహావీరులగు ఆ ఋ భువులు అన్ని వైపుల నుండి ప్రమథ గణములపై దాడి చేయగా, వారి తిరుగు ప్రయాణము వారి యత్నము లేకుండగానే సిద్ధించినది (26).

ఏవం శివగణాస్తే వై హతా విద్రావితా ద్రుతమ్ ।

శివేచ్ఛయా మహాశక్త్యా తదద్భుతమివా భవత్ ॥

తద్దృష్ట్వా ఋషయో దేవాశ్శక్రాద్యా స్సమరుద్గణాః ।

విశ్వేశ్వినౌ లో కపాలాస్తూష్ణీం భూతాస్త దాఽభవన్ ॥

కేచి ద్విష్ణుం ప్రభుం తత్ర ప్రార్థయంతస్స మంతతః ।

ఉద్విగ్నం మంత్రయంతశ్చ విఘ్నా భావం ముహూర్ముహుః ॥

ఈ విధముగా శివుని మహా శక్తియుతమగు ఇచ్ఛచే ఆ ఋభువులు శివగణములను కొట్టి వేగముగా తరిమి వేసిరి. ఆ దృశ్యము అద్భుతముగ నుండెను (27). అపుడా దృశ్యమును చూచి, ఋషులు, ఇంద్రుడు మొదలగు దేవతలు, మరుద్గణములు, విశ్వే దేవతలు, అశ్వినీ దేవతలు, లోకపాలురు మిన్నకుండిరి (28). వారిలో కొందరు విష్ణు ప్రభుని చుట్టూ చేరి ప్రార్థించుచుండిరి. మరికొందరు యజ్ఞము విఘ్నము లేకుండగా జరుగు విధమును ఉద్వేగముతో పునః పునః సమాలోచన చేయుచుండిరి (29).

సువిచార్యో ద్యకఫలం మహోద్విగ్నాస్సుబుద్ధయః ।

సురవిష్ణ్వాదయోఽభూవన్ తన్నా శాద్భావణాన్ముహుః ॥

ఏవం భూతస్తదా యజ్ఞే విఘ్నో జాతో దురాత్మనః ।

బ్రహ్మ బంధోశ్చ దక్షస్య శంకర ద్రోహిణో మునే ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే సత్యుపాఖ్యానే సతీదేహత్యాగో పద్రవ వర్ణనం నామ త్రింశోకఽధ్యాయః॥

గొప్ప బుద్ధిశాలురగు విష్ణువు మొదలగు దేవతలు సతీ దేహత్యాగమునకు, శివగణములను తరిమివేయుటకు భవిష్యత్తులో కలుగుబోవు ఫలమును గూర్చి బాగుగా విచారించి తీవ్రమైన ఆదుర్దాను పొందిరి (30). ఓ మహర్షీ! దుష్ట బ్రాహ్మణుడు, శివ ద్రోహి, దుర్మార్గుడునగు దక్షుని యజ్ఞములో అపుడీవిధమైన విఘ్నము ఘటిల్లెను (31).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవదియగు సతీ ఖండములో సతీదేహత్యాగమనే ముప్పదియవ అధ్యాయము ముగిసినది (30).

31- ఆకాశవాణి

బ్రహ్మోవాచ ।

ఏతస్మిన్నంతరే తత్ర నభోవాణీ మునీశ్వర ।

అవోచచ్ఛృణ్వతాం దక్షసురా దీనాం యథార్థతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! ఇంతలో నచట దక్షుడు, దేవతలు మొదలగువారు వినుచుండగా ఆకాశవాణి సత్యమును పలికెను (1).

వ్యోమవాణ్యువాచ।

రేరే దక్ష దురాచార దంభాచార పరాయణ ।

కిం కృతం తే మహామూఢ కర్మ చానర్థకారకమ్ ॥

న కృతం శివరాజస్య దధీచే ర్వచనస్య హి ।

ప్రమాణం తత్కృతే మూఢ సర్వానందకరం శుభమ్ ॥

నిర్గతస్తే మఖాద్విప్రశ్శాపం దత్త్వా సుదుస్సహమ్ ।

తతోఽపి బుద్ధం కించిన్నో త్వయా మూఢేన చేతసి ॥

తతః కృతః కథం నో వై స్వపుత్ర్యాస్స్యాదరః పరః ।

సమాగతాయాస్సత్యాశ్చ మంగలాయా గృహం స్వతః ॥

సతీభవౌ నార్చితా హి కిమిదం జ్ఞాన దుర్బల ।

బ్రహ్మపుత్ర ఇతి వృథా గర్వితోఽసి విమోహితః ॥

ఆకాశవాణి ఇట్లు పలికెను -

ఓరీ దక్షా! దుష్టుడా! నీవు దంభము కొరకై యజ్ఞమును చేయుటయందు నిష్ఠగలవాడవు. ఓరీ మహామూర్ఖా! హానిని కలిగించే ఈ కర్మను ఏల చేసితివి? (2) ఓరీ మూర్ఖా! శైవ శిఖామణియగు దధీచి యొక్క మాటను ప్రమాణముగా స్వీకరించిక పోతివి. ఆయన మాటను పాటించినచో, సర్వులకు ఆనందము, శుభము కలిగి యుండెడిది (3). ఆ బ్రాహ్మణుడు సహింప శక్యముగాని శాపమునిచ్చి, నీ యజ్ఞమును వీడి నిష్క్రమించినాడు. కాని మూర్ఖుడవగు నీకు అప్పుడైననూ బుద్ధి రాలేదు (4). నీ కుమార్తె, మంగళ స్వరూపురాలు అగు సతి స్వయముగా నీ గృహమునకు రాగా, ఆమెను గొప్పగా ఆదరించవలెను. నీవు అట్లు చేయక పోవుటకు కారణమేమి? (5) ఓరీ అజ్ఞానీ! సతీ శివులను నీవు అర్చించవైతివి. కారణమేమి? బ్రహ్మపుత్రుడననే గర్వముచే మోహితుడవైతివి. నీ గర్వము వ్యర్థము (6).

సా సత్యేవ సదారాధ్యా సర్వా పాప ఫలప్రదా ।
త్రిలో కమాతా కల్యాణీ శంకరార్ధాంగ భాగినీ ॥
సా సత్యేవార్చితా నిత్యం సర్వసౌభాగ్యదాయినీ ।
మాహేశ్వరీ స్వభక్తానాం సర్వమంగల దాయినీ ॥
సా సత్యేవార్చితా నిత్యం సంసార భయనాశినీ ।
మనో భీష్ట ప్రదా దేవీ సర్వోపద్రవ హారిణీ ॥
సా సత్యేవార్చితా నిత్యం కీర్తి సంపత్ప్రదాయినీ ।
పరమా పరమేశానీ భుక్తిముక్తి ప్రదాయినీ ॥

ఆ సతిని నిత్యము ఆరాధించవలెను. ఆమె పుణ్య ఫలముల నన్నిటినీ ఇచ్చును. ఆమె ముల్లోకములకు తల్లి. మంగళస్వరూపురాలు. శంకరుని అర్ధ శరీరమును పొందినది (7). ఆ సతిని నిత్యము ఆరాధించవలెను. ఆ మహేశ్వర పత్ని తన భక్తులకు సమస్తసౌభాగ్యములను, సర్వమంగళములను ఇచ్చును (8). ఆ సతిని నిత్యము అర్చించువానికి సంసార భయము నాశమగును. ఆ దేవి మనస్సులోని కోర్కెలనీడేర్చి, సమస్త విపత్తులను తొలగించును (9). నిత్యము ఆరాధించువారికి ఆమె కీర్తిని, సంపత్తులను, భుక్తిని, ముక్తిని ఇచ్చును. పరమేశ్వరుని అర్ధాంగియగు ఆమె పరమ తత్త్వమగు బ్రహ్మస్వరూపిణి (10).

సా సత్యేవ జగద్ధాత్రీ జగద్రక్షణ కారిణీ ।
అనాది శక్తిః కల్పాంతే జగత్సంహారకారిణీ ॥
సా సత్యేవ జగన్మాతా విష్ణుమాతా విలాసినీ ।
బ్రహ్మేంద్ర చంద్ర వహ్న్యర్క దేవాది జననీ స్మృతా॥
సా సత్యేవ తపో ధర్మ దానాది ఫలదాయినీ ।
శంభు శక్తిర్మహాదేవీ దుష్టహంత్రీ పరాత్పరా ॥
ఈ దృగ్విధా సతీ దేవీ యస్య పత్నీ సదా ప్రియా ।
తస్మై భాగో న దత్తస్తే మూఢేన కు విచారిణా ॥

ఆ సతియే జగత్తును సృష్టించును, జగత్తును రక్షించును. అనాది శక్తియగు ఆమె కల్పాంతమునందు జగత్తును ఉపసంహరించును (11). ఆ సతియే జగన్మాత. ఆ జగదేక సుందరి విష్ణు, బ్రహ్మ, ఇంద్ర, చంద్ర, అగ్ని, సూర్యాది దేవతలకు తల్లియని మహర్షులు చెప్పుచున్నారు (12). శంభుని శక్తి, దుష్టవినాశిని, పరాత్పరయగు ఆ సతీ మహాదేవియే తపస్సు, ధర్మము, దానము మొదలగు వాటి ఫలముల నిచ్చును (13). ఇట్టి సతీదేవి ఎవని పత్నియో, ఎవని నిత్య ప్రియురాలో, అట్టి శివునకు మూఢుడు, దుష్ట బుద్ధి అగు నీవు యజ్ఞములో భాగము నీయలేదు (14).

శంభుర్హి పరమేశాన స్సర్వస్వామి పరాత్పరః ।

విష్ణు బ్రహ్మాది సంసేవ్య స్సర్వ కల్యాణకారకః ॥

తప్యతే హి తపస్సిద్ధై రేతద్దర్శన కాంక్షిభిః ।

యుజ్యతే యోగిభిర్యోగైరేతద్దర్శన కాంక్షిభిః ॥

అనంత ధన ధాన్యానాం యాగా దీనాం తథైవ చ ।

దర్శనం శంకరస్యైవ మహత్ఫలముదా హృతమ్ ॥

శివ ఏవ జగద్ధాతా సర్వవిద్యాపతిః ప్రభుః ।

ఆది విద్యా వరస్వామీ సర్వమంగల మంగలః ॥

తచ్ఛక్తేర్న కృతో యస్మాత్సత్కా రోఽద్య త్వయా ఖల ।

అత ఏవిధ్వరస్యాస్య వినాశో హి భవిష్యతి ॥

శంభువు పరమేశ్వరుడు. సర్వజగత్తులకు ప్రభువు. పరాత్పరుడు. విష్ణు బ్రహ్మాదులు ఆయనను సేవింతురు. ఆయన అందరికీ కల్యాణమును చేయును (15). ఈ శివుని దర్శించు కోరికతో సిద్ధులు తపస్సును చేయుదురు. ఈ శివుని దర్శించు కాంక్షతో యోగులు యోగము నభ్యసింతురు. (16). అనంత ధన ధాన్యములను పొందుటకంటె, యజ్ఞాది పుణ్యకర్మల ఫలము కంటె శంకరుని దర్శనము యొక్క ఫలమే గొప్పదియని చెప్పబడినది (17). శివుడే జగత్కారణము. సర్వవిద్యలకు మూలము ఆయనయే. సర్వ సమర్థుడగు ఆయనయే వేద విద్యకు శ్రేష్ఠమగు ప్రభువు. ఆయన మంగలములన్నిటిలో మంగళుడు (18). దుష్టుడా! ఆయన శక్తి కి నీవీనాడు సత్కారమును చేయకుంటివి. ఈ కారణముగా ఈ నీ యజ్ఞము వినాశమును పొందగలదు (19).

అమంగలం భవత్యేవ పూజార్హాణా మపూజయా ।

పూజ్యమానా చ నా సాహి యతః పూజ్యతమా శివా ॥

సహస్రేణాపి శిరసాం శేషో యత్పాదజం రజః ।

వహత్యహరహః ప్రీత్యా తస్య శక్తి శ్శివా సతీ ॥

యత్పాద పద్మమనిశం ధ్యాత్వా సంపూజ్య సాదరమ్ ।

విష్ణుర్విష్ణుత్వ మాపన్నస్తస్య శంభోః ప్రియా సతీ ॥

యత్పాద పద్మమనిశం ధ్యాత్వా సంపూజ్య సాదరమ్ ।

బ్రహ్మా బ్రహ్మత్వ మాపన్నస్తస్య శంభోః ప్రియా సతీ ॥

పూజింప దగిన వారిని పూజించనిచో, నిశ్చయముగా అమంగళము కలుగును. శివుని పత్ని అందరిలో అధికముగా పూజార్హురాలు. కాని ఆమెకు పూజ జరుగలేదు (20). శేషుడు ఎవని పాద ధూళిని నిత్యము వేయి పడగలతో ప్రీతితో ధరించుచున్నాడో, అట్టి శివుని శక్తియే సతీదేవి (21). ఎవని పాద పద్మములను నిత్యము ధ్యానించి, ఆదరముతో పూజించి విష్ణువు విష్ణు పదవిని పొందినాడో, అట్టి శంభునకు సతీదేవి ప్రియురాలు (22). ఎవని పాద పద్మమును నిత్యము ధ్యానించి, ఆదరముతో పూజించి బ్రహ్మ సృష్టికర్త అయినాడో, అట్టి శంభునకు సతీదేవి ప్రియురాలు (23).

యత్పాదపద్మమనిశం ధ్యాత్వా సంపూజ్య సాదరమ్ ।
ఇంద్రా దయో లోకపాలాః ప్రాపుస్స్వం స్వం పరం పదమ్ ॥
జగత్పితా శివశ్శక్తియగన్మాతా చ సా సతీ ।
సత్కృతౌ న త్వయా మూఢ కథం శ్రేయో భవిష్యతి ॥
దౌర్భాగ్యం త్వయి సంక్రాంతం సంక్రాంతాస్త్వయి చాపదః ।
యౌ చానారాధితౌ భక్త్యా భవానీ శంకరౌ చ తౌ ॥
అనభ్యర్చ్య శివం శంభుం కల్యాణం ప్రాప్నుయామితి ।
కిమస్తి గర్వో దుర్వారస్తు గర్వోఽద్య వినశ్యతి ॥

ఎవని పాద పద్మమును నిత్యము ధ్యానించి, ఆదరముతో పూజించి ఇంద్రాది లో కపాలకులు తమ తమ గొప్ప పదవులను పొందిరో (24), అట్టి శివుడు జగత్తునకు తండ్రి. ఆయన యొక్క శక్తియగు ఆ సతీదేవి జగత్తునకు తల్లి. ఓరీ మూఢా! నీవు వారి నిద్దరినీ పూజించలేదు. నీకు శ్రేయస్సు ఎట్లు కలుగును ? (25) నీయందు దౌర్భాగ్యము సంక్రమించినది. నీకు ఆపదలు సంక్రమించినవి. ఏలయన, నీవు భక్తితో ఆ భవానీ శంకరుల నారాధించకపోతివి (26). మంగళకరుడగు శంభుని ఆరాధించకుండగనే నేను కల్యాణములను పొందగలనననే గర్వము నీకు గలదు. ఈ గర్వము వారించ శక్యముగానిదా యేమి? ఈనాడు ఆ గర్వము నశించగలదు (27).

సర్వేశ విముఖో భూత్వా దేవేష్వేతేషు కస్తవ ।
కరిష్యతి సహాయం తం న తే పశ్యామి సర్వథా ॥
యది దేవాః కరిష్యంతి సాహాయ్య మధునా తవ ।
తదా నాశం గమిష్యంతి శలభా ఇవ వహ్నినా ॥
జ్వలత్వద్య ముఖం తే వై యజ్ఞ ధ్వంసో భవత్వతి ।
సహాయాస్తవ యావంతస్తే జ్వలంత్వద్య సత్వరమ్ ॥
అమరాణాం చ సర్వేషాం శపథోఽమంగలాయ తే ।
కరిష్యంత్యద్య సాహాయ్యం యదేతస్య దురాత్మనః ॥

సర్వేశ్వరునకు విముఖుడై నీకు సాహాయ్యమును చేయగలవాడు ఈ దేవతలలో్గో ఎవడు గలడు? ఎంత వెదికిననూ అట్టివాడు నాకు కానవచ్చుట లేదు(28). ఇపుడు నీకు దేవతలు సాహాయ్యమును చేసినచో, వారు నిప్పుయందు పడిన శలభముల వలె నాశమును పొందెదరు (29). ఈ నాడు నీ ముఖము మండిపోవుగాక! నీ యజ్ఞము నాశమగు గాక! నీకు ఎంతమంది సాహాయ్యమును చేసెదరో, వారందరు వెంటనే మాడి మసియగుదురు గాక! (30) దుష్టబుద్ధియగు నీకు ఈనాడు ఏ దేవతలు సాహాయ్యమును చేసెదరో, వారందరికి అమంగళము కలుగుట నిశ్చయము. ఇది నా శపథము (31).

నిర్గచ్ఛంత్వమరా స్వోకమేత దధ్వర మండపాత్ ।

అన్యథా భవతాం నాశో భవిష్యత్యద్య సర్వథా ॥

నిర్గచ్ఛం త్వపరే సర్వే ముని నాగాదయో ముఖాత్ ।

అన్యథా భవతాం నాశో భవిష్యత్య ద్య సర్వథా ॥

నిర్గచ్ఛ త్వం హరే శీఘ్రమేత దధ్వరమండపాత్ ।

అన్యథా భవతో నాశో భవిష్యత్యద్య సర్వథా ॥

ఓ దేవతలారా! మీరీ యజ్ఞ మండపము నుండి మీ గృహములకు మరలుడు. అట్లు(ఁ)ు గానిచో ఈనాడు మీ నాశము నిశ్చయము (32). మునులు, నాగులు మొదలగు ఇతరులందరు ఈ యజ్ఞము నుండి బయటకు పొండు. అట్లు గానిచో, ఈనాడు మీ నాశము నిశ్చితము (33). ఓ హరీ! నీవు వెంటనే ఈ యజ్ఞమండపము నుండి బయటకు పొమ్ము. లేనిచో, ఈనాడు నీకిచట నాశమును పొందుట నిశ్చితము (34).

నిర్గచ్ఛ త్వం విధే శీఘ్రమేత దధ్వరమండపాత్ ।

అన్యథా భవతో నాశో భవిష్యత్య ద్య సర్వథా ॥

ఓ బ్రహ్మా! నీవు శీఘ్రముగా ఈ యజ్ఞమండపము నుండి నిష్క్రమించుము. అట్లుగానిచో, నీవీనాడు నాశమును పొందుట నిశ్చయము (35).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా ధ్వరశాలాయాం మఖిలాయాం సు సంస్థితాన్ ।

వ్యరమత్సా నభోవాణీ సర్వ కల్యాణ కారిణీ ॥

త చ్ఛ్రుత్వా వ్యోమవచనం సర్వే హర్యా దయస్సు రాః ।

అకారుర్విస్మయం తాత మునయశ్చ తథా పరే ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే సత్యుపాఖ్యనే న భవాణీ వర్ణనం నామైక త్రింశోకఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

సర్వులకు మంగళములనిచ్చే ఆ ఆకాశవాణి యజ్ఞశాల అంతటా కూర్చుండియున్న వారిని ఉద్దే(ద్ద)శించి ఇట్లు పలికి విరమించెను (36). ఓ కుమారా! ఆకాశవాణి యొక్క ఆ ప్రసంగమును విని విష్ణువు మొదలగు దేవతలు, మునులు, మరియు ఇతరులు అందరు ఆశ్చర్యమును పొందిరి (37).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండలో సత్యుపాఖ్యానమునందు ఆకాశవాణీ వర్ణనమనే ముప్పది ఒకటవ అధ్యాయము ముగిసినది (31).

32 - వీరభద్రుడు

నారద ఉవాచ ।

శ్రుత్వా వ్యోమగిరం దక్షః కి మకార్షీత్తదా౽ బుధః ।
అన్యే చ కృతవంతః కిం తతశ్చ కిమభూద్వద ॥
పరాజితాశ్శివగణా భృగుమంత్ర బలేన వై ।
కిమకార్షుః కుత్ర గతా స్తత్త్వం వద మహామతే ॥

నారదుడిట్లు పలికెను -

మూర్ఖుడగు దక్షుడు ఆకాశవాణిని విని, అపుడేమి చేసినాడు? ఇతరులు ఏమి చేసిరి? అపుడు ఏ మాయెను ? చెప్పుము (1). భృగు మహర్షి యొక్క మంత్ర బలముచే పరాజితులైన శివగణములు ఏమి చేసిరి? ఎచటకు వెళ్లిరి? ఓ మహాబుద్ధి శాలీ! ఆ విషయమును నీవు చెప్పుము (2)

బ్రహ్మోవాచ ।

శ్రుత్వా వ్యోమగిరం సర్వే విస్మితాశ్చ సురాదయః ।
నావోచత్కించదపి తే తిష్ఠంతస్తు విమోహితాః ॥
పలాయమానా యే వీరా భృగుమంత్ర బలేన తే ॥
అవశిష్టాశ్శివగణాశ్శివం శరణ మాయయుః ॥
సర్వం నివేదయామాసూ రుద్రాయామిత తేజసే ।
చరిత్రం చ త థా భూతం సుప్రణమ్యాదరాచ్చ తే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆకాశవాణిని విన్న దేవతలు, ఇతరులు అందరు ఆశ్చర్యచకితులై కింకర్తవ్యతా విమూఢులై నిలబడియుండిరి. వారేమియూ మాటలాడకుండిరి (3). భృగువు యొక్క మంత్రబలముచే కొందరు శివగణములు సంహరింపబడిరి. వారిలో మిగిలిన వీరులు పారిపోయి శివుని శరణు పొందిరి (4). సాటిలేని తేజస్సు గల రుద్రునకు వారు ఆదరముతో సమస్కరించి జరిగిన వృత్తాంతమునంతనూ యథాతథముగా నివేదించిరి (5).

గణా ఊచుః ।

దేవ దేవ మహాదేవ పాహి నశ్శరణాగతాన్ ।
సంశృణ్వాదరతో నాథ సతీ వార్తాం చ విస్తరాత్ ॥
గర్వితేన మహేశాన దక్షేన సుదురాత్మనా ।
అవమానః కృతస్సత్యానాదరో నిర్జరైస్తథా ॥
తుభ్యం భాగమదాన్నో స దేవేభ్యశ్చ ప్రదత్తవాన్ ।
దుర్వచాం స్యవదత్ప్రోచ్చైర్దుష్టో దక్షస్సు గర్వితః ॥

తతో దృష్ట్వా న తే భాగం యజ్ఞేఽకుప్యత్సతీ ప్రభో।
వినింద్య బహుశస్తాత మధాక్షీత్స్వతనుం తదా ॥

గణములు ఇట్లు పలికిరి -

దేవదేవా! మహాదేవా! శరణు పొందిన మమ్ములను రక్షించుము. ఓ నాథా! సతీదేవి యొక్క విస్తరమగు వృత్తాంతమును ఆదరముతో చక్కగా వినుము (6). ఓ మహేశ్వరా! గర్విష్ఠి, పరమదుష్టుడునగు దక్షుడు సతీదేవిని అనాదరించి, అవమానించినాడు. దేవతలు కూడ అటులనే చేసినారు (7). ఆతడు మీకు భాగమును ఈయలేదు. కాని దేవతలకిచ్చినాడు. దుష్టుడు, మిక్కిలి గర్విష్ఠియగు దక్షుడు బిగ్గరగా పలుకరాని మాటలను పలికినాడు (8). ఓ ప్రభూ! నీకు యజ్ఞములో భాగము ఈయకపోవుటను చూచి సతీదేవి మిక్కిలి కోపించెను. అపుడామె తన తండ్రిని పరిపరివిధముల నిందించి, తన దేహమును అగ్నికి ఆహుతి చేసెను (9).

గణాస్త్వయుత సంఖ్యాకా మృతాస్తత్ర విలజ్జయా ।
స్వాంగా న్యాఛిద్య శస్త్రైశ్చ క్రుధ్యామ హ్యపరే వయమ్ ॥
తద్యజ్ఞం ధ్వంసితుం వేగాత్సన్నద్ధాస్తు భయావహాః ।
తిరస్కృతా హి భృగుణా స్వప్రభావాద్విరో ధినా ॥
తే వయం శరణం ప్రాప్తాస్తవ విశ్వంభర ప్రభో ।
నిర్భయాన్ కురు నస్తస్మాద్దయమాన భవద్భయాత్ ॥
అపమానం విశేషేణ తస్మిన్ యజ్ఞే మహాప్రభో ।
దక్షా ద్యాస్తేఽఖిలా దుష్టా అకుర్వన్ గర్వితా అతి ॥
ఇత్యుక్తం నిఖిలం వృత్తం స్వేషాం సత్యాశ్చ మానద ।
తేషాం చ మూఢబుద్ధీనాం యథే చ్ఛసి తథా కురు ॥

పదివేల మంది గణములు మిక్కిలి సిగ్గుపడిన వారై తమ దేహములను ఆయుధములతో నరుకుకొని అచట మరణించిరి. మాలో కొందరు మిక్కిలి కోపించి (10), భయమును గొల్పుచూ వేగముగా ఆ యజ్ఞమును ధ్వంసము చేయుటకు సిద్ధమైతిమి. కాని శత్రువగు భృగువు తన మహిమచే మమ్ములను తరిమి వేసినాడు (11). జగత్తును రక్షించే ఓ ప్రభూ! మేము నిన్ను శరణు పొందితిమి. హే దయాళో ! మాకు సంప్రాప్తమైన ఈ భయము నుండి మమ్ములను రక్షించి, భయమును తొలగించుము (12). హే మహాప్రభో! మిక్కిలి గర్వించిన దక్షుడు మొదలగు దుష్టులందరు ఆ యజ్ఞములో పెద్ద అవమానమును చేసిరి (13). అభిమానమును రక్షించువాడా! సతీదేవికి, మాకు జరిగిన వృత్తాంతమునంతనూ నీకు చెప్పి తిమి. ఆ మూర్ఖుల విషయములో నీవు ఎట్లు చేయగోరెదవో, అట్లు చేయుము (14).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తేషాం స్వగణానాం వచః ప్రభుః ।

సస్మార నారదం సర్వం జ్ఞాతుం తచ్చరితం లఘు ॥

ఆగతస్త్వం ద్రుతం తత్ర దేవర్షే దివ్యదర్శన ।

ప్రణమ్య శంకరం భక్త్యా సాంజలిస్తత్ర తస్థివాన్ ॥

త్వాం ప్రశస్యాథ స స్వామీ సత్యా వార్తాం చ పృష్టవాన్ ।

దక్షయజ్ఞగతాయా వై పరం చ చరితం తథా ॥

పృష్టేన శంభునా తాత త్వయాశ్వేవ శివాత్మనా ।

తత్సర్వం కథితం వృత్తం జాతం దక్షాధ్వరే హి యత్ ॥

తదా కర్ణ్యేశ్వరో వాక్యం మునే తత్త్వన్ముఖో దితమ్ ।

చుకోపాతి ద్రుతం రుద్రో మహారుద్ర పరాక్రమః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శివ ప్రభుడు ఆ తన గణముల మాటలను విని, వెంటనే ఆ వృత్తాంతమునంతనూ ఎరుంగుటకై నారదుని స్మరించెను (15). ఓ దేవర్షీ! నీ దర్శనము దివ్యమైనది. నీవు వెంటనే అచటకు వచ్చి, శంకరుని భక్తితో అంజలి యొగ్గి నమస్కరించి అచట నిలబడితివి (16). ఆ ప్రభుడు అపుడు నిన్ను ప్రశంసించి, దక్షయజ్ఞమునకు వెళ్లిన సతీదేవి యొక్క వార్తను, మరియు ఇతర వృత్తాంతమును గురించి ప్రశ్నించెను (17). ఓ కుమారా! శంభుడు ఇట్లు ప్రశ్నించగా, ఆయనను మస్సులో ధ్యానించే నీవు వెంటనే దక్షయజ్ఞములో జరిగిన ఆ వృత్తాంతమునంతనూ చెప్పియుంటివి (18). ఓ మహర్షీ! అతి భయంకరమగు పరాక్రమము గలవాడు, సర్వేశ్వరుడునగు ఆ రుద్రుడు నీవు చెప్పిన ఆ వృత్తాంతమును విని వెనువెంటనే క్రోధమును పొందెను (19).

ఉత్పాట్యైకాం జటాం రుద్రో లోక సంహారకారకః ।

ఆస్ఫాలయామాస రుషా పర్వతస్య తదోపరి ॥

తోదనాచ్చ ద్విధా భూతా సా జటా చ మునే ప్రభోః ।

సంబభూవ మహారావో మహాప్రలయ భీషణః ॥

తజ్జటాయాస్సముద్భూతో వీరభద్రో మహాబలః ।

పూర్వభాగేన దేవర్షే మహా భీమో గణాగ్రణీః ॥

స భూమిం విశ్వతో వృత్వాత్య తిష్ఠద్దశాంగులమ్ ।

ప్రలయానలసంకాశః ప్రోన్నతో దోస్సహస్రవాన్ ॥

జగత్సంహారమును చేయు ఆ రుద్రుడు అపుడు ఒక జటను ఊడబెరికి పర్వతముపై కోపముతో గో విసిరి కొట్టెను (20). ఓ మహర్షీ! ఆ ప్రభువు యొక్క జట విసిరి కొట్టుటచే రెండు ముక్కలై, హాప్రలయమునందు వలె భయంకరమగు గొప్ప ధ్వని కలిగెను (21). ఓ దేవర్షి! ఆ జటయొక్క పూర్వభాగమునుండి మహాబలుడు,

అతి భయంకరుడు, గణములకు నాయకుడు అగు వీర భద్రుడు జన్మించెను (22). ప్రలయకాలాగ్ని వలె ప్రకాశించువాడు, మిక్కిలి ఎత్తైన వాడు, వేయి భుజములు గలవాడు అగు ఆ వీరభద్రుడు భూమిని అంతనూ పూర్తిగా చుట్టివేసి ఆపైన పది అంగుళముల వరకు వ్యాపించి యుండెను (23).

కోపనిశ్వాసతస్తత్ర మహారుద్రస్య చేశితుః ।
జాతం జ్వరాణాం శతకం సన్నిపాతాస్త్రయోదశ ॥
మహాకాలీ సముత్పన్నా తజ్జటాపరభాగతః ।
మహాభయంకరా తాత భూతకోటి ఖరావృతా ॥
సర్వే మూర్తిధరాః క్రూరాః సర్వలోకభయం కరాః ।
స్వతేజసా ప్రజ్వలంతో దహంత ఇవ సర్వతః ॥
అథ వీరో వీరభద్రః ప్రణమ్య పరమేశ్వరమ్ ।
కృతాంజలిపుటః ప్రాహ వాక్యం వాక్యవిశారదః ॥

అచట సర్వేశ్వరుడగు మహారుద్రుని కోపముతో గూడిన నిట్టూర్పుల నుండి వంద జ్వ్జరములు, పదమూడు సన్నిపాత రోగములు పుట్టినవి (24). శివుని జటయొక్క రెండవ భాగమునుండి మిక్కిలి భయంకరురాలగు మహాకాళి జన్మించెను. వత్సా! ఆమెను కోట్లాది భూతములు చుట్టువారి యుండెను (25). విగ్రహమును ధరించిన క్రూరములగు ఆ జ్వరములన్నియు సర్వలో కభయమును గొల్పుచూ, తమ తేజస్సుచే ప్రకాశించుచూ, సర్వమును దహించునా యన్నట్లుండెను (26). అపుడు వీరుడు, చక్కగా మాటలాడే నేర్పు గలవాడునగు వీరభద్రుడు దోసిలియొగ్గి పరమేశ్వరునకు ప్రణమిల్లి ఇట్లు పలికెను (27).

వీరభద్ర ఉవాచ ।

మహారుద్ర మహారౌద్ర సోమసూర్యాగ్నిలోచన ।
కిం కర్తవ్యం మయా కార్యం శీఘ్ర మాజ్ఞాపయ ప్రభో ॥
శోషణీయాః కిమీశాన క్షణార్ధేనైవ సింధవః ।
పేషణీయాః కిమీశాన క్షణార్ధేనైవ పర్వతాః ॥
క్షణేన భస్మసాత్కు ర్యాం బ్రహ్మాండముత కింహర ।
క్షణేన భస్మసాత్కు ర్యాం సురాన్వా కిం మునీశ్వరాన్ ॥
వ్యాశ్వాసస్సర్వలోకానాం కిము కార్యో హి శంకర ।
కర్తవ్యం కిముతేశాన సర్వప్రాణి విహింసనమ్ ॥
మమాశక్యం న కుత్రాపి త్వత్ప్రసాదాన్మహేశ్వర ।
పరాక్రమేణ మత్తుల్యో న భూతో న భవిష్యతి ॥

వీరభద్రుడిట్లు పలికెను -

మహారుద్రా! నీవు అతి భయంకరుడవు. సూర్యుడు, చంద్రుడు, అగ్ని నీ నేత్రములు. ఓ ప్రభో! నేను చేయదగిన పని యేమి? వెంటనే ఆజ్ఞాపింపుము (28). హే ఈశానా! అర్ధక్షణములో సముద్రములను ఎండింపజేయవలేనా? ఓ ఈశ్వరా! అర్ధ క్షణములో పర్వతములను నుగ్గు చేయవలెనా? (29) హే హరా! క్షణకాలములో బ్రహ్మాండమును భస్మము చేయవలెనా యేమి? క్షణకాలములో దేవతలను గాని, మునిశ్రేష్ఠులను గాని భస్మము చేయవలెనా? (30) హే శంకరా! సర్వలోకములలో వాయు సంచారము లేకుండగా చేయవలెనా? ఈశానా! సర్వప్రాణులను సంహరించవలెనా యేమి ? (31) ఓ మహేశ్వరా! నీ అనుగ్రహముచే నేను చేయలేని పని ఎచ్చటనైననూ లేదు. పరాక్రమములో నాతో సమానమైన వాడు పుట్టలేదు, పుట్టబోడు (32).

యత్ర యత్కార్యముద్దిశ్య ప్రేషయిష్యసి మాం ప్రభో ।
తత్కార్యం సాధయామ్యేవ సత్వరం త్వత్ప్రసాదతః ॥
క్షుద్రాస్తరంతి లోకాబ్ధిం శాసనాచ్ఛంకరస్య తే ।
హరాతోఽహం న కిం తర్తుం మహాపత్సాగరం క్షమః ॥
త్వత్ప్రేషితతృణేనాపి మహత్కార్యమయత్నతః ।
క్షణేన శక్యతే కర్తుం శంకరాత్ర న సంశయః ॥
లీలామాత్రేణ తే శంభో కార్యం యద్యపి సిద్ధ్యతి ।
తథాప్యహం ప్రేషణీయో తవైవానుగ్రహో హ్యయమ్ ॥

ఓ ప్రభూ! నీవు నన్ను ఎచటికైననూ ఏ కార్యమునైననూ ఉద్దేశించి పంపవచ్చు[illegible]ను. నేను నీ అనుగ్రహముచే ఆ కార్యమును సత్వరమే నిశ్చయముగా సాధించగలను (33). మంగళకరుడగు నీ శాసనముచే అల్పులు కూడ సంసారసముద్రమును తరించెదరు. హే హరా! నేను మహావిపత్తు అనే సముద్రమును తరింప సమర్థుడను కాకపోదునా? (34) ఓ శంకరా! నీచే నియోగింపబడిన గడ్డి పోచయైననూ సునాయాసముగా గొప్ప కార్యమును క్షణములో చేయగల్గుననుటలో సందేహము లేదు (35). హే శంభో! కార్యము నీ సంకల్పరూపమగు లీలచేతనే సిద్ధించును. అయిననూ, ఆ కార్యము కొరకై నన్ను పంపుడు. ఇది మీకు నాపై గల అనుగ్రహమే (36).

శక్తి రేతా ద్భశీ శంభో మమాపి త్వదనుగ్రహాత్ ।

వినా శక్తిర్న కస్యాపి శంకర త్వదనుగ్రహాత్ ॥

త్వదాజ్ఞయా వినా కోఽపి తృణా దీనపి వస్తుతః ।

నైవ చాలయితుం శక్తి స్తృత్యమేతన్న సంశయః ॥

శంభో నియమ్యాస్సర్వేఽపి దేవా ద్యాస్తే మహేశ్వర ।

తథైవాహం నియమ్యస్తే నియంతుస్సర్వ దేహినామ్ ॥

ప్రణతోఽస్మి మహాదేవ భూయోఽపి ప్రణతోఽ స్మ్యహమ్ ।

ప్రేషయ స్వేష్ట సిద్ధ్యర్థం మామద్య హర సత్వరమ్ ॥

హే శంభో! నాకు ఇటువంటి శక్తి నీ అనుగ్రహమువలననే కలిగినది. హే శంకరా! నీ అనుగ్రహము లేనిదే ఎవ్వనికైననూ శక్తి ఉండదు (37). ఎవడైననూ నీ ఆజ్ఞ లేనిదే గడ్డిపోచవంటి వస్తువులనైననూ కదల్ప సమర్థుడు కాడనుటలో సందేహము లేదు. ఇది సత్యము (38). హే శంభో! మహేశ్వరా! దేవాదులందరూ కూడ నీ ఆజ్ఞకు బద్ధులగుదురు. సర్వప్రాణులను నియంత్రించునది నీవే. అటులనే, నీవు నన్ను కూడ నియోగించుము (39). ఓ మహాదేవా! నీకు నేను అనేక నమస్కారముల నాచరించుచున్నాను. హే హరా! నీవు నీకు అభీష్టమగు కార్యమును చక్క బెట్టుట కొరకై నన్ను ఇప్పుడు వెంటనే పంపించుము (40).

స్పందోఽపి జాయతే శంభో సవ్యాంగానాం ముహుర్ముహుః ।

భవిష్యత్యద్య విజయో మామతః ప్రేషయ ప్రభో ॥

హర్షోత్సాహ విశేషోఽపి జాయతే మమ కశ్చన ।

శంభో త్వత్పాదకమలే సంసక్తం చ మనో మమ ॥

భవిష్యతి ప్రతిపదం శుభసంతాన సంతతిః।

తస్యైవ విజయో నిత్యం తస్యైవ శుభమన్వహమ్ ॥

యస్య శంభౌ దృఢ భక్తిస్త్వయి శోభన సంశ్రయే ।

హే శంభో! నా కుడి భాగములు మరల మరల అదరుచున్నవి. ఈనాడు విజయము నిశ్చితము. హే ప్రభో! కావున నన్ను పంపించుము (41). హే శంభో! నాకు వర్ణింపశక్యము గాని ఆనందము, ఉత్సాహము కలుగుచున్నవి. నా మనస్సు నీ పాదపద్మముల యందు లగ్నమై యున్నది(42). నాకు ప్రతి అడుగునందు శుభములు ప్రవాహము వలె ఒక దాని తరువాత మరియొకటి లభించగలవు. మంగళములకు నిధానమగు శంభుని (నీ) యందు ఎవనికి దృఢమగు భక్తి ఉండునో, వానికి ప్రతి దినము విజయము, ప్రతి దినము శుభము కలుగుట నిశ్చయము (43).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తం తద్వచ శ్రుత్వా సంతుష్టో మంగలాపతిః ॥

వీరభద్ర జయేతి త్వం ప్రోక్త్వాశీః ప్రాహ తం పునః ।

బ్రహ్మ ఇట్లు పలికెను

ఉమాపతి యగు శివుడు వీరభద్రుని ఈ పలుకులను విని సంతసించి, 'వీరభద్రా! నీకు జయమగుగాక!' అని ఆశీర్వదించి, మరల ఆతనితో నిట్లనెను (44).

మహేశ్వర ఉవాచ ।

శృణు మద్వచనం తాత వీరభద్ర సుచేతసా ॥
కరణీయం ప్రయత్నేన తద్ధుతం మే ప్రతోషకమ్ ।

యాగం కర్తుం సముద్యుక్తో దక్ష విధిసుతః ఖలః ॥
మద్విరోధీ విశేషేణ మహాగర్వోఽ బుధోఽధునా ।
తన్మఖం భస్మసాత్కృత్వా సయాగపరివారకమ్ ॥
పునరాయాహి మత్ స్థానం సత్వరం గణసత్తమ ।
సురా భవంతు గంధర్వ యక్షా వాన్యే చ కేచన ॥

తానప్య ద్యైవ సహసా భస్మ సాత్కురు సత్వరమ్ ।

మహేశ్వరుడిట్లు పలికెను -

వత్సా! వీరభద్రా! నా మాటను మనస్సు లగ్నము చేసి వినుము. నేను చెప్పబోవు కార్యమును ప్రయత్న పూర్వకముగా శీఘ్రమే చేసి, నాకు ఆనందమును కలిగించుము (45). బ్రహ్మకు పుత్రుడు, దుష్టుడు, విశేషించి నన్ను ద్వేషించువాడు, మహా గర్వితుడు, మూర్ఖుడునగు దక్షుడు ఈనాడు యజ్ఞమును చేయుటకు నడుము కట్టినాడు (46).. ఆ యజ్ఞమును, దాని పరికరములతో సహా భస్మము చేయుము. ఓ గణ శ్రేష్ఠా! అట్లు చేసి వెంటనే నా వద్దకు మరలిరమ్ము. దేవతలను, గంధర్వులను, యక్షులను, ఇంకనూ అచటనున్నవారిని వెనువెంటనే ఈనాడే భస్మము చేయుము (48).

తత్రాస్తు విష్ణుర్బ్రహ్మా వా శచీశో వా యమోఽపి వా ॥
అపి చాద్యైవ తాన్ సర్వాన్ పాతయస్వ ప్రయత్నతః ।
దధీచి కృతముల్లంఘ్య శపథం మయి తత్ర యే ॥
తిష్ఠంతి తే ప్రయత్నేన జ్వలనీయాస్త్వయా ధ్రువమ్ ।
ప్రమథాశ్చాగమిష్యంతి యది విష్ణ్వాదయో భ్రమాత్ ॥
నానాకర్షణ మంత్రేణ జ్వాల యానీయ సత్వరమ్ ।
తే తత్రోల్లంఘ్య శపథం మదీయం గర్వితాస్థితాః ॥
తే హి మద్ద్రోహిణోఽతస్తాన్ జ్వాలయానలమాలయా ।

అచట విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుడు, యముడు కూడ ఉండవచ్చును (49). వారిని ఈనాడే ప్రయత్న పూర్వకముగా ఎవ్వరినీ విడువకుండగా పడగొట్టుము. దధీచి నా విషయములో చేసిన శపథమును ఉల్లంఘించి, ఎవరైతే (5 0) అక్కడ ఉన్నారో, వారిని ప్రయత్న పూర్వకముగా భస్మము చేయుము. సందేహించకుము. నీతో బాటు ప్రమథగణములు కూడ రాగలవు. విష్ణువు మొదలగు వారు భ్రమచే అక్కడనే ఉన్నారు (5 1). వారిని వెంటనే నానాకర్షణ మంత్రముతో ఒక చోటకు జేర్చి భస్మము చేయుము. వారు నాకు సంబంధించిన శపథమును ఉల్లంఘించి అక్కడనే గర్వించియున్నారు (5 2). వారు నాకు ద్రోహము చేసిన వారే. కావున వారిని అగ్ని జ్వాలలతో దహించుము.

సపత్నీకాన్ ససారాంశ్చ దక్షయా గస్థలస్థితాన్ ॥

ప్రజ్వాల్య భస్మ సాత్కృత్వా పునరాయాహి సత్వరమ్ ।

తత్ర త్వయి గతే దేవా విశ్వాద్యా అపి సా దరమ్ ॥

స్తోష్యంతి త్వాం తదాప్యాశు జ్వాలయా జ్వాలయైవ తాన్ ।

దేవానపి కృత ద్రోహాన్ జ్వాలా మాలా సమాకులైః ॥

జ్వాలయ జ్వలనై శ్శీఘ్రం మాధ్యాయాధ్యాయ పాలకమ్ ।

దక్షాదీన్ సకలాంస్తత్ర సపత్నీకాన్ సబాంధవాన్ ॥

ప్ర జ్వాల్య వీర దక్షం ను సలీలం సలిలం పిబ ।

దక్షుని యజ్ఞము జరిగే స్థలములో నున్న వారిని, వారి భార్యలను, వారి యజ్ఞో◌ోపకరణములతో సహా అగ్ని జ్వాలలలో భస్మము చేసి, శీఘ్రమే మరలి రమ్ము (53). నీవు అచటికి వెళ్లగానే విశ్వేదేవతలు మొదలగు వారు నిన్ను ఆదరముతో (54) స్తోత్రములను చేసెదరు. అయిననూ వారిని అగ్నికీలలలో భస్మము చేయుము. ద్రోహము చేసిన ఆ దేవతలను కూడా అగ్ని జ్వాలలతో చుట్టు ముట్టి (55), శీఘ్రముగా భస్మము చేయుము. హే వీర! దక్షుడు మొదలగు వారినందరినీ, వారి భార్యలను, బంధువులను కూడ అవలీలగా భస్మము చేసి నీటిని త్రాగుము. యజ్ఞములోని వేదవిధులను పరిరక్షించు బ్రహ్మ అనబడే ఋత్విక్కునైననూ లెక్కచేయ కుండగా సంహరించుము (56).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా రోషతా మ్రాక్షో వేదమర్యాదపాలకః ॥

విర రామ మహావీరం కాలారిస్సకలేశ్వరః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే వీర భద్రోత్పత్తి శివోపదేశ వర్ణనం నామ ద్వాత్రింశోఽధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వేద మర్యాదను రక్షించువాడు, మృత్యువునకు మృత్యువు, సర్వేశ్వరుడునగు శివుడు క్రోధముతో ఎరుపెక్కిన కన్నులు గలవాడై మహావీరుడగు వీర భద్రునితో నిట్లు పలికి విరమించెను (57, 58).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితలో రెండవది యగు సతీఖండలో వీర భద్రోత్పత్తి వర్ణ నమనే ముప్పది రెండవ అధ్యాయము ముగిసినది (32).

33 - వీరభద్రుని యాత్ర

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్తం శ్రీ మహేశస్య శ్రుత్వా వచనమాదరాత్ ।
వీర భద్రోఽతి సంతుష్టః ప్రణనామ మహేశ్వరమ్ ॥
శాసనం శిరసా ధృత్వా దేవదేవస్య శూలినః ।
ప్రచచాల తతశ్శీఘ్రం వీరభద్రోమఖం ప్రతి ॥
శివోఽథ ప్రేషయామాస శోభార్థం కోటి శో గణాన్ ।
తేన సార్ధం మహావీరాన్ ప్రలయానల సన్నిభాన్ ॥
అథ తే వీర భద్రస్య పురతః ప్రబలా గణాః ।
పశ్చాదపి యయుర్వీరాః కుతూహలకరా గణాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

శ్రీ మహేశ్వరుని ఈ మాటలను ఆదరముతో విని, వీర భద్రుడు మిక్కిలి సంతసించి, మహేశ్వరునకు ప్రణమిల్లెను (1) . దేవ దేవుడు, శూలధారియగు శివుని శాసనమును శిరస్సుచే ధరించి, అపుడు వీరభద్రుడు శీఘ్రమే యజ్ఞ స్థానమునకు బయల్వెడలెను (2). అపుడు శివుడు శోభ కొరకై వీరభద్రునకు తోడుగా మహావీరులు, ప్రళయకాలాగ్ని వలె ప్రకాశించువారునగు కోట్లాది గణములను పంపెను (3). అపుడు వీరులు. బలశాలురు, కుతూహలమును రేకెత్తించు వారునగు ఆ గణములు వీరభద్రుని ఎదుట మరియు వెనుక నడచిరి (4).

వీరభద్ర సమేతా యే గణాశ్శత సహస్రశః ।
పార్షదాః కాలకాలస్య సర్వే రుద్రస్వరూపిణః ॥
గణైః స్సమేతః కిల తైర్మహాత్మా స వీరభద్రో హరవేషభూషణః ।
సహస్ర బాహుర్భుజగాధిపాఢ్యో యయౌ రథస్థః ప్రబలోఽతి భీకరః ॥
నల్వానం చ సహస్రే ద్వే ప్రమాణం స్యందనస్య హి ।
అయుతేనైవ సింహానాం వాహనానాం ప్రయత్నతః ॥
తథైవ ప్రబలాస్సింహా బహవః పార్శ్వరక్షకాః ।
శార్దూలా మకరా మత్స్యా గజాస్తత్ర సహస్రశః ॥

మృత్యువునకు మృత్యువు అగు రుద్రుని అనుయాయులు, స్వయముగా రుద్రస్వరూపులు అగు వందలాది వేలాది ఆ గణములన్నియూ వీరభద్రుని చుట్టు వారియుండెను (5). ఆ గణములతో కూడి మిక్కిలి భయమును గొల్పువాడు, మహాత్ముడు, శివుని వేషము మరియు భూషణములు గలవాడు, వేయి బాహువులు గలవాడు, నాగాభరణములతో గొప్పగా ప్రకాశించువాడు, మహా బలశాలియగు ఆ

వీరభద్రుడు రథమున ధిష్ఠించి వెళ్లెను (6). ఆ రథము రెండు వేల చేతుల ప్రమాణము కలిగియుండెను. పదివేల సింహములు ఆ రథమును ప్రయత్న పూర్వకముగా లాగుచుండెను (7). మరియు, మహా బలశాలులగు అనేక సింహములు, శార్దూలములు, మొసళ్లు, మత్స్యములు, వేలాది ఏనుగులు ఆయనకు పార్శ్వములయందు రక్షకులుగా నుండెను (8).

వీరభద్రే ప్రచలితే దక్షనాయ సత్వరమ్ ।
కల్పవృక్ష సముత్సృష్టా పుష్పవృష్టిరభూత్తదా ॥
తుష్టువుశ్చ గణా వీరం శివివిష్టే ప్రచేష్టితమ్ ।
చక్రుః కుతూహలం సర్వే తస్మింశ్చ గమనోత్సవైః ॥
కాళీ కాత్యాయనీ శానీ చాముండా ముండమర్దినీ ।
భద్రకాళీ తథా భద్రా త్వరితా వైష్ణవీ తథా ॥॥
ఏతా భిర్నవదుర్గా భిర్మహాకాళీ సమన్వితా ।
యయౌ దక్ష వినాశాయ సర్వ భూతగణై స్సహ ॥
డాకినీ శాకినీ చైవ భూత ప్రమథ గుహ్యకాః ।
కూష్మాండాః పర్పటాశ్చైవ చటకా బ్రహ్మరాక్షసాః ॥

వీరభద్రుడు దక్షుని నాశము కొరకై వేగముగా బయలుదేరగా, ఆ సమయములో కల్పవృక్షము నుండి పుట్టిన పుష్పముల వర్షము కురిసెను (9). శివుని ఆజ్ఞను పాలించుటకు ఉద్యుక్తుడైన వీరుడగు వీరభద్రుని గణములు స్తుతించినవి. గణములన్నియు ఆ యాత్రయందు ఉత్సవములను చేసి కుతూహలమును కలిగించిరి (10). కాళి, కాత్యాయని, ఈశాని, చాముండ, ముండమర్దిని, భద్రకాళి, భద్రా మరియు మిక్కిలి వేగము గల వైష్ణవి (11) అనే ఈ తొమ్మిది దుర్గలతో గూడి మహాకాళి భూత గణములన్నింటితో బాటు దక్షుని వినాశము కొరకు బయలుదేరెను (12). డాకిని, శాకిని, భూతములు, ప్రమథగణములు, యక్షులు, కూష్మాండులు, పర్పటులు, చటకులు మరియు. బ్రహ్మ రాక్షసులు కూడ తరలివెళ్లిరి (13).

భైరవాః క్షేత్రపాలాశ్చ దక్షయజ్ఞ వినాశకాః ।
నిర్యయుస్త్వరితం వీరాశ్శివాజ్ఞా ప్రతి పాలకాః ॥
తథైవ యోగినీ చక్రం చతుషష్టి గణాన్వితమ్ ।
నిర్యయౌ సహసా క్రుద్ధం దక్షయజ్ఞం వినాశితుమ్ ॥
తేషాం గణానాం సర్వేషాం సంఖ్యానం శృణు నారద ।
మహాబలవతాం సంఘో ముఖ్యానాం ధైర్యశాలినామ్ ॥
అభ్యయాచ్ఛంకుకర్ణశ్చ దశకోట్యో గణేశ్వరః ।
దశభిః కేకరాక్షశ్చ వికృతోఽష్టాభిరేవ చ ॥

చతుష్షష్ట్యా విశాఖశ్చ నవభిః పారియాత్రికః ।

షడ్భిస్సర్వాంకకో వీరస్తథైవ వికృతాననః ॥

వీరులైన భైరవులు, క్షేత్ర పాలకులు శివాజ్ఞను పాలించువారై దక్షుని యజ్ఞమును నాశము చేయుటకొరకు వేగముగా పయనమైరి (14). మరియు యోగినుల సమూహము మిక్కిలి కోపించి అరువది నాలు గణములతో గూడి దక్షయజ్ఞమును ధ్వంసము చేయుట కొరకు వేగముగా తరలివెళ్లెను (15). ఓ నారదా! మహాబలవంతులు, ధైర్యశాలురునగు సర్వ గణాధ్యక్షులచే నడిపింపబడిన ఆ గణముల లెక్కను చెప్పెదను. వినుము (16). శంకుకర్ణుడను గణాధ్యక్షుడు పది కోట్లు, కేకరాక్షుడు పది, వికృతుడు ఎనిమిది (17), విశాఖుడు అరవై నాలుగు, పారియాత్రికుడు తొమ్మిది, వీరుడు, వికృతమగు ముఖము గలవాడునగు సర్వాంకకుడు ఆరు కోట్ల గణములతో తరలివెళ్లిరి (18).

జ్వాలకేశో ద్వాదశభిః కోటి భిర్గణపుంగవః ।

సప్తభిస్సమద ❘❘మాన్ దుద్రభోఽష్టాభిరేవ చ ॥

పంచభిశ్చ కపాలీశః షడ్భిస్సందారకో గణః ।

కోటికోటి భి రేవేహ కోటి కుండస్తథైవ చ ॥

విష్టంభోఽష్టాభిర్వీరై: కోటిభిర్గణసత్తమః ।

సహస్ర కోటి భిస్తాత సంనాదః పిప్పలస్తథా ॥

ఆవేశన స్తథాష్టా భిరష్టా భిశ్చంద్ర తాపనః ।

మహావేశస్సహస్రేణ కోటినా గణపో వృతః ॥

కుండీ ద్వాదశకోటీభిస్తథా పర్వతకో మునే ।

వినాశితుం దక్షయజ్ఞం నిర్యయౌ గణసత్తమః ॥

గుణనిధియగు జ్వాలకేశుడు పన్నెండు, శోభాయుక్తుడగు సమదుడు ఏడు, దుద్రభుడు ఎనిమిది (19), కపాలీశుడు అయిదు, సందారకుడు ఆరు, కోటి కుండుడు ఒకటి(20), గణములలో శ్రేష్ఠుడగు విష్టంభుడు ఎనిమిది కోట్ల, వీరులైన గణములతో బయలుదేరిరి. ఓ వత్సా! సంనాదుడు వేయి, పిప్పలుడు వేయి (21), ఆవేశనుడు ఎనిమిది, చంద్రతా పనుడు ఎనిమిది, మహావేశుడనే గణాధ్యక్షుడు వేయి కోట్ల గణములచే చుట్టువారబడి ముందునకు సాగిరి (22). ఓ మహర్షీ! కుండి పన్నెండు కోట్ల గణములతో, గణ శ్రేష్ఠుడగు పర్వతకుడు పన్నెండు కోట్ల గణములతో దక్షుని యజ్ఞమును ధ్వంసము చేయుటకై బయల్వెడలిరి (23).

కాలశ్చ కాలకశ్చైవ మహాకాలస్తథైవ చ ।

కోటీనాం శతకేనైవ దక్షయజ్ఞం యయౌ ప్రతి ॥

అగ్ని కృచ్ఛతకోట్యా చ కోట్యాగ్ని ముఖ ఏవ చ ।

ఆదిత్యమూర్ధా కోట్యా చ తథా చైవ ఘనావహః ॥



సన్నాహశ్శత కోట్యా చ కోట్యా చ కుముదో గణః ।

అమోఘః కోకిలశ్చైవ కోట్యా కోట్యా గణాధిపః ॥

కాషాగూఢశ్చతుష్షష్ట్యా సుకేశీ వృషభస్తథా ।

సుమంత్రకో గణాధీశస్తథా తాత సునిర్యయౌ ॥

కాకపాదోదరష్షష్టి కోటి భిర్గణసత్తమః ।

తథా సంతాన కష్షష్టి కోటి భిర్గణ పుంగవః ॥

కాలుడు, కాలకుడు మరియు మహాకాలుడు వందకోట్ల గణములతో దక్ష యజ్ఞమునకు వెళ్లిరి (24). అగ్నికృత్ వంద, అగ్ని ముఖుడు ఒకటి, ఆదిత్య మూర్ధుడు ఒకటి, ఘనావహుడు ఒకటి (25), సన్నాహుడు వంద, కుముదుడు ఒకటి, అమోఘుడు ఒకటి, కోకిలుడను గణాధ్యక్షుడు ఒకటి (26), కాషాగూఢుడు అరవై నాలుగు కోట్ల గణములతో బయలుదేరిరి. ఓ కుమారా! సుకేశి, వృషభుడు, సుమంత్రకుడు అను గణాధ్యక్షులు కూడ తరలివెళ్లిరి' (27). గణ శ్రేష్ఠుడగు కాకపాదోదరుడు అరవై, మరియు గణపుంగవుడగు సంతానకుడు అరవై కోట్ల గణములతో ముందునకు నడచిరి (28).

మహాబలశ్చ నవభిః కోటి భిః పుంగవస్తథా ।

మధుపింగస్తథా తాత గణాధీశో హి నిర్యయౌ ॥

నీలో నవత్యా కోటీనాం పూర్ణభద్రస్తథైవ చ ।

నిర్యయౌ శతకోటీ భిశ్చతుర్వక్త్రో గణాధిపః ॥

విరూపాక్షశ్చ కోటీనాం చతుష్షష్ట్యా గణేశ్వరః ।

తాలకేతుష్షడాస్యశ్చ పంచాస్యశ్చ గణాధిపః ॥

సంవర్తకస్తథా చైవ కులీశశ్చ స్వయం ప్రభుః ।

లోకాంతకశ్చ దీప్తాత్మా తథా దైత్యాంతకో మునే ॥

గణో భృంగి రిటిశ్రీమాన్ దేవదేవ ప్రియస్తథా ।

అశనిర్భాలకశ్చైవ చతుష్షష్ట్యా సహస్రకః ॥

మహా బలుడగు పుంగవుడు తొమ్మిది కోట్ల గణములతో నడచెను. ఓ వత్సా! మధు పింగుడను గణాధ్యక్షుడు కూడ విచ్చేసెను (29). నీలుడు తొంభై, పూర్ణ భద్రుడు వంద కోట్ల గణములతో బయలుదేరిరి. చతుర్వక్త్రుడు అనే గణాధ్యక్షుడు కూడ వెళ్లెను (30). విరూపాక్షుడను గణనాథుడు అరవై నాల్గు కోట్ల గణములతో నడచెను. తాలకేతువు, షడాస్యుడు, పంచాస్యుడను గణాధిపుడు (31), సంవర్తకుడు, కులీశుడు, స్వయంప్రభుడు, లోకాంతకుడు అను గణనాథుడు వెళ్లెను. ఓ మహర్షీ! వారిలో దైత్యాంతకుడు మిక్కిలి ప్రకాశించెను(32). శోభాయుక్తుడు, దేవదేవుడగు శివునకు ప్రియుడునగు భృంగి, రిటీ మరియు అశని, భాలకుడు, మరియు సహస్రకుడు అరువది నాల్గు కోట్ల గణములతో తరలివెళ్లిరి (33).

కోటి కోటి సహస్రాణాం శతైర్వింశతి ర్భిర్వృతః ।

వీరేశో హ్యభ్యయాద్వీర: వీరభద్ర శివాజ్ఞయా ॥

భూతకోటి సహస్రైస్తు ప్రయయౌ కోటిభిస్త్రి భిః ।

రోమజైశ్శ్వగణైశ్చైవ తథా వీరో యయౌ ద్రుతమ్ ॥

తదా భేరీ మహానాద శృంఖాశ్చ వివిధస్వనా: ।

జటా ధరముఖశ్చైవ శృంగాణి వివిధాని చ ॥

వీరభద్రుని, శివుని ఆజ్ఞను పొంది వీరుడగు వీరేశుడు వేయి న్నూట ఇరవై కోట్ల గణములతో కూడుకుని ముందుకు నడచెను (34). వీరుడు వేయి కోట్ల భూతములతో, రోమముల నుండి పుట్టిన మూడు కోట్ల కుక్కలతో కూడి వేగముగా నడచెను (35). అపుడు భేరీలు, శంఖములు, కొమ్ము వాద్యములు, శివుని ముఖాకారము గల వాద్యములు మొదలగు వాటి నుండి గొప్ప నాదము వెలువడెను (36).

తే తాని వితతాన్యేవ బంధనాని సుఖాని చ ।

వాది త్రాణి వినేదుశ్చ వివిధాని మహోత్సవే ॥

వీరభద్రస్య యాత్రాయాం సబలస్య మహామునే ।

శకునాన్య భవంస్తత్ర భూరీణి సుఖదాని చ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే వీరభద్రయాత్రావర్ణనం నామ త్రయస్త్రింశోఽధ్యాయః॥

ఆ మహోత్సవమునందు వివిధ వాద్యములను వాయించుటచే ఉత్పన్నమైన శబ్దములు చెవులకు ఇంపుగనున్నవై సర్వత్రా వ్యాపించెను (37). ఓ మహర్షీ! సైన్యముతో గూడి వీరభద్రుడు పయనించుచుండగా, అచట మనస్సునకు ఆనందమునిచ్చే విభిన్న శకునములు కలిగినవి (38).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండలో వీరభద్రయాత్రా వర్ణనమనే ముప్పది మూడవ అధ్యాయము ముగిసినది (33).

34 – దుశ్శకునములు

బ్రహ్మోవాచ ।

ఏవం ప్రచలితే చాస్మిన్ వీరభద్రే గణాన్వితే ।
దుష్టచిహ్నాని దక్షేణ దృష్టాని విబుధైరపి ॥
ఉత్పాతా వివిధాశ్చాసన్ వీరభద్రే గణాన్వితే ।
త్రివిధా అపి దేవర్షే యజ్ఞవిధ్వంస సూచకాః ॥
దక్షవామాక్షి బాహూరువిస్పంద స్సమజాయత ।
నానా కష్టప్రదస్తాత సర్వదాఽశుభసూచకః ॥
భూకంపస్స మభూత్తత్ర దక్ష యాగస్థలే తదా ।
దక్షోఽపశ్యచ్చ మధ్యాహ్నే నక్షత్రాణ్యద్భుతాని చ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వీరభద్రుడు ఈ తీరున గణములతో గూడి పయనించుచుండగా, అచట దక్షునకు మరియు దేవతలకు చెడు శకునములు కానవచ్చినవి (1). ఓ దేవర్షీ! వీరభద్రుడు గణములతో గూడి ముందునకు కదలుచుండగా యజ్ఞవినాశమును సూచించే, మూడు విధముల (ఆధ్యాత్మిక, ఆధి భౌతిక, ఆధిదైవిక) ఉత్పాతములు అనేక భంగుల కానవచ్చినవి (2). దక్షుని ఎడమ కన్ను, చేయి, తొడ అదరినవి. వత్సా! ఇది అశుభమును సూచించే శకునము. ఈ శకునము కలిగినచో, అనేక కష్టములు కలుగును (3). దక్షుని యజ్ఞము జరిగే ఆ స్థలములో ఆ సమయమునందు భూమి కంపించెను. మరియు మధ్యాహ్నము నక్షత్రములు కనబడుట అనే అద్భుతమును దక్షుడు చూచెను (4).

దిశశ్చాసన్ సుమలినాః కర్బురోఽభూద్దివాకరః ।
పరివేష సహస్రేణ సంక్రాంతశ్చ భయంకరః ॥
నక్షత్రాణి పతంతి స్మ విద్యుదగ్ని ప్రభాణి చ ।
నక్షత్రాణా మభూద్వక్రా గతిశ్చాధోముఖీ తదా ॥
గృధ్రా దక్షశిరస్స్పృష్ట్వా సముద్భూతాస్సహస్రశః ।
ఆసీద్గృధ్ర పక్షచ్ఛాయైస్సచ్ఛాయో యాగమండపః ॥
వవాశిరే యాగభూమౌ క్రోష్టారో పోత్రకాస్తదా ।
ఉల్కా వృష్టిరభూత్తత్ర శ్వేతవృశ్చిక సంభవా ॥

దిక్కు లన్నియూ ధూళితో మలినములయ్యెను. సూర్యుడు వివిధములగు రంగులలో కన్పట్టెను. సూర్యుని చుట్టూ అసంఖ్యాకము లగు మండలములు ఏర్పడి భీతిని గొల్పెను (5). మెరుపు వలె మండుచున్న నక్షత్రములు నేల గూలెను. ఆ సమయములో నక్షత్రములు క్రింది వైపునకు వంకర టింకర మార్గములో

పయనించెను. (6). వేలాది గద్దలు దక్షుని శిరస్సును స్పృశించెను. గద్దల రెక్కల నీడలతో యాగమండపము కప్పివేయబడెను. (7). యాగ స్థలమునందు నక్కలు ఊలలు పెట్టెను. అడవి పందులు వికృత ధ్వనులు చేసెను. అచట ఉల్కలు వర్షించెను. తెల్లని తేళ్లు పుట్టెను (8).

ఖరా వాతా వవుస్తత్ర పాంశువృష్టి సమన్వితాః ।
శలభాశ్చ సముద్భూతా వివర్తానిల కంపితాః ॥
తీవ్రైశ్చ పవనై రూర్ధ్వం స దక్షా ధ్వర మండపః ।
దేవాన్వితేన దక్షేణ యః కృతో నూతనోఽద్భుతః ॥
వేముర్ద క్షాదయస్సర్వే తదా శోణితమద్భుతమ్ ।
వేముశ్చ మాంస ఖండాని సశల్యాని ముహుర్ముహుః ॥
సకంపాశ్చ బభూవుస్తే దీపా వాతహతా ఇవ ।
దుఃఖితాశ్చాభవన్ సర్వే శస్త్ర ధారాహతా ఇవ ॥

భయంకరములగు గాలులు ధూళిని వర్షించుచూ వీచెను. సుడిగాలులచే సర్వము కంపించెను. మిడతలు పుట్టుకువచ్చెను. (9). తీవ్రమైన గాలులు దక్షయజ్ఞ మండపమును పైకి లేవగొట్టెను. అద్భుతమైన ఆ నూతన మండపమును దక్షుడు దేవతలతో కలిసి నిర్మించెను (10). ఆ సమయములో దక్షుడు మొదలగు వారందరు రక్తమును, మాంసపు ముక్కలను, ఎముకలను అనేక పర్యాయములు వమనము చేసిరి. ఆ దృశ్యము బీభత్సముగ నుండెను (11). వారు గాలిలోని దీపమువలె వణుక జొచ్చిరి. పదునైన శస్త్రములచే కొట్టబడిన వారువలె, వారందరు దుఃఖింపజొచ్చిరి (12).

తదా నినాద జాతాని బాష్ప వర్షాణి తత్క్షణే ।
ప్రాతస్తుషారవర్షీణి పద్మానీవ వనాంతరే ॥
దక్షా ద్యక్షీణి జాతాని హ్యకస్మా ద్విశదాన్యపి ।
నిశాయాం కమలాశ్చైవ కుముదానీవ సంగవే ॥
అసృగ్వర్షం దేవశ్చ తిమిరేణావృతా దిశః ।
దిగ్దహోఽభూద్విశేషేణ త్రాసయన్ సకలాన్ జనాన్ ॥
ఏవం విధాన్యరిష్టాని దదృశుర్విబుధాదయః ।
భయమాపేదిరేఽత్యంతం మునే విష్ణ్వాదికాస్తదా॥

అపుడు వారు బిగ్గరగా రోదించుటచే కన్నీరు ప్రవాహమై, వారి కన్నులు వనమధ్యములో సరస్సుయందు మంచు బిందువులను వర్షించు పద్మముల వలె నుండెను (13). దక్షుడు మొదలగు వారి నేత్రములు అంతవరకు స్వచ్ఛముగనే యున్ననూ అకస్మాత్తుగా, రాత్రియందు పద్మముల వలె, పగలు కలువల వలే, శోభను గోల్పోయినవి (14). పరమేశ్వరుడు రక్త వర్షమును కురిపించెను.

దిక్కులు చీకట్లతో నిండినవి. దిక్కులన్నియు వేడితో నిండి పోవుటచే జనులందరు భయమును పొందిరి (15). ఓ మహర్షీ! ఆ సమయములో విష్ణువు మొదలగు దేవతలు ఇట్టి అరిష్టములను చూచి, మిక్కిలి భయమును పొందిరి (16).

భువి తే మూర్ఛితా: పేతు ర్హా హతాస్స్మ ఇతీరయన్ ఈ ।

తరవస్తీర సంజాతా నదీవేగహతా ఇవ ॥

పతిత్వా తేస్థితా భూమౌ క్రూరాస్సర్పాహతా ఇవ ।

కందుకా ఇవ తే భూయః పతితాః పునరుత్థితాః ॥

తతస్తే తాపసంతప్తా రురుదుః కురరీ ఇవ ।

రోదన ధ్వని సంక్రాంతో రుక్తి ప్రత్యుక్తికా ఇవ ॥

సవైకుంఠాస్త తస్సర్వే తదా కుంఠిత శక్తయః।

స్వస్వోప కంఠమా కంఠం లులుఠుః కమఠా ఇవ ॥

నదీ వేగమునకు తీరమునందలి చెట్లు కూలిన విధముగా వారు, 'అయ్యో! చచ్చితిమి' అని పలుకుచూ మూర్ఛితులై నేల గూలిరి (17). వారు నేలపై బడి సంహరింపబడిన క్రూర సర్పముల వలె కదలిక లేకుండ నుండిరి. మరి కొందరు క్రింద బడి బంతుల వలె పైకి ఎగిరిరి (18). అపుడు వారు వేడిని తాళ లేక రోదిస్తూ పరస్పరము మాటలాడు కొనిరి. ఆ మాటలు రోదన ధ్వనిలో కలిసి పోయెను. వారు జల పక్షుల వలె రోదించిరి (19). విష్ణువుతో సహా ఆ దేవతలందరు తమ శక్తులను కోల్పోయి, తాబేళ్ల వలె ముడుచుకొని కూర్చుని దుఃఖించిరి (20).

ఏతస్మిన్నంతరే తత్ర సంజాతా చాశరీరవాక్ ।

శ్రావయత్య ఖిలాన్దేవాన్ దక్షం చైవ విశేషతః ॥

ఇంతలో అచట ఆకాశవాణి దేవతలందరిని, ప్రత్యేకించి దక్షుని ఉద్దేశించి ఇట్లు పలికెను (21).

ఆకాశవాణ్యువాచ।

ధిక్ జన్మ తవ దక్షాద్య మహామూఢోఽసి పాపధీః ।
భవిష్యతి మహద్దుఃఖ మనివార్యం హరోద్భవమ్ ॥
హాహాపి నోఽ త్ర యే మూఢాస్తవ దేవా దయస్థితాః ।
తేషామపి మహాదుఃఖం భవిష్యతి న సంశయః ॥

ఆకాశవాణి పలికెను -

ఓరీ దక్షా! నీ జన్మ నింద్యము. నీవు ఈనాడు మహామూర్ఖుడవు; పాప బుద్ధివి అయినావు. నీకు శంకరుని నుండి మహాదుఃఖము సంప్రాప్తము కాగలదు. దానిని ఎవ్వరైననూ నివారింపజాలరు (22). అయ్యో! ఇచట దేవతలు మొదలగు వారు మూర్ఖత్వముచే ఉపస్థితులై యున్నారు. వారికి కూడ మహాదుఃఖము కలుగ బోవుచున్నది. దీనిలో సంశయము లేదు (23).

బ్రహ్మోవాచ ।

తచ్ఛ్రుత్వా కాశవచనం దృష్ట్వారిష్టాని తాని చ ।
దక్షః ప్రా పద్భయం చాతి పరే దేవాదయోఽపి హ ॥
వేపమానస్తదా దక్షో వికలశ్చాతి చేతసి ।
అగచ్ఛ చ్ఛరణం విష్ణో స్స్వప్రభోరిందిరాపతేః ॥
సు ప్రణమ్య భయావిష్ట స్సంస్తూయ చ విచేతనః ।
అవోచద్దేవ దేవం తం విష్ణుం స్వజన వత్సలమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే దుశ్శకున దర్శనం నామ చతుస్త్రింశః అధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను

ఆ ఆకాశవాణిని విని, ఆ చెడు శకునములను చూచి, దక్షుడు చాల భయపడెను. దేవతలు మొదలగు ఇతరులు కూడ భయపడిరి (24). మనస్సులో మహాక్షోభను పొంది యున్న దక్షుడు వణకుచున్న వాడై తన ప్రభువు, లక్ష్మీపతి అగు విష్ణువును శరణు పొందెను (25). మూర్ఖుడగు దక్షుడు భయభీతుడై, దేవదేవుడు, భక్తులను రక్షించువాడునగు ఆ విష్ణువునకు సాష్టాంగపడి, స్తుతించి ఇట్లనెను. (26).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీఖండములో దుశ్శకున దర్శనమనే ముప్పది నాల్గవ అధ్యాయము ముగిసినది (34).

35 – విష్ణువు పలుకులు

దక్ష ఉవాచ ।

దేవదేవ హరే విష్ణో దీనబంధో కృపానిధే ।
మమ రక్షా విధాతవ్యా భవతా సాధ్వరస్య చ ॥
రక్షకస్త్వం మఖస్యైవ మఖకర్మా మఖాత్మకః ।
కృపా విధేయా యజ్ఞస్య భంగో భవతు న ప్రభో ॥

దక్షుడిట్లు పలికెను -

హే దేవదేవా! హరే! విష్ణో! దీనబంధూ! దయాసాగరా! నీవు నన్ను, నా యజ్ఞమును రక్షించవలెను (1). యజ్ఞము నీ స్వరూపమే. యజ్ఞమును రక్షించువాడవు నీవే. యజ్ఞమును చేయు యజమాని కూడ నీ స్వరూపమే. నీవు దయను చూపుము. హే ప్రభూ! యజ్ఞము నాశము కాని విధముగా అనుగ్రహించుము (2).

బ్రహ్మోవాచ ।

ఇత్థం బహువిధాం దక్షః కృత్వా విజ్ఞప్తి మాదరాత్ ।
పపాత పాదయోస్తస్య భయవ్యాకుల మానసః ॥
ఉత్థాప్య తం తతో విష్ణుర్దక్షం విక్లిన్న మానసమ్ ।
శ్రుత్వా చ తస్య తద్వాక్యం కుమతే రస్మరచ్ఛివమ్ ॥
స్మృత్వా శివం మహేశానం స్వప్రభుం పరమేశ్వరమ్ ।
అవదచ్ఛివ తత్త్వజ్ఞో దక్షం సంబోధయన్ హరిః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుడు ఈ విధముగా అనేక తెరంగులలో సాదరముగా విన్నవించుకుని, భయముచే కల్లోలితమగు మనస్సు గలవాడై ఆయన పాదములపై పడెను. (3). అపుడు విష్ణువు చింతాగ్రస్తమైన మనస్సు గల ఆ దక్షుని పైకి లేవదీసి, దుర్బుద్ధియగు ఆతని ఆ పలుకులను విని శివుని స్మరించెను. (4). మహేశ్వరుడు, పరమేశ్వరుడు, తనకు ప్రభువు అగు శివుని స్మరించి, శివతత్త్వమును ఎరింగిన విష్ణువు దక్షుని సంబోధించి ఇట్లు పలికెను (5).

హరిరువాచ ।

శృణు దక్ష ప్రవక్ష్యామి తత్త్వతశ్శృణు మే వచః ।
సర్వథా తే హితకరం మహామంత్రం సుఖ ప్రదమ్ ॥
అవజ్ఞా హి కృతా దక్ష త్వయా తత్త్వమజానతా ।
సకలాధీశ్వరస్యైవ శంకరస్య పరాత్మనః ॥
ఈశ్వరావజ్ఞయా సర్వం కార్యం భవతి సర్వథా ।
విఫలం కేవలం నైవ విపత్తిశ్చ పదే పదే ॥
అపూజ్యా యత్ర పూజ్యంతే పూజనీయో న పూజ్యతే ।
త్రీణి తత్ర భవిష్యంతి దారిద్ర్యం మరణం భయమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

దక్షుడా! వినుము. నేను యథార్థమగు వచనమును చెప్పెదను. నీకు అన్ని విధములా హితమును చేగూర్చి సుఖము నిచ్చే మహామంత్రమును చెప్పెదను (6). హే దక్షా! తత్త్వము నెరుంగని నీవు సకల జగత్తునకు అధీశ్వరుడు, పరమాత్మయగు శివుని అవమానించితివి (7). ఈశ్వరుని తిరస్కరించినచో, సర్వకార్యములు అన్ని విధములా విఫలమగును. అంతమాత్రమే గాదు. ప్రతి అడుగు నందు ఆపదలు కలుగును (8). ఎచట పూజింపదగని వారు పూజింపబడుదురో, పూజింపదగిన వారు పూజింపబడరో, అచట దారిద్ర్యము, మరణము, భయము అను మూడు ఉండును (9).

తస్మాత్సర్వ ప్రయత్నేన మాననీయో వృషధ్వజః ।
అమానితాన్మహేశాచ్చ మహద్భయము పస్థితమ్ ॥
అద్యాపి న వయం సర్వే ప్రభవః ప్రభవామహే ।
భవతో దుర్నయే నైవ మయా సత్య ముదీర్యతే ॥

కావున, అన్ని విధముల ప్రయత్నమును చేసి వృషధ్వజుడగు శివుని పూజించవలెను. కాని మహేశ్వరుని అవమానించుట వలన మహాభయము సంప్రాప్తమైనది (10). ఇప్పుడు మేమందరము సమర్థులమైననూ కలిసి ఆపదను నివారించుటకు శక్యము కాదు. ఇది అంతయూ నీ చెడునీతి వలన కలిగినది. నేను సత్యమును చెప్పుచున్నాను (11).

బ్రహ్మోవాచ ।

విష్ణోస్తద్వచనం శ్రుత్వా దక్షశ్చింతా పరోఽభవత్ ।
వివర్ణవదనో భూత్వా తూష్ణీమాసీద్భువి స్థితః ॥॥
ఏతస్మిన్నంతరే వీరభద్ర స్సైన్య సమన్వితః ।
అగచ్ఛ దధ్వరం రుద్రప్రేరితో గణనాయకః ॥
పృష్ఠే కేచిత్సమాయాతా గగనే కేచి దాగతాః ।
ది శశ్చ విదిశస్సర్వే సమావృత్య తథాపరే ॥
శర్వాజ్ఞయా గణాశ్శూరా నిర్భయా రుద్ర విక్రమాః ।
అసంఖ్యా స్సింహనా దాన్వై కుర్వంతో వీరసత్తమాః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు యొక్క ఆ మాటను విని దక్షుడు చింతాగ్రస్తుడాయెను. ఆతడు పాలి◌ిపోయిన ముఖము గలవాడై నేలపై గూర్చుండి మిన్నకుండెను (12). ఇంతలో సైన్యముతో కూడి యున్నవాడు, రుద్రునిచే ప్రోత్సహింప బడినవాడు, గణాధ్యక్షుడునగు వీరభద్రుడు యజ్ఞస్థలమును సమీపించు చుండెను (13). కొన్ని గణములు ఆయన వెనుక, మరికొన్ని ఆకాశమునందు, ఇంకొన్ని సర్వదిక్కులను ఆక్రమించి ముందుకు సాగిరి(14). శూరులు, భయము లేనివారు, రుద్రునితో సమానమగు పరాక్రమము గలవారు, మహావీరులునగు ఆ గణములు లెక్క లేనంతమంది సింహనాదములను చేయుచూ ముందుకు సాగిరి (15).

తేన నాదేన మహతా నాదితం భువన త్రయమ్ ।
రజసా చావృతం వ్యోమ తమసా చావృతా దిశః ॥
సప్త ద్వీపాన్వితా పృథ్వీ చ చాలాతి భయాకులా।
సశైలకాననా తత్ర చుక్షు భుస్సకలాబ్ధయః ॥
ఏవం భూతం చ తత్సైన్యం లోకక్షయకరం మహత్ ।
దృష్ట్వా చ విస్మితాస్సర్వే బభూవు రసురాదయః ॥
సైన్యోద్యోగ మథాలోక్య దక్షశ్చా సృఙ్ముఖాకులః ।
దండవత్పతితో విష్ణుం సకలత్రోఽభ్య భాషత ॥

ఆ శబ్దమునకు ముల్లోకములు దద్దరిల్లెను. ఆకాశము ధూళితో నిండెను. దిక్కు◌ులయందు చీకట్లు వ్యాపించెను (16). ఏడు ద్వీపములతో, పర్వతములతో, అడవులతో కూడియున్న పృథివి మిక్కిలి భయముతో కంపించెను. సముద్రములన్నియు క్షోభిల్లినవి (17). లోకములను నాశనము చేయగల ఇటువంటి ఆ మహాసైన్యమును చూచి రాక్షసులు మొదలగు వారందరు ఆశ్చర్య చకితులైరి (18). తరువాత ఈ సైన్య సంరంభమును చూచిన దక్షుడు నోటినుండి రక్తమును గ్రక్కెను. ఆతడు భార్యతో గూడి విష్ణువు ఎదుట దండము వలె పడి, ఇట్లు పలికెను (19).

దక్ష ఉవాచ ।

భవద్బలే నైవ మయా యజ్ఞః ప్రారంభితో మహాన్ ।
సత్కర్మ సిద్ధయే విష్ణో ప్రమాణం త్వం మహాప్రభో ॥
విష్ణోత్వం కర్మణాం సాక్షీ యజ్ఞానాం ప్రతిపాలకః ।
ధర్మస్య వేదగర్భస్య బ్రహ్మణస్త్వం మహా ప్రభో ॥
తస్మా ద్రక్షా విధాతవ్యా యజ్ఞస్యాస్య మమ ప్రభో ।
త్వదన్యో యస్సమర్థోఽస్తి యతస్త్వం సకల ప్రభుః ॥

దక్షుడిట్లు పలికెను -

హే విష్ణో! మహాప్రభో! నీ బలము చేతనే నేనీ మహాయజ్ఞము నారంభించితిని, సత్కకర్మల ఫలము లభించుటలో నీవే ప్రమాణమై యున్నావు (20). హే విష్ణో! నీవు కర్మసాక్షివి. హే మహాప్రభో! నీవు వేద ప్రోక్తములైన ధర్మములకు, యజ్ఞములకు, వేదములకు కూడ రక్షకుడవు (21). హే ప్రభో! కావున నీవు ఆ ఈ యజ్ఞమును కాపాడవలెను. ఈ పనికి సమర్థుడు నీకంటె మరియొకడు లేడు. సర్వమునకు ప్రభువు నీవే గదా! (22).

బ్రహ్మోవాచ ।

దక్షస్య వచనం శ్రుత్వా విష్ణుర్దీనతరం తదా ।
అవోచద్బోధయం స్తం వై శివతత్త్వపరా జ్ముఖమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దక్షుని వచనమును విని అపుడు విష్ణువు మిక్కిలి దీనుడు, శివతత్త్వమునందు అభిరుచి లేనివాడు నగు దక్షునికి శివతత్త్వమును బోధించుచున్నవాడై ఇట్లు పలికెను (23).

విష్ణురువాచ ।

మయా రక్షా విధాతవ్యా తవ యజ్ఞస్య దక్ష వై ।
ఖ్యాతో మమ పణస్సత్యో ధర్మస్య పరిపాలనమ్ ॥
తత్సత్యం తు త్వయోక్తం హి కిం తత్తస్య వ్యతిక్రమః ।
శృణు త్వం వచ్మ్యహం దక్ష క్రూరబుద్ధిం త్యజాధునా॥
నైమిషే నిమిషక్షేత్రే యజ్ఞాతం వృత్త మద్భుతమ్ ।
తత్కిం న స్మర్యతే దక్ష విస్మృతం కిం కు బుద్ధినా ॥
రుద్ర కోపాచ్చ కో హ్యత్ర సమర్థో రక్షణే తవ ।
న యస్యా భిమతం దక్ష యస్త్వాం రక్షతి దుర్మతిః ॥

విష్ణువు ఇట్లు పలికెను -

ఓయీ దక్షా! నేను నీ యజ్ఞమును రక్షించవలసిన వాడనే. ధర్మమును నేను రక్షిం◌ంచేదను. ఇది నా శపథము. ఇది సత్యమని అందరికీ తెలియును (24). కాన నీవు చెప్పిన ఆ మాట సత్యమే. దాని ఉల్లంఘనము ఏమి కలిగినది? ఓయీ దక్షా! నేను చెప్పెదను. నీవు వినుము. నీవు ఇపుడు నీ క్రూర బుద్ధిని వీడుము (25). ఓయీ దక్షా! నైమిషారణ్యములో నిమిష క్షేత్రమునందు జరిగిన అద్భుతమగు వృత్తాంతము నీకు గుర్తు లేదా? దుష్ట బుద్ధివి అగు నీవు దానిని విస్మరించితివా? (26) రుద్రుని కోపమునుండి నిన్ను రక్షించగల మొనగాడు ఇక్కడ ఎవ్వరు గలరు? ఓయీ దక్షా! నిన్ను రక్షించవలెననే ఇచ్ఛలేని వారెవ్వరు? కాని, దుర్మార్గుడు మాత్రమే నిన్ను రక్షింప బూనుకొనును (27).

కిం కర్మ కిమకర్మేతి తన్న పశ్యసి దుర్మతే ।
సమర్థం కేవలం కర్మ న భవిష్యతి సర్వదా ॥
స్వకర్మ విద్ధి తద్యేన సమర్థత్వేన జాయతే ।
న త్వన్యః కర్మణో దాతా శం భవేదీశ్వరం వినా ॥
ఈశ్వరస్య చ యో భక్త్యా శాంతస్తద్గత మానసః ।
కర్మణో హి ఫలం తస్య ప్రయచ్ఛతి తదా శివః ॥

ఓరీ దుష్టబుద్ధి! ఏ పనిని చేయవలెను? దేనిని చేయకూడదు? అను వివేకము నీకు లేదు. కర్మను చేసినంత మాత్రాన అన్ని వేళలా కేవల కర్మ ఫలము నీయజాలదు (28). ఏ కర్మను చేసి మానవుడు ఉన్నతిని పొందునో అది అతనికి కర్తవ్య కర్మయగునని తెలియుము. కర్మలకు శుభఫలములను ఇచ్చువాడు ఈశ్వరుడు తక్క మరి యొకడు గాడు (29). ఎవడైతే మనస్సును శివునిపై నిలిపి శాంతముగా ఈశ్వరుని ఆరాధించునో, వానికి శివుడు కర్మాంతమునందు కర్మఫలము ననుగ్రహించును (30).

కేవలం జ్ఞాన మాశ్రిత్య నిరీశ్వరపరా నరాః ।
నిరయం తే చ గచ్ఛంతి కల్పకోటి శతాని చ ॥
పునః కర్మ మయైః పాశైర్బద్ధా జన్మని జన్మని ।
నిరయేషు ప్రపచ్యంతే కేవలం కర్మ రూపిణః ॥
అయం రుద్ర గణాధీశో వీరభద్రోఽరి మర్దనః ।
రుద్రకోపాగ్ని సంభూత స్వమాయాతోఽధ్వరాంగణే ॥
అయమస్మ ద్వినాశార్థ మాగతోఽస్తి న సంశయః।
అశక్యమస్య నాస్త్యేవ కిమప్యస్తు తు వస్తుతః ॥

కేవల జ్ఞానమును ఆశ్రయించి, ఈశ్వరుని సేవించని నరులు వందకోటి కల్పముల కాలము వరకు నరకములో నుందురు (31). కేవల కర్మఠులు కర్మలు అనుపాశములచే బంధింపబడిన వారై జన్మ జన్మలయందు నరక ప్రాయమగు బ్రతుకులలో పచనము చేయబడుదురు (32). రుద్రగణములకు అధిపతి, శత్రుసంహారకర్త, రుద్రుని కోపమనే అగ్నినుండి పుట్టినవాడు అగు వీరభద్రుడు యజ్ఞశాలవద్దకు వచ్చుచున్నాడు (33). ఈతడు మనలను నాశము చేయుటకై వచ్చినాడనుటలో సందేహము లేదు. ఎట్టి కార్యమైననూ, ఈతనికి శక్యము కానిది లేనే లేదు (34).

ప్రజ్వాల్యాస్మానయం సర్వాన్ ధ్రువమేవ మహా ప్రభుః ।
తతః ప్రశాంత హృదయో భవిష్యతి న సంశయః ॥
శ్రీ మహాదేవ శపథం సముల్లంఘ్య భ్రమాన్మయా ।
యతస్స్థితం తతః ప్రాప్యం మయా దుఃఖం త్వయా సహ ॥
శక్తిర్మమ తు నాస్త్యేవ దక్షా ద్యైతన్నివారణే ।
శపథోల్లంఘనా దేవ శివ ద్రోహీ యతోఽస్మ్యహమ్ ॥
కాలత్రయేఽపి న యతో మహేశ ద్రోహిణాం సుఖమ్ ।
తతోఽవశ్యం మయా ప్రాప్తం దుఃఖమద్య
త్వయా సహ ॥

మహాప్రభుడగు ఈ వీరభద్రుడు మనలనందరినీ నిశ్చయముగా కాల్చి చంపి, అటు పిమ్మట ప్రసన్నమైన మనస్సు కలవాడు కాగలడనుటలో సంశయము లేదు (35). నేను మహాదేవునిపై దధీచి చేసిన శపథమును భ్రమచే ఉల్లంఘించి ఇక్కడనే ఉన్న కారణముచే నీతో బాటు దుఃఖప్రాప్తి అనివార్యమగుచున్నది (36). హేదక్షా! ఈనాడు ఈతనిని ఆపగలిగే శక్తి నాకు లేదు. ఎందువలననగా, నేను ఆ శపథమును ఉల్లంఘించి శివ ద్రోహమును చేసితిని (37). మహేశ్వరుని విషయంలో ద్రోహము చేసినవారికి మూడు కాలములయందైననూ సుఖము లేదు. అందువలన నీతో బాటు నేను కూడా ఈనాడు దుఃఖమును పొందుట నిశ్చయము (38).

సుదర్శనాభిధం చక్రమేతస్మిన్న లగిష్యతి ।
శైవచక్రమిదం యస్మా దశైవలయకారణమ్ ॥
వినాపి వీరభద్రేణ నామైతచ్చ క్రమైశ్వరమ్ ।
హత్వా గమిష్యత్య ధు నా సత్వరం హరసన్నిధౌ ॥
శైవం శపథముల్లంఘ్య స్థితం మాం చక్రమీదృశమ్ ।
అసంహత్యైవ సహసా కృపయైవ స్థితం పరమ్ ॥
అతః పరమిదం చక్రమపి న స్థాస్యతి ధ్రువమ్ ।
గమిష్యత్యధునా శీఘ్రం జ్వాలామాలా సమాకులమ్ ॥

సుదర్శనమను పేరు గల ఈ చక్రము ఈతని యందు తగుల్కొనదు. ఇది శైవచక్రము. కాన ఇది శివభక్తులు కాని వారిని మాత్రమే సంహరించును (3 9). వీరభద్రుడు లేకున్ననూ ఈ ఈశ్వర చక్రము ఇపుడు శీఘ్రముగా మనలను సంహరించి శివుని వద్దకు వెళ్లగల్గును (40). శివునికి సంబంధించిన శపథమును ఉల్లంఘించియున్న నన్ను ఇట్టి ఈ చక్రము ఇంకనూ సంహరించక పోవుటను గొప్ప దయగా భావించవచ్చును. (41). ఈ పైన ఈ చక్రము నా వద్ద నిశ్చయముగా ఉండబోదు. ఇది ఇప్పుడే అగ్నికీలలను వెళ్లగ్రక్కుచూ శీఘ్రముగా వెళ్లగలదు (42).

వీరభద్రః పూజితోఽపి శీఘ్రమస్మాభిరాదరాత్ ।
మహాక్రోధ సమాక్రాంతో నాస్మాన్ సంరక్షయిష్యతి ॥
అకాండ ప్రలయోఽస్మాక మా గతోఽద్య హి హా హహా ।
హాహా బత తవేదానీం నాశోఽస్మాక ముపస్థితః ॥
శరణ్యోఽస్మాకమధునా నాస్త్యేవ హి జగత్త్రయే ।
శంకర ద్రోహిణో లోకే క శ్శరణ్యో భవిష్యతి ॥
తనునాశేఽపి సంప్రాప్యాస్తైశ్చాపి యమయాతనాః ।
తా నైవ శక్యతే సోఢుం బహు దుఃఖ ప్రదాయినీః ॥
శివ ద్రోహిణమాలోక్య దష్టదంతో యమస్స్వయమ్ ।
తప్తతైల కటాహేషు పాతయత్యేవ నాన్యథా ॥

మనము వెంటనే వీరభద్రుని ఆదరముతో పూజించి ననూ, మహాక్రోధముతో నిండియున్న ఆతడు మనలను రక్షించడు (43). అయ్యో! అయ్యో! మనపై ఈ అకాల ప్రళయము వచ్చి పడినది. ఇపుడు నీవు, మేము కూడ వినాశము యొక్క ముంగిట నున్నాము (44). ఈ ముల్లోకములలో మాకిపుడు శరణమునిచ్చువాడు లేనే లేడు. శివద్రోహికి లోకములో శరణము నిచ్చువాడు ఎవడు ఉండును? (45). ఈ దేహము నశించిననూ మనకు యమయాతనలు తప్పవు. యముడు పెట్టే యాతనలు అధిక దుఃఖమును కలిగించును. వాటిని సహింప శక్యము కాదు(46). యముడు శివ ద్రోహిని చూచి పళ్లను కి స్వయముగా కాగుచున్న నూనెతో నిండిన గుండిగలలోనికి విసిరివేయును. దానిని తప్పించుకొనుట అసంభవము (47).

గంతుమేవాహ ముద్యుక్త స్సర్వథా శపథోత్తరమ్ ।
తథాపి న గతశ్శీఘ్రం దుష్ట సంసర్గ పాపతః ॥
యదద్య క్రియతేఽస్మాభిః పలాయనమితస్తదా ।
శార్వో నా కర్షక శ్శస్త్రై రస్మా నాకర్షయిష్యతి ॥
స్వర్గే వా భువి పాతాలే యత్ర కుత్రాపి వా యతః ।
శ్రీ వీరభద్ర శస్త్రాణాం గమనం న హి దుర్లభమ్ ॥
యా వంతశ్చ గణాస్సంతి శ్రీరుద్రస్య త్రిశూలినః ।
తావతా మపి సర్వేషాం శక్తి రేతా దృశీ ధ్రువమ్ ॥

ఆ శపథము అయిన వెంటనే నేను వెళ్లి పోవుటకు సంసిద్ధుడనైతిని. అయిననూ, చెడు సహవాసము అను పాపము వలన వెంటనే వెళ్లక పోయితిని (48). మనము ఇపుడు ఇచట నుండి పారిపోయిననూ, శర్వుని కుమారుడగు వీరభద్రుడు శస్త్రములచే మనలను ఆకర్షించగలడు (49). స్వర్గము గాని, భూమిగాని, పాతాళముగాని, మరియొక స్థలము ఏదైన గాని, శ్రీ వీరభద్రుని శస్త్రములు చొరరాని స్థలము లేదు (50). త్రిశూలధారియగు శ్రీ రుద్రుని గణములు ఎందరు గలరో, వారందరికి నిశ్చయముగా ఇటువంటి శక్తియే గలదు (51).

శ్రీకాలభైరవః కాశ్యాం నఖాగ్రేణైవ లీలయా।
పురా శిరశ్చ చిచ్ఛేద పంచమం బ్రహ్మణో ధ్రువమ్ ॥
ఏతదుక్త్వా స్థితో విష్ణురతి త్రస్తముఖాంబుజః ।
వీరభద్రోఽపి సంప్రాప తదైవాధ్వర మండపమ్ ॥
ఏవం బ్రువతి గోవింద ఆగతం సైన్యసాగరమ్ ।
వీరభద్రేణ సహితం దదృశుశ్చ సురాదయః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే సత్యుపాఖ్యానే విష్ణువాక్య వర్ణనం నామ పంచత్రింశోఽధ్యాయః॥

శ్రీ కాలబైరవుడు పూర్వము కాశీలో బ్రహ్మ యొక్క అయిదవ శిరస్సును గోటికొనతోటి మాత్రమే లీలగా దునిమెను (52). విష్ణువు ఇట్లు పలికి అచట నిలబడి యుండెను. ఆతని ముఖ పద్మము మిక్కిలి భయమును కలిగియుండెను. అదే సమయములో వీరభద్రుడు యజ్ఞశాలకు వచ్చెను (5 3). గోవిందుడిట్లు పలుకు చుండగనే, సైన్య సముద్రము వీరభద్రునితో గూడి అచటకు వచ్చెను. దేవతలు మొదలగు వారా సైన్యమును చూచిరి (54).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండలో సత్యుపాఖ్యానమునందు విష్ణువాక్యవర్ణనమనే ముప్పది అయిదవ అధ్యాయము ముగిసినది (35).

36 - విష్ణు వీర భద్ర సంవాదము

బ్రహ్మోవాచ ।

ఇన్ద్రోఽపి ప్రహసన్ విష్ణుమాత్మ వాదరతం తదా ।
వజ్రపాణి స్సురై స్సార్ధం యోద్ధుకామోఽ భవత్తదా ॥
తదేంద్రో గజమారూఢో బస్తారూఢోఽనలస్త థా ।
యమో మహిషమారూఢో నిర్ ఋతిః ప్రేతమేవ చ ॥
పాశీ చ మకరా రూఢో మృగారూఢస్సదా గతిః ।
కుబేరః పుష్ప కారూఢస్సన్నద్ధోఽభూద తంద్రితః ॥
తథాన్యే సురసంఘాశ్చ యక్షచారణ గుహ్యకాః ।
ఆరుహ్య వాహనాన్యేవ స్వాని స్వాని ప్రతాపినః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడీ విధముగా తన అభిప్రాయమును విష్ణువు ప్రకటించగా, ఇంద్రుడాయనను పరిహసించి, వజ్రమును చేత బట్టి, దేవతలతో గూడి యుద్ధమునకు సంసిద్ధు డాయెను (1). అపుడు ఇంద్రుడు ఏనుగును, అగ్ని మేకను, యముడు దున్నను, నిర్ ఋతి ప్రేతమును (2), వరుణుడు మొసలిని, వాయువు లేడిని, కుబేరుడు పుష్పకమును అధిష్ఠించి, జాగరూకత గల వారై యుద్ధమునకు సంసిద్ధులైరి (3). అదే విధముగా పరాక్రమ వంతులగు ఇతర దేవతలు, యక్షులు, చారణులు, గుహ్యకులు తమ తమ వాహనముల నధిష్ఠించిరి (4).

అథ దేవగణాస్సర్వే యుయుధుస్తే బలాన్వితాః ।
శక్రాదయో లోకపాలా మోహితాశ్శివ మాయయా ॥
దేవానాం చ గణానాం చ తదాసీత్సమరో మహాన్ ।
తీక్ష్ణతో మరనారాచైర్యుయుధుస్తే పరస్పరమ్ ॥
నేదుశ్శంఖాశ్చ భేర్యశ్చ తస్మిన్ రణమహోత్సవే ।
మహాదుందుభయో నేదు: పటహా డిండి మాదయః ॥
తేన శబ్దేన మహతా శ్లాఘ్యమానాస్తదా సురాః ।
లోకపాలైశ్చ సహితా జఘ్నుస్తాన్ శివకింకరాన్ ॥

అపుడు సర్వదేవగణములు, బలశాలురగు ఇంద్రుడు మొదలగు లోకపాలురు శి(?)వమాయచే విమోహితులై యుద్ధమును చేసిరి (5). అపుడు దేవతలకు, రుద్రగణములకు మధ్య గొప్ప యుద్ధము చెలరేగెను. వారు పదునైన బల్లెములతో, ఇనుప బాణములతో ఒకరితో నొకరు యుద్ధమును చేసిరి (6). ఆ యుద్ధము అనే మహా సంరంభములో శంఖములు, భేరీలు, పెద్ద దుందుభులు, పటహములు, డిండిమములు ఇత్యాది వాద్యములు మ్రోగింపబడెను (7). ఆ మహా శబ్దముచే ప్రోత్సాహితులైన దేవతలు లోకపాలురతో గూడిన వారై, ఆ సమయములో శివకింకరులను సంహరింప జొచ్చిరి (8).

ఇంద్రాద్యైర్లో కపాలైశ్చ గణాశ్శంభోః పరాఙ్ముఖాః ।
కృత్తాశ్చ మునిశార్దూల భృగోర్మంత్రబలేన చ ॥
ఉచ్చాటనం కృతం తేషాం భృగుణా యజ్వనా తదా ।
యజనార్థం చ దేవానాం తుష్ట్యర్థం దీక్షితస్య చ ॥
పరాజితాన్ స్వకాన్ దృష్ట్వా వీరభద్రో రుషాన్వితః ।
భూత ప్రేత పిశాచాంశ్చ కృత్వా తానేవ పృష్ఠతః ॥
వృషభస్థాన్ పురస్కృత్య స్వయం చైవ మహాబలః ।
మహాత్రిశూల మాదాయ పాతయామాస నిర్జరాన్ ॥
దేవాన్ యక్షాన్ సాధ్యగణాన్ గుహ్యకాన్ చారణానపి ।
శూలఘాతైశ్చ తే సర్వే గణా వేగాత్ప్ర జఘ్నిరే ॥

ఇంద్రుడు మొదలగు లోకపాలకులు, శంభుని గణములు వెనుదిరుగునట్లు చేసిరి. ఓ మహర్షీ! వారు భృగువు యొక్క మంత్ర బలముచే సంహరింపబడిరి (9). యజ్వ యగు భృగువు దేవతలకు హవిర్భాగములనిచ్చి, దీక్షితుడగు దక్షుని సంతోషపెట్టుటకై ఆ రుద్ర గణములను తన మంత్ర బలముచే తరిమి వేసెను (10). తన వారైన భూత ప్రేతపిశాచములు ఓడి పోవుటను గాంచి వీర భద్రుడు మిక్కిలి కోపము గలవాడై, వారిని తన వెనుక ఉంచుకొని (11), వృషభముల నధిష్ఠించిన గణములు ముందు నడచు చుండగా, మహాబలుడగు ఆతడు స్వయముగా పెద్ద త్రిశూలమును ధరించి దేవతలను పడగొట్టెను (12). అపుడు ఆ గణములు దేవతలను, యక్షులను, సాధ్యుల గణములను, గుహ్యకులను, మరియు చారణులను శూలములతో పొడిచి వేగముగా సంహరింపజొచ్చిరి (13).

కేచిద్ద్విధా కృతాః ఖడ్గై ర్ముద్గరైశ్చ విపోథితాః ।
అన్యైశ్శస్త్రై రపి సురా గణైర్భిన్నాస్తదాఽభవన్ ॥
ఏవం పరాజితాస్సర్వే పలాయన పరాయణాః ।
పరస్పరం పరిత్యజ్య గతా దేవాస్త్రి విష్టపమ్ ॥
కేవలం లోకపాలాస్తే శక్రాద్యాస్తస్థు రుత్సుకాః ।
సంగ్రామే దారుణే తస్మిన్ ధృత్వా ధైర్యం మహాబలాః ॥
సర్వే మిలిత్వా శక్రాద్యా దేవాస్తత్ర రణాజిరే ।
బృహస్పతిం చ పప్రచ్ఛు ర్వినయావనతాస్తదా ॥

కొందరిని కత్తులతో రెండు ముక్కలుగా నరికిరి. మరికొందరిని ఇనుప రోకళ్లతో పొడిచి చంపిరి. ఆ గణములు ఆ యుద్ధములో దేవతలను ఇతర ఆయుధములతో గూడ కొట్ట జొచ్చిరి (14). ఈ విధముగా ఆ దేవతలందరు పరాజయమును పొంది, ఒకరితో మరియొకరికి సంబంధము లేకుండగా పారిపోయి, స్వర్గములో దాగిరి (15). ఆ భయంకర సంగ్రామములో మహాబలవంతులగు ఇంద్రుడు మొదలగు లో కపాలురు మాత్రమే ఉత్సాహముతో

ధైర్యము నవలంబించి నిలబడిరి (16). ఆ రణరంగమునందు ఇంద్రుడు మొదలగు వారందరు కలిసి సంప్రదించుకొని, అపుడు బృహస్పతి వద్దకు వెళ్లి వినయముతో నమస్కరించి ఇట్లు ప్రశ్నించిరి (17).

లోకపాలా ఊచుః ।

గురో బృహస్పతే తాత మహా ప్రాజ్ఞ దయానిధే ।

శీఘ్రం వద పృచ్ఛతో నః కుతోఽస్మాకం జయో భవేత్ ॥

లోకపాలకులిట్లు పలికిరి –

హే గురో! బృహస్పతీ! నీవు గొప్ప బుద్ధిశాలివి. కరుణా మయుడవు. మా ప్రశ్నకు తొందరగా సమాధానము నిమ్ము. మాకు జయము లభించు ఉపాయమేది ?.

బ్రహ్మోవాచ ।

ఇత్యా కర్ణ్య వచస్తేషాం స్మృత్వా శంభుం ప్రయత్నవాన్ ।

బృహస్పతిరువాచేదం మహేంద్రం జ్ఞానదుర్బలమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

వారి ఈ మాటను వినిన బృహస్పతి ప్రయత్న పూర్వకముగా శంభుని స్మరించి, అజ్ఞాని యగు మహేంద్రునితో నిట్లనెను (19).

బృహస్పతిరువాచ ।

యదుక్తం విష్ణునా పూర్వం తత్సర్వం జాతమద్య వై ।

తదేవ వివృణోమీంద్ర సావధానతయా శృణు ॥

అస్తి యక్షేశ్వరః కశ్చిత్ ఫలదస్సర్వకర్మణామ్ ।

కర్తారం భజతే సోఽపి న త్వకర్తుః ప్రభుర్హి సః ॥

న మంత్రౌషధయస్సర్వే నాభిచారా న లౌకికాః ।

న కర్మాణి న వేదశ్చ న మీ మాంసా ద్వయం తథా ॥

అన్యాన్యపి చ శాస్త్రాణి నానావేదయుతాని చ ।

జ్ఞాతుం నేశం సంభవంతి వదంత్యేవం పురాతనాః ॥

న స్వజ్ఞే యో మహేశాన స్సర్వ వేదా యుతేన సః ।

భక్తైరనన్య శరణైః నాన్యథేతి మహా శ్రుతిః ॥

బృహస్పతి ఇట్లు పలికెను –

పూర్వము విష్ణువు చెప్పిన దంతయూ ఇపుడు మన ఎదుట జరుగు చ్నుది. ఓ ఇంద్రారా! ఆ వివరములను చెప్పెదను. సావధానముగా వినుము (20). ఓయీ! కర్మలన్నిటికీ ఫలము నిచ్చు ఈశ్వరుడొకడు గలడు. ఆయన కూడ ఫలము

నిచ్చుటలో కర్త యొక్క కర్మలపై ఆధార పడును. కర్మ లేని సందర్భములో ఈశ్వరుడైననూ ఫలము నీయలేడు (21). సర్వ మంత్రములు, ఓషధులు, అభిచార కర్మలు, లౌకిక కర్మలు, వేదోక్త కర్మలు, వేదములు, పూర్వోత్తర మీమాంసలు (22), ఇతర శాస్త్రములు, మరియు నాల్గు వేదములు కూడా ఈశ్వరుని తెలుపలేవని పూర్వరులు చెప్పిరి (23). వేదముల నన్నిటినీ పదివేలసార్లు పారాయణము చేసిననూ మహేశ్వరుడు జీవునకు సాక్షాత్కరించడు. 'నీవే తప్ప మరియొక గతి లేదు' అని శరణు పొందిన భక్తులకు ఆయన దర్శన మిచ్చును. మరియొక మార్గము లేదని వేదము చెప్పు వచనము గొప్ప వచనము (24).

శాంత్యా చ పరయా దృష్ట్యా సర్వథా నిర్వికారయా ।

తదనుగ్రహతో నూనం జ్ఞాతవ్యో హి సదాశివః ॥

పరం తు సంవదిష్యామి కార్యాకార్య వివక్షితౌ ।

సిద్ధ్యంశం చ సురేశాన తం శృణు త్వం హితాయ వై ॥

త్వమింద్ర బాలిశో భూత్వా లోకపాలైస్సదాద్య వై ।

ఆగతో దక్షయజ్ఞం హి కిం కరిష్యసి విక్రమమ్ ॥

ఏతే రుద్ర సహాయాశ్చ గణాః పరమకోపనా: ।

ఆగతా యజ్ఞ విఘ్నార్థం తం కరిష్యంత్య సంశయమ్ ॥

సర్వథా న హ్యుపాయోఽ త్ర కేషాంచి దపి తత్త్వతః ।

యజ్ఞ విఘ్న వినాశార్థం సత్యం సత్యం బ్రవీమ్యహ మ్ ॥

సదాశివుని అనుగ్రహముచే శాంతము, సర్వశ్రేష్ఠము, సర్వవికార నిర్ముక్తము ు అగు దృష్టి లభించును. ఆ దృష్టి చేత మాత్రమే సదా శివుడు నిశ్చయముగా తెలియబడును (25). కాని, ఓ ఇంద్రా! ఏది చేయదగిన పని, ఏది కాదు అను విషయమును చెప్పెదను. ఇది కార్య సిద్ధికి ఆవశ్యకమగు అంశము. నీవు స్వీయహితమును గోరి వినుము (6). ఓ ఇంద్రా! నీవు మూర్ఖుడవై ఈనాడు లోకపాలకులతో గూడి దక్షుని యజ్ఞమునకు విచ్చేసితివి. ఇచట ఏమి పరాక్రమమును చూపగలవు? (27). రుద్రుని సేవకులగు ఈ గణములు గొప్ప కోపము గలవారు. యజ్ఞమును పాడుచేయుటకై వచ్చినారు. ఆ పనిని చేయుదురనుటలో సందేహము లేదు (28). సత్యమును విచారించి చెప్పుచున్నాను. ఈ యజ్ఞమును రక్షించే ఉపాయము లేనే లేదు. ఈ యజ్ఞమునకు వచ్చిన విఘ్నమును తొలగించ గల సమర్థత ఎవ్వరికీ లేదు. నేను ముమ్మాటికీ సత్యమును చెప్పుచున్నాను (29).

బ్రహ్మోవాచ ।

ఏవం బృహస్పతేర్వాక్యం శ్రుత్వా తే హి దివౌకసః ।
చింతా మా పేదిరే సర్వే లో కపాలాస్స వాసవాః ॥
తతోఽ బ్రవీద్వీరభద్రో మహావీరగణైర్వృతః ।
ఇంద్రాదీన్ లో కపాలాంస్తాన్ స్మృత్వా మనసి శంకరమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

బృహస్పతి యొక్క ఈ మాటలను విని ఆ దేవతలు అందరు, లోకపాలకులు, ఇంద్రుఁడు చింతా గ్రస్తులైరి (30). అపుడు మహావీరులగు గణములతో కూడియున్న వీర భద్రుడు మనస్సులో శంకరుని స్మరించి ఇంద్రుడు మొదలగు లోకపాలకులతో నిట్లనెను (31).

వీర భద్ర ఉవాచ ।

సర్వే యూయం బాలిశత్వాదవదానార్థ మాగతాః ।
అవదానం ప్రయచ్ఛామి ఆగచ్ఛత మమాంతికమ్ ॥
హే శుక్ర హే శుచే భానో హే శశిన్ హే ధనాధిప ।
హే పాశ పాణే హే వాయో నిర్ ఋతే యమ శేష హే ॥
హే సురాసుర సంఘాహీహైత యూయం హే విచక్షణాః ।
అవదానాని దాస్యామి ఆ తృప్త్యాద్యాసతాం వరాః ॥

వీరభద్రుడిట్లు పలికెను -

మీరందరు మూర్ఖులగుటచే యజ్ఞ భాగముల కొరకు వచ్చి యున్నారు. నేను యజ్ఞ భాగముల నిచ్చెదను. నా వద్దకు రండు (32). హే శుక్రా! హే అగ్నీ! హే సూర్యా! ఓయీ చంద్రా! ఓయీ కుబేరా! ఓయీ వరుణా! ఓయీ వాయూ! ఓయీ నిఋతీ! ఓయీ యమా! ఓయీ శేషా! (33) ఓ దేవగణములారా! ఓ రాక్షస గణములారా! ఓ విద్వాంసులారా! మీరిక్కడకు రండు. మీకు తృప్తి కలుగు వరకు యజ్ఞ భాగములనిచ్చెదను. మీరు దుష్టులలో అగ్రగణ్యులు (34). .

బ్రహ్మోవాచ ।

ఏవముక్త్వా సితైర్బాణైర్జఘానాథ రుషాన్వితః ।
నిఖిలాంస్తాన్ సురాన్ సద్యో వీరభద్రో గణాగ్రణీః ।
తైర్బాణైర్నిహతాస్సర్వే వాసవాద్యాస్సురేశ్వరాః ।
పలాయనపరా భూత్వా జగ్ముస్తే చ దిశో దశ ॥
గతేషు లోకపాలేషు విద్రుతేషు సురేషు చ ।
యజ్ఞ వాటో పకంఠం హి వీరభద్రో గమద్గణైః ॥
తదా తే ఋషయస్సర్వే సుభీతా హి రమేశ్వరమ్ ।
విజ్ఞప్తు కామాస్సహసా శీఘ్రు మూచుర్నతా భృశమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఇట్లు పలికి గణాధ్యక్షుడగు వీర భద్రుడు కోపముతో కూడిన వాడై, ఆ దేవతల నందరినీ వెను వెంటనే వాడి బాణములతో కొట్టెను (35). ఇంద్రుడు మొదలగు లోక పాలకులందరు ఆ బాణములచే . కొట్టబడిన వారై పది దిక్కులకు పారిపోయిరి (36). లోకపాలకులు, దేవతలు పారిపోగానే వీర భద్రుడు గణములతో కూడి యజ్ఞశాల సమీపమునకు వచ్చెను (37). అపుడా ఋషులందరు భయపడి విష్ణువును వేగముగా సమీపించి, ఆయనతో విన్నపము చేయగోరి, నమస్కరించి ఇట్లు పలికిరి (38).

ఋషయ ఊచుః ।

దేవదేవ రమానాథ సర్వేశ్వర మహాప్రభో ।

రక్ష యజ్ఞం హి దక్షస్య యజ్ఞోఽసి త్వం న సంశయః ॥

యజ్ఞకర్మా యజ్ఞరూపో యజ్ఞాంగో యజ్ఞరక్షకః ।

రక్ష యజ్ఞమతో రక్ష త్వత్తోఽకన్యో నహి రక్షకః ॥

ఋషులు ఇట్లు పలికిరి -

ఓ దేవదేవా! లక్ష్మీపతీ! సర్వేశ్వరా! మహాప్రభూ! దక్షుని యజ్ఞమును రక్షింపుము. యజ్ఞము నీ స్వరూపమే అనుటలో సందియము లేదు (39). యజమాని నీ స్వరూపమే. యజ్ఞములోని అంగములు నీ స్వరూపమే. యజ్ఞమును రక్షించువాడవు నీవే. కావున, నీవు యజ్ఞమును నిశ్చయముగా రక్షింపుము. నీవు తక్క మరియొక రక్షకుడు లేడు (40).

బ్రహ్మోవాచ।

ఇత్యాకర్ణ్య వచస్తేషా మృషీణాం వచనం హరిః ।

యోద్ధుకామో భయాద్విష్ణు ర్వీరభద్రేణ తేన వై ॥

చతుర్భుజస్సు సన్నద్ధో చక్రాయుధధరః కరైః ।

మహాబలోఽమర గణైర్యజ్ఞవాటాత్స నిర్యయౌ ॥

వీరభద్రశ్శూల పాణిర్నానా గణ సమన్వితః ।

దదర్శ విష్ణుం సన్నద్ధం యోద్ధుకామం మహా ప్రభుమ్ ॥

తం దృష్ట్వా వీరభద్రోఽభూద్భ్రు కుటీకుటిలాననః ।

కృతాంత ఇవ పాపిష్ఠం మృగేంద్ర ఇవ వారణమ్ ॥

తథావిధం హరిం దృష్ట్వా వీరభద్రోఽరి మర్దనః ।

అవదత్త్వరితః క్రుద్ధో గణైర్వీరైస్సమావృతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ మహర్షుల ఈ మాటలను విని విష్ణువు యుద్ధమును చేయగోరెను. కాని ఆ వీరభద్రురునితో యుద్ధమునకు భయపడెను (41). చతుర్భుజుడగు విష్ణువు నాల్గు భుజములలో చక్రము మొదలగు ఆయుధములను ధరించి యుద్ధమునకు సన్నద్ధుడాయెను. మహాబలుడగు విష్ణువు దేవ గణములతో గూడి యజ్ఞ వాటిక నుండి బయటకు వచ్చెను (42). అనేక గణములతో గూడి, చేత శూలమును ధరించియున్న వీరభద్రుడు యుద్ధమును చేయగోరి సంసిద్ధుడైన మహా ప్రభుడగు విష్ణువును చూచెను (43). ఆయనను చూడగనే పాపిని చూచిన యమునకు వలె, ఏనుగును చూచిన సింహమునకు వలె, వీరభద్రుని కనుబొమలు ముడివడెను (44). ఆ విధముగా యుద్ధ సన్నద్ధుడగు విష్ణువును చూచి, శత్రువులను సంహరించువాడు, వీరులగు గణములతో కూడియున్న వాడు అగు వీరభద్రుడు కోపించి వేగముగా నిట్లు పలికెను (45).

వీరభద్ర ఉవాచ ।

రే రే హరే మహాదేవ శపథోల్లంఘనం త్వయా ।

కథమద్య కృతం చిత్తే గర్వః కిమభవత్తవ ॥

తవ శ్రీ రుద్రశపథోల్లంఘనే శక్తిరస్తి కిమ్ ।

కో వా త్వమసి కో వా తే రక్ష కోఽస్తి జగత్త్రయే ॥

అత్ర త్వమాగతః కస్మాద్వయం తన్నైవ విద్మ హే ।

దక్ష స్య యజ్ఞ పాతా త్వం కథం జాతోఽసి తద్వద ॥

దాక్షాయణ్యా కృతం యచ్చ తన్న దృష్టం కిము త్వయా ।

ప్రోక్తం యచ్చ దధీచేన శ్రుతం తన్న కిము త్వయా ॥

వీరభద్రుడిట్లు పలికెను -

ఓరీ హరీ! నీ వీనాడు మహాదేవుని శపథమును ఎట్లు ఉల్లంఘించ గల్గితివి? నీ మనస్సులో గర్వము గలదు. నీకు ఏమి ఆయెను? (46) శ్రీ రుద్రుని శపథమును ఉల్లంఘించు శక్తి నీకు గలదా ఏమి? నీవెవడవు? ముల్లోకములలో నిన్ను రక్షించువాడు గలడా? (47) నీ విచటకు వచ్చుటలో గల కారణమును మేము తెలియకున్నాము. నీవు దక్షుని యజ్ఞమునకు రక్షకుడవు ఎట్లు అయితివో చెప్పుము (48). దాక్షాయణి ఏమి చేసినదో నీవు చూడలేదా? దధీచుని పలుకులను నీవు వినలేదా? (49).

త్వం చాపి దక్షయజ్ఞేఽస్మిన్న వదానార్థమాగతః ।
అవదానం ప్రయచ్ఛామి తవ చాపి మహాభుజ ॥
వక్షో విదారయిష్యామి త్రిశూలేన హరే తవ ।
కస్తవాస్తి సమాయాతో రక్ష కోఽద్య మమాంతికమ్ ॥
పాతయిష్యామి భూపృష్ఠే జ్వాలయిష్యామి వహ్నినా ।
దగ్ధం భవంతమధునా పేషయిష్యామి సత్వరమ్ ॥
రే రే హరే దురాచార మహేశ విముఖాధమ ।
శ్రీ మహారుద్రమాహాత్మ్యం కిం న జానాసి పావనమ్ ॥
తథాపి త్వం మహాబాహో యోధుకామోఽగ్రతస్థితః ।
నేష్యామి పునరావృత్తం యది తిష్ఠేత్స్వమాత్మనా ॥

నీవు కూడా ఈ దక్షయజ్ఞమునందు యజ్ఞభాగము కొరకు వచ్చినావు. హే మహాబాహో! నీకు కూడా నేను యజ్ఞ భాగము నిచ్చెదను (50). హే హరీ! నేను నీ వక్ష స్థలమును చీల్చి వేసెదను. ఈనాడు నిన్ను రక్షించుటకు నా సమీపమునకు వచ్చువాడెవ్వడు గలడు? (51) నేను నిన్ను నేలపై పడవేసి, అగ్నితో దగ్ధుని చేసి, దగ్ధుడవగు నిన్ను ఈనాడు శీఘ్రముగా పిండి చేసెదను (52). ఓరీ హరీ! దురాచారా! నీవు మహేశ్వరునకు ద్రోహము తలపెట్టిన అధముడవు. పావనమగు శ్రీ రుద్రుని మహిమను నీవు ఎరుంగవా? (53) హే మహాబాహో! నీవు ఆ మహిమను ఎరింగియూ యుద్ధమును చేయగోరి ఎదుట నిలబడితివి. నీవు నా ఎదుట నిలబడగల్గినచో, నేను నీచే ఆ మహిమను వల్లె వేయించెదను (54).

బ్రహ్మోవాచ ।

తస్య తద్వచనం శ్రుత్వా వీరభద్రస్య బుద్ధిమాన్ ।
ఉవాచ విహసన్ ప్రీత్యా విష్ణుస్తత్ర సురేశ్వరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆ వీరభద్రుని ఆ మాటను విని బుద్ధి మంతుడు, దేవ నాయకుడు అగు విష్ణువు ఆ యజ్ఞశాలయెదుట చిరునవ్వుతో ప్రేమతో ఇట్లు పలికెను (55).

విష్ణురువాచ ।

శృణు త్వం వీరభద్రాద్య ప్రవక్ష్యామి త్వదగ్రతః ।
న రుద్ర విముఖం మాం త్వం వద శంకర సేవకమ్ ॥
అనేన ప్రార్థితః పూర్వం యజ్ఞార్థం చ పునః పునః ।
దక్షిణావిదితార్థేన కర్మనిష్ఠేన మౌఢ్యతః ॥
అహం భక్త పరాధీనస్తథా సోఽపి మహేశ్వరః ।
దక్షో భక్తో హి మే తాత తస్మాదత్రా గతో మఖే ॥
శృణు ప్రతిజ్ఞాం మే వీర రుద్రకోప సముద్భవ ।
రుద్రతేజస్స్వరూపో హి సుప్రతాపాలయం ప్రభో ॥
అహం నివారయామి త్వాం త్వం చ మాం వినివారయ ।
తద్భవిష్యతి యద్భావి కరిష్యేఽహం పరాక్రమమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

వీరభద్రా! నీ ఎదుట నేను ఇపుడు చెప్పబోవు మాటను నీవు వినుము. శంకరుని సేవకుడనగు నన్ను గురించి నీవు రుద్రవిరోధియని పలుకవద్దు (56). తత్త్వము నెరుంగని వాడు, అజ్ఞానము వలన కర్మయందు మాత్రమే నిష్ఠ గలవాడునగు ఈ దక్షుడు పూర్వము నన్ను యజ్ఞమునకు రమ్మని అనేక పర్యాయములు గోరియుండెను (57). నేను భక్తులకు వశములో నుందును. మహేశ్వరుడు కూడ అట్టివాడే. వత్సా! దక్షుడు నా భక్తుడు. అందువలననే నేనీ యజ్ఞమునకు వచ్చితిని (58). రుద్రుని కోపమునుండి పుట్టిన ఓ వీరా! నా ప్రతిజ్ఞను వినుము. హే ప్రభో! రుద్ర తేజస్సు స్వరూపముగా గల నీవు గొప్ప పరాక్రమశాలివి (59). నీవు నన్ను అడ్డుకొనుము. నేను నిన్ను అడ్డెదను. ఏది జరుగవలెనో, అదియే జరుగును. నేను పరాక్రమమును చూపెదను (60).

బ్రహ్మోవాచ।

ఇత్యుక్తవతి గోవిందే ప్రహస్య స మహాభుజః ।
అవదత్సు ప్రసన్నోఽస్మి త్వాం జ్ఞాత్వాస్మత్ప్రభోః ప్రియమ్ ॥
తతో విహస్య సుప్రీతో వీరభద్రో గణాగ్రణీః ।
ప్రశ్రయావనతోఽవాదీ ద్విష్ణుం దేవం హి తత్త్వతః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

గోవిందుడిట్లు పలుకగా, మహాబాహుడు అగు ఆ వీరభద్రుడు చిరునవ్వు నవ్వి, 'నీవు మా ప్రభుడగు రుద్రునకు ప్రియుడవని తెలిసి నేను మిక్కిలి సంతసించితిని' అని పలికెను (61). అపుడు గణాధ్యక్షుడగు వీరభద్రుడు మిక్కిలి సంతసించి, వినయముతో విష్ణుదేవునకు యథార్థముగా నమస్కరించి ఇట్లు పలికెను (62).

వీరభద్ర ఉవాచ।

తవ భావపరీక్షార్థ మిత్యుక్తం మే మహా ప్రభో ।

ఇదానీం తత్త్వతో వచ్మి శృణు త్వం సావధానతః ॥

యథా శివస్తథా త్వంహి యథా త్వం చ తథా శివః ।

ఇతి వేదా వర్ణయంతి శివశాసనతో హరే ॥

శివాజ్ఞయా వయం సర్వే సేవకాశ్శంకరస్య వై ।

తథాపి చ రమానాథ ప్రవాదోచితమాదరాత్ ॥

వీరభద్రుడిట్లు పలికెను -

హే మహాప్రభో! నీ మనస్సును పరీక్షించుటకై నేను అట్లు పలికితిని. ఇప్పుడు యథార్థమును చెప్పుచున్నాను. నీవు సావధానముగా వినుము (63). శివుడు ఎట్లో, నీవు అట్లే. నీవు ఎట్లో శివుడు అట్లే ఓ హరీ! శివుని శాసనముచే వేదములు ఇట్లు వర్ణించుచున్నవి (64). మేము అందరము శివుని ఆజ్ఞచే ఆయనను సేవించువారము. హే రమానాథా! నేను ఈ ఘర్షణకు అనురూపముగా మాత్రమే పలికి యుంటిని. అయిననూ, నాయందు ఆదరమును చూపుము (6.5).

బ్రహ్మోవాచ।

తచ్ఛ్రుత్వా వచనం తస్య వీరభద్రస్య సోఽచ్యుతః ।

ప్రహస్య చేదం ప్రోవాచ వీరభద్రమిదం వచః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ అచ్యుతుడు ఆ వీరభద్రుని ఆ మాటను విని, చిరునవ్వు నవ్వి, వీరభద్రునితో ఈ మాటను పలికెను (66).

విష్ణురువాచ ।

యుద్ధం కురు మహావీర మయా సార్ధ మశంకితః ।

తవాస్త్రైః పూర్య మాణోఽహం గమిష్యామి స్వ మాశ్రమమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

ఓ మహావీరా! నీవు శంకను వీడి నాతో యుద్ధమును చేయుము. నేను నీ అస్త్రములచే శరీరము నిండిన తరువాత నా స్థానమునకు వెళ్లెదను (67).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా హి విరమ్యాసౌ సన్నద్ధోఽభూద్రణా య చ ।

స్వగణైర్వీర భద్రోఽపి సన్నద్ధోఽథ మహాబలః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం విష్ణు వీరభద్ర సంవాదో నామ షట్ త్రింశోఽ ధ్యాయః॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

విష్ణువు ఇట్లు పలికి విరమించి యుద్ధమునకు సంసిద్ధుడు కాగా, మహాబలుడగు వీరభద్రుడు కూడ తన గణములతో గూడి యుద్ధమునకు సన్నద్ధుడాయెను (68).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందలి సతీఖండలో విష్ణు వీరభద్ర సంవాదమను ముప్పది ఆరవ అధ్యాయము ముగిసినది (36).

37 – యజ్ఞ విధ్వంసము

బ్రహ్మోవాచ ।

వీరభద్రోఽథ యుద్ధేవై విష్ణునా స మహాబలః ।
సంస్మృత్య శంకరం చిత్తే సర్వాపద్వినివారణమ్ ॥
ఆరుహ్య స్యందనం దివ్యం సర్వవైరివి మర్దనః ।
గృహీత్వా పరమాస్త్రాణి సింహనాదం జగర్జ హ ॥
విష్ణుశ్చాపి మహాఘోషం పాంచ జన్యాభిధం నిజమ్ ।
దధ్మౌ బలీ మహాశంఖం స్వకీయాన్ హర్షయన్నివ ॥
తచ్ఛ్రుత్వా శంఖనిర్హ్రాదం దేవా యే చ పలాయితాః ।
రణం హిత్వా గతాః పూర్వం తే ద్రుతం పునరాయయుః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు మహాబలుడగు ఆ వీరభద్రుడు విష్ణువుతోడి యుద్ధమునందు, ఆపదలనన్నిటినీ నివారించు శంకరుని మనస్సులో స్మరించి (1), దివ్యమగు రథమునధిష్ఠించెను. శత్రువుల నందరినీ సంహరించే ఆ వీరభద్రుడు గొప్ప అస్త్రములను తీసుకొని సింహ నాదమును చేసెను (2). విష్ణువు కూడా పాంచజన్యమను పేరుగల, గొప్ప శబ్దమును చేసే తన మహా శంఖమును, తన వారికి ఆనందమును కలుగ చేయుచున్నాడా యన్నట్లు, మ్రోగించెను (3). ఆ శంఖ నాదమును విని, పూర్వములో యుద్ధము నుండి పారిపోయిన దేవతలు కూడ వేగముగా మరలి వచ్చిరి (4).

వీరభద్ర గణైస్తేషాం లోకపాలాస్స వాసవాః ।
యుద్ధం చక్రుస్తథా సింహనాదం కృత్వా బలాన్వితాః ॥
గణానాం లోకపాలానాం ద్వంద్వయుద్ధం భయావహమ్ ।
అభవత్తత్ర తుములం గర్జతాం సింహనా దతః ॥
నందినా యుయుధే శక్రో ఽ నలో వై వైష్ణవాస్తిథా ।
కుబేరోఽపి హి కూష్మాండపతిశ్చ యుయుధే బలీ ॥
తదేంద్రేణ హతో నందీ వజ్రేణ శతపర్వణా ।
నందినా చ హత శ్శక్రస్త్రి శూలేన స్తనాంతరే ॥

సైన్య సమేతులగు లోకపాలురు ఇంద్రునితో గూడి సింహనాదమును చేసి వీరభద్రుని గణములతో యుద్ధమును చేసిరి (5). సింహనాదములను చేయుచున్న గణములకు, లోకపాలురకు భయమును గొల్పు సంకుల సమరము జరిగెను (6). ఇంద్రుడు నందితో యుద్ధమును చేసెను. అగ్ని, విష్ణు గణములు, మరియు కుబేరుడు బలశాలియగు కూష్మాండపతితో యుద్ధమును చేసిరి (7).

అపుడు ఇంద్రుడు వంద ధారలు గల వజ్రముతో నందిని కొట్టగా, నంది ఇంద్రుని త్రిశూలముతో వక్ష సలమునందు కొట్టెను (8).

బలినౌ ద్వావపి ప్రీత్యా యుయుధాతే పరస్పరమ్ ।
నానా ఘాతాంశ్చ కుర్వంతౌ నందిశక్రౌ జిగీషయా ॥
శక్త్యా జఘాన చాశ్మానం శుచిః పరమకోపనః ।
సోఽపి శూలేన తం వేగాచ్ఛతధారేణ పావకమ్ ॥
యమేన సహ సంగ్రామం మహాలోక గణాగ్రణీః ।
చకార తుములం వీరో మహాదేవం స్మరన్ముదా ॥
నైర్ ఋతేన సమాగమ్య చండశ్చ బలవత్తరః ।
యుయుధే పరమాస్త్రైశ్చ నైర్ ఋతిం నిబిడంబయన్ ॥

బలవంతులగు నంది, ఇంద్రుడు ఇద్దరు ఒకరినొకరు జయించు కోరిక గలవా◌ారై, అనేక విధములుగా ఒకరి నొకరి కొట్టుకొనుచూ, పట్టుదలతో యుద్ధమును చేసిరి (9). మిక్కిలి కోపము గల అగ్ని అశ్మయను గణాధిపతిని శక్తితో కొట్టెను. ఆయన కూడ అగ్నిని వేగముగా వంద ధారలు గల శూలముతో పొడిచెను (10). శివ లోకములోని గణములలో అగ్రేసరుడగు వీరుడు ఆనందముతో మహాదేవుని స్మరించుచూ, యమునితో సంకుల సమరమును చేసెను (11). మిక్కిలి బలశాలియగు చండుడు నైఋతికి ఎదురేగి, పరమాస్త్రములతో ఆతనిని కొట్టి, పరిహసించుచూ, యుద్ధమును చేసెను (12).

వరుణేన సమం వీరో ముండశ్చైవ మహాబలః ।
యుయుధే పరయా శక్త్యా త్రిలోకీం విస్మయన్నివ ॥
వాయునా చ హతో భృంగీ స్వాస్త్రేణ పరమోజసా ।
భృంగిణా చ హతో వాయుస్త్రి శూలేన ప్రతాపినా ॥

వీరుడు, మహాబలుడునగు ముండుడు తన గొప్ప శక్తిచే ముల్లోకములను విస్మయ పరుచుచున్నాడా యన్నట్లు వరుణునితో యుద్ధమును చేసెను (13). వాయువు గొప్ప శక్తిగల తన అస్త్రముతో భృంగిని కొట్టగా, ప్రతాప శాలియగు భృంగి వాయువును త్రిశూలముతో కొట్టెను (14).

కుబేరేణైవ సంగమ్య కూష్మాండపతి రాదరాత్ ।
యుయుధే బలవాన్వీరో ధ్యాత్వా హృది మహేశ్వరమ్ ॥
యోగినీ చక్ర సంయుక్తో భైరవీనాయకో మహాన్ ।
విదీర్య దేవానఖిలాన్ ప పౌ శోణితమద్భుతమ్ ॥
క్షేత్ర పాలస్తథా తత్ర బుభుక్షుస్సురపుంగవాన్ ।
కాలీ చాపి విదార్యైవ తాన్ పపౌరుధిరం బహు ॥
అథ విష్ణుర్మహాతేజా యుయుధే తైశ్చ శత్రుహా ।
చక్రం చిక్షేప వేగేన దహన్నివ దిశో దశ ॥

బలవంతుడు, వీరుడునగు కూష్మాండపతి మనస్సులో మహేశ్వరుని ధ్యానించి కుబేరునితో యుద్ధమును చేసెను (15). యోగినీ గణములతో కూడియున్న మహాబలుడగు భైరవీ నాయకుడు దేవతల నందరినీ చీల్చి రక్తమును త్రాగెను. ఆ దృశ్యము అద్భుతముగ నుండెను (16). మరియు ఆ యుద్ధములో క్షేత్ర పాలుడు, బుభుక్షుడు, కాళి ఆ దేవతలను అధిక సంఖ్యలో చీల్చి రక్తమును త్రాగిరి. (17). అపుడు మహా తేజస్వి, శత్రు సంహారకుడునగు విష్ణువు వారితో యుద్ధమును చేసెను. ఆయన పది దిక్కులను కాల్చి వేయుచున్నాడా యన్నట్లు చక్రమును ప్రయోగించెను (18).

క్షేత్ర పాలస్సమాయాంతం చక్రమాలోక్య వేగతః ।
తత్రాగత్యా గ్రతో వీరశ్చా గ్రసత్సహసా బలీ ॥
చక్రం గ్రసిత మాలోక్య విష్ణుః పరపురంజయః ।
ముఖం తస్య పరామృజ్య తముద్గాలితవానరిమ్ ॥
స్వచక్ర మాదాయ మహానుభావః చుకోప చాతీవ భవైక భర్తా ।
మహాబలీ తైర్యుయుధే ప్రవీరైః సక్రుద్ధ నానాయుధ ధారకోఽస్త్రైః ॥

వేగముగా వచ్చుచున్న చక్రమును చూచి వీరుడు, బలశాలియగు క్షేత్రపాలుడు దానికి ఎదురేగి, దానిని వెంటనే మ్రింగివేసెను (19), శత్రు నగరములను జయించు విష్ణువు తన చక్రము నాతడు మ్రింగివేయుటను గనెను. ఇంతలో ఆతడు నోటిని అధికముగా విడదీసి ఆ చక్రమును బయటకు గ్రక్కెను (20). మహానుభావుడు, జగత్తునకు ఏకైక రక్షకుడునగు విష్ణువు తన చక్రమును స్వీకరించి మిక్కిలి కోపించెను. మహాబలుడగు విష్ణువు క్రుద్ధుడై అనేక ఆయుధములను, అస్త్రములను ధరించి వీరులగు ఆ గణములతో యుద్ధమును చేసెను (21).

చక్రే మహారణం విష్ణుస్తైస్సార్ధం యుయుధే ముదా ।
నానాయుధాని సంక్షిప్య తుములం భీమవిక్రమమ్ ॥
అథ తే భైరవాద్యాశ్చ యుయుధుస్తేన భూరిశః ।
నానాస్త్రాణి విముంచంతస్సంక్రుద్ధాః పరమౌ జసా ॥
ఇష్టం తేషాం రణం దృష్ట్వా హరిణాతుల తేజసా ।
వినివృత్య సమాగమ్య తాన్ స్వయం యుయుధే బలీ ॥
అథ విష్ణుర్మహాతేజాశ్చక్ర ముద్యమ్య మూర్ఛితః ।
యుయుధే భగవాంస్తేన వీరభద్రేణ మాధవః ॥

విష్ణువు భయంకరమగు పరాక్రమమును ప్రదర్శించుచూ, అనేక ఆయుధములను ప్రయోగించి, వారితో సంకులమగు మహా యుద్ధమును చేసెను (22). అపుడు భైరవుడు మొదలగు వారు మిక్కిలి కోపించి గొప్ప తేజస్సు గలవారై అనేక అస్త్రములను ప్రయోగించుచూ, ఆయనతో యుద్ధమును చేసిరి (23). ఇట్లు

వారు యుద్ధమును చేయుచుండుటను గాంచి సాటిలేని తేజస్సుగల విష్ణువు వెనుకకు మరలివచ్చి వారిని ఎదుర్కొని స్వయముగా వారితో యుద్ధమును చేసెను (24). అపుడు మహా తేజశ్శాలి, లక్ష్మీపతి అగు విష్ణుభగవానుడు క్రోధమును పొంది చక్రమును చేతబట్టి ఆ వీరభద్రునితో యుద్ధమును చేసెను (25).

తయోస్సమ భవద్యుద్ధం సుఘోరం రోమహర్షణమ్ ।
మహావీరాబ్ధిపత్యోస్తు నానాస్త్ర ధరయోర్మునే ॥
విష్ణోర్యోగ బలాత్తస్య దేవ దేవస్య దారుణాః ।
శంఖచక్ర గదాహస్తా అసంఖ్యాతాశ్చ జజ్ఞిరే ॥
తే చాపి యుయుధుస్తేన వీరభద్రేణ భాస్వతా ।
విష్ణువద్బలవంతో హి నానా యుధధరా గణాః ॥
తాన్ సర్వానపి వీరోఽసౌ నారాయణ సమప్రభాన్ ।
భస్మీచకార శూలేన హత్వా స్మృత్వా శివం ప్రభుమ్ ॥

ఓ మహర్షీ! మహావీరుడగు వీరభద్రుడు, శేషశాయియగు విష్ణువు అనేక అస్త్ర(?)ములను ధరించి, శరీరమునకు గగుర్పాటు కలిగించే అతి భయంకరమగు యుద్ధమును చేసిరి (26). దేవదేవుడగు ఆ విష్ణువు యొక్క యోగ బలముచే భయంకరాకారులు, శంఖమును చక్రమును గదను చేతుల యందు ధరించినన వారునగు విష్ణుగణములు లెక్కలేనంత మంది పుట్టిరి (27). విష్ణువుతో సమమగు బలము గలవారు, అనేక ఆయుధములను ధరించిన వారు అగు ఆ విష్ణుగణములు కూడా తేజశ్శాలియగు ఆ వీరభద్రునితో యుద్ధమును చేసిరి(28). వీరుడగు వీరభద్రుడు శివ ప్రభుని స్మరించి, నారాయణునితో సమమగు తేజస్సుగల వారినందరినీ శూలముతో సంహరించి భస్మము చేసెను (29).

తతశ్చోరసి తం విష్ణుం లీలయైవ రణాజిరే ।
జఘాన వీరభద్రోహి త్రిశూలేన మహాబలీ ॥
తేన ఘాతేన సహసా విహతః పురుషోత్తమః ।
పపాత చ తదా భూమౌ విసంజ్ఞోఽభూన్మునే హరిః ॥
తతో యజ్ఞోద్భూతం తేజః ప్రలయానల సన్నిభమ్ ।
త్రైలోక్య దాహకం తీవ్రం వీరాణామపి భీకరమ్ ॥
క్రోధరక్తేక్షణ శ్రీమాన్ పునరుత్థాయ స ప్రభుః ।
ప్రహర్తుం చక్ర ముద్యమ్య హ్యతిష్ఠత్పురుషర్షభః ॥

అపుడు మహాబలుడగు వీరభద్రుడు యుద్ధ రంగము నందు త్రిశూలముతో ఆ విష్ణువును వక్ష స్థలమునందు లీలగా పొడిచెను (30). ఓ మహర్షీ! అపుడు పురుషోత్తముడగు విష్ణువు ఆ శూలఘాతముచే గాయపడినవాడై, వెనువెంటనే స్పృహను గోల్పోయి భూమిపై బడెను (31). అపుడు ప్రలయ

కాలాగ్నివలె ప్రకాశించునది, ముల్లోలకములను తగులబెట్టునది, తీవ్రమైనది, వీరులకు గూడ భయమును గొల్పునది అగు తేజస్సు యజ్ఞము నుండి ఉద్భవించెను (32). పురుషోత్తముడు, లక్ష్మీపతి అగు ఆ విష్ణు ప్రభుడు మరల లేచి, క్రోధముచే ఎర్రనైన నేత్రముల గలవాడై చక్రమును చేతబట్టి వీరభద్రునిపై దాడి చేయుటకు సంసిద్ధుడాయెను (33).

తస్య చక్రం మహారౌద్రం కాలాదిత్యసమప్రభమ్ ।
వ్యష్టం భయదదీనాత్మా వీరభద్ర శ్శివ ప్రభుః ॥
మునే శంభోః ప్రభావాత్తు మాయేశస్య మహాప్రభోః ।
న చచాల హరేశ్చక్రం కరస్థం స్తంభితం ధ్రువమ్ ॥
అథ విష్ణుర్గణేశన వీరభద్రేణ భాస్వతా ।
అతిష్ఠత్ స్తంభితస్తేన శృంగవానివ నిశ్చలః ॥
తతో విష్ణుస్తంభితో హి వీరభద్రేణ నారద ।
యజ్ఞోప మంత్రణ మనా నీరస్తంభన కారకమ్ ॥
తతస్తం భన నిర్ముక్తశ్శార్ ఙ్గధన్వా రమేశ్వరః ।
శార్ ఙ్గం జగ్రాహ స క్రుద్ధ స్స్వధను స్స్వశరం మునే ॥

దైన్యములేని మనస్సు గలవాడు, శివ ప్రభుని స్వరూప భూతుడు అగు వీరభద్రుడు మిక్కిలి భయంకరమైనది, ప్రలయ కాలమందలి సూర్యునితో సమమగు కాంతి గలది అగు ఆ విష్ణువు యొక్క చక్రమును స్తంభింపజేసెను (34). ఓ మహర్షీ! హరియొక్క చేతి యందలి చక్రము మాయాధీశుడు, మహా ప్రభువు అగు శంభుని ప్రభావముచే నిశ్చితముగా స్తంభింప చేయబడి కదలకుండెను (35). అపుడు తేజశ్శాలి, గణాధీశుడు అగు ఆ వీరభద్రునిచే స్తంభింప చేయబడిన విష్ణువు పర్వతము వలె కదలిక లేకుండగా నిలబడెను (36). ఓ నారదా! వీరభద్రునిచే స్తంభింప జేయబడిన విష్ణువు ఆ స్తంభన శక్తిని నిర్వీర్యము చేయుట కొరకై భృగు మహర్షిని పిలువగోరెను (37). ఓ మహర్షీ! ఇంతలో స్తంభననుండి విడుదల పొందిన లక్ష్మీపతి శార్ ఙ్గమని ప్రసిద్ధిగాంచిన తన ధనస్సును, బాణములను క్రోధముతో చేబట్టెను (38).

త్రిభిశ్చ ధర్షితో బాణైస్తేన శార్ ఙ్గం ధనుర్హరేః ।
వీరభద్రేణ తత్తాత త్రిధా భూత్తత్క్షణాన్మునే ॥
అథ విష్ణుర్మయా వాణ్యా బోధితస్తం మహాగణమ్ ।
అసహ్యవర్చసం జ్ఞాత్వా హ్యంతర్ధాతుం మనో దధే ॥

ఓ మహర్షీ! వత్సా! విష్ణువు యొక్క శార్ ఙ్గ ధనస్సును ఆ వీరభద్రుడు మూడు బాణములతో కొట్టగా, అది క్షణములో మూడు ముక్క లాయెను (39). అపుడు విష్ణువును నేను, సరస్వతీ దేవి హెచ్చరించితిమి. మహా గణాధీశుడగు

వీరభద్రుని పరాక్రమమును సహింప శక్యము కాదని ఎరింగి విష్ణువు అంతర్ధానమగుటకు నిశ్చయించుకొనెను (40).

జ్ఞాత్వా తత్సర్వమిదం భవిష్యం సతీకృతం దుష్ప్రసహం పరేషామ్ ।
గతాస్స్వలోకం స్వగణాన్వితాస్తు స్మృత్వా శివం సర్వపతిం స్వతంత్రమ్ ॥
సత్యలోకగతశ్చాహం పుత్ర శోకేన పీడితః ।
అచింతయం సుదుః ఖార్తో మయా కిం కార్యమద్య వై ॥
విష్ణౌ మయి గతే చైవ దేవాశ్చ మునిభిస్సహ ।
వినిర్జితా గణైస్సర్వే యే తే యజ్ఞోపజీవినః ॥
సముపద్రవమాలక్ష్య విధ్వస్తం చ మహామఖమ్ ।
మృగస్వరూపో యజ్ఞో హి మహాభీతోఽపి దుద్రువే ॥
తం తదా మృగరూపేణ ధావంతం గగనం ప్రతి ।
వీరభద్రస్సమాదాయ విశిరస్కమథా కరోత్ ॥

సతి దేహమును త్యజించుట శివగణములకు సహింప శక్యము కాని ఘటన అనియు, ఈ సర్వ నాశము జరుగబోవు ననియు ఎరింగిన దేవగణ నాయకులు సర్వలోక ప్రభుడు, స్వతంత్రుడునగు శివుని స్మరించి, తమ గణములతో గూడి తమ తమ లోకములకు వెళ్లిరి (41). నేను పుత్ర శోకముతో పీడింపబడుతూ సత్యలోకమునకు వెళ్లి మిక్కిలి దుఃఖముతో కూడినవాడనై, 'ఇపుడు నా కర్తవ్యమేమి?' అని చింతిల్లితిని (42). విష్ణువు, నేను మరలిపోగానే మిగిలిన దేవతలను అందరిని, మరియు యజ్ఞమే జీవనాధారముగా గల మునులను శివగణములు జయించినవి (43). యజ్ఞపురుషుడు సంప్రాప్తమైన మహావిపత్తును ఎరింగి, మహా యజ్ఞము నాశమగుటగాంచి, మిక్కిలి, భీతిల్లి, మృగరూపముతో పరుగిడెను (44). మృగరూపముతో ఆకసము వైపునకు పరుగిడుచున్న ఆ యజ్ఞపురుషుని వీరభద్రుడు పట్టుకొని, తలను నరికి వేసెను (45).

తతః ప్రజాపతిం ధర్మం కశ్యపం చ ప్రగృహ్య సః ।
అరిష్టనేమినం వీరో బహుపుత్ర మునీశ్వరమ్ ॥
మునిమాంగిరసం చైవ కృశాశ్వం చ మహాగణః ।
జఘాన మూర్ధ్ని పాదేన దత్తం చ మునిపుంగవమ్ ॥
సరస్వత్యాశ్చ నాసాగ్రం దేవమాతుస్తథైవ చ ।
చిచ్ఛేద కరజాగ్రేణ వీరభద్రః ప్రతాపవాన్ ॥
తతోఽన్యానపి దేవాదీన్ విదార్య పృథివీతలే ।
పాతయామాస సోఽయం వై క్రోధా క్రాంతాతిలోచనః ॥

అపుడా వీరుడగు వీరభద్రుడు ధర్మ, కశ్యప ప్రజాపతులను, అనేక పుత్రులతో అసమర్థుడై యున్న అరిష్టనేమిని (46), ఆంగిరస మహర్షిని, కృశాశ్వుని, దత్త మహర్షిని పట్టుకొని, శిరస్సుపై పాదముతో తన్నెను(47). మహాగణాధ్యక్షుడు, ప్రతాపశీలియగు వీరభద్రుడు దేవతలకు తల్లియగు సరస్వతి యొక్క ముక్కు

కొనను చేతిలోని కత్తికొనతో కోసివేసెను (48). ఆ వీరభద్రుడు క్రోధముచే ఎర్రనైన నేత్రములు గలవాడై, దేవతలు మొదలగు ఇతరులను కూడ ఈడ్చి నేల గూల్చెను (49).

వీరభద్రో విదార్యాపి దేవాన్ముఖ్యాన్మునీనపి ।
నాభూచ్ఛాంతో ధృత క్రోధః ఫణిరాడివ మండితః ॥
వీరభద్రోద్ధృతారాతిః కే సరీవ వనద్విపాన్ ।
దిశో విలో కయామాస కః కుత్రాస్తీ త్యనుక్షణమ్ ॥
వ్యపోథయద్భృగుం యావన్మణి భద్రః ప్రతాపవాన్ ।
పదా క్రమ్యో రసి తదాఽకార్షీత్త శ్మశ్రులుంఛనమ్ ॥
చండశ్చోత్పాటయామాస పూష్ణో దంతాన్ ప్రవేగతః ।
శప్యమానే హరే పూర్వం యోఽహసద్దర్శయన్ దతః ॥

పగబట్టిన త్రాచుపాము వలె మిక్కిలి కోపమును పొందియున్న వీరభద్రుడు ముఖ్యులగు దేవతలను, మహర్షులను ఈడ్చి చెండాడిన తరువాతనైననూ శాంతించలేదు (50). సింహము ఏనుగులను వలె శత్రువులను తరిమివేసిన వీరభద్రుడు "ఎవడు ఎక్కడ దాగియున్నాడో! అని ప్రతిక్షణము దిక్కులను పరికించుచుండెను (51). ఇంతలో ప్రతాప శీలియగు మణి భద్రుడు భృగువును నేలపై బడవేసి, కాలితో గుండెలపై తొక్కి పెట్టి గెడ్డమును, మీసములను ఊడ బెరికెను (52). దక్షుడు శివుని నిందించిన సమయములో పళ్లు కనబడునట్లు బిగ్గరగా నవ్విన పూషన్ యొక్క దంతములను చండుడు వేగముగా పెరికి వేసెను (53).

నందీ భగస్య నేత్రే హి పాతితస్య రుషా భువి ।
ఉజ్జహార స దక్షోక్షా యశ్చపంతమసూ సుచత్ ॥
విడంబితా స్వధా తత్ర సా స్వాహా దక్షిణా తథా ।
మంత్రాసంత్రాస్తథా చాన్యే తత్రస్థా గణనాయకైః ॥
వవృషుస్తే పురీషాణి వితానా గ్నౌ రుషా గణాః ।
అనిర్వాచ్యం తదా చక్రుర్గణా వీరాస్త మధ్వరమ్ ॥
అంతర్వేద్యంతరగతం నిలీనం తద్భయాద్బలాత్ ।
ఆ నినాయ సమాజ్ఞాయ వీర భద్రే స్వభూసుతమ్ ॥

దక్షుడు శివుని నిందించిన సమయములో కనుసైగలతో ప్రోత్సహించిన భగుని నంది కోపముతో నేలపై బడవేసి, ఆతని నేత్రములను గిల్లివేసెను (54). శివ గణనాయకులు ఆ యజ్ఞశాలయందు ఉన్న స్వాహా, స్వధా, దక్షిణా అను దేవతలను, మంత్ర తంత్రాధిష్ఠాన దేవతలను, ఇతరులను దురవస్థకు గురిచేసిరి (55). ఆ గణములు కోపముతో అగ్ని వేదికయందు మాలిన్యమును జల్లిరి. ఆ యజ్ఞమును శివగణములు ధ్వంసము చేసిన తీరు వర్ణనాతీతముగ నుండెను (56). వేది లోపల

ఒక రంధ్రములో వీరభద్రుని భయముచే దాగియున్న బ్రహ్మపుత్రుడగు దక్షుని ఆ గణములు బలముగా బయటకు లాగి వీర భద్రుని సన్నిధిలో నిలబెట్టిరి (57).

కపోలేఽస్య గృహీత్వా తు ఖడ్గేనో పహృతం శిరః ।
అభేద్యమ భవత్తస్య తచ్చ యోగ ప్రభావతః ॥
అభేద్యం తచ్ఛిరో మత్వా శస్త్రాస్త్రైశ్చ తు సర్వశః ।
కరేణ త్రోట యామాస పద్భ్యా మాక్రమ్య చోరసి ॥
తచ్ఛిరస్తస్య దుష్టస్య దక్షస్య హరవైరిణః ।
అగ్నికుండే ప్రచిక్షేప వీరభద్రో గణాగ్రణీః ॥
రేజే తదా, వీరభద్ర స్త్రీ శూలం భ్రామయన్ కరే ।
క్రుద్ధో రణాక్ష సంవర్తః ప్రజ్వాల్య పర్వతోపమః ॥

వీరభద్రుడు ఆతనిని చెక్కిళ్లయందు పట్టుకొని కత్తితో తలను కోయబో.గా, యోగ మహిమచే ఆ తలను నరుకుట సంభవము కాలేదు. (58). ఆ శిరస్సును శస్త్రములచే గాని, అస్త్రములచే గాని నరుకుట సర్వథా అసంభవమని భావించి, ఆతడు గుండెపై రెండు కాళ్లతో నిలబడి చేతితో పెరికి వేసెను (59). గణాధ్యక్షుడగు వీరభద్రుడు దుష్టుడు, శివ ద్రోహియగు ఆ దక్షుని ఆ శిరస్సును అగ్ని కుండమునందు బారవైచెను (60). అపుడు వీరభద్రుడు చేతిలో త్రిశూలమును త్రిప్పుచూ ప్రకాశించెను. పర్వతాకారుడగు వీరభద్రుడు క్రోధముతో సర్వమును తగులబెట్టి ప్రళయాకాలాగ్నిని బోలియుండెను (61).

అనాయాసేన హత్వైతాన్ వీరభద్ర స్తతోఽగ్నినా ।
జ్వాలయామాస సక్రోధో దీప్తాగ్నిశ్శలభానివ ॥
వీరభద్రస్తతో దగ్ధాన్ దృష్ట్వా దక్షపురోగమాన్ ।
అట్టాట్ట హాసమకరోత్ పూరయంశ్చ జగత్త్రయమ్ ॥
వీరశ్రియా వృతస్తత్ర తతో నందన సంభవా ।
పుష్ప వృష్టిరభూద్దివ్యా వీరభద్రే గణాన్వితే ॥
వవుర్గంధవహాశ్శీతా స్సుగంధాస్సుఖదాశ్శనైః ।
దేవ దుందుభయో నే దుస్సమమేవ తతః పరమ్ ॥

వీరభద్రుడు వారిని తేలికగా సంహరించి, తరువాత క్రోధముతో వారికి నిప్పు పెట్టి, అగ్నిహోత్రము మిడతలను వలె తగుల బెట్టెను (62). అపుడు దక్షుడు మొదలగు వారు తగులబడుటను గాంచి వీరభద్రుడు ముల్లోకములను పూరించువాడై పెద్ద అట్టహాసమును చేసెను (63). అపుడాతడు వీరశోభతో ప్రకాశించెను. గణములతో కూడియున్న వీర భద్రునిపై నందన వనమునందు పుట్టిన దివ్య పుష్పములు వర్షించెను (64). పరిమళభరితమై సుఖమును కలిగించే చల్లని గాలులు మెల్లగా వీచినవి. అదే సమయములో దేవదుందుభులు అద్భుతముగా మ్రోగినవి (65).

కైలాసం స యయౌ వీరః కృతకార్యస్తతః పరమ్ ।
వినాశిత దృఢధ్వాంతో భానుమానివ సత్వరమ్ ॥
కృతకార్యం వీర భద్రం దృష్ట్వా సంతుష్టమానసః ।
శంభుర్వీర గణాధ్యక్షం చకార పరమేశ్వరః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే యజ్ఞ విధ్వంస వర్ణనం నామ సప్తత్రింశోఽధ్యాయః॥

చీకట్లను పూర్తిగా పారద్రోలిన సూర్యుడు వలె ప్రకాశించే ఆ వీరుడు కార్యమును పూర్తిచేసుకొని శీఘ్రమే కైలాసమునకు వెళ్లెను (66). పరమేశ్వరుడగు శంభుడు కార్యమును పూర్తిచేసి వచ్చిన వీరభద్రుని గాంచి సంతసించిన మనస్సు గలవాడై ఆతనిని వీర గణములకు అధ్యక్షునిగా చేసెను (67). శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్రసంహితయందు రెండవది యగు సతీఖండలో యజ్ఞ విధ్వంస వర్ణనమనే ముప్పది ఏడవ అధ్యాయము ముగిసినది.

38 – క్షువదధీచుల వివాదము

సూత ఉవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య విధేరమిత ధీమతః ।
పప్రచ్ఛ నారదః ప్రీత్యా విస్మితస్తం ద్విజోత్తమః ॥

సూతుడిట్లు పలికెను –

మహాప్రాజ్ఞుడగు బ్రహ్మ యొక్క ఈ మాటలను విని ద్విజశ్రేష్ఠుడగు నారదుడు విస్మితుడై ప్రేమతో నిట్లు ప్రశ్నించెను (1).

నారద ఉవాచ ।

శివం విహాయ దక్షస్య సురైర్యజ్ఞం హరిర్గతః ।
హేతునా కేన తద్బ్రూహి యత్రా వజ్ఞాఽభవత్తతః ॥
జానాతి కిం స శంభుం నో హరి: ప్రలయ విక్రమమ్ ।
రణం కథం చ కృతవాన్ తద్గణైరబుధో యథా ॥
ఏష మే సంశయో భూయాంస్తం ఛింది కరుణానిధే ।
చరితం బ్రూహి శంభోస్తు చిత్తోత్సాహకరం ప్రభో ॥

నారదుడిట్లు పలికెను –

విష్ణువు శివుడు లేని దక్షుని యజ్ఞమునకు దేవతలతో గూడి వెళ్లి, అచట పరాభవమును పొందెను. దీనికి కారణమేమియో చెప్పుము (2). సర్వ సంహారకారకుడగు శంభుని పరాక్రమమును విష్ణువు ఎరుంగడా? మూర్ఖుని వలె ఆయన శివుని గణములతో యుద్ధము నెట్లు చేసెను? (3) ఇది నాకు గల పెద్ద సందేహము. ఓ దయానిధీ! నా సందేహమును తొలగించుము. హే ప్రభో! మనస్సునకు ఉత్సాహమును కలిగించే శంభుని చరితమును చెప్పుము (4).

బ్రహ్మోవాచ ।

ద్విజవర్య శృణు ప్రీత్యా చరితం శశిమౌలినః ।
యత్పృచ్ఛతే శృణ్వతశ్చ సర్వ సంశయహారకమ్ ॥
దధీచస్య మునేశ్శాపా ద్భ్రష్టజ్ఞానో హరిః పురా ।
సామరో దక్షయజ్ఞం పై గతః క్షువసహాయకృత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఓ ద్విజశ్రేష్ఠ! చంద్రశేఖరుని చరితమును ప్రీతితో వినుము. ఈ చరితము అడిగిన వారికి, విన్నవారికి సంశయముల నన్నిటినీ వారించును (5). దధీచ మహర్షి యొక్క శాపముచే పూర్వము జ్ఞాన భ్రష్టుడైన విష్ణువు దేవతలతో గూడి దక్షుని యజ్ఞమునకు వెళ్లెను. విష్ణువు క్షువునకు సహాయమును చేయబోయి దధీచుని శాపమును పొందెను (6).

నారద ఉవాచ ।

కిమర్థం శప్త వాన్విష్ణుం దధీచో మునిసత్తమః ।
కోపకారః కృతస్తస్య హరిణా తత్సహాయినా ॥

నారదుడిట్లు పలికెను –

మహర్షి శ్రేష్ఠుడగు దధీచుడు విష్ణువును శపించుటకు కారణమేమి? ఆ క్షువునకు సహాయమును చేసిన విష్ణువు ఆయనకు కోపము కలిగే పనిని దేనిని చేసెను? (7)

బ్రహ్మోవాచ ।

సముత్పన్నో మహాతేజా రాజా క్షువ ఇతి స్మృతః ।
అ భూన్మిత్రం దధీచస్య మునీంద్రస్య మహాప్రభోః ॥
చిరాత్తపః ప్రసంగాద్వై వాదః క్షువదధీచయోః ।
మహానర్థకరః ఖ్యాతస్త్రి లోకేష్వ భవత్పురా॥
తత్ర త్రివర్ణత శ్రేష్ఠో విప్ర ఏవ న సంశయః ।
ఇతి ప్రాహ దధీచో హి శివభక్తస్తు వేదవిత్ ॥
తచ్ఛృత్వా వచనం తస్య దధీచస్య మహామునేః ।
క్షువః ప్రాహేతి నృపతి శ్రీ మదేన విమోహితః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

క్షువుడను మహాతేజస్వీయుగు రాజు ఒకడు ఉండెడివాడు. ఆయనకు మహాప్రభుడగు దధీచ మహర్షితో మైత్రి కలిగెను (8). దీర్ఘకాల తపస్సు అను విషయములో పూర్వము క్షువ దధీచులిద్దరికీ వాదము చెలరేగెను. గొప్ప అనర్థమును కలిగించు ఆ వాదము ముల్లోకములలో ప్రసిద్ధిని గాంచెను (9). మూడు వర్ణముల కంటె శ్రేష్ఠుడగు బ్రాహ్మణుడే తపస్సునందు సమర్థుడనియు, సంశయము లేదనియు, శివభక్తుడు వేదవేత్త యగు దధీచుడు చెప్పెను (10). దధీచ మహర్షి యొక్క ఆ మాటను విని ధనగర్వముచే మిక్కిలి మోహితుడై యున్న క్షువ మహారాజు ఇట్లు పలికెను (11).

క్షువ ఉవాచ ।

అష్టానాం లోకపాలానాం వపుర్ధారయతే నృపః ।
తస్మాన్నృపో వరిష్ఠో హి వర్ణాశ్రమపతిః ప్రభుః ॥
సర్వదేవ మయో రాజా శ్రుతిః ప్రాహేతి తత్పరా ।
మహతీ దేవతా యా సా సోఽహమేవ తతో మునే ॥
తస్మా ద్విప్రాద్వరో రాజా చ్యవనేయ విచార్యతామ్ ।
నావమంతవ్య ఏవాతః పూజ్యోఽహం సర్వథా త్వయా ॥

క్షువుడిట్లు పలికెను

రాజు ఎనమండుగురు లోకపాలకుల దేహమును తాను ధరించును. కానవర్ణాశ్రమములకు రక్షకుడగు రాజే శ్రేష్ఠుడు (12). రాజ ధర్మములను బోధించు శ్రుతి 'రాజు సర్వదేవతా స్వరూపుడు' అని చెప్పుచున్నది. కాన రాజు దేవతలలో కెల్ల గొప్పవాడు. ఓ మహర్షీ! అట్టి దేవతను నేనే (13). ఓ చ్యవనపుత్రా! ఇందువలన రాజు బ్రాహ్మణుని కంటె శ్రేషుడు. నీవు ఆలోచించుము. ఈ కారణంగా నన్ను అవమానించరాదు. నీవు నన్ను అన్నివిధములుగా పూజించవలసియున్నది (14).

బ్రహ్మోవాచ ।

శ్రుత్వా తథా మతం తస్య క్షువస్య మునిసత్తమః ।
శ్రుతిస్మృతి విరుద్ధం తం చుకోపాతీవ భార్గవః ॥
అథ క్రుద్ధో మహాతేజా గౌరవాచ్చాత్మనో మునే ।
అతాడయత్ క్షువం మూర్ధ్ని దధీచో వామముష్టితః ॥
వజ్రేణ తం చ చిచ్ఛేద దధీచం తాడితః క్షువః ।
జగర్జాతీవ సంక్రుద్ధో బ్రహ్మాండా ధిపతిః కుధీః ॥
పపాత భూమౌ నిహతో తేన వజ్రేణ భార్గవః ।
శుక్రం సస్మార క్షువ కృద్భార్గవస్య కులంధరః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

భృగువంశజుడగు దధీచి మహర్షికి ఆ క్షువుని వేదశాస్త్ర విరుద్ధమగు ఆ అభిప్రాయమును వినిన పిదప మిక్కిలి కోపము కలిగెను (15). ఓ మహర్షీ! మహాతేజస్వియగు దధీచుడు కోపించినవాడై, ఆత్మగౌరవమును రక్షించుట కొరకై క్షువుని శిరస్సుపై ఎడమ ముష్టితో కొట్టెను (16). బ్రహ్మాండమునకు ప్రభువు, దుర్బుద్ధియగు క్షువుడు దధీచుడు కొట్టుట వలన మిక్కిలి కోపించి, ఆతనిని వజ్రముతో చీల్చివేసి గర్జించెను (17). భృగువంశమును నిలబెట్టే ఆ దధీచుడు వజ్రముతో క్షువునిచే కొట్టబడిన వాడై నేలమీద బడి శుక్రాచార్యుని స్మరించెను (18).

శుక్రోఽథ సంధయామాస తాడితం చ క్షువేన తు ।

యోగీ దధీచస్య తదా దేహమాగత్య స ద్రుతమ్ ॥

సంధాయ పూర్వవద్దేహం దధీచస్యాహ భార్గవః ।

శివభక్తాగ్రణీర్మృత్యుంజయ విద్యా ప్రవర్తకః ॥

అపుడు యోగియగు శుక్రుడు వేగముగా వచ్చి, క్షువునిచే చీల్చివేయబడిన దధీచుని దేహమును మరల సంధించెను (19) శివభక్తులలో శ్రేష్ఠుడు, మృత్యుంజయోపాసనను లోకములో ప్రవర్తిల్ల జేసినవాడు అగు శుక్రుడు దధీచుని దేహమును పూర్వమునందుండిన తీరున సంధించి ఇట్లు పలికెను (20).

శుక్ర ఉవాచ ।

దధీచ తాత సంపూజ్య శివం సర్వేశ్వరం ప్రభుమ్ ।

మహామృత్యుంజయం మంత్రం శ్రౌతమర్ఘ్యం వదామి తే ॥

త్ర్యంబకం యజామహే త్రైలోక్య పితరం ప్రభుమ్ ।

త్రిమండలస్య పితరం త్రిగుణస్య మహేశ్వరమ్ ॥

త్రి తత్త్వస్య త్రివహ్నేశ్చ త్రిధా భూతస్య సర్వతః ।

త్రి దివస్య త్రి బాహోశ్చ త్రిధా భూతస్య సర్వతః ॥

త్రి దేవస్య మహాదేవస్సు గంధిం పుష్టివర్ధనమ్ ।

సర్వభూతేషు సర్వత్ర త్రిగుణేషు కృతౌ యథా ॥

శుక్రుడిట్లు పలికెను -

వత్సా! దధీచా! సర్వేశ్వరుడగు శివ ప్రభుని పూజించి వేదోక్తము, సర్వ శ్రేష్ఠమునగు మహా మృత్యుంజయ మంత్రమును నీకు చెప్పెదను (21). త్ర్యంబకం యజామహే. ముల్లోకములకు తండ్రి, రక్షకుడు, అగ్ని చంద్ర సూర్య మండలములను సృష్టించినవాడు, సత్త్వరజస్తమోగుణములపై పూర్ణ ఆధిపత్యము గలవాడు (22), శ్లేష్మవాత పిత్తములనే మూడు శరీరతత్త్వములను, ఆహవనీయ గార్హపత్య దక్షిణాగ్నులను మూడు అగ్నులను పాలించువాడు, పృథివి జలము అగ్ని అను మూడు బాహువుల వంటి మూడు మూర్త భూతములతో సర్వమును వ్యాపించియున్న వాడు, స్వర్గాది లోక స్వరూపుడు, సర్వత్ర సుఖ దుఃఖ మోహాత్మకమగు జగత్తునందు వ్యాపించి యున్నవాడు (23), త్రిమూర్తి స్వరూపుడగు శివుని పూజించెదము. సుగంధిమ్. మహాదేవుడు సర్వభూతములలో, సర్వ ప్రాణులలో, సత్త్వ రజ స్తమో గుణములలో సర్వ కర్మలలో సుగంధము వలె వ్యాపించి యున్నాడు (24).

ఇంద్రియేషు తథాన్యేషు దేవేషు చ గణేషు చ ।
పుష్పే సుగంధివత్సూ రస్సు గంధి మమరేశ్వరః ॥
పుషశ్చ ప్రకృతేర్య స్మాత్పురుషాద్వై ద్విజోత్తమ ।
మహదాది విశేషాంత వికల్పస్యాపి సువ్రత ॥
విష్ణోః పితామహస్యాపి మునీనాం చ మహామునే ।
ఇంద్రస్య చ దేవానాం తస్మాద్వై పుష్టివర్ధనః ॥
తం దేవ మమృతం రుద్రం కర్మణా తపసాపి వా ।
స్వాధ్యాయేన చ యోగేన ధ్యానేన చ ప్రజాపతే ॥

ఆ దేవ దేవుడు పుష్పములలో సుగంధము వలె ఇంద్రియములలో, ఇతర దేవతలలో, శివగణములలో వ్యాపించి యున్నాడు (25). పుష్టి వర్ధనమ్. ఓ బ్రాహ్మణ శ్రేష్ఠ! గొప్ప వ్రతము గలవాడా! మహత్తు మొదలుకొని పరమాణు గత విశేషము వరకు వివిధ కార్య రూపములలో నున్న ప్రకృతి యొక్క పుష్టి (బలము) పురుషుడగు శివుని నుండి లభించినది (26). మహర్షీ! విష్ణువునకు, బ్రహ్మకు, మునీశ్వరులకు, ఇంద్రునకు, దేవతలకు పుష్టిని ఇచ్చుటచేతనే శివుడు పుష్టి వర్ధనుడగుచున్నాడు (27). ఓ ప్రజాపతీ! అమృతస్వరూపుడగు ఆ రుద్రదేవుని వేద విహిత కర్మానుష్ఠానముచే గాని, తపస్సుచే గాని, వేదాధ్యయనము చే గాని, యోగముచే గాని, ధ్యానముచే గాని ఆరాధించవలెను (28).

సత్యే నాన్యేన సూక్ష్మా గ్రాన్మృత్యు పాశాద్భవ స్స్వయమ్ ।
బంధమోక్షకరో యస్మా దుర్వారుకమివ ప్రభుః ॥
మృత సంజీవనీ మంత్రో మమ సర్వోత్తమస్స్మృతః ।
ఏవం జపపరః ప్రీత్యా నియమేన శివం స్మరన్ ॥
జప్త్వా హుత్వాభి మంత్ర్యైవం జలం పిబ దివానిశమ్ ।
శివస్య సన్నిధౌ ధ్యాత్వా నాస్తి మృత్యుభయం క్వచిత్ ॥
కృత్వా న్యాసాదికం సర్వం సంపూజ్య విధి వచ్ఛివమ్ ।
సంవిధాయేదం నిర్వ్యగ్రశ్శంకరం భక్తవత్సలమ్ ॥

సత్యముచే గాని, లేదా ఇతర ఆరాధనా పద్ధతో గాని పూజింపబడిన శివ ప్రభుడు, పుచ్చకాయను తీగనుండి వలె, భక్తుని మిక్కిలి భయంకరమగు మృత్యుపాశము అను బంధము నుండి విముక్తిని కలిగించును (29). నా అభిప్రాయములో ఈ మృత సంజీవనీ మంత్రము సర్వశ్రే ష్ఠమైనది. నీవు ప్రీతితో శివుని స్మరిస్తూ నియమముతో దీనిని జపించుము (30). జపము అయిన తరువాత హోమమును చేయుము. రాత్రింబగళ్లు నీరు త్రాగినప్పుడు ఆ నీటిని ఈ మంత్రముతో అభిమంత్రించి త్రాగుము. దీనిని శివసన్నిధిలో ధ్యానము చేయువానికి ఎక్కడైననూ మృత్యు భయము ఉండదు (3 1). న్యాసాదికమునంతనూ చేసి, భక్తవత్సలుడు మంగళకరుడు నగు శివుని యథావిధిగా పూజించి ఈ మంత్రమును జపించి దుఃఖమునుండి విముక్తిని పొందుము (32).

ధ్యానమస్య ప్రవక్ష్యామి యథా ధ్యాత్వా జపేన్మనుమ్ ।
సిద్ధమంత్రో భవేద్ధీమాన్ యావచ్ఛంభు ప్రభావతః ॥
హస్తాంభోజ యుగస్థ కుంభయుగలా దుద్ధృత్య తోయం
శిరస్సించంతం కరయోర్యుగేన దధతం స్వాంకే సకుంభౌ కరౌ ।
అక్షస్రజ్ మృగహస్త మంబుజగతం మూర్ధస్థ చంద్రస్రవత్
పీయూషార్థతనుం భజే సగిరిజం త్ర్యక్షం చ మృత్యుంజయమ్ ॥

ఈ మంత్రమునకు ధ్యానము చెప్పెదను. ఇట్లు ధ్యానించి మంత్రమును జపించు జ్ఞాని శంభుని అనుగ్రహముచే శీఘ్రముగా మంత్రసిద్ధిని పొందును (33). పద్మముల వంటి రెండుచేతుల యందున్న రెండు కుంభములతో నీటిని పైకి గ్రహించి శిరస్సు పై అభిషేకించుకొను చున్నట్టియు, రెండు చేతులతో తన తొడపై రెండు కుంభములను ధరించినట్టియు, అక్షమాలను మృగమును చేతియందు కలిగి ఉన్నట్టియు, పద్మమునందాసీనుడై ఉన్నట్టియు, శిరస్సుపై నున్న చంద్రునినుండి జాలువారిన అమృతముతో తడిసిన దేహము కల్గినట్టియు, పార్వతీ దేవితో కూడి ఉన్నట్టియు, మూడు కళ్లు గల మృత్యుంజయుని ధ్యానించెదను (34).

బ్రహ్మోవాచ ।

ఉపదిశ్యేతి శుక్రస్స్వం దధీచిం మునిసత్త మమ్ ।
స్వస్థానమగమత్తాత సంస్మరన్ శంకరం ప్రభుమ్ ॥
తస్య తద్వచనం శ్రుత్వా దధీచో హి మహామునిః ।
వనం జగామ తపసే మహాప్రీత్యా శివం స్మరన్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

వత్సా! శుక్రుడు తన వంశములోని వాడు, మహర్షియగు దధీచికి ఇట్లు ఉపదేశించి, శంకర ప్రభుని స్మరిస్తూ తన స్థానమునకు వెళ్లెను (35). దధీచి మహాముని ఆయన చెప్పిన ఆ మాటలను విని, మహా ప్రీతితో శివుని స్మరిస్తూ, తపస్సు కొరకు వనమునకు వెళ్లెను (36).

తత్ర గత్వా విధానేన మహామృత్యుంజయాభిధమ్ ।
తం మనుం ప్రజపన్ ప్రీత్యా తపస్తేపే శివం స్మరన్ ॥
తన్మనుం సుచిరం జప్త్వా తపసారాధ్య శంకరమ్ ।
శివం సంతోషయామాస మహామృత్యుం జయం హి సః ॥
అథ శంభుః ప్రసన్నాత్మా తజ్జపాద్భక్త వత్సలః ।
ఆవిర్బ భూవ పురతస్తస్య ప్రీత్యా మహామునేః ॥
తం దృష్ట్వా స్వప్రభుం శంభుం స ముమోద మునీశ్వరః ।
ప్రణమ్య విధివద్భక్త్యా తుష్టావ సుకృతాంజలిః ॥

ఆయన వనమునకు వెళ్లి ఆ మహామృత్యుంజయ మంత్రమును యథావిధిగా జపిస్తూ శివుని ప్రీ◌ీతితో స్మరిస్తూ తపస్సును చేసెను (37). ఆయన ఆ మంత్రమును చిరకాలము జపించి తపస్సును చేసి శంకరుని ఆరాధించెను. ఆయన మహామృత్యుంజయ మంత్రమును జపించుటచే శివుడు సంతసించెను (38). ఓ మహర్షీ! అపుడు భక్తవత్సలుడగు శంభుడు ఆ జపముచే ప్రసన్నమైన మనస్సు గలవాడై ప్రీతితో ఆతని ఎదుట ఆవిర్భవించెను (39). ఆ మహర్షి తన ప్రభుడగు ఆ శంభుని చూచి సంతోషించి యథావిధిగా ప్రణమిల్లి దోసిలి యొగ్గి భక్తితో స్తుతించెను (40).

అథ ప్రీత్యా శివస్తాత ప్రసన్న శ్చ్యా వనిం మునే ।

వరం బ్రూహీతి స ప్రాహ సుప్రసన్నేన చేతసా ॥

తచ్ఛ్రుత్వా శంభువచనం దధీచో భక్త సత్తమః ।

సాం జ లిర్నతకః ప్రాహ శంకరం భక్తవత్సలమ్ ॥

వత్సా! నారదమునీ! అపుడు శివుడు ప్రసన్నమైన మనస్సు గలవాడై చ్యవనుని కుమా◌ారుడగు దధీచితో వరమును కోరుకొమ్మనెను (41). భక్త శిఖామణి యగు దధీచుడు ఆ శంభుని మాటను విని దోసిలి యొగ్గి నమస్కరించి భక్తవత్సలుడగు శంకరునితో నిట్లనెను (42).

దధీచ ఉవాచ ।

దేవదేవ మహాదేవ మహ్యం దేహి వరత్రయమ్ ।

వజ్రాస్థిత్వ మవధ్యత్వ మదీనత్వం హి సర్వతః ॥

దధీచుడు పలికెను -

దేవదేవా! మహాదేవా! వజ్రమువలె దృఢమగు ఎముకలను కలిగి◌ియుండుట, ఎవ్వరైననూ నన్ను సంహరింపలేక పోవుట, సర్వకాలములయందు దైన్యము లేకుండుట అను మూడు వరములను నాకు ఇమ్ము (43).

బ్రహ్మోవాచ।

తదుక్త వచనం శ్రుత్వా ప్రసన్నః పరమేశ్వరః ।

వరత్రయం దదౌ తస్మై దధీచాయ తథాస్త్వితి ॥

వరత్రయం శివాత్ప్రాప్య సానందశ్చ మహామునిః ।

క్షువస్థానం జగామాశు వేదమార్గే ప్రతిష్ఠితః ॥

ప్రాప్యా వధ్యత్వముగ్రాత్స వజ్రాస్థిత్వమదీనతామ్ ।

అతాడయచ్చ రాజేంద్రం పాదమూలేన మూర్ధని ॥

క్షువో దధీచం వజ్రేణ జఘానోరస్యథో నృపః ।

క్రోధం కృత్వా విశేషణ విష్ణు గౌరవ గర్వితః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

పరమేశ్వరుడు ఆతని మాటను విని ప్రసన్నుడై దధీచుని కొరకు 'తథాస్తు' అని పలికి ఆ మూడు వరములను ఇచ్చెను (44). వేద మార్గమునందు స్థిరమైన నిష్ఠగల ఆ మహాముని శివుని నుండి ఆ మూడు వరములను పొంది ఆనందించిన వాడై వెంటనే క్షువుడు ఉన్న స్థలమునకు వెళ్లెను (45). ఆతడు శివుని నుండి అవధ్యత్వము, వజ్రాస్థిత్వము, అదైన్యము అను మూడు వరములను పొంది ఆ మహారాజును అరికాలితో శిరస్సుపై తన్నెను (46). అపుడు క్షువమహారాజు విష్ణువు తనకు ఇచ్చిన ఆదరముచే గర్వితుడై గొప్ప క్రోధమును పొంది దధీచుని వక్షస్థలమునందు వజ్రముతో కొట్టెను (47).

నా భూన్నాశాయ తద్వజ్రం దధీచస్య మహాత్మనః ।

ప్రభావాత్పరమేశస్య ధాతృపుత్రో విసిస్మియే ॥

దృష్ట్వాస్య వధ్యత్వ మదీనతాం చ వజ్రస్య చాత్యంత పరప్రభావమ్ ।

క్షువో దధీచస్య మునీశ్వరస్య విసిస్మియే చేతసి ధాతృపుత్రః ॥

ఆరాధయామాస హరిం ముకుంద మింద్రానుజం కానన మాశు గత్వా ।

ప్రపన్న పాలం చ పరాజితో హి దధీచ మృత్యుంజయ సేవకేన ॥

పరమేశ్వరుని ప్రభావముచే ఆ వజ్రము మహాత్ముడగు దధీచుని నశింప జేయలేక పోయెను. బ్రహ్మపుత్రుడగు క్షువుడు అచ్చెరువందెను(48). వజ్రమునకు అతిశయించిన ప్రభావము గలదు. కాని దధీచి మహర్షి అవధ్యుడుగ, అదీనుడుగ నిలిచియుండుటను గాంచి బ్రహ్మపుత్రుడగు క్షువుడు మనస్సులో విస్మయమును పొందెను (49). మృత్యుంజయ జపము చేయు దధీచునిచే పరాజితుడైన ఆ క్షువుడు వెంటనే అడవికి పోయి, పాపములను పోగొట్టువాడు, ఇంద్రుని సోదరుడు, భక్తులను రక్షించువాడు అగు విష్ణువును ఆరాధించెను (50).

పూజయా తస్య సంతుష్టో భగవాన్మధుసూదనః ।

ప్రదదౌ దర్శనం తస్మై దివ్యం పై గరుడధ్వజః ॥

దివ్యేన దర్శనేనైవ దృష్ట్వా దేవం జనార్దనమ్ ।

తుష్టావ వాగ్భిరిష్టా భిః ప్రణమ్య గరుడధ్వజమ్ ॥

సంపూజ్య చైవం త్రిదశేశ్వరాద్యైః స్తుతం దేవ మజేయ మీశమ్ ।

విజ్ఞాపయామాస నిరీక్ష్య భక్త్యా జనార్దనాయ ప్రణిపత్య మూర్ధ్నా ॥

గరుడధ్వజుడగు మధుసూదనుడు ఆతని పూజచే సంతసించి ఆతనికి తన దివ్యదర్శనము నొసంగెను. (51). గరుడధ్వజుడగు జనార్దన దేవుని దివ్యదర్శనమును పొందిన క్షువుడు ప్రణమిల్లి ప్రీతికరములగు వాక్కులతో స్తుతించెను (5 2). దేవతలచే, ఇంద్రాదులచే స్తుతింపబడు వాడు, అజేయుడు, సర్వరక్షకుడు అగు జనార్దన దేవుని ఈ తీరున పూజించి, ఆయనను దర్శించి, భక్తితో శిరసువంచి నమస్కరించి ఆతడు ఇట్లు విన్నవించుకొనెను (53).

రాజోవాచ ।

భగవన్ బ్రాహ్మణః కశ్చిద్దధీచ ఇతి విశ్రుతః ।
ధర్మవేత్తా వినీతాత్మా సఖా మమ పురాభవత్ ॥
అవధ్య స్సర్వదా సర్వైశ్శంకరస్య ప్రభావతః ।
తమారాధ్య మహాదేవం మృత్యుంజయ మనామయమ్ ॥
సావజ్ఞం వామపాదేన మమ మూర్ధ్ని సదస్యపి ।
తాడయామాస వేగేన స దధీచో మహాతపాః ॥
ఉవాచ చ గర్వేణ న బిభేమీతి సర్వతః ।
మృత్యుంజయాప్త సువరో గర్వితో హ్యతులం హరే ॥

క్షువ మహారాజు ఇట్లు పలికెను –

హే భగవన్ ! ధర్మములు తెలిసినవాడు, వినయముతో నిండిన మనస్సు గలవాడు, దధీచుడని పేరు బడసినవాడు అగు ఒకానొక బ్రాహ్మణుడు నాకు పూర్వము మిత్రుడుగ నుండెడివాడు (54). మృత్యుంజయుడు, దోషరహితుడు, మహాదేవుడు అగు శంకరుని ఆరాధించి ఆతడు ఆ ప్రభావముచే సర్వకాలములయందు సర్వులకు వధింప శక్యము కాని వాడుగా అయినాడు (55). మహాతపస్వియగు ఆ దధీచి సభామధ్యమునందు అవమానకరముగా తన ఎడమకాలితో నా శిరస్సుపై వేగముగా తన్నెను (56). మరియు "నేను మృత్యుంజయుని వద్దనుండి మంచి వరములను పొందియున్నాను గాన, నేను దేనికీ భయపడను' అని ఆతడు గర్వముతో పలికెను. హే విష్ణో! ఆతడు అతిశయించిన గర్వము కలిగియున్నాడు (57).

బ్రహ్మోవాచ ।

అథ ధ్యాత్వా దధీచస్య హ్యవధ్యత్వం మహాత్మనః ।

సస్మారాస్య మహేశస్య ప్రభావమతులం హరిః ॥

ఏవం స్మృత్వా హరిః ప్రాహ క్షువం విధిసుతం ద్రుతమ్ ।

విప్రాణాం నాస్తి రాజేంద్ర భయమణ్వపి కుత్రచిత్ ॥

విశేషాద్రుద్ర భక్తానాం భయం నాస్తి చ భూపతే ।

దుఃఖం కరోతి విప్రస్య శాపార్థం ససురస్య మే ॥

భవితా తస్య శాపేన దక్షయజ్ఞే సురేశ్వరాత్ ।

వినాశో మమ రాజేంద్ర పునరుత్థానమేవ చ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు మహాత్ముడగు దధీచుని ఎవ్వరైననూ సంహరించలేరను సత్యమును ఃు భావన చేసిన శ్రీహరి మహేశ్వరుని సాటిలేని మహిమను స్మరించుకొనెను (58). ఇట్లు స్మరించి శ్రీహరి బ్రహ్మపుత్రుడగు క్షువునితో వెంటనే ఇట్లనెను: ఓ రాజ శ్రేష్ఠ! బ్రాహ్మణులకు ఎచటనైననూ లేశమైననూ భయము లేదు (59). ఓ రాజా! ప్రత్యేకించి రుద్రభక్తులకు భయము లేనే లేదు. ఆ బ్రాహ్మణునకు దుఃఖమును కలిగించినచో, ఆతడు దేవతనగు నాకు కూడ శాపము నీయగలును (60), ఆయన శాపముచే దక్ష యజ్ఞములో దేవదేవుడగు శివుని వలన నాకు వినాశము కలుగును. ఓ రాజేంద్రా! నాకు మరల అభివృద్ధి కూడ కలుగ గలదు.

తస్మాత్సమేత్య రాజేంద్ర సర్వయత్నో న భూయతే ।

కరోమి యత్నం రాజేంద్ర దధీచ విజయాయ తే ॥

శ్రుత్వా వాక్యం క్షువః ప్రాహ తథాస్త్వితి హరేర్నృపః ।

తస్థౌ తత్రైవ తత్ప్రీత్యా తత్కామోత్సుక మానసః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే క్షువ దధీచి వాద వర్ణనం నామాష్ట త్రింశోఽధ్యాయః॥

ఓ రాజేంద్రా! కావున నేను నీతో కలిసి సర్వ యత్నములు చేసిననూ వ్యర్థముఃు. నీకు దధీచి పై విజయము లభించుటకై నేనే యత్నించెదను (62). విష్ణువు యొక్క ఈ మాటను విని క్షువ మహారాజు 'సరే' అనెను. ఆ కోరిక (దధీచిపై విజయము) యందు ఉత్కంఠతో గూడిన మనస్సు గల క్షువుడు విష్ణువుయందలి ప్రీతితో అచటనే ఉండెను (63).

శ్రీ శివమహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవదియగు సతీఖండలో క్షువ దధీచి వివాద వర్ణనమనే ముప్పది ఎనిమిదవ అధ్యాయము ముగిసినది (38).

39 – విష్ణుదధీచి యుద్ధము

బ్రహ్మోవాచ ।

క్షువస్య హి తత్కృత్యేన దధీచస్యా శ్రమం యయౌ ।
విప్రరూపమథాస్థాయ భగవాన్ భక్త వత్సలః ॥
దధీచం ప్రాహ విప్రర్షిమభివంద్య జగద్గురుః ।
క్షువకార్యార్థముద్యుక్త శ్శైవేంద్రం ఛలమాశ్రితః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

భక్త వత్సలుడగు విష్ణుభగవానుడు క్షువునకు హితమును చేయగోరి బ్రాహ్మణ వేషముతో దధీచుని అశ్రమమునకు వెళ్లెను (1). క్షువుని కార్యము కొరకై మారు వేషములో నున్నవాడు, జగుద్గురువు అగు విష్ణువు శివభక్తులలో శ్రేష్ఠుడు, మహర్షియగు దధీచునితో నిట్లనెను (2).

విష్ణురువాచ ।

భోభోదధీచ విప్రర్షే భవార్చనరతా వ్యయ ।
వరమేకం వృణే త్వత్తస్తద్భవాన్ దాతుమర్హతి ॥

విష్ణువు ఇట్లు పలికెను –

ఓయీ దధీచా! మహర్షీ! నీవు శివారాధకులలో అగ్ర గణ్యుడవు, నాశము లేనివాడవు. నీ నుండి ఒక వరమును కోరెదను. నీవు దానిని ఈయ దగుదువు (3).

బ్రహ్మోవాచ ।

యాచితో దేవదేవేన దధీచ శ్శైవసత్తమః ।
క్షువకార్యార్థినా శీఘ్రం జగాద వచనం హరిమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

క్షువుని కార్యమును చేయగోరిన దేవదేవుడగు విష్ణువుచే యాచింపబడిన శివ భక్త శ్రేష్ఠుడగు దధీచి వెంటనే విష్ణువుతో నిట్లనెను (4).

దధీచ ఉవాచ ।

జ్ఞాతం తవేక్షితం విప్ర క్షువకార్యార్థమాగతః ।
భగవాన్ విప్రరూపేణ మాయీ త్వమసి వై హరిః ॥
భూతం భవిష్యం దేవేశ వర్తమానం జనార్దన ।
జ్ఞాతం ప్రసాదాద్రుద్రస్య సదా త్రై కాలికం మమ ॥
త్వాం జానేహం హరిం విష్ణుం ద్విజత్వం త్యజ సువ్రత ।
ఆరాధితోఽసి భూపేన క్షువేణ ఖలబుద్ధినా ॥
జానే తవైవ భగవన్ భక్త వత్సలతాం హరే ।
ఛలం త్యజ స్వరూపం హి స్వీకురు స్మర శంకరమ్ ॥

దధీచుడు ఇట్లు పలికెను –

హే బ్రాహ్మణా! నీ కోరిక నాకు తెలిసినది. నీవు క్షువుని కార్యము కొరకు బ్రాహ్మణ రూపములో వచ్చిన మాయావి యగు విష్ణు భగవానుడవు (5). హే జనార్ధనా! దేవ దేవా! రుద్రుని అనుగ్రహముచే నాకు ఎల్లవేళలా భూత భవిష్యద్వర్తమానములనే మూడు కాలముల సంగతులు తెలియ చుండును (6). నీవు పాప హరుడవగు విష్ణువు అని నాకు తెలియును. ఓయీ గొప్ప వ్రతము గలవాడా! బ్రాహ్మణ వేషమును వీడుము. దుష్ట బుద్ధియగు క్షువమహారాజు నిన్ను ఆరాధించినాడు (7). హే హరీ! భగవాన్! నీ భక్తవాత్సల్యమును నేను ఎరుంగుదును. నీవు మారు వేషమును వీడి సహజరూపమును స్వీకరించి శంకరుని స్మరింపుము (8).

అస్తి చేత్కస్య చిద్భీతిర్ఛ వార్చనరతస్య మే ।
వక్తుమర్హసి యత్నేన సత్యధారణ పూర్వకమ్ ॥
వదామి న మృషా క్వాపి శివస్మరణ సక్తధీః ।
న బిభేమి జగత్యస్మి న్దేవదై త్యాదికాదపి ॥

శివుని అర్చించుటయందు అభిరుచి గలవానికి ఎవనికైననూ భయము ఉన్నచో నీవు నాతో సత్య ప్రతిజ్ఞను చేసి నిశ్చితముగా చెప్పవలెను (9). నేను అసత్యమును ఎట్టి సందర్భము లోనైననూ పలుకను. శివుని స్మరించుట యందు లగ్నమైన బుద్ధి గల నేను ఈ జగత్తులో దేవతలకు గాని, రాక్షసులకు గాని, ఇతరులకు గాని ఎవ్వరికీ భయపడను (10).

విష్ణురువాచ ।

భయం దధీచ సర్వత్ర నష్టం చ తవ సువ్రత ।
భవార్చనరతో యస్మాద్భవాన్ సర్వజ్ఞ ఏవ చ ॥
బిభేమీతి సకృద్వక్తుమర్హసి త్వం నమస్తవ ।
నియోగాన్మమ రాజేంద్ర క్షువాత్ప్రతి సహస్య చ ॥

విష్ణువు ఇట్లు పలికెను –

దధీచా! గొప్ప వ్రతము గలవాడా! నీకు సర్వత్ర భయము తొలగి పోయినది. నీవు శివుని పూజించుట యందు నిష్ఠగలవాడవు. అందువలననే సర్వజ్ఞుడవైనావు (11). నీకు నమస్కారము. నా ఆజ్ఞచే నీవు భయపడుచున్నాను అని ఒక్కసారి నీ శత్రువు అగు క్షువమహారాజు ఎదుట చెప్పవలెను (12).

బ్రహ్మోవాచ ।

ఏవం శ్రుత్వాపి తద్వాక్యం విష్ణోస్స తు మహామునిః ।
విహస్య నిర్భయః ప్రాహ దధీచ శ్శైవసత్తమః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

విష్ణువు యొక్క ఆ వాక్యమును విని కూడా భయమును పొందనివాడై శివభక్తాగ్రగణ్యుడగు దధీచ మహాముని నవ్వి ఇట్లు పలికెను (13).

దధీచ ఉవాచ ।

న బిభేమి సదా క్వాపి కుతశ్చిదపి కించన ।
ప్రభావాద్దేవ దేవస్య శంభోస్సాక్షా త్పినాకినః ॥

దధీచుడు ఇట్లు పలికెను –

పినాకధారి, దేవ దేవుడు అగు శంభుని ప్రభావము వలన నేను ఏకాలమునందైననూ, ఏ దేశమునందైననూ, ఏ వస్తువు వలన అయిననూ లేశమైననూ భయపడను (14).

బ్రహ్మో వాచ ।

తతస్తస్య మునే శ్శ్రుత్వా వచనం కుపితో హరిః ।
చక్రముద్యమ్య సంతస్థౌ దిధక్షుర్మ్ముని సత్తమమ్ ॥
అభవత్కుంఠితం తత్ర విప్రే చక్రం సుదారుణమ్ ।
ప్రభావాచ్చ తదీశస్య నృపతే స్సన్నిధావపి ॥
దృష్ట్వా తం కుంఠితాస్యం తచ్చక్రం విష్ణుం జగా దహ ।
దధీచ స్సస్మితం సాక్షాత్సదసద్వ్యక్తి కారణమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఆ మహర్షి యొక్క ఈ మాటను విని విష్ణువు కోపించి, ఆ మహర్షిని దహించు కోరికతో చక్రమునెత్తి నిలబడెను (15). ఈశ్వరుని మహిమచే మిక్కిలి భయంకరమగు ఆ చక్రము ఆ బ్రాహ్మణుని యందు వ్యర్థమయ్యెను. క్షువ మహారాజు సన్నిధిలో కూడ అటులనే జరిగినది కదా! (16). మొక్క వోయిన చక్రము గల ఆ విష్ణువును చూచి దధీచుడు, సదసద్రూపమగు జగత్తు ఆవిర్భవించుటకు కారణ భూతుడైన ఆ విష్ణువు ఎదుట చిరునవ్వుతో నిట్లనెను (17).

దధీచ ఉవాచ

భగవాన్ భవతా లబ్ధం పురాతీవ సుదారునం।
సుదర్శనమితి ఖ్యాతం చక్రః విష్ణోః ప్రయత్నతాః॥
భవస్య తచ్ఛుభం చక్రం న జిఘాంసతి మామిహా।
భగవానథ క్రుద్ధోస్మై సర్వాస్త్రాణి క్రమాద్ధరిః॥
బ్రహ్మాస్త్రాద్యై శ్శరైశ్చాస్త్రైః ప్రయత్నం కర్తుమర్హసి।

దధీచుడిట్లు పలికెను -

హే భగవాన్! నీవు పూర్వము ప్రయత్నమును చేసి అతి భయంకరమగు ఈ చక్రము ను పొంది యుంటివి. ఇది లో కములో సుదర్శన మనియు, విష్ణు చక్రమనియు ప్రఖ్యాతిని గాంచినది (18). శివుడు అనుగ్రహించిన ఆ శుభచక్రము నన్ను సంహరింప నిచ్చగించకున్నది. భగవానుడవగు నీవు కోపించి (19) బ్రహ్మాస్త్రము మొదలగు అములతో, బాణములతో నన్ను సంహరించు యత్నమును చేయవచ్చును.

బ్రహ్మోవాచ ।

స తస్య వచనం శ్రుత్వా దృష్ట్వా నిర్వీర్యమానుషమ్ ॥
ససర్జాథ క్రుధా తస్మై సర్వాస్త్రాణి క్రమాద్ధరిః ।
చక్రుర్దేవాస్తతస్తస్య విష్ణోస్సాహాయ్య మాదరాత్ ॥
ద్విజేనైకేన సంయోద్ధుం ప్రస్తృతస్య విబుద్ధయః ।
చిక్షిపుస్స్వాని స్వాన్యాశు శస్త్రాణ్యస్త్రాణి సర్వతః ॥
దధీ చోపరి వేగేన శక్రాద్యా హరిపాక్షికాః ।
కుశముష్టిమథాదాయ దధీచస్సంస్మరన్ హరమ్ ॥
ససర్జ సర్వదేవేభ్యో వజ్రాస్థి సర్వతో వశీ ।

బ్రహ్మా ఇట్లు పలికెను -

విష్ణువు తన చక్రము యొక్క బోవుటను గాంచి, అతని మాటలను విని కోపించి ఆతనిపై అస్త్రముల నన్నింటినీ క్రమముగా (20) ప్రయోగించెను. అపుడు దేవతలు ఆదరముతో విష్ణువునకు సహాయపడిరి (21). ఒక్క బ్రాహ్మణునితో యుద్ధమునకు తలపడిన మూర్ఖులగు ఇంద్రాది దేవతలు విష్ణువు పక్షమున నిలబడి దధీచునిపై వేగముతో తమ తమ శస్త్రములను, అస్త్రములను శీఘ్రమే ప్రయోగించిరి (22). అపుడు వజ్రము వంటి ఎముకలు గలవాడు, సర్వము తన వశమునందున్న వాడు అగు దధీచుడు శివుని స్మరించుచూ గుప్పెడు దర్భలను తీసుకుని (23) దేవతలందరిపై ప్రయోగించెను.

శంకరస్య ప్రభావాత్తు కుశముష్టిర్మునేర్ద్విజ సా ॥

దివ్యం త్రిశూల మభవత్కాలాగ్ని సదృశం మునే ।

దగ్ధుం దేవాన్ మతిం చక్రే సాయుధం సశిఖం చ తత్ ॥

ప్రజ్వలత్సర్వ తశ్చైవం యుగాంతాగ్న్యధికప్రభమ్ ।

నారాయణేంద్ర ముఖ్యైస్తు దేవైః క్షిప్తాని యాని చ ॥

ఆయుధాని సమస్తాని ప్రణేముస్త్రి శిఖం చ తత్ ।

దేవాశ్చ దుద్రువుస్సర్వే ధ్వస్తవీర్యా దివౌకసః ॥

తస్థౌ తత్ర హరిర్భీతః కేవలం మాయినాం వరః ।

ససర్జ భగవాన్విష్ణు స్స్వదేహాత్పురుషోత్తమః ॥

ఆత్మన స్సదృశాన్ దివ్యాన్ లక్ష లక్షాయుతాన్ గణాన్ ॥

శంకరుని మహిమచే మహర్షి ప్రయోగించిన ఆ దర్భల కట్ట (24) కాలాగ్నివంటి ది దివ్య త్రిశూలమాయెను. ఓ మహర్షీ! మూడు అగ్రములు గల ఆ త్రిశూలము దేవతలను వారి ఆయుధములను దహించుటకు నిశ్చయించుకొనెను (25). శివుని ఆ శూలము ప్రలయకాలాగ్ని కంటే అధికమగు కాంతులను అంతటా విరజిమ్ముచూ మండెను. నారాయణుడు, ఇంద్రుడు మొదలగు దేవతలు ప్రయోగించిన (26) ఆయుధములన్నియూ ఆ త్రిశూలము ముందు మోకరిల్లినవి. నష్టమైన పరాక్రమముగల దేవతలందరు పారిపోయిరి (27). మాయావులలో శ్రేష్ఠుడగు హరి ఒక్కడు మాత్రమే అచట నిలిచియుండెను. పురుషోత్తముడగు ఆ విష్ణుభగవానుడు తన దేహము నుండి (28) తనతో సమానమగు కోట్లాది దివ్య గణములను సృష్టించెను (29).

తే చాపి యుయుధుస్తత్ర వీరా విష్ణు గణాస్తతః ।

మునినైకేన దేవర్షే దధీచేన శివాత్మనా ॥

తతో విష్ణుగణా తాన్వై నియుధ్య బహుశో రణే ।

దదాహ సహసా సర్వాన్ దధీచశ్చైవసత్తమః ॥

తతస్తద్విస్మయార్థాయ దధీచస్య మునేః హరిః ।

విశ్వమూర్తిరభూ ద్భీష్మం మహా మాయా విశారదః ॥

తస్య దేహే హరేస్సాక్షాదపశ్యద్ద్విజసత్తమః ।

దధీచో దేవతా దీనాం జీవానాం చ సహస్రకమ్ ॥

వీరులగు ఆ విష్ణు గణములు కూడా శివస్వరూపుడు ఏకాకియగు దధీచ మహర్షితో అచట యుద్ధమును చేసిరి. ఓ దేవర్షి! (30) అపుడు శివభక్తశేఖరుడగు దధీచుడు ఆ విష్ణుగణములతో పరిపరి విధముల యుద్ధమును చేసి, ఆ తరువాత క్షణములో వారి నందరినీ దహించివేసెను (3 1). అపుడు మహామాయా పండితుడగు విష్ణువు ధధీచుని ఆశ్చర్యచకితుని చేయుట కొరకై విశ్వరూపమును పొందెను (3 2). ద్విజశ్రేష్ఠుడగు దధీచి ఆ విష్ణువు యొక్క దేహములో అసంఖ్యాకులగు దేవతలను, ఇతర జీవులను ప్రత్యక్షముగా చూచెను (33).

భూతానాం కోటయశ్చైవ గణానాం కోటయస్తథా ।
అండానాం కోటయశ్చైవ విశ్వమూర్తె స్తనౌ తదా ॥
దృ ష్ట్వైతదఖిలం తత్ర చ్యావనిస్సుతతం తదా ।
విష్ణుమాహ జగన్నాథం జగత్ సువమజం విభుమ్ ॥

ఆ విశ్వమూర్తి యొక్క దేహములో కోట్లాది భూతములు, కోట్లాది గణములు, మరియు కోట్లాది బ్రహ్మాండములు కానవచ్చెను (34). అపుడు ఆ విశ్వరూపమును చూచిన చ్యవననందనుడు, జగన్నాథుడు జగద్రక్షకుడు, పుట్టుక లేనివాడు, సర్వ వ్యాపియగు విష్ణువుతో నిట్లనెను (35).

దధీచ ఉవాచ ।

మాయాం త్యజ మహాబాహో ప్రతిభాసో విచారతః ।
విజ్ఞాతాని సహస్రాణి దుర్విజ్ఞేయాని మాధవ ॥
మయి పశ్య జగత్సర్వం త్వయా యుక్త మతంద్రితః ।
బ్రహ్మాణం చ తథారుద్రం దివ్యాం దృష్టిం దదామి తే ॥

దధీచుడిట్లు పలికెను –

హే మహాబాహో! మాధవా! మాయను వీడుము. విచారమును చేసినచో ఇది ఆ భాసయని తేలును. తెలియుట మిక్కిలి కష్టమైన వేలాది విషయములను నేను ఎరింగితిని (36). నీవు నాయందు శ్రద్ధగా చూడుము. నీకు దివ్య దృష్టినిచ్చుచున్నాను. నీవు, బ్రహ్మ, రుద్రులతో సహా జగత్తంతయు నీకు కనబడును (37).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా దర్శయామాస స్వతనౌ నిఖిలం మునిః ।
బ్రహ్మాండం చ్యావనిశ్శంభుతేజసా పూర్ణ దేహకః ॥
ప్రోవాచ విష్ణుం దేవేశం దధీచశ్శైవసత్తమః ।
సంస్మరన్ శంకరం చిత్తే విహసన్ విభయస్సుధీః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఇట్లు పలికి చ్యవన పుత్రుడగు ఆ ముని శంభుని తేజస్సుచే పూర్ణ విరాడ్దేహమును స్వీకరించినవాడై తన దేహమునందు నిఖిల బ్రహ్మాండములను ప్రదర్శించెను (38). శివ భక్తాగ్రగణ్యుడు, భయము లేనివాడు, విద్వాంసుడు అగు దధీచి మనస్సులో శంకరుని స్మరిస్తూ చిరునవ్వుతో దేవేశుడగు విష్ణువునుద్దేశించి ఇట్లు పలికెను (39).

దధీచ ఉవాచ।

మాయయా త్వనయా కిం వా మంత్రశక్త్యాథ వా హరే ।

త్యక్త్వా మాయామిమాం తస్మా ద్యోద్ధుమర్హసి యత్నతః ॥

దధీచుడు ఇట్లు పలికెను -

హే విష్ణో! ఈ మాయతో గాని మంత్రశక్తితో గాని పని లేదు. నీవు ప్రయత్న పూర్వకముగా యుద్ధమును చేయుము. ఈ మాయను విడిచిపెట్టుము (40).

బ్రహ్మోవాచ ।

దేవాశ్చ దుద్రువుర్భూయో దేవం నారాయణం చ తమ్ ।

యోద్ధుకామాశ్చ మునినా దధీచేన ప్రతాపినా ॥

ఏతచ్ఛ్రుత్వా మునేస్తస్య వచనం నిర్భయస్తదా ।

శంభుతేజోమయం విష్ణుశ్చుకోపాతీవ తం మునిమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దేవతలు ప్రతాపశీలియగు దధీచునితో మరల యుద్ధమును చేయగోరి ఆ నారాయణ దేవుని వేగముగా సమీపించిరి (41). ఆ మహర్షి యొక్క మాటలను విని విష్ణువు శంభుతేజముతో నిండియున్న ఆ మహర్షిపై మిక్కిలి కోపించెను. అయిననూ ఆయన భయము లేకుండనుండెను (42).

ఏతస్మిన్నంతరే తత్రా గమన్మత్సంగతః క్షువః ।

అవారయం తం నిశ్చేష్టం పద్మనాభం హరిం సురాన్ ॥

నిశమ్య వచనం మే హి బ్రాహ్మణో న వినిర్జితః ।

జగామ నికటం తస్య ప్రణనామ మునిం హరిః ॥

క్షువో దీనతరో భూత్వా గత్వా తత్ర మునీశ్వరమ్ ।

దధీచ మభివాద్యైవ ప్రార్థయామాస విక్లబః ॥

ఇంతలో అచటకు నేను, నాతో బాటు క్షువుడు చేరుకుంటిమి. పద్మ నాభుడగు విష్ణువును, దేవతలను నేను యుద్ధమును చేయకుండగా వారించితిని (43). ఆ బ్రాహ్మణుని జయింపశక్యముకాదని చెప్పితిని. హరి నా మాటను విని ఆ మహర్షి వద్దకు వెళ్లి నమస్కరించెను (44). క్షువుడు మిక్కిలి దీనుడై దుఃఖియై ఆ దధీచ మహర్షి వద్దకు వెళ్లి నమస్కరించి ఇట్లు ప్రార్థించెను (45).

క్షువ ఉవాచ ।

ప్రసీద మునిశార్దూల శివ భక్త శిరోమణే ।

ప్రసీద పరమేశాన దుర్లక్ష్యో దుర్జ నైస్సహ ॥

క్షువుడిట్లు పలికెను –

ఓ మహర్షీ! శివభక్తాగ్రగణ్యా! దయను చూపుము. ఓ పరమేశ్వర స్వరూపా! ప్రసన్నుడవు కమ్ము. దుర్జనులు నిన్ను కన్నెత్తియైనా చూడజాలరు (46).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య వచస్తస్య రాజ్ఞ స్సురగణస్య హి ।

అనుజగ్రాహ తం విప్రో దధీచస్తపసాం నిధిః ॥

అథ దృష్ట్వా రమేశాదీన్ క్రోధవిహ్వలితో మునిః ।

హృది స్మృత్వా శివం విష్ణుం శశాప చ సురానపి ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

ఆ రాజు యొక్క ఈ మాటను విని తపోనిధి, వేదవేత్తయగు దధీచుడు ఆ రాజును, మరియు దేవతలనందరినీ అను గ్రహించెను (47). అపుడాయన విష్ణువు మొదలగు వారిని చూచి మిక్కిలి కోపించినవాడై హృదయములో శివుని స్మరించి విష్ణువును, దేవతలను కూడ శపించెను (48).

దధీచ ఉవాచ

రుద్ర కోపాగ్నినా దేవా స్సదేవేంద్రా మునీశ్వరాః ।

ధ్వస్తా భవంతు దేవేన విష్ణునా చ సమం గణైః ॥

దధీచుడిట్లు పలికెను –

దేవతలు, దేవేంద్రుడు, మహర్షులు, విష్ణు దేవుడు, మరియు ఆయన గణములు రుద్రుని కోపమనే అగ్నిచే వినాశమును పొందెదరు గాక!

బ్రహ్మో వాచ ।

ఏవం శప్త్వా సురాన్ ప్రేక్ష్య క్షువమాహ తతో మునిః ।

దేవైశ్చ పూజ్యో రాజేంద్ర నృపైశ్చైవ ద్విజోత్తమః ॥

బ్రాహ్మణా ఏవ రాజేంద్ర బలినః ప్రభవిష్ణవః ।

ఇత్యుక్త్వా స స్ఫుటం విప్రః ప్రవివేశ నిజాశ్రమమ్ ॥

దధీచ మభివంద్యైవ క్షువో నిజగృహం గతః ।

విష్ణుర్జగామ స్వం లోకం సురైస్సహ యథాగతమ్ ॥

తదేవం తీర్థ మభవత్ స్థానేశ్వర ఇతి స్మృతమ్ ।

స్థానేశ్వరమను ప్రాప్య శివసాయుజ్యమాప్నుయాత్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఇట్లు దేవతలను శపించి, మహర్షి తరువాత క్షువుని చూచి అతనితో నిట్లనెను. ఓ రాజేంద్రా! బ్రాహ్మణోత్తముని దేవతలు, రాజులు కూడ పూజించవలెను (50). ఓ రాజశ్రేష్ఠ! బ్రాహ్మణులే బలవంతులు, సమర్థులు. ఇట్లు స్పష్టముగా చెప్పి ఆ మహర్షి తన ఆశ్రమమును ప్రవేశించెను (51). క్షువుడు దధీచునకు నమస్కరించి తన గృహమునకు వెళ్లెను. విష్ణువు దేవతలతో గూడి వచ్చిన దారిన తన లోకమునకు వెళ్లెను (5 2). ఆ స్థానము స్థానేశ్వరమను పేర పుణ్యక్షేత్రము ఆయెను. స్థానేశ్వరమును చేరి దర్శించిన వారు శివసాయుజ్యమును పొందెదరు (53).

కథితస్తవ సంక్షేపాద్వాదః క్షువదధీచయోః ।

నృపాప్తశాపయోస్తాత బ్రహ్మ విష్ణ్వోశ్శివం వినా ॥

య ఇదం కీర్తయేన్నిత్యం వాదం క్షువదధీచయోః ।

జిత్వాపమృత్యుం దేహాంతే బ్రహ్మలోకం ప్రయాతి సః ॥

రణే యః కీర్తయిత్వేదం ప్రవిశేత్తస్య సర్వదా ।

మృత్యు భీతిర్భవేన్నైవ విజయీ చ భవిష్యతి ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే విష్ణు దధీచ యుద్ధవర్ణనం నామ నవత్రింశోఽధ్యాయః॥

ఓ కుమారా! నీకు క్షువ దధీచుల వివాదమును, త్రిమూర్తులలో శివుడు తక్క మి◌ిగిలిన ఇద్దరు అనగా బ్రహ్మ విష్ణువులు పొందిన శాపములను గూర్చి సంక్షేపముగా చెప్పితిని (54). ఈ క్షువ దధీచ వివాదమును నిత్యము కీర్తించు మానవుడు అపమృత్యువును జయించి, దేహమును వీడిన తరువాత బ్రహ్మలోకమును పొందును (55). ఎవరైతే దీనిని కీర్తించి, తరువాత యుద్ధమునకు బయలు దేరునో, వానికి మృత్యు భయము ఉండనే ఉండదు. మరియు ఆతడు విజయమును పొందగలడు (56).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీఖండలో విష్ణు దధీచి యుద్ధవర్ణనమనే ముప్పది తొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

40 - శివదర్శనము

నారద ఉవాచ

విధే విధే మహాప్రాజ్ఞ శైవతత్త్వ ప్రదర్శక ।
శ్రావితా రమణీప్రాయా శివలీలా మహాద్భుత ॥
వీరేణ వీరభద్రేణ దక్షయజ్ఞం వినాశ్య వై ।
కైలాసా ద్రౌ గతే తాత కిమభూత్తద్వదాధునా ॥

నారదుడిట్లు పలికెను -

హే విధీ! నీవు శివతత్త్వమును ప్రదర్శించే మహాప్రాజ్ఞుడవు. మిక్కిలి మనోరంజకము, మహాద్భుతమునగు శివలీలను వినిపించితివి (1). వీరుడగు వీరభద్రుడు దక్ష యజ్ఞమును ధ్వంసము చేసి, కైలాస పర్వతమునకు వెళ్లినాడు గదా! ఓ తండ్రీ! తరువాత ఏమైనదో ఇప్పుడు చెప్పుము (2).

బ్రహ్మో వాచ॥

అథ దేవగణాస్సర్వే మునయశ్చ పరాజితాః ।
రుద్రానీకై ర్విభిన్నాంగా మమ లోకం యయుస్తదా ॥
స్వయంభువే నమస్కృత్య మహ్యం సంస్తూయ భూరిశః ।
తత్య స్వక్లేశం విశేషేణ కార్త్స్న్యేనైవ న్యవేదయన్ ॥
తదాకర్ణ్య తతోఽహం వై పుత్ర శోకేన పీడితః ।
అచింతయమతివ్యగ్రో దూయమానేన చేతసా ॥
కిం కార్యం కార్యమద్యాశు మయా దేవసుఖావహమ్ ।
యేన జీవతు దక్షోఽసౌ మఖః పూర్ణో భవేత్సురః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

అపుడు సర్వదేవగణములు, మరియు మునులు పరాజితులై, రుద్రుని సేనలచే చి◌ీతకకొట్టబడిన అవయవములు గలవారై నా లోకమునకు వచ్చిరి (3). స్వయంభువుడనగు నాకు సమస్కరించి పరిపరి విధముల స్తుతించి తమకు కలిగిన ఆపత్తును సమగ్రముగా నివేదించిరి (4). పుత్ర శోకముచే పీడితుడనై మిక్కిలి ఆదుర్దాతో దుఃఖముతో నిండిన మనస్సు గల నేను వారి మాటలను విని ఆలోచించితిని (5). ఇపుడు దేవతలకు సుఖము కలుగుటకై నేను చేయదగిన కర్తవ్యమేమి? దక్షుడు మరల బ్రతికి ఈ యజ్ఞము పూర్తియగు ఉపాయమేది? (6)

ఏవం విచార్య బహుధా నాలభం శమహం మునే ।
విష్ణుం తదా స్మరన్ భక్త్యా జ్ఞానమాప్తం తదోచితమ్ ॥
అథ దేవైశ్చ మునిభి ర్విష్ణోర్లో కమహం గతః ।
నత్వా నుత్వా చ వివిధైస్స్త వైర్దుః ఖం న్యవేదయమ్ ॥
యథాధ్వరః ప్రపూర్ణస్స్యాద్దేవ యజ్ఞకరశ్చ సః ।
సుఖినస్స్యుస్సు రాస్సర్వే మునయశ్చ తథా కురు ॥
దేవ దేవ రమానాథ విష్ణో దేవసుఖావహ ।
వయం త్వచ్ఛరణం ప్రాప్తా స్సదేవమునయో ధ్రువమ్ ॥
ఇత్యాకర్ణ్య వచో మే హి బ్రహ్మణస్స రమేశ్వరః ।
ప్రత్యువాచ శివం స్మృత్వా శివాత్మా దీన మానసః ॥

ఓ మహర్షీ! ఇట్లు నేను పరిపరి విధముల ఆలోచించితిని. కాని నాకు మనశ్శాంతి లభించలేదు. అపుడు భక్తితో విష్ణువును స్మరించగా, ఆ సమయమునకు తగిన జ్ఞానము కలిగినది (7). అపుడు దేవతలతో మరియు మునులతో గూడి నేను విష్ణులోకమునకు వెళ్లి నమస్కరించి వివిధ స్తోత్రములతో స్తుతించి మా దుఃఖమును విన్నవించితిని (8). హే దేవా! ఈ యజ్ఞము పూర్ణమై ఆ యజమాని, సర్వ దేవతలు మరియు మునులు సుఖమును పొందు ఉపాయమును చేయుము (9). దేవదేవా! లక్ష్మీపతీ! విష్ణో! నీవు దేవతలకు సుఖము నిచ్చువాడవు. దేవతలతో మునులతో గూడి మేము నిన్ను నిశ్చయముగా శరణు పొందియున్నాము (10). బ్రహ్మనగు నా ఈ మాటను విని శివస్వరూపుడగు ఆ లక్ష్మీపతి దైన్యముతో గూడిన మనస్సు గలవాడై శివుని స్మరించి ఇట్లు బదులిడెను (11).

విష్ణు రువాచ ।

తేజీయసి న సా భూతా కృతా గసి బు భూషతామ్ ।
తత్ర క్షేమాయ బహుధా బుభూషా హి కృతా గసామ్ ॥
కృతపాపాస్సు రాస్సర్వే శివే హి పరమేశ్వరే ।
పరాదదుర్యజ్ఞ భాగం తస్య శంభోర్విధే యతః ॥
ప్రసాదయధ్వం సర్వే హి యూయం శుద్ధేన చేతసా ।
అథా పరప్రసాదం తం గృహీతాం ఘ్రియుగం శివమ్ ॥
యస్మిన్ ప్రకుపితే దేవే వినశ్యత్య ఖిలం జగత్ ।
సలో కపాలయజ్ఞస్య శాసనాజ్జీవితం ధ్రుతమ్ ॥

విష్ణువు ఇట్లు పలికెను -

ఉన్నతిని గోరువారు తేజశ్శాలియగు వ్యక్తి విషయములో అపరాధమును చేయుట తగదు. అట్లు అపరాధమును చేయువారికి క్షేమము కలుగదు. వారి కోరిక నెరవేరదు (12). దేవతలందరు పరమేశ్వరుడగు శివుని యందు అపరాధమును చేసిరి. ఓ విధీ! మీరు శంభునకు యజ్ఞ భాగము నీయకుండిరి (13). మీరందరు గొప్ప ప్రసాద బుద్ధిగల ఆ శివుని కాళ్లను పట్టుకొని శుద్ధమగు మనస్సుతో ప్రసన్నుని చేయుడు (14). ఆ దేవుడు కోపించినచో సమస్త జగత్తు నశించును. ఆయన శాసించినచో లోకపాలకుల జీవితము వెంటనే సమాప్తమగును. యజ్ఞము ధ్వస్తమగును (15).

తమాశు దేవం ప్రియయా విహీనం చ దురుక్తిభిః ।
క్షమాపయధ్వం హృద్విద్ధం దక్షేణ సుదురాత్మనా ॥
అయమేవ మహోపాయస్తచ్ఛాంత్యై కేవలం విధే ।
శంభోస్సంతుష్టయే మన్యే సత్యమేవోదితం మయా ॥
నాహం న త్వం సురాశ్చాన్యే మునయోఽపి తనూభృతః ।
యస్య తత్త్వం ప్రమాణం చ న విదుర్బలవీర్యయోః ॥
ఆత్మతంత్రస్య తస్యాపి పరస్య పరమాత్మనః ।
క ఉపాయం విధిత్సేద్వై పరం మూఢం విరోధినమ్ ॥
చలిష్యేఽహమపి బ్రహ్మన్ సర్వైస్సార్ధం శివాలయమ్ ।
క్షమాపయామి గిరిశం కృతాగశ్చ శివే ధ్రువమ్ ॥

మిక్కిలి దుష్టుడగు దక్షునిచే తప్పు మాటలను పలికి ఆయన హృదయము గాయపరుచబడినది. ప్రియురాలి తోడు లేని ఆ దేవుని వెంటనే క్షమార్పణను కోరుడు (16). ఓ బ్రహ్మా! శంభుడు శాంతించి సంతసించుటకు ఇదియే ఏకైకమగు గొప్ప ఉపాయమని నేను తలంచెదను. నేను సత్యమునే పలుకుచున్నాను (17). నేను గాని, నీవు గాని, ఇతర దేవతలు గాని, మునులు గాని, ఇతర ప్రాణులుగాని ఆయన తత్త్వమును, ఆయన బల పరాక్రమముల సీమలను ఎరుంగ జాలరు(18). స్వతంత్రుడు, పరుడు, పరమాత్మయగు ఆ శివునకు విరోధియగు పరమ మూర్ఖునకు ఉపాయమును ఎవరు చెప్పనిచ్ఛగించెదరు? (19) ఓ బ్రహ్మా! నేను కూడ మీ అందరితో గూడి శివుని ధామమునకు వచ్చెదను. నేను కూడ శివుని యందు నిశ్చితముగా అపరాధమును చేసితిని. ఇపుడు క్షమార్పణను చెప్పెదను (20).

బ్రహ్మోవాచ ।

ఇష్టమాదిశ్య విష్ణుర్మాం బ్రహ్మాణం సామరాదికమ్ ।
సార్ధం దేవైర్మతిం చక్రే తద్గిరౌ గమనాయ సః ॥
యయౌ స్వధిష్ణ్య నిలయం శివస్యాద్రి వరం శుభమ్ ।
కైలాసం సామరముని ప్రజేశాదియుతో హరిః ॥
అతి ప్రియం ప్రభోర్నిత్యం సుజుష్టం కిం నరాదిభిః ।
నరేతరై రప్సరోభి ర్యోగసిద్ధైర్మహోన్నతమ్ ॥
నానామణిమయై శృంగై శ్శోభమానం సమంతతః ।
నానా ధాతు విచిత్రం వై నానా ద్రుమలతా కులమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

విష్ణువు దేవతలు మొదలగు వారితో గూడియున్న బ్రహ్మను (నన్ను) ఇట్లు ఆదేశించి, దేవతలతో గూడి శివుని పర్వతమునకు వెళ్లవలెనని నిశ్చయించుకొనెను (21). విష్ణువు దేవతలతో మునులతో దిక్పాలకులతో ఇతరులతో గూడి తన ధామము నుండి బయలుదేరి మంగళకరము, శివుడు నివసించు పర్వత రాజము అగు కైలాసమునకు వెళ్లెను (22). కైలాసము శివ ప్రభునకు మిక్కిలి ప్రియమైనది, కింనరులు మొదలగు వారిచే సేవింపబడునది, అప్సరసలు మొదలగు దేవతా స్త్రీ లచే మరియు యోగసిద్ధులచే సేవింపడునది, మిక్కిలి ఎత్తైనది (23), అంతటా మణులు పొదిగిన అనేక శిఖరములతో ఒప్పారునది, అనేక ధాతువులతో రంగు రంగుల సానువులు గలది, అనేక విధముల చెట్లతో లతలతో దట్టముగా నిండియున్నది (24).

నానామృగ గణాకీర్ణం నానాపక్షి సమన్వితమ్ ।
నానాజల ప్రస్రవణై రమరై స్సిద్ధయోషితామ్ ॥
రమణైర్విహరంతీనాం నానాకందర సానుషు ।
ద్రుమజాతిభి రన్యా భీ రాజితం రాజత ప్రభమ్ ॥
వ్యా ఘ్రదిభిర్మహాసత్త్వై: నిర్ఘుష్టం క్రూరతోజ్ఘితమ్ ।
సర్వతో భాన్వితం దివ్యం మహావిస్మయ కారకమ్ ॥
పర్యస్తం గంగయా సత్యా స్థాన పుణ్యతరోదయా ।
సర్వపావన సంకర్త్రా విష్ణు పద్యా సునిర్మలమ్ ॥

ఆ కైలాసము అనేక రకముల మృగముల గుంపులతో ఆవరింపబడియున్నది. అచట వివిధ రకముల పక్షులు ఉండెను. అనేక కొండకాలువలతో కూడియున్నది. దేవతాస్త్రీ లు ప్రియులగు సురులతో గూడి వివిధ గుహలయందు (25) పర్వత సానువులయందు విహరించుచుండిరి. ఆ పర్వతము వెండి వలె కాంతులీనెను. అనేక వృక్ష జాతులతో ప్రకాశించెను. (26). క్రౌర్యమును

పీడిన వ్యాఘ్రము మొదలగు మహామృగములు అచట తిరుగాడుచుండెను. సమస్త శోభలతో గూడిన ఆ దివ్య పర్వతము గొప్ప అచ్చెరువును కలిగించుచుండెను (27). స్థానమహిమచే మరింత పుణ్యమగు ఉదకములు గలది, సర్వులను పావనము చేయునది, విష్ణు పాదముల నుండి పుట్టినది, పవిత్రమైనది అగు గంగచే చుట్టువారబడియున్న ఆ పర్వతము నిర్మలముగ నుండెను (28).

ఏవం విధం గిరిం దృష్ట్వా కైలాసాఖ్యం శివప్రియమ్ ।
యయుస్తే విస్మయం దేవా విష్ణ్వాద్యాస్సమునీశ్వరాః ॥
తత్సమీపేఽలకాం రమ్యాం దదృశుర్నామ తే పురీమ్ ।
కుబేరస్య మహాదివ్యాం రుద్రమిత్రస్య నిర్జరాః ॥
వనం సౌగంధికం చాపి దదృశుస్తత్సమీపతః ।
సర్వద్రుమాన్వితం దివ్యం యత్ర తన్నాదమద్భుతమ్ ॥
తద్బాహ్యతస్తస్య దివ్యే సరితావతిపావనే ।
నందా చాలకనందా చ దర్శనాత్పాపహారికే ॥

శివునకు ప్రియమైన, కైలాసమని పేరు గాంచిన ఇట్టి పర్వతమును చూచి విష్ణువు మొదలగు దేవతలు మరియు మహర్షులు అచ్చెరువు నందిరి (29). ఆ దేవతలు దాని సమీపము నందు శివమిత్రుడగు కుబేరుని అత్యంత దివ్యమైన, అలకయను పేర ప్రఖ్యాతి గాంచిన సుందరమగు పురమును చూచిరి (30). దాని సమీపములో సర్వ విధముల వృక్షములతో కూడిన సౌగంధికమను దివ్యవనమును చూచిరి. ఆ వనములోని పక్షుల ధ్వనులు అద్భుతముగ నుండెను (31). దానికి కొద్ది దూరములో దివ్యములు, మిక్కిలి పవిత్రమైనవి, దర్శన మాత్రముచే పాపములను పోగొట్టునవి అగు నంద, అలకనంద అనే రెండు సరస్సులు గలవు (32).

పపుస్సు రస్త్రీ యో నిత్యమవగాహ్యా స్వలోకతః ।
విగాహ్య పుంజస్తాస్తత్ర క్రీడంతి రతి కర్శితాః ॥
హిత్వా యక్షేశ్వరపురీం వనం సౌగంధికం చ యత్ ।
గచ్ఛంతస్తే సురా ఆరాద్దదృశుశ్శాంకరం వటమ్ ॥
పర్యక్ కృతాచలచ్ఛాయం పాదోన విటపాయితమ్ ।
శతయోజన కోత్సేధం నిర్నీడం తాపవర్జితమ్ ॥
హాపుణ్యవతాం దృశ్యం సురమ్యం చాతిపావనమ్ ।
శంభుయోగస్థలం దివ్యం యోగిసేవ్యం మహోత్తమమ్ ॥

దేవతాస్త్రీలు ప్రతిదినము తమ లోకమునుండి అచటకు వచ్చి వాటిలోని నీటిని త్రాగెదరు. మన్మథ పీడితులగు వారలు తమ ప్రియులతో కలిసి వాటి యందు జలక్రీడలాడెదరు (33). కుబేరుని నగరమును, సౌగంధిక వనమును దాటి ఆ దేవతలు కొద్ది దూరము వెళ్లి శంకరుని మర్రి చెట్టును చూచిరి (34). దాని ఊడలన్నియు వేర్వేరు వృక్షములా అన్నట్లున్నవి. అది బహువిస్తారమగు

తొలగిపోని నీడను ఇచ్చుచుండెను. దాని క్రింద చల్లగా నుండెను. అది వంద యోజనముల ఎత్తుండెను. దాని యందు పక్షుల గూళ్లు లేకుండెను (35). ఆ స్థలములో శంభుడు తపస్సును చేసెను. ఆ దివ్య స్థలము మహాపుణ్యాత్ములకు మాత్రమే చూడనగును. ఆ సుందర స్థలము పరమ పావనమైనది. మహోత్తమమగు ఆ స్థలమును యోగులు సేవించెదరు (36).

ముముక్షు శరణే తస్మిన్ మహాయోగమయే వటే ।

ఆసీనం దదృశుస్సర్వే శివం విష్ణ్వాదయస్సురాః ॥

విధి పుత్త్రైర్మహాసిద్ధై శ్శివభక్తిరతైస్సదా ।

ఉపాస్యమానం సుముదా శాంతై స్సంశాంత విగ్రహైః ॥

తథా సఖ్యా కుబేరేణ భర్త్రా గుహ్యకరక్షసామ్ ।

సేవ్యమానం విశేషేణ స్వగణైర్జ్ఞాతిభిస్సదా ॥

తాపసా భీష్టసద్రూపం బిభ్రతం పరమేశ్వరమ్ ।

వాత్సల్యా ద్విశ్వసుహృదం భస్మాది సువిరాజితమ్ ॥

ముముక్షువులకు శరణమైనది, మహాయోగాత్మకము అగు ఆ వటవృక్షముపై కూర్చుండియున్న శివుని విష్ణువు మొదలగు దేవతలందరు గాంచిరి (37). మహా సిద్ధులు, సర్వదా శివభక్తి యందు రమించువారు, సుందరమగు దేహములు గలవారు, శాంత మూర్తులు అగు బ్రహ్మపుత్రులు ఆనందముతో శివుని ఉపాసించు చుండిరి (38). యక్ష రాక్షసులకు ప్రభువు, మిత్రుడునగు కుబేరుడు, అతని జ్ఞాతులు, శివుని గణములు ఆ శివుని ప్రత్యేకముగా సర్వదా సేవించుచుండిరి (39). సర్వప్రాణులకు వాత్సల్యమును చూపే మిత్రుడు అగు పరమేశ్వరుడు భస్మము మొదలగు వాటితో ప్రకాశించువాడై తపశ్శాలురకు అభీష్టమగు దివ్య రూపమును ధరించి యుండెను (40).

మునే తుభ్యం ప్రవోచంతం పృచ్ఛతే జ్ఞానముత్తమమ్ ।
కుశాసనే సూపవిష్టం సర్వేషాం శృణ్వతాం సతామ్ ॥
కృత్వోరౌ దక్షిణే సవ్యం చరణం చైవ జానుని ।
బాహు ప్రకోష్ఠాక్షమాలం స్థితం సత్తర్కముద్రయా ॥
ఏవం విధం శివం దృష్ట్వా తదా విష్ణ్వ దయస్సురాః ।
ప్రణ్ణముస్త్వరితం సర్వే కరౌ బద్ధ్వా వినమ్రకాః ॥
ఉపలభ్యాగతం రుద్రో మయా విష్ణుం సతాం గతిః ।
ఉత్థాయ చక్రే శిరసా ఖివందనమపి ప్రభుః ॥

ఓ మహర్షీ! ఆయన దర్భాసనమునందు గూర్చుండి మహర్షులందరు వినుచుండగా నీవు అడిగిన ప్రశ్నలకు సమాధానముగా ఉత్తమ జ్ఞానమును బోధించుచుండెను (41). ఆయన కుడి తొడపై ఎడమ కాలిని, జానువును ఉంచి, బాహువుల నుండి ముంజేతుల నుండి వ్రేలాడుచున్న రుద్రాక్ష మాలలు గలవాడై జ్ఞానముద్రతో కూర్చుండెను (42). అపుడు ఇట్టి శివుని చూచి విష్ణువు మొదలగు దేవతలందరు వినయముతో చేతులు కట్టుకొని శీఘ్రముగా నమస్కరించిరి (43). సత్పురుషులకు గతియగు రుద్రప్రభుడు అచటకు వచ్చిన నన్ను విష్ణువును చూచి లేచి శిరస్సుతో అభివాదమును కూడ చేసెను (44).

వందితాంఘ్రి స్తదా సర్వైర్దివ్యైర్విష్ణ్వాదిభిశ్శివః ।
ననామాథ యథా విష్ణుః కశ్యపం లో కసద్గతిః ॥
సురసిద్ధ గణాధీశ మహర్షి సునమస్కృతమ్ ।
సమువా చ సురైర్విష్ణుః కృతసన్నతి మాదరాత్ ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే శివదర్శన వర్ణనం నామ చత్వారింశోఽధ్యాయః.

విష్ణువు మొదలగు దేవతలందరిచే నమస్కరింపబడిన పాదములు గల శివుడు, లోకములకు సద్గతినిచ్చు విష్ణువు కశ్యప ప్రజాపతికి నమస్కరించిన తీరున, మాకు నమస్కరించెను (45). దేవతలు, సిద్ధులు, గణా ధీశులు మరియు మహర్షులచే సాదరముగా నమస్కరింపబడిన శివుని ఉద్దేశించి విష్ణువు దేవతలతో గూడి ఇట్లు పలికెను (46).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహిత యందు సతీఖండములో శివదర్శన వర్ణనమనే నలుబది యవ అధ్యాయము ముగిసినది (40).

41 – దేవతలు శివుని స్తుతించుట

విష్ణ్వాదయ ఊచుః ।

దేవదేవ మహాదేవ లౌకికాచార కృత్ప్రభో ।
బ్రహ్మ త్వామీశ్వరం శంభుం జానీమః కృపయా తవ ॥
కిం మోహయసి నస్తాత మాయయా పరయా తవ ।
దుర్జ్ఞే యయా సదా పుంసాం మోహిన్యా పరమేశ్వర ॥
ప్రకృతేః పురుషస్యాపి జగతో యోని బీజయో: ।
పరబ్రహ్మ పరస్త్వం చ మనోవాచామగో చరః ॥
త్వమేవ విశ్వం సృజసి పాస్యత్సి నిజతం త్రతః ।
స్వరూపాం శివశక్తిం హి క్రీడన్నూర్ణపటో యథా ॥

విష్ణువు మొదలగు దేవతలు ఇట్లు పలికిరి –

దేవదేవా! మహాదేవా! హే ప్రభో! నీవు పరబ్రహ్మ అగు శంభుడవని నీ కృపచే ఎరుంగుంగుదుము (1). తండ్రీ! పరమేశ్వరా! మానవులను మోహింప చేయునది, తెలియ శక్యము కానిది, సర్వోత్కృష్ట మైనది అగు నీ మాయచే మమ్ములను ఏల మోహింప జేయుచున్నావు? (2) జగత్తునకు యోని అగు ప్రకృతి కంటే, బీజమగు పురుషుని కంటే ఉత్కృష్టము అగు పరబ్రహ్మ నీవు. నీవు మనస్సునకు, వాక్కునకు అందవు (3). నీవు స్వేచ్ఛచే నీ స్వరూపమైన శివ శక్తిని వశము చేసుకొని, సాలెపురుగు గూటిని వలె, ఈ జగత్తును సృష్టించి పాలించి లయము చేయుచున్నావు. ఇది నీ లీల (4).

త్వమేవ క్రతుమీశాన ససర్జథ దయాపరః ।
దక్షిణా సూత్రేణ విభో సదా త్రయ్యభిపత్తయే ॥
త్వయైవ లోకేఽవసితాస్సేతవో యాన్ ధృతవ్రతాః ।
శుద్ధాన్ శ్రద్ధధతే విప్రా వేదమార్గ విచక్షణాః ॥
కర్తస్త్వం మంగలానాం హి స్వపరం తు ముఖే విభో ।
అమంగలానాం చ హితం మిశ్రం వాథ విపర్యయమ్ ॥
సర్వకర్మఫలానాం హి సదా దాతా త్వమేవ హి ।
సర్వే హి ప్రోక్తా హి యశస్తత్కృతిస్త్వం శ్రుతి శ్రుతః ॥

ఓ ఈశ్వరా! దయానిధివగు నీవే యజ్ఞమును సృష్టించితివి. ఋగ్యజుస్సామ రూపము అగు వేదమును లోకములో ప్రవర్తింపజేయుటకై సృష్టింపబడిన ఆ యజ్ఞమును దక్షిణయను సూత్రముతో దృఢము చేసితివి (5). స్వీకరింపబడిన వ్రతము గలవారు, వేదమార్గములో నిష్ణాతులునగు వేదవేత్తలు లోకమునందు నీ చేతనే నిర్మింపబడిన శుద్ధములగు ధార్మిక నియమములను శ్రద్ధతో ఆచరించుచున్నారు (6). మంగలములను గాని, అమంగళ కర్మలను గాని ఆచరించువారికి నీవు స్వపర భేదము లేకుండగా హితకరములగు ఫలములను, అహిత ఫలములను, మరియు మిశ్రమ ఫలములను కర్మానురూపముగా ఇచ్చెదవు

(7). ప్రాణులకు కర్మ ఫలముల నన్నిటినీ ఇచ్చే దాతవు నీవే. సర్వమానవులు చేయు కీర్తి గానములన్నియు ఆయా వ్యక్తులకు గాక నీకు మాత్రమే చెందునని వేదములు ఉద్ఘాటించుచున్నవి (8).

పృథగ్ధియః కర్మదృశోఽరుం తుదాశ్చ దురాశయాః ।

వితుదంతి పరాన్ మూఢా దురుక్తైర్మత్సరాన్వితాః ॥

తేషాం దైవవధానాం భో భూయస్స్యాచ్చ వధో విభో।

భగవన్పరమేశాన కృపాం కురు పరప్రభో ॥

నమో రుద్రాయ శాంతాయ బ్రహ్మణే పరమాత్మనే ।

కపర్దినే మహేశాయ జ్యోత్స్నాయ మహతే నమః ॥

త్వం హి విశ్వసృజాం స్రష్టా ధాతా త్వం ప్రపితామహః ।

త్రిగుణాత్మా నిర్గుణశ్చ ప్రకృతేః పురుషాత్పరః ॥

నమస్తే నీలకంఠాయ వేధసే పరమాత్మనే ।

విశ్వాయ విశ్వబీజాయ జగదానంద హేతవే ॥

వేర్పాటు బుద్ధి గలవారు, దుర్బుద్ధి గలవారు, అసూయతో నిండినవారు, ఇతరుల మనస్సును గాయపరచువారు, కేవల కర్మఠులు అగు మూర్ఖులు పరుష వచనములతో ఇతరులను బాధించెదరు (9). హే విభో! అట్టి దైవద్రోహుల ఆగడములు మితిమీరినపుడు వారిని సంహరించ వలసినదే. కాని హే భగవన్! పరమేశ్వరా! పరమాత్మా! ప్రభూ! దయను చూపుము (10). శాంతుడు, పరబ్రహ్మ, పరమాత్మ, జటాజూటధారి, మహేశ్వరుడు, మహా జ్యోతి స్వరూపుడునగు రుద్రునకు నమస్కారము (11). జగత్తును సృష్టించు ప్రజాపతులను నీవే సృజించితివి. సృష్టికర్తవు నీవే. సృష్టికర్తకు తండ్రివి నీవే. త్రిగుణ స్వరూపుడవు నీవే. నిర్గుణుడవు నీవే. నీవు ప్రకృతికంటె పురుషుని కంటె ఉత్కృష్టమైన వాడవు (12). నల్లని కంఠము గలవాడు, జగత్సృష్టి కర్త, పరమాత్మ, జగత్స్వరూపుడు, జగత్తునకు బీజమైనవాడు, జగత్తునకు ఆనందమును కలిగించువాడు అగు నీ కొరకు నమస్కారము (13).

ఓంకారస్త్వం వషట్ కార స్సర్వారంభ ప్రవర్తకః ।

హంతకార స్స్వధాకారో హవ్య కవ్యాన్న భుక్ సదా ॥

కృతః కథం యజ్ఞ భంగస్త్వయా ధర్మ పరాయణ ॥

బ్రహ్మణ్యస్త్వం మహాదేవ కథం యజ్ఞహనో విభో ॥

బ్రాహ్మణానాం గవాం చైవ ధర్మస్య ప్రతిపాలకః ।

శరణ్యోఽసి సదానంత్య స్సర్వేషాం ప్రాణినాం ప్రభో ॥

నమస్తే భగవన్ రుద్ర భాస్కరామిత తేజసే ।

నమో భవాయ దేవాయ రసాయాంబు మయాయ తే ॥

ఓం, వషట్, హంత, స్వధా అను యజ్ఞోపయోగి వేదశబ్దములు నీ స్వరూపమే. సర్వక్రతువులను ప్రవర్తిల్ల జేయువాడవు నీవే. హవ్యము (దేవతలకు అర్పింపబడిన అన్నము) ను, కవ్యము (పితురుల కర్పింపబడిన అన్నము)ను భుజించునది నీవే (14). ధర్మపరాయణుడవగు నీవు యజ్ఞమును ఎట్లు భంగపరచ గల్గితివి? ఓ మహాదేవా! వేదస్వరూపుడవగు నీవు యజ్ఞమును ఎట్లు ధ్వంసమొనర్చితివి? హే విభో! (15) బ్రాహ్మణులను, గోవులను, మరియు ధర్మమును రక్షించునది నీవే. హే ప్రభో! సత్స్వరూపుడు, అనంతుడు అగు నీవు సర్వ ప్రాణులకు శరణు పొంద దగినవాడవు (16). హే భగవన్! రుద్రా! సూర్యుని కంటె అధికమగు తేజస్సు గలవాడు, జగద్రూపుడు, ప్రకాశ స్వరూపుడు, జలములలోని రసతన్మాత్ర స్వరూపుడు నగు నీ కొరకు నమస్కారము (17),

శర్వాయ క్షితిరూపాయ సదా సురభిణే నమః ।
రుద్రాయాగ్ని స్వరూపాయ మహాతేజస్వినే నమః ॥
ఈశాయ వాయవే తుభ్యం సంస్పర్శాయ నమో నమః ।
పశూనాం పతయే తుభ్యం యజమానాయ వేధసే ॥
భీమాయ వ్యోమరూపాయ శబ్ద మాత్రాయ తే నమః ।
మహా దేవాయ సోమాయ ప్రవృత్తాయ నమోఽస్తు తే ॥
ఉగ్రాయ సూర్యరూపాయ నమస్తే కర్మయోగినే ।
నమస్తే కాలకాలాయ నమస్తే రుద్ర మన్యవే ॥

గంధము నిత్య గుణముగా గల పృథివి స్వరూపమైన శర్వునకు నమస్కారము. మహాతేజశ్శాలి, అగ్ని స్వరూపుడు అగు రుద్రునకు నమస్కారము (18). హే ఈశా! స్పర్శ గుణము గల వాయువు నీ స్వరూపము. నీకు అనేక నమస్కారములు. సర్వప్రాణులకు ప్రభువు, యజమాన స్వరూపుడు, సృష్టికర్త అగు నీకు నమస్కారము(19). శబ్దగుణకమగు ఆకాశము స్వరూపముగా గల భీమునకు నమస్కారము. ఉమాదేవితో గూడి జగత్తును రక్షించే మహాదేవుడవగు నీకు నమస్కారము (20). భయంకరమైనవాడు, సూర్య రూపుడు, కర్మయోగి అగు నీకు నమస్కారము. మృత్యువునకు మృత్యువు అగు నీకు నమస్కారము. హే రుద్రా! నీ కోపమునకు నమస్కారము (21).

నమశ్శివాయ భీమాయ శంకరాయ శివాయ తే ।
ఉగ్రోఽసి సర్వభూతానాం నియంతా యచ్ఛివోఽసి నః ॥
మయస్కరాయ విశ్వాయ బ్రహ్మణే హ్యార్తి నాశినే ।
అంబికాపతయే తుభ్యముమాయాః పతయే నమః ॥
శర్వాయ సర్వరూపాయ పురుషాయ పరాత్మనే ।
సదసద్వ్యక్తి హీనాయ మహతః కారణాయ తే ॥
జాతాయ బహుధా లోకే ప్రభూతాయ నమో నమః ।
నీలాయ నీలరుద్రాయ కద్రుద్రాయ ప్రచేతసే ॥
మీఢుష్టమాయ దేవాయ శిపివిష్టాయ తే నమః ।
మహీయసే నమస్తుభ్యం హంత్రే దేవారిణాం సదా ॥

మంగళ స్వరూపుడు, భయంకరా కారుడు, శుభకరుడు అగు నీకు నమస్కారము. నీవు ఉగ్రుడవు, సర్వప్రాణులకు అధీశ్వరుడవు, మాకు మంగలముల నిచ్చువాడవు (22). కళ్యాణ కరుడు, సర్వజగద్రూపుడు, పరబ్రహ్మ, ఆపదలను గట్టెక్కించువాడు, ఉమాపతి అగు నీకు నమస్కారము(23). ఈశ్వరుడు (హింసకుడు), సర్వజగద్రూపుడు, దేహమునందు ఆత్మరూపముగా నుండువాడు, పరమాత్మ, కారణ కార్య భావమునకు అతీతుడు, మహత్తునకు కారణమైనవాడు అగు నీకొరకు నమస్కారము (24). లోకములో అనేక రూపములుగా పుట్టి విస్తరించినవాడు, కంఠమునందు నీలవర్ణము గలవాడు, ప్రశంసనీయుడు, ప్రకృష్ట జ్ఞానసమేతుడు అగు రుద్రునకు అనేక నమస్కారములు (25). భక్తులకు కోర్కెలను వర్షించువాడు, ప్రకాశ స్వరూపుడు, జ్ఞానఘనుడు, పరబ్రహ్మ, దేవశత్రువులను సదా సంహరించువాడు అగు నీకు నమస్కారము (26).

తారాయ చ సుతారాయ తరుణాయ సుతేజసే ।
హరికేశాయ దేవాయ మహేశాయ నమో నమః ॥
దేవానాం శంభవే తుభ్యం విభవే పరమాత్మనే ।
పరమాయ నమస్తుభ్యం కాలకంఠాయ తే నమః ॥

ప్రణవ ప్రతిపాద్యుడు, ప్రాణులను తరింపజేయువాడు, నిత్య యువకుడు, గొప్ప తేజశ్శాలి, నల్లని కేశములు గలవాడు, ప్రకాశ స్వరూపుడు అగు మహేశ్వరునకు అనేక నమస్కారములు (27). దేవతలకు మంగళముల నిచ్చువాడు, సర్వవ్యాపి, పరమాత్మ, సర్వోత్కృష్టుడు, నీలకంఠుడు అగు నీకు పునః పునః నమస్కారములు (28).

హిరణ్యాయ పరేశాయ హిరణ్య వపుషే నమః ।

భీమాయ భీమరూపాయ భీమకర్మ రతాయ చ ॥

భస్మ దిగ్ధ శరీరాయ రుద్రాక్షాభరణాయ చ ।

నమో హ్రస్వాయ దీర్ఘాయ వామనాయ నమోఽస్తు తే ॥

దూరే వధాయ తే దేవాగ్రే వధాయ నమో నమః ।

ధన్వినే శూలినే తుభ్యం గదినే హలినే నమః ॥

నానాయుధ ధరాయైవ దైత్యదానవ నాశినే ।

సద్యాయ సద్యరూపాయ సద్యో జాతాయ వై నమః ॥

తేజో మయుడు, తేజోమయమగు దేహము గలవాడు, భయంకరుడు, భయం◌ంకరాకారుడు, భయంకరమగు కర్మలయందభిరుచి గలవాడునగు పరమేశ్వరునకు నమస్కారము (29). భస్మము పూయబడిన శరీరము గలవాడు, రుద్రాక్షలను ఆభరణములుగా ధరించినవాడు, పొట్టివాడు , పొడుగువాడు, వామనావతారుడు అగు నీకు నమస్కారములు (30). ఓ దేవా! దూరముననున్న శత్రువులను, మరియు ఎదుట నున్న శత్రువులను సంహరించువాడు, ధనస్సును శూలమును గదను నాగలిని ధరించినవాడు అగు నీకు అనేక నమస్కారములు (31). అనేక ఆయుధములను ధరించి దైత్య దానవులను సంహరించువాడు, సత్పురుషులకు ఆశ్రయణీయుడు, సత్పురుషులచే ధ్యానింపబడు దివ్యరూపము గలవాడు, స్వయముగా అవ్యక్త స్థితి నుండి వ్యక్త జగత్తుగా ప్రకటమగువాడు అగు నీకు నమస్కారము (31).

తత్పురుషాయ నాథాయ పురాణ పురుషాయ చ ।

పురుషార్థ ప్రదానాయ వ్రతినే పరమేష్ఠినే ॥

వామాయ వామరూపాయ వామనేత్రాయ తే నమః ।

అఘోరాయ పరేశాయ వికటాయ నమో నమః ॥

ఈశానాయ నమస్తుభ్య మీశ్వరాయ నమో నమః ।

బ్రహ్మణే బ్రహ్మరూపాయ నమస్సాక్షాత్పరాత్మనే ॥

ఉగ్రోఽసి సర్వదుష్టానాం నియంతాసి శివోఽసి నః ।

కాలకూటాశినే తుభ్యం దేవాద్యవన కారిణే ॥

తత్త్వమసీత్యాది మహా వాక్యములచే ప్రతిపాదింపబడు ఔపనిషద పురుషుడు, జగన్నాథుడు, సనాతనుడు, పురుషార్థములను ఇచ్చువాడు, వ్రతనిష్ఠుడు, పరమేష్ఠి స్వరూపుడునగు నీకు నమస్కారము (33). సుందరుడు, సుందరాకారుడు, సుందరమగు నేత్రములు గలవాడు, అఘోరుడు మరియు ఘోరుడు, పరమేశ్వరుడు అగు నీకు అనేక నమస్కారములు (34). సర్వ జగన్నియంత, చతుర్ముఖ బ్రహ్మరూపుడు, పరబ్రహ్మ, సాక్షాత్ పరమాత్మ, ఈశానుడు అగు నీకు అనేక నమస్కారములు (35). నీవు ఉగ్రుడవై దుష్టులనందరినీ దండించెదవు మాకు మంగలముల నిచ్చెదవు. కాల కూట

విషమును భక్షించి దేవతలు మొదలగు వారిని రక్షించిన నీకు నమస్కారము (36),

వీరాయ వీరభద్రాయ క్షరద్వీరాయ శూలినే ।
మహా దేవాయ మహతే పశూనాం పతయే నమః ॥
వీరాత్మనే సువిద్యాయ శ్రీ కంఠాయ పినాకినే ।
నమోఽనంతాయ సూక్ష్మాయ నమస్తే మృత్యు మన్యవే ॥
పరాయ పరమేశాయ పరాత్పరతరాయ తే ।
పరాత్పరాయ విభవే నమస్తే విశ్వమూర్తయే ॥
నమో విష్ణుకలత్రాయ విష్ణు క్షేత్రాయ భానవే ।
భైరవాయ శరణ్యాయ త్ర్యంబకాయ విహారిణే ॥

వీరుడు, వీరభద్ర స్వరూపుడు, శత్రువీరులను నశింపజేయువాడు, శూలధారి, మహాత్ముడు, పశు(జీవ)పతి అగు మహాదేవునకు నమస్కారము (37). వీరభద్ర స్వరూపుడు, సర్వవిద్యా ప్రవర్తకుడు, విషకంఠుడు, పినాకమను ధనస్సును ధరించువాడు, అనంతుడు, సూక్ష్మ స్వరూపుడు, మృత్యురూపమగు క్రోధము గలవాడు అగు నీకు నమస్కారము (38). శ్రేష్ఠమగు వాటన్నింటి కంటే శ్రేష్ఠుడు, తనకంటె పరము లేనివాడు, సర్వవ్యాపి, విశ్వమూర్తి, పరమేశ్వరుడు అగు నీకు నమస్కారము (39). విష్ణువు యొక్క అంశ పత్నిగా గలవాడు, విష్ణువు క్షేత్రముగా గల క్షేత్రజ్ఞుడు, సూర్య రూపుడు, భైరవుడు, శరణాగతి చేయదగినవాడు, లీలావిహారి అగు ముక్కంటి దేవునకు నమస్కారము (40).

మృత్యుంజయాయ శోకాయ త్రిగుణాయ గుణాత్మనే ।
చంద్ర సూర్యాగ్ని నేత్రాయ సర్వకారణ సేతవే ॥
భవతా హి జగత్సర్వం వ్యాప్తం స్వేనైవ తేజసా ।
పరబ్రహ్మ నిర్వికారీ చిదానందః ప్రకాశవాన్ ॥
బ్రహ్మ విష్ణ్వింద్ర చంద్రాది ప్రముఖాస్సు రాః ।
మునయశ్చాపరే త్వత్త స్సంప్రసూతా మహేశ్వర ॥
యతో బిభర్షి సకలం విభజ్య తనుమష్టధా ।
అష్ట మూర్తి రితీశశ్చ త్వమాద్యః కరుణామయః ॥

శోక స్వరూపుడు, సత్త్వ రజస్తమోగుణస్వరూపుడు, చంద్ర సూర్యాగ్నులు కన్నులుగా గలవాడు, సర్వమునకు కారణమగు ధర్మము తన రూపముగా గలవాడు అగు మృత్యుంజయునకు నమస్కారము (41). నీవు నీ తేజస్సుచే జగత్తునంతనూ వ్యాపించి యున్నావు. నీవు వికారములు లేని, చిదానంద స్వరూపమగు, ప్రకాశస్వరూపమగు పరబ్రహ్మవు (42). ఓ మహేశ్వరా! బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుడు, చంద్రుడు మొదలుగా గల దేవతలు, మునులు, ఇతరులు నీనుండి పుట్టినారు (43). నీవు నీ శరీరమును ఎనిమిది భాగములుగా విభజించి సర్వజగత్తును ధరించియున్న అష్ట మూర్తివి. ఈశ్వరుడవు. నీవు ఆద్యుడవు. కరుణామూర్తివి (44).

త్వద్భయాద్వాతి వాతోఽయం దహత్యగ్నిర్భయాత్తవ ।
సూర్యస్తపతి తే భీత్యా మృత్యుర్ధావతి సర్వతః ॥
దయాసింధో మహేశాన ప్రసీద పరమేశ్వర ।
రక్ష రక్ష సదైవాస్మాన్ యస్మాన్నష్టాన్ విచేత సః ॥
రక్షితాస్సతతం నాథ త్వయైవ కరుణానిధే ।
నానాపద్భ్యో వయం శంభో తథైవాద్య ప్రపాహి నః ॥
యజ్ఞస్యోద్ధరణం నాథ కురు శీఘ్రం ప్రసాదకృత్ ।
అసమాప్తస్య దుర్గేశ దక్షస్య చ ప్రజాపతేః ॥

నీ భయముచే ఈ గాలి వీచుచున్నది. నీ భయముచే అగ్ని దహించుచున్నది. నీ భయముచే సూర్యుడు తపించుచున్నాడు. మృత్యువు అంతటా పరుగులెత్తుచున్నది (45). ఓ దయాసముద్రా! మహేశ్వరా! పరమేశ్వరా! ప్రసన్నుడవు కమ్ము. మూర్ఖులై భ్రష్టులైన మమ్ములను సదా రక్షింపుము (46). హే నాథా! కరుణానిధీ! నీవు మమ్ములను ఎల్లవేళలా ఆపదలన్నింటి నుండియూ రక్షించినావు. హే శంభో! ఈనాడు కూడా అదే తీరున మమ్ములను పూర్తిగా రక్షించుము (47). హేనాథా! నీవు శీఘ్రమే మమ్ములను అనుగ్రహించి సమాప్తము కాని యజ్ఞమును ఉద్ధరించుము. హే దుర్గేశా! దక్ష ప్రజాపతిని కూడ అనుగ్రహించుము (48).

భగోఽక్షిణీ ప్రపద్యేత యజమానశ్చ జీవతు ।
పూష్ణో దంతాశ్చ రోహంతు భృగోశ్శ్మశ్రూణి పూర్వవత్ ॥
భవతాను గృహీ తానాం దేవాదీనాం చ సర్వశః ।
ఆరోగ్యం భగ్నగా త్రాణాం శంకర త్వాయుధాశ్మభిః ॥
పూర్ణ భాగోఽస్తు తే నా థావశిష్టేఽధ్వరకర్మణి ।
రుద్ర భాగేన యజ్ఞస్తే కల్పితో నాన్యథా క్వచిత్ ॥
ఇత్యుక్త్వా స ప్రజేశశ్చ రమేశశ్చ కృతాంజలిః ।
దండవత్పతితో భూమౌ క్షమాపయితు ముద్యతః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే దేవస్తుతి వర్ణనం నామ ఏకచత్వారింశోఽధ్యాయః॥

భగునకు నేత్రములు లభించుగాక! యజమానుడగు దక్షుడు జీవించుగాక! పూషకు దంతములు మొలకెత్తుగాక! భృగువునకు పూర్వము వలెనే గెడ్డము, మీసములు వచ్చుగాక! (49) ఓ శంకరా! నీ ఆయుధములచే, రాళ్ళచే విరుగగొట్టబడిన అ వయవములు గల దేవతలు మొదలగు వారందరికీ నీ అనుగ్రహముచే ఆరోగ్యము అన్ని విధములా సమకూరుగాక! (50) హే నాథా! మిగిలిన యజ్ఞ కర్మలో నీకు పూర్ణభాగము లభించుగాక! రుద్రునకు భాగము గల యజ్ఞమే పరిపూర్ణము అగును. అట్లు కాని యజ్ఞము ఎన్నటికీ పరిపూర్ణము కాదు (51). ఇట్లు పలికి ఆ బ్రహ్మ, విష్ణువు చేతులొగ్గి భూమిపై దండమువలె పడి నమస్కరించి క్షమార్పణలను చెప్పుకొనిరి (52).

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్రసంహితయందు రెండవదియగు సతీ ఖండములో దేవస్తుతి వర్ణనమనే నలభై ఒకటవ అధ్యాయము ముగిసినది (41).

42 - దక్షుని ఉద్ధారము

బ్రహ్మోవాచ ।

శ్రీ బ్రహ్మేశ ప్రజేశేన సదైవమునినా చ వై ।
అనునీతశ్శంభు రాసీత్రసన్న: పరమేశ్వరః ॥
ఆశ్వాస్య దేవాన్ విష్ణ్వాదీన్ విహస్య కరుణానిధిః ।
ఉవాచ పరమేశానః కుర్వన్ పరమనుగ్రహమ్ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

బ్రహ్మ, విష్ణువు, ఇంద్రుడు, దేవతలు, మునులు కలిసి అనునయించగా, పరమేశ్వరుడగు శంభుడు ప్రసన్నుడాయెను (1). కరుణా సముద్రుడగు పరమేశ్వరుడు విష్ణువు మొదలగు దేవతలను ఓదార్చి, చిరునవ్వు నవ్వి, గొప్ప అనుగ్రహమును ఇచ్చువాడై ఇట్లు పలికెను (2).

శ్రీ మహాదేవ ఉవాచ ।

శృణుతం సావధానేన మమ వాక్యం సురోత్తమౌ ।
యథార్థం వచ్మి వాం తాత వాం క్రోధం సర్వదాసహమ్ ॥
నాఘం తనౌ తు బాలానాం వర్ణమేవానుచింతయే ।
మమ మాయాభి భూతానాం దండస్తత్ర ధృతో మయా ॥
దక్షస్య యజ్ఞభంగోఽయం న కృతశ్చ మయా క్వచిత్ ।
పరం ద్వేష్టి పరేషాం యదాత్మనస్తద్భవిష్యతి ॥
పరేషాం క్లేదనం కర్మ న కార్యం తత్క దాచన ।
దక్షస్య భగ్న శీర్ష్ణో హి భవత్వజముఖం శిరః ॥

శ్రీ మహాదేవుడిట్లు పలికెను -

దేవ శ్రేష్ఠులారా! మీరిద్దరు నా మాటను సావధానముగా వినుడు. వత్సలారా! మీకు నేను సత్యమును చెప్పెదను. మీరు చూపిన క్రోధమును నేను సర్వదా సహించితిని (3). బాలురు చేయు పాపములను నేను పరిగణించను. వారి బాల్యమును మాత్రమే పరిగణించెదను. వారు నా మాయచే పరాజితులై యుందురు గనుక, వారి యందు దండమును ప్రయోగించను (4). దక్షుని యజ్ఞమును ధ్వంసము చేసిన వాడను నేను కాదు. ఇతరుల అభివృద్ధిని ద్వేషించు వ్యక్తి తాను స్వయముగా భ్రష్టుడగును (5). కావున ఎప్పుడైననూ ఇతరులను నొప్పించే పనిని చేయరాదు. శిరస్సును కోల్పోయిన దక్షుడు మేక తలను పొందును గాక! (6)

మిత్రనే త్రేణ సంపశ్యే ద్యజ్ఞభాగం భగస్సురః ।
పూషా భిదస్సు రస్తా తౌ దద్భిర్యజ్ఞ సుపిష్టభుక్ ॥
యాజమానైర్భగ్నదంత స్సత్యమేతన్మ యోదితమ్ ।
బస్తశ్మశ్రుర్భవేదేవ భృగుర్మమ విరోధకృత్ ॥
దేవాః ప్రకృతి సర్వాంగా యే మ ఉచ్ఛేదనం దదుః ।
బాహుభ్యామశ్వినోః పూష్ణో హస్తా భ్యాం కృతవాహ కౌ ॥
భవంత్వధ్వర్యవశ్చాన్యే భవత్ప్రీత్యా మయోదితమ్ ॥

భగదేవత మిత్రుని నేత్రముతో యజ్ఞభాగమును దర్శించగలడు. వత్సలారా! పూషన్ అను దేవతకు దంతములు పోయినవి గదా! ఆయన యజమానుని దంతములతో మెత్తని పిండి రూపములో నున్న యజ్ఞ భాగమును (7) భక్షించగలడు. నేను చెప్పు వచనము యథార్థము. నాపై విరోధమును బూనిన భృగువు మేక యొక్క గెడ్డమును పొందగలడు (8). నా యందు విరోధమును ప్రదర్శించిన దేవతలు అందరూ తమ అవయవములను యథాపూర్వముగా పొందగలరు. ఇతర ఋత్విక్కులు అశ్వినీ దేవతల బాహువులతో, పూషన్ యొక్క హస్తములతో యజ్ఞ కార్యములను (9) చక్కబెట్టగలరు. ఈ వ్యవస్థను మీ యందలి ప్రీతిచే నేను ప్రకటించితిని (10).

బ్రహ్మోవాచ ।

ఇత్యుక్త్వా పరమేశానో విరరామ దయాన్వితః ।
చరాచర పతిర్దేవస్సమ్రాట్ వేదాను సారకృత్ ॥
తదా సర్వ సురాద్యాస్తే శ్రుత్వా శంకర భాషితమ్ ।
సాధు సాధ్వితి సంప్రోచుః పరితుష్టాస్సవిష్ణుకాః ॥
తతశ్శంభుం సమామంత్ర్య మయా విష్ణుస్సురర్షిభిః ।
భూయస్తద్దేవయజనం యయౌ చ పరయా ముదా ॥
ఏవం తేషాం ప్రార్థనయా విష్ణు ప్ర భృతిభిస్సురైః ।
యయౌ కనఖలం శంభుర్యజ్ఞవాటం ప్రజాపతేః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దయానిధి, చరాచర జగత్ప్రభువు, ప్రకాశస్వరూపుడు, సర్వులపై సమ్రాట్, వేద మా◌ార్గానుయాయి అగు పరమేశ్వరుడిట్లు పలికి మిన్నకుండెను (11). అపుడు విష్ణువు, బ్రహ్మ, దేవతలు, ఇతరులు అందరు శంకరుని మాటలను విని సంతసించినవారై 'సాధు సాధు' అని పలికిరి (12). అపుడు విష్ణువు, నేను, దేవతలు, ఋషులు కూడి శంభుని వెంటనిడుకొని మిక్కిలి ఆనందముతో మరల ఆ యజ్ఞవాటికకు వెళ్లితిమి (13). ఈ తీరున విష్ణువు మొదలగు దేవతలు ప్రార్థించగా శంభుడు దక్ష ప్రజాపతి యొక్క కనఖలమనే యజ్ఞ వాటిక వద్దకు వెళ్లెను (14).

రుద్రస్తదా దదర్శాథ వీరభద్రేణ యత్ కృతమ్ ।
ప్రధ్వంసం తం క్రతోస్తత్ర దేవర్షీణాం విశేషతః ॥
స్వాహా స్వధా తథా పూషా తుష్టి ర్ధృతిస్సరస్వతీ ।
తథాన్యే ఋషయస్సర్వే పితరశ్చాగ్నయస్తథా ॥
యేఽన్యే చ బహవస్తత్ర యక్ష గంధర్వరాక్షసాః ।
త్రోటితా లుంచితాశ్చైవ మృతాః కేచిద్రణాజిరే ॥
యజ్ఞం తథావిధం దృష్ట్వా సమాహూయ గణాధిపమ్ ।
వీరభద్రం మహావీరమువాచ ప్రహసన్ ప్రభుః ॥

వీరభద్రుడు ఆ యజ్ఞమును ధ్వంసము చేసి దేవతలను, ఋషులను పరాజితులను గావించిన తీరు ను అపుడు రుద్రుడు దర్శించెను (15). స్వాహా, స్వధా, పూషన్, తుష్టి, ధృతి, సరస్వతి, ఇతర ఋషులు, పితృదేవతలు, అగ్నులు (16), ఇంతేగాక అక్కడకు వచ్చిన యక్ష గంధర్వ రాక్షసాదులు ఎంతోమంది అవయవములను గోల్పోయిరి. కొందరి కేశములు ఊడబెరుకబడెను. ఆ రణరంగములో మరికొందరు మరణించిరి (17). ఆ విధముగా నున్న యజ్ఞశాలను చూచి శంభువు గణాధ్యక్షుడు, మహావీరుడునగు వీరభద్రుని పిలిపించి, నవ్వుచూ ఆతనితో నిట్లనెను (18).

వీరభద్ర మహాబాహో కిం కృతం కర్మ తే త్విదమ్ ।
మహాన్ దండో ధృతస్తాత దేవర్ష్యాదిషు సత్వరమ్ ॥
దక్షమానయ శీఘ్రం త్వం యేనేదం కృతమీ దృశమ్ ।
యజ్ఞో విలక్షణస్తాత యస్యేదం ఫలమీదృశమ్ ॥
వముక్తశ్శంకరేణ వీరభద్ర స్త్వరాన్వితః ।
కబంధమానయిత్వాగ్రే తస్య శంభోరథాక్షిపత్ ॥
విశిరస్కం చ తం దృష్ట్వా శంకరో లోకశంకరః ।
వీరభద్రమువాచాగ్రే విహసన్మునిసత్తమ ॥

హే వీరభద్రా! మహాబాహో! నీవు ఎట్టి కర్మను చేసితివి? వత్సా? చూడుము. నీవు దేవతలు, ఋషులు మొదలగు వారిపై అతి శీఘ్రముగా కఠినమగు దండమును అమలు చేసితివి (19). వత్సా! దక్షుడు ఇట్టి విచిత్రమగు యజ్ఞమును అనుష్ఠించి, ఇట్టి ఫలమును పొందినాడు. నీవాతనిని శీఘ్రముగా గొనిరమ్ము (20). ఈ తీరున శంకరునిచే ఆజ్ఞాపింపబడినవాడై వీరభద్రుడు సత్వరమే దక్షుని మొండెమును తెచ్చి శంభుని ఎదుట పారవైచెను (21). ఓ మహర్షీ! లోకములకు శుభములనిచ్చు ఆ శంకరుడు తలలేని ఆ మొండెమును చూచి చిరునవ్వుతో వీరభద్రుని ఉద్దేశించి ఇట్లనెను (22).

శిరః కుత్రేతి తేనోక్తే వీరభద్రోఽబ్రవీత్ప్రభుః ।
మయా శిరో హుతం చాగ్నౌ తదానీ మేవ శంకర ॥
ఇతి శ్రుత్వా వచస్తస్య వీరభద్రస్య శంకరః ।
దేవాన్ తథాజ్ఞా పత్ప్రీత్యా యదుక్తం తత్పురా ప్రభుః ॥
విధాయ కార్త్స్న్యేన చ తద్య దాహ భగవాన్ భవః ।
మయా విష్ణ్వాదయస్సర్వే భృగ్వాదీనథ సత్వరమ్ ॥
అథ ప్రజాపతేస్తస్య సవనీయ పశోశ్శిరః ।
విస్తస్య సందధుశ్శంభోః కాయేనారం సుశాసనాత్ ॥
సంధీయమానే శిరసి శంభుసద్దృష్టి వీక్షితః ।
సద్యస్సుప్త ఇవోత్తస్థౌ లబ్ధప్రాణః ప్రజాపతిః ॥

శిరస్సు ఎక్కడ? అని ఆయన ప్రశ్నించగా, వీరభద్రప్రభుడు 'హే శంకరా! నేను శిరస్సును ఆ సమయములోనే అగ్ని హోత్రమునందు హోమము జేసితిని' అని పలికెను (23). వీరభద్రుని ఈ పలుకులను విని శంకరుడు తాను పూర్వమునందు చెప్పిన తీరుగనే దేవతలను ఆజ్ఞాపించెను (24). శివభగవానుడు చెప్పిన తీరుగనే మేము విష్ణువు మొదలగు అందరితో గూడి భృగువు మొదలగు వారిని శీఘ్రముగా స్వస్థులను చేసితిమి (25). అపుడు శంభుని గొప్ప ఆజ్ఞచే ఆ దక్ష ప్రజాపతికి యజ్ఞ పశువు యొక్క శిరస్సును వెంటనే సంధానము చేసిరి (26). శిరస్సును సంధించగానే, శంభుని కృపాదృష్టి వానిపై పడెను. వెంటనే ఆ ప్రజాపతి ప్రాణములను పొంది నిద్రనుండి లేచిన వాడు వలె లేచి నిలబడెను (27).

ఉత్థితశ్చాగ్రత శ్శంభుం దదర్శ కరుణానిధిమ్ ।
దక్షః ప్రీతమతిః ప్రీత్యా సంస్థితస్సు ప్రసన్నధీః ॥
పురా హరమహాద్వేష కలిలాత్మాభవద్ధి సః ।
శివావలోకనాత్సద్య శ్శరచ్చంద్ర ఇవామలః ॥
భవం స్తోతుమనాస్సోఽథ నాశక్నోదనురాగతః ।
ఉత్కంఠా వికలత్వాచ్చ సంపరేతాం సుతాం స్మరన్ ॥
అథ దక్షః ప్రసన్నాత్మా శివం లజ్జా సమన్వితః ।
తుష్టావ ప్రణతో భూత్వా శంకరం లోకశంకరమ్ ॥

దక్షుడు లేవగానే ఎదురుగా కరుణానిధియగు శంభుని చూచి, సంతసించిన మనస్సు గలవాడై, మిక్కిలి ప్రసన్నమైన అంతరంగము గలవాడై ప్రీతితో నిలబడెను (28). అతడు పూర్వము శివుని యందలి తీవ్రమగు ద్వేషముచే మలినీకృతమైన అంతరంగము కలవాడుగా నుండెను. శివుని చూచుట తోడనే ఆతని అంతరంగము శరత్కాలచంద్రుని వలె నిర్మలమాయెను (29). అతడు అపుడు శివుని స్తుతింపగోరెను. కాని మరణించిన కుమార్తె గుర్తుకు వచ్చుటచే ఆ దుఃఖముతో, మరియు శివుని యందలి భక్తితో ఆతడు మాటలాడలేక పోయెను (30). అపుడు దక్షుడు కొంత సేపటికి ప్రసన్నమైన మనస్సు గలవాడై సిగ్గుతో

కూడినవాడై, లోకములకు మంగళములనిచ్చు శివశంకరుని నమస్కరించి స్తుతించెను (31).

దక్ష ఉవాచ ।

నమామి దేవం వరదం వరేణ్యం మహేశ్వరం జ్ఞాననిధిం స నాతనమ్ ।
నమామి దేవాధిపతీశ్వరం హరం సదా సుఖాఢ్యం జగదేక బాంధవమ్ ॥
నమామి విశ్వేశ్వర విశ్వరూపం పురాతనం బ్రహ్మ నిజాత్మరూపమ్ ।
నమామి శర్వం భవ భావభావం పరాత్పరం శంకరమానతోఽస్మి ॥
దేవదేవ మహాదేవ కృపాం కురు నమోఽస్తు తే ।
అపరాధం క్షమస్వాద్య మమ శంభో కృపానిధే ॥

దక్షుడిట్లు పలికెను -

వరములనిచ్చువాడు, సర్వశ్రేష్ఠుడు, జ్ఞాన సముద్రుడు, సనాతనుడు, దేవ ప్రభువులకు ప్రభువు, పాపములను హరించువాడు, సర్వదా సుఖస్వరూపుడు, ప్రాణులకు ఏకైక బంధువు అగు మహేశ్వర దేవుని నమస్కరించుచున్నాను (3 2). జగత్తునకు అధీశ్వరుడు, జగత్స్వరూపుడు, పురాతనుడు, పరబ్రహ్మయే స్వీయ ఆత్మగా గల వాడు, ప్రాణులను సంహరించువాడు,. జగత్తులోని పదార్థముల ఉనికికి మూలమైన సత్తా స్వరూపుడు, పరాత్పరుడు అగు శంకరుని నమస్కరించుచున్నాను (33). ఓ దేవదేవా! మహాదేవా! దయను చూపుము. నీకు నమస్కారము. హే శంభో! దయానిధీ! ఈనాడు నేను చేసిన అపరాధమును క్షమించుము (34).

అనుగ్రహః కృతస్తే హి దండవ్యాజేన శంకర ।
ఖలోఽహం మూఢధీర్దేవ జ్ఞాతం తత్త్వం మయా న తే ॥
అద్య జ్ఞాతం మయా తత్త్వం సర్వోపరి భవాన్మతః ।
విష్ణు బ్రహ్మాదిభిస్సేవ్యో వేదవేద్యో మహేశ్వరః ॥
సాధూనాం కల్పవృక్షస్త్వం దుష్టానాం దండధృక్ సదా ।
స్వతంత్రః పరమాత్మా హి భక్తా భీష్ట వరప్రదః ॥
విద్యా తపోవ్రత ధరానసృజః ప్రథమం ద్విజాన్ ।
ఆత్మతత్త్వం సమావేత్తుం ముఖతః పరమేశ్వరః ॥
సర్వాపద్భ్యః పాలయితా గోపతిస్తు పశూనివ ।
గృహీత దండో దుష్టాంస్తాన్ మర్యాదాపరిపాలకః ॥

హే శంకరా! నీవు నన్ను దండించు మిషతో అనుగ్రహమునే చూపితివి. హే దేవా! నేను దుఃష్టుడను, మూర్ఖుడను. నేను నీ తత్త్వము నెరుగకుంటిని (35). ఈనాడు నాకు నీ తత్త్వము తెలిసినది. నీవు సర్వులపై అధీశ్వరుడవు. విష్ణు బ్రహ్మాదులు నిన్ను సేవించెదరు. కల్ప వృక్షము వంటి వాడవు. నీవు సర్వదా

దుష్టులను దండించెదవు. స్వతంత్రుడు, భక్తులకు కోరికలను వరరూపములో నిచ్చువాడు అగు పరమాత్మవు నీవే (37). పరమేశ్వరుడవగు నీవు ఆత్మ తత్త్వమును లోకములో ప్రవర్తిల్ల జేయుటకై విద్యను, తపస్సును, దీక్షను కలిగియున్న బ్రాహ్మణులను ముందుగా నీ ముఖము నుండి సృజించితివి (38). నీవు పశువుల కాపరి పశువులను పాలించు తీరున భక్తులను సర్వ విధముల ఆపదలనుండి రక్షించెదవు. మరియు ధర్మ మర్యాదలను పాలించే నీవు దుష్టులపై దండమును ప్రయోగించెదవు (39).

మయా దురుక్త విశిఖైః ప్రవిద్ధః పరమేశ్వరః ।

అమరానతి దీనాశాన్ మదనుగ్రహకారకః ॥

స భవాన్ భగవాన్ శంభో దీనబంధో పరాత్పరః ।

స్వకృతేన మహో ర్వ్యేణ సంతుష్టో భక్తవత్సల ॥

నేన చెడుమాటలనే బాణములతో పరమేశ్వరుని వేధించితిని. అయిననూ నీవు నన్ను అనుగ్రహించితివి. అటులనే మిక్కిలి దీనమగు ముఖములు గల ఈ దేవతలను అనుగ్రహించుము (40). హే దీనబంధూ! శంభో! భక్తవత్సలా! అట్టి నీవు భగవానుడవు, పరాత్పరుడవు. నీవు సృష్టించుకున్న నీ స్వరూపమైన ఈ విస్తారమైన బ్రహ్మాండములో నీవు ఆనందరూపుడవై ఉన్నావు (41).

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుత్వా మహేశానం శంకరం లోక శంకరమ్ ।

ప్రజా పతిర్వినీతాత్మా విరరామ మహా ప్రభుమ్ ॥

అథ విష్ణుః ప్రసన్నాత్మా తుష్టావ వృష భధ్వజమ్ ।

భాష్ప గద్గదయా వాణ్యా సుప్రణమ్య కృతాంజలిః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

లోకములకు మంగళములనిచ్చే మహా ప్రభుడగు మహేశ్వరుని దక్ష ప్రజాపతి ఈ తీరున వినయముతో నిండిన అంతకరణము గల వాడై స్తుతించి ఊరకుండెను (4 2). అపుడు విష్ణువు దోసిలి యొగ్గి నమస్కరించి కన్నీటితో బొంగురుపోయిన పలుకులతో ప్రసన్నమగు మనస్సుతో వృషభధ్వజుని స్తుతించెను (43).

విష్ణు రువాచ ।

మహాదేవ మహేశాన లోకానుగ్రహ కారక ।
పరబ్రహ్మ పరాత్మా త్వం దీనబంధో దయానిధే ॥
సర్వవ్యాపీ స్వైరవర్తీ వేద వేద్యయశాః ప్రభో ।
అనుగ్రహః కృతస్తేన కృతాశ్చాసుకృతా వయమ్ ॥
దక్షోఽయం మమ భక్తస్త్వాం యన్నినింద ఖలః పురా ।
తత్ క్షంతవ్యం మహేశాద్య నిర్వికారో యతో భవాన్ ॥
కృతో మయాపరాధోఽపి తవ శంకర మూఢతః ।
త్వద్గణేన కృతం యుద్ధం వీరభద్రేణ పక్షతః ॥
త్వం మే స్వామీ పరబ్రహ్మ దాసోఽహం తే సదాశివ ।
పోష్యశ్చాపి సదా తే హి సర్వేషాం త్వం పితా యతః ॥

విష్ణువు ఇట్లు పలికెను -

హే మహాదేవా! మహేశ్వరా! లోకములననుగ్రహించువాడా! దీనబంధో! దయానిధీ! పరబ్రహ్మము పరమాత్మవు నీవే (44). హే ప్రభో! సర్వ వ్యాపి, యథేచ్ఛా సంచారి, వేదములచే తెలియదగిన యశస్సు గలవాడు అగు నీవు అనుగ్రహమును చూపితివి. మేము పాపములను చేయునట్లు ఆ దక్షుడు చేసినాడు (45). నా భక్తుడగు ఈ దక్షుడు పూర్వములో నిన్ను నిందించినాడు. ఈతడు దుష్టుడు. కాని మహేశా! నీవు నిర్వికారుడవు. కాన నీవు ఆ దోషమును మన్నించుము (46). హే శంకరా! అజ్ఞానముచే నేను కూడ నీయందు అపరాధమును సలిపితిని. నేను దక్షుని పక్షమున నుండి నీ గణములకు అధ్యక్షుడగు వీరభద్రునితో యుద్ధమును చేసితిని (47). నాకు ప్రభువగు పరబ్రహ్మవు నీవే. హే సదాశివా! నేను నీ దాసుడను. నీవు అందరికీ తండ్రివి గాన, నీవు నన్ను కూడ సర్వదా రక్షించవలెను

బ్రహ్మో వాచ ।

దేవ దేవ మహాదేవ కరుణాసాగర ప్రభో ।
స్వతంత్రః పరమాత్మా త్వం పరమేశోఽద్వయోఽవ్యయః ॥
మమ పుత్రోపరి కృతో దేవానుగ్రహ ఈశ్వర ।
స్వాపమానమగణయన్ దక్షయజ్ఞం సముద్ధర ॥
ప్రసన్నో భవ దేవేశ సర్వశాపాన్నిరా కురు ।
సబోధః ప్రేరకస్త్వం మే త్వమేవం వినివారకః ॥
ఇతి స్తుత్వా మహేశానం పరమం చ మహామునే ।
కృతాంజలి పుటో భూత్వా వినమ్రీ కృతమస్తకః ॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

దేవదేవా! మహాదేవా! కరుణా సముద్రా! ప్రభూ! నీవు స్వతంత్రుడవగు పరమాత్మవు. అద్వితీయ, అవ్యయ, పరమేశ్వరుడవు నీవే (4 9). హే ఈశ్వరా! దేవా! నీవు నీకు కలిగిన అవమానమును లెక్కించకుండగా నా కుమారునిపై అనుగ్రహమును చూపితివి.

దక్షుని యజ్ఞమును ఉద్ధరించుము (50). దేవేశా! నీవు ప్రసన్నుడవు కమ్ము, శాపముల నన్నిటినీ త్రోసిపుచ్చుము. జ్ఞాన స్వరూపుడవగు నీవే నన్నీ తీరున ప్రేరేపించితివి. దీనిని నివారించవలసినది నీవే. ఓ మహర్షీ! ఇట్లు నేను దోసిలియొగ్గి తలవంచి నమస్కరించి ఆ పరమ మహేశ్వరుని స్తుతించితిని (52).

అథ శక్రాదయో దేవా లో కపాలా స్సుచేతసః ।

తుష్టువుశ్శంకరం దేవం ప్రసన్న ముఖ పంకజమ్ ॥

తతః ప్రసన్న మనసస్సర్వే దేవాస్తథా పరే ।

సిద్ధర్షయః ప్రజేశాశ్చ తుష్టువుశ్శంకరం ముదా ॥

తథోప దేవనాగాశ్చ సదస్యా బ్రాహ్మణాస్తథా ।

ప్రణమ్య పరయా భక్త్యా తుష్టువుశ్చ పృథక్ పృథక్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీ ఖండే దక్ష దుఃఖ నిరాకరణ వర్ణనం నామ ద్విచత్వారింశోఽధ్యాయః॥

తరువాత ఇంద్రుడు మొదలగు లోకపాలురు, దేవతలు మంచి మనస్సు గలవారై, ప్రసన్నమైన ముఖ పద్మము గల శంకర దేవుని స్తుతించిరి (53). తరువాత ప్రసన్నమగు మనస్సు గల దేవతలందరు, ఇతరులు, సిద్ధులు, ఋషులు, ప్రజాపతులు శంకరుని ఆనందముతో స్తుతించిరి (54), మరియు ఉపదేవతలు, నాగులు, సభలో నున్న బ్రాహ్మణులు శివుని వేర్వేరుగా పరాభక్తితో నమస్కరించి స్తుతించిరి (55).

శ్రీ శివ మహాపురాణములో రెండవది యగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీఖండలో దక్షదుఃఖ నిరాకరణ వర్ణనమనే నలుబది రెండవ అధ్యాయము ముగిసినది.

43 – దక్షయజ్ఞ పరిసమాప్తి

బ్రహ్మోవాచ ।

ఇతి స్తుతో రమేశేన మయా చైవ సురర్షిభిః ।
తథాన్యైశ్చ మహాదేవః ప్రసన్నస్సంబభూవ హ ॥
అథ శంభుః కృపాదృష్ట్యా సర్వాన్ఋషి సురాదికాన్ ।
బ్రహ్మవిష్ణూ సమాధాయ దక్షమేతదువాచ హ ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

విష్ణువు, నేను, దేవతలు, ఋషులు, మరియు ఇతరులు ఇట్లు స్తుతించగా, మహా దేవుడు మిక్కిలి ప్రసన్నుడాయెను (1). అపుడు శంభుడు ఋషులు, దేవతలు, బ్రహ్మ, విష్ణువు మొదలగు వారి నందరినీ సమాధానపరచి దక్షునితో నిట్లనెను (2).

మహాదేవ ఉవాచ।

శృణు దక్ష ప్రవక్ష్యామి ప్రసన్నోఽస్మి ప్రజాపతే ।
భక్తాధీనస్సదాహం వై స్వతంత్రోఽప్యఖిలేశ్వరః ॥
చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినస్సదా ।
ఉత్తరోత్తరత శ్రేష్ఠా స్తేషాం దక్ష ప్రజాపతే ॥
ఆర్తో జిజ్ఞా సురర్థార్థీ జ్ఞానీ చైవ చతుర్థకః ।
పూర్వే త్రయశ్చ సామాన్యాశ్చతుర్థో హి విశిష్యతే ॥
తత్ర జ్ఞానీ ప్రియతరో మమ రూపం చ స స్మృతః ।
తస్మాత్ప్రియతరో నాన్యస్సత్యం సత్యం వదామ్యహమ్ ॥

మహాదేవుడిట్లు పలికెను –

ఓయీ దక్ష ప్రజాపతీ! నేను చెప్పు మాటను వినుము. నేను ప్రసన్నుడనైతిని. నేను స్వతంత్రుడను, సర్వేశ్వరుడను అయినప్పటికీ నిత్యము భక్తులకు వశములో నుండెదను (3). ఓయీ దక్ష ప్రజాపతీ! నాల్గు రకముల పుణ్యాత్ములు నన్ను నిత్యము సేవించెదరు. వీరిలో వరుసగా ముందు వానికంటె తరువాతి వాడు శ్రేష్ఠుడు (4). ఆర్తుడు, జిజ్ఞాసువు, అర్థార్థి, జ్ఞాని అను నల్గురు నన్ను సేవింతురు. మొదటి ముగ్గురు సామాన్య భక్తులు కాగా, నాల్గవవాడు సర్వశ్రేష్ఠుడు (5). వారిలో జ్ఞాని నాకు అత్యంత ప్రీతిపాత్రుడు. జ్ఞాని నా స్వరూపమేనని వేదములు చెప్పుచున్నవి. కావున జ్ఞానికంటే నాకు ఎక్కువ ప్రియమైనవాడు లేడు. నేను ముమ్మాటికీ సత్యమును పలుకుచున్నాను. (6).

జ్ఞానగమ్యోఽహ మాత్మజ్ఞో వేదాంత శ్రుతిపారగైః ।

వినా జ్ఞానేన మాం ప్రాప్తుం యతంతే చాల్పబుద్ధయః ॥

న వేదైశ్చ న యజ్ఞైశ్చ న దానైస్తపసా క్వచిత్ ।

న శక్నువంతి మాం ప్రాప్తుం మూఢాః కర్మవశా నరాః ॥

కేవలం కర్మణా త్వం స్మ సంసారం తర్తుమిచ్ఛసి ।

అత ఏవాభవం రుష్టో యజ్ఞవిధ్వంస కారకః ॥

ఇతః ప్రభృతి భో దక్ష మత్వా మాం పరమేశ్వరమ్ ।

బుద్ధ్యా జ్ఞానపరో భూత్వా కురు కర్మ సమాహితః ॥

ఉపనిషత్తుల తాత్పర్యము నెరింగిన జ్ఞానులు ఆత్మజ్ఞుడనగు నన్ను జ్ఞానముచే పొందెదరు. జ్ఞానము లేకుండగనే నన్ను పొందుటకు యత్నించు వారు మూర్ఖులు (7). మూర్ఖులు, కర్మాధీనులు అగు మానవులు నన్ను వేదములచే గాని, యజ్ఞములచే గాని, దానములచే గాని, తపస్సుచే గాని పొందనే లేరు (8). నీవు కేవలకర్మతో సంసారమును తరింప గోరితివి. అందువలననే నేను కోపించి యజ్ఞమును విధ్వంసము చేసితిని (9). ఓ దక్షా! ఈ నాటి నుండి నన్ను పరమేశ్వరునిగా ఎరింగి, బుద్ధిని జ్ఞానార్జన యందు లగ్నము చేసి, శ్రద్ధతో కర్మను అనుష్ఠించుము (10).

అన్యచ్చ శృణు సద్బుద్ధ్యా వచనం మే ప్రజాపతే ।

వచ్మి గుహ్యం ధర్మ హేతోః సగుణత్వేఽప్యహం తవ ॥

అహం బ్రహ్మా చ విష్ణుశ్చ జగతః కారణం పరమ్ ।

ఆత్మేశ్వర ఉపద్రష్టా స్వయందృగ విశేషణః ॥

ఆత్మమాయాం సమావిశ్య సోఽహం గుణమయీం మునే ।

సృజన్ రక్షన్ హరన్ విశ్వం దధే సంజ్ఞాః క్రియోచితాః ॥

అద్వితీయే పరే తస్మిన్ బ్రహ్మణ్యాత్మని కేవలే ।

అజ్ఞః పశ్యతి భూతాని భేదేన బ్రహ్మ చేశ్వరమ్ ॥

ఓ ప్రజాపతీ! మరియొక మాటను చెప్పెదను. మంచి బుద్ధితో వినుము. నేను నా◌ా సగుణ స్వరూపమునకు సంబంధించిన రహస్యమును ధర్మ వృద్ధి కొరకై నీకు చెప్పెదను (11). నేను బ్రహ్మ విష్ణు రూపుడనై జగత్తు యొక్క పరమకారణ మగుచున్నాను. నేను ఆత్మను. ఈశ్వరుడను. ద్రష్టను. స్వయం ప్రకాశుడను. నిర్గుణుడను (12). ఓ ప్రజాపతీ! అట్టి నేను నా మాయను స్వాధీనము చేసుకొని జగత్తు యొక్క సృష్టి స్థితిలయములను చేయుచూ, ఆయా క్రియలకు తగిన నామములను ధరించుచున్నాను (13). అద్వితీయము, ఆత్మరూపము, ఏకము అగు పరబ్రహ్మ యందు ప్రాణులు, బ్రహ్మ, ఈశ్వరుడు అను భేదములను అజ్ఞాని దర్శించును (14).

శిరః కరాది స్వాంగేషు కురుతే న యథా పుమాన్ ।
పార్థక్య శేముషీం క్వాపి భూతేష్వే వం హి మత్పరః ॥
సర్వ భూతాత్మనా మేక భావనాం యో న పశ్యతి ।
త్రిసురాణాం భి దాం దక్ష స శాంతి మధిగచ్ఛతి ॥
యః కరోతి త్రి దేవేషు భేదబుద్ధిం నరాధమః ।
నరకే స వసేన్నూనం యావదా చంద్ర తారకమ్ ॥
మత్పరః పూజయేద్దేవాన్ సర్వానపి విచక్షణః ।
స జ్ఞానం లభతే యేన ముక్తి ర్భవతి శాశ్వతీ ॥

మానవుడు తన దేహములోని తల, చేతులు మొదలగు అవయవముల యందు తన పాండిత్యముచే భేద బుద్ధిని కలిగియుండుట లేదు గదా! అదే విధముగా నా భక్తుడు ప్రాణుల యందు భేద బుద్ధిని కలిగియుండడు (15). ఓ దక్ష! సర్వప్రాణుల ఆత్మలు ఒక్కటియే అను భావన గలవాడై, త్రిమూర్తులలో భేదమును ఎవడు గనడో, వాడు శాంతిని పొందును (16). ఎవడైతే త్రిమూర్తులలో భేదబుద్ధిని కలిగి యుండునో, అట్టి మానవాధముడు చంద్రుడు నక్షత్రములు ఉన్నంత వరకు నరకమునందు నివసించుట నిశ్చయము (17). ఏ వివేకి నా యందు భక్తి గలవాడై దేవతల నందరినీ పూజించునో, వాడు జ్ఞానమును పొంది, దాని ప్రభావముచే శాశ్వతమగు ముక్తిని పొందును (18).

విధి భక్తిం వినా నైవ భక్తి ర్భవతి వైష్ణవీ ।
విష్ణుభక్తిం వినా మే న భక్తిః క్వాపి ప్రజాయతే ॥
ఇత్యుక్త్వా శంకర స్వామీ సర్వేషాం పరమేశ్వరః ।
సర్వేషాం శృణ్వతాం తత్రోవాచ వాణీం కృపాకరః ॥
హరిభక్తో హి మాం నిందేత్తథా శైవో భవేద్యది ।
తయాశ్శాపౌ భవేయుస్తే తత్త్వప్రాప్తిర్భవేన్న హి ॥

బ్రహ్మయందు భక్తి లేనిదే, విష్ణువునందు భక్తి లేనే లేదు. విష్ణుభక్తి లేకుండా నా యందు భక్తి ఎక్కడైననూ పుట్టదు (19). ఇట్లు అందరు వినుచుండగా పలికి దయానిధి, పరమేశ్వరుడు అగు శంకర స్వామి మరల ఇట్లనెను (20). నన్ను నిందించు విష్ణు భక్తుడు, విష్ణువును నిందించు శివభక్తుడు కూడా శాపమును పొందెదరు. వారికి జ్ఞానము కలుగదు (21).

బ్రహ్మోవాచ ।

ఇత్యాకర్ణ్య మహేశస్య వచనం సుఖకారకమ్ ।

జ హృషుస్సకలాస్తత్ర సురమున్యాదయో మునే ॥

దక్షోఽభవన్మహా ప్రీత్యా శివభక్తిరతస్సదా ।

స కుటుంబ స్సురా ద్యాస్తే శివం మత్వాఖిలేశ్వరమ్ ॥

యథా యేన కృతా శంభోస్సంస్తుతిః పరమాత్మనః ।

తథా తస్మై వరో దత్తశ్శంభునా తుష్టచేతసా ॥

ఆజ్ఞప్త శ్శివేనాశు దక్షశ్శివ భక్తః ప్రసన్నధీః ।

యజ్ఞం చకార సంపూర్ణం శివానుగ్రహతో మునే॥

బ్రహ్మ ఇట్లు పలికెను -

ఓ మహర్షీ! మహేశ్వరుని ఈ సుఖ కరములగు వచనములను విని అక్కడనున్న దేవతలు, మునులు మొదలగు వారందరు సంతసించిరి (22). కుటుంబ సమేతుడైన దక్షుడు మహా ప్రీతితో శివభక్త శ్రేష్ఠుడై సర్వదా శివుని సేవించెను. దేవతలు మొదలగు వారందరు అఖిలేశ్వరుడు శివుడేనని తలపోసిరి (23). అచట ఎవరెవరు ఏ విధముగా పరమాత్మయగు శంభుని స్తుతించిరో, వారివారికి సంతోషించిన మనస్సు గల శంభుడు ఆయా వరముల నిచ్చెను (24). ఓ మహర్షీ! శివభక్తుడు, ప్రసన్నమగు బుద్ధిగలవాడు అగు దక్షుడు శివునిచే ఆజ్ఞాపింపబడినవాడై శివానుగ్రహముతో యజ్ఞమును పూర్తి చేసెను (25).

దదౌ భాగాన్ సురేభ్యో హి పూర్ణభాగం శివాయ సః ।

దానం దదౌ ద్విజేభ్యశ్చ ప్రాప్తశ్శంభోరనుగ్రహః ॥

అథో దేవస్య సుమహత్తత్కర్మ విధి పూర్వకమ్ ।

దక్షస్సమాప్య విధివత్సహర్త్విగ్భిః ప్రజాపతిః ॥

ఏవం దక్షమఖః పూర్ణోఽభవత్తత్ర మునీశ్వర ।

శంకరస్య ప్రసాదేన పరబ్రహ్మ స్వరూపిణః ॥

అథ దేవర్షయస్సర్వే శంసంతశ్శాంకరం యశః ।

స్వధామాని యయుస్తుష్టా పరేఽపి సుఖతస్తదా ॥

ఆతడు దేవతలకు వారివారి యజ్ఞ భాగములను, శివునకు పూర్ణభాగమును ఇచ్చెను. బ్రాహ్మణులకు దానములను చేసెను. ఆతడీ తీరున శంభుని అనుగ్రహమును పొందెను (26). ఇట్లు దక్ష ప్రజాపతి శివదేవుని అనుగ్రహముచే ఆ మహాయజ్ఞమును ఋత్విక్కుల సహకారముతో యథావిధిగా పూర్తి చేసెను (27). ఓ మహర్షీ! పరబ్రహ్మ స్వరూపుడగు శంకరుని అనుగ్రహముచే అచట దక్షుని యజ్ఞము ఈ విధముగా సంపూర్ణ మాయెను (28). అపుడు దేవతలు,

ఋషులు అందరు శంకరుని కీర్తిని గానము చేయుచూ, తమ తమ ధామములకు చేరుకొనిరి. అపుడు ఇతరులు అందరూ కూడ సుఖశాంతులను పొందిరి (29).

అహం విష్ణుశ్చ సుప్రీతావపి స్వం స్వం పదం ముదా ।
గాయన్ తౌ యశశ్శంభో స్సర్వమంగలదం సదా ॥
దక్షసమ్మానితః ప్రీత్యా మహా దేవోఽపి సద్గతిః ।
కైలాసం స యయౌ శైలం సుప్రీతస్సగణో నిజమ్ ॥
ఆగత్య స్వగిరిం శంభుస్సస్మార స్వప్రియాం సతీమ్ ।
గణేభ్యః కథయా మాస ప్రధానే భ్యశ్చ తత్కథామ్ ॥
కాలం నినాయ విజ్ఞానీ బహు తచ్చరితం వదన్ ।
లౌకికీం గతి మాశ్రిత్య దర్శయన్ కామితాం ప్రభుః ॥

నేను మరియు విష్ణువు మంగళములనన్నిటినీ ఇచ్చే శంభుని కీర్తిని నిరంతరముగా గానము చేయుచూ ఆనందముతో మా ధామములకు చేరుకుంటిమి (30), సత్పురుషులకు శరణ్యుడగు మహాదేవుడు కూడా దక్షునిచే సన్మానింపబడినవాడై, ఆనందించి, ప్రీతితో తన గణములను వెంటబెట్టుకొని తన ధామము అగు కైలాస పర్వతమునకు వెళ్లెను (31). శంభుడు తన పర్వతమునకు చేరుకొని తన ప్రియురాలగు సతీదేవిని స్మరించెను. ఆయన ప్రధానులగు గణాధ్యక్షులతో ఆమె వృత్తాంతమును విస్తారముగా వర్ణించుచూ చాల కాలమును గడిపెను (32). ఆ ప్రభుడు జ్ఞానియే అయిననూ, లోకపు పోకడననుసరించి విరహవ్యథను ప్రకటిస్తూ, ఆమె గాథలను వర్ణిస్తూ చిరకాలము గడిపెను (33).

నానీతి కారకస్స్వామీ పరబ్రహ్మ సతాం గతిః ।
తస్య మోహః క్వ వా శోకః క్వ వికారః పరో ముదే ॥
అహం విష్ణుశ్చ జానీ వస్తద్భేదం న కదాచన ।
కే పరే మునయో దేవా మానుషాద్యాశ్చ యోగినః ॥
మహిమా శాంకరోఽనంతో దుర్విజ్ఞేయో మనీషిభిః ।
భక్తజ్ఞాతశ్చ సద్భక్త్యా తత్ప్రసాదాద్వినా శ్రమమ్ ॥
ఏకోఽపి న వికారో హి శివస్య పరమాత్మనః ।
సందర్శయతి లోకేభ్యః కృత్వా తాం తాదృశం గతిమ్ ॥

ఓ మహర్షీ! పరబ్రహ్మ, సత్పురుషులకు శరణ్యుడు అగు శివస్వామి నీతి లేని దనమును సహించడు. ఆయనకు మోహాము గాని, శోకముగాని, వికారముగాని కలిగే ప్రసక్తియే లేదు (34). ఆయన యొక్క సగుణ నిర్గుణ రూపములకు గల భేదమును నేను గాని, విష్ణువుగాని ఏనాడైననూ తెలియ లేకపోతిమి. మునులు, దేవతలు, యోగులు, మానవులు మొదలగు వారి గురించి చెప్పునదేమున్నది? (35) శంకరుని మహిమ అనంతము. పండితులు కూడా తెలియజాలరు. కాని భక్తులు ఆయనయందు భక్తిని చేసి ఆయన అనుగ్రహముచే శ్రమ లేకుండగనే ఆయనను తెలియగల్గుదురు (36), పరమాత్మయగు శివునకు ఒక్క వికారమైననూ లేదు. కాని విషాదమును పొందినాడా యన్నట్లు లోక గతిని అనుసరించి లీలను ప్రదర్శించును (37).

యత్పఠిత్వా చ సంక్రుత్య సర్వలోక సుధీర్మునే ।
లభతే సద్గతిం దివ్యామిహాపి సుఖముత్తమమ్ ॥
ఇత్థం దాక్షాయణీ హిత్వా నిజదేహం సతీ పునః ।
జజ్ఞే హిమవతః పత్న్యాం మేనాయామితి విశ్రుతమ్ ॥
పునః కృత్వా తపస్తత్ర శివం వవ్రే పతిం చ సా ।
గౌరీ భూత్వార్ధవామాంగీ లీలాశ్చ క్రేఽద్భుతాశ్శివా ॥
ఇష్టం సతీచరిత్రం తే వర్ణితం పరమాద్భుతమ్ ।
భుక్తిముక్తి ప్రదం దివ్యం సర్వకామప్రదాయకమ్ ॥

ఓ మహర్షీ! శివుని చరితమును చదివిన వాడు, వినినవాడు జ్ఞానియై సర్వవమానవులలో ఉత్తముడగును. అట్టివాడు ఇహలో కములో ఉత్తమ సుఖమును పొంది దివ్యమగు సద్గతిని పొందును (38). ఈ విధముగా దక్ష పుత్రియగు సతి తన దేహమును విడిచిపెట్టి, హిమవంతుని భార్యయగు మేనకయందు జన్మించెనని పురాణాదులు యందు ప్రసిద్ధి గాంచెను (39). ఆమె ఆ జన్మలో మరల తపస్సు చేసి శివుని భర్తగా వరించెను. ఆ ఉమాదేవి గౌరియై శివుని వామ భాగమును తనది చేసుకొని అద్భుతమగు లీలలను ప్రదర్శించెను (40). ఇంత వరకు పరమాద్భుతము, భుక్తి ముక్తుల నిచ్చునది, దివ్యము, కోర్కెలనన్నిటినీ ఈడేర్చునది అగు సతీ చరిత్రమును నీకు వివరించి చెప్పితిని (41).

ఇదమాఖ్యాన మనఘం పవిత్రం పరపావనమ్ ।

స్వర్గం యశస్య మాయుష్యం పుత్రపౌత్ర ఫలప్రదమ్ ॥

య ఇదం శృణుయాద్భక్త్యా శ్రావయేద్భక్తిమాన్నరాన్ ।

సర్వకామాన్ లభేత్తాత పరత్ర పరమాం గతిమ్ ॥

యః పఠేత్పాఠయే ద్వాపి సమాఖ్యానమిదం శుభమ్ ।

సోఽపి భుక్త్వాఽఖిలాన్ భోగానంతే మోక్ష మావాప్నుయాత్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ద్వితీయాయాం రుద్ర సంహితాయాం ద్వితీయే సతీఖండే దక్షయజ్ఞాను సంధాన వర్ణనం నామ త్రిచత్వారింశోఽధ్యాయః॥

సమాప్తో యం రుద్రసంహితాంతర్గత సతీ ఖండో ద్వితీయః (2). ఇది నిర్దోషము, పవిత్రము, పరమ పావనము, స్వర్గ ప్రదము, కీర్తిని ఇచ్చునది, ఆయుర్దాయమునిచ్చునది, పుత్ర పౌత్రఫలమునిచ్చునది అగు గాథ (42). వత్సా! ఎవరైతే ఈ గాథను భక్తితో విందురో, ఎవరైతే భక్తి గలవారై ఇతరులకు వినిపించెదరో వారు కోర్కెలనన్నిటినీ పొందుటయే గాక, పరలోకములో ఉత్తమగతిని పొందెదరు (43). ఈ శుభకరమగు గాథను చదివిన వారు, మరియు చదివించిన వారు కూడా ఇహలోకములో భోగములనన్నిటినీ అనుభవించి, దేహ త్యాగానంతరము మోక్షమును పొందెదరు.

శ్రీ శివ మహాపురాణములో రెండవదియగు రుద్ర సంహితయందు రెండవది యగు సతీ ఖండలో దక్షయజ్ఞ పరిసమాప్తి యను నలభై మూడవ అధ్యాయము ముగిసినది.

రుద్ర సంహితయందలి రెండవ సతీఖండ ముగిసినది.

శ్రీ సాంబసదాశివార్పణమస్తు.